*SP Publications*

# ***International Journal of English and Studies(IJOES)***

*An International Peer Reviewed Open Access English*
*Journal Indexed in : Google Scholar, Academia, Internet Archives, SJIF, etc*

*Impact Factor:6.817(SJIF)* *ISSN:2581-8333*

*Volume-6, Special Issue-1*

*Editor-In-Chief*

**Dr.B.Jyothi**

*****

***About***

***InternationalJournalOfEnglishandStudies(IJOES)***

*InternationalJournalOfEnglishandStudies(IJOES)isapremierandtrust-worthyinternational peer-reviewed journal in English and Literature. Guided by an editorial boardwhich boasts of academically-rich and research-oriented experts in the field of English and Literature, the journal invites contribution sofacademicians and scholars from Literature and English studies. The journalisindexedin Google Scholar and Academia.*

*International Journal Of English and Studies (IJOES) welcomes papers in the domain ofEnglishLanguageandLiterature.ItencouragesscholarsandteachersofEnglishandLiterature to contribute their papers in the fields of Language and its research,Literatureand its Applications, Creative Writing,Linguistics, Accent,Poetry, Criticism, Phonetics,Literary Criticism, Philosophy ofLanguage, Theatre, Technical Communication, CultureStudies,MethodologiesinTeachingandothertopics relatedtoEnglish.*

***Frequency**:*

*International Journal of International Journal Of English and Studies (IJOES) publishesarticlesfor everyMonth,12Issues for ayear.*

***Call:***8978515399

***Submission:***

[ijoeseditor@gmail.com](mailto:ijoeseditor@gmail.com)

Copyright©2023

PublishingProcessManager:

MrsT SriPunya

Firstpublished:2023

PrintedinIndia

©Allrightsreserved.Nopartofthebook maybereproduced,inany

formoranymeans,withoutpermissioninwritingfromthe publisherandthe author.

Indian Council of Social Science Research

Azadi Ka Amrit Mahotsav

# ఐసిఎస్ఎస్ఆర్ జాతీయ సదస్సు ప్రత్యేక సంచిక

# 75 సంవత్సరాల స్వతంత్ర భారతంలో మహిళల అభివృద్ధి మరియు సవాళ్ళు

## 23 & 24 జూన్ 2023

సంపాదకులు

**డాక్టర్ బి.జ్యోతి**

సహ సంపాదకులు

**శ్రీమతి వై.వనజ**

సంపాదక సలహా మండలి

**డాక్టర్ ఇ.వాసు**

**డాక్టర్ కె.శ్రీనివాసులు రెడ్డి**

**డాక్టర్ జె.రమాదేవి**

**డాక్టర్ కె.ఈశ్వరబాబు**

**డాక్టర్ డి.శ్రీనివాసులు**

**నిర్వహణ**

**తెలుగు శాఖ**

**ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల**

**మదనపల్లి, అన్నమయ్య జిల్లా, ఆంధ్ర ప్రదేశ్**

**Dr. Pola Bhaskar I A S**

Commissioner of Collegiate Education

K. K. Garudadri Towers

Sri Lakshmi Narasimha Colony

Mangalagiri, Guntur Dist

522503

Email: peshi.cce@gmail.com

Website: www.apcce.gov.in



**FORWARD**

Iam immensely happy to know that Government Degree College for Women, Madanapalle is organizing ICSSR, sponsored National Seminar on **"Progress and challenges of women in 75 years of Independent India"**

At this juncture of 75 years of Azadi Ka Amruth Mahotsav, when the whole nation is commemorating, the efforts of the leaders of the freedom movement, it is appropriate to remember the achievements of women of the nation. The scarifies and contributions of women belonging to various fields helped the nation to move forward.

In this connection I appreciate the efforts of Women's Degree College for Women facilitating a platform on thoughtful discussions on the progress and challenges of women in last 75 years of Independent India.

I hope this seminar will enrich the knowledge of scholars, intellectuals and students and will help to throw a light on the unresolved problems of Indian women.

**Dr. Pola Bhaskar I A S**



## Message

I am delighted to note that Department of Telugu, Govt. Degree College (W), Madanapalle, is organizing a ICSSR sponsored 2 days National Seminar on "Progress and Challenges of Women in 75 years of Independent India". The topic of the Seminar is highly relevant as the Country is celebrating 75 years of Independence (Azadi ka Amrit Mahotsav), wherein contribution of the Indian women for the National development will be reviewed and future challenges will be discussed. The topics identified for paper presentations are very extensive and covers almost all the fields where women can contribute to National development. Further, I am happy to note that selected papers presented in the Seminar will be published in UGC care list journal. I hope that the deliberations of the Seminar will be highly useful and motivates the younger generation. I appreciate the participants for their interest to attend the Seminar and present papers on such a topic of great relevance. Finally, I wish the organizers all the very best for the success of the Seminar with fruitful outcomes.

Dr. P. Babu
RJDCE, Kadapa

**SP Publications**
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1, 2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

**డాక్టర్ ఆర్. కృష్ణవేణి,**
**ప్రిన్సిపాల్,**
**ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల,**
**మదనపల్లి.**



# నామాట

**"మహిళల భాగస్వామ్యం లేకుండా ఏ దేశం అభివృద్ధి చెందలేదు. ఎందుకంటే పక్షి ఒక రెక్క పై ఎగరలేదు"**
**- స్వామి వివేకానంద**

స్త్రీ, పురుషుల సమాన భాగస్వామ్యం లేకుండా, ఏ సమాజం కూడా అభివృద్ధి చెందలేదు. కానీ అనాదిగా మన సమాజం ఎదగడానికి ప్రయత్నిస్తున్నాయి. ఫలితంగా సంతృప్తికరమైన వృద్ధిని సాధించలేకపోతున్నాయి. "యత్ర నార్యంతు పూజ్యతే రమంతే తత్ర దేవతా" అని భావించే భారతదేశ సంస్కృతిలో మహిళలకి ప్రత్యేక స్థానం ఉంది. కుటుంబ వ్యవస్థకి మూలం స్త్రీ. సింధు నాగరికత కాలంలో మాతృస్వామిక కుటుంబవ్యవస్థ అమలులో ఉండేది. ఫలితంగానే సింధు నాగరికత సమకాలిన నాగరికతలకంటే విశిష్టమైన పట్టణ నాగరికతగా పేరు పొందింది. కానీ క్రమంగా మలివేద కాలం నుంచి ప్రారంభమైన వివక్ష, ఆధునిక కాలంలో కూడా కొనసాగుతూ వచ్చింది. అయినప్పటికీ కూడా చాందసవాద కట్టుబాట్లను మరియు విమర్శలను ఎదుర్కొంటూనే, ఎందరో మహిళలు ప్రగతి పథంలో పయనించారు. ప్రాచీన కాలంలో గార్గి లాంటివారు సాహిత్యంలో, వేదాలలో పట్టు సాధించగా రుద్రమదేవి, నూర్జహాన్, రజియా సుల్తానా వంటి వారు సామ్రాజ్యాలను పాలించారు. ఝాన్సీ లక్ష్మీబాయి, సరోజినీ నాయుడు, దుర్గాబాయి దేశ్‌ముఖ్ లాంటి ధీరవనితలు బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడారు. పండిత రమాబాయి, సావిత్రిబాయి పూలే సంఘసంస్కరణ వాదులుగా ప్రసిద్ధి చెందారు. స్వాతంత్ర్యనంతరం రాజ్యాంగ పరిషత్తులు సభ్యులుగా అమ్మ స్వామినాథన్, హన్సామోహత, కమలా చౌదరి లాంటివారు తమ సేవలను అందించారు. ఇందిరాగాంధీ, మమతా బెనర్జీ, సుష్మ స్వరాజ్ లాంటి మహిళలు రాజకీయాలలో విశిష్ట స్థానాన్ని సంపాదించుకున్నారు.

అరుంధతి రాయి, కిరణ్ మజుందార్ షా, చందా కొచ్చార్, అరుంధతి భట్టాచార్య వంటి మహిళలు వారి వారి రంగాలలో విశిష్టమైన సేవలను అందిస్తున్నారు. వీరు మాత్రమే కాకుండా అనేక రంగాలలో అనేక మహిళలు దేశాభివృద్ధికి నిర్విరామంగా కృషి చేస్తున్నారు. స్వాతంత్రం సంపాదించి,75 ఏళ్లు పూర్తి అయిన సందర్భంలో దేశం సాధించిన ప్రగతిలో మహిళల యొక్క కృషిని, భాగస్వామ్యాన్ని, త్యాగాలను గుర్తించి చర్చించాలి.

"అర్ధరాత్రి ఒంటరిగా ఒక స్త్రీ నడవగలిగినప్పుడు మాత్రమే నిజమైన స్వాతంత్రం" అన్న మహాత్మాగాంధీ కల కలగానే మిగిలింది. పట్ట పగలు కూడా మహిళలు ఒంటరిగా ప్రయాణించడానికి భయపడే పరిస్థితులు ఉన్నాయి. సమాన పనికి, సమాన వేతనం సాధ్యపడలేదు. రాజకీయరంగం, ఇప్పటికీ పురుషాధిపత్య రంగమే.

ఈ సందర్భంలో మహిళల సమస్యలపై విస్తృతంగా చర్చ జరిపి మేధావులు, మహిళా సంఘాలు, విద్యార్థినులలో ఆలోచన స్ఫూర్తి రగిలించడమే సదస్సు నిర్వహణ ఉద్దేశం.

PRINCIPAL 6/6/23
Govt. Degree College for Women
MADANAPALLE, Annamayya Dist

**డాక్టర్ ఆర్. కృష్ణవేణి**

SP Publications
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1, 2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

**Dr.M.SUDHAKAR REDDY**

**Principal, SG Govt. Degree College**

**Piler, Annamayya Dist.**



## FORWARD

It makes me immensely happy to write a forward to a great event of National Seminar on "Progress and Challenges of Women in 75 years of Independent India". I Congratulate and appreciate the organisers for taking interest in organising a seminar on the gender related issues. On this occasion I feel that , the need for the seminar is very essential at the moment when India crossing its journey at this 75th milestone. So I convey my best wishes gor organising the seminar.

PRINCIPAL
S.G.Govt. Degree College
Piler, Chittoor(Dt)

**Dr.M.SUDHAKAR REDDY**

SP Publications
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1,
2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

**డా.ఎన్.ఈశ్వరరెడ్డి**
**తెలుగు శాఖ మరియు పరీక్షల నియంత్రణాధికారి,**
**యోగి వేమన విశ్వవిద్యాలయం, కడప.**



# స్త్రీలను గౌరవించే విలువ ఇంటి నుండే ప్రారంభం కావాలి

75 సంవత్సరాల స్వాతంత్ర భారతదేశంలో స్త్రీలకు సమున్నత గౌరవం ఇంకా లభించాల్సి ఉంది. స్వాతంత్రం వచ్చిన తర్వాత స్త్రీ పురుషుల మధ్య తారతమ్యాన్ని తగ్గించడం, సమానమైన స్వేచ్ఛను అనుభవించే స్థితిని కల్పించడం, మహిళలకు సమాన అవకాశాలను ఇచ్చి అన్ని రంగాలలో వీరిని ఉన్నత స్థాయిలో చూడాలనుకోవడం ప్రారంభమై చాలా కాలమే అయింది. అయితే కుటుంబ అక్షరాస్యత, ఆర్థిక స్థితిగతులు, నివసిస్తున్న ప్రాంతం, మాధ్యమాల అందుబాటు వంటి అంశాలు మహిళా అభ్యున్నతిపై ప్రభావాన్ని చూపిస్తున్నాయి.

ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న కుటుంబాల్లోని స్త్రీలు ఆర్థికంగాను, విద్యాపరంగాను చాలా వెనకబడి ఉన్నారు. వ్యవసాయ రంగంలో, వ్యవసాయ ఆధారిత పరిశ్రమల్లో మరియు చేతివృత్తుల రంగంలో స్త్రీలు నిరంతరం శ్రమిస్తున్నారు. ఇంటి బాధ్యతలను చక్కబెట్టడంలోనూ, వంటావార్పు వంటి ఇంటి పనులను నిర్వహించడంలోనూ, పిల్లల పెంపకంలోనూ, వృద్ధులను చూసుకోవడంలోనూ స్త్రీలు నిర్వహిస్తున్న పాత్ర వెలకట్టలేనిది. అదే సమయంలో వారి శ్రమకు తగ్గ గౌరవం, గుర్తింపు లభించకపోవడాన్ని కూడా చూస్తున్నాం.

భారతదేశానికి ఇందిరా గాంధీ లాంటివాళ్ళు ప్రధాన మంత్రి అయినప్పటికీ, ద్రౌపది ముర్ము లాంటి వాళ్ళు రాష్ట్రపతి అయినప్పటికీ భారతీయ సంప్రదాయ సమాజంలో స్త్రీకి యదార్థ సమాన పౌరసత్వ గుర్తింపు లభించడం లేదు. మహిళల విద్య కోసం, అభ్యున్నతి కోసం జ్యోతిబాయ్ పూలే ప్రారంభించిన ఉద్యమం అనేక స్థాయిల్లో అనేక రూపాలుగా ప్రవహించినా, నేటికీ ఒక సంపూర్ణ పరిణామ దశను అందులో లేదు అంతే ఆశ్చర్యపోనక్కర్లేదు. అనేకమంది మహిళా నాయకులు, స్త్రీవాద రచయితలు కవయిత్రులు వివిధ సంఘాలు స్త్రీలపై చూపిస్తున్న వివక్షపై నిరంతర పోరాటాలు చేస్తూనే ఉన్నారు.

ముఖ్యంగా 1980 తర్వాత తెలుగులో వచ్చిన స్త్రీవాద సాహిత్య ఉద్యమం తర్వాత కాలంలో పరిణామ వికాసం చెంది స్త్రీల హక్కుల గురించి, స్త్రీలకు లభించాల్సిన స్వేచ్ఛ గురించి, వాళ్లకు అందాల్సిన అవకాశాల గురించి చాలా విషయాలను సమాజానికి తెలియజేసే ప్రయత్నం చేశారు. అంతేకాకుండా బాల్య వివాహాల ద్వారా నష్టపోతున్న బాలికల విషయంలోనూ, డబ్బుకు ఆశపడి పరాయి దేశ వృద్ధులకు బాలికలను అమ్మేస్తున్న సందర్భాలను, వయసుతో సంబంధం లేకుండా అత్యాచారాలకు గురవుతున్న విషయాలను చర్చల్లోకి తీసుకొచ్చి

తద్వారా చట్టాలను పదునెక్కించే ప్రయత్నం చేశారు. అందుకు కారణాలు లేకపోలేదు. వ్యక్తిత్వ నిర్మాణానికి పునాది లాంటి కుటుంబంలోనే స్త్రీకి సరైన గౌరవం లభించకపోవడం అందుకు ఒక ప్రధాన కారణంగా నేను గుర్తిస్తాను. స్త్రీని గౌరవించడం అనేది ఒక విలువగా కుటుంబంలో పిల్లలకు నేర్పిస్తే, సమాజంలో స్త్రీల ఆవశ్యకతను వారి శక్తియుక్తులను తెలిసే విధంగా చెయ్యగలిగితే స్త్రీల ప్రగతిలో విభిన్నమైన మార్పును గమనించగలం. విద్యావంతులు, ప్రపంచ గమనాన్ని పరిశీలిస్తున్న వారు మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తున్నారు. అదే సమయంలో నిరక్షరాస్యులు, పేదరికంలో మగ్గిపోతున్నవారు స్త్రీ విద్యను గాని స్వేచ్ఛను గాని అంగీకరించడం లేదు.

నాగరిక సమాజంగా చెప్పుకుంటున్న నేటి సమాజంలో కూడా స్త్రీలు అణచివేతకు, దోపిడికి గురి అవుతూనే ఉన్నారు అనేది కూడా ఒక గుర్తించవలసిన నిజం.

ఉద్యోగాలు చేస్తున్న మహిళలు ప్రతిరోజు ఎక్కడో చోట అవమానాలకు, అత్యాచారాలకు గురవుతున్న సందర్భాలను పత్రికల్లో, టెలివిజన్లలో చూస్తూ ఉన్నాం. దేశ రాజధాని నగరంలో అయినా, హైదరాబాదు శివారు ప్రాంతాలైన స్త్రీల మాన ప్రాణహరణాలకు అతీతాలు కావు అనే విషయాన్ని స్వయంగా చూస్తున్నాం. ప్రేమ పేరుతో మోసాలు చేయడం, సహజీవనం పేరుతో శీలాన్ని దోచుకుని శరీరాన్ని ముక్కలుగా చేసి వేరువేరు ప్రదేశాల్లో వెదజల్లడం వంటి దుర్మార్గ సంఘటనలు దేశంలో నిరంతరంగా జరుగుతూనే ఉన్నాయి. పురుషుల కామ కోర్కెలను తీర్చనంటున్న వారికి, బలవంతపు వ్యామోహ ప్రేమలను తిరస్కరిస్తున్న వారికి యాసిడ్ దాడులు, కత్తిపోట్లు బహుమతులుగా లభిస్తున్నాయి. చట్టాలు ఎన్ని వస్తున్నా, మనుషుల్లో మార్పు రానంత వరకు స్త్రీకి లభించాల్సిన గౌరవ సమానత్వాలు లభించవు. ప్రతి కుటుంబంలోనూ తల్లిదండ్రుల నుండి పిల్లల నుండి మార్పుకు శ్రీకారం చుడితేనే స్త్రీపురుష సమానత్వం కలిగిన సమాజాన్ని చూడగలం.

“75 సంవత్సరాల స్వతంత్ర భారతంలో మహిళల అభివృద్ధి సవాళ్లు” అనే అంశంపై ప్రత్యేకంగా ఒక జాతీయ సదస్సు నిర్వహిస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల మదనపల్లి వారిని అభినందిస్తున్నాను. అనేకమంది విద్యార్థిని విద్యార్థులకు ఈ సదస్సు ఒక చైతన్యస్ఫోర్వకంగా ఉపయోగపడుతుందని ఆశిస్తున్నాను.



డా.ఎన్. ఈశ్వరరెడ్డి


**SP Publications**
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1, 2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

**డాక్టర్ భూక్య తిరుపతి**
**అసోసియేట్ ప్రొఫెసర్**
**తెలుగు శాఖ**
**హైదరాబాద్ విశ్వవిద్యాలయం**
**హైదరాబాద్.**



# అభినందనలు

తెలుగు శాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల మదనపల్లి వారు “75 సంవత్సరాల స్వతంత్ర భారతంలో మహిళల అభివృద్ధి మరియు సవాళ్లు” అనే అంశం మీద మంచి సదస్సు నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది. భారతదేశం అమృత మహోత్సవాలు జరుపుకుంటున్న సందర్భంలో దేశాభివృద్ధిలో సగభాగమైన మహిళల గురించి సమాజంలో వారు ఎదుర్కొంటున్నటువంటి సమస్యల గురించి చర్చించుకోవాల్సిన అవసరం ఉంది. తరతరాలుగా స్త్రీలు పురాణ ఇతిహాసాల కాలం నుండి అనేక సమస్యలను, సవాళ్లు ఎదుర్కొంటున్నారు. పురాణ ఇతిహాసాల కాలంలోనూ, ఆధునిక యుగంలోనూ స్త్రీల సమస్యల గురించి చెప్పుకోదగ్గ స్థాయిలో రచనలు రాలేదు. ఆధునిక యుగంలో స్త్రీల సమస్యలను స్త్రీలతోపాటు పురుషులు కూడా తమ రచనల ద్వారా కొంతవరకు తెలియజేశారు. ఆధునికోత్తరవాదం తర్వాత స్త్రీవాద సాహిత్యం సమాజంలో బలంగా రావడం మూలంగా తమ సమస్యల గురించి తామే చెప్పుకోవడం, తమ రచనల ద్వారా సమాజపు గుండెల్ని తాకే విధంగా కవిత్వం బలంగా రాయడం మనకు కనిపిస్తుంది. ప్రాచీనకాలం నుండి నేటి వరకు స్త్రీల సమస్యలు, వారి అభివృద్ధి, అన్ని రంగాలలో వారు సాధించినటువంటి విజయాల గురించి చర్చించుకోవడానికి రెండు రోజుల జాతీయ సదస్సు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని నేను భావిస్తున్నాను. మంచి సదస్సు నిర్వహిస్తున్న కళాశాల వారికి, సదస్సు సంచాలకులు డాక్టర్ బి. జ్యోతి గారికి నా శుభాకాంక్షలు.



**డాక్టర్ భూక్య తిరుపతి**

**SP Publications**
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1,
2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

**డాక్టర్ ఐ.ఎల్.ఎస్.చంద్రశేఖరరావు**
**రచయిత, ప్రవచనకర్త, రేడియో,టి.వి.వ్యాఖ్యాత**
**చరిత్ర అధ్యాపకులు,**
**ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రాజంపేట,**
**అన్నమయ్య జిల్లా.**



# అభినందనలు

సమాజాభివృద్ధిలో స్త్రీ పురుషుల పాత్ర ప్రధానమైనది, సమానమైనది. స్త్రీ పురుషులు ఇద్దరూ పరస్పరం ఆధారపడి తరతరాలుగా జీవనం సాగిస్తున్నారు. అంతేకాకుండా జనాభాలో కూడా స్త్రీ పురుషుల నిష్పత్తి దాదాపు సమానంగా ఉంది. స్త్రీ పురుషులు బండికి రెండు చక్రాల వంటివారు. ఏ ఒక్క చక్రం లేకపోయినా బండి ముందుకు సాగనట్లే స్త్రీ పురుషులలో ఏ ఒక్కరు సరిగా లేకపోయినా కుటుంబ వ్యవస్థ, సామాజిక వ్యవస్థ ఎంతమాత్రం ముందుకు సాగదనడంలో సందేహంలేదు. వేద కాలం మొదలు ఆధునిక కాలం వరకు భారతదేశంలో మహిళలు సమాజంలో ప్రాధాన్యతను, బాధ్యతలను కలిగి ఉన్నారు. ప్రాచీన కాలం నుంచి భారతీయ సమాజం మహిళను దేవతగా, మాతృమూర్తిగా, సోదరీమణిగా, ముద్దుల తనయగా, గృహిణిగా, కోడలిగా తగిన ఆదరణ చూపి గౌరవిస్తూనే ఉంది. దీనికితోడు మహిళలు కూడా త్యాగమూర్తులుగా, వినయశీలురుగా, విద్యావంతులుగా, ఆధ్యాత్మికశీలురుగా, వీరవనితలుగా నిలిచి ఆదరణను, ఆత్మీయతను, అనురాగాన్ని కుటుంబానికి, సమాజానికి పంచి ఆదర్శంగా నిలుస్తూ వున్నారు.

సమాజ ప్రారంభంలో పరిస్థితి బాగానే ఉన్నా, ప్రస్తుత పరిస్థితుల్లో అనేక మార్పులు కనిపిస్తున్నాయి. వాస్తవంగా పరిశీలించినట్లయితే స్త్రీ పురుషుల మధ్య సమానత్వం అనేది నేటికీ సాధించలేదనే చెప్పవచ్చు. పురుషుడితో పోల్చినట్లయితే మహిళల స్థానం ప్రశ్నించే స్థాయిలోనే వుంది. సమాజంలో మహిళలు ద్వితీయ శ్రేణి పౌరులుగానే అణగారిన వర్గాలుగానే ఉన్నారనడంలో సందేహంలేదు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రాచీన కాలంలో అంటే పురాణ, వేదకాలంలో మహిళలు పరిస్థితులను గురించి తెలుసుకొని ఆ స్థితిని వారికి తిరిగి కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ప్రాచీన కాలంలో సమాజంలో మహిళలు ఉన్నతమైన స్థానాన్ని పొందడమే కాకుండా గౌరవం ఆదరాభిమానాలను అధికంగా పొందినట్లు చెప్పవచ్చు. ప్రధానంగా వేద, పురాణకాలంలో మహిళల పరిస్థితి బాగా ఉండేదని చెప్పవచ్చు. పురాణకాలం మహిళా స్వాతంత్రానికి ఒక స్వర్ణయుగంగా పేర్కొనవచ్చు. పురాణకాలంలో మహిళలకు పురుషులతో సమానమైన స్థానం ఉండేది. వారు ఉన్నత విద్యను అభ్యసించడమే కాకుండా వేదాలలో కూడా ప్రావీణ్యాన్ని కలిగివుండేవారు. రామాయణాన్ని పరిశీలిస్తే ధర్మం నిలబడేందుకు మహిళలు తీవ్రంగా కృషి చేసినట్లు చెప్పవచ్చు. మహిళలు తన భర్త ధర్మం తప్పుతున్నాడేమో అని సందేహం కలుగగానే హెచ్చరించేవారు. శ్రీసీతాదేవి శ్రీరాముడితో తనను అరణ్యవాసానికి తీసుకువెళ్ళమన్నప్పుడు, రాక్షసులతో అనవసరం వైరం వద్దన్నప్పుడు, మండోదరి రావణాసురుడికి నచ్చ చెప్పినప్పుడు, ధ్యానమాలిని

రావణాసురుడిని ఓదార్చినప్పుడు మహిళలకున్న ధర్మశాస్త్ర పరిజ్ఞానం ఏంటో తెలుస్తుంది. భార్య చేసిన ధర్మబోధలు విని శ్రీరాముడు విజయం సాధించాడు. భార్య మాటలను వినని వాలి, రావణాసురుడులు పతనం అయ్యారు. మహిళలు ఎంతో పరిజ్ఞానాన్ని కలిగి ఉండేవారని చెప్పేందుకు ఇవి నిదర్శనాలు మాత్రమే. అలాగే మహాభారతంలో కనిపించే శకుంతల, తపతి, సావిత్రి, సత్యవతి, కుంతి, ద్రౌపది వంటి మహిళలు అందరూ స్వయంప్రతిపత్తి ఉన్నవారే. ఏ ఒక్కరిదీ బలహీనమైన మనస్తత్వం కాదు. ఏ ఇద్దరూ ఒకే మూసలో నుంచి వచ్చినట్లు కనిపించరు. అయితే వారందరిలోనూ ఉండే సామాన్య లక్షణం ధర్మనిరతి. తాము అనుకున్నది సాధించాలనే పట్టుదల, నిర్భయం, సంభాషణా చాతుర్యం వంటి లక్షణాలు వారందరిని విలక్షణమైన మహిళలుగా నిలుపుతాయి. ఈ విధంగా పురాణాలలో మహిళలు ఎంతో గొప్పవారుగా కనిపిస్తారు. అంతేకాకుండా కుటుంబ వ్యవస్థలోనూ, సామాజిక వ్యవస్థలోనూ వారికి సమానమైన హోదా, గౌరవం కూడా ఉండేవి.

వేదకాలంలో పరిశీలిస్తే మహిళల్లో వేదాధ్యయనం చేసిన వారే కాకుండా మంత్రద్రష్టలైన ఋషికలు కూడా ఎంతోమంది కనిపిస్తారు. యజ్ఞ, యాగాలు చేసిన వారు నిత్యం అగ్ని కార్యం నిర్వహించినవారు, తపస్సు చేసినవారు, పండితసభలలో తాత్విక పరమైన చర్చలో పాల్గొన్నవారు అనేకమంది వున్నారు. అపాల, వాక్కు, అర్చిష్మతి, మహిష్మతి, సత్పరాగ్ని వంటి 64 మంది మహిళలు వేదజ్ఞానం సంపాదించిన వారిలో ముఖ్యులు. వేదకాలంలో మహిళలకు పూజా పురస్కారాలు యజ్ఞయాగాలు, సామాజిక కార్యక్రమాల నిర్వహణలో పురుషుడితో సమానమైన వాక్కు, హోదా కూడా ఇవ్వబడ్డాయి. భార్య లేకుండా భర్త ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించేందుకు అర్హుడు కాదనే నిబంధన ఉండటంతో సమాజంలో మహిళలకు ఉన్న ప్రాధాన్యతను వెల్లడిస్తోంది. అంతేకాకుండా వేదకాలంలో వేదాధ్యయనం చేసి పేరు ప్రతిష్టలు పొంది సమాజంలో గౌరవం పొందిన మహిళలు అనేకమంది ఉన్నారు. ప్రధానంగా గార్గీ, లోపాముద్ర, మైత్రేయి ఇందుకు నిదర్శనంగా పేర్కొనవచ్చు. గార్గి గొప్ప బ్రహ్మవాదినిగా పేరుపొందింది. వేదాధ్యయనం చేసి అది పూర్తయిన తర్వాత గృహస్థాశ్రమం స్వీకరించకుండా బ్రహ్మవిద్య ప్రచారా జీవితాన్ని వినియోగించేందుకు తల్లిదండ్రులు, గురువుల నుంచి అనుమతి పొంది నియమాలకు కట్టుబడి జీవితం గడిపే మహిళను బ్రహ్మవాదిని అని అంటారు. గార్గి బ్రహ్మవాదినిగా పేరుపొందింది అంటే ఆనాటి మహిళలకు వేదాధ్యయన చేయడమే కాదు దానిని ప్రచారం చేసే అర్హత కూడా ఉండేది. అంతేకాకుండా బ్రహ్మవాదిని కావాలనుకునే మహిళలకు నిర్ణయం తీసుకునేందుకు స్వేచ్ఛ కూడా ఇవ్వబడింది. అలాగే మైత్రేయి తపస్సు చేసి గొప్ప తపస్సంపన్నురాలుగా ప్రసిద్ధిచెందింది. మైత్రేయి యజ్ఞవల్క్యుడి భార్య. యజ్ఞవల్క్యుడు సన్యాసం స్వీకరించి తపస్సు చేయభావించాడు. అందుకు భార్య అనుమతి అవసరం కనుక మైత్రేయికి విషయం తెలిపాడు. అంతేకాకుండా భార్యను పోషించే బాధ్యత భర్తది కనుక యజ్ఞవల్కుడు తాను సన్యాసం స్వీకరించాక తన భార్య జీవనం సాగించేందుకు అవసరమైన ధనాన్ని సమకూర్చాడు. ఈ విషయాన్ని భార్యకు వివరించి సన్యసించేందుకు అనుమతి ఇమ్మని మైత్రేయిని కోరాడు. అయితే భౌతికమైన సంపదకన్నా దానిని విడిచి పొందే అలౌకికమైన ఆనందం అధికంగా ఉంటుంది. కనుక తనకు కూడా బ్రహ్మ విద్యను ఉపదేశించమని కోరింది. యజ్ఞవల్క్యుడు చేసేదేమీ లేక భార్య మైత్రేయికి బ్రహ్మవిద్యను ఉపదేశించాడు. మైత్రేయి భర్తతోపాటు తపస్సు చేసింది. జీవితాన్ని ధన్యం చేసుకోవడంతో పాటు అందరికీ ఆదర్శంగా నిలిచింది. వీటన్నింటిని బట్టి వేదకాలంలో సమాజంలోనూ కుటుంబ వ్యవస్థలోనూ మహిళలకు ఉన్న గౌరవం, హోదో ఎంత ఉదాత్తంగా ఉండేదో అర్థమవుతుంది. అంతేకాకుండా అగస్త్య మహర్షి భార్య అయిన లోపాముద్ర


ఋగ్వేదంలోని రెండు భాగాలను రచించింది. చారిత్రక కాలమైన ఋగ్వేద నాగరికతా కాలంలోనూ మహిలకు పూర్తి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు ఉండేవి. స్త్రీ పురుషులకు సమానమైనా హోదా వుండేది. బాలబాలికలకు సమానమైన విద్యావకాశాలు కల్పించబడ్డాయి. అయితే బాలికలు వేదం విద్యలకంటే సాంస్కృతిక విద్యలను నేర్చుకునేందుకు ఎక్కువ ఆసక్తి కనబరిచేవారు. ఈనాడు మహిళలకు పద్ధతి అమల్లో ఉండేదికాదు. భర్త ఎంపిక విషయంలో యువతులకు పూర్తి స్వేచ్ఛ ఇవ్వబడింది. యుక్త వయస్సు వచ్చాకే మహిళలకు వివాహం చేసేవారు. కుటుంబ వ్యవస్థలో కుటుంబ యజమానిగా భర్తలతో సమానమైన గౌరవం మహిళలకు ఉండేది. కుటుంబాన్ని, ఇంటిని, తీర్చి దిద్దడమే కాకుండా వ్యవసాయ కార్యక్రమాలు, నేతపని వంటి వాటిల్లో పరుషులతో సమానంగా పాల్గొని ఉత్పాదనలో కూడా మహిళలు భూమికను పోషించాయి. వీటన్నిటికితోడు ఆర్థికవిషయాల్లో పురుషుడు తల్లి లేదా భార్యల సలహాలను కోరడం మహిళల స్థానానికి నిదర్శనంగా చెప్పవచ్చు. స్త్రీలకు ఆస్తి హక్కు ఉండేది. విధంగా సాంఘిక, మత వ్యవస్థలలోనే కాకుండా వేదకాలంలో మహిళలకు రాజకీయంగా కూడా ప్రాధాన్యత ఇవ్వబడింది. ఋగ్వేద నాగరికతా కాలంలో ప్రజాభిప్రాయాన్ని వెలిబుచ్చే సభలు ఉండేవి. వాటికి సభ, సమితి అని పేర్లు. ఈ సభలలో మహిళలకు సభ్యత్వం వుండేది. అంటే పాలనా కార్యక్రమాలలో కూడా మహిళలకు ప్రాధాన్యత ఇవ్వడం వారికి సమాజంలో ఇవ్వబడిన గౌరవానికి నిదర్శనంగా చెప్పవచ్చు. ఈ విధంగా వేదకాలంలోనూ, పురాణకాలంలోనూ మహిళలకు పురుషులతో సమానంగా హోదా, గౌరవం ఇవ్వబడ్డాయి. అందుకే ఆనాటి కుటుంబాలు, సమాజాలు, సర్వతోముఖాభివృద్ధి చెందడంతో పాటు సుఖసంతోషాలతో విరాజిల్లాయి.

మనుస్మృతిలో–

"మహిళల ఎల్లవేళలా తండ్రి, సోదరుడు, భర్త, మరుదులు వంటివారితో గౌరవింపబడవలెను. అప్పుడు ఆ కుటుంబం సర్వతోముఖాభివృద్ధి చెందుతుంది. దేవతలు సంతోషిస్తారు." అని మనువు పేర్కొన్నాడు.

ఈ విషయం అందరూ ఎల్లవేళలా గుర్తుంచుకుని ప్రస్తుత సమాజంలో మహిళలకు గౌరవ మర్యాదలను, పరుషులతో సమాన హోదాను కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఈ విషయాలను అన్నింటిని గుర్తువుంచుకొనే మదనపల్లి, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల తెలుగు శాఖావారు "75 సంవత్సరాల స్వాతంత్ర భారతంలో మహిళల అభివృద్ధి సవాళ్ళు" అనే అంశం పై రెండురోజుల సదస్సు నిర్వహిస్తూ వున్నట్లు అర్థం అవుతోంది. ఇలాంటి సదస్సు నిర్వహించడం ద్వారా మేధావులతో చర్చ జరిగి సమాజంలో కొంతైనా మార్పును తీసుకురావాలనే తపన నిర్వాహకులకు ఉన్నట్లుగా నేను భావిస్తూ వున్నాను. అందుకు సదస్సు నిర్వాహకురాలు డాక్టర్ బి.జ్యోతి గారిని అభినందిస్తూ..... వారికి సహకారాన్ని అందిస్తూ వున్న కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందంకు అభినందనలు తెలుపుతూ వున్నాను.



డాక్టర్ ఐ.ఎల్.ఎస్.చంద్రశేఖరరావు

**SP Publications**
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1, 2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

**డాక్టర్ బి. జ్యోతి**
**తెలుగు అధ్యాపకురాలు,**
**సదస్సు సమన్వయకర్త,**
**ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల,**
**మదనపల్లి.**



## నామాట

"మానవజాతి మనుగడకే ప్రాణం పోసింది మగువ" అన్న కవి మాటలు నిత్య సత్యాలు. మహిళ లేకపోతే మానవ జాతి మనుగడే ప్రశ్నార్థకం అవుతుంది. సహనం, ప్రేమ, శాంతి, క్షమాగుణం వంటి లక్షణాల కలయికే మగువ. మొక్కవోని దీక్ష, పట్టుదల, నిబద్ధత, ఆత్మస్థైర్యం ఆమెకి ఆభరణాలు. అటువంటి స్త్రీ తన ఉనికి, అస్తిత్వానికి, ఆత్మాభిమానానికి భంగం కలిగినప్పుడు అపరకాళిగాను మారగలదు. దీనికి ప్రతీకగా సాహిత్యంలోనూ, చరిత్రలోనూ మనకు అనేక ఉదాహరణలు ఉన్నాయి.


శిశువు పుట్టిన తరువాత పలికే మొదటి మాట "అమ్మ" అనే పదంతోనే భాష ఆవిర్భవించిందని చెప్పవచ్చు. మాతృభాషిని, దాని భవితవ్యాన్ని కాపాడటంలో స్త్రీ కీలక పాత్రని పోషిస్తుంది. ప్రాచీన కాలం నుంచి అనేకమంది మహిళలు తెలుగు సాహిత్య అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. మొల్ల, తాళ్లపాక తిమ్మక్క, మధురవాణి, కనుపర్తి వరలక్ష్మమ్మ, చావాలి బంగారమ్మ, ఊటుకూరిలక్ష్మీకాంతమ్మ, రంగనాయమ్మ మొదలైనవారు.

ముఖ్యంగా 20వ శతాబ్దం రెండవ దశకంలో ప్రారంభమైన స్త్రీవాద సాహిత్యం అనేక మహిళా సమస్యలపై విస్తృతమైన చర్చని జరపడంలో సహకరించింది. కేవలం సాహిత్య పరంగానే కాకుండా, సామాజికంగా స్త్రీల చిత్రీకరణ, వారి స్థాయి, హోదాలపై స్త్రీవాద ఉద్యమ సాహిత్యం దృష్టి సారించింది.

మానవాళి నిత్యశ్రేయస్సుకై, అవిరాల కృషి చేస్తున్న ఎందరో స్త్రీమూర్తుల త్యాగాలను చర్చించడానికి వేదికగా ఉపయోగపడాలన్న ఉద్దేశంతోనే ఈ సదస్సు నిర్వహణ బాధ్యతను తీసుకోవడం జరిగింది.

మేధావులు, సాహిత్యపండితులు, స్త్రీవాదులు, విద్యార్థినులు ఈ అంశంపై విస్తృతంగా అర్థవంతమైన అధ్యయనం చేసి పొందుపరచిన పత్రాలు భవిష్యత్తులో అనేక పరిశోధన అధ్యయనాలకు ఉపయోగపడాలని ఆశిస్తున్నాను.

ఈ సందర్భంగా జాతీయ సదస్సు నిర్వహణకు ఆర్థిక సహకారం అందించిన ఐ.సి.ఎస్.ఎస్.ఆర్., న్యూఢిల్లీ వారికి, మా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆర్. కృష్ణవేణి గారికి, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి, పత్ర సమర్పులకు, మిత్రులకు, విద్యార్థులకు ధన్యవాదాలు. సదస్సు నిర్వహణలో సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు.



**డాక్టర్ బి. జ్యోతి**

SP Publications
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1,
2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

**Smt. Vanaja Yarikipati**
**Lecturer in Political Science**
**Government Degree College for Women**
**Madanapalle**




## In the Words of Co-Convener

History of Indian women is full of pioneers who have broken gender barriers and worked hard for their rights. Women constitute key role on the arch of the Indian society. Though the status of Indian women in the earlier periods is very lowbut the achievements of modern Indian women are uncountable. India has completed the its 75 years as an independent nation. This successful journey of India includes the share of sacrifices and contributions of Indian women.

In the seven decades that followed, many have toiled to fulfil the vision of those who fought for freedom. India has undergone significant changes, both socio-economic and political, and seen successes on the global stage. But where do women, who constitute half of the country's citizenry, stand now in the fight for freedom, dignity, equal rights, and representation? As India celebrates the 75th anniversary of its Independence, there is a need to have a look at the status of women in contemporary India and what the is the changes to be still to brought about to achieve gender parity in all the fields of life.

I hope this seminar will act as a catalyst to throw a discussion among the Academicians, Research Scholars and Feminist groups students to discuss and debate women problems in the public sphere without hesitation. I feel it's a great privilege to be part of this National seminar and I thank ICSSR, Principal , teaching and non-teaching staff of the college and the management of IJOES Journal for helping us to bringing the seminar deliberations in the form of a book.

Thanking you all



**Vanaja Yarikipati**

**SP Publications**
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1, 2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

## Contents (విషయసూచిక)

1. స్త్రీవాద సాహిత్యోద్యమం – పరిశీలన – ఆచార్య ఎం.రామనాథం నాయుడు 1
2. దళితస్త్రీ అస్తిత్వ సంవేదనలు – ఎదారి బతుకులు – డాక్టర్ డి.శ్రీనివాసులు 7
3. స్వాతంత్ర్యోద్యమంలో మహిళాచైతన్యం – స్త్రీవాద కవిత్వంలో సామాజికత – డాక్టర్ బి. చక్రవర్తి 11
4. ప్రాచీనాంధ్ర కవయిత్రుల కవితా వైభవము – డాక్టర్ కొయ్యా శ్రీనివాసులు 15
5. ముస్లీం మైనారిటీ రచయిత్రుల కథలు – స్త్రీ ఎదుర్కొన్న సవాళ్ళు – డాక్టర్ ఎస్.గులాబ్ జాన్ 23
6. 75 సంవత్సరాల స్వాతంత్ర్య భారతంలో మహిళల అభివృద్ధి – సమస్యలు – డాక్టర్ బాశెట్టి లత 27
7. దాతి కవిత్వం – పరిశీలన – ఏ.వేంకటప్రసాదు 31
8. దేశ ఆర్థిక పునర్నిర్మాణంలో భాగస్వాములు – మహిళా వ్యవస్థాపకులు – కె. మాధవి 38
9. తెలుగు సాహిత్యంలో మహిళా కవిత్రులు – రచయిత్రులు సాహితీ సేవలో వారి పాత్ర – డాక్టర్ భూక్య జ్యోతి 43
10. స్త్రీవాద సాహిత్య అభివృద్ధిలో – మహిళల కృషి – అప్పన్న ఇనపకుర్తి 45
11. సారా ఉద్యమ నేపథ్యం – దండోరా సినిమాపాట – డాక్టర్ కె. సురేశ్ కుమార్ 49
12. పురాణ తెలుగు సాహిత్యంలో మహిళా కవయిత్రులు – పాత్ర – డాక్టర్ యల్.నాగలక్ష్మీదేవి 53
13. భారతీయ స్త్రీలు – గృహహింస – డాక్టర్ కె.లక్ష్మీనారాయణ 58
14. స్వాతంత్ర్య సాధనలో ఆధునిక తెలుగు కవయిత్రులు – పి.రవీంద్రనాథ్ రెడ్డి 62
15. కవిత్వంలో మహిళ – కొత్తపల్లి పరశురామ్ 65
16. పి సత్యవతి కథలు – స్త్రీ సమస్యల చిత్రన – డాక్టర్ ఢిల్లీశ్వరరావు సనపల 69
17. సత్యవతి కథలు – స్త్రీవాదం – డాక్టర్ నల్లపనేని విజయలక్ష్మి 75
18. శ్రీపతి కథాసాహిత్యంలో మహిళల చిత్రణ – డాక్టర్ మన్యం నరసింహులు 79
19. రాయలసీమ కథారచయిత్రులు – ఒక పరిశీలన – డాక్టర్ దండెబోయిన పార్వతీదేవి 83
20. కేంద్ర సాహితీ పీఠాన్ని అలంకరించిన తెలుగు సాహితీ సుమాలు – డాక్టర్ పి.జయచంద్రుడు 87

21. ఆచార్య సమతా బి. దేశమానె స్వీయచరిత్ర “మాతంగి దివిటి – స్త్రీ సాధికారత”
- డాక్టర్ జి. శైలమ్మ 91
22. దళిత కథల్లో స్త్రీల హక్కుల సాధన - కేశనపల్లి సోమరాజు 97
23. “భిన్న రంగాలలో మహిళలు” - షేక్ షానాజ్ బేగం 102
24. కార్మిక వర్గ స్త్రీల సమస్యలు – పోరాట చిత్రణ ‘ఒంటరిగా లేం మనం’
- గుత్తికొండ చంద్రకళ 109
25. తెలంగాణ రచయిత్రుల కథలు, స్త్రీ సమస్యల చిత్రీకరణ- డాక్టర్ బి. భవాని 115
26. శతక సాహిత్యంలో దార్ల సుందరీమణి - యన్. విద్యాసాగర్ 118
27. తెలుగు సాహిత్య ప్రకియలలో మహిళల చిత్రీకరణ, పాత్ర- ఎన్. శ్రీదేవి 122
28. స్వయంసిద్ధ నవల – స్త్రీ పాత్రలు (కోడూరి కౌసల్యాదేవి నవల)
- రాచపూడి జయసుశీల 125
29. భారత స్వాతంత్ర్యోద్యమంలో మహిళల పాత్ర - డాక్టర్ ఎల్.కస్తూరి 132
30. గ్రామీణ మహిళలు – అభివృద్ధి విజయాలు - కె. సుబ్బరాయుడు 135
31. తెలుగు సాహిత్యంలో దళిత స్త్రీల రచన - డాక్టర్ కె.విజయలక్ష్మి 138
32.ఆదివాసి మహిళలు–అభివృద్ధి, సవాళ్ళు - డాక్టర్ ఎం. మాధవి 143
33. జైమిని భారతంలో చిత్రించిన స్త్రీ స్వేచ్ఛ - గజ్జెల ప్రమీల 148
34. జీవరాగం – మానవ సంబంధాలు - డాక్టర్ ఎం. సమత,
డాక్టర్ ఎం. టి.జ్యోత్స్న 154
35.పాత్రికేయ ప్రస్థానంలో మహిళలు - డాక్టర్ టి. జాన్‌కిరణ్‌బాబు 161
36.ప్రాచీన చరిత్రలో స్త్రీ స్థానం - నోసిన వెంకటేశ్వర్లు 166
37.“స్త్రీవాద సాహిత్య అభివృద్ధిలో మహిళల పాత్ర – ఒక పరిశీలన”
- బానావత్ చంద్రకళ 169
38.“తెలుగు సాహిత్య అభివృద్ధి – స్త్రీల పాత్ర” - డాక్టర్ బి. శ్రీనివాసులు నాయక్ 173
39.తొలితరం ‘రాయలసీమ కథానికలు – స్త్రీ’(1926 నుండి 1930 వరకు)
- వేలూరు భారతి 176
40. క్రీడారంగంలో మహిళల పాత్ర - టి. సందీప్ కుమార్ 180
41.ఓల్గా కథల్లో స్త్రీ పాత్రలు - డా॥వి. కృష్ణవేణి 184
42.స్త్రీవాద భావనలు – కొత్త ఆలోచనలు – సాహిత్యం - కె.ఎస్. అన్నపూర్ణాదేవి 189
43.స్త్రీ వాద కథా పరిపుష్టి ‘వాడ్రేవు వీరలక్ష్మీ దేవి కథలు - డా.యు.ఝాన్సీ 193

❖❖❖

SP Publications
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1,
2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

# స్త్రీవాద సాహిత్యోద్యమం – పరిశీలన

**ఆచార్య ఎం.రామనాథం నాయుడు, తెలుగు శాఖాధిపతి, కర్ణాటక రాష్ట్ర సార్వత్రిక విశ్వవిద్యాలయం, ముక్త గంగోత్రి, మైసూరు.**

మొట్టమొదట మాతృస్వామ్య వ్యవస్థే ఉండేదని పురుషులు స్త్రీలను వంచించి ఆధిక్యతను కైవసం చేసుకొని పితృస్వామ్య వ్యవస్థగా దాన్ని మార్చివేశారని స్త్రీవాదులు భావించారు. అప్పటినుండి స్త్రీలు అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వచ్చిందని వారు నమ్మారు. చదువుకునే హక్కుతోపాటు స్వేచ్ఛా, స్వాతంత్ర్య సమానతా హక్కులు వారికి నిరాకరించబడ్డాయని ఈ హక్కులను పునరుద్ధరించుకోవాలని స్త్రీవాదులు అభిలషించారు. ఈ లక్ష్యంతోనే వివిధ ప్రపంచ దేశాల్లోని స్త్రీవాదులు పోరాటాలు కొనసాగించారు. స్త్రీలపరంగా ఎదురౌతున్న సమస్యలను ధైర్యంగా ప్రతిఘటించేందుకు వారు సిద్ధపడ్డారు. తమ ఉద్యమానికి సాహిత్యాన్ని కూడా సాధనంగా చేసుకొని స్త్రీలలో చైతన్యాన్ని కలిగించాలని స్త్రీవాదులు నిశ్చయించారు. ఈ నేపథ్యంలోనే తెలుగుప్రాంతాల్లో కూడా స్త్రీవాద పోరాటాలు, స్త్రీవాద సాహిత్యం, స్త్రీవాద కవిత్వం రూపుదిద్దుకొన్నాయి.

1972లో ఓల్గా "ప్రతి స్త్రీ ఒక నిర్మల కావాలి" అని ఒక కవిత రచించారు. దీంతోనే తెలుగు సాహిత్యంలో స్త్రీవాద కవిత్వం ప్రారంభమైందని స్థూలంగా చెప్పుకోవచ్చు. 1975 నుంచి ప్రారంభమైన స్త్రీవాద కవిత్వం 1985 తరువాత ఊపందుకొని ప్రభంజన ప్రాయంగా ఆంధ్రదేశమంతటా వ్యాపించింది. ఖీవఎఱఅఱంఎ (ఫెమినిజం) అనే ఆంగ్లశబ్దానికి సమానార్థకంగా స్త్రీవాదమనే తెలుగుమాట ప్రస్తుతం వాడుకలో ఉంది. ఆర్థిక, రాజకీయ, సాంఘిక, సాంస్కృతిక కారణాల మూలంగా పాశ్చాత్యదేశాల్లో ఫెమినిజం ఆవిర్భవించింది. భారతీయ స్త్రీలు విద్యకోసం, ఉద్యోగాలకోసం పర్యటనలకోసం పాశ్చాత్య దేశాలను సందర్శించారు. అక్కడ స్త్రీలచైతన్యం, ఉద్యమాలు వారిని ఆకర్షించాయి. పర్యవసానంగా తెలుగు రాష్ట్రాల్లో స్త్రీవాద ఉద్యమం వ్యాప్తి చెందింది.

సమాజాభ్యుదయానికి మహిళాప్రగతి ఒక కొలబద్ద. కేవలం ఆర్థిక, సామాజిక దోపిడీయేగాక, లింగవివక్షతకు లోనై, యుగయుగాలుగా పితృస్వామ్య పీడనకు గురైన స్త్రీజాతిని ఉద్ధరించాలన్న సంకల్పం ఈ సంస్కర్తలకు కల్గడం సబబుగానే ఉంది. ఇందులో ప్రధానంగా స్త్రీ విద్య. స్త్రీ విద్య సకల అనర్థాలకు పరిష్కారమని, దీనిద్వారా సమాజ ప్రగతికి క్రమేపి సోపానాలు నిర్మించుకుంటూ పోవచ్చని సంస్కర్తలు భావించారు. ఇందులో భాగంగా వీరేశలింగం తన సంస్కరణలను స్త్రీవిద్యావ్యాప్తితో ప్రారంభించటం గమనార్హం. ఇదొక ఉద్యమరూపం దాల్చింది. ఊరూర స్త్రీ సమాజాలు వెలిశాయి. ఆ సమాజాలకొక చిన్న గ్రంథాలయం, కొన్ని సమావేశాలు, గోష్టులు, గృహనిర్వహణకే కాక నిత్య జీవితానికి ఉపయోగపడే కొన్ని చేతికళలు. ఇది ప్రాథమిక స్థాయిలోనే జరిగిన మాట వాస్తవం. అయితే, అప్పటికిదొక పెనుమార్పు. స్త్రీ రచయితలు పుట్టుకొచ్చారు. స్త్రీలకోసం ప్రత్యేక పత్రికలు వెలిశాయి. స్త్రీ సంపాదకులు రూపొందారు. భండారు అచ్చమాంబ, పులుగుర్తి లక్ష్మీనరసమాంబ, ఉన్నవ లక్ష్మీబాయమ్మ, ఓరుగంటి సుందరీ రత్నమాంబ, బుద్ధవరపు వరలక్ష్మమ్మ, కొటికలపూడి సీతమ్మ మొదలైనవారు వీరిలో కొందరు మాత్రమే. 'హిందూసుందరి', 'జనానా', 'కామేశ్వరి', 'చింతామణి', 'సావిత్రి' లాంటి మహిళాపత్రికలు వెలువరించారు. అనేక చిన్న చిన్న గ్రంథాలు వెలువడ్డాయి. స్త్రీవిద్య... బాల్యవివాహాలు, లలితకళలు మొదలైన విషయాలపై స్త్రీలు రాసిన అనేక వ్యాసాలు ప్రచురింపబడ్డాయి. ఈ ఉద్యమ విశిష్ట లక్షణం ఏమిటంటే విద్యా విషయకంగా, సాంస్కృతికంగా వీరు సాధించింది అప్పటికాలానికి గణనీయమైంది.

ఈ పునాది నుంచి స్త్రీలు పైకి ఎదిగి, ప్రతి సంవత్సరం జరిగే జిల్లా సాంఘిక మహాసభలకు, మహిళా ప్రతినిధులు హాజరవటం ఒకవిశేషం. ఈ సాంఘిక సభలే 19వ శతాబ్దాంతానికి రాజకీయ సభలుగా మారి, జాతీయోద్యమంలో భాగమయ్యాయన్న విషయాన్ని మనం ఇక్కడ గుర్తుంచుకోవాలి. జాతీయోద్యమానికి సాంఘికోద్యమాలు ఒక బలమైన నేపథ్యంగా పని చేశాయన్న చారిత్రక వాస్తవాన్ని ఇక్కడ మనం గమనించగలం.

వీరేశలింగం ఈ స్త్రీ చైతన్యానికి మూలపురుషుడు. స్త్రీలకోసం ప్రత్యేక గ్రంథాలు, పత్రికలు, సమాజాలు మొట్టమొదట ప్రారంభించింది ఆయనే. స్త్రీ విద్యతో వచ్చిన చైతన్యం ఆలంబనంగా బాల్యవివాహాలు, కన్యాశుల్కం, వితంతు పునర్వివాహాలు, భోగం మేళాలు, మత్తుపదార్థాల సేవనం లాంటి సాంఘిక సమస్యలపై ఆయన ఉద్యమాలు నిర్మింపబూనాడు. వీటిలో గణనీయమైన కృషి వితంతు పునర్వివాహాల అంశంపై జరిగింది. పునర్వివాహాలను ప్రోత్సహించి, జరిపించి, వారికోసం ప్రత్యేకంగా యిళ్ళు కట్టించి, జీవనోపాధి కల్పించాడు. వితంతు శరణాలయాన్ని స్థాపించాడు. అత్యంత హేయమైన స్థితిలో ఉన్న స్త్రీలకోసం 'పతిత జనోద్ధరణ శాలలను' ఏర్పాటు చేశాడు. కన్యాశుల్క సమస్యపై గురజాడ తన రచనల ద్వారా వీరేశలింగానికి ఆసరా ఇచ్చాడు. ఈ కృషిలో ప్రధానంగా ఆయనకు సాయపడింది ఆయన సతీమణి రాజ్యలక్ష్మమ్మ. చరిత్రలో మరుగున పడిపోయిన ఆమె ఒక మహామనిషి. ఆమె అండదండలు తన స్వీయచరిత్రలో వీరేశలింగం కొనియాడాడు. చల్లపల్లి బాపయ్య, బసవరాజు గవర్రాజు ఆయనకు చేదోడువాదోడుగా నిల్చారు. కాకినాడ వాస్తవ్యుల, వైశ్య జమీందారు పైడా రామకృష్ణయ్య ఆర్థిక సహాయాన్ని ఎంతో ఉదారంగా ఉద్యమానికి అందచేశాడు.

సాంఘికశుద్ధి పేరుతో జరిగిన ఉద్యమంలో వీరేశలింగం, రఘుపతి వెంకట రత్నంనాయుడు కలిసి కృషి చేశారు. అప్పటికే బ్రహ్మసమాజం ఆరంభమైంది. సాని నృత్యాలను నిర్మూలించటం, మద్యపానాన్ని విసర్జించటం ఈ ఉద్యమ లక్షణం. దేవదాసీ సమస్య అనాదిగా సమాజంలో ఉంటూ వచ్చింది. మతంలో ముడిపడ్డ ఈ సమస్య సమాజనీతిని భగ్నపర్చటమేకాక, స్త్రీని, స్త్రీ శరీరాన్ని భోగ్యవస్తువులుగా పరిగణించింది. దేవదాసీ వ్యవస్థ కేవలం సానివృత్తిగా దిగజారింది. దీంతో సంగీత నృత్యంలాంటి లలిత కళలకు మచ్చ ఏర్పడింది. వీరేశలింగం, నాయుడుగార్లు చేపట్టిన ఈ ఉద్యమం పరిమితంగానైనా అనేక సత్ఫలితాలను సాధించింది. వేశ్యావృత్తి ఏ సామాజిక ఆర్థిక వ్యవస్థలోను నిర్మూలింపబడలేదు. కానీ నైతిక స్థాయిని పెంచి స్త్రీని మరింత గౌరవంగా చూచే ధోరణి పెరిగింది.

1975 నాటికి చెదురు మదురుగా ప్రారంభమై 1980 నాటికి నిర్దిష్టతను సంతరించుకొని 1985 తరువాత ఊపందుకొని తెలుగు సాహిత్యానికి కొత్త వస్తువును, కొత్త జీవిత దృక్పథాన్ని అందించిన స్త్రీవాద సాహిత్యోద్యమం తీవ్రమైన వ్యతిరేకతను ఎదుర్కోవాల్సి వచ్చింది.

స్త్రీవాదోద్యమం తెలుగు సాహిత్యంలోకి ముట్లు, ముట్లుడటం, తెల్లబట్ట, సంభోగం, ప్రసవం, గర్భస్రావం, ఉమ్మనీరు, ఉచ్చగుడ్డలు మొదలైన వాటిని కవితావస్తువులు తీసుకుని వచ్చిందని నిరసనగా మాట్లాడటం జ్వాలాముఖితో మొదలైంది. (1992) యస్వీ సోమసుందర్ ఆయనకు తోడయ్యాడు. అద్దేపల్లి వంటివారు కూడా జతగూడారు. ఈ దాడిని ఎదుర్కోడానికి ఓల్గా, కొండేపూడి నిర్మల, పద్మలత, జయప్రభ, కాత్యాయని వంటివారు చర్చలోకి దిగారు. దాంతో స్త్రీవాద సాహిత్య వస్తుగౌరవాన్ని నిరాకరించేవాళ్లు రెండు శిబిరాలుగా వాదవివాదాల్లోకి దిగటం జరిగింది. తెలుగు సాహిత్యవస్తువుకు సంబంధించిన వివాదం ఒకటి 1988లోనే ఫెమినిస్ట్ స్టడీసర్కిల్ వారు ప్రచురించిన మూడుతరాలు అనువాద నవలను ఆధారంగా చేసుకొని సాగింది.

SP Publications
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1,
2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

'లైంగిక స్వేచ్ఛను' ఆదర్శంగా ఆమోదించాల్సిన ఆ నవల ప్రతిపాదిస్తే అదెంతవరకు సమంజసమని మహీధర రామ్మోహనరావు, రంగనాయకమ్మ, సుమతి, కేతవరపు రామకోటిశాస్త్రి వంటి వారెందరో చర్చించారు. అది నవల కావటం, అందునా అనువాద నవల కావటం, ఆ నవల ప్రతిపాదించే స్త్రీ పురుష సంబంధ వ్యవస్థను ఆమోదించగల భావజాలం కలిగివున్న నవలారచయితలు అప్పటికి ఓల్గాతప్ప మరొకరు లేకపోవటం – ఈ మొదలైన కారణాలవల్ల అది ఆనాటి సాహిత్య విమర్శరంగాన్ని ఎక్కువ ప్రభావితం చేయలేకపోయింది.

ఇంకొక నాలుగేళ్ళ కాలం ముందుకు వచ్చి స్త్రీవాద దృక్పథాన్ని గురించిన అవగాహనతో చైతన్యవంతులై రాసే స్త్రీల సంఖ్య ఎక్కువవుతున్న తరుణంలో స్త్రీవాద కవిత్వ వస్తువు మీద, భాషమీద వచ్చిన వ్యతిరేక విమర్శను తిప్పికొట్టే ప్రయత్నాలు జరిగాయి. స్త్రీవాద దృక్పథం, స్త్రీవాద ఉద్యమం అభివృద్ధికరమైనవి కనుక వాటిని మొత్తంమీద సమర్థించి నిలబెట్టే ప్రయత్నం జరిగింది. స్త్రీవాదులు పితృస్వామ్యం మీద చేసే దాడిని వర్గపోరాటంలో భాగంగానే చూడాలని చెప్పి వరవరరావు స్త్రీ శరీర ధర్మాలచుట్టూ ఒక అసహజ సాంస్కృతిక ఆవరణం రూపుకట్టుకొన్నప్పుడు దానిని బద్దలు కొట్టటానికి స్త్రీలు శరీర ధర్మాలను గురించి రాస్తే తప్పేమిటి? అని ప్రశ్నించటం ఇందులో భాగమే. బూతుమాటలో కాక ఉద్దేశంలో ఉంటుందని, స్త్రీవాద కవులు శరీర ధర్మాల గురించి చెప్పినా, సృష్టికార్యాన్ని వర్ణించినా, ప్రసవబాధా విషాదాన్ని పలికించినా దానివెనుక ఉన్నది లైంగిక రాజకీయాల దుర్మార్గం విప్పి చెప్పాలన్న తపనే కనుక అది బూతు కానేరదని ఆయన అభిప్రాయపడ్డాడు. పాపినేని శివశంకర్ కూడా అసభ్యత, అశ్లీలత గురించి రాసే సందర్భంలో స్త్రీవాద కవిత్వ వస్తువును బూతు అనటానికి వీల్లేదన్నాడు.

ఈ వాదోపవాదాల యుద్ధ వాతావరణం, ఆ యుద్ధాన్నే స్త్రీవాద కవులకు కవితావస్తువు చేసింది. పాటిబండ్ల రజని 'క్షుద్రానందం', కొండేపూడి నిర్మల 'స్లీపింగ్ పార్టనర్స్', జయప్రభ 'సోమిదమ్మలు'' సాహిత్యంలో మరి కనిపించరని, మందరపు హైమవతి 'నీలి కవితలే రాస్తాము', ఓల్గా 'ఔను మేం గయ్యాళులమే' వంటి కవితలు ఈ క్రమంలో వచ్చినవే.

స్త్రీవాద సాహిత్యం ఎవరు రాయాలి? – అనేది కూడా మరొక ప్రశ్న. ఈనాడు సాహిత్య వస్తువంటే ఎక్కడినుంచో సేకరించి తెచ్చుకొనేది కాదు. రచయిత జీవిత కార్యాచరణ సారాంశం. కనుక ఎవరి జీవితం గురించి వాళ్ళే చెప్పుకోవాలి. వాళ్ళయితేనే బాగా చెప్పుకోగలుగుతారు అని చాలామంది విశ్వసిస్తున్నారు. స్త్రీల గురించి స్త్రీలు, దళితుల గురించి దళితులు, విప్లవకారులు గురించి విప్లవకారులు ఇలా రాసుకొన్నప్పుడే ఆయా జీవితాలలోని అనుభవోద్వేగాల గాఢత నిజాయితీతోను విశ్వసనీయంగానూ తెలియవస్తుందని భావిస్తున్నారు. "స్త్రీలకోసం ఎవరు రాసినా అది సగం న్యాయమే అవుతుంది. స్త్రీవాద సాహిత్యోద్యమం బలపడిన క్రమంలో 1985 తరువాత స్త్రీలు తమ గురించి తామే చెప్పుకోగలరు. ఇక పురుషులు వాళ్ళ గురించి ఏమీ చెప్పనక్కరలేదని స్పష్టంగానే ప్రకటించారు. స్త్రీవాద సాహిత్యానికి స్త్రీలే సృష్టికర్తలు అన్న అభిప్రాయం బలంగా ముందుకు వచ్చింది. జయప్రభ, ఓల్గా మొదలైన వాళ్ళు దీనిని గట్టిగా ప్రచారం చేశారు.

స్త్రీలే స్త్రీవాద సాహిత్యాన్ని సృష్టించగలరంటే అది పొరపాటవుతుంది. స్త్రీలు సృష్టించినదంతా స్త్రీవాద సాహిత్యం కాలేదు. స్త్రీవాద దృక్పథం స్త్రీలందరికి సహజ సిద్ధమూ అంటే కాదు. ప్రయత్నపూర్వకంగా సాధించుకోవలసిందే. అటువంటప్పుడు స్త్రీవాద దృక్పథంతో పురుషులు రాసింది కూడా స్త్రీవాద సాహిత్యమే అవుతుంది కదా! స్త్రీలు మాత్రమే స్త్రీవాదం సాహిత్యం రాయగలరనే దానిని సిద్ధాంతంగా అంగీకరిస్తే సాహిత్య

SP Publications
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1, 2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

సృజన అనుభవాలను ప్రాతిపదిక అయిన సాధారణీకరణ సూత్రాన్ని నిరాకరించినట్లే అవుతుంది. డిక్లాస్ కావటం అనేమాట కూడా మరొకటి ఉంది. విభిన్న వర్గాలున్న సమాజంలో మనిషి తన చైతన్యంతో తన వర్గంనుండి విడిపోయి కొత్త వర్గపు మనిషిగా మారవచ్చు. స్త్రీలు మాత్రమే స్త్రీవాద సాహిత్యం రాయాలంటే దీన్నికూడా నిరాకరించినట్లే.

అయితే స్త్రీలే స్త్రీవాద కవిత్వం రాయాలన్న ప్రచార బలంవల్లనో లేక గొప్ప ఉద్వేగంతో, ఉక్రోషంతో, ఆక్రోశంతో ఇన్నాళ్ళు తమకు తెలియని జీవితపార్శ్వాలను కవితావస్తువుగా చేస్తుంటే, స్త్రీల జీవిత పార్శ్వాలను పట్టుకొనలేమన్న సంకోచం చేతనో ఏమో పురుషులు చాలా తక్కువ సందర్భాలలో మాత్రమే స్త్రీ సమస్య గురించి కవిత్వం రాశారు. జీవితాన్ని నింపాదిగా చర్చించటానికి వీలైన కథల విషయంలో మాత్రం పురుషులు స్త్రీవాద సాహిత్యోద్యమాన్ని గుణాత్మకంగానే ప్రభావితం చేశారు. చేస్తున్నారు. కేతు విశ్వనాథరెడ్డి, కవనశర్మ, బొమ్మిడి జగదీశ్వరరావు – స్త్రీ జీవితాల్లోకి తాము పరకాయ ప్రవేశం చేసి తెలుసుకొని రాశారా అన్నట్లుగా స్త్రీల గురించి కథలు రాస్తున్నారు. మరి పురుషులు రాశారు కనుక దీన్ని స్త్రీవాదసాహిత్యం కాదనటం సమంజసమా? బమ్మిడి జగదీశ్వరరావు కథల సంపుటం రెక్కలగూడు (1996) కుముందుమాట రాస్తూ ఓల్గా స్త్రీలు రాసింది మాత్రమే స్త్రీవాద సాహిత్యం అనే అభిప్రాయం బలంగానే ఉందని చెప్తూ, వ్యతిరేక పరిస్థితుల మధ్య రాస్తున్న స్త్రీలు తమది సాహిత్యం కాదని, శిల్పం లేదని తేలిక చేసే వర్గాల, సాహిత్య పీఠాధిపతుల దాడిని ఎదుర్కోడానికి, తమను గట్టిపరచుకోడానికి స్త్రీలు రాసిందే స్త్రీవాద సాహిత్యం అని చెప్పుకోవలసి వచ్చిందని అది ఒక వ్యూహంలో భాగమని పేర్కొంది. నిబద్ధత లేని రచయితల నుండి స్త్రీవాద సాహిత్యాన్ని రక్షించుకొనటానికి కూడా ఇది పనికొచ్చే మార్గమని ఆమె అభిప్రాయం. స్త్రీవాద సాహిత్యానికి నిర్దిష్ట మార్గం లక్ష్యం ఏర్పరచుకోగలిగాం కనుక ఇప్పుడు స్త్రీ సమస్యలను స్త్రీల జీవిత కోణం నుండి నిజాయితీతో చిత్రించగలిగిన పురుష రచయితలను స్త్రీవాదులుగా గుర్తించటానికి వాళ్ళ సాహిత్యాన్ని స్త్రీవాద సాహిత్యంగా ఆమోదించటానికి అభ్యంతరం లేదని రాసింది.

స్త్రీవాదం మీద కానీ, స్త్రీ వాద సాహిత్యం మీద కానీ తరచువచ్చే అభ్యతరాలను ప్రస్తావించకపోతే మన అవగాహన సమగ్రం కాదు. ఆ అభ్యంతరాలు 1. పురుష ద్వేషాన్ని రెచ్చగొడతాయి 2. కుటుంబ విచ్ఛిన్నతను ప్రోత్సహిస్తాయి. 3. లైంగిక సంబంధాలలో స్వేచ్ఛను ప్రబోధిస్తాయి. ఈ అభ్యంతరాలకు మూలం విమర్శను విమర్శగా స్వీకరించకపోవటంలోను, ద్వేషంగా అర్థం చేసుకొనటంలోను ఉంది. స్త్రీ పురుషులు రెండే జాతులు కనుక స్త్రీలు తాము కోల్పోయిన అవకాశాల గురించి మాట్లాడితే దానికి బాధ్యులుగా రెండవ జాతి రంగం మీదికి రావటం అనివార్యం. పురుషుడి అధికారం ప్రయోజనాలు ప్రధానంగా కొనసాగుతున్న వ్యవస్థలను విమర్శకు పెట్టినప్పుడు అది పురుషుడి మీద ఎక్కుపెట్టిన విమర్శనాస్త్రంగా కనడటం అందులో భాగమే. ఇక్కడ పురుషుడు వ్యక్తికాదు. తరతరాలుగా రాజకీయార్థిక అధికారం అనుభవిస్తూ వస్తున్న వ్యవస్థ కుటుంబం, మతం అన్నీ అందులో భాగమే. ఆయా వ్యవస్థల అణచివేత రాజకీయాలను ప్రశ్నిస్తూ వాటిమీద విమర్శ పెట్టటం ఎక్కడ ప్రారంభించి వాటినెట్లా సవరించుకోవాలో తేల్చుకోవటం కోసమే కాని ద్వేషం దాని అసలు సారంకాదు. ఆశను, ఆకాంక్షను స్త్రీలు వ్యక్తం చేయటం, ఆచరణ కార్యక్రమాన్ని రూపొందించి ప్రకటించడం అంతిమ పరిణామం. ఈ లక్షణాలు వేరే వేరే రచనల్లో విడి విడిగా వ్యక్తం కావచ్చు. లేదా ఒకదానికి ఒకటి అనుబంధంగా ఒకే రచనలోనూ భాగం కావచ్చు.

SP Publications
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1,
2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

స్త్రీ తనను తాను మనిషిగా గుర్తించుకొనే క్రమంలోనే తన సుఖదుఃఖానుభవాలను, అనుభూతులను, ప్రకటించే సాహసం చేయగలుగుతుంది. ఈ గుర్తింపు లేక ముందు సాహిత్య సృజన రంగంలో స్త్రీలే లేరు. ఉన్న నలుగురైదుగురైనా స్వీయ సుఖదుఃఖాలను సాహిత్య వస్తువుగా మలుచుక కొనలేకపోయారు. స్త్రీ పురుష సమానతాదృష్టి అభివృద్ధి చెందిన ఆధునిక యుగంలో కూడా భావ అభ్యుదయ విప్లవ కవితా ఉద్యమాలలో ఇందుకు అవకాశాలు కలిసి రాలేదు. పితృస్వామిక సామాజిక నిర్మాణ స్వరూప స్వభావాలను బయట పెట్టిన స్త్రీవాదం స్త్రీని అంతటా అంచులకు నెట్టివేయబడిన తన స్థితి గురించిన స్పృహ కలిగించింది. పురుష ప్రపంచంలో తానెంత పరాయికరణకు గురౌతున్నాదో తెలియ చేసింది. పురుష సమాజ ప్రయోజనాలకు అనుగుణంగా నిర్వచించబడిన తను, తన దేహం, తనకియ్యబడిన నమూనా పాత్రలు స్వీయాభివృద్ధికి ఎంత అవరోధంగా వున్నాయో తెలిసివచ్చింది. ఈ తెలివిలో సాహిత్య సృజన ప్రారంభించటమంటేనే స్త్రీ తనను తాను మానవిగా వ్యక్తీకరించుకోనటం. తన శరరీరం, తన హృదయం, తన మెదడు – వీటి అనుభవ స్థితిగతులు గురించి స్త్రీలు తను మాత్రమే చెప్పగలిగినవి స్త్రీవాద సాహిత్యాన్ని అంతకుపూర్వపు సాహిత్యంకంటే భిన్నంగా కొత్తగా నిలబెట్టాయి. అదే సమయంలో ఆ శరీరంతో, హృదయంతో మెదడుతో స్రీ ఇటు కుటుంబంలోను అటు సమాజంలోను తోటి మనుషులతో రకరకాల సంబంధాల్లోకి వస్తూ పొందుతున్న అనుభవాలను, ఆశాభంగాలను సాహిత్య వస్తువుగా చేయగలిగింది స్త్రీవాదం. స్థూలంగా చూస్తే కవిత్వంలో శరీర చైతన్య కథాసాహిత్యంలో కౌటుంబిక సామాజిక చైతన్యం ఎక్కువగా వ్యక్తమైనట్టు కనిపిస్తుంది. సూక్ష్మంగా చూచినపుడు కవిత్వంలోనూ కౌటుంబిక సామాజిక జీవితానుభవాల వ్యక్తీకరణ కథలల్లోనూ శరీరం గురించిన అనుభవాల వ్యక్తీకరణ కనిపించక మానవు. మానవ సంబంధాలపై చేసిన నిశిత విశ్లేషణ నుండి రూపొందించిన స్త్రీవాద సాహిత్యం స్త్రీకి స్త్రీకి మధ్య ఉండే సంబంధాల గురించి కూడా ఒక నూతన దృక్పథాన్ని వ్యాప్తిలోకి తెచ్చింది. 'స్త్రీకి స్త్రీయే శత్రువు' అన్న పితృస్వామిక నీతిని విజయవంతంగా తిప్పికొట్టి స్త్రీకి స్త్రీకి మధ్య ఉండవలసిన స్నేహాన్ని ఒక విలువగా ప్రతిపాదించింది. మానవ సంబంధాలలో శత్రుత్వమేదైనా ఉంటే ప్రయోజనాలు సంఘర్షించే స్త్రీ పురుష జాతుల మధ్య ఉంటాయి. కానీ స్థాయి భేదాలలో పీడనను అణచివేతను ఎదుర్కొనే స్త్రీలమధ్య ఉండదు. ఉన్నట్లు ఇన్నాళ్ళు నమ్మింపచేయడం ఆధిపత్య రాజకీయాలలో భాగమే. ఆధిపత్య రాజకీయాల స్వభావాన్ని అర్థం చేసుకొంటున్న స్త్రీలు దీనిని సులువుగానే గుర్తించారు. అందువల్లనే స్త్రీవాద సాహిత్యానికి స్త్రీకి స్త్రీ శత్రువన్న భ్రమను బద్ధలు కొట్టడం, స్త్రీల మధ్య అభివృద్ధి చేసుకోవలసి స్నేహ సంబంధాల ఉగ్గరించి అవగాహన పెంచటం ఒక ప్రధాన కార్యక్రమమైంది. శత్రువులెవరు? మొదలైన కథలలో ఓల్గా చర్చించింది ఆ అంశాన్నే. రంగనాయకమ్మ రాసిన 'మురళీ వాళ్ళమ్మ', కుప్పిలి పద్మ రాసిన 'మంచుతెర' మొదలైన కథలలో కోడళ్ళకు సమస్యలెదురైనపుడు కొడుకుల పక్షంకాక అత్తలు కోడళ్ళ పక్షం వహించడం అంటే ఒక నూతన మానవ సంబంధాల నేర్పరచుకొనటానికి చైతన్యవంతులై ప్రయత్న పరులు కావటమే. మృణాళిని రాసిన 'కోమలి గాంధారం' కథలలో అత్తాకోడళ్ళెప్పుడూ ఒక పక్షమే.

ఆ రకంగా మానవ సంబంధాలను ఉదాత్రీకరించే అసలైన సాహిత్య స్వభావాన్ని జీవలక్షణంగా చేసుకొని వస్తున్న స్త్రీవాద సాహిత్యం స్త్రీ పురుష సంబంధాలపై, కుటుంబ సంబంధాలపై, సామాజిక సంబంధాలపై విమర్శాశాస్త్రంగా పదునెక్కింది. స్త్రీలకు స్వస్వరూపజ్ఞాన చైతన్యాలను కలిగించటంలో విజయం సాధించింది. స్త్రీ పురుష సంబంధాలలో కుటుంబంలో ప్రజాస్వామిక సంబంధాల నిర్మాణం గురించిన ప్రేరక శక్తి అయింది. భ్రమలను బద్దలుకొట్టి వాస్తవాలకు చేరువ చేయటం ద్వారా వాస్తవ సామాజిక భూమిక మీద మానవ సంబంధాల పునర్మిర్మాణానికి వాగ్దానం చేసింది.

స్త్రీవాదం, స్త్రీవాద సాహిత్యం లేకపోతే లైంగిక వివక్ష విశ్వరూపం మనకు తెలిసేది కాదు. పెళ్ళి గురించి, ఆదర్శ దాపంత్యాల గురించి, కుటుంబం గురించి తరతరాలుగా తగని అల్లికపనితో, శిల్పనిర్మాణంతో కల్పనాకమనీయంగా సృష్టించబడిన భ్రమలు చెదిరిపోయేవికావు. వంటింటి నుండి వ్యాపార, రాజకీయ ప్రపంచం వరకు స్త్రీలను అణచివేస్తూ వంటరి వాళ్ళుగా చేస్తున్న 'రాజకీయాల' స్వరూపం, స్వభావం – అవగతమయ్యేవికావు. స్త్రీకి శరీరం వుందని – స్పందనకు, వేదనకు అది ఆటపట్టని, స్త్రీకి – మెదడు వుందని అది చైతన్య విలసితమని ఏ నాటికి రుజువయ్యేదే కాదు. అని, ఇంతటి జ్ఞానచైతన్యాల ప్రసారానికి వినిమయ సాధనమైంది కనుకనే స్త్రీవాదాన్ని, స్త్రీవాద సాహిత్యాన్ని మనం అనుకూల దృక్పథం నుండి చూడాలి.

**ఉపయుక్త గ్రంథాలు**


1. తెలుగు సాహిత్య సమీక్ష, 1985 – నాగయ్య.జి., నవ్యపరిశోధక ప్రచురణ, తిరుపతి.
2. తెలుగు సాహిత్య చరిత్ర, 1998 – శాస్త్రి, ద్వా.నా. ప్రతిభ పబ్లికేషన్స్, హైదరాబాద్.
3. తెలుగు సాహిత్య చరిత్ర, 2021 – సిమ్మన్న వెలమల, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, విజయవాడ.
4. తెలుగు సాహిత్య చరిత్ర, 1996 – కొర్లపాటి, శ్రీరామమూర్తి, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్.
5. సమగ్రాంధ్ర సాహిత్యం, 2013 – ఆరుద్ర, తెలుగు అకాడమీ, హైదరాబాద్.
6. ఆధునికాంధ్ర కవిత్వము సంప్రదాయాలు – ప్రయోగాలు, 2015 – నారాయణరెడ్డి, సి., విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్.


❖❖❖

# దళితస్త్రీ అస్తిత్వ సంవేదనలు – ఎడారి బతుకులు

**డాక్టర్ డి.శ్రీనివాసులు, తెలుగు అధ్యాపకులు, ఎన్.టి.ఆర్.ప్రభుత్వ డిగ్రీ కళాశాల, వాల్మీకిపురం.**

ఎండపల్లి భారతి మట్టిలోమాణిక్యం. ఆమె 2016 లో "ఎడారి బతుకులు" కథాసంపుటి ద్వారా అనతికాలంలోనే మంచిపస కలిగిన రచయిత్రిగా పేరుతెచ్చుకున్నారు. పూర్వ చిత్తూరుజిల్లా మదనపల్లె సమీపంలోని గారబురుజు, కర్ణాటక సరిహద్దుల్లోని ముదిమడుగు ప్రాంతాలలోని దళితస్త్రీల జీవితాలు ఎడారి బతుకుల్లో కథలకు ఇతివృత్తాలు. ఎడారి బతుకుల్లో సహజమైన శాస్త్రీయ భౌతికవాదం, నిసర్గమైన దళితవాదం, సూక్ష్మమైన దళితస్త్రీవాదం, విపులం, విస్పష్టం, బలమైన దళితస్త్రీ అస్తిత్వ సంవేదనలు కనిపిస్తాయి. భారతి దళితజీవితాల్ని దూరం నుండి చూసి, సానుభూతి చెంది రాసిన రచయిత్రి కాదు. ఆ దళిత జీవితాన్ని తాను స్వయంగా జీవించి, ఆ కష్టాన్ని, ఆ నొప్పిని అనుభవించి రాసిన రచయిత్రి కావడం వల్ల కథల్లో ఆ సహజత్వం కొట్టొచ్చినట్టు కనబడుతుంది. అందువల్ల 'ఎడారి బతుకులు' లాంటి రచనల్ని ఆమెలాంటివాళ్ళు మాత్రమే రాయగలుగుతారు. ఎడారి బతుకుల్లోని కథలు దళితుల జీవితాల్ని వర్ణిస్తాయి. దళితస్త్రీల జీవితాల్ని విపులంగా వర్ణిస్తాయి. ఆ జీవితాల్లోని సమస్యల్ని చూపి, ఇంత దుర్భరమైన జీవితాలు ఇంకా ఉన్నాయా? ఇంత అణచివేత, ఇంత అన్యాయం ఇంకా జరుగుతున్నదా? ఇంత అనాగరికత ఇంకా ఉందా? అని విస్మయం చెందేలా చేస్తాయి. మనల్ని బాధపెడతాయి, కన్నీరు పెట్టిస్తాయి. కానీ సదరు సమస్యలకు పరిష్కారాలు చూపే ప్రయత్నం చెయ్యాల్సిన స్థాయిలో చెయ్యలేదు. ఈ కథల్లోని దళితస్త్రీ అస్తిత్వం గాని, దళిత అస్తిత్వం గాని అస్తిత్వవాద స్థాయికి చేరుకోలేదు. దానికి కారణం భారతి మెతకస్వభావి కావడం, తన అధ్యయన పరిమితులు, తన లక్ష్యాల పరిమితులు. ఆమె పెద్దగా చదువుకోలేదు. అయినా నిసర్గమైన ప్రతిభతో ఆమె దళిత జీవితాల్ని, దళితస్త్రీ జీవితాల్ని అక్షరబద్ధం చేసి భద్రపరుస్తున్నారు. అధ్యయనంతో వచ్చిన తెలివితేటలతో సైద్ధాంతికంగా కాకుండా అనుభవపూర్వకంగా పడ్డ ఆవేదనతో మౌలికంగా ప్రశ్నిస్తున్నారు. అందువల్ల ఎడారి బతుకులు చర్చనీయమైంది.

శ్రమజీవులు కాబట్టి దళితస్త్రీలకు కుటుంబంలో నిర్ణయాధికారం ఉంటుందన్నది ఒక సాధారణ అభిప్రాయం. భారతి గారి కథల్ని చూస్తే ఈ అభిప్రాయాన్ని కొంతవరకూ సడలించుకోవాల్సి వస్తుంది. ఎడారి బతుకుల్లోని 'అంటిత్తులు' కథలో రంగమ్మత్త, రామ్మామ అని ఇద్దరు ఒద్దికైన దంపతులున్నారు. రంగమ్మ రామన్న మనసు గెలిచింది. అతనితో ఇంటి చాకిరీ, ఒంటి చాకిరీ అంతా చేయించుకుంటుంది. వాళ్ళ ఒద్దిక అలాంటిది. అందుకే ఊర్లోనివాళ్ళు ఆ జంటకి అంటిత్తులు అని మారుపేరు పెట్టుకున్నారు.'తాగుబోతు' కథలో లచ్చుమత్త మొగుడు కొండప్ప మొహమాటపెడితే ఒకసారి సారా తాగుతుంది. రుచిమరిగిన లచ్చుము తర్వాత మొగునికి తెలియకుండా దొంగచాటుగా తాగుతూ పచ్చి తాగుబోతుగా తయారవుతుంది. ఆరోగ్యరీత్యా వైద్యుల సలహామేరకు కొండప్ప తాగడం మానేసినా లచ్చుము తనకోసం సారా తెపించుకునే సాధికారత కలిగుంది. 'తప్పేది ఒప్పేది' కథలో కడింటి వదిన ఎవరు ఆకలితో ఉన్నా అంత కడిపెట్టే మనసు, అధికారం కలిగుంది. చివరకు తను పదిమందితో ఒళ్ళు పంచుకున్నా ఆమె భర్త ఆమెని ఏమీ అనడు. కానీ ఈ సకృత్తు ఉదాహరణలు తప్ప ఎడారిబతుకుల్లోని ప్రతి కథలో, ప్రతి ఇంట్లో స్త్రీ కుటుంబంలో నిర్ణయాధికారం లేకపోగా నానారకాల అణచివేతకు, హింసకూ గురవుతుంది. దీన్ని 'ఆవైతే పేయదూడ ఆడదైతే మగపిల్లోడు' కథలో సూచనాప్రాయంగా ఇత్తలిబింది, నక్కాముట్టి, కథల్లో స్పష్టంగా చూడొచ్చు. ఈ కథల్లోని దళితుల ఇళ్ళలో ఒకపక్క స్త్రీలు మహిళలుగా

తమ అస్తిత్వాన్ని చాటుకోవడం కోసమే కాకుండా తమ కుటుంబ ఆర్థిక పరిస్థితుల్ని మెరుగుపరచుకుని మానవులుగా గౌరవాన్ని, సామాజిక అస్తిత్వాన్ని కాపాడుకోవాలని శతవిధాలా పాటుబడతారు. సంసారాన్ని నిలుపుకోడానికి నానా తంటాలు పడుతూ, కూలీనాలీ చేస్తూ, పొదుపు పాటిస్తూ ఇంటికి ఒక్కొక్క వస్తువే కొనుక్కుంటూ ఉంటారు. ఇత్తలిబింది, వాసాలమింద కప్పడం, పూలపెట్ట, బొగ్గులబట్టి, చిక్కెంటుకులు, కడుపులు కాల్చిన కందిబేడలు, నల్లడబ్బు, పసావు కథల్లో ఇలాంటి ఆరాటం కనబడుతుంది. మరోపక్క మగవాళ్ళు పనిచేసి ఇంటిని చక్కబెట్టడం కాదుకదా ఆడవాళ్ళు సంపాదించిన డబ్బుని లాక్కుని సారాకు తగలేస్తారు. చివరకు ఆడవాళ్ళు పొదుపుచేసి కొనుక్కున్న చెంబుల్ని, బిందెల్ని కూడా ఇంటినుండి ఎత్తుకెళ్ళి అమ్మేసి పేకాటలో పోగొట్టేస్తారు. అలా ఆ దళితస్త్రీల అస్తిత్వపోరాటం నీరుగారిపోతుంటుంది. కాగా ఆధునికతవల్ల మానవసంబంధాలు అడుగంటిపోవడం శీర్షిక కథ అయిన 'ఎదారి బతుకులు' 'బొగ్గు దవడకేసుకుని' 'సచ్చినోళ్ళ గేపకం' కథల్లో చక్కగా వర్ణించబడింది. 'గంగమ్మే బెదిరిపోయె' కథ చూడ్డానికి హాస్యకథలా అనిపిస్తుంది. కానీ లోతుగా పరిశీలిస్తే దళితస్త్రీలలోని ఆకలిబాధ తెలుస్తుంది.

ఒక స్త్రీ లైంగికహింసని గృహంలో మాత్రమే ఎదుర్కొంటుంది. కానీ దళితస్త్రీ ఇంటినుండి బయటినుండి కూడా లైంగికహింసని ఎదుర్కోవాల్సిన దుస్థితి ఉన్నది. 'ఈరావ్వ ఏమి తినబెట్టిందో' కథలో ఈరావ్వ, 'మొగుని పొటుకులు' కథలో సాలత్త, 'పాపం గెంగవ్వ' కథలో గెంగవ్వ ఇంటిలో మొగుళ్ళ నుండి చెప్పుకోలేని లైంగికహింసకు గురవుతారు.'అవ్వ తలపులు' కథలో లచ్చుమవ్వ రంగారెడ్డి, వరదారెడ్డి, యెల్లమోళ్ళ బుచ్చన్నలనుండి లైంగికహింసని ఎదుర్కొంటుంది. తన కోరిక తీర్చలేదన్న కసితో బుచ్చన్న చాడీలు చెప్పగా తన మగడు కూడా తనని తన్ని తగలేసి ఇంట్లోనుండి తరిమేస్తే ఒక రాత్రంతా తను బిడ్డలతోబాటు అడవిలోని ఒక సత్రంలో బిక్కుబిక్కుమంటూ గడపాల్సి వస్తుంది. ఉన్నత కులాలు దాహం తీర్చుకోదానికి, పంటలు పండించుకోడానికి బావులు చెరువులు తవ్వాల్సి వస్తే, పొలాల్లో పని చెయ్యాల్సి వస్తే దళితుల శ్రమని వాడుకోడానికి ఏమీ అడ్డురాదు. కానీ వాళ్ళకి గ్లాసుతో గుక్కెడు నీళ్ళు ఇవ్వాల్సి వస్తే కులం అడ్డొస్తుంది. తట్టలో పిడికెడు మెతుకులు పెట్టాల్సి వస్తే కులం అడ్డొస్తుంది. చివరకు వాళ్ళని తాకాల్సి వచ్చినా, వాళ్లకి దగ్గరగా కొంతసేపు ఉండాల్సి వచ్చినా కులం అడ్డొస్తుంది. కానీ వాళ్ళు చేసే కవుసుకూర తినడానికి కులం అడ్డురాదు. శ్రమజీవులైన దళితస్త్రీలను లైంగికంగా వాడుకోడానికి కులం అడ్డురాదు. ఇవి 'దప్పి' 'మాయన్న సదువు' 'కుట్టేవానికి మెట్టు కరువు' 'అవ్వ తలపులు' కథల్లో కనబడతాయి. 'సచ్చి సాధించడం' కథలో ఇద్దరు ఆడవాళ్ళు తమని హింసించి తరిమేసిన తమ మొదటి మొగుడు చనిపోతే సమాజపు కట్టుబాట్లకి కట్టుబడి ప్రస్తుతం తమ భర్తలు బతికున్నా ముండమొయ్యాల్సి వస్తుంది. దీనికి విరుద్ధంగా అంటిత్తులు, తాగుబోతు కథల్లో దళిత దంపతుల మధ్య అరమరలు లేని స్వచ్ఛమైన ప్రేమ కనబడుతుంది.

దళితుల్లో మాల, మాదిగ అనేవి కులాలు కావు. శాస్త్రవేత్తలు, మేధావులు చెబుతునట్లు అవి ద్రవిడజాతిలో ఉపజాతులు. ద్రవిడజాతిలోని భౌతికవాదదృక్పథం ఇప్పటికీ ఆ జాతుల్లో కనబడుతుంది. నాగరికత పేరుతో మానవ సంబంధాలను జటిలం చేసుకోవడం ఆ జాతి సహజలక్షణం కాదు. అగ్రవర్ణాల్లో మనషులు చనిపోయినప్పుడు దళితులకు దానంగా పెట్టే సావు బియ్యం దళితులు కూడా తినరు. అలా తింటే అరిష్టం జరుగుతుందని ఒక అభిప్రాయం ఉంది. దాన్ని సాకుగా చేసుకుని దళిత పురుషులు ఇంట్లో పెళ్ళాం పిల్లలు ఆకలితో అల్లాడుతున్నా ఆ బియ్యాన్ని అంగడిలో అమ్మేసి వచ్చిన డబ్బుతో సారాతాగి జల్సాలు చేసుకుంటారు.

'సావుబియ్యం' కథలో సావు బియ్యం వండుకుని తిన్న కథకురాలికి వాళ్ళ నాన్న అది అరిష్టం అని చెప్పగా భయపడి ఆ విషయం బోయకొండవ్వకు చెబుతుంది. అప్పుడు బోయకొండవ్వ "తిక్కల బిడ్డా, సావుబియ్యమూ, బతుకుబియ్యమూ అని ఉండవు. కాలే కడుపును చల్లార్చే బియ్యమే ఉండేది. మగ నా బట్టలు ఇల్లూ వాకిలీ అనుకోకుండా సంపారిచ్చిందంతా సారాయంగట్లో పోసేసి వస్తుంటే నువ్వు మటుకు ఏమి చేస్తావు" అని భయం పోగొడుతుంది. అలాగే 'తప్పేది ఒప్పేది' కథలో కడింటి వదిన ఊళ్లోకి వచ్చిన అతిథులను ఎవరు పట్టించుకోకపోయినా తాను చేరదీస్తుంది. అంతకడి ఉడకేసి పెడుతుంది. చాప ఇచ్చి పడుకోమని చెబుతుంది. ఊళ్ళో అమ్మలక్కలు ఆమెపై ఏమేమో గుసగుసలుపోతారు. ఆమె ఒట్టి వ్యభిచారి అని, ఊర్లో మగోల్లందరికీ ఒళ్ళు అప్పగించేస్తుందని "అయినా కూడే వేసిందో, కొత్తోడికి కొంగే పరిసిందో" అని అభాండాలు వేస్తారు. అప్పుడే అక్కడికి వచ్చిన పెద్దమ్మ ఒక పిట్టకథ చెప్పి కష్టాల్లో ఉన్న సాటి మనిషిని ఆదుకునే గుణం లేని ఆ ఆడంగుల నోళ్ళని మూయిస్తుంది. అలాగే కథకురాలు తనని నిలదీసినప్పుడు కడింటి వదిన "అదికాదు బారతమ్మా, ఒకడు నన్నడిగినాడంటే, నామింద ఎంత ఆశించుకోనుంటాడు? నేను కాదంటే ఎట్లా? అదే నేను ఎవరిమిందన్నా ఆశపడితే, వాళ్ళు కాదంటే, ఎంత వెతగా ఉంటాది? వాళ్లకు గూడా అంతే కదా. అయినా ఏమయితుందమ్మా, (….,….) అని చెబుతుంది. అలా ఈ రెండు సందర్భాల్లో దళితజాతుల్లో ఉన్న శాస్త్రీయమైన భౌతికవాదం స్పష్టంగా వెల్లడవుతున్నది. ఆ శాస్త్రీయదృక్పథం 'సమేదాసరి' కథలో కూడా కనబడుతుంది.

ఎదారి బతుకుల్లోని కథల్లో దళితభాషాసంస్కృతులు సహజశోభలతో దర్శనమిస్తాయి. వాటిని అలా పిలవడం సమంజసం కాకపోతే కర్ణాటక సరిహద్దుల్లోని పుంగనూరు రాయల్పాడు మధ్యలోని మదనపల్లె భాషా సంస్కృతులని అని పిలవవచ్చు. అది కూడా సమంజసం కాదనిపిస్తే కర్ణాటక సరిహద్దుల్లోని పుంగనూరు రాయల్పాడు మధ్యలోని మదనపల్లె ప్రాంత దళిత భాషాసంస్కృతులని పిలవవచ్చు. ఈ కథల్లోని భాష కొండకచో బూతుగా అనిపించవచ్చు. సహజత్వం పేరుతో అసభ్యభాష వాడబడిందని విమర్శకులు పెదవి విరిచి ఉండొచ్చు. కానీ అదంతా జీవితంలో భాగమైనప్పుడు దాన్ని ఎలా ఆ జీవితాల నుండి విడదీయగలం? జీవితంలో ఉన్న బూతు పుస్తకాల్లో ఎందుకు నిషిద్ధమైంది? మామూలు సందర్భాల్లో సరేగాని తీవ్రమైన, తీవ్రత అవసరమైన జీవిత సందర్భాల్ని వర్ణిస్తున్నప్పుడు కూడా భాషాపరమైన సభ్యతాసభ్యతల్ని పట్టించుకోవాల్సిన అవసరం ఏముంది? ఆ ఇంగితం రచయిత్రికి ఉంది గనుకే కొన్ని సందర్భాల్లో ఆ భాషని ఉపయోగించారు.

ఎదారి బతుకులులోని కథల్ని పరిశీలిస్తే దళితుల్ని ఉన్నత కులస్థులైన రెడ్లు నానా రకాలుగా దోపిడీ చేసేవాళ్ళని తెలుస్తుంది. అవి ఒకటి: తమ పొలాల్లో పని చేయించుకుని దళిత స్త్రీపురుషుల శ్రమని దోచుకోవడం. రెండు: తమ పొలాల్లో పనిచేస్తున్న దళితస్త్రీలని సందు చూసుకుని బలవంతంగా ఎత్తుకెళ్ళి లోబరుచుకుని లైంగిక హింసకు పాల్పడ్డం. మూడు: తమకు లోబడని దళితస్త్రీలపై దొంగతనం మొదలైన నిందలు మోపి వాళ్ళ సొంత మొగుళ్ళ చేతే తన్నులు తినిపించి ఇంట్లో నుండి వెళ్ళగొట్టి హింసించడం. 'అవ్వ తలపులు' కథలో లచ్చుమవ్వ కథ వీటికి బలమైన ఉదాహరణ. నాలుగు: దళితులను వాళ్ళు చెయ్యని నేరాలకు పట్టుకెళ్ళి, దొంగతనం అంటగట్టి, అమానవీయంగా కొట్టి హిసించడం. ఇలా నానారకాలుగా రెడ్లు దళితులని హింసించేవాళ్ళు. అయినా దళితుల్లో తిరుగుబాటు వచ్చేది కాదు. విషయం ఎవరో బహుజనుల దృష్టికి పోతే, వాళ్ళ మనసు కరిగితే, వాళ్ళు దయతలచి, ఒక సాహసం చేసి, రెడ్లని ఎదిరించి వాళ్ళ చెరనుండి విడిపించేవాళ్ళు. దీన్ని 'తడిక తోసింది ఎవరు?' కథలో స్పష్టంగా చూడొచ్చు.

ఎదారి బతుకులులోని కథల్లో ధిక్కారస్వరం అంత స్పష్టంగా ఉండదు. ఎక్కడో కంటికి సరిగా కనిపించకుండా ఒక సన్నని పొరలాగా, చెవికి సరిగా వినిపించకుండా ఒక సన్నని జీరలాగా ఉంటుంది. అయినా అది చాలా మౌలికమైనది. మెతువులో గట్టి లాంటిది. 'మాయన్న సదువు' కథలో కథకురాలి అన్న చదువు సజావుగా కొనసాగకుండా మధ్యలోనే నిలిచిపోడానికి, అతడు శ్రమజీవిగా మిగిలిపోడానికి అగ్రవర్ణ భావజాలానికి అలవాటుపడ్డ సహ విద్యార్థులు, అయ్యవార్లే కారణమన్న ధిక్కారం మసకమసగ్గా ఉంది. గురువుదేవర కథలో అది మరికొంత స్పష్టంగా కనబడుతుంది. 'తడిక తోసింది ఎవరు?' కథలో రెడ్లు దళితుల్ని వాళ్ళు చెయ్యని నేరానికి పట్టుకుపోయి చావగొడతారు. అడ్డుపోయిన వాళ్ళస్త్రీలను కూడా బండబూతులు తిడతారు. రెడ్లు కొడుతున్న దెబ్బలకు తట్టుకోలేక వాళ్ళు దొంగతనం తామే చేశామని ఒప్పుకుంటారు. అప్పుడు పలుకుబడి ఉన్న ఒక బోయకులస్థుడైన పెద్దమనిషి వచ్చి "వదలండి వాళ్ళను. మీకు చేతనైతే కేసు పెట్టుకోండి. అంతేగాని ఇట్ల కొడతారా?" అని దబాయించి అందర్నీ విడిపించుకొచ్చాడంట. ఆ కాస్త ధిక్కారమైనా ఒక బహుజనుడి నుండి వచ్చిందే గాని దళితుల్లో నుండి రాలేదు. దీన్ని బట్టి చరిత్ర పొడుగునా ఈ సవర్ణ సమాజం దళితుల్ని ఎంత అణగదొక్కేసిందో అర్థం చేసుకోవచ్చు. ఈ కథల్లోని దళితస్త్రీలు కూడా తమ ఇళ్లలోని మగవాళ్ళ ఆగడాలకు నొచ్చుకుంటారే తప్ప తిరుగుబాటు చెయ్యరు. ఈ విషయమై రచయిత్రిని కదిపినప్పుడు తాను తన చుట్టూ కనిపిస్తున్న సమాజాన్ని తన చేతనైంతలో రాసుకొచ్చానని, ధిక్కారం లాంటి పదాలు కూడా తనకు తెలియవని చెప్పుకొచ్చారు. భారతి లాంటి రచయితలు ఇంకా రావాలి. వాళ్ళు ఉన్నత చదువులు చదివి జీవితాలను లోతుగా అధ్యయనం చేసి, వాళ్ళు రాస్తున్న జీవితాల్లోని సమస్యలకు సిద్ధాంతికమైన పరిష్కారాలని చూపించాలి. అవసరమైన చోట తమ ధిక్కారస్వరం సాధికారంగా వినిపించాలి.

**ఆధార గ్రంథాలు :**

1. ఎదారి బతుకులు – ఎండపల్లి భారతి.

❖❖❖

# స్వాతంత్ర్యోద్యమంలో మహిళాచైతన్యం – స్త్రీవాద కవిత్వంలో సామాజికత

**డాక్టర్ బి. చక్రవర్తి, కర్ణాటక రాష్ట్ర సార్వత్రిక విశ్వవిద్యాలయం, మైసూరు.**

ఆంగ్లేయుల దురాగతాలకు, దోపిడీ పాలనకు వ్యతిరేకంగా భరతమాత దాస్యవిముక్తికోసం ఎందరో మహానుభావులు స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్నారు. దృఢసంకల్పంతో ముందుకుసాగారు. ఆ సంగ్రామంలో పురుషులతోపాటు ఎందరో స్త్రీలు పాల్గొన్నారు. అలా ఆ ఉద్యమంలో పాల్గొన్న స్త్రీలలో నెల్లూరుజిల్లా పోట్లపూడి గ్రామానికి చెందిన పొణకా కనకమ్మ ఒకరు. కనకమ్మ వందేమాతర ఉద్యమంతో ప్రారంభమైన అనేక ఉద్యమాల్లో పాల్గొనింది. ఆంధ్రోద్యమంలో కీలక పాత్ర పోషించింది. గ్రంథాలయోద్యమం ప్రారంభం కాకముందే తన గ్రామంలో గ్రంథాలయాన్ని స్థాపించింది. మహాత్మాగాంధీ రంగప్రవేశం చేయకముందే అస్పృశ్యతా నివారణకు కృషిచేసింది. అలాగే ఎన్నో కార్యక్రమాలను తన గ్రామంనుంచే ప్రారంభించింది. కవులను, కళాకారులను, విప్లవకారులను, ఆంధ్రోద్యమకారులను తన గ్రామానికి ఆహ్వానించింది. వారి ఆశయాలకు, ఆకాంక్షలకు వెన్నుదన్నుగా నిలిచిన గొప్ప నాయకురాలిగా ప్రజలమన్ననలు పొందింది పొణకా కనకమ్మ.

పొణకా కనకమ్మ 1892 జూన్ 10వ తేదీన పాతకోవూరు తాలూకా మినగల్లులో అమ్మమ్మగారింట జన్మించింది. ఈమె తల్లిదండ్రులు మరుపూరు కావమ్మ, కొండారెడ్డి. కనకమ్మను బాల్యంలో ఆమె తల్లిదండ్రులు స్కూల్‌కు పంపలేదు. స్వయంకృషితోనే విద్యాభ్యాసం చేసింది. వచనభాగవతంతో ప్రారంభించి ఎన్నో గ్రంథాలు చదివింది. తరువాత కొంతమంది గురువుల సహాయంతో సంస్కృతం, హిందీ భాషలు నేర్చుకొంది. కనకమ్మకు మేనమామ అయిన పోట్లపూడికి చెందిన పొణకా సుబ్బరామిరెడ్డితో వివాహమైంది. వారికి ఒక కుమార్తె జన్మించింది. కనకమ్మ కుటుంబం సిరిసంపదలతో తులతూగేది. ఆమె ఎందరో అతిథి అభాగ్యులకు ఆదరించి అన్నంపెట్టేంది. ఏదోవిధంగా పదిమందికీ సాయంచేయడం, పదిమందినీ కూడగట్టుకోవడం ఆమె సహజ స్వభావం. ప్రజోపయోగకార్యాలు, దేశసేవ చేయాలన్న తపన ఆమెలోవుండేది. ఏదైనా సంస్థను స్థాపించి తన ఆశయాలను, ఆకాంక్షలను నెరవేర్చుకోవాలనుకుంది. అప్పుడు కనకమ్మ పోట్లపూడిలో 1913 మార్చి 15వ తేదీన మరిది పొణకా పట్టాభిరామిరెడ్డి, తమ్ముడు మరుపూరు పిచ్చిరెడ్డి, నెల్లూరు వెంకట్రామానాయుడు, పట్నం వెంకటసుబ్బారెడ్డి, గండవరం హనుమారెడ్డిలతో కలసి సుజనరంజనీ సమాజాన్ని స్థాపించింది. దానికి అనుబంధంగా వివేకానంద గ్రంథాలయాన్ని ఏర్పాటుచేసింది.

రాణీ చెన్నమ్మ : కర్ణాటకలోని బెలగావి జిల్లా కిత్తూరు సంస్థానాన్ని పారిపాలించిన మల్ల సర్జా రెండవ భార్య చెన్నమ్మ. పీష్వాల చేతుల్లో భర్త హతమయ్యాడు. ఆ విషాదంతో ఆయన మొదటి భార్య రుద్రమ్మ కూడా మరణించింది. దానితో సవతికొడుకు శివలింగకు పట్టాభిషేకం చేసి పరిపాలనలో సహాయం చేసింది చెన్నమ్మ. శివలింగ, చెన్నమ్మ కొడుకు ఇద్దరూ అనారోగ్యంతో మరణించారు. మరణానికి ముందే శివలింగ దత్తత చేసుకొన్నప్పటికీ అది చెల్లదని ప్రకటించి బ్రిటీషువారు సంస్థానాన్ని స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నించారు. చెన్నమ్మ ఎదురుతిరిగింది. ఫలితంగా థాకరే సారథ్యంలో బ్రిటీషు సైన్యం 1824 అక్టోబరులో కిత్తూరు సంస్థానం మీద దాడి చేసింది. ఆ పోరాటంలో చెన్నమ్మ విజయాన్ని సాధించింది. థాకరే హతమయ్యాడు. రెండవసారి

ఇరవైవేల సైన్యంతో బ్రిటీషు వారు చేసిన దాడిలోనూ ఆమె విజయం సాధించింది. ఈసారి షోలాపూర్ సబ్ కలెక్టర్ మన్రో ప్రాణాలు పోగొట్టుకున్నాడు. కిత్తూరు లక్ష్మీబాయిగా ప్రశంసలందుకున్న ఆమె చివరకు అంతరంగికులు చేసిన ద్రోహంతో బ్రిటీషువారికి బందీగా చిక్కి జైలులోనే కన్నుమూసింది.

దువ్వూరి సుబ్బమ్మ : జాతీయోద్యమంలో జైలుకు వెళ్లిన ద్వితీయ మహిళగా, ప్రథమ ఆంధ్ర మహిళగా దువ్వూరి సుబ్బమ్మ చరిత్రలో స్థానం సంపాదించుకున్నారు. ప్రస్తుత కోనసీమ జిల్లాలోని ద్రాక్షారామం ఆమె జన్మస్థలం. చిన్నతనంలోనే భర్తను కోల్పోయి కుంగిపోతున్న ఆమెకు తిరుపతి వెంకట కవుల్లో ఒకరు, సమీప బంధువు అయిన చెళ్లపిళ్ల వెంకటశాస్త్రి చేరదీసి విద్యాబుద్ధులు నేర్పించారు. ఆయన ప్రోత్సాహంతో తెలుగు, సంస్కృత భాషల్లో పట్టు సంపాదించి గొప్ప వక్తగా మారింది సుబ్బమ్మ. 1921 కాకినాడ కాంగ్రెస్ సమావేశంలో సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ ఆమె చేసిన అనర్గళ ప్రసంగం ఆ సభకు అధ్యక్షత వహించిన టంగుటూరి ప్రకాశం పంతులుతో సహా ప్రతి ఒక్కరినీ ముగ్ధులను చేసింది. మైకులు అవసరం లేని కంచు కంఠం ఆమెది. ఆమె ఉపన్యాసాలను వినటంకోసం ప్రజలు పదిమైళ్లు నడిచి వెళ్లేవారు. 1921 కాకినాడ కాంగ్రెస్ సమావేశంలో ఆమెకు 'దేశబాంధవి' అనే బిరుదు నిచ్చి గౌరవించారు.

ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో అక్కడ దేవతలు నడయాడతారని వేదవాక్కు, ఎక్కడ స్త్రీలు అగౌరవానికి గురి అవుతారో అక్కడ వినాశనం తప్పదని మహాభారతం నిరూపించింది. ప్రకృతికి ప్రతిరూపాలైన స్త్రీలు శక్తిసంపన్నులు. శక్తి ఉన్నచోటే సకలం అభివృద్ధి చెందుతుంది. వేదకాలం నుంచి కూడా స్త్రీ గృహిణిగా గొప్ప గౌరవాన్ని పొందుతూనే మంత్రద్రష్టలుగా యజ్ఞ క్రతువుల్లో పాల్గొంటూ వాసికెక్కారు. గార్గి, మైత్రేయి, అపాలు, సులభ లాంటి మహిళామతల్లులు వేదవేదాలంగాలు చదివి బ్రహ్మావాదినులుగా ప్రసిద్ధిగాంచారు. వేదకాలం నాటి స్త్రీలకున్న స్వేచ్ఛ, గౌరవాలవల్ల వారు అన్నిరంగాల్లోనూ ఉత్కృష్టస్థానంలో నిలిచారు. ఏ దేశమైనా, ఏ సమాజమైనా, ఏ కుటుంబమైనా స్త్రీని గౌరవిస్తేనే ఆ దేశం, ఆ సమాజం, ఆ కుటుంబం సర్వతోముఖంగా అభివృద్ధి చెందుతుంది. అలాంటి అభివృద్ధిని ఆకాంక్షిస్తూ 19వ శతాబ్దపు దార్శనికులైన కందుకూరి, గురజాడలాంటి సంస్కర్తలు స్త్రీకి విద్య అవసరమని, స్త్రీలు ఆర్థికంగా నిలదొక్కుకున్నప్పుడు, వ్యక్తిత్వవికసన కల్గి అన్నివిధాలా అభివృద్ధిపంథాలో నడవగలరని తెలుసుకొన్నారు. అందుకోసమై వారు ఎంతగానో శ్రమించారు. ఆ దిశగా స్త్రీలను వెలుగుబాటలో ముందుకు నడిపించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఏ మార్పులు సంభవించకపోగా మరింత దయనీయమైన స్థితి ఎరుదైంది. అందువల్ల సమాజంలో అన్యాయాలూ, మోసాలు, హత్యాచారాలు, దోపిడీలు, నిరుద్యోగం, ఆకలి, దారిద్ర్యంలాంటి అంశాలు కవులను ప్రభావితం చేసాయి.

స్త్రీవాదకవిత్వంలో స్త్రీ పురుష సంబంధాలు, బాధ్యతలు స్త్రీల శ్రమ, ఆర్థిక, అస్వతంత్రలను, స్త్రీల శారీరక మానసిక అవసరాలు మొదలైన కవితా వస్తువులయ్యాయి. స్త్రీవాద కవిత్వమంతా వచన కవిత్వంగానే కొనసాగటం విశేషం. అటు పద్య కవిత్వంలోగాని, ఇటు గేయ కవిత్వంలోగాని స్త్రీవాద కవిత్వం వెలువడలేదు. జయప్రభ, కొండేపూడి నిర్మల, విమల, వసంతా కన్నాభిరామ్, ఈశ్వరి, ఓల్గా వంటి రచయిత్రులు స్త్రీవాద కవిత్వంలో తమ ప్రత్యేకతను చాటుకుంటున్నారు. మొత్తం మీద స్త్రీలకు సంబంధించినంత వరకు సామాజిక సాంస్కృతిక సంబంధాలలో అనివార్యమైన మానవత్వ అస్తిత్వవాద ప్రాముఖ్యతను స్త్రీ వాద కవిత్వం చాటుతుంది.

ప్రతీ మనిషిలోనూ మంచి వికసించాలి. మంచి వికసిస్తే, జీవితానికి సంబంధించిన అన్ని కార్యకలాపాలనూ అందం స్పృశిస్తుంది. అప్పుడే మనం అద్వైత భావనను గుర్తించగలం. మంచితనానికి అందం తోడైతే మానవునికి

మరో ప్రేమ ప్రపంచం అందినట్లే. కాని నేటి ప్రేమికులు యుక్త వయస్సులో ఉండే పరస్పరాకర్షణే ప్రేమ అని నమ్ముతూ స్త్రీ బలహీన క్షణాలను పురుషులు లోబరుచుకుంటారు. కన్యలను ప్రేమించుకునే వయస్సులో మాయామర్మం తెలీదు. ఆమెచుట్టూ ఉన్న ప్రపంచం ఎంతో అందంగా కన్పిస్తుంది. ఆ అందాలన్నీ తనకోసమే అన్నట్లుగా పరవశిస్తుంది. అవి కాలంతోపాటు దొర్లి కనుమరుగై జ్ఞాపకాలుగా మిగిలిపోతాయి. పరాకుగా నడుస్తూ ఉంటే ఆమె నుదుటిపై చిన్నారి పొగడపువ్వు జారిపడి మధురస్మృతిని గుర్తు చేస్తుంది.

నైతిక విలువలు కోల్పోతున్న నేటి సమాజ స్థితిని చూస్తే ప్రతీ మనిషీ విచారించక తప్పదు. సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులు నానాటికి పెరిగిపోతున్నాయి. 'జీవానాం మనుజ శ్రేష్ఠః' అంటూ ఈ విశాల అందమైన ప్రకృతిలో మానవుడు ఉత్తమజీవి. కాని మానవుడు ఆర్థికంగా, సామాజికంగా స్థిరపడుతున్న కొద్దీ అవినీతి, లంచగొండితనం, పశుత్వం మొదలైన అవలక్షణాలు పెంచుకుంటున్నాడు. స్త్రీలకు మాతృ సమానులుగా భావించాలనే నీతిని పెడచెవినిపెట్టి, కామం గుండెలనిండా నింపుకొని కలుషిత వాతావరణం సృష్టించుకుంటున్నాడు. ఈ పశుత్వానికి అడ్డుకట్ట వేయాలంటే స్త్రీలు తిరగబడటం పోరాడటం నేర్చుకోవాలి 'కాచుకో'' అనే కవితలో పాఠకుల హృదయంలో ఆర్ద్రత కల్గించడంలో సుభద్రాదేవి కృతకృత్యులయ్యారు.

ఒకప్పుడు కుటుంబంలో ఆడపిల్ల పుడితే మహాలక్ష్మి పుట్టినట్లు భావించేవారు. కాని నేడు ఆడపిల్ల పుట్టడం శాపమగా భావిస్తున్నారు. ఆడపిల్ల ఇంటికి ఇలవేల్పు స్త్రీ వున్న ఇల్లు ఉదయించే తూర్పులా ప్రకాశవంతంగా సుఖశాంతులతో వర్ధిల్లుతుంది. ఆడపిల్ల ఇంటిలో గలగలా మాట్లాడితే ఇల్లు సంతోషాల నిలయమౌతుంది. అందరినీ ఆకట్టుకొని, వన్నెతరగని ఒప్పులకుప్పలైనా జీవితాంతం వారి మనసులో ఒక న్యూనతాభావం మాత్రం మెదులుతూ ఉంటుంది. అది వరకట్నం ఇవ్వాలనే ఒక భయంతో కూడుకున్నదైనా కావొచ్చు. లేదా మానవ మృగాల నుండి రక్షించుకోవడంలో పడే తాపత్రయమైనా కావచ్చు. అందుకే తప్పటడుగుల కాలంలో అమ్మ చూపులతోనే సరి చేస్తుందని కాని కొన్నాళ్ళ తర్వాత అందరి చూపులూ ఆడపిల్లపైనే కాచుకుంటూ, ఎప్పుడు వలలో చిక్కుతుందాయని వేధింపు ప్రారంభమవుతాయని ఆవేదన వ్యక్తం చేసారు.

నేడు ఆడపిల్లలంతా చాలా ఉన్నతస్థాయిలో చదువుకొని అన్ని రంగాలలో అందె వేసిన చేయిగా ఉంటున్నారు. వారు అనుకున్న స్థాయికి చేరుకోగలుగుతున్నారు. కాని వారి చుట్టూ సమస్యల వలయంలో ఉన్నారని, అవి పాముల్లా పొంచి ఉన్నాయని తెలుసుకునే లోపే వారి జీవితం కాలిన గాయాలైపోతుంది. జీవితం వైకుంఠపాళీ ఆటలా పైకి, క్రిందికి జరుగుతూ సాల్వడార్ డాలీ కాలం మైనంలా కరుగుతూ, వారు జీవచ్ఛవాలుగా మారిపోతున్నారని అలాంటపుడు ఏదైనా పుస్తకం చదివితే మనసంతా హాయిగా ఉందనిపించినా, మూసేసిన మరుక్షణమే వంటగిన్నెలు – అంట్లగుడ్డలు గుర్తుకొస్తాయని వాపోతున్నారు. నేడు స్త్రీలు చాలామంది వంటింటి కుందేళ్ళుగా ఉదయం లేచిన దగ్గరనుండి పడుకున్న వరకూ ఏదో ఒక పనిలో జీతం లేని కూలీవాళ్ళగా బతుకీడుస్తూండటం మనం గమనిస్తూనే ఉన్నాం. ఇంటి పనులకు, ఒంటి పనులకు ఎన్నో ఆధునాతన యంత్రాలు, పనిముట్లు వచ్చినా స్త్రీల పనులు పెరుగుతున్నాయేకాని, తరగట్లేదు. ఆ యంత్రాలచుట్టూ తిరిగే స్త్రీ 'మరో యంత్రం'లా మారిపోయింది. పనులు సులభతరం చేయటానికి ఎన్నో యంత్రాలు వచ్చినా స్త్రీల పని స్త్రీలదే వారి ఆవేదనల్ని నరికిపారేసే, యంత్రాలు మాత్రం చాలా పుట్టుకొచ్చాయి. స్త్రీలకు 'మనసు' లేకుండా చేస్తున్నాయి. వాటిచుట్టూ పరిమితం చేసే హద్దుల్లా తిరిగి 'ఒప్పులకుప్ప'లమై పోతున్నారని ప్రతి రచయిత్రి బాధను వ్యక్తం చేసారు.

ఆడవారికి రక్షణ లేదని, స్వేచ్ఛ లేదని ప్రచారాలు సాగిస్తున్నా పట్టించుకొనే మనుషులే కరువయ్యారు. స్త్రీ ఆర్తనాదాలు వారినే గాయాలు చేస్తున్నాయి. స్త్రీలను స్వేచ్ఛ కోరుకుంటూనే మన సంస్కృతీ – సంప్రదాయాలు వారికి అనుకూలంగా నూరిపోసి స్త్రీ ఆలోచనలను రెక్కలు కట్టి, వాటిని కత్తిరించిన మగజాతి స్వేచ్ఛాగానం చేయమంటున్న వైనం అని సుభద్రాదేవి తెలియజేసారు. అంతేకాదు పురుషుడి దౌర్జన్యాలను స్త్రీ శారీరకంగా, మానసికంగా ఎదిరించలేక అటు తల్లిదండ్రుల ఇంటికి పోలేక వేరే అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు. కన్యల తల్లిదండ్రులను మరింత బాధను మిగుల్చుతున్నాయి. సంతలో పశువుల బేరంలా పెండ్లి కుమారుణ్ణి కొనలేక, వారితో ధైర్యంగా పోరాడలేకున్నారు. తల్లిదండ్రులు దుఃఖాన్ని చూడలేక కన్యలు చనిపోతున్నారని వారి కలలన్నీ, కాళ్ళ పారాణి ఆరకముందే, పెదవులపై తాంబూల రసం పోకముందే ముత్యాల పల్లకీ మురిపెం తీరకముందే స్త్రీల జీవితం ముగిసిపోతుంది. అమ్మ అనేమాట చాలా కమ్మనైనది. అమ్మ దీవెనలు అన్నీ ఆపదల నుండి రక్షిస్తాయి. అమ్మ మాటలలోని ఆత్మీయతానురాగాలు తేనెకంటే తియ్యనైనవి. అన్ని బంధాలుకంటే కన్నతల్లి పేగుబంధం చాలా గొప్పది. తల్లి లాలన పాలన జన్మించిన ప్రతి ఒక్కరికి లభిస్తుంది. తల్లి లాలన పిల్లకి బాధలను తొలగించి ఎళ్ళవేళలా శాంతిసౌఖ్యాలను సమకూరుస్తుంది. తల్లి నిస్వార్థ సేవకురాలు. త్యాగమయి. ఆమె తన పిల్లలమీద ప్రేమతో తన కడుపుమాడ్చుకుని బిడ్డలను సాకుతుంది. అంతటి మహోన్నతమైన తల్లి మనసు కూడా లింగవివక్షతను చూపుతుంది. అదేం పాపమోగానీ మన సమాజం మగపిల్లకిచ్చే ప్రాధాన్యత ఆడపిల్లలకి ఇవ్వడంలేదు.

ఒకప్పుడు కుటుంబంలో ఆడపిల్ల పుడితే మహాలక్ష్మి పుట్టినట్లుగా భావించి ప్రతీరోజు ఒక పండగలా, ఆమె సంతోషమే అందరి సంతోషంలా ఆమె మాటకు జవదాటని వ్యక్తిలా అటు తండ్రి నుండి ఇటు సోదరుల వరకు ఆమె సుఖసంతోషాలకోసమే బతికేవారు. కాని నేడు ఆడపిల్ల పుట్టడం శాపంగా భావిస్తున్నారు. దానికి ప్రధాన కారణం వరకట్న సమస్య. ఆడపిల్లను పెంచి పెద్దచేసి కట్నకానుకలు ఇచ్చి వివాహంచేసి పంపించడం తల్లిదండ్రులకు తలకు మించిన భారమవుతుంది. అందుకే ఆడపిల్ల పుడితే, పుట్టిన వెంటనే చంపడం భ్రూణహత్యలు జరుగుతున్నాయి. ఈ దుస్సంఘటనలు శ్రీమతి సుభద్రాదేవిగారి జీవితంలో తారసపడ్డాయి. సామాజిక పరిస్థితులలో అనేక మార్పులు సంభవించినా యువతి అడుగడుగునా సమస్యలనే ఎదుర్కొంటోంది. సమస్యలే జీవితంగా జీవిస్తుంది. అణచివేతను ఎదుర్కొంటుంది. దాన్ని అధిగమించడానికి సమస్యల మూలాల్ని తెలుసుకోవడానికి, పరిష్కారాలను సాధించడానికి సాహిత్య పరంగా, సమాజ పరంగా కృషి జరగాలి. స్త్రీలలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించే రచనలు, వాటికి పరిష్కారాలను సూచించగలిగిన సాహిత్యం సమాజంలోనికి ప్రవహించి మానసికంగా పరివర్తన తీసుకొచ్చినపుడే స్త్రీల సమస్యలు కొంతవరకైనా సమసిపోవడమన్నది జరుగుతుంది.

**ఆధార గ్రంథాలు**

1. స్వతంత్రత నుండి... స్వాతంత్ర్యానికి, డా॥ జంధ్యాల కనకదుర్గ.
2. స్వాతంత్ర్యోద్యమంలో మహిళల పాత్ర – ప్రజాశక్తి, హైదరాబాదు ప్రచురణ.
3. తెలుగు సాహిత్యంలో రచయిత్రులు, వై. సరోజినీదేవి, మద్రాసు.
4. భారత స్వాతంత్ర్యోద్యమంలో తెలుగు మహిళల పాత్ర, డా॥ వాసా ప్రభావతి.
5. తెలుగు సాహిత్య సమీక్ష, జి. నాగయ్య, నవ్య పరిశోధక ప్రచురణలు, తిరుపతి.

❖❖❖

SP Publications
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1,
2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

# ప్రాచీనాంధ్ర కవయిత్రుల కవితా వైభవము

**డాక్టర్ కొయ్యా శ్రీనివాసులు,** తెలుగు విభాగాధిపతి & లెక్చరర్, యస్.టి.యస్.యన్. ప్రభుత్వ కళాశాల, కదిరి

ప్రాచీన తెలుగు సాహిత్యం పరిశీలిస్తే కవిత్వం (కావ్యాలు) రచించిన వారిలో అత్యధికులు పురుష పుంగవులే. పట్టుమని పదిమందివి అయినా కవయిత్రుల కావ్యాలు మనకు సంపూర్ణంగా లభించవు. తెలుగు కవయిత్రుల రచనలు, వారి కవితాశైలి పరికిస్తే మహాకవుల కవిత్వానికి ధీటైన శైలిలో రచించారని అనిపిస్తుంది.

క్రీ.శ.1260 ప్రాంతాల్లో ఖడ్గతిక్కన భార్య చానమ్మ అతని తల్లి పోలమ్మలు ఆశువుగా చెప్పిన చాటు పద్యాలు ప్రజల నోళ్లలో ఇప్పటికీ నానుతున్నాయి. కానీ వారు రచించిన రచనలేవీ లభ్యం కావడం లేదు. యుద్ధరంగంలో వెన్ను చూపి ఇంటికి వచ్చిన ఖడ్గతిక్కనకు భార్య చానమ్మ స్నానానికి నీళ్ళతో బాటు పసుపుముద్దను ఉంచిన భార్య పద్యరూపంలో ఇలా పలికింది.

క. పగరకు వెన్నిచ్చినచో – నగరే నిను మగతనంపు నాయకులందున్
ముగురాడు వారమయితిమి – వగపేటికి జలకమాడ వచ్చిన చోటన్

తల్లి పోలమ్మ ఖడ్గతిక్కనకు విరిగినపాలతో భోజనం వడ్డించింది. అదేమమ్మా! అని ఖడ్గతిక్కన అడగగా ఆమె ఇలా తర్కించింది.

క. ఆసదృశ్యముగా నరివీరులం – బసమీరగ గెలువలేక పందక్రియన్న
వసివైచి విరిగి వచ్చిన – బసులు న్విరిగినవి, తిక్కపాలున్విరిగెన్

ఖడ్గతిక్కనలో పౌరుషం నూరిపోయడానికి చెప్పిన కంద పద్యాలు ఇప్పటికీ పండితపామరుల నోళ్లలో నానుతున్నాయి కానీ వీరు రచించిన కృతి ఏదో ఒకటి లభించివుంటే బాగుండేది.

13వ శతాబ్దానికి చెందిన "కుప్పాంబిక" తొలి తెలుగు రామాయణ కృతి కర్త గోనబుద్ధా రెడ్డి కుమార్తె ఈమె రచించినట్లుగా చెబుతున్న ఒక పద్యాన్ని అయ్యలరాజు తన సంకలన గ్రంధంలో ఉదాహరించాడు. కుప్పాంబిక తన భర్త మాల్యాల గుండనాథుడు మరణించినపుడు ఈమె 1276 సం॥లో బూదపూరు శాసనం వేయించింది. ఈమెదని చెప్పే పద్యం.

మ. వనజాతాంబకుడేయు సాయకములన్ వర్ణింపగారాదు నూ
తన బాల్యాధిక యౌవనంబు మదికిన ధైర్యంబు రానీయ, ద
త్యాను రక్తిన్ మియు బోంట్లకున్ దెలుప నాహా! సిగ్గుయై కాదు, పా
వన వంశంబు స్వతంత్రమీయదు చెలీ! వాంఛల్ తుద్మల్మొట్టునే

ఈమె పద్యశైలిని బట్టి పటుతరమైన పద్యాలు రాయడంలో 'కుప్పాంబిక' దిట్ట అని తెలుస్తుంది. కానీ ఈమె రచించిన కావ్యాలు ఏవీ ఇంతవరకు లభించలేదు.

తాళ్ళపాక తిమ్మక్క 15వ శతాబ్దానికి కవయిత్రి. ఈమె ప్రఖ్యాత సంకీర్తనాచార్యుడైన తాళ్ళపాక అన్నమయ్య మొదటి భార్య. ఈమె "సుభద్రా కళ్యాణం" అనే కావ్యాన్ని మంజరీ ద్విపదలో రచించింది. ప్రఖ్యాత తెలుగు సాహిత్య పరిశోధకులు వేటూరి ప్రభాకర శాస్త్రి ఈ కృతి గురించి "ఈ గేయ రచన స్త్రీ బాల పామరాదులు కంఠపాఠముగా నేర్వదగినది, పాడదగినది, సంగీత సాహిత్య చతుర అగు నీ యిల్లాలి నేలిన యన్నమాచార్యడదృష్టవంతుడు" అని వ్యాఖ్యానించారు.

SP Publications
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1, 2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

మహాభారతంలోని సుభద్రార్జునుల ఇతివృత్తం ఆధారంగా "సుభద్రాకళ్యాణం" రచించింది తిమ్మక్క.

"పావనంబైన ప్రభాస తీర్థమున
భావజకారుడు పార్థుడండగును
చేరువనంత నా శ్రీకృష్ణుడుండు
ద్వారాకుపురియని – తగు మునుల్ పలుక
నీల మేఘశ్యాము – నిఖిలాభిరాము
లాలిత శుభగాత్రు – లక్ష్మీకళత్రు
అకంజదళనేత్రు – నలరి సేవింప
నాకోర్కె తెల్లగ్రన్నన సమకూడు
గదునిచేమునువింటి – కన్యసుభద్ర
మదిరాక్షి సుకుమారి – మత్తేభగమన
గుణవతియనగ మక్కువ చూడవలెను
క్షణమైన నా కొమ్మ కనుగొనవలెను
అనుచుధనంజయుడాద్వారవతికి
చనసున్న తలపున సకల యాదవులు
మతుల్ బుజింతురన్ మతికల్గికపట
యతివేషధారియై యలరి అర్జునుడు"

తాళ్ళపాక తిమ్మక్క రచనలో ఉబుసుపోక మాటలుండవు. కథా గమనాన్ని వేగంగా నడపడంలో దిట్ట. సుభద్రాకళ్యాణము చదువుతూ ఉంటే సంగీతపు సరిగమపదనిసలపై విహరిస్తూ ఉన్నట్లు తోస్తుంది పాఠకునకు.

భూప్రదక్షిణా యాత్రకు బయలుదేరిన అర్జునుడు ద్వారాకానగరము చేరుకొను లోపల "ఉలూచి" అను నాగకన్యను వివాహమాడెను. వీరికి 'ఇలావంతుడు' అను కుమారుడు కలిగెను. తదుపరి పాండ్యదేశపురాజు మలయధ్వజుని కూతురు 'చిత్రాంగద'ను వివాహమాడెను. వీరికి బభ్రువాహనుడు జన్మించెను. అర్జునుడు ఆ బభ్రువాహనుని మలయధ్వజునకు వంశకర్తగానిచ్చి మరలా తీర్థయాత్రలకు బయలుదేరెను.

**దొంగ సన్యాసి వేషము:**

సుభద్ర సౌందర్యమును అర్జునుడు మరలా మరలా తలచుకొంటూ దార్వకపుర పట్టణమునకు దగ్గర చేరెను. అక్కడ అర్జునుడు సన్యాచి వేషము వేసికొని కృష్ణుని తలంచెను. అంతలో కృష్ణుడు ప్రత్యక్షమయ్యెను.

"నిన్ననే సుతులగని నెరతనమునను
యింతలో సన్యాసి వెట్లయితివయ్య" అంటాడు కృష్ణుడు అర్జునునితో తిమ్మక్క తెలుగుదనపు సొబగులతో కావ్యాన్ని రచించింది. అందుకు పెద్ద ఉదాహరణ శ్రీ కృష్ణుని ఆజ్ఞమేరకు యాదవులు రైవతక పర్వతము మీద ఉత్సవము మొదలుపెట్టిరి. యాదవ స్త్రీ పురుషులు తీసుకెళ్ళిన వంటలు ఇలా ఉన్నాయి.

"పప్పుబూరెలు నెయ్యి పాయసాన్నములు
కాయకూరలు పెక్కు కలవంటకాలు
ఊరగాయలు నెయ్యి బొబ్బట్లు వడలు
గారెలు బూరెలు కండ మండిగెలు
అరటి పండులను రాజన్న రాసులను
పిండికూరలు మొదల్ పెద్దకుడుములును
గరిగల ఘటముల గంపలనునిచి
ముందఱ నడిపించె మురజనాదములు
సంతోషఘోషములే సంకులమ్ముగను
పడచులు పెద్దలు – బాలితరాండ్లు
కొడుకులు కోడండ్లు – కూతులల్లుండ్లు
తోతొక్కులాడుచు – ద్రోవకిక్కిరిసి
చనిరి యాదవులంత – సంభ్రమమునను"

తెలుగు వారు ఉత్సవాలు, వేడుకలు ఎంత ఘనంగా జరుపుకుంటారో ఆనాడు దాన్ని కనులకు కట్టినట్లు రైవతక పర్వతోత్సవాన్ని వర్ణించింది తిమ్మక్క.

పదకొండు వందల అరవై మూడు (1163) పద్యపాదాలున్న ఈ ద్విపదకావ్యంలో రసరమ్యమైన ఎన్నో కవితా పంక్తులున్నాయి. ఉదాహరణకు

"భక్తి ముక్తి ప్రియు – పుండారీకాక్షు

భక్తవత్సలు కృపు – పరమాత్ముకృష్ణ
తత్తర పడక చిత్తములో నునిచె"

కృష్ణుడు కపట వేషములో నున్న అర్జునునితో

"అయ్య మీ పనులన్నీ – ఆగడాలాయే
తొయ్యలి నాతోన । దూఱుగాచెప్పె
పెద్దలు మీరింత – బుద్ధిదప్పినను
సుద్దుల నందఱు – చులుకగా నగరె –
కాక నా చెల్లెలు – కడుముద్దరాలు
లీలగా దుర్భాష – లేల పలికితిరి
కోరిన కోర్కిచే – కూరిన దొక
ఏరీతినే నూరకేయుండరాదా"

శ్రీ కృష్ణుడు తన ముద్దుల చెల్లి సుభద్రను జూచి ఈ విధంగా పలికాడు.

"అమ్మరా ముద్దుల గుమ్మరా వేగ
కొమ్మరా ననకంపు – బొమ్మ రావమ్మ
ముత్యాల సరమరా – ముద్దరాలారా
చిత్తజు బాణమా – చెలియ రావమ్మ
చిలుకల కొలికిరా – శృంగార కన్య
తొలకరి మెఱువరా – తోయజ గంధి –
పండు వెన్నెల రావె – భాగీర్తి రావె
గండు గోవెల రావె – మాధవళీరావె
అంబుతంపు తెప్పరా – అరవిరి మొగ్గ
బంగారు పెట్టిరా – బాగ్యాల భరణి
నెలయ మజ్జిగముల – వింతయైనట్టి
శ్రీ కలా బిరుదుల – చెలియ రావమ్మ"

అప్పుడు సుభద్ర తన అన్న శ్రీకృష్ణుని వద్దకు

"హంసల నడకతో – నతివ సుభద్ర
అల్ల నల్లన వచ్చె – అన్నముందరికి
భద్రేభగమనసు – భద్ర రమ్మనుచు
తోయజాక్షుడు తన – తొడపైన నునిచె"

అప్పుడు శ్రీ కృష్ణుడు తన చిట్టి చెల్లెలు సుభద్రను బుజ్జగిస్తూ

"మందలించెదనమ్మ – మరియాదగాను
ముద్దరాలోర్చునా – మొప్పెమాటలకు
అని మట్టుపెట్టియిపు – డాడి వచ్చితిని
రమణీ నీ జోలికి – రా వెఱచునింక –
వచ్చిన యప్పుడె – వనిత నే బోయి
యిట్టి బంధించెద – నిపుడె కొట్టెదను
అని బుజ్జగించి చెల్లెను గారవించి
చెలునమ్ముగా బలికె – శ్రీ కృష్ణడెలమి"

తిమ్మక్క అర్జునుని స్వరూపాన్ని వర్ణిస్తూ

"యెగు భుజమ్ములవాడు – మృగరాజు నడుము
నడచి పుచ్చుకొనునె – న్నడుముగలవాడు
గరగరని వాడు చక్కని వాడు నతడు
గొప్ప కన్నులవాడు – కోదండగుణకి –
ఱాంకంబు తా బహులమరినవాడు
వెన్నున మచ్చగల విభువంబు వాడు
బవిరి గడ్డమువాడు – పన్నిదంబిడిన
వెన్ను పగడసాల – వెసనాడవచ్చు"

"కూరిమిగల వాడు – కొమరాల నీకు
మేలిమి గలవాడు – మేన్నత కొడుకు"

"యేమి వస్తువులైన – నియవచ్చుగాని
ప్రాణేశు నిచ్చి మరిబ్రతకంగ రాదు" వంటి కమనీయ కవితా వాక్యములకు నెలవు సుభద్రా కళ్యాణం. తాళ్ళపాక తిమ్మక్క 'సుభద్రా కళ్యాణం' కావ్యంలో భర్త తాళ్ళపాక అన్నమయ్య పదకవితా శైలిని అనుసరించడం

SP Publications
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1,
2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

అక్కడక్కడ కనబడుతుంది. సుభద్రా కళ్యాణం స్త్రీల కోసం స్త్రీ రచించిన మొట్టమొదటి తెలుగు కావ్యం. ఈ ద్విపద గేయ కావ్య ప్రభావం తదనంతర కవుల కావ్యాలపైన పెను ప్రభావం చూపించింది. ముఖ్యంగా చేమకూర వేంకటకవి 'విజయ విలాసం' లోనూ రంగాజమ్మ 'మన్నారు వలాసం' లోనూ తిమ్మక్క తియ్యనైన కవితను అక్కడక్కడ అనుసరించడం కనబడుతుంది. మహాకవులెవ్వరికీ తీసిపోని తియ్యనైన కవిత తాళ్ళపాక తిమ్మక్క సొంతం. (తిమ్మక్క 'సుభద్రా కళ్యాణం' ఒక్కటి మాత్రమే రాసి వుండదు, మరికొన్ని రాసి వుంటుంది.)

"కవితలల్లిన తొలి తెలుగు విదుషీమణి

రామాయణ కావ్య రచనా రసధుని" అని సాహితీ కారుల చేత ప్రశంసించబడిన కవయిత్రి మొల్ల. ఈమె (1440–1530) 15వ శతాబ్దం ఉత్తర భాగం, 16వ శతాబ్దం పూర్వార్థంలో జీవించినదని సాహిత్య చరిత్రకారులు నిర్ధారించారు. మొల్ల ఇంటిపేరు 'ఆతుకూరి' వారు, కులాన్ని బట్టి ఈమె 'కుమ్మరి మొల్ల' గా ఈమె పేరు జనవ్యవహారంలో వ్యవహరించబడింది. మొల్ల రచనలలో 'రామాయణం' ఒక్కటి మాత్రమే లభిస్తోంది. మొల్ల రచించిన రామాయణమునకు 'మొల్ల రామాయణం' అని పేరు.

మొల్ల రామాయణం వాల్మీకి రచించిన సంస్కృత రామాయణానికి అనువాదం కాదు. మొల్ల రామాయణాన్ని సంస్కృత కావ్యంగా సంక్షిప్తంగా రిచించింది. "రాశిలో చిన్నది, వాసిలో పెద్దది" ఈ గ్రంథములోని గద్యపద్యాల సంఖ్య 869 వరకు ఉన్నాయి.

మొల్ల రామాయణం రచనా సౌందర్యము:– మొల్ల తన రామాయణం అవతారికలో తన కవితా రీతుల గురించి ఈ విధంగా చెప్పుకొన్నది.

తే. "గావ్య సంపదక్రియలు నిఘంటువులును
గ్రమము లేవియు నెఱుగ, విఖ్యాత గోప
వరపు శ్రీ కంఠ మల్లేశు వరము చేత
నెఱి గవిత్వంబు జెప్పగా నేర్చుదాన"

క. "మును సంస్కృతముల దేటగ
దెనిగించెది చోట నేమి దెలియక యుండన్
దన విద్య మెఱయ గ్రమ్మఱ
ఘనమగు సంస్కృతము జెప్పగా రుచి యగునే"

ఆ. తేనె సోక నోరు తీయన యగురీతి
దోడ నర్థమెల్ల దోచకుండ
గూఢ శబ్దములను గూర్చిన కావ్యమ్ము
మూగ చెవిటివారి ముచ్చటగును

క. కందువ మాటలు, సామెత
లందముగా గూర్చి చెప్పనది తెనుగునకుం
బొందై, రుచియై వీనుల
విందై, మఱి కానుపించు విభుదుల మదికిన్

మొల్ల గోపవరపు శ్రీకంఠ మల్లేశు స్వామి వర ప్రభావతం చేతనే కవిత్వము రాయగలుగుతున్నానని, శ్రీరామచంద్రుడు తనకు రామాయణం రాయమని ఆదేశించాడని, అందుకే తాను ఇహపరసాధకంగా,

రామాయణాన్ని వ్రాశానని మొల్ల చెప్పింది. “తేనె నోటికి తగిలితే, నోరు తియ్యగా ఉండేటట్లు, పద్యాల అర్థం వెంటనే స్ఫురించేటట్లు కావ్యాలు అల్లాలని, కఠిన శబ్దాలతో కావ్యాలు వ్రాస్తే, అది మూగవారికి, చెవిటి వారికి మాత్రమే ముచ్చట కలిగిస్తుందని” మొల్ల చెప్పింది. ఇంపైన మాటలతో సామెతలతో కూర్చిన తెలుగు కవిత్వము పండిత హృదయానికి పొందికగా, రసవంతంగా, చెవులకింపుగా కనబడుతుందని, అలాంటి కవిత్వమే మొల్ల తన రామాయణ రచనలో కనబరచింది.

మొల్ల తన రామాయణంలో బాలకాండ నుండి అరణ్యకాండ వరకు, కథ వేగంగా నడిచింది. రామాయణానికి ఆయువుపట్టైన ‘సుందరకాండ’ నుండి, ఈమె రచన ఉన్నత స్థాయిలో నడచి, పాఠకులను పరవశులను చేస్తుంది. సుందరకాండలోని ‘సీతారావణ సంవాదం’ సీతా హనుమంతుల సంభాషణ’ హనుమద్రావణ సంవాదం’ ఘట్టాలలో మొల్ల కవితాశైలి సరళ సుందరంగా, సరసాలంకారాలతో, పాండిత్య స్ఫూర్తితో, ఔచిత్య రసపోషణతో నిండివుంటుంది. ఉదాహరణకు

క. నీ కన్నుల సౌభాగ్యము
నీ కుచముల గలుగుమేలు, నీ ముఖ కాంతుల్
నీకరముల లావణ్యము
నాక స్త్రీలందు లేవు నాకుంజాడన్ – సుందరకాండ 55వ పద్యం

క. ఉన్నాడు లెస్స రాఘవు
డున్నాడిదె కపులగూడి, యురుగతి రానై
యున్నాడు, నిన్ను గోని పో
నున్నాడిది నిజము నమ్ము మూర్వీతనయా!

మొల్ల రామాయణం రసమంచితమైన పద్యాలకు నిలయము. మహాకవుల కవితా స్థాయికి ఏ మాత్రము తీసిపోని రీతిలో కవిత్వము రచించింది మొల్ల. తెలుగు సాహితీ సరస్వతికి కంఠాభరణము ‘మొల్ల రామాయణం’ అని చెప్పటంలో ఎటువంటి సందేహం లేదు.

**పసుపులేటి రంగాజమ్మ:**

విజయ రాఘవ నాయకుని ఆస్థాన కవయిత్రి పసుపులేటి రంగాజమ్మ ఈమె రచించిన కృతులు

1. మన్నారుదాస విలాసం – ప్రబంధం
2. మన్నారుదాస విలాసం – నాటకం
3. ఉషాపరిణయం – ప్రబంధం
4. రామాయణ, భారత, భాగవత, సంగ్రహములు పద్యకృతులు, ఇవేకాకుండా సంగీతములో ‘లలిత ఫణితిని మృదు రసాస్పదములగు’ పెక్కు పదములు రచించినట్లు తన ఉషాపరిణయ కావ్యావతారికలో ఇట్లు చెప్పినది.

సీ. వేంకటేంద్రుని పుత్రి! వినుత సద్గుణ ధాత్రి
ఘని యశోరాజి! రంగాజి! వినుము
మాధుర్యమున మించు మన్నారుదాస వి
లాస ప్రబంధంబు లలిత ఫణితి
గావించి మిగుల శృంగారంబు గన్పట్ట
బదములు మృదు రసాస్పదములగుచు

SP Publications
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1, 2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

రాణింప రచియించి, రామాయణంబును
భాగవతంబును, భారతంబు
తే. సంగ్రహంబుగ రచియించి సరసరీతి
మమ్ము మెప్పించితిని చాల నెమ్మిదినర
బరగ హరివంశమున నుసాపరిణయకథ
తెనుగు గావింపుమిక నీవు తేటగాగ

పై కృతులలో ఉషాపరిణయం, మన్నారుదాస విలాస నాటక, ప్రబంధములు లభిస్తున్నవి, గానీ, ఈమెచే రచింపబడిన పదములు లభింపలేదు. రంగాజమ్మ గొప్ప విద్యా వైదుష్యము కలిగినదని ఆమె రచనలలోని గ్రంథాల చివరలో చెప్పుకన్న వచనములో (గద్యము) తెలియజేస్తున్నాయి. ఆ గద్యములలో "రాజగోపాల దేవుని దయవలన కవయిత్రి అయ్యేననియు, వాచకత్వముననే గాక, చిత్ర విచిత్ర శతలేఖినీ విద్యయందు ప్రవీణురాలనియు, ఎనిమిది భాషలలో కవనమల్లు గల నేర్పరియనియు, పదకవిత్వమున ప్రౌఢిమ కలదియు, రాజనీతి నెరిగిన రమణియనియు, సరస శృంగార పదకవిత యందు జాణ యనియు, విజయ రాఘవ మహీపాలునుచే కనకాభిషేక మహా గౌరవము పొందిన విద్వత్కవయిత్రి" అనియు తెలియుచున్నది.

**ముద్దు పళని:**

ప్రాచీనాంధ్ర కవయిత్రులలో ముద్దు పళనికి విశిష్ట స్థానం కలదు. ఆ విశిష్ట స్థానానికి కారణం ఆమె రచించిన 'రాధికా సాంత్వనము' రచనయే. ఈమె తంజావూరి మహారాష్ట్ర రాజగు ప్రతాపసింహుడు (1769–1782) యొక్క ఆస్థాన కవయిత్రి. రాధికా సాంత్వనము ఒక శృంగార కావ్యము. ఈ కావ్యములో మితిమీరిన శృంగార వర్ణనలు ఉండుట చేత ఆనాటి ఆంగ్లేయ ప్రభుత్వం నిషేదించింది. రాధికా సాంత్వనము నాలుగు ఆశ్వాసాల కావ్యం. ఇందు 585 గద్యపద్యములు కలవు. ఈమె చిన్నికృష్ణుని శృంగార భక్తురాలు. ఈమె అనేక కృతులు రచించినట్లు రాధికా సాంత్వనము ఆశ్వాసాంత గద్యములో చెప్పుకొన్నప్పటికీ ఇతర కృతులేవీ లభింపలేదు.

రాధికా సాంత్వనములో కథాంశము స్వల్పమే! శ్రీకృష్ణుని యశోదానందులు గారాబముగా పెంచుకొనుచున్నారు. నందుని చెల్లెలు రాధ, కృష్ణునికి యౌవనము వచ్చిన నాటి నుండి అతనిని మోహించి వశపర్చుకొన్నది. యశోద తమ్ముడు కుంభకుడు, అతని కూతురు ఇళ. ఇళను కృష్ణునికిచ్చి పెళ్ళి చేశారు. ఇంకా పెద్ద మనిషికూడా కాలేదు. వయసులో చిన్నది అయినను, తెలివితేటలలో మిన్న. కావున కృష్ణుని అనురాగం చూరగొనడం, ఇలా కృష్ణుల శోభనం, ఇళతో కలిసి కృష్ణుడు అత్తగారిళ్లయిన మిథిలకు వెళ్ళడం, రాధ విరహ వేదన, రాధా కృష్ణులకు ఎడబాటు, చిలుక రాయభారం, రాధ ప్రతిజ్ఞ, శ్రీకృష్ణుని రాధ ఎన్నో మాటలనినది, పాదాలు పట్టుకున్నా తన్నినది, చివరకు ఏడ్చింది. శ్రీకృష్ణుడు ఆమెను ఓదార్చి సాంత్వన వచనములు పలుకగానే రాధ ఊరడిల్లి ఇద్దరూ ఒక్కటై క్రీడించడం.

**ముద్దు పళని మధురమైన కవిత్వం:**

క. తేటలుగా, జగిముత్యపు
బేటలుగా, పంచదార పేటులుగా బూ
దోటలుగా, రాచిలుకల
మాటలుగా, గంసవైరి మాటలు తనరున్ – ద్వి.ఆ. 43వ పద్యం

SP Publications
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1,
2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

తే. ఇరులు గావవి నీలంపు సరులుగాని,
సరులు గావవి మగ తేటి గఱులుగాని
గఱులుగావవి మరువేట యురులు గాని
యురులుగావవి శౌరి ముంగురులు గాని – ద్వి.ఆ. 54వ పద్యం

సీ. నా కృష్ణదేవుని, నా ముద్దు సామిని
నా చక్క నయ్యను, నాదు హరిని
నా నోము పంటను, నా రాజ తిలకుని
నా రాము తమ్ముని, నాదువిభుని
నా మన:కాంతుని, నా నందతనయుని
నా ప్రాణ నాథుని, నాదు ప్రియుని
నా మోహనాంగుని, నా నీల వర్ణుని
నా విటోత్తంసుని, నాదు సఖుని

తే. జేరి, కన్నుల కఱవెల్ల దీరగాంచి
చాలనడిగితి, మ్రొక్కితి, గేలు సాచి
కౌగిలించితి, గరములు కనుల జేర్చు
కొంటి, రమ్మంటి, మరి వేడుకంటి నసుము

ముద్దు పళని రాధికా సాంత్వన పద్యాలు చదివిన కొద్దీ చవులూరించి, ఆలోచనలలో ముంచి, ఆనంద పారవశ్యం ఆవహింపజేసే రసవత్కావ్యం. ఈమె కావ్యాన్ని రసికులు మెచ్చుకున్నారు. చాదస్తులు నొచ్చుకున్నారు.

**తరిగొండ వెంగమాంబ:**

ఆంధ్ర కవయిత్రుల్లో అగ్రగణ్యురాలు, బహుగ్రంథకర్త తరిగొండ వెంగమాంబ (1730–1817) ఈమె తరిగొండ వాసి, బాల వితంతువు. తరిగొండ లక్ష్మీ నరసింహస్వామి భక్తులు విలాసకథ, శివనాటకము, బాలకృష్ణ నాటకము అనెడి యక్షగానములు, రాజయోగామృతసారము (ద్విపద కావ్యము) అనే కృతిని తరిగొండలో ఉండగానే రచించింది.

వేంగమాంబ తరువాత తిరుమల గిరి చేరి ఎన్నో కష్టనష్టాలకోర్చి ఒక మఠాన్ని ఏర్పరచుకొని తన సాహితీకృషిని మరింత పెంచి అనేక రచనలు చేసింది. అవి విష్ణుపారిజాతం, చెంచు నాటకం, శ్రీ రుక్మిణీ నాటకం, గోపికా నాటకము, ముక్తికాంతా విలాసం, జలక్రీడా విలాసం అనే యక్షగానాలు వాసిష్ఠ రామాయణం, శ్రీభాగవతం, రమాపరిణయం అనే ద్విపద కావ్యాలు, శ్రీవేంకటేశ్వర కృష్ణ మంజరిని మంజరీ ద్విపదలో రచించింది. తత్త్వ కీర్తనలు అనెడి ఆధ్యాత్మిక గేయాలు రచించింది. ఇవే గాకుండా ఆశువుగా చెప్పిన పద్యాలు, శ్లోకాలు, పాటలు మొదలయినవి ఎన్నో ఉన్నాయి. ఇవన్నీ ఒక ఎత్తు, ఆమె రచించిన 'శ్రీవేంకటాచల మహత్మ్యం' ఒకటి ఒక ఎత్తు. ఈ గ్రంథం ఎంతో ఖ్యాతినందిన ప్రఖ్యాత రచనం. ఈ రచనలన్నింటినీ తన ఇలవేల్పైన తరగొండ లక్ష్మీనరసింహస్వామికి, ఇష్టదైవమైన తిరుపతి వేంకటేశ్వరునకు అభేద భావనతో అంకితం కావింపబడ్డాయి. బమ్మెర పోతన, తాళ్ళపాక అన్నమయ్య, భక్త మీరాభాయిలతో పోల్చి చెప్పదగిన మహనీయ కవయిత్రి తరిగొండ వెంగమాంబ. శ్రీ వేంకటాచల మహత్మ్యం పద్య కావ్యావతారికలో వేంగమాంబ ఇలా విన్నవించుకొంటుంది.

సీ. పండితాగ్రణులార! ప్రజలార! యిప్పుడు నా
బాలభాషలసహ్యపడక వినుడి!
తల్లిదండ్రులు చిన్న పిల్లలు పల్కులా
హ్లాదంబుగా విందు, రా విధమున
మీరు నా తప్పొప్పు లేరీతిగా నైన
గేలిచేయక చిత్తగింపవలయు
నాంధ్ర గీర్వాణ మహా కృతులుండగా
నిపుడీ కృతిని వినలనేల? యనక

తే. భక్ష్యములు మెక్కి యావల బచ్చడియును
నంజుకొనిన విధంబుగా నా ప్రబంధ
మాలకింతురుగాకనే యాశచేత
నేను జెప్పెద మీరు మన్నించి వినుడి!

ఔచిత్యము నందు, భావ మార్ధవమునందు, భక్తి వైరాగ్యములందు ప్రాచీన కవులకెవ్వరికీ తీసిపోని పోని ఉత్తమ కవయిత్రి తరిగొండ వేంగమాంబ.

**ముగింపు:**

ఎంతోమంది కవయిత్రుల పేర్లు వినపడుతున్నను వారి కృతులు లభ్యంకాకపోవడం అంటే తెలుగు సాహితీ కళామతల్లి ధరించిన సాహితీ ఆభరణాలు మట్టిలో కలిసినట్లే, వారిలో ముఖ్యంగా మోహనాంగి, తుక్కాదేవి, తిరుమలాంబ, నాచీ, లీలావతి, శారద, త్రివేణి, రామభద్రాంబ, మధురవాణి, కృష్ణాజీ, చంద్రరేఖ, సౌందరి వంటి వారి కృతులు లభ్యందార్ల సుందరీమణి వారి యక్షగానాలు, శతకాలు లభిస్తున్నా ప్రాచుర్యం లేదు. ప్రాచీనాంధ్ర కవయిత్రుల సాహిత్యాన్ని పరిశీలిస్తే మహాకవులకు తీసిపోని కవిత రచించారని తెలుస్తుంది. కానీ ప్రాచీనాంధ్ర కవయిత్రుల కవిత్వంపై మరింత విస్తృత పరిశోధనలు జరగవలసిన అవసరం ఉంది.

**ఆధార గ్రంధాలు:**

1. ఆంధ్రకవయిత్రులు – ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ
2. తెలుగు సాహిత్య సమీక్ష – డా॥జి.నాగయ్య (రెండవ సంపుటం)
3. తెలుగుసాహిత్య చరిత్ర – డా॥ ద్వా.నా.శాస్త్రి
4. శ్రీ వేంకటాచల మహత్యం (పీఠిక) – ఆచార్య జె.కృష్ణమూర్తి
5. దక్షిణదేశీయాంధ్ర వాఙ్మయం – డా.నిడుదవోలు వేంకటరావు
6. రాధికా సాంత్వనం – ముద్ద పళని (ఎమెస్కో ప్రచురణ)

❖❖❖

SP Publications
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1,
2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

# ముస్లీం మైనారిటీ రచయిత్రుల కథలు – స్త్రీ ఎదుర్కొన్న సవాళ్ళు

**డాక్టర్ ఎస్.గులాబ్ జాన్, తెలుగు అధ్యాపకులు, ఎస్.డబ్ల్యూ.ఆర్.ప్రభుత్వ బాలికల డిగ్రీ కళాశాల, కలికిరి, అన్నమయ్యజిల్లా**

భారతదేశం భిన్న జాతులు, మతాలు, కులాలు, భాషలకు నిలయం. సువిశాల భారతదేశంలో కొన్ని జాతులు, మతాలు, కులాలు, భాషలు తక్కువగా చూడబడుతున్నాయి. లౌకిక రాజ్యంలో సమాన అవకాశాలు హోదా పొందలేకపోతున్నాయి. చైతన్యవంతమైన సందర్భాలలో విప్లవాలు జరుగుతున్నాయి. సాహిత్యంలో విప్లవధోరణులు వస్తున్నాయి. సమాజాన్ని చైతన్యవంతం చేయటంలో సాహిత్యం ప్రధాన పాత్ర వహిస్తున్నది.

తెలుగు సాహిత్యం ప్రాచీన కాలం నుండి నేటి వరకు వస్తుపరంగానూ, శైలీపరంగానూ, ప్రక్రియాపరంగానూ పరిణామాన్ని పొందింది. సామాజిక ప్రయోజన పరంగానూ అభ్యుదయ గమనంలో ఉంది. అణగారిన వర్గాలు, అట్టడుగు వర్గాలు, బడుగు బలహీనజీవుల ఆవేదనలు, ఆక్రందనలు, ఆవేశాలు, ప్రాంతీయ అసమానతలు లింగ కుల, మత, భాషాపరమైన వివక్షతలు, వైషమ్యాలు వంటి అనేక అంశాలతో సామాన్యుల జీవితాల్లోని చీకటి కోణాలను మూల మూలకు వెళ్ళి శోధించి సమాజం ముందు నిలబెడుతుంది.

ఆధునిక తెలుగు సాహిత్యంలో స్త్రీవాద, దళితవాద, ముస్లిం మైనార్టీవాద ధోరణులు గట్టి గొంతుకతో ముందుకొచ్చాయి. ఆయావర్గాలు తమతమ బాధలను, ఆక్రందనలను అనుభవంతో, అనుభూతితో వ్యక్తీకరించారు, అభివ్యక్తిపరంగా ప్రత్యేకతను చాటుకున్నారు.

ఇటీవలకాలంలో స్త్రీవాద, దళితవాలతోపాటు ముస్లిం మైనారిటీ వాదం గట్టిపడింది. మొదట కవిత్వ ప్రక్రియ ద్వారా మైనారిటీ వాదం బలం పుంజుకొన్న తరువాత తరువాత కథా ప్రక్రియలో కూడాతన సత్తా చాటుకుంది.

ఆధునిక సమాజంలో రాజకీయ పరిస్థితులు మారినా స్త్రీ జీవితం మాత్రం మారలేదు. పర్యవసానంగా స్త్రీలలో ఒక వెతుకులాట మొదలైంది. తమ ఉద్దీపన కోసం స్త్రీలు అన్వేషణ మొదలుపెట్టారు.

భారతీయ ముస్లిం సమాజంలో బహుభార్యత్వం అమలులో ఉంది. ఫలితంగా కుటుంబాధికారాన్ని ఆమోదించి, అధీనతను జీవిత స్వభావంగా చేసుకొని ఒదిగి ఉండడానికి ఎంతగా సిద్ధపడినా స్త్రీ జీవితాలకి భద్రతలేదు. బహు భార్యత్వం వల్ల ప్రతి భార్య యొక్క ఉనికి ప్రశ్నార్థకమే అవుతుంది. ఒక పురుషుడికి చెందిన అనేకానేకమంది భార్యల మధ్య తమ అస్థిత్వాన్ని నిలుపుకోవటానికి స్త్రీ ఎంతగానో సంఘర్షించాల్సి వస్తుంది. వారసత్వపు హక్కుల సమస్య కూడా ఈ సందర్భములో స్త్రీల హోదా స్థితిగతులను నిర్ణయించేది అవుతుంది. ఈ ప్రతికూల పరిస్థితులలో కుటుంబంలో భార్యలుగా తమ ఉనికిని కాపాడుకోవటానికి స్త్రీలు ప్రత్యామ్నాయ ఆకాంక్షలతో ముందుకు వస్తారు. తత్ఫలితంగా వాళ్ళ జీవితమంతా పోరాటం అనివార్యమౌతుంది. అస్థిత్వం కోసం ఆరాటపడాల్సివస్తోంది. ఒక ఉదాహరణ : భారతదేశంలో మొట్టమొదటిసారిగా ముస్లిం జమాత్ కు ముస్లిం మహిళ ఎన్నిక కావటంతో ఎన్నో విమర్శలు, నిరసనలకు గురైంది. అయినా ఆవిడ వణకలేదు, తొణకలేదు పైపెచ్చు ముస్లిం సమాజాన్ని ఎదిరించింది.

మహమ్మద్ ప్రవక్త కాలంలో స్త్రీలు మసీదులోకి వెళ్ళే ప్రార్థనలు చేసేవారు. అలాగే ప్రవక్త కూడా వారు వచ్చేంత వరకు ఎదురుచూసేవారు. కాని ప్రస్తుతం మాత్రం పురుషాధిక్య సమాజంలో మసీదుల్లోకి స్త్రీలను రానివ్వటం లేదు. ఆ సమస్యను పరిష్కరించటానికి 2004 అక్టోబర్ 27వ తేది తొలిసారిగా భారతదేశంలోని మధురైలో ముస్లిం జమాత్ లో ఓ మహిళకు స్థానం కల్పించారు. ఆవిడే నస్రీన్ బర్కత్. ఈమె మధురై వక్ఫ్ బోర్డు కళాశాల ప్రిన్సిపాల్ గా పనిచేసి పదవీ విరమణ చెందటంతో ముస్లిం జమాత్ లో స్థానం పొందింది. ఈ జమాత్ లో పురుషులే ఉండేవారు. ప్రస్తుతం ఓ స్త్రీ రావటం స్త్రీ సమస్యలను పరిష్కరిస్తారని చెప్పటం యునైటెడ్ ముస్లిం జమాత్ (యూ ఎం జె) ఆమెను ఎన్నుకోవటమే తప్పుగా భావించటమేకాక ఆమె సమస్యలను పరిష్కరిస్తాననటాన్ని తోసిపుచ్చటం జరిగింది.ఇలా చదువుకున్న స్త్రీలను సైతం మత ఛాందసవాదులు అణగదొక్కటానికి ఇస్లాం సంప్రదాయాలను అడ్డం పెట్టుకుంటున్నారు.

చీకట్లో, వంటింట్లో, పడకింట్లో, బిడ్డల్ని కంటా పెంచుతూ, బురఖా చీకట్లో అసలు బయట ప్రపంచమే తెలియని చీకట్లో మగ్గిపోతున్న ముస్లిం స్త్రీలు, దళితులు, హిందువుల స్త్రీల కన్నా ఎక్కువగా అణచివేతకు గురవుతున్నారు, వెనుకవేయబడుతున్నారు.

తెలుగు సాహిత్యంలో స్త్రీవాద ధోరణి ఊపందుకున్న తర్వాత , దళిత స్త్రీల, ముస్లిం మైనారిటీ స్త్రీల సమస్యలు సాహిత్యంలో స్థానం పొందాయి. మైనారిటీ స్త్రీల స్థితిగతుల్ని కొంతవరకు అతి సహజంగా మొట్టమొదటగా కథల్లోకి తెచ్చిన రచయితగా మహమ్మద్ ఖదీర్ బాబు అని చెప్పవచ్చు. స్త్రీల సమస్యల పట్ల ముస్లిం పురుషులే ముందుగా స్పందించి, వారి సమస్యలను సాహిత్యం ద్వారా సమాజం ముందు నిలిపారు. తర్వాత ఆ వర్గం నుండి షాజహాన, రజియా సుల్తానా, రుబీనా పర్వీన్ మొదలైన రచయిత్రులు ముస్లిం స్త్రీల కడగండ్ల జీవితాలను ఆవిష్కరించారు.

అధిక శాతం ముస్లింలు పేదరికంలో మగ్గుతున్నారు. పేదరికం వల్ల స్త్రీ అనేక సమస్యలను ఎదుర్కోవలసివస్తోంది. పేదరిక కుటుంబంలో తల్లిదండ్రులు డబ్బుకు ఆశపడి ఆడపిల్లలను అరబ్ షేక్ లకు అప్పగించటం, కుటుంబ బాధ్యతలు మోయవలసిరావటం, ఇంటి చాకిరీ మొత్తం స్త్రీదే కావటం, పురుషాధిక్య సమాజంలో వివక్షతతో అన్ని విధాలా స్త్రీని బాధలకు గురిచేస్తున్నారు. ఆమె ఎన్నో సవాళ్ళను ఎదుర్కొంటున్నదనే అంశాన్ని తీసుకొని నేను ఈ పత్ర సమర్పణ చేయదలచాను.

ముస్లింల పేదరికాన్ని అడ్డుపెట్టుకొని ఆడపిల్లల్ని మోసం చేసి వారిని ఉంపుడు గత్తెలుగా ఉంచుకొని బాధపెట్టే వైనం షాజహానా 'దాదీమా చెప్పిన ఖిస్సాలు' అన్న కథలో స్పష్టం చేశారు.

పాలేరుగా పనిచేసే హుసేన్ కు ఇద్దరు కుమార్తెలు. అతనికి అరెకరా పొలం ఉండేది. పెళ్ళి సంబంధాలొస్తే కట్నం కింద పొలానికే ఎసరు పెడతారు. అలా చాలా సంబంధాలు వచ్చి ఎగిరిపోయాయి. చివరకు కరణం ఆ అరెకరా పొలం స్వాధీనం చేసుకొంటున్నాడని తెలియగానే హుసేన్ పెద్దకూతురు అతన్ని బ్రతిమాలుతుంది. ఆమెను బలవంతంచేసి ఉంపుడుగత్తెగా చేసుకొని ఆ పొలాన్ని వదిలేస్తాడు.

ఆ పొలానికి నీళ్ళు పారాలంటే శెట్టి పొలం గుండా రావాలి. అలా రావాలంటే హుసేన్ రెండో కూతుర్ని తన దగ్గరే ఉండాలని ఆంక్షలు విధిస్తాడు.ఇలా ఇద్దరు కుమార్తెలకు వైభవంగా పెళ్ళి చేయాల్సిందిపోయి ఉంపుడు గత్తెలుగా మార్చాననే బాధతో హుసేన్ బాధపడుతూ ఊరిజనం ముందు నవ్వులపాలవుతాడు.

పేదరికం కారణంగా కనీస సౌకర్యాలు లేకపోవటం, పరదా పద్ధతి వల్ల స్త్రీలు కాలకృత్యాలు తీర్చుకోవడానికి పడే అవస్థలను కథాంశంగా తీసుకొని షాజహానా 'సండాస్' అన్న కథ రాశారు.

సిరాజుద్దీన్‌కు ముగ్గురమ్మాయిలు. అతనిది సాధారణ జీవితం. పెద్దమ్మాయి షమీమ్. ఈమె ఎక్కడికెళ్ళినా ముందుగా చూసేది పాయ్ ఖానా. ఇలా ఉన్న అమ్మాయి పాయ్ ఖాన లేని ఇంటికి కోడలుగా వెళ్తుంది. అక్కడి పాయ్ ఖానా చూసి తిండి సహించక పెళ్ళి అయిన మరుసటి రోజే కడుపు నొప్పి అన్న సాకుతో పుట్టింటికెళ్ళి తన బరువునంతా దించుకొంటుంది. పుట్టింట్లో పాయ్ ఖానా సౌకర్యం ఉంది కాబట్టి ఎలాగైనా సరే తన భర్తను ఒప్పించి తమ ఇంటి సమీపంలోనే తను చేసుకొనే వృత్తిని ప్రారంభించమని చెప్పాలనుకొంటుంది. హఠాత్తుగా ఉన్న ఇంటిని ఖాళీ చేస్తున్న తల్లిని ప్రశ్నించగా తన పెళ్ళికోసం ఇల్లు అమ్మేశారని ఊరి బయట రేకుల ఇల్లు అద్దెకు దొరికిందని అక్కడికి వెళ్తున్నామని అక్కడ పాయ్ ఖానా లేదని చెప్పటంతో నిశ్చేష్టురాలౌతుంది.

ముస్లిం స్త్రీల గుండెల్లో ఎన్నో బాధలున్నా వాటిని మనసులోనే దాచుకొని వచ్చిన బంధువుల పట్ల ఆప్యాయతలను పంచే స్త్రీ పాత్రను షాజహానా 'సిల్ సిలా' అన్న కథలో సృష్టించారు.

కరీంబీ అక్కచెల్లెల్లు నల్గురు, వీరు దూదేకులానికి చెందినవారు. తండ్రి సారా వ్యాపారి. కరీంబీ రెండవ సంతానం. పెద్దమ్మాయిని రైల్వే పని చేసే అతనికిచ్చి పెళి చేస్తారు. కరీంబిని దూరపు చుట్టానికిచ్చి వివాహం చేస్తారు. అతను సన్నాయి వాయించేవాడు. ఇక మిగిలింది మూడవ ఆమెను , నాల్గవ ఆమెను అన్నదమ్ములైన ముస్లింల కిచ్చి పెళ్ళి చేస్తారు. వారి భర్తలు టీచర్లు, అంతేకాకుండా వారికి నమాజ్, ఉర్దూ, అరబ్బీ అంతా వారి భర్తలే నేర్పించుకొంటారు. అనారోగ్య కారణంగా పెద్దామె చనిపోతుంది. కరీంబీ భర్త తాగుడుకు బానిసయ్యి ఇల్లును గుల్ల చేస్తుండేవాడు. ఆమె కష్టపడి తిండి గింజలు ఎత్తి పెట్టుకొనేది. మూడవ ఆమె కూతురే షాజహానా కరీంబీ తన చెల్లి తను పేదరికంలో ఉన్నందుకే తన ఇంటికి రాలేదని చాలా బాధపడుతుంది. షాజహానా వేసవి శెలవుల్లో తమ పెద్దమ్మ ఇంటికి వెళ్ళగానే సంతోషంతో ఉక్కిరిబిక్కిరై చిన్ననాటి సంగతులన్ని చెప్పసాగేది. హఠాత్తుగా కరీంబీ భర్త తాగి వచ్చి ఆమెను కొట్టి చిత్రహింసలు చేసి వెళ్ళిపోతాడు. తన చెల్లి బిడ్డలకు ఏ లోటు లేకుండా తనకు కల్గిన దాంట్లో పెట్టి సాగనంపటం షాజహానా మనసులో గరీబ్ అయిన తన పెద్దమ్మగుండెల్లో బాధ అనే మంటలో కాలిపోతున్నా ఆప్యాయతను కురిపిస్తున్నది అని చాలా ఆమె గొప్పది అని అనుకొంటుంది.

పరస్త్రీ వ్యామోహంలో పడి తన విలాసాలకు భార్యాపిల్లలు అడ్డమని భావించి భార్యకు విడాకులిస్తాడు. చివరకు తన భార్య ఔన్నత్యం తెలుసుకొని, తిరిగి కోరుకొంటే ఇస్లాం ధర్మం ప్రకారం ఆమె మరొకర్ని వివాహమాడీ ఒకరోజైనా సంసార జీవితం గడిపి, అతనికి విడాకుల్చిన తర్వాతే సాధ్య. తను చేసిన తప్పుకు పశ్చాత్తాపపడే వ్యక్తి పాత్రను షహనాజ్ 'స్వయంకృతం' అన్న కథలో చిత్రించారు.

అస్లం స్త్రీ ద్వేషి. తన తల్లిదండ్రుల సంపాదనను తన విలాసాలకు ఖర్చు చేస్తుంటాడు. అతని జీవితంలోకి అస్మా ప్రవేశిస్తుంది. సహనశీలి. అతనికి తన భార్యపైన ప్రేమ ఉన్నా పైకి కనబరిస్తే అలుసైపోతానని అహంకారాన్ని జులుంను ప్రదర్శించటమే కాకుండా విడాకులిస్తానని భయపెట్టేవాడు.

ఈ హింసకు తోడు పరస్త్రీని చేరదీసి భార్య ఎదుటే జల్సాచేసేవాడు. తన విలాసానికి భార్య బిడ్డ అడ్డమని భావించి విడాకులిస్తాడు. తన సహనానికి తగిన ప్రతిఫలం విడాకులు లభించటంలో ఇంట్లో నుండి బయటపడూతుంది అస్మా. కొద్దిరోజుల తర్వాత ఏ స్త్రీ కోసమైతే తన భార్యను కాదనుకొన్నాడోఆ స్త్రీ ఆదరణ

SP Publications
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1,
2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

లభించదు. తిరిగి తన భార్య తనకు కావాలని మత పెద్దలను విచారిస్తే ఆమె మరొకరిని వివాహం చేసుకొని ఒక్కరోజైన గడిపి అతనికి విడాకులిచ్చి అప్లంను చేసుకోవాలని చెబుతారు. అలాంటి వివాహానికి తన భార్య ఒప్పుకోదని ఇదంతా తన స్వయం కతాపరాధం వల్ల జరిగిందని పశ్చాత్తాపపడతాడు.

ముస్లిం స్త్రీలు బురఖా వేసుకోవాలని అలా వేసుకోనిపక్షంలో వారిపై యాసిడ్ పోస్తామని బెదిరించే పురుషాధిక్య సమాజాన్ని ఎదిరించే యువతి పాత్రను యాస్మీన్ బేగం 'బురఖా' అన్న కథలో సృష్టించారు.

సమీన, సరిత బాల్యస్నేహితులు. ఇద్దరూ కాలేజ్‌కు కలిసే వెళ్ళేవారు. అయితే వారిద్దరి మధ్య ఒక తెర అడ్డుగా ఉండేది. అది సంఈనా నెత్తిన వేసుకొనే చున్నీ సరిత 'ఈరోజు చున్నీ వేసిన దానివి రేపు బురఖా కూడా వేస్తావు నావెంట రావద్దని నల్లదయ్యం లెక్క వుంటావంటుంది'. సమీనా తాను ఆత్మ వంచన చేసుకొని ఏ పని చేయనని అంతదాకా వస్తే చదువే మానేస్తాను గాని ఎట్టి పరిస్థితులలోను బురా? మాత్రం ధరించనని అందుకు తమ ఇంట్లో తనకా స్వేచ్ఛ ఉందని తెలుపుతుంది.

ఒకసారి సరిత పేపర్లో కాశ్మీర్ స్త్రీలు కాలేజ్ కైనా, మరి ఎక్కడికైనా బురఖా వేసుకొని వెళ్ళాలని అలా వెళ్ళని పక్షంలో యాసిడ్ పోస్తామని అక్కడి మగవాళ్ళు బెదిరిస్తున్నారని తెల్పుతుంది.

దానికి సమీరా 'ఐన ఆడ మగ తేడా లేనటువంటి ఈ రోజుల్లో కూడా ఇంకా ఆడవాళ్ళపై పెత్తనం చెలాయించాలని అనుకుంటున్నారు. వాళ్ళు బురఖా ధరిస్తే వాళ్ళకి తెలుస్తుంది. వాళ్ళేమో ఆవారాగాళ్ళలాగా ఇరవై నాలుగు గంటలు రోడ్లపై తిరగొచ్చు. తమ ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించవచ్చు. ఆడవాళ్ళు మాత్రం బురఖా ధరించాలట, అయినా వాళ్ళకంటే మేము ఎందులో తక్కువనీ... అన్నింటిలో ఇంకా ఎక్కువే కష్టపడుతున్నాము. అన్నింటిలో ముందంజలో ఉంటున్నాము. అయినా ఈ సమాజం మాత్రం మారదు. ఎక్కడవేసిన గొంగలి అక్కడే. వీళ్ళకు ఎప్పుడు బుద్దొస్తుందో ఏమో...! నేను మాత్రం ఏమైనాగాని బురఖా ధరించను. యాసిడ్ పోసేవాళ్ళపై కేసు పెడతాను లేదంటే వాళ్ళని మా లాగా బురఖా ధరించాలని అంటాను'.

సమాజంలో స్త్రీ, దళితస్త్రీ కంటే భిన్నమైన సమస్యలను ఎదుర్కొంటోంది. పురుషాధిక్య సమాజంలో తిండి దగ్గర కూడా వివక్షతకు గురవుతోంది. స్వేచ్ఛా, వ్యక్తిత్వ విలువలలో స్త్రీకో నీతి, పురుషునికో నీతి పాటింపబడుతోంది. మత సంప్రదాయాలు స్త్రీని గడపదాటనివ్వటం లేదు. నాలుగు గోడల మధ్య బందీ. ఇంట్లో పని మనిషి, భర్తకు పిల్లల్ని కనే యంత్రం, తలాక్ సంప్రదాయం, బహుభార్యత్వం, స్త్రీ జీవితాన్ని అభద్రతకు గురిచేస్తోంది. ఇలా అనేక సమస్యల మధ్య నలిగిపోతున్న స్త్రీల జీవితాలను రచయితల కథల్లో ప్రతిబింపజేసి, స్త్రీ అభ్యుదయానికి, స్వేచ్ఛ, వ్యక్తిత్వ విలువలకు హానిచేసే ఆచారాలను నిరసించారు.

**ఆధార గ్రంథాలు :**

1. వతన్ – స్కైబాబా
2. భావకవిత్వంలో స్త్రీ – జయప్రభ
3. మైనార్టీ కవిత్వం – తాత్విక నేపథ్యం – ఎస్. షమీవుల్లా

❖❖❖

SP Publications
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1,
2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

# 75 సంవత్సరాల స్వాతంత్ర్య భారతంలో మహిళల అభివృద్ధి – సమస్యలు

**డాక్టర్ బాశెట్టి లత, కె.వి.ఆర్. మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వ.ప్ర.), కర్నూలు**

ఎందరో మహామహా మహిళలు విశిష్ట విదుషీమణులు అందరికీ వందనాలు. ఆకాశానికి హద్దంటూ ఉంటే ఆ సువిశాల పరిధిలో, సువిశాల ప్రపంచపు అంచు వరకు తీసుకున్నా ఆకాశంలో సగభాగం మహిళలే ఉంటారనడంలో అతిశయోక్తి కాదు. అనేక మూఢనమ్మకాలు, కట్టుబాట్లను, పితృస్వామ్య భావజాల సంకెళ్లను దాటుకొని బయటికొచ్చి ఎన్నో విజయ శిఖరాలను అధిరోహించిన మహిళలు అనేకమంది ఉన్నారు. మహిళల నిర్ణయాధికార ప్రజ్ఞ, నిర్వహణా ప్రతిభ, చాతుర్యం, ఆమెలోని సూక్ష్మగ్రాహ్యతల వల్ల ఆమె నేడు ఏ రంగంలో చూసినా దేశానికే తలమానికమైనటువంటి ఎందరో మహిలలకు మార్గదర్శకులుగా నిలిచిన, నిలుస్తున్న మహిళామణులందరికీ పేరు పేరున నమో నమః.

ఒకప్పుడు కేవలం మగవాళ్ళే చేయగలరని ఉన్న ముద్రను చెరిపేసి, ఆ పనులన్నింటినీ ఈ రోజు ఆడవాళ్ళు పురుషులతో సమానంగా ఆడవాళ్ళు చేస్తున్నారు. అన్ని రంగాలలో స్త్రీలు మరింత ఎక్కువగా ముందుకు సాగిపోతున్నారు. ఈ ప్రగతిని గమనించిన ఒక సినిమా కవి –

“లేచింది మహిళా లోకం
నిద్రలేచింది మహిళా లోకం
దద్దరిల్లింది పురుష ప్రపంచం” అని అన్నాడు.

అంతే కాదు : “ముదితల్ నేర్వగరాని విద్య కలదే?
ముద్దార నేర్పించినన్” అని కందుకూరి ఏనాడో చెప్పాడు.

స్త్రీలకు నేర్పిస్తే రాని విద్యంటూ ఏదీ లేదని అర్థం. అలాంటి మెచ్చుకోతగ్గ మహిళలు రక్షణరంగంలో చేసిన కృషిని ఈ పత్రంలో తెలుసుకుందాం –

**రక్షణరంగం – భాగాలు :**

రక్షణరంగం ప్రధానంగా మూడు ప్రధాన బలాలు కలిగి ఉంటుంది. వీటినే త్రివిధ దళాలు అంటారు. మూడురకాల సైన్యం అని అర్థం. 1. సైనికదళం, 2. వైమానికదళం, 3. నావికాదళం (సైన్యం)
భారతదేశ త్రివిధ దళాలకు అధిపతి, సర్వసైన్యాధ్యక్షుడు, సుప్రీం కమాండర్‌గా ‘భారత రాష్ట్రపతి’ పని చేస్తారు. ప్రస్తుతం కేంద్రరక్షణశాఖ మంత్రిగా ఒక మహిళ నిర్మలా సీతారామన్ పనిచేస్తున్నారు. ఈ త్రివిధ దళాల ప్రధాన కార్యాలయం ఢిల్లీలో ఉంది.

రణరంగంలో పోరాడి గెలవాలంటే ధైర్యం, ప్రాణాలను పణంగా పెట్టగల మనోనిబ్బర లక్షణాలతో పాటు యుద్ధనీతి, పోరాటతంత్రాలు, ఆధునిక ఆయుధాల ప్రయోగంలో మెలకువ, నైపుణ్యం ఉండాలి. ఈ శక్తియుక్తులన్నీ నేటి మహిళకు వెన్నెతో పెట్టిన విద్యలా మారాయి. అన్ని రంగాలలో మాదిరిగానే దేశరక్షణలో కూడా అనుక్షణం అవిశ్రాంతంగా ప్రతికూల పరిస్థితుల్లో కూడా త్రివిధ సైన్యాల్లో స్త్రీశక్తి అద్భుతసేవల్ని అందిస్తున్నది.

1. రక్షణరంగంలో బాధ్యతలు చేపట్టిన మొదటి మహిళా రాష్ట్రపతి చంద్రికా కుమారతుంగా బండారు నాయకే.

SP Publications
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1,
2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

శ్రీలంకకు చెందిన రాజకీయ నాయకురాలు. పుట్టినది 29 జూన్ 1945, 12 నవంబర్ 1994 నుండి 19 నవంబరు 2005 వరకు శ్రీలంక రాష్ట్రపతిగా పనిచేశారు. శ్రీలంకకు 5వ రాష్ట్రపతిగా పనిచేయడమే కాక, ఆ దేశానికి ఇప్పటి వరకు పని చేసిన మహిళా రాష్ట్రపతి ఈమె ఒక్కరే అవ్వడం విశేషంగా చెప్పుకోవచ్చు. చంద్రికా బండారు నాయకే కుమారతుంగా తల్లితండ్రి, ఇద్దరూ శ్రీలంక ఫ్రీడం పార్టీ నుండి ఇద్దరూ ఆదేశ ప్రధానమంత్రులుగా పని చేయడం మరో విశేషం. చంద్రికా తల్లి సిరిమావో బండారు నాయకే. 1960లో శ్రీలంకకి మొదటి మహిళా ప్రధానమంత్రిగా అయ్యారు. ప్రపంచంలోనే మొట్టమొదటి మహిళా ప్రధానిగా చరిత్ర సృష్టించారు.

**2. ఇందిరా ప్రియదర్శిని గాంధీ :**

భారతదేశ మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రిగా మూడవ ప్రధానమంత్రిగా పనిచేశారు. ఇప్పటి వరకు ప్రధానమంత్రిగా పనిచేసిన ఏకైక మొదటి మహిళ ఇందిరాగాంధీనే. ఎక్కువ కాలం ప్రధానమంత్రిగా పనిచేసిన రెండో ప్రధానమంత్రిగా కూడా ఉన్నారు. ఇందిరాగాంధీ తన పదవీకాలంలో ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన మహిళగా ముద్ర వేశారు. రాజకీయ, భౌగోళిక శత్రువులైన చైనా, పాకిస్తాన్‌లపై విజయాలే ఇందుకు సాక్ష్యం. 1999లో బిబిసి నిర్వహించిన ఆన్‌లైన్ పోల్‌లో ఇందిరాగాంధీ “ఉమెన్ ఆఫ్ ది మిలీనియం”గా ఎన్నికయ్యారు. ఇందిరాగాంధీ మూడవ ప్రధానిగా పనిచేస్తున్నపుడు సిక్క వేర్పాటువాదాన్ని ఎదుర్కోడానికి ఆమె “ఆపరేషన్ బ్లూస్టార్”కు ఆదేశించింది. ఇది “గోల్డెన్ టెంపుల్”లో వందలాది మంది సిక్కుల ప్రాణాల్ని బలి తీసుకుంది. ఆ కక్షతోనే ఇందిరాగాంధీని 1984 అక్టోబర్ 31న ఆమె సెక్యూరిటీలోని ఇద్దరు సిక్కు జాతీయవాదులు ప్రతీకారంతో ఇందిరాగాంధీని హత్య చేశారు. ఏదేమైనా ఇందిరాగాంధీ పాలనాశకంగా, అత్యంత శక్తివంత ప్రధానిగా నేటికీ చెప్పుకుంటున్నాం.

**3. యుజినియ చార్లెస్ :**

డొమెనికా అనే దేశపు మాజీ బమహిళా ప్రధానమంత్రి. ఈమె పుట్టింది డొమెనికాలోని పాయింట్ మైఖేల్ ప్రాంతంలో జన్మించారు. బమరణించింది 2005 సెప్టెంబర్ 6వ తేదీన ఈమె స్థాపించిన పార్టీపేరు ‘డొమెనికా ఫ్రీడం పార్టీ’. చార్లెస్ 1968లో పత్రికాస్వేచ్ఛ కోసం పోరాటం నడిపారు. ఉద్యమాలను నిర్వహించారు. స్వయంగా పాల్గొన్నారు. ప్రపంచమంతా తెలిసేలా తనదైన ముద్ర వేసిన మరో మహిళా ప్రధానమంత్రిగా చార్లెస్‌ని చెప్పుకోవచ్చు.

**4. బెనజీర్ భుట్టో**

బెనజీర్ భుట్టో పాకిస్తాన్ దేశానికి 11వ ప్రధానమంత్రి. పాకిస్తాన్‌లోని ‘పీపుల్స్ పార్టీ నాయకురాలు’ ముస్లింలు ఎక్కువగా ఉండే దేశానికి నాయకత్వం వహించిన తొలి మహిళగా, ఆ దేశానికి రెండుసార్లు ప్రధానిగా ఎన్నికైన ఏకైక మహిళ కూడా. ఈమె చదువుకున్నది ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో ఆక్స్‌ఫర్డ్ యూనియన్‌కు నాయకురాలిగా చెరగని ముద్ర వేసిన తొలి ఆసియన్ మహిళ కూడా ఈమెనే. ఈమె తండ్రి జుల్ఫికర్ ఆలీభుట్టో 1970లో ప్రధానమంత్రిగా పనిచేశాడు. 1979లో తన తండ్రిని ఉరితీశాక సైనిక తిరుగుబాటుదారుల వల్ల అనేకసార్లు గృహనిర్బంధంలోనే జీవితాన్ని గడిపారు. తన తల్లితో పాటు తిరిగి 1988లో డిసెంబర్‌లో అదే దేశానికి ప్రధానమంత్రిగా పదవి చేపట్టారు. ఒక మహిళా ప్రధానమంత్రిగా రాజకీయ, ఆర్థిక అస్థిరత్వం వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. 1993లో మరోసారి ప్రధానమంత్రి అయ్యారు.

**5. ప్రతిభాపాటిల్ :**

భారతదేశ 12వ రాష్ట్రపతిగా మొట్టమొదటి మహిళా రాష్ట్రపతి కావడం విశేషం. మహారాష్ట్ర నుండి రాష్ట్రపతి పదవిని చేపట్టిన తొలి మహిళ. 2007 నుండి 2012 వరకు రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వర్తించారు.

భారత రాష్ట్రపతిగా పదవిని అలంకరించాక సాయుధ దళాల మొదటి మహిళా కమాండర్ – ఇన్ చీఫ్‌గా వ్యవహరించారు. బోర్డర్ ఆర్మీ పోస్ట్‌లు, నావల్ బేస్‌లు, ఎయిర్‌ఫోర్స్ దళాల ఆఫీస్‌లకు చురుకుగా ఉంటూ సేవలందించారు. ప్రతిభాపాటిల్ గారు జమ్మూ & కాశ్మీర్‌లోని సైన్య స్థావరాల్ని, అరుణాచల్‌ప్రదేశ్‌లోని ITBP పారామిలిటరీ దళాలు, వైమానిక దళాల స్టేషన్లు సుఖోయ్ యుద్ధవిమానాన్ని కూడా ఎక్కారు. దీనివల్ల బయట దేశాల నుండి బెదిరింపులకు కూడా గురయ్యారు. యుద్ధసామగ్రి సమీకరణ కోసం దీఎజూ, ఐ=ఖూ, డిఫెన్స్‌ఖూఖ లు అనేకసార్లు సందర్శించారు.

భారత వైమానిక దళం అయిన 'సుఖోయ్ 30' యుద్ధ విమానంలో ప్రయాణించిన మొదటి మహిళ. వైమానికదళంలోకి, ఆర్మీ పోరాటాల్లోకి చేరాలనుకునే వాళ్ళకు ప్రతిభాపాటిల్ గారు ప్రేరణగా నిలిచారు.

**6. కిరణ్‌బేడి :**

భారతదేశంలో మొట్టమొదటి మహిళా (IPS) (ఇండియన్ పోలీస్ సర్వీస్) కిరణ్‌బేడి. కిరణ్‌బేడీని 1993లో ఢిల్లీ జైళ్లకు ఇన్‌స్పెక్టర్ జనరల్‌గా (IG) నియమించబడ్డారు. తీహార్ జైల్లో అనేక కొత్త సంస్కరణలు తీసుకొచ్చారు. 1994లో 'రామన్ మెగసెసే' అవార్డును గెలుచుకుంది. 2003లో ఐక్యరాజ్యసమితి శాంతి కార్యకలాపాల విభాగంలో పోలీసు సలహాదారుగా నియమించబడ్డ మొదటి భారతీయ మహిళ కిరణబేడి.

**7. ఉషాకిరణ్ :**

మొట్టమొదటి మహిళా జఞాఖీ పోలీస్. ఈమె 27 ఏళ్ళ వయసు నుండే గిరిజన, అటవీ ప్రాంతాల్లో జీవించే మహిళలకు చదువు చెప్పడం, వాళ్ళలోని భయాల్ని పోగొట్టడం, ఆ గిరిజన విద్యార్థులను కూడా సివిల్స్‌లో IAS, IPS లుగా చేయడానికి చదువు చెబుతుంది. తనలాగే ఎంతో మందిని తయారు చేయడానికి సిద్ధంగా ఉంది.

**8. సుభాషిణి శంకరం :**

మొదటి మహిళా పోలీస్ ఆఫీసర్‌గా ఏ ముఖ్యమంత్రికైనా భారతదేశం అంతటా సెక్యూరిటీని ఏర్పాటు చేసే బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఇంతకు ముందెన్నడూ ఈ స్థాయిలో మహిళనే ఉండేది కాదు. ఎందుకంటే ఒక ముఖ్యమంత్రికి భద్రత కల్పించాలి అంటే చాలా కష్టమైన పని. ఈ 75 ఏళ్ళ చరిత్రకి ఈమె ఒక్కరే చార్జ్ తీసుకొని నిరూపిస్తున్నారు. ఈమె ట్రాక్ రికార్డులో ఎక్కడైనా మనం గమనించినట్లైతే ఆశ్చర్యపోయేలా పని చేశారు, చేస్తున్నారు.

**9. మీరా బోర్‌వంకర్ :**

మొట్టమొదటి మహిళా పోలీస్ ఆఫీసర్‌గా హెడ్‌గా క్రైమ్ బ్రాంచ్‌కి ఎన్నికయ్యారు. 'బెస్ట్ మహిళా పోలీస్'గా పేరు పొందినవారు, ముంబాయి పోలీస్‌క్రైమ్ బ్రాంచ్‌కి ఎన్నికయ్యారు.

**10. సోనియా నారంగ్ :**

అత్యంత తెలివైన మహిళా పోలీసుల్లో ఒకరు. CID లో DIGగా విధులు నిర్వర్తించారు. ఈమె ఒకసారి రాజకీయ నాయకుడు లైన్‌క్రాస్ చేసినాడని చెంప పగలకొట్టింది. చట్టం ముందు అందరూ సమానమేనన్న నినాదం ఈమెది.

**11. కాంచన్ చౌదరి భట్టాచార్య :**

మొట్టమొదటి DGPగా ఎన్నికైన మహిళ. రెండవ IPS మహిళా ఆఫీసర్. మొదటిలో కిరణ్‌బేడి ఉన్నారు. భారతదేశంలోని చాలా మంది మహిళా పోలీసులతో 'లిబేరియ' దేశంలో జరుగుతున్న అహింస నుండి కాపాడడానికి ఒక మిషన్ ద్వారా మహిళా పోలీసులను పంపారు. 2007 నుండి 2016 వరకు 'లిబేరియ' దేశంలో అద్భుతమైన సేవలు అందించారు. చివరికి ఆదేశ ప్రధాని మహిళా పోలీసులను భారతదేశానికి తిరిగి పంపడానికి అస్సలు ఇష్టపడలేదు.

**13. అర్చన రామసుందరం :**

మొట్టమొదటి మహిళా పోలీస్‌గా పారామిలిటరీ ఫోర్స్‌లో నియమితులయ్యారు. అంత సులభమైన జాబ్ కాదు. పారామిలిటరీలో తనదైన శైలిలో నేపాల్ – భూటాన్ సరిహద్దుల్లో జరిగే అన్యాయాలకు తెరదించారు.

**14. శక్తిదేవి :**

జమ్మూ మరియు కాశ్మీర్‌లోని మహిళా పోలీస్‌లు అందరికీ సహాయం చేస్తూ, అక్కడ నేరాలను తగ్గించడానికి ప్రయత్నించి సఫలీకృతులయ్యారు. ఇందుకు గాను ఈమెకు యునైటెడ్ నేషన్స్‌వాళ్ళు "ఇంటర్నేషనల్ ఫీమేల్ పీస్ కీపర్" అవార్డును పొందారు.

**15. భారతదేశ మొట్టమొదటి మహిళా ఫైటరు విమాన ఫైలెట్లు :**

1. అవని చతుర్వేది – మధ్యప్రదేశ్
2. భావనాకాంత్ – బీహార్
3. మోహనాసింగ్ – రాజస్థాన్

**16. శివంగిసింగ్ :**

మొదటి రాఫెల్ మహిళా ఫైటర్ ఫైలట్.

**17. లేడీసింగం – జున్మోనిరభా :**

లేడీసింగం, రబాంగ్ కాప్ అని పిలిచే అస్సాం పోలీస్‌లో మహిళా సబ్‌ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. నేరస్థుడిగా రుజువైన వెంటనే తన కాబోయే భర్తని కూడా అరెస్టు చేసి జైలులో పెట్టింది. నేరస్థులపై కఠిన చర్యలు తీసుకోవడం, బాధ్యతతో విధులు నిర్వర్తించడం నచ్చని దుండగులు ఆమె ప్రయాణిస్తున్న కారును ఒక కంటైనర్ ట్రక్కుతో ఢీకొట్టి చంపించారు. 2023 మే 16వ తేదీన ఈ సంఘటన జరిగింది.

పై విధంగా అన్ని రక్షణరంగాల్లో దేశరక్షణ కోసం మేము సైతం అంటూ రక్షణదళాల్లో ఒక శక్తిగా ఎదుగుతున్న మహిళలు ఎందరో ఉన్నారు. ప్రాణత్యాగాలు చేసినవారు కూడా ఎందరో ఉన్నారు. అందుకే అన్నారేమో స్త్రీ గురించి "అనుగ్రహిస్తే అమ్మ

ఆగ్రహిస్తే కాళిక" అవుతుందని

ఏదేమైనా విద్య, వ్యాపార, వైద్య, సాహిత్య, సాంస్కృతిక, కళ, ఉద్యోగ రంగాల్లో మహిళలు ముందడుగులో ఉన్నారన్న సత్యం అందరూ గ్రహించాలి అని ఆశిస్తూ... స్వస్తి

**ఆధారగ్రంథాలు :**

1. కనుపర్తి వరలక్ష్మమ్మ – భారతీయ మహిళామూర్తులు – 2016

2. http://www.ndtp.com/indian-airforce

3. www.bestwomeninindia.com.

❖❖❖

SP Publications
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1,
2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

# దాతి కవిత్వం – పరిశీలన

**ఏ.వేంకటప్రసాదు, సహ ఆచార్యులు, ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల, వనపర్తి.**

ఊరంటే వ్యవసాయం అనే భ్రాంతి మనకు అధికం. కాని మనిషికి నీళ్ళు, ఇళ్ళు, బట్ట, పొల్ల కూడ అంతే ముఖ్యం. బావులు, చెరువులు, కాలువలు త్రవ్వడానికి, కోటలు, ఇళ్ళు కట్టడానికి అనేక రకాల పరికరాలు, శరీరానికి వివిధ రకాల బట్టలు తొడగడానికి అన్ని వృత్తులకు కావలసిన సంబంధిత పనిముట్లు అవసరం. రాజ్యం, ఆస్థానం, ఆలయం వీటికి సంబంధించిన అలంకరణ, నిర్మాణాలకు కావలసిన భారీ సామాగ్రి తయారీకి, సామాగ్రి లభ్యతకు ఊరే కేంద్రం. వ్యవసాయరంగంకన్ని ఇతర పనులకోసమే అధికంగా పనిముట్లు, ఇతర సామానులు, సాధనాల నిర్మాణం లోనే ఊరు తలమునకలయ్యేది. కాని ఈ వాస్తవాన్ని విస్మరించి ఊరిని కుదించివేయబడింది. అది సరియైన అవగాహన కాదని 'దాతి ' కవితా సంకలనములో దాసాజు లలిత ఎలుగెత్తి చెప్పింది.

ఊరంటే ఉత్పత్తుల కేంద్రమని ఇక్కడ అనేక మంది వృత్తిదారులు ఉత్పత్తులు తయారు చేస్తారని అలాంటి వృత్తిదారులైన విశ్వకర్మ ముద్దుబిడ్డ, పంచాణం వారి ఆడపడచు దాసోజు లలిత తన చూట్టూ కన్నీళ్ళు పెదుతున్న వృత్తుల, వృత్తి జీవుల ఆక్రోషం, ఆవేదనలను కసిగా ప్రశ్నించి అక్షరీకరించిన కవిత్వ సంకలనమే దాతి. వృత్తులకు నెలవైన ఊరిని ప్రధాన కేంద్రంగా సాహిత్య మాధ్యమం ద్వారా నిలబడి కలబడి అక్షరాలను భావాల కవాతు చేయించి కవయిత్రిగా వచ్చే పేరును కూడా పట్టించుకోకుండా వెనుకబడిన ప్రజల తరపున గరళమైంది.

బాల్యంలో ఆడిన కోతికొమ్మంచి ఆటలు, వీధిలో ఆడిన, పరుగు పందెం, సైకిల్ తొక్కడం, కబడ్డీ క్రీడలు, పాత పాటలకు డ్యాన్సులు .. ఊరు ఊరంతా లలితే. అందుకే 'దాతి' లో ప్రతి అక్షరం నిప్పురవ్వై వెలగింది. దాతి విశ్వకర్మీయ వర్గంలోని పంచాణం వారిలో అత్యధికులకు దాతిలేకుండా పని జరుగదు. కమ్మర్లు సమ్మెట కొట్టడానికి, వడ్రంగి నేలకు దిగేయడానికి, కంచర్లు బిందెలు, తదితర పాత్రలు సొట్టలు దీయడానికి, స్వర్ణకారుడి డాకలి కదలకుండా ఉండడానికి మొద్దుతుంటను దిగేస్తారు. అలా డాకలిని నేలలో అమర్చేదే దాతి. శిల్పులు తమ పరికరాలైన ఉలులు, శాణాల వంటి వాటిని దాతికి మోపు చేసి ఆన్చడానికి 'దాతి' కావాలి. దాతి అంటే లలితకు అమితమైన ఇష్టం. దాతిలో తనని తాను చూసుకుంటుంది. లలితకు ఊరే కవిత్వం, ఊరి బతుకులే కథేతివృత్తంగా తాను కలసి జీవించిన మనుషులే పాత్రధారులుగా, తన ఊరి కుటుంబ సభ్యులే ఊరి దైవాలుగా తన కవితా సంకలనంలో వివరించింది. వృత్తికులాల వారి జీవితాలు ఆధునికత, అత్యాధునిక, ప్రపంచీకరణ యంత్రభూతాల కోరల్లో నలిగిపోయాయని వివరించింది. మనుషులు తమ భాషను, పరికరాలను, ప్రకృతిని, మానవ సంబంధాలను, శ్రమ విలువను పొందే హక్కు కోసం కార్యాచరణతో పోరాటం చేసింది. సామాన్య ప్రజల నోటి సాహిత్యం, కళలు, సాంస్కృతిక రూపాలు, మాండలికాలు, వృత్తి పదసంపద తదితర ప్రజల భాషా రూపాల పరిరక్షణ హక్కుగా లలిత తన తన కవిత్వాన్ని రచించింది.

దాతి కవిత్వం – నాగలి దుంప
పెద్ద బాడిశె జోరు

ఊరు పుదిచ్చిన్న
తల్లిలాంటి దాతి మొద్దుకు
పుట్టెడు బల్గం

ఇంటిని చక్కగా తల్లి ఎలా తీర్చి దిద్దుతుందో, తన బంధువులతో బలగంగా ఎలా వుంటుందో అలాగే దాతి మొద్దు తల్లిలాంటిది. దాతి మొద్దుతోనే నాగలి దుంపను తయారు చేయటానికి పెద్దబాడిశె జోరుగా పనిచేయటానికి ఆధారమైన దాతికి పుట్టెడు బలగం వుంటుంది.

శాగవారిన మానులను వొంచి
ముగ్గువోసే మూలవాసం
తొలిమలసిన దాతి ఇప్పుడు
చెక్క పొల్లయి పేళ్ళూడుతాంది

ఎన్నో ఏళ్ళుగా పెరిగి పెద్దయి బాగా బలిష్ఠంగా ఉండే చెట్లను సైతం తన మీద చిన్న చిన్న ముక్కలుగా చేసి రీవిగా నిలచిన దాతికి ఇప్పుడు పనిలేక చెక్క పేలికలుగా మారి ఊడిపోతుంది అంటుంది.

యిగురంతో మొగురాలు చెక్కి
పరుదచెక్కల శెకునాలు తిప్పి
తీగల కళ్ళల గుర్రాల మూతులు
సౌదు మిద్దెల గద్దెలు
కవేలు గూన పెంకల

ఎంతో నైపుణ్యంతో భవనాలను కావలసిన కలపతో అందాలను చక్కటి పరదాలను చెక్కి, గుర్రాల మూతులకు తీగల వంటి కళ్ళాలను, ఒకప్పటి ఇళ్ళ మిద్దెలు సౌదుతో నిర్మించే వారు అలాంటి సౌదు మిద్దెలకు కావలసిన దూలాలను దంతెలను, కవేల నిర్మాణాలను గూనల నిర్మాణానికి కావలసిన పెంకలను తయారు చేసి ఇచ్చినది దాతి.

చిత్రశాల భవంతులు
హాయిగా వొరిగేటి
అరవొంపు కుర్చీలు
తాత పేనిన నులుక
అల్లిక కట్ల మంచము

చిత్ర విచిత్రమైన భవనాలు వాటి లోని మందిరాలు, హాయిగా వొరిగి కూర్చునే పడక కుర్చీలు తాతలు పేనిన నులకలతో వుండే మంచాలుకాని, అల్లికలతో కూడిన కట్ల మంచములుగాని దాతి పైనే తయారు చేయబడతాయి.

పులిశెరు కాల్లకు
డొక్కను సంగడిపట్టి

దూది దిండ్ల మీద
ఆరాముగా జారువడే
దివాను షోకులు

దివాను మంచాలపైని దిండ్లపై హాయిగా చేతులు వేసుకుని జారగిలబడుతూ విశ్రాంతి తీసుకునే వారికి అట్టి దివాను మంచాలకు కావలసిన చక్కని నగిషీలు షోకుల తయారీకి దాతి కావాలి.

రాజుల సామంతుల
రత్నఖచిత సింహాసనాల మీద
మీసాలు మెలిపెట్టిన
నా ముంజేతికి మొలిసిన
రోమాలు, బిర్రు పిడికిళ్లు

రాజులు సామంతులు రత్నఖచిత సింహాసనాల మీద కూర్చుని తమ పరాక్రమ పౌరుషాలను నెమరువేసుకుంటూ మీసాలు మెలివేస్తున్నపుడు, వారి ముంజేతులకు రోమాలు మొలచినపుడు, రోషంతో పిడికిలి బిర్ర బిగించి చరుస్తున్న ఆ సింహాసనాల చేతులపై తమ ప్రతాపాలను చూపే ఆ సింహాసనాల తయారీకి దాతి కావాలి.

తీరొంపు ఊరేగు రథంలో
మేన పల్లకిలో
నేనెప్పుడు ఏగిందిలేదు

ఉత్సవాలలో తిరునాళ్ళలో సాగే రథాలు, హాయిగా రాజులు, రాణీలు, పెద్ద పెద్ద ధనవంతులు ఊరేగుతూ తిరిగే మేనపల్లకీలు తయారు చేయటానికి అవసరమయ్యే దానిని. నన్ను ఎప్పుడూ కూడ రథాలలోకాని, మేన పల్లకీలలో కాని ఊరేగించలేదంటుంది దాతి.

కర్రెద్దు పుల్లెద్దు
జోత మెడమీద
కాడి సిర్రల పరుగు
బండి గిర్రల
దూరిన డోల్లు చట్టం
సేదుకున్న పేగుల జాలు

జోడెడ్ల మెడమీద వేసే కాడిసిర్రలకు, పరుగులు తీసే బండి గిర్రలకు, డోల్లుల తయారీకి దాతి కావాలి.

పోలు గర్ర
తొట్టిపోయిన కడుపుకు
అతికిన తికటి

తడుకకు అమిరిన

గడ్డ గోయ్యిలకు

ఆసామి ఆరుగాలం

కట్టడి కింద

బండి బుడ్డీ ఆమె

పోలు గర్ర తొట్టిపోయినపుడు దాని కడుపుకు అతకడానికి, తడకకు అమర్చే గడ్డగొయ్యలకు, ఆసామి ఆరుకాలాలలో కష్టపడటానికి కావలసిన బండి తయారీలకు దాతి కావాలి.

ఆపతి సోపతికి

కడుప లోపలి కాశీ

పురివిప్పిన

నెమలి రెక్కలు

గంజెవాట్లు

ఆపతి సోపతులకు, కడుప లోపల వుండే కాశీలకు, పురివిప్పిన నెమళ్ళుకల తలుపులకు, ఒంటి రెక్కల తలుపులకు, గంజెవాట్లు తయారీలకు దాతి కావాలి.

కొత్త పెండ్లి పిల్ల

శేరి మొత్తకు నక్కి

మొగని రాకకు చెక్క బేడం

కొత్తగా ఇంటికి వచ్చిన పెండ్లి కూతురు తన మొగని రాకకోసం ఎదురు చూస్తూ నిలిచే శేరి మొత్తకు కాని చెక్క బేడాల తయారీకి దాతి కావాలి.

అలసిన ఆలి

నడుము వాల్చ

హంస తూలికా

ముక్కాళ్ళ పీటలు

జోడు దంపతులు

కూసుండ దండపీటలు

ఆసు అచ్చుసువ్వలకు

పేగుల దారాలు పోసి

మొగ్గం గుంతల

పరుద జెక్కల

సరిజాపి ఉరుతోలే

ఉరుకేటి నాడెను చెక్కితే

బట్ట పేలికల యంత్రాన్ని
సోదబట్టిన దిగిన దివిటిల
మీద చీరె సారెలు
ఎర్రకోట మీద
ఎగురే జాతీయ జెండా గుడ్డ
వొంటి మీద పేలిక లేని
దాతి బిడ్డల అడ్రసు

అలసి పోయిన ఇంటి ఇల్లాలికి నడుము వాల్చడానికి కావలసిన హంసతూలికల లాంటి మూడు కాళ్ళ పీటలు, జోడు దంపతులు కూర్చోవటానికి కావలసిన దండపీటలు, ఆసు అచ్చు సువ్వలకు, మొగ్గం గుంతలు, పరుద చెక్కలు, బట్టపేలికల యంత్రాలు, చీరెలు, సారెలు ఎర్రకోట మీద ఎగురవేసే జాతీయ జెండా తయారీకి ఉపయోగపడే మగ్గాల తయారీలకు అవసరమయ్యేది దాతి. అలాంటి దాతితో మమేకమయ్యే దాతి బిడ్డలకు వొంటిపై కప్పుకోవటానికి బట్టపేలికలు సరిగా లేవు వారి చిరునామాలు దిక్కులేనివి అయ్యాయి.

చట్టసభల కుర్చీలు
మలిచిన గాని
నేనెందుకో చుట్టాన్ని కాలేదు

చట్ట సభలలో అవసరమయ్యే కుర్చీల తయారీకి ఆలంబన అయిన దాతిని, నేనెందుకో ఎవరికి చుట్టాన్ని కాలేక పోయానంటుంది.

సుప్రీంకోర్టు హైకోర్టుల్లో
వరుస బెంచీల నెంబర్ల
జడ్జీల నిలదీసే న్యాయం కురుస

సుప్రీంకోర్టు, హైకోర్టులలో ఉండే వరుస బెంచీలు, జడ్జీలు కూర్చుండే కుర్చీల తయారీకి దాతి కావాలి అలాంటి దాతికి న్యాయం దొరకటం లేదు.

వాదించ
ఆఅల నుండి కళాశాల
నల్లబోర్డు మీద
నా బతుకు మార్పుకు
వొక్క గీత రాత లేదు.

వాదించటానికి అవసరమ్యే బెంచీలకు, పాఠశాలల నుండి కళాశాలల్లో గీతలు గీసి రాయటానికి అవసరమయ్యే నల్ల బోర్డుల తయారీకి దాతి కావాలి. దాతితో తయారయ్యే నల్లబోర్డులపై చక్కగా గీతలు గీస్తూ రాతలు రాస్తూ విద్యార్థుల తలరాతలు మారుస్తుంటారు కాని నా బతుకు గీతను మార్చటానికి ఒక్క గీతకూడ రాలేదు అంటుంది దాతి బిడ్డ.

నాగలి సాలుకు
దంతె గోర్రు
కాడి మేడి
గొడ్డలి చిప్పల కామ
యిసుర్రాయి పిడులు
రోకలి బండల
మొండి నాయకుల
తరుమ
అన్ని ఇన్ని గాదు
ఎన్నిట్ల నాచేయి

నాగలి సాళ్ళ తయారీకి, దంతె గోర్రులు, కాడి మేడిలు, గొడ్డలి చిప్పల కామలు, రోకటి బండలు, మొండి నాయకుల తరుమటానికి అవసరమయ్యే కర్రలు అలా అన్ని ఇన్ని కాదు ఎన్నో తయారీలకు దాతి అవసరమవుతుంది.

కొత్త ఉత్పత్తుల
వృత్తి పరిశ్రమలు రావాలి
17 జివో రద్దు కావాలి

క్రొత్త ఉత్పత్తుల కోసం వృత్తి పరిశ్రమలు ఏర్పాటు చేయాలి కాని, అలా కాకుండా ప్రభుత్వం పెట్టుబడీ దారులకు ఉచితంగా ప్రభుత్వ భూమిని కేటాయించే జీవోలను రద్దు చేయాలంటుంది.

నవతరం ఊపిరికి
భరోసాగా యూనివర్శిటీలు
మొక్కలనే కాదు
మానులను వొంచేటి
కలప దాని పుదిచ్చుకేనే
సాంకేతిక దాతువులవ్వాలి

పెట్టుబడీదారులుగా మారే విద్యకాదు కావలసింది. నవతరాలకు ఊపిరిగా భరోసాగా ఉండే వృత్తి విద్యల యూనివర్సిటీలు కావాలి. మొక్కలనే కాదు మానులను వంచేటటువంటి కలప దాతిని శోభాయమానంగా అలంకరించుకుని దాతితో చక్కని జీవితాలను మలచుకునే సాంకేతిక దాతువులు కావాలంటుంది.

వర్ధిల్లే వాకిళ్ల మీద
పెద్ద బాడిశె పదును పెట్టాలి
రేపటి మన రాజ్యం కోసం
కొట్లాడే లోగో కావాలి.

SP Publications
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1,
2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

వర్ధిల్లే వాకిళ్ల పైన మన పెద్ద బాడిశెతో పదును పెట్టాలి. రేపటి మన రాజ్యం కోసం మనకంటూ కొట్లాడే లోగో ఒకటి కావాలి అంటుంది.

పెట్టుబడిదారుల ఐకియ కంపనీల
గెదుమ గుత్పందుకోవాలి

పెట్టుబడిదారులు వచ్చి తమ పెట్టుబడులతో మన వృత్తులకు ద్రోహం చేస్తూ మన వృత్తి పనివారి జీవితాలను అతలాకుతలం చేస్తున్నారు. కాబట్టి అలాంటి పెట్టుబడిదారుల కంపెనీలను తరమడానికి అందరు గుత్పలందుకోవాలి అంటుంది దాతి.

వృత్తికులాల వారి జీవితాలు ఆధునికత, అత్యాధునిక, ప్రపంచీకరణ యంత్రభూతాల కోరల్లో నలిగిపోయాయి. వృత్తులు ఆధునీకరింపబడితే వృత్తి దారులకు పొట్టగడుస్తుందని ఆశించారు. కాని యంత్రం ఒక పెట్టుబడి కుతంత్రం. నిత్యం ఆర్థిక ఒడిదొడుకులలోంచి, యాతనలోంచి వృత్తి పని వారు బతుకీడుస్తున్నారు అంటూ దాసోజు లలితగారు తమ కవిత్వం ద్వారా వృత్తి పనివారల జీవితాలను చక్కగా అక్షరీకరించారు.

**ఆధారగ్రంథాలు :**

దాతి కవిత్వం – దాసోజు లలిత.

❖❖❖

# దేశ ఆర్థిక పునర్నిర్మాణంలో భాగస్వాములు – మహిళా వ్యవస్థాపకులు

**కె. మాధవి, తెలుగు అధ్యాపకురాలు,** అన్నవరం సత్యవతీదేవి ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాల(స్వ.ప్ర), కాకినాడ

ఒకప్పుడు భారతదేశ సామాజిక సూత్రాల ననుసరించి చూస్తే కుటుంబ విషయాలకు స్త్రీలు, రాజకీయ, ఆర్థిక, విదేశీ వ్యవహారాలకు పురుషులు పనిచేయాలనేది సామాన్యమైన అవగాహనగా ఉండేది. అయితే రానురానూ అది ఆచరణలో వికృతమైన రూపంలోకి మారి, ఒకరిని ఒకరు గౌరవించుకుంటూ సవ్యమైన మార్గంలో పనిచేయాల్సిన స్త్రీ పురుష అనే రెండు విభిన్న మానవజాతులు వైరిజాతుల వలె పరస్పరం కలహించుకునే దుస్థితిలోనికి జారిపోయాయి. దీనికి దిద్దుబాటు చర్యలుగా లింగ సమానత్వం, స్త్రీ విద్య, మహిళా సాధికారత అనేవి వాదాలుగా మొలకెత్తి ఉద్యమాలుగా మారి, ఆశించిన ఫలితాను పొంది వ్యవస్థలోనే గణనీయమైన పెను మార్పులకు కారణమయ్యాయి. దీనివలన సామాజిక, ఆర్థిక, రాజకీయ ముఖచిత్రాలు పూర్తిగా మరొక రూపంలోకి మారిపోయాయి. భవిష్యత్తులో స్త్రీపురుష సహజ జీవన సూత్రాలను పునర్నిర్వచించుకోవలసిన అవసరం కూడా తప్పకుండా వస్తుంది. అస్తిత్వం కోసం పోరాటం జీవన చక్రాన్ని మరో మలుపు తిప్పుతుందనేది చరిత్ర నేర్పిన పాఠం.

భర్త తోడిదే లోకముగా భర్తవెంట అడవులకు నడచిన స్త్రీలను గురించి తెలుసుకున్నాం. కుమారులను వీరులుగా, నాయకులుగా, దేశభక్తులుగా తీర్చిదిద్దిన మాతృమూర్తులను గురించి చదువుకున్నాం. సంస్కర్తలు, కవయిత్రులే కాక, యుద్ధరంగంలోనూ, రాజకీయ చతురతలోనూ పురుషులను దీటుగా ఎదుర్కొన్న మహిళామణులను కూడా చూశాం. భవిష్యత్తులో నూతన చేతనతో మరిన్ని కొత్త రూపాలలో, కొత్త రంగాలలో విజయవంతంగా రాణించే మహిళామణులను చూస్తాం. ఒకప్పుడు పురుషులకు వెన్నుదన్నుగా ఉండి వారి విజయాలలో మౌన భాగస్వాములుగా ఉన్న మహిళలు నేడు స్వయంగా తెరపైకి వచ్చి సమాజ నిర్మాణంలో స్వీయ సంతకాన్ని అవిష్కరిస్తున్నారు. దేశ ఆర్థిక రంగంలో నిర్ణయాత్మక పాత్రను పోషిస్తున్నారు. దేశ ఆర్థిక, రాజకీయ రంగాలను శాసించే నిర్ణాయక శక్తిగా ఎదుగుతున్నారు. తొలినాళ్ళలో వేడినీళ్ళకు చన్నీళ్ళు అన్నట్లుగా బిడియంగా, భయపడుతూ ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించిన మహిళలు నేడు ధైర్యంగా పరిస్థితులను అనుకూలంగా మలచుకొని స్వయంసంపూర్ణలుగా వ్యక్తిత్వాన్ని నిర్మించుకుంటున్నారు.

అయితే, ఈ పరిణామాలతో సామాజిక జీవన రంగంలో పాత్రలు మారుతున్నాయి. మారటం అనేది సహజం. పురుషాధిక్య సమాజం, స్త్రీలను వంటగదికే పరిమితం చేయటం, స్త్రీల అణచివేత లాంటివి గతించిపోయిన చరిత్ర. ప్రతి పురుషుని విజయం వెనుక ఒక స్త్రీ ఉంటుందనేది నిన్న మొన్నటి మాట. స్త్రీ విజయంలో పురుషుడు ప్రక్కనే తోడుగా ఉండి నడిపించటం, వెన్నంటి ప్రోత్సహించటం, భాగస్వామ్యం వహించటం అనేవి వర్తమానంలో ఆవిష్కృతమవుతున్న నూతన ఒరవడి. అలా కొద్దిపాటి తోడ్పాటు అందినా, ఆ కొద్దిపాటి సహకారంతోను, ఒకవేళ లేకపోయినా, స్వయం శక్తితో అవసరానికి తగినట్లుగా తమను తాము మార్చుకొని తమలోని ప్రతిభను సరికొత్తగా తీర్చిదిద్దుకుంటున్నారు. ఆవిధంగా మహిళ తన బహుముఖీన ప్రతిభ, విధి నిర్వహణా సామర్థ్యాలను నిరూపించుకొంటూ పోషిస్తున్న మరొక నూతన పాత్రను గురించి చర్చించుకుందాం. అదే, ఆర్థిక రంగంలో స్త్రీ యొక్క పాత్ర. ఔత్సాహిక పారిశ్రామిక స్థాపకులుగా,

పారిశ్రామికవేత్తలుగా ఎదిగి దేశ సామాజిక, ఆర్థిక చిత్రానికి కొత్త రూపునిస్తున్న వైనం ఇప్పుడు చూద్దాం. ఆర్థిక స్వావలంబనను సాధించి పారిశ్రామికవేత్తలుగా స్వయం సమృద్ధిని సాధించిన మహిళలను గురించి తెలుసుకుందాం.

**1. రాధికా చౌదరి :**

సౌరశక్తి రంగంలో అడుగుపెట్టి, బాలారిష్ఠాలను దాటి, ఔత్సాహిక పారిశ్రామిక స్థాపక స్థాయిని దాటి పారిశ్రామిక వేత్తగా ఎదిగిన మహిళా విజయగాథ ఆమెది. 2014లో సౌరభ్ మర్దాతో కలిసి ఫ్రేయర్ ఎనర్జీని స్థాపించారు. సౌరశక్తిని సులభమైన పద్ధతిలో స్వీకరించి ప్రజల నిత్యావసరాలకు మాత్రమే కాకుండా సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు కూడా అందిస్తున్నారు. పరికరాల అమ్మకం మొదలు పర్యవేక్షణ, నిర్వహణ మొదలైన పనులన్నీ రాధికా చౌదరి సమర్థంగా నిర్వహిస్తున్నారు.

**2. ఇందిరా వంకినేని :**

కుటుంబానికి ఆర్థికంగా చేయూత నివ్వటానికి గొప్ప చదువులతో పనిలేదని నిరూపించిన వారు ఇందిరా వంకినేని. విశాఖపట్నంలోనే రుచికరమైన అల్పాహార శాలలో ప్రత్యేకంగా వినిపించే పేరు 'వెంకటాద్రి వంటిల్లు'. దీని ఆవిర్భావం వెనుక ఉన్నదీ కుటుంబాన్ని ఆర్థిక సమస్యలనుండి బయట పడేయాలనే ఒక స్త్రీ మూర్తి యొక్క బలీయమైన ఆకాంక్ష. 2002 వ సంవత్సరంలో కేవలం ఇద్దరు సహాయకులతో చిరుతిండ్ల తయారీతో మొదలుపెట్టారు ఇందిర. ప్రారంభం ఎప్పుడూ చిన్న అడుగుతోనే మొదలవుతుంది. తర్వాత స్పాంజ్ దోశల తయారీకి నాంది పలికారు. దీనికి మంచి ఆదరణ లభించింది. ఇంకా పూర్తిస్థాయి హోటల్‌గా ఎదగని ఈ ఫుడ్ ఔట్‌లెట్‌కి వినియోగదారులు 'ఆంటీస్ కిచెన్' అని పేరు పెట్టుకున్నారు. 2006లో 'వెంకటాద్రి వంటిల్లు' అని తెలుగుదనం ఉట్టిపడే కమ్మని పేరు పెట్టుకొని దిబ్బరొట్టె, పూరీ, కేసరి మొదలైన రుచికరమైన టిఫిన్లతో మరింత విస్తరించింది. విశాఖవాసులకే కాక వివిధమైన పనులమీద నగరానికి విచ్చేసే అతిథులకు కూడా ఉపాహారాలను అందిస్తూ నిత్యం రద్దీతో కళకళలాడుతూ ఉంటుంది. ఇదే స్ఫూర్తితో విభిన్నమైన పేర్లతో అనేక ప్రాంతాలలో అనేక అల్పాహారశాలలు వెలిశాయి. కుటుంబానికి ఆర్థికంగా గొప్ప చదువులతో పని లేకుండా చేతిలో ఉన్న విద్యనే వ్యాపారసూత్రంతో అనుకూలంగా మలచుకొని ఎంతోమంది మహిళలకు స్ఫూర్తిగా నిలిచారు ఇందిర.

**3. సత్య చందూరి :**

సత్య చందూరి గారిది మరొక విజయ గాథ. అంగవైకల్యంతో జన్మించటం దేవుడిచ్చిన శాపం అని భావిస్తారు. అది స్త్రీలకైతే ఆ వైకల్యం మరింత భారమౌతుంది. శారీరకంగా వికలాంగురాలైన చందూరి సత్య తన వైకల్యాన్ని లెక్క చేయకుండా కష్టపడి చదివి మెట్రిక్యులేషన్, గ్రాడ్యుయేషన్ చదివారు. గ్రామీణ వికలాంగ మహిళలను గురించి తెలుసుకొని 'సంపూర్ణ శారీరక వికలాంగుల సంక్షేమ సంఘం' అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించి వారికోసం వసతి, వాహన సౌకర్యాలను కల్పిస్తున్నారు. వారు స్వయం సమృద్ధితో జీవితంలో స్థిరపడేందుకు అవసరమైన వృత్తి విద్యలలో శిక్షణ నిప్పిస్తున్నారు. 2005లో 'సంపూర్ణ' అనే బ్రాండ్ కింద కొంతమంది శారీరక వికలాంగ మహిళలను నియమించుకొని కొవ్వొత్తులు, ఇంట్లో తయారు చేసిన చిరుతిండ్లు, శానిటరీ నాప్‌కిన్లు తయారీ మొదలైన వస్తువుల తయారీ అమ్మకాల ద్వారా స్వయం ఉపాధి కల్పిస్తూ చిన్న పరిశ్రమల రంగంలో తన పేరును సుస్థిరంగా ముద్రింపచేసుకున్నారు.

**4. ఉమా రాజ్ :**

ఉమారాజ్ గారిది ఒక విభిన్నమైన, సందేశాత్మక, సంరక్షణాత్మక శైలి. మద్యభూతం కోరలలో చిక్కి నలిగిపోతున్న కుటుంబాలను, వ్యక్తులను దానినుండి బయటపడవేసి మద్యానికి బానిసలైన వ్యక్తులు వలన కుటుంబాలు ఎదుర్కొనే సమస్యలను, వ్యక్తులను కోల్పోయి వారి కుటుంబాలు పడే వేదనామయ గాథలను ఆరోగ్య అధికారి అయిన తండ్రి వలన విని ఆవిధంగా చిన్నతనంలో మద్యానికి బానిసైన వ్యక్తి వలన ఆ కుటుంబం ఆ వ్యక్తిని కోల్పోయి పడే వేదనను ఆమెపై తీవ్ర ప్రభావం చూపింది. ఇటువంటి కుటుంబాల సమస్యలకు పరిష్కారంగా మదర్ థెరిసా సంస్థలో వాలంటీర్‌గా చేరి మద్యవ్యసనానికి వ్యతిరేకంగా ప్రచారం చేయటం ప్రారంభించారు. సోషియాలజీలో ఎం.ఏ. చేసి, 'గ్రీన్ వ్యాలీ ఫౌండేషన్' అనే ఇంటిగ్రేటెడ్ రీహాబిలిటేషన్ సెంటర్‌ను ప్రారంభించి మద్యానికి బానిసైన వ్యక్తులకు కౌన్సిలింగ్ ఇప్పించి వారిని మానసిక స్వస్థత కలిగించేవారు. 2005లో ప్రాంభించిన ఈ సెంటర్‌లో ఇప్పటి వరకు మూడు వేలకు పైగా వ్యక్తులకు కౌన్సిలింగ్ ఇవ్వటం, చికిత్స చేయటం జరిగింది. ఈ విధంగా మద్యానికి వ్యతిరేకంగా పనిచేయటంలో వివిధ కార్పోరేట్ సంస్థలతో కలసి పనిచేసేవారు.

**5. జయలలిత కోనేరు :**

స్వీట్స్ తయారీలో రాష్ట్రంలోనే ప్రసిద్ధి చెందిన సంస్థ 'స్వగృహ ఫుడ్స్'. ఈ రోజుల్లో వివాహాది శుభకార్యములకు సంప్రదాయ పిండివంటలు కావాలంటే వినిపించే పేరు స్వగృహ ఫుడ్సే. ప్రారంభంలో ఇంటిలోనూ, బంధువులలోనూ, స్నేహితులలోనూ రుచికరమైన మిఠాయిలు చేయటంలో మంచి పేరు తెచ్చుకున్నారు. తనలో ఉన్న ఈ పాకశాస్త్ర నైపుణ్యాన్ని మంచి పరిశ్రమగా మలచటంలో విజయం సాధించారు. ఇంటిలో బొబ్బట్లు చేయటంలో మంచి పేరు తెచ్చుకున్న జయలలిత ఆ తర్వాత లడ్డు, సున్నుండలు, పూతరేకులు మొదలైన పిండివంటలతో పెళ్ళిళ్ళు వంటి శుభ కార్యములలో అందించటానికి సంప్రదాయ పిండివంటలకు మారుపేరుగా స్వగృహ ఫుడ్స్‌ను నిలపటంలో జయలలిత కృషి అమోఘమైనది. మహిళలు తమలోని నైపుణ్యాలకు పదును పెట్టుకుంటే సాధించలేనిది అంటూ ఏదీ ఉండదనటానికి 'స్వగృహ' జయలలిత విజయగాథే ఒక ఉదాహరణ.

**6. డాక్టర్ కె.యల్. సుచిత్రా రావు :**

డాక్టర్ కె.యల్. సుచిత్రా రావు శారీరక వికలాంగుల కోసం పూర్తిస్థాయిలో శక్తి సామర్థ్యాలను ఉపయోగించిన ధీర మహిళ. శారీరకంగా వికలాంగురాలైన తన సోదరిని సాధారణ పాఠశాలలో చేర్చుకోవటానికి ఆయా పాఠశాలల యాజమాన్యాలు నిరాకరించటంతో సుచిత్ర తండ్రి తన కుమార్తె లిద్దరినీ శారీరక వికలాంగుల పాఠశాలలో చేర్పించారు. వికలాంగుల సమస్యలను, తీరుతెన్నులను ప్రత్యక్షంగా గమనించిన సుచిత్ర వారి కోసం 2009లో జన శిక్ష సంస్థతో కలిసి శారీరక వికలాంగులకు శిక్షణ నివ్వటమే వృత్తిగా పనిచేయటం ప్రారంభించారు. 2010లో 'ప్రజ్వల్ వాణీ వెల్ఫేర్ సొసైటీ'ని ప్రారంభించారు. ఈ సంస్థ ద్వారా మానసిక వికలాంగుల కోసం కూడా తమ సేవలను విస్తరించి, అటువంటి పరిమితులు కలిగిన ప్రత్యేక ప్రతిభావంతులైన విద్యార్థులు, పిల్లలు వారి వైకల్యాలను అతిక్రమించి వారికి సాధ్యమైన మార్గంలో వారు నైపుణ్యాలను పెంపొందించుకొనేందుకు కృషి చేస్తున్నారు.

వీరు నూతన గతులలో విస్తరిస్తున్న స్త్రీశక్తికి అతి కొద్ది స్థాయిలో తీసుకొన్న ఉదాహరణలు మాత్రమే. ఇంకా గిఫ్ట్ బాక్సుల తయారీ, ప్రత్యేక ఆహ్వాన పత్రికల రూపకల్పన, ప్రత్యేక బహుమతుల తయారీ, ఎగుమతులు,

దిగుమతులు, పర్యావరణ పరిరక్షణలో నూతన పద్ధతులు, పర్యావరణానుకూలమైన వస్తువులు తయారీ, ఆభరణాలు, గ్రానైట్, మినరల్ వాటర్ మొదలైన అనేక వ్యాపార అంశాలలో తమ నైపుణ్యాలను, సామర్థ్యాలను ప్రదర్శిస్తున్నారు. నిజానికి ఇలా పారిశ్రామిక రంగంలో స్త్రీ ప్రతిభానైపుణ్యాలను ప్రదర్శించటం అనేది అత్యంత అద్భుతమైన విషయమేమీ కాదు. ఎందుకంటే మానవ మేధస్సు అనేది లింగపరిమితులు లేనిది. విజ్ఞానం అనేది ఒక నిర్దుష్టమైన లింగమునకు గానీ, శారీరక వైకల్యదృఢత్వాలకు గానీ లోబడి ఉండనిది. మరి ఆర్థిక రంగంలో స్త్రీ పాత్రను, విజయాలను ప్రత్యేకంగా ప్రస్తావించటం, అంతగా ప్రశంసించటం ఎందుకు అంటే, ఇంకా ఈ రంగంలో మహిళలు పూర్తిగా తమను తాము వ్యవస్థీకరించుకోలేదు. అక్కడక్కడా మాత్రమే మచ్చుతునకలుగా మెరుస్తున్నారు. భవిష్యత్తులో మారబోతున్న సమాజ రూపురేఖలకు వారు మూలబిందువులవుతున్నారు.

అయితే, ప్రతి ప్రారంభమూ అంత ఆశాజనకంగా ఏమీ ఉండదు. ఎంతో కొంత ప్రతికూలతలను ఎదుర్కోవలసి ఉంటుంది. పారిశ్రామిక రంగంలో స్త్రీ అడుగు పెట్టటం కూడా ఇందుకు మినహాయింపు ఏమీ కాదు. ఇందులో పరిశ్రమల నిర్వహణలో సాధారణమైన సమస్యలు కాకుండా ప్రత్యేకంగా మహిళలకు ఎదురయ్యే కొన్ని సమస్యలను పరిశీలిద్దాం.

**పారిశ్రామిక రంగంలో మహిళలకు ఎదురయ్యే సవాళ్ళు, ప్రతికూలతలు :**

**1. కుటుంబ సమస్యలు :**

1. మహిళలు పరిశ్రమల రంగంలో రాణించాలన్నా, స్థిరపడాలన్నా ముందుగా కుటుంబసభ్యుల నుంచి సానుకూల దృక్పథం అవసరం. పారిశ్రామిక రంగంలో స్థిరపడాలనుకొనే ఆడపిల్లలకు తల్లిదండ్రులు తగిన సూచనల, సలహాలను, అవసరమైన మద్దతును ఇచ్చి ప్రోత్సహించాలి. 2. వివాహమే వారికి మొదటి ప్రాధాన్యంగా కాకుండా వారికి ఆర్థిక స్వావలంబన అవసరాన్ని తెలిపి అందుకు తగినట్లుగా తయారుచేయాలి.

**2. ఆర్థిక, పెట్టుబడి సమస్యలు :**

తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆర్థిక ప్రయోజనాలను కల్పించటంలో పూర్వపు సంప్రదాయాలను కొంత సడలించి, బాలబాలికలిరువురికీ సమాన అవకాశాలను కల్పించాలి. పురుష సంతానం తమకు వారసులు కాబట్టి స్వయం ఉపాధి కల్పించే విషయంలో వారికి మొదటి ప్రాధాన్యానిచ్చే అవకాశం ఉంది. అటువంటప్పుడు స్త్రీలకు పుట్టింటిలో కాకపోతే మెట్టినింటిలో నయినా వ్యాపారవేత్తలుగా రాణించేందుకు ఆర్థిక సహకారం అందించి ప్రోత్సహించాలి. పుట్టింటి నుంచి, అత్తింటి నుంచి తగిన ప్రోత్సాహం లేకపోతే ప్రభుత్వం అందించే అవకాశాలను ఉపయోగించుకోవచ్చు. అప్పుడు కూడా కుటుంబం నుండి అంగీకారం ఉంటేనే సాధ్యపడుతుంది. వారి అనుమతి, అంగీకారం లేకపోతే స్త్రీపురుషుల వ్యక్తిగత జీవితాలు చిక్కుల్లో పడే ప్రమాదం ఉంది.

**3. సామాజిక సమస్యలు :**

పూర్వకాలంలో ఇంట్లో స్త్రీ, బయట పురుషుడు అనే పని విభజన విధానం ఉంది. మేధస్సులో స్త్రీ పురుషులిరువురూ సమానులే. ఇందులో సందేహం లేదు. అయితే, స్త్రీలు కూడా పురుషులిరువురూ సమానంగా ఉద్యోగ, వ్యాపార వ్యవహారాలే చక్కబెడుతుంటే మరి కుటుంబ సంక్షేమం సంక్షోభంలో పడుతుంది. కాబట్టి ఇంటా బయటా పనులను స్త్రీ పురుషులు చర్చించుకొని, రెండింటికీ సమాన ప్రాధాన్యాన్నిచ్చి సమన్వయంతో చూసుకోవాలి. ఒక దేశము, ఒక జాతి ఒకనాటి కాలములో ఏవిధమైన సామాజిక, సాంస్కృతిక, రాజకీయ, ఆర్థిక విధానాలను అనుసరిస్తోంది, సమాజ నిర్మాణంలో ఎవరి పాత్ర ఎంత ఉంది, వారి మేధాశక్తి ఏ స్థాయిలో

ఉంది, ఆ మేధస్సును ఎవరు, ఏ మార్గంలో ఉపయోగించుకోవాలనేది ఆ దేశం, ఆ జాతి, ఆ వ్యక్తి నిర్ణయించుకొనే అంశమవుతోంది. వ్యక్తులు చేసే పనులలో ధన రూపమైన ప్రతిఫలం లభించే వారికి ఎక్కువ గౌరవం లభించటం, వారిలో స్త్రీ నిర్వర్తించే కుటుంబ బాధ్యతలకు ప్రతిఫలం డబ్బు రూపంలో లేకపోవటం, ఆత్మగౌరవాన్ని కాపాడుకోవాలనే ఆశయం వారిని కూడా ఆర్థికరంగంలో తనను తాను నిరూపించుకోవాలనే కాంక్షను కలిగించిందనేది కాదనలేని నిజం. అందువల్లనే కేవలం చదువుతో సరిపెట్టుకోకుండా స్త్రీలు ఆర్థిక స్వావలంబన సాధించాలనే ఆకాంక్షతోనే స్త్రీలు వ్యాపార, పారిశ్రామిక రంగాలలోకి ప్రవేశించారు. నేటితరం ఈ ఆశయానికి మన:పూర్వకంగా మద్దతునిస్తున్నారు. ఈ మార్పును చిరునవ్వుతో ఆహ్వానిస్తున్నారు.

**ఆధార గ్రంథాలు :**

1. బికమింగ్ ఎ ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్ – బి. కృష్ణమూర్తి, బి. మలర్ మాథి
2. 30 ఉమెన్ ఇన్ పవర్ – నైనాలాల్ కిద్వాయ్
3. వికీపీడియా
4. వ్యక్తులతో ముఖాముఖి

❖❖❖

# తెలుగు సాహిత్యంలో మహిళా కవిత్రులు – రచయిత్రులు సాహితీ సేవలో వారి పాత్ర

**డాక్టర్ భూక్య జ్యోతి, తెలుగు అధ్యాపకురాలు, ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల, మదనపల్లి.**

తెలుగు సాహిత్యంలో పురుషకవులు, రచయితలు వేలకువేల పుస్తకాలు, గ్రంథాలు, కావ్యాలు, ప్రబంధాలు ఇలా అనేక ప్రక్రియలందు సాహితీ సృజనచేసి తెలుగు భాషోన్నతికి, సాహితీ అభివృద్ధికి పాటుపడ్డారు. ప్రాచీన సాహిత్యంలో నన్నయ్యగారు మొదలుకొని నేటి ఆధునిక సాహితీ కవులైన అనిశెట్టి సుబ్బారావు, కె.జి. సత్యమూర్తి వరకు తెలుగు సాహితీ ఉన్నతికి కృషి చేశారు.

పదకొండు వందల సంవత్సరాల గ్రంథస్థ సాహితీ చరిత్రవున్న తెలుగు భాష అంతకు మునుపే నాగీగీతములగానూ అంతకు మునుపు శాసనభాషగానూ చరిత్రను కలిగివుంది. ఈ మధ్యకాలంలో కవులు తమ పాండిత్యంతో స్వతంత్రంగానో, అనువాద రూపంగానో తెలుగులో కావ్యాలు రాశారు. అలా మొదలైన తెలుగు సాహిత్యం నేడు అనేక ప్రక్రియలను సంతరించుకొని విదేశీయులు సైతం మన తెలుగును అభినందించే స్థాయికి అభివృద్ధి చెందిందంటే అనాటి కవులు ప్రతిభా పాండిత్యాలే అని చెప్పవచ్చు.

ఈ వెయ్యి సంవత్సరాల సాహితీ సుసంపన్నమైన తెలుగు సాహిత్యానికి కేవలం కవులే కాదు కవియిత్రులు, కేవలం రచయితలే కాదు రచయిత్రీలు కూడా కలం కదిపారు. అద్భుతమైన సాహితీ గ్రంథాలు రాశారు. స్త్రీలను వంటింటికి పరిమితం చేసింది మన హిందూ సాంప్రదాయం. నేడు ప్రతి బాలికా చదుతుందంటే ఆనాటి సంఘ సంస్కర్తల కృషియే అని చెప్పవచ్చు. సాంప్రదాయ సంకెళ్ళలతో నాటి స్త్రీలను బంధించినా అక్కడక్కడా కోహినూరు వజ్రం వంటి స్త్రీలు తెలుగు సాహిత్యంలో తమ ప్రతిభను చాటుకొన్నారు. అలాంటి కయిత్రులను, రచయిత్రులను పరిశీలిద్దాం. ముందుగా ప్రాచీన సాహిత్యంలో మహిళా కవులు ఎవరున్నారు, ఏ యుగంలో వున్నారు అనే విషయం పరిశీలిద్దాం.

**ప్రాచీన సాహిత్యం:**

**1. తాళ్ళపాక తిమ్మక:**

క్రీ.శ.1423 – 1503 మధ్యకాలంలో జీవించిన తాళ్ళపాక అన్నమాచార్యుని పెద్ద భార్య తిమ్మక్క. తిమ్మక్క అసలు పేరు తిరుమలాంబ. ఈమె మంజరీ ద్విపదలో సుమారు 1170 మంజరీ ద్విపద పద్యాలతో ‘సుభద్రా కళ్యాణం’ అనే కావ్యం రాసింది. ఈమె తొలి తెలుగు కవియిత్రి.

**2. ఆతుకూరి మొల్ల:**

తొలి తెలుగు రామాయణ కవియిత్రి మొల్ల. ఈమె 15వ శతాబ్ది చివరన 16వ శతాబ్ది తొలి రోజుల్లో జీవించిన ఈమె ఆతుకూరి కేసన పుత్రిక. సుమారు 869 గద్య, పద్యాల్లో తెలుగు రామాయణం రచించింది. శ్రీరామునికి అంకితం ఇచ్చింది. అలాగే ఈమెకు శ్రీకంఠ మల్లేశ్వరుడి వలన కవిత అబ్బిందని తెలిసింది. కావ్యము అనేది ‘తేనెసోక తియ్యగు రీతి’గా ఉండవలెనని చెప్పింది.

“తేనె సోక నోరు తీయనగు రీతి

తోడ నర్థమొల్ల దోచకుండ

గూఢ శబ్దములను గూర్చిన కావ్యమ్ము

మూగ చెవిటి వారి ముచ్చటగును”

అని నిగూఢార్థ పద ప్రయోగాలు వద్దని, సరళ భాషే ముద్దని చెప్పింది. అలాగే త్రిజట స్వప్న వృత్తాంతమును యుద్ధకాండలో ఎంతో చక్కగా వర్ణించింది. మొల్ల రామాయణ రచనలో స్త్రీ పాత్రలకు ప్రాధాన్యం ఇవ్వడమేకాక సీతను తెలుగింటి ఆడపడుచుగా తీర్చిదిద్దింది.

**3. మధురవాణి:**

1600–1650 మధ్యకాలానికి చెందిన మధురవాణి అసలు పేరు శుకవాణి. ఈమె తంజావూరును పాలించిన రఘునాథరాయల ఆస్థానంలో కవయిత్రి. రఘునాథ రాయలు తెలుగులో రచించిన రఘునాథ రామాయణాన్ని సంస్కృతీకరించింది. సరస్వతీ మహత్‌ను పండిత వాదంలో గెలిచి మధుర నుండి తంజావూరికి తెచ్చింది. ఈమె సంస్కృత చంపూ కావ్యంగా కుమార సంభవం మరియు నైషధం కావ్యాలు రాసింది. రఘునాథ నాయకునిచేత కనకాభిషేకం పొందింది.

**4. రంగాజమ్మ:**

పసుపులేటి రంగాజమ్మ విజయ రాఘవుని భోగపత్ని మన్నారుదాసు అనేది విజయ రాఘవుని రాయాంతరం. అందువల్లనే ఈమె ఆయన వివాహగాథయంతయు ఇతివృత్తంగా తీసుకొని “మన్నారు దాస విలాసం” అనే కావ్యం రచించి అతనిచేత కనకాభిషేక గౌరవాన్ని పొందింది. మన్నారు దాస విలాసము నుంచియే యక్షగానముగాను మరియు ప్రబంధంగా రాసింది. సంగ్రహ రామాయణం, భారత భాగవతములు, ఉషాపరిణయం రాసి రఘునాథ నాయకునికే అంకితమిచ్చింది. రంగాజమ్మ పెళ్ళి భోజనాలను ఒక వచనంలో వివరించింది. అందులో ఆ కాలం నాటి 67 వంటకాలను పేర్కొంది.

**5. తరిగొండ వెంగమాంబ:**

1730 నుండి 1817 కాలానికి చెందిన వెంగమాంబగారు అన్నమయ్య లాగా శ్రీ వేంకటేశ్వరుని భక్తురాలు. అలాగే పుష్పగిరి పీఠాధిపతిచేత బాలప్రహ్లాదుని అవతారమని కొనియాడబడింది. ఒకే ఒక సంస్కృత సమాసం లేకుండా

“నాల్గు త్రోవలకును నట్టనడిమికొండ

సామి తనలో నుండగా ప్రబల కొండ

కరువరిలి తనలో నిల్పి మొరయు కొండ

తొంటె మా పెద్దలున్నట్టి దొడ్డ కొండ”

అంటూ శేషాద్రిని వర్ణించిన గొప్ప కవయిత్రి వెంగమాంబ.

**ఆధారగ్రంథాలు:**

1. తెలుగు సాహిత్య చరిత్ర – డా. ద్వా.నా. శాస్త్రి.

2. మన్నారు దాస విలసము – రంగాజమ్మ.

❖❖❖

SP Publications
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1,
2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

# స్త్రీవాద సాహిత్య అభివృద్ధిలో - మహిళల కృషి

**అప్పన్న ఇనపకుర్తి, తెలుగు పరిశోధక విద్యార్థి, డా॥ బి.ఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయం, ఎచ్చెర్ల, శ్రీకాకుళం.**

"యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతాః
యత్రై తాస్తు నపూజ్యంతే సర్వాస్తత్రా ఫలాక్రియః"

– మనుస్మృతి 3:56

వంద సంవత్సరాల క్రితం గురజాడ పలికిన "ఆధునిక మహిళలు చరిత్రను పునర్లిఖిస్తారు" అన్న మాటలు ఈనాడు స్త్రీవాద కవయిత్రులు నిజం చేస్తున్నారు. "చరిత్రను తిరగరాద్దాం" అని స్త్రీలు అంటున్నారు. ఈ పరిణామం హర్షించదగ్గది. ఆహ్వానించదగ్గది.

పూర్వకాలం నుంచీ ఒకప్రక్క స్త్రీని మాతృమూర్తిగా, ఇంటికి దీపంగా, త్యాగశీలిగా పరిగణిస్తూనే మరొక ప్రక్క బానిసగా, అసూర్యంపశ్యగా, వ్యక్తిత్వం, స్వేచ్ఛలేని దానిగా, పరాధీనగా చూశారు. తెలుగు సాహిత్యంలో స్త్రీ జనోద్ధరణకు మొట్టమొదట దీక్షా కంకణం కట్టుకున్న మహోన్నతమూర్తి కందుకూరి వారు. వీరు స్త్రీ అభివృద్ధిని కాంక్షిస్తూ ప్రత్యేకంగా స్త్రీల పత్రికలు స్థాపించారు. 'సత్యవతీ చరిత్ర' నవలను స్త్రీల కోసం రాశారు. ఇందులో సుఖ సంసార జీవితానికి స్త్రీవిద్య ఆవశ్యకతను నొక్కి వక్కాణించారు. సాహిత్యంలో గురజాడ వారి స్త్రీకి మహోన్నతమైన స్థానముంది. స్త్రీలందరూ ప్రేమమూర్తులు, ఆదర్శమూర్తులు, సంస్కారవంతులు అని స్త్రీలను ప్రోత్సహించారు.

స్త్రీ కూడా మనిషేయని ఆమెకు కూడా రంగు, రుచి, వాసన కావలసివుంటుందని గుర్తించాలని అంటూ "స్త్రీకి శరీరముంది, దానికి వ్యాయామం ఇవ్వాలి. ఆమెకు మెదవు వుంది, దానికి అనుభవం ఇవ్వాలి" అంటూ స్త్రీకి స్వాతంత్ర్యం, వివాహ స్వేచ్ఛా వుండాలని చాటుతూ రచనలు చేశారు చలం గారు. గాంధీజీ ఒక సభలో ఇలా సందేశమిచ్చారు. "స్వరాజ్య సాధన స్త్రీలు చేతుల్లోనే ఉంది. మీ మీ పనుల్లో మీరు నిష్ణాతులు కండి. స్త్రీలు పిరికివారు, బలహీనులు అనే సామాన్యుల వాదాలు మిథ్య అని రుజువు చేయండి. స్త్రీలకు సామాజిక స్పృహ ఉండాలి, వారికున్న నైతికబలం సామాన్య మైంది కాదు. ఈ అంతశ్శక్తిపై ఆధారపడినప్పుడు ప్రపంచంలో ఏ శక్తి కూడా ఆమెను ఓడించ లేదంటూ "స్త్రీ అబలకాదు సబల" అనే వాదాన్ని బలపరిచి ప్రోత్సహించారు.

ఇలాంటి ప్రముఖుల ప్రేరణతో, స్ఫూర్తితో తెలుగు సాహిత్య అభివృద్ధికి ఎంతో మంది కవయిత్రులు, కొత్త భావాలతో ముందుకు వచ్చారనడం అతిశయోక్తి కాదు. విప్లవ పోరాటాల్లో స్త్రీలు కూడా పాల్గొన్నారు. మల్లాది సుబ్బమ్మ, కనుపర్తి వరలక్ష్మమ్మ, ముప్పాళ్ళ రంగనాయకమ్మ, విమల, సావిత్రి, తెన్నేటిలత, వాసిరెడ్డి సీతాదేవి, జయప్రభ, మహెజబీన్, ఓల్గా, హైమావతి, నిర్మల మొదలైన వారి రచనలు కొత్త భావాల్ని రేకెత్తించాయి. ఇంతలో 1975-85 మధ్య కాలాన్ని ఐక్యరాజ్య సమితి "అంతర్జాతీయ మహిళా దశాబ్దంగా" ప్రకటించింది. పాశ్చాత్యా దేశాల్లోని "ఫెమినిజం" తెలుగులో స్త్రీవాదంగా మారింది. 1980 నుంచి స్త్రీవాద కవిత్వం విస్తృతంగా రావడం మొదలైంది. 1990లో త్రిపురనేని శ్రీనివాస్ "గురి చూసి పాడేపాట" అనే కవితా సంకలనం ప్రచురించి "స్త్రీవాద కవితలు" అన్నారు. అప్పటి నుండి స్త్రీవాద కవిత్వం బలం పుంజుకొని వాడిగా వేడిగా వ్యాపించింది.

పురుషులు కంటే స్త్రీలు రాస్తేనే స్త్రీవాద కవిత్వమవుతుందనీ, కవయిత్రులు మాత్రమే శక్తివంతంగా చెప్పగలరనీ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో "అస్మిత" వారు 1993 అక్టోబర్‌లో "నీలిమేఘాలు" అనే పెద్ద స్త్రీవాద కవితా సంకలనం వెలువరించారు. ఇందులో వసంత కన్నాభిరాన్ రాసిన "స్త్రీగా రాయటమంటే" ఓల్గా రాసిన "సంకెళ్ళు తెగుతున్న సంగీతం" అనేవి స్త్రీవాద దృక్పథాన్ని, సిద్ధాంత పరిధిని వివరిస్తాయి.

**స్త్రీవాద కవయిత్రులు – సాహిత్యం**

**మల్లాది సుబ్బమ్మ – స్త్రీ స్వేచ్ఛ :**

ఆధునిక తెలుగు సాహిత్యంలో ప్రముఖ స్త్రీవాద రచయిత్రిగానూ, స్త్రీ హక్కుల ఉద్యమ నేతగానూ వినతికెక్కిన వారిలో ప్రముఖులు. వీరు 1924లో గుంటూరు జిల్లా పోతర్లంకలో సనాతన సంప్రదాయ కుటుంబంలో జన్మించారు. పదకొండేళ్ళ వయస్సుకే వివాహం జరిగి, ఐదుగురు సంతానం. ఇటువంటి వాతావరణం నుంచి ఒక స్త్రీ, సామాజిక ఉద్యమకారిణిగా తనను తాను మలచుకోవడం, ఆధునిక స్త్రీవాద ఉద్యమాలకు రాతల్లోనూ, చేతల్లోనూ అలంభనగా నిలవడం, గొప్ప విశిష్టత. "నేను ఫెమినిష్టుని, హ్యూమనిష్టు ఫెమినిష్టుని" అని తనకు తాను గర్వగంగా ప్రకటించుకున్న రచయిత్రి. ఆంధ్ర దేశంలో జరిగిన సారా వ్యతిరేక ఉద్యమంలో వీరు చాలా చురుకుగా పాల్గొని సారాను నిషేధించే వరకు విశ్రమించని ధీరురాలు. సుబ్బమ్మ గారు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనడమే కాకుండా, వివాహం నేడు–రేపు, మాతృత్వానికి మరోముడి, హైందవ స్త్రీలు, మనం – మన సంస్కృతి, వంశాంకురం, రుద్రమదేవి వంటి రచనలు 60 పైగా చేశారు. ఇదంతా ఒక ఎత్తు అయితే "స్త్రీ స్వేచ్ఛ" అనే మాసపత్రికను స్థాపించి, స్త్రీ చైతన్యానికి బహుముఖాలుగా కృషి చేసి 2014లో కన్ను మూశారు.

**కనుపర్తి వరలక్ష్మమ్మ – శారద లేఖలు :**

మన దేశపు స్త్రీల విద్యాభివృద్ధికి బాల్య వివాహాలు ప్రతి బంధకముగానున్నవి. వానిని రూపుమాపవలెను. మీరు లక్ష్మీపూజ చేయుదురు. సరస్వతీపూజ చేయుదురు గానీ మీ బిడ్డలకు లక్ష్మీప్రసన్నత లేదు. సరస్వతీ ప్రసన్నతయసలే లేదు. స్త్రీ శక్తి స్వరూపము. కాని అట్టి శక్తి ఇప్పుడు మీలో స్తంభించి పోయింది. ఎట్టి సాహస కార్యములనైన చేయవలసిన మీరిప్పుడు బిడియమునకును, బిఱికిదనమునకును గుఱియై యశక్తులై పోయినారు. సీత, సావిత్రి మున్నగు విదుషీమణులిట్టి బిడియమును, పిఱికిదనమును కలిగియున్నచో నట్టి ప్రసిద్ధములైన కార్యములు చేయలేరు కదా? జీవితమే యాత్ర. అన్నిటికీ మనస్సే ప్రధానము. స్త్రీ ప్రేమకు స్థానము. స్త్రీలకు సౌందర్యము వెలలేని నగలు ధరించుటలో లేదు. నిర్మలమును కరుణా భరితమును ప్రేమ పూర్ణమునగు హృదయమును కలిగియుండుటయే స్త్రీకి నిజమైన సౌందర్యము. అట్టి అంతః సౌందర్యము ప్రతీ స్త్రీ యందు కలిగి సమాజ, విద్యా, సాహిత్యాభివృద్ధికి కృషి చేయాలని వరలక్ష్మమ్మ గారు తెలుగు సాహిత్యంలో నూతన ప్రక్రియైన "లేఖ" ప్రక్రియను ఎంచుకొని వాటికి "శారదలేఖలు" పేరుతో "నా జీవము ధర్మము, నా మతము నీతి", నా లక్ష్యము సతీశ్రేయము" ఈ మూడింటిని సమర్థించుటకే నేను కలము బూనితిని" అని సాహిత్యాభివృద్ధికి కృషి చేశారు.

**వాసిరెడ్డి సీతాదేవి – సౌందర్యం :**

ఆధునిక తెలుగు కథను, నవలను మరొక మెట్టు పైకెక్కించి సీతాదేవి రచనలన్నీ ప్రధానంగా స్త్రీ

జీవితం చుట్టూ తిరుగుతాయి. స్త్రీల పురోగమనాన్నీ, చైతన్యాన్నీ విముక్తినీ కాంక్షిస్తాయి. మనిషి సౌందర్యం రెండు రకాలు. ఒకటి బాహ్య సౌందర్యం, మరొకటి అంతః సౌందర్యం. మొదటిది శరీరానికి, రెండోది హృదయానికి సంబంధించినవి. శరీర సౌందర్యం తాత్కాలికం. హృదయ సౌందర్యం శాశ్వతం. ఈ తాత్త్విక అంశాన్ని గుర్తించలేక మనం జీవితంలో అనేక సమస్యల్ని ఎదుర్కొంటున్నాం. బాహ్య సౌందర్యం యొక్క అస్తిత్వం హృదయ సౌందర్యం మీద ఆధారపడి ఉంటుంది. హృదయ సౌందర్యం లోపించినపుడు బాహ్య సౌందర్యం వికృతంగా కనిపిస్తుంది. శరీర సౌందర్య పిపాస రోజు రోజుకూ అధికమవుతున్న వర్తమానంలో ఈ సత్యాన్ని పాఠకుల హృదయానికి హత్తుకొనేలా "సౌందర్యం" కథలో "రేఖ" పాత్ర ద్వారా కంటికి కట్టినట్లుగా చిత్రీకరించారు.

**సావిత్రి – బందిపోట్లు :**

"పాఠం ఒప్పచెప్పకపోతే పెళ్ళి చేస్తానని
పంతులు గారన్నప్పుడే భయం వేసింది.
..........................................
పెళ్ళంటే పెద్దశిక్ష అని
మొగుడంటే స్వేచ్ఛా భక్షకుడని
మనం పాలిచ్చి పెంచిన జనంలో సగమే
మమ్మల్ని విభజించి పాలిస్తోందని............" భారదేశంలోని బాల్య వివాహ వ్యవస్థను చీల్చి చెండాడింది. ఈమెతోపాటు సుద, మందవరపు హైమవతి, కె.వరలక్ష్మి గారు వివాహవ్యవస్థ గూర్చి కవితలు రాశారు.

**విమల – వంటిల్లు :**

"మా అమ్మ మా అమ్మమ్మ
ఇంట్లో అమ్మలంతా ఇక్కడ స్త్రీలయ్యారట
..........................................
మా వంటింటి సామ్రాజ్యానికి మా అమ్మేరాణి
అయినా చివరకు వంటింటి గిన్నెలంటిపైనా
మా నాన్నపేరే ................" అనే కవిత ద్వారా భారతీయ కుటుంబ వ్యవస్థలో స్త్రీపడిన బాధలమీద, అణచివేతమీద, కుటుంబ వ్యవస్థలోని కుళ్ళును బయటపెట్టినది. ఈమెతో పాటు జయప్రభ, ఓల్గా, రజని, భవానీ దేవి మొదలగు వారు చెప్పుకోదగ్గవారు.

**నిర్మల – లేబర్ రూమ్ :**

"లేబర్ రూములో అడుగుపెడితే చాలు
మీరంతా చెబుతున్న తెల్లచీర, మల్లెపూవు, పాలగ్లాసు వరుసల్లో
..............................
చావుకీ, బతుక్కీ మధ్య పిసరంత గీటు లేదు" అంటూ ఈ కవితలో ప్రసవ సమయంలో స్త్రీ పడే వేదన, ఎంత తీవ్రంగా, భరించరానిదిగా ఉంటుందో మాతృత్వాన్ని చూపిస్తూ, పితృస్వామ్య వ్యవస్థను తీవ్రంగా ఖండించారు స్త్రీవాదులు.

రబియాబేగం – అలాగే అన్నారు :

"బాల్యంలో – చిన్నపిల్లవి నీకేం తెల్సు కూర్చో! అన్నారు.

యవ్వనంలో – ఉడుకురక్తం మంచీ చెడూ తెలీదు కూర్చో! అన్నారు.

వృద్ధాప్యంలో – ముసల్దానివి ఇంకేం చేస్తావ్ కూర్చో! అన్నారు".

స్త్రీ పుట్టుక నుండి వృద్ధాప్యం వరకు పడే బాధలు వున్నవి వున్నట్లుగా వర్ణించారు.

స్త్రీవాద సాహిత్యం వనంలో పాటిబండ్ల రజని, రేవతీదేవి, రంగనాయకమ్మ, జయప్రభ, ఛాయాదేవి, ఓల్గా ఘంటసాల నిర్మల, శిలాలోలిత, కుప్పిలి పద్మ వంటి స్త్రీవాద కవయిత్రులు కవితా రంగంలో తనదైన ముద్రను వేసి, మహిళాభివృద్ధికి, విద్యాభివృద్ధికి, సమాజాభివృద్ధికి, సాహిత్యాభివృద్ధికి మహిళలు చేసిన కృషి 'మూడు పువ్వులు – ఆరుకాయలు"గా వికసించిందని చెప్పుటలో అతిశయోక్తి లేదు.

**ఆధార గ్రంథాలు :**

1. తెలుగు సాహిత్య చరిత్ర – ద్వానా శాస్త్రి
2. తెలుగు సాహిత్య విమర్శ, సిద్ధాంతాలు. డా॥ వెలమల సిమ్మన్న.
3. శారదలేఖలు – కనుపర్తి వరలక్ష్మమ్మ
4. "మహిళోద్యమ జనకుడు – స్త్రీ జనోద్ధారకుడు" – మల్లాది సుబ్బమ్మ

❖❖❖

SP Publications
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1,
2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

# సారా ఉద్యమ నేపథ్యం – దండోరా సినిమాపాట

**డాక్టర్ కె. సురేశ్ కుమార్, తెలుగు శాఖాధిపతి, ప్రభుత్వ మహిళా కళాశాల (స్వ.ప్ర), గుంటూరు.**

ఆకాశంలో సగం అంటాడు 'మావో' మహిళల నుద్దేశించి. మానవ నాగరికతా పరిణామంలో ఆడా మగా కలిసే సాగారు. వ్యవస్థలు ఏర్పడే క్రమంలో అనేక అంతరాలు స్త్రీ, పురుషుల మధ్య ఏర్పడ్డాయి. భారతీయ సమాజం పితృస్వామ్య ప్రధానమైనది. అందువల్ల స్త్రీల పరిస్థితి పురుషుల కంటే దిగువనే కనిపిస్తుంది. మరోవైపు, స్త్రీకి చాలా ఉన్నతమైన స్థానం ఇచ్చినట్లు చూస్తాం. ఇది పుస్తకాలలోనూ మరికొన్ని సందర్భాల్లో, కొన్ని వర్గాలలోనే కనిపిస్తుంది. ముఖ్యంగా మత సంబంధమైన ఆచార వ్యవహారాలకే పరిమితమై కనిపిస్తుంది. ఇలా భారతీయ సమాజంలో స్త్రీల పరిస్థితి చిత్రంగా కనిపిస్తుంది. స్త్రీలలో కూడా కులాలను బట్టి ఇచ్చేగౌరవంలో భేదం కనిపిస్తుంది. ఇది చాలా సందర్భాలలో చాలా విషయాల్లో చరిత్రలోచూస్తాం.చాలా పోరాటాలు స్త్రీలు పురుషులు కలిసే చేశారు. కొన్ని స్త్రీలే నడిపారు. అటువంటి వాటిలో ఆంధ్రదేశంలో 1995 ప్రాంతాల్లో మొదలైన 'సారా' ఉద్యమం ఒకటి దీనినే ' మద్యపాన వ్యతిరేక పోరాటం' అని, సారా వ్యతిరేక పోరాటం అని పలు పేర్లతో పిలిచారు. దీనిని మొదలు పెట్టింది సామాన్య మహిళలే..కొనసాగించిందీ మహిళలే?

నెల్లూరు జిల్లాలోని 'దూబగుంట' లో వర్ధినేని రోశమ్మ సారాకు వ్యతిరేకంగా ఊరూరూ తిరుగుతూ సారా అమ్మకాన్ని ప్రభుత్వం నిషేదించాలని ప్రచారం మొదలు పెట్టింది. క్రమంగా మహిళలను చైతన్యపరచి పెద్ద ఉద్యమంగా చేసింది. ఈ ఉద్యమకారులంతా ఉపన్యాసాలు, పాటలు, కళారూపాల ద్వారా తమ ఉద్యమాన్ని కొనసాగించారు. ఉద్యమ తీవ్రతను, మహిళల మొక్కవోని నిబద్ధతను గుర్తించిన ఆనాటి ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 1995లో మద్యపానాన్ని నిషేధిస్తూ చట్టం తెచ్చారు. ఫలితంగా 1995-97 మధ్య ఆంధ్రప్రదేశ్‌లో మద్యపాన నిషేదం అమల్లో ఉంది. అధికారికంగా నిషేదం విధించినా పూర్తిగా అమలుకాలేదు.నిషేధ సమయంలో చిత్రమైన పరిస్థితులు ఏర్పడ్డాయి. స్మగ్లింగ్ జోరుగా సాగింది. డబ్బున్న వారికి మద్యానికి కొదువలేకుండా పోయింది.పల్లెల్లో,పట్టణాల్లోని పేదలు నాసికరమైన మద్యానికి అలవాటు పడ్డారు, కల్తీ మద్యం తాగి మరణించారు. పేదలు సంసారాలు పోగొట్టుకొని ఆరోగ్యం గుల్లచేసుకున్నారు.

జాతీయోద్యమ కాలంలో మద్యపాన నిషేదం ఉద్యమం మొదలైంది.దేశం బాగుపడాలంటే సామాజిక దురాచారాలను రూపు మాపాల్సిఉంది. అనే భావనతో, సంఘ సంస్కరణలో భాగంగా మద్యపాన నిషేధం గురించి ప్రచారం చేశారు. ఆనాడూ దీనిని వ్యతిరేకించిన వారున్నారు. బ్రిటీషర్లు 'అబ్కారీ' చట్టాన్ని చేశారు. ఈ అబ్కారిచట్టం వలన అన్నిరకాల మద్యం వ్యాపారం ఒక గొడుగు కిందకు తెచ్చారు. ఈ వ్యాపారాన్ని తమగుప్పెటిలో ఉంచుకుంది. 1888 -1920 మధ్యకాలంలో బ్రిటీష్ ప్రభుత్వం కల్లు, సారా వ్యాపారాలతోపాటు విదేశీ మద్యం అమ్మికాలను తన నియత్రణలో ఉంచుకుంది, ప్రోత్సహించింది. దుకాణాల లైసెన్స్ మీద ఆదాయం బాగుండటంతో ప్రభుత్వానికి మద్యం మీద ఆదాయం ప్రధాన ఆదాయ వనరుగా మారింది.

జాతీయనాయకులు దీన్ని తీవ్రంగా నిరసించారు. గాంధీ నాయకత్వంలో సారా వ్యతిరేక ఉద్యమం మొదలైంది.

గాంధీజీ "ఒక గంటసేపు నేను భారతదేశ నియంత్ర అయితే ఎలాంటి పరిహారం ఇవ్వకుండా దేశంలోని

అన్ని మద్యం దుకాణాలను మూసివేస్తాను" అంటారు. గాంధీజీ స్ఫూర్తితో బ్రిటీష్ ఇండియాలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వాలు మద్యపాన నిషేధాన్ని అమలుచేశాయి.

ఎంత చేసినా మద్యపానం ఆపటం కష్టమైంది. 'మద్యపానం' అనేది మత, ఆర్థిక, సామాజిక సాంస్కృతిక నేపథ్యంలో చూడాలి. డబ్బున్న వారికి మద్యపానం తప్పుకాదు, పేదవారికీ తప్పుకాదు. అలసట మరచి పోవటానికో, ఆనందంలోనో తాగుతారు. నియంత్రణ ఉండకపోవటమే అనర్థాలకు కారణమౌతుంది. వ్యాపార దృష్టి, లాభకాంక్ష పెరగటం వలన కల్తీ పెరిగి ప్రాణాల మీదకు తెస్తుంది. తాగిన మీదట నియంత్రణ ఉండకపోవటం వలన హద్దుమీరి ప్రవర్తించి మర్యాద, మన్ననలు పోగొట్టుకుంటూ ప్రమాదాలకు గురౌతున్నారు. దేశక్షేమంకోసం వినియోగపడవలసిన శక్తియుక్తులు తాగుడు బారిన పడి నిర్వీర్యమై పోతున్నాయి.అందుకే మద్యపానం నిషేధించాలని జాతీయ నాయకులు, మహిళలు గళమెత్తారు.ప్రభుత్వాలు దీన్నొక ఆదాయ వనరుగా భావించాయి. మద్రాసు రాష్ట్ర రెవిన్యూలో ఎక్సైజ్ వాటా 38% గా ఉంది. 1930-31లో మద్య నిషేదం జరపాలి అనేవారు మద్యనిషేధం వద్దు అనేవారి మధ్య కొట్లాటలు జరిగాయి.

1935 భారత ప్రభుత్వచట్టం ప్రకారం రాష్ట్రాలకు స్వయం ప్రతిపత్తి ఇచ్చారు. ఈ క్రమంలో అబ్కారీ చట్టాన్ని రాష్ట్రాలకు బదలాయించారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పడ్డచోట మద్యపాన నిషేధం అమలు చేశాయి. మద్రాసు రాష్ట్రంలో మద్యనిషేధం బిల్లు తీవ్రవ్యతిరేకతల నడుమ పాసయ్యింది. 1943లో మద్యనిషేధం ఎత్తివేశారు. ఎందుకంటే 'ఎక్సైజ్ రెవిన్యూ ' లేని లోటు పూరించేందుకు రకరకాల పన్నులు విధించారు.ఇది ప్రజల అగ్రహానికి గురైంది. ప్రభుత్వం అప్రతిష్టపాలైంది.

1977లో జనతా ప్రభుత్వం మధ్యనిషేదాన్ని చేసింది. హర్యానా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు చట్టాన్ని అమలు చేయలేక చేతులెత్తేశారు. 1995లో నందమూరి తారక రామారావు చేసిన మద్యపాన నిషేదం చట్టం 1997లో చంద్రబాబు అధికారంలోకి రాగానే ఎత్తివేశాడు. కారణం లోటుబడ్జెట్.

2018-19 మధ్య ఎక్సైజ్ శాఖ రాబడి. 17,340 కోట్లు, అంతకముందు ఏడాదికన్నా ఇది 12.98% ఎక్కువ 2015-2017లో 12, 474 కోట్లు స్థూలంగా ఈ విషయంపై విహంగ వీక్షణం చేసినపుడు మద్యపానం మీద వచ్చే ఆదాయం ప్రతి యేడూ పెరుగుతూనే ఉంది. ప్రభుత్వం మద్యపానం వచ్చే ఆదాయాన్ని ముఖ్యమైన ఆర్థిక వనరుగా భావిస్తూ ఉంది. ప్రజల ఆరోగ్యం, గాలికి ఒదిలేసింది. ఈ తంతులో ప్రభుత్వాలు, కాంట్రాక్టర్లు లాభ పడ్డారు. ప్రజల సొమ్ములు పోగొట్టుకుని ఆరోగ్యాన్ని పోగొట్టుకొని బలై పోతున్నారు. మద్యానికి అలవాటుపడి దొంగసారా కాసేవాళ్ళు, తాగేవాళ్ళు కేసుల బారిన,జైళ్ళబారిన పడి సంసారాలు గుల్ల చేసుకుంటున్నారు.

ప్రభుత్వాలే సారాను దగ్గరుండి అమ్మించే స్థితికి చేరాయి. ఇటువంటి క్రమంలో స్త్రీలే అన్ని విధాల నష్టపోతున్నారు. భారమంతా చివరికి వీరిమీదే పడుతుంది. అట్లా అని అన్ని వర్గాల స్త్రీలకి ఈ పరిస్థితి లేదు.కొన్ని వర్గాల్లో స్త్రీలు మద్యపానం చేయడం సహజమైపోయింది. కిందివర్గాల్లో, పైస్థాయి వర్గాల్లో ఇదిచూస్తాం. ఇలా సామాజికంగా ఆడవాళ్ళుకూడా మద్యం సేవించటం సమాజ ఆమోదం పొందిన స్థితి కూడా మద్యపానం నిషేధం వద్దు అనేదానిపై ప్రభావం చూపిస్తుంది.

అలాగే బార్లు, రెస్టారెంట్లు, పబ్‌లు పెరిగాయి, ' పార్టీల సంస్కృతి పెరింగింది.పాశ్చాత్య సంస్కృతి కూడా దీనికి తోడైయింది. ఇది సినిమాల ద్వారా సమాజానికి త్వరగా చేరువైంయింది. ఇలా కారణాలేవైనా మద్యపానం పెరిగింది. అంతిమంగా భారం స్త్రీలపై పడింది. భారం పడినవారు, బాధ్యతగా ఉద్యమం చేపట్టారు. అది రాష్ట్రమంతా ప్రబలి ప్రభుత్వాన్ని కదిలించింది. ఆక్రమంలో అనేక కళారూపాల్ని ఆశ్రయించి ఈ పోరాటం

సాగింది. అలాంటి కళారూపాల్లో శక్తివంతమైనది. సినిమా.

ప్రజాసమస్యల మీద సినిమాలు నిర్మించే ప్రజానటుడు, దర్శకుడు, నిర్మాత, ఆర్ నారాయణ మూర్తి ఒకరు, ప్రస్తుతానికి ఒక్కడే అనవచ్చు. కథానాయకుడు, సహాయ పాత్రలలో నటిస్తూ స్వంతంగా 'స్నేహచిత్ర' అనే పేరుతో చిత్రనిర్మాణ సంస్థను ప్రారంభించి మొదటిగా అర్ధరాత్రి స్వతంత్రం అనే సినిమాను నిర్మించారు. తరువాత సమాజంలోని పలు సమస్యలపై ఎన్నో చిత్రాలు నిర్మిస్తువస్తున్నారు. సారావ్యతిరేక పోరాటం ముమ్మరంగా సాగుతున్న నేపథ్యంలో 'సారాయి' సమస్యమీద సంధించిన సినీమా అస్త్రమే 'దండోరా సినిమా' ఈ సమస్య జనాన్ని ఆలోచింపచేయాలి. ఉద్యమంలో పాల్గొనేలా చేయాలి సారా మహమ్మారి అంతమై స్త్రీలంతా సంతోషంగా ఉండాలి అనే మంచి సంకల్పంతో ఈ దండోరా చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రంలోని పాటలన్నీ 'సారా' వలన కలిగే దుష్ఫలితాలను చక్కగా వివరించేవే. 'పాట ప్రజల్లోకి పామరులైనా పండితులైనా చిన్నాపెద్ద భేదం లేక అందరినీ అలరించేది, కదిలించేది, అందుకే పాట పలు ఉద్యమాల్లో నిలిచింది.

'దండోరా ' చిత్రంలో సారా మనదిరా సర్కారు మనదిరా తాగుదామురో తాగి ఊగుదామురో .... అనే పాట ఈ పాటలో సారా తో ఆనందపడేవారు, బాధపడేవారు, లాభపడేవారు. ఇక్కడ కనిపిస్తారు. ఎవరువరి స్వభావాలేంటో, మొత్తంగా సారాయి ఎటువంటి ప్రభావాన్ని చూపిస్తుందో ఈ పాట స్పష్టంగా తెలియజేస్తుంది. అందుకని ఈ పాటను ఈ సినిమాలోని పాటలన్నిటి ప్రతినాధిగా సారా ఉద్యమ స్వభావాన్ని ప్రధానంగా చర్చించే పాటగా భావించవచ్చు.

నారాయణమూర్తి సినిమా పాటలన్నీ జానపదపాటలు,ఈ జానపద బావన విప్లవీకరించి నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని సాధించాలనే పోరాటం చేస్తున్న నక్సలైట్ ఉద్యమంలో సాస్కృతిక దళాలు, చేసిన మోసాలు మార్పు చేర్పులలో ఆ పాటని సినిమాకోసం ఉప్తయోగించుకోవడం ఉంది. సారాని పాట కూడా తెలంగాణా సాయుదపోరాటంలో నిజానికి వ్యతిరేకంగా రాసిన పాట గూడ అంజయ్య రాసిన 'ఊరుమనదిరా ఈ వాడమనదిరా 'ఈ పాట బాణీని తీసుకుని సాహిత్యం సందర్భానికి అణుగుణంగా మార్చుకున్నాడు. ఈ పాట ధిక్కార స్వరంతో చైతన్యం రగిలించి ఉరకలెత్తే విధంగా సాగుతుంది. సినిమాలోని పాట ఒక చర్చలా,సంభాషణలా, సాగుతుంది. కొసమెరుపు ఎంటంటే హాస్యభరితంగా, చమత్కారపూరితంగా ఉండటం ఇందులో తాగుబోతుల వాదన సమర్థన, ధరణి ఒకవైపు తాగుడుమాన్పించే ఆడోళ్ళు వాదన మరోవైపు వాదన ఖండనమండనలతో సాగుతుంది. ఇటువంటి పాటల్లో సినిమాల్లో చాలాకాలం నుంచిఉన్నవే.సాధారణంగా దీనిలో హాస్యం ఉంటుంది. ఇక తాగుబోతుల వ్యవహారంలో అయితే ఈ వారి సంబాషణలు,చేష్టలు హాస్యాన్ని కలిగిస్తాయి. పాట ఎత్తుగడే.

సారామనదిరా సర్కారు మనదిరా
తాగుదామురో తాగి ఊగుదామురో
బ్రాంది మనది లిక్కరు మనది
రమ్ముమనది జిన్ను మనది
ఆ బీరు మనదిరా ఆ బారు మనదిరా
నడుమ ఆడోళ్ళేందిరో ఆళ్ళ నసుకుడేందిరో --- ॥ సారా ॥
సారామానరా సంసారం నిలపరా
తాగబోకురో, తాళితెంచబోకురో
పైసాబోయి పరువుబోయి -- తూ

చావబోకురో మమ్ము చంపబోకురో
రోగమొచ్చి రొప్పులొచ్చి – తూ
చావబోకురో మమ్ము చంపబోకురో
నడుమ తాగు డేందిరో తాగి ఊగుడేందిరో -- ॥సారా॥

మద్యపానం వ్యసనం తాగుడులో విశాల భావం, ఉదారత్వం, ఒక భరోసా ఉంటుంది మరోవైపు క్రూరత్వం, ఆరోగ్యం పాడవటం, ఉచ్చనీచాలు మరిచిపోవటం ఉంటుంది. పాటలో మొదట అంతా అన్నీ మననే అనుకోవడం – అసలు సర్కారు మనదే అనటం అటువంటిదే తాగటానికి ఉంటే చాలు ఇల్లు, సంసారం ఇతరత్రాతో వీళ్ళకి పనిలేదు.

ఆడవాళ్ళ వైపునుంచి చూస్తే తాగి నువ్వుచచ్చి తాళి తెంపకు డబ్బులుపోయి, పరువుపోయి, అనారోగ్యంతో అందరినీ ఇబ్బందిపెట్టే తాగుడు వదలేసి సంసారం నిలపమనే వేడుకోలు కనిపిస్తుంది. సారానిషేధం పెట్టమని, నక్సలైట్స్ పిలుపునిస్తే దాన్ని ప్రశ్నిస్తారు దీన్ని ఖండిస్తూ ఆడవాళ్ళ చరణం వస్తుంది. అలాగే సారా వ్యతిరేక పోరాటంలో మహిళలకు అండగా నిలిచిన ఈనాడు దినపత్రికను తాగుబోతులు నిందించటం నిజాలు మాట్లాడిన వారిని ఏమన్నా అంటే మేమురుకోం అని మహిళలు హెచ్చరించటం చేస్తారు.

ఒకానొక దశలో ప్రభుత్వం మద్యం అమ్మకాల సాగించటానికి పోలీసుల, ఎక్సైజ్ పోలీసులు, మిలటీవాళ్ళని నియమిస్తే సారాకాంట్రాక్టర్లు సొంత మనుషులని గూండాలని నియమించుకుని బలవంతంగా అమ్మకాలు సాగించారు ఈ సందర్భంలో చాలాచోట్ల ఘర్షణలు,కొట్లాటలు జరుగుతాయి ఈ సన్నివేశాల్ని కళ్ళకు కట్టే చరణం ఇది.

ఆ పక్క మిలటరోళ్ళు ఈ పక్కపోలీసోళ్ళు
ముందుజూడు గూండగాళ్ళు వెనుకా ఎక్సైజ్‌గాళ్ళు
నెత్తిన సర్కారోళ్ళు కడుపులో సారానీళ్ళు
మా కెదురేందిరో ఇంక బెదురులేదురో
ఔరత్‌క్యారే ఉస్‌కా జులుంక్యారే ॥సారా॥

ఇక్కడ ప్రభుత్వ విధానం ఎలాఉందో చెబుతూనే హాస్యాన్ని జోడిస్తాడు ఇంత మంది మావైపు ఉన్నారు అనిచెప్పడం వెనుక ప్రభుత్వ పాత్రను స్పష్టంచేస్తుంది.

చివరిగా మగవాళ్ళకి అన్ని దశల్లో అన్ని పనుల్లో మేం అండగా ఉంటే మమ్మల్ని తక్కువగా చూస్తూ తిట్టడం, కొట్టడం చేస్తారా సంసారాలు గుల్లవుతుంటే చూస్తూ ఉరుకోం కూలినాలి పేదోల్లం సంగమొకటి పెట్టాం, సంగతేందో చూస్తాం అంటూతమ పోరాటం ఆగదని హెచ్చరిక చేస్తారు.

ఇలా ఈ పాట సినిమా కథ సారాంశంతో సాగుతుంది. దండోరా చిత్రంలోని పాటలు సారావ్యతిరేక ఉద్యమానికి తోడ్పడి ప్రజల్లో చైతన్యం నిండే స్పృహతో రాసినవి. అలా సారావ్యతిరేక ఉద్యమానికి ఇతోధికంగా దండోరా సినిమా, సినిమాపాటలు తోడ్పడ్డాయి. మహిళల సారావ్యతిరేక ఉద్యమం అంతటి ప్రచారాన్ని, ప్రభావాన్ని సమాజం మీద కలిగించగలిగింది అనటానికి ఈ సినిమానే ఒక నిదర్శనం.

**ఉపయుక్త గ్రంథాలు :**

దండోరా సినిమా పాటలు
ఈనాడు దినపత్రికలు.

❖❖❖

SP Publications
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1,
2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

# పురాణ తెలుగు సాహిత్యంలో మహిళా కవయిత్రులు – పాత్ర

**డాక్టర్ యల్.నాగలక్ష్మిదేవి, తెలుగు లెక్చరర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, వేంపల్లి, కడప.**

పురాణాలు పద్దెనిమిది. ఈ పురాణ స్త్రీల ఛాందస్త ఔన్నత్యాన్ని కొన్ని వేల దేవాలయాల్లో నిరంతరం బోధిస్తున్నారు. పురాణాల్లో స్త్రీని నీచాతి నీచంగా వర్ణించడం జరిగింది. ఆమె మనస్తత్వాన్ని, ఆమె వ్యక్తిత్వాన్ని ఎంతగా కించపరచడానికి వీలుంటుందో అంతగా కించపరిచారు. ఆమెను పతివ్రతగా పొగుడుతూనే వ్యభిచారిణిగా, మనసు నిలకడలేని దానిగా అభివర్ణించారు.

భారతదేశంలో స్త్రీ ఈనాటికీ అణగారి ఉండిపోయి ఉండడానికి కారణం ఈ పౌరాణిక గాథా ప్రచారాలే. వాల్మీకి రామాయణంలో సీత అనేక సందర్భాలల్లో అన్యాయానికి, అణచివేతకు వ్యతిరేకంగా మాట్లాడుతుంది. "స్త్రీ" ఏ కోణం నుండైనా గౌరవింప బడాలి. ఆమె ఔన్నత్యాన్ని, వ్యక్తిత్వాన్ని చిత్రించాలి అంటూనే పురాణాల్లో స్త్రీ వ్యక్తిత్వం అనేక కోణాల నుంచి కించపరచారు.

15వ శతాబ్దములో స్త్రీలు వేదాలు నేర్చుకోవాలని వేద పాఠశాలకు వెళితే అక్కడ బ్రాహ్మణ పీఠాదిపతులు స్త్రీలు వేదాలు వినకూడదు, చదవకూడదు అని అంటారు. అప్పుడు అన్నమయ్య విద్య నేర్చుకోవడానికి శ్రద్ధ, భక్తి, ఆసక్తి ఉంటే చాలు అని మీరే అన్నారు. కదా మీరు ఒప్పుకోకపోతే నేనే వేదాలు నేర్పిస్తాను అని వేదాలు నేర్పిస్తాడు. వేదాలకు ఆది దేవతలు స్త్రీ దేవతామూర్తులే కాబట్టి వారు వేదాలు నేర్చుకోవడానికి అర్హులు అని చెపుతారు. పురాణ సాహిత్యంలో చాలా మంది కవయిత్రులు ఉన్నారు. వారందరి గురించి ఈ చిన్న వ్యాసంలో చెప్పడం సాధ్యం కాదు. కాబట్టి కొంతమంది కవయిత్రుల గురించి చెప్పడం జరుగుతున్నది. ఈ స్త్రీలలో ఒకరు మొట్టమొదట కవయిత్రి తాళ్ళపాక తిమ్మక్క.

**1. తాళ్ళపాక తిమ్మక్క :**

ఈమె బ్రాహ్మణ కుటుంబంలో జన్మించిన 15 వ శతాబ్దానికి చెందిన కవయిత్రి. తాళ్ళపాక తిమ్మక్క లేదా తాళ్ళపాక తిరుమలమ్మ తొలి తెలుగు కవయిత్రి. వీరు తాళ్ళపాక అన్నమాచార్యుల వారి ఇల్లాలు. మొదటి భార్య, ప్రథమాంధ్ర భాషా రచయిత్రి తాళ్ళపాక తిమ్మక్క, "సుభద్రా కళ్యాణానికి" ఆధారం నన్నయ భారతమే. నన్నయ ఆదిపర్వంలో 135 గద్య పద్యాలతో "విజయవిలాసం" రచించాడు. అతనిని అనుసరిస్తూ తిమ్మక్క 1163 పాదాలతో "సుభద్రా కళ్యాణం" అనే ద్విపద కావ్యాన్ని రచించింది.

కడుమంచి తేటపలుకులతో చెప్పిన పాటగా తన కావ్యాన్ని పేర్కొంది. కొన్ని కొన్ని ఘట్టాలు నన్నయ లాగానే మూల అతిక్రమణం చేసింది. అర్జునుడు తీర్థయాత్రలు చేస్తూ అమర అహోబల లాగా వెంకటాద్రి వరుస నాపై కంచి వరదుల గొలిచె అని తిరుపతి వెంకటేశ్వరులకు అర్జునుని చేత మొక్కులందించింది.

నన్నయ మహాభారతంలో లేని బావ మరదుల హాస్యం తిమ్మక్క సుభద్రా కళ్యాణంలో నింపి రచించింది. సుభద్ర పాత్రను సమయోచితంగా తీర్చిదిద్దింది. సుభద్ర చేత ఈడుకు తగిన ఆటలు ఆడించింది. చేమకూర వెంకట కవి తన విజయ విలాసంలో తిమ్మక్కను అనుసరించాడు. సుభద్ర అర్జునుని వర్ణించిన సందర్భంలో రచించిన "ఎగు భుజమ్ముల వాడు మృగరాజు నడుమ నడచి పుచ్చుకొను నెన్నడుము గలవాడు" – అన్న

తిమ్మక్క రచనను చేమకూర వెంకట కవి – "ఎగు భుజముల వాడు మృగరాజు మధ్యంబు పుదికి పుచ్చుకొను నెన్నడుము వాడు" – అనుసరించాడు.

"సుభద్రా కళ్యాణం" స్త్రీల కోసం స్త్రీ రచించిన గ్రంథం అన్న విషయం కావ్యాన్ని చదివితే అర్థమవుతుంది. హిందూ ఇతిహాసం మహాభారతంలోని పాత్రలైన అర్జునుడు మరియు సుభద్రల వివాహం గురించి తెలుగు నేటివిటీ మరియు సంస్కృతిని ప్రదర్శించింది.

**2. ఆతుకూరి మొల్ల (1440–1530) :**

16వ శతాబ్దానికి చెందిన తెలుగు కవయిత్రి. తెలుగులో ఈమె "మొల్ల రామాయణం" అనే గ్రంథం రచించింది. సాహిత్యంలో ఈమె కవయిత్రులలో రెండవది. అయినా రామాయణ రచయిత్రులలో మొదటిది. మొల్ల రామాయణాన్ని 6 కాండాలుగా, 869 పద్య గద్యాలతో రచన చేసింది. మొల్ల నివాసం గోపవరం మండలం, గోపవరం గ్రామం. ఈమె కులాంశ సంజాత. ఇంటి పేరు ఆతుకూరు వారు. తండ్రి కేతన శెట్టి కుమ్మరి పనిచేసేవాడు. ఈయన గురు లింగ మార్చన పరమ శివభక్తుడు. ఈమె తల్లి, భర్తకు సంబంధించిన వివరాలు తెలియడం లేదు.

ఈమె వాల్మీకి రామాయణాన్ని అనుసరించలేదు. ఆధ్యాత్మిక రామాయణం మొదలై వాటి లోని ముఖ్యమైన ఘట్టాల్ని తీసుకొని అనువదించింది. ఏదైనా కళను నేర్చుకోవడానికి కులం మొదలైన అడ్డురావని నిరూపించిన మహిళ మొల్ల.

మొల్ల శ్రీకృష్ణదేవరాయల ఆస్థాన కవులలో ఒకరిని అని కూడా తన పద్యంలో ఈమె పేర్కొనిన కారణంగా ఈమె రాయల వారి సమయానికే కవయిత్రి అయి ఉండాలని భావిస్తున్నారు. శ్రీకృష్ణదేవరాయలు ఈమెను సన్మానించాడు. 16వ శతాబ్దానికి చెందిన ఏకామ్రనాథుడనే చరిత్రకారుడు తన ప్రతాప చరిత్రలో మొల్లను గురించి పేర్కొన్నాడు. ఆమె తిక్కన సోమయాజి. భాస్కరునికి ప్రతాపరుద్రునికి సమకాలీనురాలు కావచ్చును కూడాను. ఈమె ఆ జన్మ బ్రహ్మచారిణి అని చెప్పెదరు.

వాఙ్మయను మూలాల ఆధారంగా మొల్ల స్వతంత్ర భావాలు కలిగి ఉండేదని చిన్నతనంలోనే తల్లిని కోల్పోగా తండ్రి కేసన శెట్టి ఈమెను గారాబంగా పెంచారని తెలుస్తుంది. ఈమెకు తండ్రి అంటే అమిత ఇష్టం. చివరి దాకా తండ్రి ఇంటి పేరునే ఉపయోగించడం మూలాన మొల్ల పెళ్ళి చేసుకోలేదని అనుకోవచ్చు. మొల్ల గోపవరపు శ్రీకంఠ మల్లేశ్వరుని కృపతో కవిత్వం చెప్ప నేర్చినదనియు తెలియుచున్నది.

"కవితలల్లిన తొలి తెలుగు విదుషీదుణి
రామాయణ కావ్య రచనా రసధుని"

తిక్కన వలె ఈమె పాత్రలను కండ్లకు కట్టినట్లు చిత్రించగలదు. "రాముడే రీతి లంకకు రాగలడు" పద బందముల యందు ఈమెకు చక్కని నేర్పు ఉంది. మొల్ల శైలి చాలా సరళమైంది. రమణీయమైనది.

**3. రామ భద్రాంబ :**

రామ భద్రాంబ 17వ శతాబ్దంలో తంజావూరును పాలించిన రఘునాథ నాయకుని ఆస్థానంలో కవయిత్రి. ఈ "రఘునాథ నాయకాభ్యుదయం" అనే గ్రంధాన్ని సంస్కృతంలో రచించింది.

SP Publications
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1,
2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

**4. మధురవాణి :**

మధురవాణి 17వ శతాబ్ధంలో తంజావూరును పాలించిన రఘునాథ నాయకుని ఆస్థాన కవయిత్రి. ఈమెను విదుషీమణి, ప్రౌఢకవయిత్రి అని పిలుస్తారు.

ఈమె రచనలు.

1. రామాయణ సారకావ్య తిలకం – సంస్కృత చంపూ కావ్యం

2. కుమార సంభవం – సంస్కృత చంపూ కావ్యం

3. నైషదం – సంస్కృత చంపూ కావ్యంలను రచించారు.

వీరు రఘునాథ నాయకునిచే కనకాభిషేకం చేయించుకున్నారు.

**5. పసుపు లేటి రంగాజమ్మ :**

పసుపులేటి రంగాజమ్మ 17వ శతాబ్ధాంలో తంజావూరును పాలించిన విజయరాఘవుని ఆస్థానంలో ఆస్థాన కవయిత్రి, విజయరాఘవుని భోగపత్ని. ఈమె తన వాణీ విలాస మందిరంలో నాట్య కత్తెగా పేరు తెచ్చుకున్న మహిళ. రంగాజమ్మ, ఈమె చక్కని కవయిత్రి. అతిలోక సౌందర్యవతి. చాలా లౌక్యురాలు. రాజనీతి తెలిసినది.

1. "విజయ రాఘవం కథ"నీ వ్రాసింది

2. మన్నూరు దాస విలాసం – ప్రబంధం

3. మన్నారు దాస విలాసం – యక్ష నాటకం అనే గ్రంధాలు రాసింది. ఈ రెండింటి ఇతివృత్తం విజయ రాఘువుడు కాంతమతిని వివాహమాడుట.

4. ఉషాపరిణయం – ప్రబంధం :

రంగాజమ్మ విజయ రాఘవుడిచే కనకాభిషేకం పొందిన ఏకైక కవయిత్రి.

"విజయ రాఘవ మహిపాల నిత్య సంభావిత" అని కీర్తించడం జరిగింది.

రంగాజమ్మ విజయ రాఘవ కథలో తంజావూరు నగర వర్ణనను అద్భుతంగా వర్ణించింది.

ఉషా పరిణయం:– హరి వంశ అంతర్గత పరిణామం.

**6. తరిగొండ వెంగమాంబ :**

తరిగొండ వెంగమాంబ క్రీ.శ 1730 ఏప్రిల్ 20, న చిత్తూరు జిల్లా గుర్రం కొండ మండలంలో జన్మించారు. తండ్రి వాసిష్ట గోత్రీకుడైన కానాల కృష్ణయ్య, తల్లి మంగమాంబ అను నంద వరీక బ్రాహ్మణ దంపతులకు జన్మించింది. బాల్యంలో తన తోటి పిల్లలాగా ఆటలాడు కోక ఏకాంతంగా కూర్చొని భక్తి పారవశ్యంలో మునిగి తేలేది. ఆ చిరుప్రాయంలోనే అనేక భక్తి పాటలను కూర్చి మధురంగా గానం చేసేది. తండ్రి ఆమె భక్తి శ్రద్ధలను గమనించి ఆమె నైపుణ్యంను సానబెట్టుటకు సుబ్రహ్మణ్య దీక్షితులు అనే గురువు వద్దకు శిక్షణకు పంపాడు. దీక్షితులు ఆమె ప్రతిభను గుర్తించి తనకు తెలిసిన పరిజ్ఞానం అంతా వెంగమాంబకు బోధించారు. అనతి కాలంలోనే వెంగమాంబ ప్రశస్తి నలుమూలల పాకడంతో తండ్రి ఆమె విద్యాభాసాన్ని మాన్పించి తగిన వరుని కోసం వెతకడం ప్రారంభించాడు.

ఇంటిపనులలో సహాయం చేయమని తల్లి చెప్పినపుడు తన సేవ భగవంతునికే అర్పణమని వెంగమాంబ తిరస్కరించింది. వెంగమాంబను ఇంజేటి వెంకటా చలపప్పకు ఇచ్చి వివాహం చేసారు. వెంగమాంబ భర్త మరణించాడు. ఆమె వితంతువు అయింది. అయినా ఆనాటి ఆచారాలను పాటించలేదు. ఆనాడు భర్త చనిపోతే భార్యకు గుండు గీయించేవారు. ఆ ఆచారాన్ని కాదని ఎదిరించి నిలిచింది. ఈమె సహజ పండితురాలు.

ఈమె తిరుమలలో ఆలయానికి ఉత్తరాన 15.కి.మీ. దూరాన దట్టమైన అడవులలో తంబురు కోన వద్ద యోగాభ్యాసం చేస్తూ గడిపినట్లు తెలుస్తుంది. ఈమెకు వేంకటేశ్వరుడు కలలో కనిపిస్తూ ఉంటాడని అనే వారు. తిరుమలలో ఉత్తర వీధిలో, ఉత్తర దిశలో ఉన్న వనంలో (ప్రస్తుతం ఉన్న ఒక పాఠశాలలో) ఈమె సమాధి ఇప్పటి కి ఉంది.

ఈమె ప్రతిరాత్రి ఊరేగింపుగా తన ఇంటి ముంగిటికి వచ్చే భోగ శ్రీనివాసమూర్తికి వెండి పళ్ళెంలో ముత్యాల హారతి ఇస్తూ ఉండేదట. ఇందుకోసం ఒక్కొక్క దినం నగిషీలు చెక్కబడిన వెండి పళ్ళెంలో ఒక్కొక్క దశావతార ఘట్టాన్ని సమర్పించేదట. ఈ విషయం సా.శ. 1890లో ఈస్ట్ ఇండియా కంపెనీ వారు తయారు చేసిన కైంకర్య పట్టీ వలన తెలుస్తుంది. ఈమె తన జీవితాంతం శ్రీ వేంకటేశ్వరుణ్ణి ఆరాధించింది. చివరకు 1817 ఆగస్టు 21, ఈశ్వర సంవత్సరం శ్రావణ శుద్ధ నవమి నాడు తరిగొండ వెంగమాంబ వేంకటేశ్వర స్వామిని స్మరిస్తూ సజీవ సమాధి చెందింది.

తరిగొండ వెంగమాంబ రచనలు

వెంగమాంబ రచనలన్నీ వేదాంతం, భక్తి ప్రధానమైనవి. ఈమె రచనలలో ముఖ్యమైనవి.

పద్య కావ్యాలు

వేంకటాచల మహత్మ్యం, అష్టాంగ యోగసారం

ద్విపద కావ్యాలు

ద్విపద భాగవతం (ద్వాదశ స్కందము), రమా పరిణయం,రాజయోగా మృత సారం, వాశిష్ట రామాయణం

శతకాలు

శ్రీకృష్ణ మంజరి,తరిగొండ నృసింహ శతకం

యక్ష గానాలు

నృసింహ విలాసం, శివలీలా విలాసం, బాలకృష్ణ నాటకం, విష్ణు పారిజాతం, రుక్మిణీ నాటకం, గోపీ నాటకం, చెంచు నాటకం, ముక్తి కాంతా విలాసం, జలక్రీడా విలాసం.

తత్త్వ కీర్తనలు

"వేంకటచల మహత్మ్యం"

దీనిలో పద్మావతీ శ్రీనివాసుల వివాహ వృత్తాంతాన్ని ఎంతో రమణీయంగా రూపొందించింది. స్త్రీ హృదయాంతరాళాలలోని, సున్నిత భావాలను, ఆత్మాభిమానాన్ని, ఆత్మ గోపనాన్ని, వెంగమాంబ అత్యంత

మార్దవంగా, మార్మికతతో, చాకచాక్యంలో సరసంగా చిత్రీకరించింది. శ్రీనివాసుని ద్వితీయ వివాహ సందర్భంలో లక్ష్మీదేవి అనుభవించిన బాధను ఆమె సమర్ధవంతంగా వర్ణించింది. ఇది వెంకట గిరి క్షేత్ర మహత్మ్యం వర్ణించే కావ్యం.

**ముగింపు :**

పురాణాల్లో స్త్రీలను ఎంత నీచాతి నీచంగా వర్ణించిన వారు ఎన్ని రకాల హింసించినా గాని, వారు తమ వంతు కృషి చేసి స్త్రీలు అబల కాదు సబల అని నిరూపించుకోగలిగారు. తాళ్ళపాక తిమ్మక్క కాలంలో వేదాలు నేర్చుకోడానికి స్త్రీలు అర్హులు కాదని చెప్పినా ఎలాగో నేర్చుకొని వారి ప్రతిభను నిరూపించుకొన్నారు. అలాగే మొల్ల స్త్రీ కావడమే కాదు. ఆమే బ్రాహ్మణేతర కులంలో పుట్టింది. ఆనాటి సమాజంలో విద్యా, జ్ఞాన రంగాలకు అధికారులు ఉన్నత వర్గం వారు, స్త్రీకి స్వేచ్ఛ అనే అంశంలో ఆనాటి పరిస్థితులు ఇప్పటికి భిన్నంగా ఉండేవి. ఆనాటి పండితులు, విజ్ఞానులు, బ్రాహ్మణ వర్గాలలో ఎంతటి పరిహాసాన్ని, ప్రతిఘటనను మొల్ల ఎదుర్కొనవలసి వచ్చి ఉంటుందో మనం ఊహించగలం. అంతటి ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొన్నందుకేనేమో మొల్లరామాయణం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది.

తంజావూరు ప్రాంతానికి వస్తే ఆ ప్రాంతాన్ని పాలించే రాజులు స్త్రీలకు మంచి అవకాశాలు ఇచ్చారనే చెప్పుకోవచ్చు. దేవదాసి స్త్రీలను కూడా ప్రోత్సహించి ఆస్థాన కవయిత్రులుగా నియమించారంటే వారు ఎంతో మెచ్చుకోదగిన వారు. స్త్రీలు అని కూడా అనుకోకుండా వారి ప్రతిభను గుర్తించి కనకాభిషేకం కూడా చేసారు. మొత్తానికి తంజావూరు రాజులు గర్వించదగ్గ రాజులు అని చెప్పుకోవచ్చు.

వెంగమాంబ స్త్రీ అయినప్పటికి విధవరాలు అయితే పూలు, బొట్టు తీసివేయకుండా సంఘాన్ని ఎదురించి నిలబడ్డదంటే ఆమె ధైర్యాన్ని మెచ్చుకోదగ్గ విషయం.

ఎంతమంది ఎన్ని విధాల విమర్శించినా సమాజానికి ఎదురుపడి శ్రీనివాసునికి సేవ చేసి అనేక రచనలు చేసి తన ప్రతిభా పాటవాలను నిరూపించుకొన్న స్త్రీ తరిగొండ వెంగమాంబ గారు. అందుకే చరిత్రలో ఈమె పేరు చిరస్థాయిగా నిలిచి ఉంది.

**ఆధార గ్రంథాలు :**

1. భారతీయ సంస్కృతిలో స్త్రీ – కత్తి పద్మారావు
2. మొల్ల రామాయణం – కవయిత్రి మొల్ల
3. మొల్ల (తెలుగు వైతాలికులు సిరీస్‌లో) – రచన – సి. వేదవతి – ప్రచురణ: పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం (2006)
4. తెలుగు సాహిత్య చరిత్ర – ద్వా.నా. శాస్త్రి
5. వేంకటాచల మహత్మ్యం – తరిగొండ వెంగమాంబ

❖❖❖

SP Publications
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1,
2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

# భారతీయ స్త్రీలు – గృహహింస

డాక్టర్ కె.లక్ష్మీనారాయణ, తెలుగు ఉపన్యాసకులు, ప్రభుత్వ కళాశాల (స్వ.ప్ర), అనంతపురము.

**"యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతా:"**

ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో అక్కడ దేవతలు చరిస్తారు. ఎక్కడ స్త్రీలను పూజించరో అక్కడ జరిగే సత్కర్మలకు విలువ ఉండదు అంటోంది మన సంస్కృతి. త్రిమూర్తులకు మూలమైన ఆదిపరాశక్తి స్త్రీ. ప్రకృతిని స్త్రీ రూపంగా చెప్పాయి వేదాలు. "మాతృదేవోభవ" అని తల్లిని ప్రత్యక్షదైవంగా పూజింపమన్నారు ఋషులు. ఋగ్వేదంలోని దేవిసూక్తం స్త్రీని విశ్వశక్తిగా చెప్పింది. ఋగ్వేదం స్త్రీ ఔన్నత్యాన్ని ప్రశంసించింది. "నేను మహారాణిని, సంపదను సేకరిస్తాను, ఆలోచిస్తాను, తొలివందనం స్వీకరిస్తాను అందువల్లే భగవంతుడు నన్ను ప్రతి ఇంట్లోను నెలకొల్పాడు. నా కారణంగానే ఇంటిల్లిపాది ఆహారం తీసుకుంటారు. గాలి పీలుస్తారు, వింటారు. మాట్లాడతారు అంటుంది స్త్రీ.

వేదకాలంలో ఏ పురుషుడు ఎంత కోపం వచ్చినా స్త్రీని ఒక్క మాట కూడా పరుషంగా పలికెవాడు కాదని, తన సంతోషం, సౌఖ్యం, ఆనందం, సుగుణవంతుడిగా నిలబడడం కోసం భార్య మీదనే ఆధారపడెవాడని తెలుస్తుంది. ఇలా భారతీయ సంప్రదాయం స్త్రీకి పెద్దపీఠ వేసి గౌరవించింది. ఇది గత చరిత్ర. ఇక ప్రస్తుత భారతదేశచరిత్రలో స్త్రీ స్థానాన్ని గురించి ఆలోచిస్తే.

దేశవ్యాప్తంగా మహిళలు ఎంత ఎత్తుకు ఎదిగినా దుర్విచక్షణ, అసహనం, హింస అన్నిచోట్ల ప్రస్తుతం వారిపై కనిపిస్తున్నాయి. మగ వారికి దీటుగా పోటి ప్రపంచంలో నిలబడుతున్నా ఎన్నో రూపాల్లో స్త్రీలు వేదనకు గురి అవుతున్నారు. వికృతమైన చూపులు, వ్యంగ్యపు మాటలు, అనుమానించడం, అవమానించడం, వదంతులు సృష్టించి అప్రతిష్టపాలు చేయడం ఇలా ఎన్నోవిధాలుగా మహిళలు పీడనను ఎదుర్కొంటున్నారు. ఇవన్ని మానవ హక్కుల ఉల్లంఘనే. ఐరాస నివేదిక ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా ప్రతి పదిమందిలో ముగ్గురు స్త్రీలు భర్తల చేతిలో హింసను ఎదుర్కొన్నారు. వారిలో విద్యావంతులే అధికం.

పితృస్వామ్య భావజాలం నిండిన సమాజంలో ప్రతి విషయానికి మహిళలనే బాధ్యులు చేసి శారీరకంగా మానసికంగా వారిని వేదిస్తున్నారు. మన చుట్టూ ఉన్న అమ్మ, అక్క, చెల్లి, ఇలా ప్రతి ఒక్కరు తమ జీవితకాలంలో ఏదో ఒక సందర్భములో ఈ హింసను అనుభవించిన వారే. నిరక్షరాస్యత కుటుంబ పరిస్థితులు, ప్రేమ, పెళ్ళి, ఉపాది వంటివి స్త్రీలు పీడనను ఎదుర్కొవడానికి కారణమవుతున్నాయి. సామాజిక మాధ్యమాలు, ఫోర్నోగ్రఫీ, మద్యపానం, మాదకద్రవ్యాలు, పేదరికం, ఆడపిల్లల నిస్సహాయత వంటివి వారిపై హింసను ప్రేరేపిస్తున్నాయి. అభివృద్ధిలో భాగంగా చోటు చేసుకున్న పరిణామాలు, జీవనశైలిలో మార్పులు సైతం స్త్రీల భద్రతపై కొంతప్రభావం చూపుతున్నాయి. వీటన్నింటిని నాలుగు దశాబ్దల కిందటే ఐరాస గుర్తించింది.

ఇల్లు కార్యాలయం అనే తేడా లేకుండా అన్ని చోట్ల మహిళలకు వేదింపులు తప్పడం లేదు. తరతరాలుగా తమను వంటిళ్ళకు పరిమితం చేసిన పితృస్వామ్య భావజాల సంకెళ్ళను తెంచుకుంటూ భారతీయ మహిళలు ఇప్పుడిప్పుడే ముందడుగు వేస్తున్నారు. చదువులు, ఉద్యోగ వ్యాపారల్లో విశేషంగా రాణిస్తున్నారు. వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా పని ప్రదేశాల్లో లైంగిక వేదింపులు పెరుగుతున్నాయి. విక్కి (ఉమెన్స్ ఇండియన్ చాంబర్ అఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ) అధ్యయనం ప్రకారం భారతీయ ఉద్యోగినుల్లో యాభై శాతానికి పైగా

మగాళ్ళ వికృత చేష్టల పాలబడుతున్నారు. తమను కాల్చుకుతింటున్న కీచకుల గురించి బయటకు చెప్పుకోలేక బాధితురాళ్ళలో అత్యధికులు తమలో తామే కుమిలిపోతున్నారు. పని ప్రదేశాల్లో లైంగిక వేదింపులు నిరోధానికి పదేళ్ళ క్రితం చేసిన చట్టం క్షేత్రస్థాయిలో పెద్దగా పనిచేయడం లేదు. పని ప్రదేశాల్లోనే కాదు, ఇళ్ళల్లో విశ్వవిద్యాలయాల్లో, ప్రార్థనా స్థలాల్లో రోడ్ల మీద ప్రతి చోట అమ్మాయిలను పీక్కుతినే అసురసంతతి దేశంలో అధికమవుతూ ఉంది. భారతదేశ పరువును నట్టేట్లో కలుపుతుంది.

దేశవ్యాప్తంగా మహిళలపై గంటకు 49 దాడులు జరుగుతున్నాయని ఆసేతు హిమాచలం రోజుకు 86 అత్యాచారాలు జరుగుతున్నాయని నివేదికలు చెబుతున్నాయి. అధికారిక గణంకాల్లో రాని నేరాలు మరెన్నో మరుగున పడిపోతున్నాయి. పసిపిల్లల నుంచి పండు ముదుసలులు వరకు ఎందరో వాటికి బలౌతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి నలుగురు స్త్రీలలో ఒకరు శారీరకంగా, లైంగికంగా, మానసికంగా ఏదో ఒక రూపంలో హింసను అనుభవిస్తున్నారు. ఇటీవల ఢిల్లీలో కాల్ సెంటర్ ఉద్యోగి శ్రద్ధావాకర్ దారుణ హత్య దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. స్త్రీలపై ఇలాంటి హేయనేరాలు తరచూ వెలుగుచూస్తూనే ఉన్నాయి. ఎన్నో ఉద్యమాలు ఆలోచనలు చర్చోపచర్చల అనంతరం గృహహింసను అడ్డుకట్టు వేయడానికి ప్రత్యేక చట్టం తెచ్చారు. అయినా గృహిణులపై దాడులు ఆగడం లేదు.

సమానత్వంలో దేశంలోనూ స్త్రీ పురుషుల మధ్య విచక్షణ కొనసాగుతూ ఉంది. పురుషాదిక్య భావజాలం మహిళపట్ల దుర్విచక్షణకు ఊతం కారాదన్న వాస్తవిక అవగాహనతో భారత రాజ్యాంగ నిర్మాతలు స్త్రీ,పురుష సమానత్వ భావనకు ప్రాధాన్యమిచ్చారు. "స్త్రీల జీవన ప్రమాణాలే జాతి అభ్యుదయానికి గీటురాళ్ళుగా నిలుస్తాయని" ప్రధమ ప్రధాని నెహ్రూ అన్నారు. దశాబ్దాల స్వపరిపాలన తరువాత 146 దేశాల స్త్రీ పురుష సమానత్వ సూచిలో భారత్ 135వ స్థానంలో నిలబడడం ఆందోళన కలిగించే అంశం. కంటే మగపిల్లవాన్ని కనాలి అనే పెదధోరణులు సమాజంలో పెచ్చరిల్లుతున్నాయి. గర్భస్థ శిశువు ఆడ అని తేలితే పిండదశలోనే చిదిమేసే పెడపోకడలు నిశ్చేష్టపరుస్తున్నాయి. అంటే ఆడపిల్ల పిండదశలోనే నాశనం అయ్యే హింస సమాజంలో ప్రబలిపోయి జాతిని నిశ్చేష్టపరుస్తూ ఉంది.

పసిపిల్లలపై అఘాయిత్యాలూ, అత్తింటి ఆరాళ్ళు, లైంగిక వేదింపులు ఇలా ఒక్కటేమిటి మన చుట్టు చూపులతో, మాటలతో, చేతలతో, పద్ధతులనీ, సంప్రదాయాలనీ, భౌతికంగా, మానసికంగా చిన్నగానో, పెద్దగానో ఏదో ఒక రూపంలో స్త్రీలపై అడుగడుగునా హింస కొనసాగుతూనే ఉంది.

మహిళలపై ఆన్‌లైన్లలోనూ వేదింపులు పెరుగుతున్నాయి, కట్టు,బొట్టు, నడత ఇలా అన్ని జడ్జ్ చేస్తూ ట్రోలింగ్ చేస్తున్నారు. ఈ తరహ వేదింపులు స్త్రీలను మానసింకగా కుంగదీస్తూ కొన్నిసార్లు చావు అంచుల వరకు తీసుకెళ్తున్నాయి. ఈ రకంగా మహిళలపై జరుగుతున్న హింస, ప్రపంచములోనే అత్యంత పెద్దఎత్తున సాగుతున్న మానవ హక్కుల ఉల్లంఘనగా ఐక్యరాజ్యసమితి పేర్కొంటుంది. ప్రతి పదకొండు నిమిషాలకు ఓ మహిళ లేదా బాలిక మరణం ఆమె సన్నిహితుల చేతుల్లోనే జరుగుతుందంటున్నాయి ఐరాస నివేదికలు.

స్త్రీ అర్ధరాత్రి ఒంటరిగా తిరగగలిగినప్పుడే స్వాతంత్ర్యం వచ్చినట్లని మహాత్మగాంధీ అన్నారు. కానీ నిజానికి రొడ్డు మీద జరిగే నేరాలు పదో పన్నెండో అయితే ఇళ్ళల్లో జరుగుతున్నవి ముప్పైకి పైగా. అంటే వీధిదాగా అక్కరలేదు. సొంత ఇంట్లోనే ఆమెకు స్వాతంత్ర్యం లేదని రుజువు చేస్తుంది నేటి సమాజం. ఇంటి నాలుగు గోడల మధ్య స్త్రీ ఎదుర్కొనే హింస ఏదైనా అది గృహహింస కిందికే వస్తుంది. శారీరకంగా హింసించడం, ఆర్థిక స్వేచ్ఛ లేకుండా చేయడం, ఉద్యోగం చేయనివ్వక పోవడం, అనుమానంతో నిఘావేయడం, నలుగురిలో

అవమానించడం, మానసికంగా వేధించడం అన్ని నేరాలే.

స్త్రీలపై సామాజిక మాధ్యమాల ద్వారాను హింస పెరిగిందని ఐరాస సెక్రటరి జనరల్ ఆంటోని యా గుటెరస్ ఆవేదన వ్యక్తం చేశారు. వాటికి అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వాలు పటిష్ట చట్టాలను రూపొందించి సమర్ధంగా అమలుచేయాలని సూచించారు.

మహిళా సంఘాలు స్వచ్ఛంద సంస్థల పోరాటం ఫలితంగా మనదేశంలో 'గృహహింస నిరోదక చట్టం' 2006 సం॥ నుంచి అమలులోకి వచ్చింది. ఈ చట్టం పరిధిలోకి మహిళలపై కుటుంబంలో జరిగే అన్నిరకాల హింసలూ వస్తాయి. భర్త నుంచే కాక కుటుంబంలో ఎవరి నుంచి హింసను ఎదుర్కొంటున్నా దీని ద్వారా రక్షణ పొందవచ్చు. హింసకు పాల్పడిన వారికి శిక్షపడేలా చేయవచ్చు. బాధితురాలు పోలీసు స్టేషన్ కోర్టుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా తక్కువ సమయంలో న్యాయం పొందేలా రూపొందించిన ఈ చట్టం అమలుకు ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేసి స్వచ్ఛంధ సంస్థలనూ, సంరక్షణాధికారులనూ భాగస్వాములను చేశారు.

మహిళల భద్రత విషయంలో కేవలం ప్రభుత్వాల పైనే భారం మోపకుండా తల్లిదండ్రులు, పౌర సమాజం కూడా బాధ్యత వహించాలి. మగపిల్లవాడే వంశోద్దారకుడని, ఆడపిల్ల అంటెనే గుండెలపై భారమన్న బూజుపట్టిన భావజాలన్ని తుడిచివేయాలి. అమ్మాయిల విద్య, ఆరోగ్యం, పోషణ తమకు ఏరకంగాను భారం కాదన్న ధీమా పేద కుటుంబాల్లో పాదుకొనేలా చేయాలి. తల్లిదండ్రుల నుంచి కొద్ది పాటి ఆసార సమకూరినా చదువు, వృత్తి వ్యాపకాల్లో అబ్బాయిలకన్నా అమ్మాయిలు ఎన్నోరెట్లు మిన్నగా రాణిస్తారని ఎప్పటికప్పుడూ రుజువైతునే ఉంది. ఆడపిల్లలు సొంతకాళ్ళపై నిలబడేలా సరైనా విద్య, తామే పదిమందికి ఉపాదికల్పించే శక్తిగా ఎదిగేలా ప్రభుత్వతోర్పాటు అందించాలి. ఇందులో భాగంగానే యూజిసీ "సాక్షమ్" పోర్టల్‌ను అభివృద్ధి చేసింది. ఇది ఉన్నత విద్య సంస్థల్లోని ప్రాంగణాల్లో విద్యార్థినులకు సంబంధించి భద్రత తదితర అంశాలపై అవగాహన పెంపొందించడం ద్వారా సాధికారతకు తోడ్పదుతుంది. దేశంలో ఉన్నత విద్యాసంస్థల్లోని విద్యార్థినులు, మహిళా బోధకులు, బోధనేతర సిబ్బందికి తోడ్పాటు అందించాలనే లక్ష్యంతో దీన్ని రూపొందిచారు. ఉన్నత విద్యాసంస్థల్లో మహిళల సామర్థ్యాల్ని ఇనుమడింప జేసేందుకు వారి కోసమే అమలు చేసే ఉపకారవేతనాలు, ఫెలోషిప్‌లు, అధ్యయన కేంద్రాలు, న్యాయపరమైన సౌకర్యాలు వంటి కార్యక్రమాలపై అవగాహన పెంచుతూ వారి సాధికారతకు కృషిచేయాలన్నది ఈ పోర్టల్ లక్ష్యం. ఇది హింస, వేదింపులు వంటి వాటిపై ఫిర్యాదులు చేసే సౌకర్యాన్ని కల్పించడం ద్వారా ఉన్నత విద్యాసంస్థల్లో సురక్షిత వాతావరణాన్ని భద్రతను పెంపొందించే వేదికగాను నిలుస్తుంది.

దీన్ని ఆసరాగా చేసుకొని మహిళలు విద్యా ఉద్యోగాల్లో ముందుకు వెళ్తూ, నైపుణ్యాలను పెంచుకొంటూ ప్రశ్నించేతత్వన్ని అలవరచుకోవాలి. నిండైన ఆత్మవిశ్వాసంతో తమపట్ల దుర్విచక్షణ, పీడనలపై బలంగా గళం వినిపించాలి.

గృహహింస సమస్యకి స్త్రీలో పురుషులో కాదు వాళ్ళని అలా పెంచిన పితృస్వామ్యామే కారణం. అందుకే ఆలోచనాధోరణిని మార్చుకోవడమే దానికి పరిష్కారం. ఆడపిల్లలు మగపిల్లలూ సమానంగా చదువుకొని ఉద్యోగాలు చేస్తున్న సమాజంలో ఉన్నాం. ఎందులోను ఒకరు ఎక్కువ తక్కువ కాదు. సంపాదనా బాధ్యతలాగే సంసార బాధ్యతని కలసి పంచుకోవాలి. పిల్లల్ని సమానావకాశాలతో పెంచాలి. ఇళ్ళలో ఆడపిల్లలు, మగపిల్లల మధ్య బేధ భావాలు ప్రదర్శించకుండా ఉండాలి. సమాజంలో నైతిక విలువల విత్తులు నాటినప్పుడే అమ్మాయిలకు ప్రాణాంతకమవుతున్న పెడదోరణులకు అడ్డుకట్టు వేయగలం. నైతిక విలువలు పెంపొందాలంటే పిల్లలకు

సాహిత్యాన్ని బోధించి అభిలాషను కలిగించాలి.

“కులకాంతతోడనెప్పుడు
గలహింపకు వట్టితప్పు ఘటియింపకుమీ
కలకంఠి కంటి కన్నీ
రొలికిన సిరి యింటనుండ నొల్లదు సుమతీ!

అని వివరించాలి. వ్యక్తిత్వ నిర్మాణానికి దోహదపడే విద్యకు ప్రాధాన్యతను ఇవ్వడం ద్వార గృహ హింసకు అడ్డుకట్ట వేయగలము.

**ఆధార గ్రంధాలు:**

1. మహిళలు– చట్టాలు – ఆచార్య మాడభూషి శ్రీధర్
2. తెలుగకథా సాహిత్యంలో స్త్రీ – డా॥ పి.వరలక్ష్మి
3. తెలుగువెలుగు – ఈనాడు పత్రిక ప్రచురణలు
4. సుమతీశతకము – బద్దెన భూపాలుడు
5. Violence Against women in India - A literature Review by Asha Bajpal 2010
6. Domestic Violence in India a perspective” - Kirti Singh and Indira Jai Singh 2017

❖❖❖

SP Publications
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1,
2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

# స్వాతంత్ర్య సాధనలో ఆధునిక తెలుగు కవయిత్రులు

**P. Ravindranath Reddy, Lecturer in Horticulture, SVCR Govt Degree College, Palamaner.**

"యత్రనార్యస్తు పూజ్యంతే రమంతే తత్రదేవతా:"

స్త్రీలు ఎక్కడ పూజింపబడతారో దేవతలు అక్కడ సంచరిస్తుంటారని వేదవాక్కు. సృష్టికి మూలం స్త్రీ అని భారతపురాణ ఇతిహాసాలు ఘోషిస్తున్నాయి. సమాజంలోగానీ, కుటుంబంలోగానీ స్త్రీ పాత్రే అత్యంత ప్రధానమయినదని మన భారతభూమిలో విశ్వసిస్తున్నాం. ఇది ముమ్మాటికి నిజం. యావత్ ప్రపంచంలో స్త్రీ పాత్ర ప్రధానమని మనం ప్రత్యక్షంగా, అనుభవపూర్వకంగా మనం చూస్తున్నాం. స్త్రీలు అబలలని, బలహీనులనే అభిప్రాయాలూ ఉన్నాయి. కానీ పురాణాల్లో కావచ్చు, ఆదిమ సమాజ కాలం నుండి గానీ స్త్రీ పాత్ర మానవ జీవితంలో ఎంత ప్రభావవంతమైనదో కళ్ళారా చూస్తున్నాం. రాజ్యాలను ఏలిన రాజుల జీవితాలను ప్రభావితం చేసిన వాళ్ళూ స్త్రీలే. అవసరమైతే సామ్రాజ్య రక్షణకు పాలకులై ప్రత్యక్షంగా రాజ్యాలను ఏలిన స్త్రీలూ ఉన్నారు. ముఖ్యంగా భారతదేశంలో సుల్తానా రజియా, ఝాన్సీ లక్ష్మీబాయ్ ఆంధ్రదేశంలో రుద్రమదేవి లాంటివాళ్ళు మనకు చరిత్రలో తారసపడవారు. స్వాతంత్ర్యోద్యమ కాలంలో కొందరు కవయిత్రులు స్త్రీలను ఉద్యమంలోకి ప్రోత్సహించడానికి కలమెత్తి కవితలు రచించారు. వీరు ఒక వైపు ప్రత్యక్షంగా గళమెత్తి నినదించడమే కాకుండా కలమెత్తి తమ స్త్రీ జాతిని చైతన్యవంతులు చేసి జాతీయోద్యమ పోరాటంలో పాల్గొనేటట్లు చేశారు. జాతీయోద్యమ కాలంలో స్త్రీలను చైతన్యవంతం చేసే కవితలను కొందరు కవయిత్రులు రచించారు. అలాంటి రచనల్లో కనకదుర్గ జంధ్యాల సంకలనపరిచిన 'స్వతంత్రత నుండి.... స్వాతంత్ర్యానికి' అనే రచన ఒకటి. ఆ రచన నుండి ఇప్పుడు స్వాతంత్ర్య సాధనలో ఆధునిక తెలుగు కవయిత్రులు ఎలా దోహదపడ్డారో తెలియజేయడమే ఈ నా పత్రోద్దేశం.

సహాయ నిరాకరణోద్యమంలో విదేశీ వస్త్ర బహిష్కరణ, స్వదేశీ వస్త్రధారణ ఒక ప్రధానమైన అంశం. బ్రిటిష్ వ్యాపార పద్ధతులు స్వదేశీ వస్త్ర వ్యాపారంపై, వస్త్ర ఉత్పత్తిపై తీవ్ర ప్రభావాన్ని చూపించింది. స్వదేశంలోని ముడిసరకులను తీసుకెళ్ళి బ్రిటిష్‌వారు తమ దేశంలో వస్త్రాలను ఉత్పత్తి చేసి మన భారతదేశాన్ని వర్తక కేంద్రంగా మార్చుకోవడంతో భారతదేశంలోని వస్త్ర పరిశ్రమ దివాలా తీసింది. వస్త్ర పరిశ్రమపై ఆధారపడి జీవించే వారి బ్రతుకులు సర్వనాశనమయ్యాయి. వస్త్ర పరిశ్రమ పునరద్ధరించడానికి స్వదేశీ ఖద్దరును ప్రోత్సహించడానికి కనుపర్తి వరలక్ష్మి రచించిన 'స్వరాజ్యలక్ష్మి' అనే కవిత అత్యంత ప్రజాదరణ పొందింది. 1923 నవంబర్ అనసూయ పత్రికలో ప్రచురితమైన 'స్వరాజ్యలక్ష్మి' కవితను పరిశీలిద్దాం.

"మానసంబెంత చింతలో మఱుగుచున్న
జబ్బుచేనొడలస్సి చెడి జడతనున్న
మనదు ముద్దు స్వరాజ్యను గనినయంత
పోవు చింతయు రుజయును బోవునిజము"

"ఖద్దరు వసనమే గదా గట్టికొనియు
పేరు ముద్దు స్వరాజ్యగా బెట్టికొనియు
సరసగాంధి సందేశంబు సారమేదో
యదియ బోధించే నీ బాల నతివ చూడు"

సహాయ నిరాకరణోద్యమంలో గాంధీజీ స్వదేశీ విద్య, ఖద్దరు ధారణ, హరిజనోద్ధరణ, మద్యపాన నిషేధం వంటి విషయాలకు ప్రాధాన్యతనిచ్చి ప్రజలను వాటిని సాధించడానికి ఉద్యమించాలని సందేశమిచ్చాడు. ఆయన సందేశాన్ని స్త్రీలకు అందించి వారిని చైతన్యపరచడానికి వరలక్ష్మమ్మ రచించిన కవిత ఇది.

భారతజాతీయోద్యమంలో ఎందరో మహానుభావులు ప్రాణాలను కోల్పోయారు. దాదాపు తొంభై సంవత్సరాల పోరాటం భారత దేశానికి స్వాతంత్ర్యాన్ని సంపాదించి పెట్టింది. దానికి ప్రధాన కారణం ఐకమత్యం, యావత్తు భారతజాతి సమైక్యంగా పోరాటం వల్ల స్వరాజ్యమనే ఫలితం లభించింది. ప్రతి ఒక పౌరుడిలో దేశభక్తి ఉంటుంది. అలాగే పోరాట పటిమను ఉంటుంది. కానీ ఐక్యతాభావం లేనప్పుడు ఎంతటి దేశభక్తియైనా, ఎంతటి పోరాట పటిమైనా వృథా అవుతుంది. భారతీరత్నకాంబ అనే రచయిత్రి 'నక్షత్రమాలిక' అనే కవిత్వంలో దేశభక్తి, జాతీయత్వం, స్వమతాచారాభిలాష, పాతివ్రత్యం సత్ప్రవర్తన కలిగి ఉన్నప్పుడే స్వరాజ్యం సంభవిస్తుందని, స్వజాత్యాభిమానాన్ని నిరంతరం కాపాడుకోవటమే భారతజాతి రక్షణయని ఇలా తన జాతీయాభిమానాన్ని కవిత్వీకరించింది.

"జాతీయత్వము దేశభక్తి స్వమతాచారాభిలాషంబునన్
పాతివ్రత్యము, సత్ప్రవర్తనమునన్ సర్వాదరాస్థానమౌ
నీతిన్ గార్యములందు శ్రద్ధ యెడ నిండారుటన్ మాపయిన్
ప్రీతింజేసి యొనగ వేడెదను తల్లీ నిత్యమున్ భారతీ!"

భారతదేశంలో అనాదిగా స్త్రీకి ఎంతో గౌరవం ఉంది. కానీ పురుషాధిక్యం స్త్రీ స్వేచ్ఛను హరిస్తూ, స్త్రీలు అణచివేతకు గురౌతూ ఉండడం మనకు తెలిసిందే. కానీ స్త్రీ లేని, స్త్రీకి ప్రాధాన్యం లేని సమాజం అభివృద్ధికి నోచుకోదనే సత్యం మనకు తెలుసు. అందువల్ల స్త్రీవిద్య, స్త్రీలగౌరవ జీవనం, వితంతు సంస్కృతి నిరసన వంటి అంశాలపై స్త్రీల సంఘాలు, స్త్రీల ఉద్యమాలు తమ దృష్టిని సారించాలని వత్యం వెంకటానంతలక్ష్మి 'భారతమహిళా తారావళి' అనే కవితలో పేర్కొనింది. ఈ కవిత 1925 అక్టోబర్ నెలలో 'స్త్రీధర్మ' అనే మాసపత్రికలో ప్రచురితమైంది. ఇప్పుడు ఆ కవితను పరిశీలిద్దాం.

"వీరమును గొనుమాడ్కింజదువ
నేరువరా స్త్రీలు పతులు నియమించినచో...
కాలము మారుచున్నది
స్త్రీల స్వతంత్రంబు హెచ్చు శీఘ్రములోనన్..॥
"బాలికలు విద్యనేర్వక
గాలము పోనీయకుండు ఘనశాసనముల్
మేలగురీతిని సల్పగ
పాలకులను గోరవలదె భారతమహిళా!"

జాతీయోద్యమ కాలంలో కొందరు కవయిత్రులు బ్రిటిష్ ప్రభుత్వాన్ని నిరసిస్తూ కవితలు రాస్తే, కొందరు భరతజాతి గురించి కవితలు వల్లించారు. కొందరు భారతనారీమణులు శక్తులను వర్ణిస్తే కొందరు సమకాలీన జాతీయ నాయకుల త్యాగాలను, వారి ఆదర్శ మార్గాలను ప్రచారం చేసారు. మహాత్మాగాంధీ, తిలక్, నేతాజీ, భగత్‌సింగు లాంటి వారిని కీర్తిస్తూ ప్రజలలో దేశభక్తిని నింపడానికి ప్రయత్నించారు. వెలువోలు వసంతాదేవి 'మహాత్మాగాంధీ' అనే కవితలో గాంధీజీ సత్యం, అహింసా మార్గాలను, సత్యాగ్రహ దృఢ సంకల్పాన్ని, హరిజనోద్ధరణ వంటి గాంధీజీ ఆశయాలను ప్రజలకు తెలియజేసి వారిలో దేశభక్తిని పెంపొందించింది. గాంధీజీ స్ఫూర్తితో ఉద్యమంలో పాల్గొనాలని సూచించింది. ఇప్పుడు వసంతాదేవి రచించిన 'మహాత్మాగాంధీ'

కవితను పరిశీలిద్దాం.

"సర్వసర్వం సహా జనశ్రవణ సుఖము
మధురమధురమ్మహింసాను మాన్యగీత
మాలపించు వసంత పికాధిపతివి
గాంధీ! మముబ్రోచు మీపాదకంజరజము
ఖండఖండాతర స్థితాఖండజనము
పూరుష శ్రేష్ఠుడని మిమ్ముంబొగడుచుండ
నతపరాధీన దు:ఖాననమ్ము నందు
దెల్లస్మితరేఖ భరత భూదేవి దాల్చు."

భారత స్వాతంత్ర్యోద్యమానికి నాంది పలికినది ఝాన్సీలక్ష్మీబాయి. ఝాన్సీలక్ష్మీబాయి ఉద్యమ స్ఫూర్తిని దేశప్రజలలో నింపడానికి స్థానాపతి రుక్మిణమ్మ 'ఝాన్సీలక్ష్మీబాయి' అనే కవితను రచించింది. ఈ కవిత 1929 అక్టోబరు 'గృహలక్ష్మి' పత్రికలో ప్రచురితమైంది. ఈ కవిత స్వాతంత్రోద్యమ కాలంలో స్త్రీలోకాన్ని ఎంతగానో ప్రభావితం చేసింది. స్త్రీలలో చైతన్యం కల్గించిన 'ఝాన్సీలక్ష్మీబాయి' కవితను పరిశీలిద్దాం.

"వీరలోకంబు వచ్చిన వీరబాల
లక్ష్మీబాయిని సతత మీయిలాతలాన
భరత వనితల హృద్వీథి ప్రబలుచుండ
ముదము తోడత జేమోడ్చి మొక్కదాన.."

ఆంధ్రదేశంలో జాతీయోద్యమంలో పాల్గొని, తెలుగు జాతి కోసం, తెలుగు జాతి స్త్రీలలో చైతన్యం నింపడం కోసం పాటుపడిన వారిలో దుర్గాబాయి దేశ్‌ముఖ్, మాగంటి అన్నపూర్ణ వంటివారు ప్రముఖులు. అన్నపూర్ణాదేవి కేవలం ఇరవై ఏడు సంవత్సరాలు మాత్రం జీవించింది. అతి తక్కువ వయస్సులో దేశం కోసం ఎంతో పాటుబడింది. దేశమునకై పుట్టి దేశమునకే చచ్చి తీరవలయుననే స్ఫూర్తికి సార్థక నామధేయురాలని పలువురిచే ప్రశంసింపబడిన దేశభక్తురాలు మాగంటి అన్నపూర్ణ. ద్రోణంరాజు లక్ష్మీబాయమ్మ, చట్టిరాధమ్మ, వి.జ్ఞానాంబ వంటివారు మాగంటి అన్నపూర్ణ దేశభక్తిని తన కవిత్వంలో ప్రశంసించారు. సహాయ నిరాకరణోద్యమంలో మాగంటి అన్నపూర్ణాదేవి ఖాదీపరిశ్రమలను స్థాపించిదని, స్త్రీలకు విశ్వవిద్యాలయాలను స్థాపించాలనే ఆలోచన ఉండేదని, తన వైవాహిక జీవితాన్ని ఉద్యమానికి దారబోసిన త్యాగధనులు. ఉద్యమ స్త్రీల సంస్కృతికి స్ఫూర్తినిచ్చిన వ్యక్తిగా ఆమెను పేర్కొనవచ్చు.

ఇలా జాతీయోద్యమ కాలంలో పురుషులే కాకుండా ఎందరో మహిళామణులు దేశభక్తితో కవితలు రచించి భరతమాత విముక్తికై తెల్లదొరల పతనానికి శ్రీకారం చుట్టారని చెప్పవచ్చు. కొందరు ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొని తమ జీవితాలను దేశసేవకే అంకితం చేసి తమ జాతికి స్ఫూర్తిదాయకంగా నిలిచారని చెప్పవచ్చు.

**పరిశీలనా గ్రంథాలు :**

1. స్వతంత్రత నుండి.... స్వాతంత్ర్యానికి – కనకదుర్గ జంధ్యాల
2. స్వాతంత్ర్య స్వరము – రాజేష్ కుమార్ పర్తి
3. కనుపరి వరలక్ష్మమ్మ – రాజ్యలక్ష్మి పోలాప్రగడ
4. తెలుగు సాహిత్య చరిత్ర – శాస్త్రి, ద్వా.నా.

❖❖❖

# కవిత్వంలో మహిళ

-కొత్తపల్లి పరశురామ్

మానవ హృదయాని కదిలించేది కళ. కళలలో భాగమే కవిత్వం. ఏదేని సంఘటన దు:ఖాలను అనుభవించినపుడు వారినోట వాగ్రూపమయిన కవిత్వం వాగ్దేవి అనుగ్రహంతో వాఙ్మయం జనించింది. ఆనాడు ఎందరో మహానుభావులు వేదన చెంది, ఆవేదన గురయ్యి దు:ఖాలను చవిచూడగా, ప్రకృతిని ఆశ్రయించగా, హృదయం కరిగి కవిత్వం ప్రవాహంలా ధారాళంగా ప్రవహించింది. వాల్మీకి లాంటి మహానుభావులకు కల్గిన శోకమే (బాధ) శ్లోకం (కవిత్వం) గా మారి రామాయణం వంటి కవిత్వం వెలువడింది. ఆ కవిత్వం జగమెరిగిన సత్యం.

అట్టి "కవిత్వంలో మహిళ" ను నేను చూసాను, నేను విన్నాను. విన్నది విన్నట్లుగా మీకు విన్నవించదలచాను. (04-02-2020) తేదీలో ఉదయం 10.56 ని॥ సమయంగా వస్తుంది. వెంకటగిరి నుంచి తిరుపతికి రామేశ్వరం ఎక్స్‌ప్రెస్‌లో నడుస్తున్నది నా ప్రయాణం.అలా ప్రయాణిస్తుండగా ఎచ్చట నుండో నా కర్ణబేరి తాకిన పాటలోని కవిత్వం, వీచిన గాలిలో వినపడిన ఆ గానం.

నిండు అమాసనాడు ఓ లచ్చ గుమ్మడి
ఆడబిడ్డ పుట్టినాదో ఓ లచ్చ గుమ్మడి

అత్త తొంగి సూడలేదు ఓ లచ్చ గుమ్మాడి
మొగడు ముద్దాడరాలే ఓ లచ్చ గుమ్మాడి

సెత్తగంపలేసుకోని... ఓ లచ్చ గుమ్మాడి
సెత్తకుండిలెయ్యబోతే... ఓ లచ్చ గుమ్మాడి
కుక్కపిల్ల అడ్డమొచ్చి... ఓ లచ్చ గుమ్మాడి
అక్క అట్ల సేయకందో... ఓ లచ్చ గుమ్మాడి

నిండు అమాసనాడు ఓ లచ్చ గుమ్మడి
ఆడబిడ్డ పుట్టినాడో ఓ లచ్చ గుమ్మడి

బట్టలల్ల సుట్టుకోని... ఓ లచ్చ గుమ్మాడి
బాయిలోమ పడెయ్యబోతే... ఓ లచ్చ గుమ్మాడి
గంగమ్మ కొంగు సాపి... ఓ లచ్చ గుమ్మాడి
సెల్లె దానమియ్యుమందో... ఓ లచ్చ గుమ్మాడి

పున్నమి దినముగోలే... ఓ లచ్చ గుమ్మాడి
పుత్తకాడా పడవేస్తే... ఓ లచ్చ గుమ్మాడి
నాగన్న పడిగె విప్పి... ఓ లచ్చ గుమ్మాడి
గొడుగూ పట్టిండమ్మో... ఓ లచ్చ గుమ్మాడి

వరిగింజ నోట్లేసి... ఓ లచ్చ గుమ్మాడి
గొంతు పిసికి సంపబోతే... ఓ లచ్చ గుమ్మాడి
పెదువులేమో అడ్డమొచ్చి...ఓ లచ్చ గుమ్మాడి
పులుకు పులుకు నవ్వబట్టే... ఓ లచ్చ గుమ్మాడి

నేను విన్న ఈ కవిత్వంలో మహిళ నా జీవితంలో నాకు తోబుట్టువులు అయిన మా అక్కవాళ్లు నా కోసం (కొడుకు కావాలి) అని, మా తల్లిదండ్రులు ఒక్కొక్కరిగా ఆడపిల్లలు పుడుతుంటే భారంగా భావించగా, వారి నోట్లో వడ్ల గింజనే వేసి ఉంటే, నాకు వారు తెలిసేది కాదు. అలానే చెత్తలోనే వేసి ఉంటే, అనాధగా ఈ సమాజంలో నాకు పరిచయం అయ్యిఉండవచ్చు (లేదా) అవ్వకపోయిండవచ్చునేమో గాని, నా జీవితంలో సాధించిన విజయాలు చిన్నదైననూ, పెద్దదైననూ ప్రత్యక్ష కారణం గురవులయితే పరోక్ష కారకులు మా అక్కవారే అని చెప్పక తప్పదు.

అలాంటివి మరొకటి మానవ ప్రత్యుత్పత్తి క్రమంలో క్రోమోజోములు కలిసి అండంలో పిండంగా మారుతాయి. అలా ఏర్పడిన పిండం ఆడనా మగనా అనేది దానికి స్త్రీనే కారణం అనడం వారి అవివేకానికి నిదర్శనం. శాస్త్రీయంగా ఆడపిల్ల పుట్టడానికి నిజమయినా కారకుడు మగవాడే. మగవారిలో (�శ,్)అనే రెండు క్రోమోజోములు మాత్రమే ఉంటాయి.అలాగే ఆడవారిలో (శ, శ) అనే క్రోమోజోములు మాత్రమే ఉంటాయి. మగవాడు శ ఇవ్వడం జరిగితే ఆడవారిలో ఉండే శ తో కలిసి ఆడపిల్ల పుట్టడం జరుగుతుంది. మగవాడు్ ఇవ్వడం జరిగితే ఆడవారిలో శ తో కలిసి మగపిల్లవాడు పుట్టడం జరుగుతుంది. పుట్టే బిడ్డ ఆడనా మగనా అనేది మగవారు ఇచ్చే క్రోమోజోముల మీద ఆధారపడి ఉండడం చేత కారణం మగవారే కాని ఆడవారు కాదు. కాని ఆ పాపం ఆడవారిదేనని వారి మీదకు నెట్టి నిందించడం సమాజంలో సహజంగా మారిపోయింది. ఇలాంటి ూఝఱవత్ఱటఱష =ఘంశీఅం తెలుసుకున్న (ు) తెలుసుకోని వారి అజ్ఞానం పరాకాష్టకి చేరింది. ఇలాంటివి నా జీవింతోలనే కాదు ఎంతోమంది జీవితములో జరిగి ఉండవచ్చు.

చరాచర జీవరాశికి
భూమి ఆధారమయినట్లు
సకల సద్గుణాలకు, శీలం ఆధారం అని
బుద్దుడు అంటే
సృష్టి నిర్మాణానికి
సమాజ ప్రగతికి
సంస్కృతి సాంప్రదాయాలకు
స్త్రీ ఆధారం అని నేనంటాను.

సృష్టి నిర్మిస్తూ, సమాజ ప్రగతిని కాంక్షిస్తూ, సంస్కృతి సాంప్రదాయాలకు నిలయయినది స్త్రీ. ఒక దేశం ఔనత్యాన్ని చాటాలంటే ఆ దేశ సంస్కృతి సాంప్రదాయాలేనని ఎందరెందరో మహానుభావులు చెప్పడం మనం వినే ఉంటాము. వినడమే కాని ఆచరణ లేదు. అట్టి సంస్కృతి సాంప్రదాయాలకు మూలం మహిళ. మహిళ ఒక అక్కగా, తల్లిగా, అవ్వగా, వదినగా చూపగలిగే ప్రేమవాత్సల్యం వెలలేనిది.

అలాంటి జాలి, దయ, కరుణ, ప్రేమ వాత్సల్యం కల్గిన మహిళలను ఎందరెందరినో చూసాను. అలాంటి మహిళను ఆధునిక సమాజంలో మరోసారి ఇలా చూస్తాను అని నేను అనుకోలేదు.

నీ మొగుడే నా మొగుడు
నీ కొత్త మొగుడే నా పాత మొగుడు
నీకు నాకు ఒకె మొగుడు

అన్నట్లు ఉన్నది సీరియల్స్‌లో మహిళ స్థితి
ఇది కదా ఈనాటి మహిళ పరిస్థితి
ఇదే నా మన మహిళల సంస్కృతి.

మహిళకు ఉన్నది అపారమైన శక్తి
ఆదర్శవంతంగా ఉండుటకు ఇట్టివాటినుంచి కలగాలి విముక్తి
కాలాకాలానికి కరిగిపోనిది సూక్తి

విద్యకు అధిపతి
వాగ్దేవియే సరస్వతి
మహిళనే జగతికి శరణాగతి.

ఎంతో మంది సీరియల్స్‌లో నాశనం అయిపోతున్న తెలుగభాష బ్రతుకుతుంది అని చెప్పుకు రావడం జరిగింది. భాషకేమోగాని సంస్కృతి ఆధారమయిన మహిళలను ఇలా చూపించడం వలన అది సమాజం మీద అధిక ప్రభావం చూపడం వలన, సమాజం వినాశనానికి దారితీస్తుంది. ఏ చోట చూసినా ఇవే కదా! కాలం వృధాచేస్తూ, అసభ్య ప్రవర్తనతో కూడినవి మనకు అవసరమా? లేదా? అనేది మీకే తెలియాలి.

"యత్రనార్యేస్తు పూజ్యంతే రమంతే తత్రదేవత"

ఒకప్పటి సనాతన ధర్మం ఎక్కడ స్త్రీని పూజింపబడుతుందో అక్కడ దేవతలు నివాసం ఉంటారు అని చెప్పడం జరిగింది. కాని అలాంటి మహిళ ఈ విధంగా చిక్కుకున్నట్లు అనిపించింది.

"యత్ర నార్యేస్తు అర్థనగ్న ప్రదర్శితే జనం తతవీక్షితే"

ఆధునిక సమాజం ఎక్కడ స్త్రీలు సగం ధరించిన బట్టలు వేసుకొని ప్రదర్శనలు జరుగుతాయో అక్కడ జనం వీక్షించడం సాధారణంగా మారిపోయింది. ఇలాంటివి ప్రోత్సహించడం వలనే సమాజంలో ఏదో ఆకారం లేని భూతం బయలుదేరి ఎంతో మంది బలితీసుకోవడం మానవత్వం లేని ఈనాటి మానవ స్వభావాన్ని

SP Publications
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1,
2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

తెలియపరుస్తుంది “ర్యాగింగ్”. ఇలాంటి సందర్భంలో ప్రాయం (వయస్సు) కూడా చూడకుండా “కామా తురాణం నభయం నలజ్జ” అనే మాటకు అనుగుణంగా ప్రవర్తించడం సభభమేనా!

కనగాయ గఱచి చూచిన
మసలకతగు యెగురుగాక మధురంబుగునా?
పసగలుగు యువతులుండగ
బసి బాలలబొందువాడు పశువురా సుమతీ!

ఆడవారి విషయంలో వయస్సు తారతమ్యమును ఎంచకుండా ప్రవర్తించే మగవారిని ఈ క్రింది విధముగా పోల్చుచున్నారు. పక్వమునకు వచ్చిన పండ్లు ఉండగా పక్వముకురాని పండ్లను కొఱకి చూచిన అవి తియ్యగా ఉంటాయా? అలాగే వయస్సుకు వచ్చిన ఆడవారు ఉండగా, పసిబాలికలను అనుభవించువాడు పశువుతో సమానం. ఇదే విషయంను తత్త్వవేత్త అయిన పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారు “వెంపల్లి చెట్లకు నిచ్చెనలు వేసేవారు పుడతారు” అని చెప్పడం ఇదేనేమో ఈనాటి కాలం యొక్క విరుద్ధ ధర్మం.

“సత్యంవద ధర్మంచర
ధర్మోరక్షితి రక్షిత:
సత్యమేవజయతే”! అన్న శ్లోకసారము ఆచరణకు నోచుకోనివిగా ఈ సమాజంలో కనిపిస్తున్నాయి.ఏదో చేయాలి అని అనుకున్న వారికి ఏమి చెయ్యలేకున్నాను అనే బాధ తప్ప ఏమి మిగలలేదు. చివరికి ఓ మహిళ నవమాసాలు మోసి పెంచి ప్రయోజకుడిని చేసిన కూడా అట్టి మహిళలను బాధపెట్టి, అనాథ వృద్ధాశ్రమాలు చేర్చే పరిస్థితి చూసాను. మనం చిన్నతనంలో ఉన్నప్పుడు చందమామను చూపిస్తూ.........!

చందమామ రావే! జాబిల్లి రావే! అంటూ...
పాలుంబువ్వయుబెట్టెదన్, గుడువురా పానన్న, రాయన్న, లే

లే లెమన్న అరటి పండ్లు గొని తెచ్చిస్తానని తల్లి బాగా గారాబం చేసి పిల్లల కడుపునింపుతుంది. అది చివరకు ఇలా క్రింది విధంగా మారిపోయినది. (ఓ పెద్ద కుండలో నిండుగా ఉన్న నీరు మూడు చిన్న కుండలో పోయగా సమానంగా నిండాయి. అయితే తిరిగి చిన్న కుండలలో నీరు పెద్ద కుండలో పోయగా సగమే నిండినది). అలా గారాబం చేసిన తల్లిని నిర్లక్ష్యం చేస్తూ అసంతృప్తిపరిచినట్లు చెప్పబడినది ఈ కుండ కథ.

మానవ శరీరంలో ఏదైనా బలమైన గాయంతో నొప్పి పుడుతుంటే అమ్మా! అని అరుస్తామే, అమ్మా అనే పదంలో అమృతత్వం అందినంత ఆనందమేస్తుంది. ఇందుకేనేమో తల్లికి ప్రథమ పీఠం వేయాలన్నది.

కోయిలమ్మ గానమేమి
కాకి యొక్క కఠోరమేమి
కోతి చేసిన కర్మమేమి
మానవుడు చేసిన పుణ్యమేమి

పుణ్యంచేత సాధించిన మానవ జన్మ మానవత్వం చూపుతూ , మాదవత్వంతో వెలుగుతూ (కారణజన్ముడు) అని అనిపించుకోవాలే గాని, చరిత్ర హీనులు కాకూడదు అనేది నా ఆవేదన. అంతేకాని ఎవరిని కించపరచడం నా ఉద్దేశ్యం కాదు. ఎవరిదైనా మనస్సు నొచ్చుకొనేలా నా భావన ఉన్నట్లయితే మన్నించమని ప్రార్థన.

“సర్వేజన సుఖినోభవంతు”

❖❖❖

SP Publications
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1,
2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

# పి సత్యవతి కథలు – స్త్రీ సమస్యల చిత్రన

**డాక్టర్ ధిల్లీశ్వరరావు సనపల, తెలుగు అధ్యాపకులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషులు), శ్రీకాకుళం.**

**ఉపోద్ఘాతం :**

తెలుగు సాహిత్యంలో జాతీయోద్యమ, కాల్పానిక, అభ్యుదయ, విప్లవ కవిత్వోద్యమాలు తర్వాత అత్యంత ప్రభావం చూపిన ఉద్యమం అస్తిత్వవాద ఉద్యమం. ఈ అస్తిత్వవాద ఉద్యమాల్లో ప్రధానమైనది స్త్రీవాద కవిత్వోద్యమం. ఆధునిక సాహిత్య ప్రారంభం నుండి ప్రత్యక్షంగానూ పరోక్షంగానూ అనేకమంది కవులు, రచయితలు స్త్రీ సమస్యను ప్రస్తావిస్తున్నప్పటికీ ప్రత్యేకమైన ఉద్యమంగా 1985 నుంచి స్థిరపడి క్రమంగా అన్ని ప్రక్రియలకు విస్తరించిన ఉద్యమం స్త్రీవాద కవిత్వోద్యమం. ఎవరెన్ని నినాదాలు ఇస్తున్నా ఎవరెన్ని సూక్తులు వల్లిస్తున్నా సమాజంలో ఈనాటికీ ఆడవారి పరిస్థితి దయనీయంగానే ఉంది. గణనీయంగా మారలేదు. అయితే వీరేశలింగంగారి కాలంనాటి పరిస్థితి ఇవాళ ఉందని అనలేం. అనేక మార్పులు వచ్చాయి. వస్తున్నాయి కూడా. అయినప్పటికీ తల్లిగా, ఇల్లాలిగా, కుమార్తెగా, వధువుగా, కోడలిగా, ఉద్యోగిగా, సగటువ్యక్తిగా స్త్రీ ఎన్నో సమస్యల్ని ఎదుర్కొంటుంది. సమాజంలో సగభాగం కంటే ఎక్కువ ఉన్నది స్త్రీలే అయినప్పటికీ సామాజికంగా నేటికీ ఎక్కడో ఒకచోట వివక్షను ఎదుర్కోవాల్సి వస్తుంది. పెంపకం లోనూ వివాహాది విషయాల్లోనూ చివరకు వారసత్వాది విషయాల్లో కూడా నేటికీ సమాజంలో స్త్రీకి చిన్న చూపే ఎదురవుతుంది. ఆధునిక తెలుగు కథల్లో స్త్రీ సమస్యకు సంబంధించిన కథలు ఎన్నో వచ్చాయి. స్త్రీ మనస్సు స్త్రీకి అర్థమైనట్టు మగవాడికి అర్థం కాదు అనేది ఒక వాదన. అందువల్ల స్త్రీ సమస్యల మీద మగవాళ్ళు కథలురాసినా ఎక్కువ రాసింది రచయిత్రులే. స్త్రీ సమస్యను చిత్రించిన రచయిత్రుల్లో సత్యవతిగారు ఒకరు.

**కథలు నేపథ్యం :**

స్త్రీవాద ఉద్యమం ప్రపంచవ్యాప్తంగా సామాజిక, ఆర్థిక, రాజకీయ హక్కుల పోరాటంగా ప్రారంభమై క్రమేపి సాహిత్యంలో విశిష్టంగా ప్రతిధ్వనించింది. పితృస్వామ్య వ్యవస్థ స్త్రీ పతనానికి, అణచివేతకు కారణమైన భావజాలం లైంగిక దాడులు, జెండర్ వివక్ష, సాంఘికంగా సాంస్కృతికంగా జరుగుతున్న దాడులు, స్త్రీల శరీరాలకు, మనస్సుకు, వివాహ వ్యవస్థకు సంబంధించి, సంతానోత్పత్తి, పిల్లల పెంపకం, ఇంటి చాకిరీ, గృహహింస, మహిళా సాధికారతకు సంబంధించిన అంశాల నేపథ్యంలో సత్యవతి కథలు రూపుదిద్దుకున్నాయి. 1990 నుండి 2015 మధ్య కాలంలో వివిధ పత్రికల్లో అచ్చయిన సత్యవతి కథలు సమకాలీన స్త్రీ సంబంధమైన అనేక కోణాలను స్పృశించింది. "అరుణసంధ్య" కథలో ముప్పై ఏళ్ల సంసార జీవితంలో అనుమానాలు, అవమానాలు, ఛీత్కారాలు తప్ప తన భర్త నుండి ఏమీ పొందలేదు అరుంధతి."గాంధారి రాగం "కథలో పెళ్లికి ముందు అన్నింటిలోనూ చురుగ్గాను, మేటిగాను ఉండి పెళ్లయిన తర్వాత స్తబ్దతగా మారిపోయి, ఏమీ చేతకాని దానివలె భర్త ముందు మిగిలిపోయింది సరస్వతి. "తిమింగల స్వర్గం" కథలో అమెరికా సంబంధాలకు ఆశపడిన తలిదండ్రుల కారణంగా సౌందర్యాత్మక హింసకు గురైంది విశాల."పహరా"కథలో ప్రేమానురాగాల ముసుగుతో కూతుర్ని తన చెప్పు చేతుల్లో ఉంచడానికి ప్రయత్నించిన తండ్రి కారణంగా జనజీవనానికి దూరమై ఒంటరి జీవితానికి పరిమితమైంది సావిత్రి. "ఆవిడ"కథలో తన స్వార్థం కోసం లేటు వయసులో వివాహమాడిన

రామారావును ఏమక అతని అవసరాలన్నీ తీర్చడానికి రామారావును పెళ్ళాడి అవమానాలు పొందింది శేషు. ఈ నేపథ్యంతో నేటి సమాజంలో స్త్రీ పరిస్థితి, ఎదురౌతున్న, ఎదుర్కొంటున్న సమస్యలను కళ్ళకు కడుతూ సత్యవతి కథలు రాయబడ్డాయి.

**కథలు విశ్లేషణ :**

దాంపత్య జీవితంలోకి అనుమానం అనే నిప్పురవ్వ ప్రవేశిస్తే సుఖశాంతులతో జీవించవలసిన ఆ జంట అసూయా ద్వేషాలతో మాడిపోవాల్సిందే. ఇది నేటి నవ నాగరిక ప్రపంచంలో సర్వే సర్వత్ర కనిపిస్తున్న పరిస్థితి. ఈ నేపథ్యంతో సాగే కథ అరుణసంధ్య. 30 ఏళ్లు సూర్యనారాయణతో కాపురం చేసిన అరుంధతి చివరకు ఆత్మహత్యకు పాల్పడిన పరిస్థితి ఏర్పడుతుంది. దీనికి కారణం సూర్యనారాయణకి తన భార్యపైన గల అనుమానం. “28 ఏళ్ల నాడు పక్కింట్లో చదువుకునే విద్యార్థి మంచినీళ్లు అడిగితే ఇచ్చినప్పుడు సూర్యనారాయణ తనకీ ఆ విద్యార్థికీ మధ్య అక్రమ సంబంధం ఉందని అర్థం లేకుండా మాట్లాడి తనని చంప దెబ్బ కొట్టాడు” (అరుణసంధ్య కథ- పుట 244). అది మొదలు ఎన్నో రకాల ఇబ్బందులు పడుతున్నా బంధాలకు లోబడి భర్తతో అనేక సందర్భాల్లో అనరాని మాటలు పడి కూడా అరుంధతి ఆ బాధనీ అవమానాన్నీ 30 ఏళ్లపాటు దిగమింగుకుంటూ తన సంసార జీవితాన్ని చక్కదిద్దుకుంటూ వచ్చిన వైనం ఈ కథలో దర్శనమిస్తుంది. తాను పొందిన బాధను తన బిడ్డలకు కూడా చెప్పలేక తన బిడ్డల దగ్గర “ఆవిడ ఎప్పుడూ అంతే” అని అనిపించుకుంటూ “అవమానాలు, చీత్కారాలతో సాగిన దాంపత్య జీవితాన్ని తలుచుకుని తలుచుకుని మురిసిపోవడానికి సాగించాలా ఈ బ్రతుకు! అతను మంచి తండ్రే కావచ్చు. మంచి భర్త కాదని ఎరగరా వీళ్లు” (పుట-246) అని అనుకుంటూ తనలో తాను కుమిలిపోతున్న అరుంధతి సగటు కుటుంబ స్త్రీకి ప్రత్యక్ష సాక్ష్యంగా అగుపిస్తుంది. తన జీవితాంతం తన బ్రతుకు మీద నిర్ణయం ఎవరో తీసుకుంటూనే సాగింది అరుంధతి. తనకు తాను తన బ్రతుకు మీద నిర్ణయం తీసుకునే పరిస్థితి రానందుకు దాన్ని తలుచుకుంటూ తనలో తాను ఇలా అనుకుంటుంది. “ తను ఏం చదవాలో నాన్న నిర్ణయించారు. ఏ బట్టలు వేసుకోవాలో, ఎలా మాట్లాడాలో ఎవరిని పెళ్ళాడాలో అన్ని సమాజము, నాన్న నిర్ణయించారు. ఏం వండాలో, ఏం తినాలో, ఎప్పుడు నవ్వాలో, ఎందుకు నవ్వకూడదో, ఎలా బ్రతకాలో, సూర్యనారాయణ నిర్ణయించాడు. ఎక్కడ ఉండాలో, ఎందుకు ఉండాలో, ఏది ధర్మమో ఇప్పుడు పిల్లలు నిర్ణయిస్తున్నారు.” (అరుణసంధ్య కథ పుట- 246)అని అరుంధతి పలికిన మాటలు రజియా బేగం రాసిన “బాల్యంలో చిన్న పిల్లవి నీకేం తెలుసు కూర్చో అన్నారు, యవ్వనంలో ఉడుకు రక్తం మంచీ చెడూ తెలియదు కూర్చో అన్నారు, వృద్ధాప్యంలో ముసలిదానివి ఇంకేం చేస్తావు కూర్చో అన్నారు.” (తెలుగులో కవిత్వోద్యమాలు పుట -192) అనే కవితను గుర్తుకు తెస్తుంది. భర్త మరిగే కాఫీ నెత్తి మీద పోసినా, తినే అన్నం మొహానికి పులిమినా, పుట్టింటికి వెళ్లి పది రోజులుండి వస్తే పగిలిపోయిన గాజులు, ఎండిన పూలు, ఖాళీ కండోమ్ ప్యాకెట్లు ఊడ్చేసుకుని పరుపులు ఎండేసుకుని గుట్టు చప్పుడు కాకుండా మళ్లీ సుఖంగా కాపురం చేసుకునే పరిస్థితి అరుంధతికి ఎదురయ్యే నిత్య కృత్యం. ఎన్ని అగచాట్లు, అవమానాలు ఎదురవుతున్నా సంసారం, కుటుంబం, వివాహం, భర్త, పిల్లలు అనే సంకెళ్ల మధ్య బిక్కుబిక్కుమని బ్రతుకుతున్న సగటు స్త్రీ పరిస్థితిని అరుంధతి పాత్ర ద్వారా తెలియజేశారు రచయిత్రి. మనుషుల మధ్య బంధాలు సంకెళ్లుతో కాక ప్రేమ, ఆప్యాయత, అనురాగాల మధ్య భార్యాభర్తల జీవనం సాగాలి. భార్యని బంధీగా కాకుండా తనని సగభాగంగా చూడాలని రచయిత్రి కోరుకుంటారు. “ ప్రేమ సంబంధాలుంటే బ్రతకాలి - అధికార సంబంధాలు, ధర్మాలతో తనకేం పని! తనకొక్క దానికేనా? ధర్మాలు!” (పుట 246 ) అని అరుంధతి పలికిన మాటలు వివాహ బంధం కుటుంబ

సంబంధాలు ఎలా ఉండాలో చెప్పకనే చెబుతుంది. నాగరికతతో పాటు అవగాహన చేసుకునే శక్తి విశాలంగా భావించే మనస్సు లేకపోవడం వలన వస్తున్న ఇబ్బంది గూర్చి ఈ కథ ద్వారా తెలియజేశారు.

భార్య తన కంటే విద్యావంతురాలు అయినా తనకంటే ఉన్నతమైన స్థితిలో ఉన్నా పురుషుడు పెద్ద మనస్సు చేసుకోలేకపోవడం, అహంకారంతో దురాభిమానంతో ఆమెను కించపరిచే పరిస్థితి నేటికీ దర్శనమిస్తున్న సంగతే. ఇదే ఇతివృత్తంతో వచ్చిన కథ గాంధారి రాగం. భర్తతో హనీమూన్ కి మహాబలిపురం వెళ్లిన సరస్వతి యునైటెడ్ స్టేట్స్ కి చెందిన వయోలెట్ అనే అమెరికా అమ్మాయితో మాట్లాడే సందర్భంలో సరస్వతి భర్త సుబ్బారావు ప్రవర్తించిన ప్రవర్తన పురుషాధిక్యతకు, అసహనానికి ప్రత్యక్ష సాక్ష్యంగా అగుపిస్తాయి. వయోలెట్ తో సరస్వతి ఇంగ్లీషులో మాట్లాడిన సందర్భంలో " నీక్కూడా ఈ ఫారెన్ వాళ్ళ పిచ్చి వుందన్నమాట – పల్లెటూరి వాళ్ళలాగా – లేకపోతే నీకే గొప్ప ఇంగ్లీష్ వచ్చనే ప్రదర్శనా లేకపోతే ఏమిటి ఆ పిల్ల వెంట పడడం నువ్వు? అన్నాడు సుబ్బారావు". మ్యాథమెటిక్స్ మెయిన్స్ లో సరస్వతి కాలేజీ ఫస్ట్. యూనివర్సిటీలో ఫోర్త్ ర్యాంక్ పొందింది. అలాంటి సరస్వతి పెళ్లయిన తర్వాత చాకల పద్దులకి మాత్రమే తన లెక్కల్ని సరిపెట్టుకోవాల్సి వచ్చింది. పెళ్లయిన తర్వాత సరస్వతిని ఇంటికే పరిమితం చేసిన సుబ్బారావును గూర్చి స్వగతిస్తూ "సుబ్బారావు మంచివాడే తన లెక్కల్ని చాకలిపద్దులకీ పాల లెక్కలకీ పరిమితం చేసినవాడు." అని అనడంలో వ్యంగ్యత చెప్పకనే తెలుస్తోంది. ఇల్లు చూసుకోవడం, పిల్లలను పెంచడమే స్త్రీకి ప్రధాన కర్తవ్యమని హితబోధ చేసే సమాజంలో స్త్రీ సామర్థ్యానికి, తెలివితేటలకి స్థానం ఎక్కడుంటుంది?. పని మనుషులు వేధించినప్పుడల్లా సుబ్బారావు సరస్వతి కోసం పనిముట్లను కొని ఇచ్చేవాడు ఆ పనిముట్లతో సరస్వతి పనులు చేసుకునేది. వంటింటికే పరిమితం అయిపోయిన ఆమె తనకు తాను ఇలా అనుకుంటుంది " ఇంటెడు పనిముట్లు కొనిపెట్టాడు. ఈ పనిముట్ల మధ్య షడ్రుచుల పాకశాల మధ్య గుడుగుడు గుంచం గుండె రాగం ఆడిస్తున్నవాడు" అని సరస్వతి పలికించిన మాటలు "మా అమ్మ మా అమ్మమ్మ ఇంట్లో అమ్మలంతా ఇక్కడ స్త్రీ లయ్యారట....భయం భయంగా, నిశ్శబ్దంగా, నిరాశగా మా అమ్మొక ప్రేతంలా తేలుతూ ఉంటుంది. ఇక్కడ అసలు మా అమ్మే నడుస్తున్న వంట గదిలా ఉంటుంది..." అని పలికిన వంటిల్లు కవితలోనివిమల(తెలుగులో కవిత్వోద్యమాలు పుట 197) మాటలను గుర్తుకు తెస్తాయి. ఏ కారణం చేతనైతేనేం ఆడపిల్లల చదువులు అర్థాంతరంగా ఆగిపోతున్నాయి. చదివి ఉద్యోగాలు చేయాలా! ఊళ్లు ఏలాలా! ఇంకా ఎక్కువ చదివిస్తే ఇంకా పైన చదివిన వాడిని తేలేమనో, ఒకవేళ చదివిస్తే ఆ తర్వాత ఉద్యోగం చేస్తే ఆ లాభం అంతా అత్త వారికి కానీ మనకేమిటి అని ఆలోచనలో ఆడపిల్లల చదువులు ఆపేస్తున్నారు తల్లిదండ్రులు. ఈ పరిస్థితి సరస్వతికి ఎదురయింది. సరస్వతి తండ్రి మాట్లాడుతూ "బాగానే ఉంది సంబడం! ఈ చదువు చాల్లే – ఇంకా చదివితే నీకన్నా పై చదువులు వాడిని తేవాలి. దాంతో ఇంకా వయస్సు పెరుగుతుంది. కట్నం పెరుగుతుంది. నా వల్ల కాదమ్మా సరస్వతి అనేసాడు నాన్న." నేటికీ అమ్మాయిలకు ఈ మాటలు చిరపరిచితమే. సమాజంలో స్త్రీ పరిస్థితి ఇప్పటికీ సోచనయంగానే ఉంది. తన అలవాట్లు, ఆలోచనలు అన్నింటికీ నిబంధనలు ఎదురవుతూనే ఉంటాయి. పెళ్లయిన తర్వాత ఆడపిల్ల జీవితం పూర్తిగా భర్త మరియు అత్తవారి అధీనంలోకి వెళ్లిపోతుంది. భార్య ఎవరితో మాట్లాడాలో మాట్లాడకూడదో, ఏం మాట్లాడాలో, ఏం ధరించాలో, ఎలా ఉండాలో కూడా భర్త నిర్ణయించే సామాజిక స్థితి నేటికీ మన సమాజంలో ఉందనడంలో అతిశయోక్తి లేదు. అదే విషయాన్ని తెలియజేస్తూ "ఈ డ్రెస్సులు వేసుకోవడం ఇక మానేయాలి నువ్వు. పెళ్లయినాక మా చెల్లెళ్ళు మానేశారు. మా అమ్మా నాన్న ఒప్పుకోరు – నాక్కూడా నచ్చవు" అన్నాడు సుబ్బారావు.

సౌందర్యాత్మక హింసకు గురి ఔతున్న స్త్రీలు అడుగడుగునా నేటి సమాజంలో అగుపిస్తూనే ఉన్నారు. ఇది భిన్న పరిస్థితుల్లో విభిన్న కోణాల్లో దర్శనమిస్తుంది. ఈ హింస కొన్ని సందర్భాల్లో ఆర్థికపరమైనది కాగా, మరోచోట వ్యక్తిగౌరవానికి సంబంధించిందిగా ఉంది. ఇదే విషయాన్ని సత్యవతిగారు తిమింగల స్వర్గం అనే కథలో తెలియజేశారు. ప్రపంచీకరణ పోకడలను తిమింగలంతో పోలుస్తూ విదేశీ సంబంధాలకు ఎగబడి తల్లిదండ్రులే తమ కుమార్తెల పట్ల ప్రవర్తిస్తున్న తీరును ఈ కథలో తెలియజేసే ప్రయత్నం చేశారు. అమెరికా సంబంధం కోసం తన కుమార్తెను అందంగా తయారు చేయడానికి అనేక ప్రయత్నాలు చేస్తారు విశాల తలిదండ్రులు. "ముక్కుకు ప్లాస్టిక్ సర్జరీ చేయించి, రవ్వల పుడక పెట్టారు. మొహానికి రకరకాల పళ్ళ రసాలతో వివిధ రసాయనాలతో వేలకు వేలు ఫేషియల్స్ వేయించారు. బాస్ తో ఎలా మసులుకోవాలో మొగుడుతో ఎలా సర్దుకుపోవాలో వంటిల్లు ఎలా సర్దుకోవాలో పడగ్గది ఎలా అలంకరించుకోవాలో ఒకటేమిటి ఎడాపెడా శిక్షణ ఇచ్చేస్తున్నారు".(తిమింగల స్వర్గం కథ – పుట330 ) అనే మాటలు విమల"సౌందర్యాత్మక హింస" కవితలోని "మనమంటే 34, 24, 35 కొలతలమైన చోట మొటిమలు మొలవడం, జుట్టురాలడం నడుం సన్నగా లేకపోవడమే మన నిరంతరాందోళనలైన చోట" అనే మాటలను గుర్తుచేస్తాయి.

స్త్రీకి ఆర్థిక స్వాతంత్రం అవసరం అని తెలియచేసే కథ ఒక వసుంధర. ఆర్థిక స్వాతంత్రం లేకపోతే సమాజంలో స్త్రీకి భద్రత కొరవడుతుంది. ఈ సత్యాన్ని ఒక వసుంధర కథలో చక్కగా తెలియజేశారు రచయిత్రి. ఇద్దరు బిడ్డలకు జన్మనిచ్చి, వారిని పెంచి పెద్ద చేసి వివాహాలు జరిపించిన వసుంధర తన జీవితకాలం మొత్తం తన భర్త రామారావు సంపాదించే అరాకొరా జీతంతో కుటుంబాన్ని నెట్టుకొని వచ్చినప్పటికీ తన భర్త తనని ఎందుకు పనికిరానిదానివంటూ తన వలన వృధా ఖర్చు తప్ప ఏ ఉపయోజనమూ లేదని పలికిన సందర్భంలో తన స్నేహితురాలి కుమార్తె ఇంట్లో పనిమనిషిగా అమెరికాకు వెళ్లింది వసుంధర. ఆర్థిక స్వాతంత్రం లేకపోతే స్త్రీకి విలువలేదని తెలియజేసే కథ ఇది. ఒకరోజు సాయంత్రం రామారావు వసుంధర గట్టిగా వాదించుకుంటారు. ఆ సందర్భాన్ని గూర్చి లలితకు వసుంధర అమెరికా నుండి ఉత్తరం రాస్తూ ఆ రోజు రామారావు పలికిన మాటలను పేర్కొంటూ "ఆయన సమస్త బాధలకీ, కష్టాలకీ, తల మీద ఆచ్ఛాదన లేకపోవడానికీ, చేతిలో డబ్బు లేకపోవడానికీ కారణం నేనేనట. నేను ఒక్క రూపాయి సంపాదించకపోగా ఆయన సంపాదనంతా ఖర్చు చేశానట"(ఒక వసుంధర పుట–202) అంటుంది. 40 ఏళ్ళు భర్తతో కాపురం చేసి, పిల్లల్ని పెద్ద చేసి, కాపురాన్ని చక్కదిద్ది, తన భర్త అవసరాలన్నీ తీర్చినప్పటికీ వసుంధర ఎందుకు కొరగాని దానివలె లెక్కింపబడింది. "నా జన్మలో నాదంటూ ఒక్క రూపాయి సంపాదించి ఎరుగను 40 ఏళ్ల కష్టానికి రూపాయి విలువ లేదు"( పుట202) అనే మాటలు ఆర్థిక స్వాతంత్రం లేని స్త్రీ పరిస్థితిని ఎత్తి చూపుతుంది. "నేను కూడా వచ్చేటప్పుడు కొన్ని వేల డాలర్లతో వస్తానంటే నేనెంత ఆనందించానో నీకు తెలియదు. డబ్బు సంపాదించడంలో ఎంత శక్తి ఉందో నాకు అర్థం అయింది"( పుట–202) అని వసుంధర లెటర్లో పేర్కొన్న మాటలు స్త్రీ ఆర్థిక పరిపుష్టి కలిగి ఉండడం ఎంత అవసరమో నొక్కి ఒక్కానిస్తుంది.

స్త్రీ పురుషులు ఇద్దరూ ఒకపనిలో బాధ్యులైనప్పటికీ సమాజం పురుషుడు కంటే స్త్రీనే ఎక్కువగా నిందిస్తుందని, అవమానాలకు గురి చేస్తుంది. పురుషుడు తనకవసరం కోసం చేసిన పనిలో కూడా స్త్రీనే బాధ్యురాలను చేసి సమాజం ఎలా ఆమెను ఆడిపోసుకుంటుందో తెలియజేసే కథ ఆవిడ. భార్య పోయిన రామారావు ఉద్యోగం నుండి రిటైర్ అయిన తర్వాత తన బిడ్డల దగ్గర కొంతకాలం ఉండి తాను వాళ్ళవద్ద యిమడలేక సొంత ఊరిలో తాను కట్టుకున్న ఇంటిలో ఉండాలని నిర్ణయించుకుని తన అవసరం కోసం ఆడ

తోడు కావాలని 45 సంవత్సరాల ఆవిడను పెళ్లి చేసుకుంటాడు. ఆవిడ పేరు శేషు. తల్లి, తండ్రి పోయిన శేషు మేనమామ ఇంట్లో పనిమనిషి వలే బ్రతుకు వెళ్లదీస్తుంది. తనకు 45 ఏళ్లు వచ్చినా ఆడతనం తెలియకుండా స్త్రీ సహజమైన కోర్కెలను సైతం తనలో లేకుండా బ్రతికింది. పెళ్లి ఒక జీవనభద్రతని మామయ్య పలికిన మాటలకు ఆమెను రామారావుతో వివాహం అయ్యేటట్టు చేశాయి. తనకు శరీరం ఉందని, అది కొంత సుఖాన్ని కోరుతుందని ఎప్పుడో మర్చిపోయిన శేషు మామయ్య ఇంటికన్నా భిన్నమైనది ఆశించే అవకాశం లేని పెళ్లి అది. శేషుని పెళ్లి చేసుకున్న కొద్ది కాలానికి రామారావు మరణించడంతో ఆవిడ రామారావును వలలో వేసుకుని పెళ్లి చేసుకుని ఇల్లుని రాయించుకుందని ఆమెనందరూ నానా మాటలంటారు. రామారావు కూతురు రోష్ని కూడా ఆవిడని ద్వేషిస్తుంది. ఆవిడని ఉద్ధరించడానికి ఆమెను ఆయన పెళ్లి చేసుకున్నాడు అని అందరూ అనుకున్నారు. కానీ తనను తాను ఉద్ధరించుకోవడం కోసం రామారావు ఆవిడని వివాహమాడాడు అనే సంగతి రోషినితో ఆవిడ(శేషు) పలికిన మాటల ద్వారా తెలియ వస్తుంది. "అమ్మాయి ఇంట్లోనూ ఊపిరాడలేదు, అబ్బాయి ఇంట్లోనూ ఊపిరాడలేదు. పోనీ అని దేశం చుట్టి వచ్చేసరికి ఇల్లు బూజులు పట్టిపోయి బావురు మంటుంది. అక్కడక్కడ రిపేర్లొచ్చాయి. మొక్కలన్ని చచ్చిపోయాయి. భాగ్యం, పిల్లలతో పాటు ఈ ఇల్లు కూడా తన జీవితంలో ఒక భాగం. భాగ్యాన్ని తిరిగి తెచ్చుకోలేడు, పిల్లల బ్రతుకులు పిల్లలవి. ఇల్లు వదలలేడు. ఈ ఊరు, ఈ కాలనీ, ఈ ఇల్లు ఇక్కడ తను అలవాటు పడ్డ జీవితం వదల్లేడు. ఒంటరిగా ఉండలేడు. మానవ స్పర్శ కావాలి." అని శేషు పలికిన మాటల్లో ఆవిడ రామారావు కోసం చేసిన త్యాగమేమిటో తెలియవస్తుంది.

ఆడది మగాడు చెప్పిందల్లా వింటూ ఏమి ప్రశ్నించకుండా, స్వతంత్రంగా ఆలోచించకుండా ఉన్నంతకాలం మంచిదానివలే పరిగణింపబడుతుంది. అలా కాకుండా తాను స్వతంత్రంగా ఆలోచించి, స్వతంత్ర నిర్ణయాలు తీసుకోవడం మొదలు పెట్టిన సందర్భంలో పొగరుబోతుగా, చెడిపోయినదానిగా అగుపిస్తుందని తెలిపే కథ పహారా. "స్త్రీ సహజమైన కోరికలు లేకుండా సన్యాసుల బ్రతికేసే సావిత్రిని మెచ్చుకోకుండా ఎలా ఉండటం అది సూర్యనారాయణ కూతురు కాదు పెద్ద కొడుకు" అనే మాటలు సామాజిక పరిస్థితిని తెలియజేస్తున్నాయి. సూర్యనారాయణ తన కొడుకు సుందరాన్ని శుభద్ర దగ్గర చార నవ్వకుండా వాడు చదువు సందులో తానే చూసుకుని సుభద్రను విలువలేని మనిషిగా చిత్రించిన తీరును క్రింది మాటలు రుజువు చేస్తాయి "వండి పెట్టడం తప్ప పెళ్లి చేసే పనులు ఏమీ ఉండవని తక్కినవన్నీ తండ్రి డబ్బుతోనే జరుగుతాయని తల్లి కన్న తండ్రి చెప్పాడు". పురుషాధిక్యత పురుషస్వామ్యం సమాజాన్నీ, కుటుంబాల్నీ ఎంత బలంగా శాసిస్తున్నాయో కథలో సీతాపతి మాటలు ఋజువు చేస్తాయి. మగవాడి పక్కన ఆడది వీధిలో నడవడాన్ని కూడా తప్పుపట్టే స్థితిని గూర్చి తెలియజేస్తూ సీతాపతి పలికిన మాటలు స్త్రీ వాస్తవిక స్థితికి అద్దం పడతాయి. "ఇద్దరు మగవాళ్ళ మధ్య తను ఒక మగవాళ్ళ నడిచిపోతుంది నీ కోడలు అని వ్యాఖ్యానించాడు సీతాపతి సూర్యనారాయణ సిగ్గుతో చితకపోయాడు." తన కొడుకు సుందరంతోపాటు తన కోడలు కరుణ స్నేహితుడైన నరేంతో కరుణ నడిచిపోవడమే సిగ్గుగా తలచిన సూర్యనారాయణలు, నడవడాన్ని కూడా తప్పు పట్టిన సీతాపతిలు గల సమాజంలో సగటు స్త్రీ మనుగడే పెద్ద సమస్యగా మారిన వైనం.

**ముగింపు :**

పురుషాధిక్య సమాజంలో స్త్రీ ప్రతినిత్యమూ అనేక సమస్యలను, సవాళ్లను ఎదుర్కోవలసి వస్తుంది. అవహేళనలు, అవమానాలు, అసమానతలు, ఆర్థిక పరిపుష్టి లోపం, గృహహింస, జెండర్ వివక్ష మొదలైన అనేక విషయాలను ఎత్తిచూపుతూ వాటిని అధిగమించే ఆలోచనను కల్పిస్తూ, స్త్రీ సమాజంలో సగం అనే

భావనను తెలియజేస్తూ, తనకి స్వతంత్రంగా ఆలోచించే శక్తితో పాటు సమస్యను సమర్థవంతంగా ఎదుర్కొనే చాతుర్యం ఉందని సత్యవతి కథలు తెలియజేస్తాయి. దాంపత్య జీవితంలో స్త్రీ పురుషులిద్దరిదీ ప్రధాన బాధ్యతే. పురుషుని కంటే స్త్రీ కుటుంబపరమైన విషయాల్లో ముందు వరుసలో నిలుస్తుంది. కుటుంబ పరంగా ఎన్నో త్యాగాలకు స్త్రీ కేంద్ర బిందువు ఔతున్నప్పటికీ స్త్రీ శ్రమను పరిగణించని  సమాజ పరిస్థితిని సత్యవతి కథలు ప్రశ్నిస్తాయి. కుటుంబ అభివృద్ధిలో పురుషుడితోపాటు స్త్రీది కూడా ప్రధాన భూమిక. ఐనప్పటికీ చాలా సందర్భాల్లో స్త్రీ శ్రమని  ప్రేమ, ఆప్యాయత, అనురాగం, వాత్సల్యంతో కొలవడానికి బదులుగా డబ్బుతో తూకం వేయడం కారణంగా స్త్రీ ఆర్థిక అసమానతకు గురౌతున్న విషయం సత్యవతి కథలు గుర్తుచేస్తాయి. ఉద్యోగం ఈరోజుల్లో స్త్రీకి తప్పనిసరి అనిపిస్తుంది. ఆర్థిక స్వాతంత్రం లేకపోతే సమాజంలో స్త్రీకి భద్రత కొరబడుతుందనే సందేశాన్నిస్తాయి. ప్రపంచీకరణ నేపథ్యంలో ప్రపంచం కుగ్రామంగా మారిన తరుణంలో కొత్త సవాళ్లు స్త్రీని ఉక్కిరిబిక్కిరి చేయడంతో పాటు వారి స్థితిని మరింత గందరగోళం చేస్తూ గోడదెబ్బ చెంపదెబ్బ అన్నట్లు తయారైన వైనం, సందర్భాలు ఏర్పడ్డాయనే విషయాన్ని ఈ కథల్లో తెలియజేశారు. 30 ఏళ్లు కాపురం చేసిన భర్తకు భార్య తోడు నీడగా  ఉన్నప్పటికీ తనని నీడగానే తప్ప తోడుగా చూడని స్థితిని ఈ కథల్లో ప్రశ్నించారు. వివాహానికి అమ్మాయి అభిప్రాయంతో, ఇష్టా ఇష్టాలతో పని లేకుండా పోవడం, పెళ్లికి ఆర్థిక, సామాజిక, రాజకీయ పరిస్థితులు  ప్రతిబంధకాలవుతున్న తీరు కథల్లో తెలియజేశారు. స్త్రీని కుటుంబంతో పాటు సమాజం కూడా చిన్నచూపు చూసే స్థితి,  స్త్రీలను స్త్రీలే గౌరవించలేని పరిస్థితి, స్త్రీల పట్ల గల సాంస్కృతిక పెత్తందారీతనం, సౌందర్యాత్మక హింస మొదలైన సమస్యలను గూర్చి సత్యవతి తన కథల్లో తెలియజేశారు.

**ఆధార గ్రంథాలు** :

1. సత్యవతి.పి, సత్యవతి కథలు, (2016), విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్: విజయవాడ.
2. ఓల్గా (2015). రాజకీయ కథలు, స్వేచ్ఛ ప్రచురణలు: హైదరాబాద్.
3. చంద్రశేఖరరెడ్డి. రాచపాళెం, (2015). మన నవలలు మన కథానికలు, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్: విజయవాడ.
4. డాక్టర్. ద్వా.నా. శాస్త్రి, (ముద్రణ 2014). తెలుగు సాహిత్య చరిత్ర, ప్రగతి పబ్లికేషన్, ఎల్.బి.నగర్: హైదరాబాద్.
5. దక్షిణామూర్తి. పోరంకి,(1988). కథానిక స్వరూపస్వభావాలు, శ్రీ బి నాగేందర్, శివాజీ ప్రెస్: సికింద్రాబాద్.
6. నాగయ్య.జి, (2009)తెలుగు సాహిత్య సమీక్ష రెండవ సంపుటము, సి.యన్. ప్రింటర్స్ ప్రకారం రోడ్డు: తిరుపతి.
7. సత్యనారాయణ.పోలప్రగడ, (1999). తెలుగు కథానిక, తెలుగు అకాడమీ ప్రచురణ: హైదరాబాద్.
8. డా. జొ.వెం. సత్యవాణి, (2012)తెలుగులో ప్రక్రియా వైవిధ్యం, నాలుగవ ప్రపంచ తెలుగు మహాసభల ప్రచురణ, తెలుగు అకాడమీ: హైదరాబాద్.
9. తెలుగులో కవిత్వోద్యమాలు, (2015). తెలుగు అకాడమీ ప్రచురణ: హైదరాబాద్.

❖❖❖

**SP Publications**
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1,
2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

# సత్యవతి కథలు - స్త్రీవాదం

**డాక్టర్ నల్లపనేని విజయలక్ష్మి,** తెలుగు ఆధ్యాపకురాలు, యార్లగడ్డ అన్నపూర్ణాంబ ప్రభుత్వ మహిళా కళాశాల, చీరాల

ఆధునిక తెలుగు కథ, నవలా సాహిత్యాన్ని పరిపుష్టం చేయటంలో తనవంతు పాత్రను పోషించిన విదుషీమణులలో తొలిపంక్తిలో ఎన్నదగినవారు పి. సత్యవతి. ఆమెది నిర్దిష్టగమ్యంతో కూడిన సాహితీ ప్రయాణం. తొలి కథాసంపుటి 'మంత్రనీడ' తో మొదలై నాల్గవ కథాసంపుటి 'మెలకువ' వరకు సాగిన ప్రయాణంలో పితృస్వామ్య సమాజ గమనాన్ని నిశితంగా పరిశీలించి, ఆ సమాజంలోని స్త్రీల జీవితాలను భిన్నకోణాల నుంచి ప్రదర్శించారు. సమాజ ఆమోదం పొందే పాత్రలను పోషించి, మెప్పును పొందటం కోసం తమ అస్తిత్వాలను కోల్పోయి, వేదనాభరితమైన జీవితాలను గడుపుతున్న మహిళల గురించి పాఠకులను ఆలోచింపజేశారు. అదృశ్య శృంఖలాలను తెంచుకొని సంపూర్ణ మానవిగా ఎదగవలసిన అవసరాన్ని మహిళలకు గుర్తుచేశారు.

1940లో గుంటూరు జిల్లా కొలకలూరులో జన్మించిన సత్యవతి ఆంగ్లసాహిత్యంలో పట్టభద్రులు. విజయవాడ ఎస్.ఎ.ఎస్ కళాశాలలో ఆంగ్ల అధ్యాపకురాలిగా పనిచేసి పదవీ విరమణ చేశారు. తెలుగు, ఆంగ్ల సాహిత్యాలను అధ్యయనం చేసిన సత్యవతి ప్రధానంగా కథా ప్రక్రియలో కృషి చేశారు. 'మంత్రనీడ', 'ఇల్లలకగానే...', 'మంత్రనగరి', 'మెలకువ' కథాసంపుటులను వెలువరించారు. 'పదుచుదనం రైలుబండి', 'గొడుగు', 'ఆ తప్పు నీది కాదు' అనే మూడు నవలలతో పాటు 'రాగం భూపాలం' అనే వ్యాస సంకలనాన్ని కూడా వెలువరించారు. 'ఇస్మత్ చుగ్తాయ్', 'ఒక హిజ్రా ఆత్మకథ' వంటి అనేక అనువాదాలు చేశారు. ఈ సాహితీ ప్రయాణం ఆమెకు ఎన్నో పురస్కారాలను అందించింది. 1997లో చాసో స్ఫూర్తి పురస్కారం అందుకోవటంతో ప్రారంభమైన పురస్కారాల వెల్లువలో తెలుగు యూనివర్సిటీ ఉత్తమ కథా పురస్కారం, తానా పురస్కారం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి ఉగాది సందర్భంగా కళారత్న పురస్కారం, కేంద్రసాహిత్య అకాడెమీ అనువాద పురస్కారం, కువెంపు జాతీయ పురస్కారం కొన్ని మాత్రమే.

ధ్వని/వ్యంగ్య ప్రధానంగా రాయటం సత్యవతిగారి కథనశైలిలోని ప్రత్యేకత. 'ఇల్లకగానే పండుగౌనా!', 'నేనొస్తున్నాను...', 'గోధూళి వేళ', 'మంత్రనగరి' మొదలైన కథలు అందుకు నిదర్శనం.

తమ చదువును, అభిరుచులను, ఇష్టానిష్టాలను అటకెక్కించి ఇంటిని చక్కదిద్దడమొక్కటే జీవితలక్ష్యంగా బ్రతికే స్త్రీల జీవితాన్ని సున్నితంగా కళ్లముందుంచిన కథ 'ఇల్లలకగానే పండుగౌనా!'. కథలోని ఇల్లాలు తన పేరును గుర్తు చేసుకొనే క్రమంలో పొందిన అనుభవాలు భద్రమైన జీవితం కోసం వ్యక్తిత్వాలను హననం చేసుకొంటున్న అనేకమంది గృహిణుల జీవితాలుగా వ్యక్తమై పఠితలను విషాదంలో ముంచేస్తాయి. కథలోని శారద జీవితంలోని ఒక దశలో అస్తిత్వాన్వేషణను ప్రారంభించింది. ఆమరణాంతం ఆ ఆలోచనే లేకుండా పునీతులౌతున్న వారి గురించి ఆలోచించేలా చేసిన కథ ఇది. వ్యంగ్యంగా కథను నడిపించటంలో రచయిత్రికి గల ప్రతిభకు నిదర్శనమీ కథ.

మనిషికి జీవితంలో నిజంగా అవసరమైనవి ఏమిటి? వేటివల్ల అతడు ప్రశాంతంగా సంతృప్తిగా జీవించగలడు? అనే ప్రశ్నలు వేసుకొనేలా చేసి, వాటికి సమాధానాలు అన్వేషించుకొనేలా పాఠకులను ప్రేరేపించే కథ 'నేనొస్తున్నాను...'. పూర్తిగా ధ్వన్యాత్మక శైలిలో సాగిన కథ. అంతకంతకూ వస్తు ప్రపంచంలో, యంత్ర ప్రపంచంలో మునిగిపోతూ మనుషులు కోల్పోతున్నదేమిటో ఈ కథ వ్యంగ్యంగా సూచిస్తుంది. అక్కర్లేని వస్తువుల

SP Publications
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1,
2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

కోసం అవసరమైన బంధాలను, స్నేహాలను, అభిరుచులను, ఆశయాలను గిరాటు పెడుతున్న తరానికి విలువలను నేర్పిస్తుంది. ఏది నాణ్యమైన జీవితమో గ్రహించమంటుంది.

స్త్రీలు మల్టీటాస్కింగ్ ఎట్లా చేస్తారో, అన్ని పనుల్లోనూ పర్ఫెక్ట్ అనిపించుకోవటం కోసం సూపర్‌వుమెన్‌గా నిలబడటం కోసం తమ ఆరోగ్యాన్ని ఎట్లా నిర్లక్ష్యం చేస్తారో వివరించిన కథ 'సూపర్ మామ్ సిండ్రోమ్'. ఈ కథకు రచయిత్రి ప్రత్యేకమైన కథన పద్ధతిని ఎన్నుకొన్నారు. అదే మాజిక్ రియలిజం. మాజిక్ రియలిజంలో కథా వస్తువు వాస్తవమే. కాని కథనం అవాస్తవికంగా, అద్భుత రస ప్రధానంగా ఉంటుంది.

'సూపర్ మామ్ సిండ్రోమ్' లో అనూరాధ మరణించగానే ఆమె శరీరం తెల్లని సున్నంలా మారిపోతుంది. ఇది అవాస్తవికం. ఆమె శరీరం రకరకాల టాబ్లెట్లు అతికించి చేసిన బొమ్మలా ఉంది అని రచయిత్రి చెప్పాక మాత్రమే పాఠకులకు వాస్తవం కొంచెం కొంచెంగా బోధపడుతుంది.

మంచి ఇల్లు కట్టుకోవటం, దాన్ని తళతళలాడేలా ఉంచుకోవటం, తగినంత డబ్బు దాచుకోవటం, పిల్లల్ని గొప్పవాళ్లను చేయటం – ఈ లక్ష్యాలను పెట్టుకున్న అనూరాధ శక్తికి మించి కష్టపడింది. యంత్రంలా పనిచేసింది. అలా పని చేయటం కోసం, అలసట తెలియకుండా ఉండటం కోసం రకరకాల మాత్రలు మింగింది. నిద్ర రాకపోతే మాత్ర, నిద్రను ఆపుకోవాలంటే మాత్ర, బి.పి కోసం మాత్ర – ఇలా మాత్రలు మింగీ మింగీ చివరకు ఆమె శరీరం మొరాయించింది. ఈ కథలోని అనూరాధలా ఎంతోమంది స్త్రీలు కుటుంబం కోసం తమ ఆరోగ్యాన్ని ఏ మాత్రం లెక్క చెయ్యకుండా శక్తికి మించి కష్టపడి పని చేసేవారున్నారు. ఈ వాస్తవికమైన వస్తువును అవాస్తవిక పద్ధతిలో అద్భుత రస ప్రధానంగా చెప్పటంలో రచయిత్రి చక్కని ప్రతిభను కనబరిచారు.

మాజిక్ రియలిజంలో గతంలో జరిగిన సంఘటనల్ని ఫ్లాష్‌బ్యాక్ పద్ధతిలో చెప్పటం ఉండదు. గతం, వర్తమానం కథనంలో ఒకటిగా కలిసిపోతాయి. ఈ కథలో రచయిత్రి గతాన్ని, వర్తమానాన్ని కలగలుపుతూ అనూరాధ జీవితాన్ని పాఠకుల ముందుంచటంలో గొప్ప నైపుణ్యాన్ని చూపారు. తెలుగులో మాజిక్ రియలిజాన్ని చక్కగా ఉపయోగించుకున్న కథల్లో మొదట చెప్పుకోదగిన కథ ఇది. కథన పద్ధతుల మీద తనకున్న అవగాహనను ప్రదర్శించటం కోసమో, ప్రయోగం కోసమో కాక కథా వస్తువు అవసరాన్ని బట్టి ఆ టెక్నిక్‌ను ఉపయోగించటం వల్ల ఈ కథ ఉత్తమకథల్లో ఒకటిగా నిలబడింది.

మనుషుల్ని వర్గాలుగా, మతాలుగా, కులాలుగా, ఆడగా, మగగా, చిన్నవాళ్లుగా, పెద్దవాళ్లుగా వీలైనన్ని ముక్కలుగా విడగొట్టి ఎవరి చుట్టూ వారికి పరిధులు నిర్మించి, అందులో వారిని బంధించి, వాళ్లు అవి దాటి రాకుండా కాపలా కాసే సాంస్కృతిక పెత్తందార్ల గురించి వివరించే కథ 'పహారా'. ప్రేమకీ, ఆప్యాయతకీ, ఆత్మీయతకీ వికృత భాష్యాలు చెప్పి మనిషినీ మనిషినీ విడగొట్టటం, జీవితాన్ని సంకుచితం చెయ్యటం మాత్రమే తెలిసిన ఇటువంటి వారి వల్ల కలిగే వేదనను రచయిత్రి గొప్ప నైపుణ్యంతో కథనం చేశారు. ఈ సాంస్కృతిక పెత్తందారీతనానికి కూడా బలిపశువులవుతున్నది స్త్రీలే నని తెలియజెప్పారు. చదువుకొని ఉద్యోగాలు చేస్తున్నా, ఇంటికే పరిమితమైనా వారు ఈ తరహా పహారా పరిధిలోనే జీవితాలు వెళ్లదీయవలసి వస్తుందనే వాస్తవం పాఠకులను కంటతడి పెట్టిస్తుంది.

ఆడవాళ్ల మీద జరిగే అత్యాచారాల గురించి అద్భుతమైన ప్రసంగాలు చేసే మగవారు ఇంట్లోని ఆడవాళ్లను ఎలా పీడిస్తారో, బయటకు వచ్చి తమతో సమానంగా ఉండే ఆడవాళ్లను గురించి ఎంత తేలికగా మాట్లాడతారో తెలిపే కథ 'ముసుగు'. గృహ వాతావరణాన్ని ప్రశాంతంగా ఉంచుకోవటం కోసం, పిల్లల లేత మనసులు విరిగిపోకుండా ఉండటం కోసం మగవాళ్లు చేసే అకృత్యాలను స్త్రీలు భరించే తీరు కామేశ్వరి పాత్ర ద్వారా

వ్యక్తమౌతుంది. స్త్రీల మాటల్లో సామాజిక స్పృహ తొంగిచూడటాన్ని మగవాళ్లు భరించలేరు. చీరెలు, నగలు, పిల్లల చదువులు, బంధువుల గుణగణాలు, సంగీతం, జబ్బులు వంటి అంశాలకు మాత్రమే పరిమితమై మాట్లాడేలా స్త్రీలు ఎట్లా ట్యూన్ చెయ్యబడతారో రాజ్యం, శర్మ పాత్రల ద్వారా రచయిత్రి సూచించారు.

స్త్రీ పురుషులిద్దరూ సమానంగా ఉద్యోగాలు చేస్తున్నప్పటికీ అనేక విషయాల్లో సమానత్వం ఉండదన్న విషయం అందరికీ తెలిసిందే. కుటుంబం, సమాజం పురుషుడికి బదిలీ అయితే ఒకలా, స్త్రీకి బదిలీ అయితే ఒకలా ఎట్లా స్పందిస్తాయో 'బదిలీ' కథ వివరిస్తుంది. రాఘవరావు తన భార్య రజనికి ట్రాన్స్‌ఫర్ ఆర్డర్ రాగానే ఒక నెల మెడికల్ లీవ్ పెట్టెయ్యమంటాడు. ఎలాగోలా ప్రయత్నించి బదిలీ ఆపిస్తానంటాడు. అదే సమయంలో తన స్నేహితుడు సత్యనారాయణకు ట్రాన్స్‌ఫర్ అయితే తిరిగి చూడకుండా వెళ్లిపొమ్మని సలహా ఇస్తాడు. మెడికల్ లీవులు అంతగా వాడుకోవటం మంచిది కాదని కూడా చెపుతాడు. ఆ భేదభావం ఎందకని భార్య నిలదీస్తే 'వాడికీ నీకు పోలికేమిటీ? వాడు మగవాడు. వాడికి ప్రమోషన్ అవసరం. నీకు రాకపోయినా బాధ లేదు. మనిద్దరి జీతం మనకు చాలదా?' అంటాడు.

ఉద్యోగంలో బదిలీ స్త్రీని ఎంత ఒత్తిడికి గురి చేస్తుందో ఈ కథ వివరిస్తుంది. సెలవు పెట్టి వెళ్లకుండా ఆగిపొమ్మనే అర్థింపులు, వినకపోతే పిల్లలను ఎవరు చూస్తారనే బెదిరింపులు, పెద్దతనంలో ఇంటి బాధ్యతలు మీద పడ్డాయనే అత్తగారి సణుగుళ్ళు, కొత్తగా వెళ్లిన చోట కుదురుకోవటానికి ఎవరి సహాయమైనా తీసుకుంటే వారితో అంటగట్టబడే సంబంధాలు – ఇన్ని ఒత్తిళ్ళ మధ్య అన్నిటినీ తట్టుకొని ఉద్యోగం నిలుపుకోవటం ఎంత కష్టమో తెలుస్తుంది.

ఎనభై ఐదేళ్ల వయసు. అన్నీ మంచంలోనే. అయినా జీవనకాంక్షను కోల్పోలేదు. శుభ్రం చేయటానికి సులువుగా ఉంటుందని కూతురు చీరలు మాన్పించి నైటీలు వేయించగానే ఆ వృద్ధురాలు మరణం కోసం ఎదురుచూడటం వెనక ఉన్నదేమిటి? తమకు లభించిన పరిమిత స్వేచ్ఛలోనే స్త్రీలు ఆనందాన్ని వెతుక్కోవటానికి ఎట్లా ప్రయత్నిస్తారు? 'సప్తవర్ణ సమ్మిశ్రితం' కథ స్త్రీల జీవితాల్లోని వేదనామయ కోణాల్లో మరొకదాన్ని మన ముందుంచుతుంది.

పదిహేనేళ్లకే పెళ్ళై అత్తవారింటికి వెళ్ళిన అమ్మాయి. ఏ పని చేయటానికీ ఆమెకు స్వేచ్ఛ లేదు. చదువుకోవటానికి పుస్తకాలు లేవు. నవ్వుకోవటానికి మనుషులు లేరు. ఎవరికీ సంగీతం వినే ఆసక్తి లేదు. ఒక్క పూలకుండీ పెట్టుకోవటానికి కూడా అనుమతి లేదు. పుట్టింట్లో రంగురంగుల పూలమొక్కల మధ్య పెరిగిన ఆమెకు ఆ ఇంట్లో దొరికిన ఒకే ఒక స్వేచ్ఛ ఇష్టమైన చీరలు కొనుక్కోగలగడం. తాను చేయగల పని మీదే ఇష్టం పెంచుకున్నది. రంగుల మీద ప్రేమను చీరల మీదకు మళ్ళించుకున్నది. ప్రత్యేకమైన, అందమైన చీరల ఎంపికలో పట్టును సాధించింది. తద్వారా బంధువుల్లో గుర్తింపు తెచ్చుకున్నది. చిన్నప్పుడు పూలలో, ప్రకృతిలో తాను ఇష్టపడిన రంగుల్ని చీరల్లో వెతుక్కొని తన జీవితాన్ని వర్ణభరితం చేసుకోవడమే కాక వాటిని తన అస్తిత్వానికి చిరునామాగా మార్చుకున్నది.

చీరలకు దూరమవటం ఆమెకు అంతటి దుఃఖాన్ని ఎందుకు కలిగించింది? నిజానికి ఆమె చీరల్నీ, రంగుల్నీ ప్రేమించలేదు. రంగుల కలయికలోని అందాన్ని గుర్తించగల నేర్పరితనాన్ని తన అస్తిత్వంగా నిలుపుకొని, నలుగురిలో తాను ప్రత్యేకంగా నిలవగలగడం ఆమెకు సంతృప్తిని అందించింది. అందుకే ఆమె ఖరీదైన నగల్ని తన బిడ్డలకు పంచినంత సులువుగా చీరల్ని పంచలేకపోయింది. చీరలకు దూరమవటం తన అస్తిత్వాన్ని కోల్పోవటంగా భావించటం వల్లనే ఆమె జీవనకాంక్షను కోల్పోయింది. చీరల్లో, నగల్లో ఆనందాన్ని వెతుక్కోవటానికి

ప్రయత్నించే ఆడవారిని అవహేళన చేసే మగవారికి చెంపపెట్టు ఈ కథ. నిజానికి స్త్రీలకు మరే ఇతర వ్యాపకమూ లేకుండా చేసి, అస్తిత్వ హననం చేసి, వారు వెతుక్కునే చిన్న చిన్న ఆనందాలను అవహేళన చేయటం ద్వారా ఆ ఆనందాలకూ దూరం చేయటం కూడా పితృస్వామ్య సమాజ లక్షణమే.

ఆడపిల్లల పెళ్ళిళ్ళలో అందం, కట్నం ప్రముఖ పాత్ర పోషించటం, టి.వి ల ప్రభావంతో ఆడపిల్లలు సౌందర్యసాధనాల మోహంలో పడి డబ్బులు ఖర్చు పెట్టుకోవటం, ఆరోగ్యకరమైన ఆహారపదార్థాల స్థానంలో నూడుల్స్ వంటి వాటికి అలవాటు పడటం వంటి సామాజిక అంశాలను ప్రస్తావించటం ద్వారా రచయిత్రి వస్తు వినిమయ మాయను, ప్రపంచీకరణ మాయను కూడా పాఠకుల దృష్టికి తెచ్చారు. ఈ కథలో పిల్లల్ని చదివించుకోలేక, వాళ్ళకి పెళ్ళిళ్ళు చేయటానికి అవసరమైన డబ్బులు లేక ఇబ్బంది పడే కింది తరగతి వారికి గాలమేసి, ఆడపిల్లలు నీడపట్టున ఉండి నాలుగు వేలు సంపాదించుకోగలరనే ఆశలు కల్పించే మోసపూరితమైన సేవాసంస్థల గురించి, వారు ఆడపిల్లలకు నర్సు శిక్షణ ఇచ్చి ముసలివాళ్లకు ఆయాలుగా పంపి వారికి వచ్చే డబ్బులో అధికభాగం నొక్కేయటం గురించి కూడా చెప్పటం ద్వారా అనేక అంశాలను రచయిత్రి చర్చకు పెట్టారు.

'మాఘ సూర్యకాంతి', 'గాంధారి రాగం', 'దమయంతి కూతురు', 'దేవుడు', 'ఏచటికి పోతావీ రాత్రి. 'ఆజాదీ', 'భాగం' భిన్న కోణాల నుంచి స్త్రీల వేదనను చిత్రించడంతో పాటు ఆ వేదన నుంచి బయటపడే దిశగా సాగిన/సాగాల్సిన ఆశావహ ప్రయత్నాలను సూచించిన కథలు.

దొంగపిల్లి నుంచి పాలను కాపాడుకున్నట్టుగా ఆకతాయిల నుంచి ఆడపిల్లలను కాపాడుకోవలసి వచ్చి తల్లిదండ్రులు పడే ఆవేదనను వర్ణించిన కథ 'దొంగపిల్లి'. పిల్లలు చదివే చదువు దగ్గరి నుంచి వాళ్లు వేసుకొనే బట్టల వరకూ ప్రతిది తామే ఆలోచించి, తామే నిర్ణయించే తల్లిదండ్రుల వల్ల పిల్లలు స్వంత ఆలోచన, స్వతంత్ర దృక్పథం, ఆత్మవిశ్వాసం లేనివారిగా ఎట్లా తయారవుతున్నారో చెప్పే కథ 'ఒక రాణీ – ఒక రాజా'. కష్టపడి పెంచి పెద్ద చేసిన తల్లిదండ్రుల అవసరాలకు ఏ మాత్రం విలువ ఇవ్వకుండా స్వార్థంతో తమ మనసులను, ఇళ్లను ఇరుకు చేసుకున్న పిల్లల కథ :ఇరుకు'. 'కాడి', 'చీపురు', 'పేరు లేని పిల్లల్లో ఒక పిల్ల' శ్రామిక యువతుల కష్టాలను చిత్రించిన కథలు.

స్త్రీవాదాన్ని కేంద్రబిందువుగా చేసుకొని మొత్తంగా కుటుంబవ్యవస్థను, ఆ వ్యవస్థ మీద పితృస్వామ్య సమాజం, వస్తు సంస్కృతి, ప్రపంచీకరణల ప్రభావాన్ని విస్తృతంగా వ్యాఖ్యానించిన కథలివి. కుటుంబ వ్యవస్థను, సమాజాన్ని ఎంతో నిశితంగా పరిశీలిస్తే గాని ఇంత గాఢత గల కథలు వెలువడవు. స్త్రీల సమస్యలు అసలు సమస్యలే కాదని, తిని కూర్చోలేక వారు బాధల్ని కొని తెచ్చుకుంటున్నారని ఎంతోమంది విద్యావంతులు కూడా వాదించే సమయంలో వారి వాదనలను నిర్ద్వంద్వంగా పరాస్తం చేయగలిగిన కథలివి.

**ఆధార గ్రంథాలు:**

సత్యవతి కథలు, పి.సత్యవతి, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, విజయవాడ, 2016

కథాశిల్పం, వల్లంపాటి వెంకట సుబ్బయ్య, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్, 1995

❖❖❖

SP Publications
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1,
2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

# శ్రీపతి కథా సాహిత్యంలో మహిళల చిత్రణ

**డాక్టర్ మన్యం నరసింహులు, తెలుగు అధ్యాపకులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పుత్తూరు.**

ఆంగ్లేయులు మన దేశాన్ని హస్తగతం చేసుకొన్న తర్వాత మనదేశంలో వలసవాదానికి వ్యతిరేకంగా జాతీయవాదం పుట్టింది. జాతీయవాదం అంటే ప్రధానంగా దేశభక్తి. పరాయిపాలకులను, వారి పాలనను వ్యతిరేకించడం, స్వదేశ భౌగోళిక ప్రదేశాలైన మట్టిని, గాలిని, నదులను, పర్వతాలను కీర్తించడం, భారత పూర్వీకులైన ఋషులను, చక్రవర్తులను స్మరించుకోవడమే దేశభక్తి.

ఎందరెందరో కవులు, దేశభక్తులు, రాజకీయ నాయకులు, విద్యార్థుల, సామాన్యుల అకుంఠిత త్యాగఫలం మన దేశస్వాతంత్ర్యం. రాజకీయ నాయకులు తమ ఉపన్యాసాల ద్వారా, కవులు తమ చైతన్యపూరిత కవిత్వం ద్వారా, పాటల ద్వారా ప్రజలలో స్వాతంత్ర్యం పట్ల చైతన్యాన్ని, అవగాహనను కలిగించారు. ఎందరో యువకులు కళాశాలలను వదలి, చదువు మాని స్వాతంత్ర్యోద్యమంలోకి ఉరికారు.

స్వాతంత్ర్యసిద్ధికై కవులు, రచయితలు సృజించిన సాహిత్యాన్ని, స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రను చదువుతుంటే ఒళ్ళు గగుర్పొడుస్తుంది. రాయప్రోలు సుబ్బారావుగారు ఆంధ్రావళిలో 'ఏ దేశమేగినా' గేయంలో

" ఏ పూర్వపుణ్యమో ఏ యోగ బలమో
జనియించి నాడవీ స్వర్గలోకమున
ఏ మంచి పూవులన్ ప్రేమించినావో
నిను మోచే నీ తల్లి కనక గర్భమున
లేదురా ఇటువంటి భూదేవి యెందు
లేరురా మనవంటి వీరులింకెందు" అంటూ ఈ దేశంలో పుట్టడం ఒక గొప్ప భాగ్యమన్నాడు.

స్వాతంత్ర్య పోరాటానికి తోడుగా సంఘసంస్కరణ ఉద్యమం కూడా జరిగింది. దీనివల్ల సమాజంలోని అనేక దురాచారాల పట్ల ప్రజలకు అవగాహన కలిగింది. స్త్రీవిద్యకు ప్రాధాన్యత పెరిగింది. ఆధునిక, అభ్యుదయ భావజాలం సర్వత్రా వ్యాపించింది. స్వాతంత్ర్యానంతరం దేశం ఆధునిక భావజాలంతో క్రమంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ గ్రామీణ ప్రాంతాలలో ఇంకా వెనుకబాటుతనం కన్పిస్తోంది. మన రాష్ట్రంలో అనేకమంది కవులు, రచయితలు తమతమ రచనల ద్వారా సమాజంలోని అంతరాలను తొలగించే ప్రయత్నం చేస్తున్నారు. అటువంటి వారిలో ప్రముఖ కథారచయిత శ్రీపతిగారు కూడా ఒకరు.

శ్రీకాకుళం జిల్లా గిరిజన ప్రాంతాల్లోనూ, నదీతీరాల్లోనూ, పల్లెసీమలలోనూ నివసిస్తూ నాగరికతకూ అనాగరికతకూ మధ్య, జ్ఞానానికి అజ్ఞానానికీ మధ్య, కలిమికీ లేమికీ మధ్య కొట్టుమిట్టాడే ప్రజలలోంచి వాళ్ళ గాథల్నీ బాధల్నీ ప్రపంచానికి చాటడం కోసం శ్రీపతి సాహిత్యరంగంలో ప్రవేశించారు. 1960 దశకం నుండి దాదాపు 60 కథలకు పైగా రచించాడు. అవన్నీ వివిధ పత్రికలలో అచ్చయ్యాయి. అచ్చయిన కథలన్నింటినీ శ్రీపతి ఐదు సంపుటాలుగా ముద్రించాడు. అవి మంచుపల్లకి మరి తొమ్మిది, ఎల్లోరాలో వాళ్ళు ముగ్గురు, సత్యజిత్ రాయ్ ఎవరు, బెనారస్ చిత్రాలు, కాటుక కళ్ళు – కథలు మూడు.

శ్రీపతి అసలు పేరు పుల్లట చలపతిరావు. శ్రీపతి అనేది వీరి కలం పేరు. వీరి స్వస్థలం శ్రీకాకుళం జిల్లా, కవిటి మండలంలోని భైరిపురం. శ్రీపతి 11వ తరగతి చదువుతున్నప్పుడు ఆంగ్లోపాధ్యాయులు యడవల్లి వేంకట సూర్యనారాయణ చెప్పే పాఠ్యబోధనతో ప్రభావితులై శ్రీపతి రచనా వ్యాసంగంలోకి ప్రవేశించాడు.

విద్యార్థిదశ నుంచీ పుస్తకపఠనంపై మక్కువ పెంచుకొన్న శ్రీపతి తదనంతర కాలంలో హైదరాబాద్, డిల్లీ వంటి మహానగరాలలో చాలాకాలం ఉద్యోగం చేశారు. ఈ కారణంచేత ఆధునిక ప్రపంచదృక్పథాన్ని అలవరచుకోవడం సాధ్యమైంది. ఈ కారణంగానే శ్రీపతి కథల్లో స్త్రీ పాత్రలు చైతన్యంగా ప్రవర్తిస్తాయి. అంతేకాదు, శ్రీపతిగారి స్త్రీపాత్రలు ఆధునికంగానూ, విశాలదృక్పథంతోనూ చిత్రించబడ్డాయి.

శ్రీపతి కథల్లో స్త్రీపాత్రలు ఎంతో ఉదాత్తంగా, ఉన్నతంగా, గౌరవంగా కనపడతాయి. జీవితాన్ని తమ చేతుల్లోకి తీసుకొని చరిత్రను తిరగరాయడానికి సిద్ధమైన స్త్రీపాత్రలు శ్రీపతి కథల్లో దర్శనమిస్తాయి. ఈ విధంగా చిత్రించిన కొన్ని పాత్రలను పరిశీలిద్దాం.

'రాత' అనే కథలోని పార్వతి ఒక హైస్కూల్‌లో బి.యిడీ టీచర్. 'ఆడపిల్లలు పై చదువులు చదవాలని, ఆ చదువు వాళ్ళకు యోగ్యులైన, విద్యావంతులైన వరులను తెచ్చిపెడతాయని' పార్వతి అభిప్రాయం. 'పద్దెనిమిది సంవత్సరాలలోపు అమ్మాయిలు పెళ్ళి చేసుకోకూడదని, ఇష్టపడిన వరుడు తారసపడినప్పుడే చేసుకోవాలని, కట్నాలను కోరేవాళ్ళని దూరంగా ఉంచాలని' పార్వతి తన అనుభవాల ఆధారంగా చెబుతుంటుంది. స్త్రీకి తన జీవితం మీద తనకు అధికారం ఉండాలన్న ఆధునిక దృక్పథం పార్వతిది. కనుకనే పెళ్ళికి, స్వాతంత్ర్యానికి మధ్య వైరుధ్యం ఉండటాన్ని గుర్తించి దాని గురించి ఆలోచించింది. తనను ఉద్యోగం చేసుకోనిస్తారా అత్తగారు? నాన్నకు పైసలు పంపిస్తారా? తను సంపాదించుకొన్న పైసలతో తనకు కావలసిన వాటిని కొనుక్కోనిస్తారా? ఇవి ఆమెను వెంటాడే ప్రశ్నలు. ఈ ఆలోచనలే ఆమెను ఉన్నత మహిళగా నిలబెడతాయి.

'పెద్దల న్యాయం' కథలో సర్పంచి భార్య పద్మావతమ్మ పాత్ర ప్రత్యేకమైనది. సీతమ్మను ఆమెకొడుకు సుబ్బడిని తేనె దొంగతనం తగువు తీర్చడానికి పంచాయితీకి పిలిపించిన సందర్భంలో ఈమె ప్రస్తావన వస్తుంది. "ఆడమనిషిని తగువుకు పెద్దమనుషుల మధ్యకు పిలిపించేది చాలా తక్కువ. అత్తాకోడళ్ల మధ్య, తల్లీ కూతుళ్ల మధ్య, ఇరుగుపొరుగు స్త్రీల మధ్య గొడవలు వచ్చినపుడు సర్పంచి ఈ ఇద్దరు ముగ్గుర్ని మాత్రమే" పిలిపించి మందలిస్తాడు (సత్యజిత్ రాయ్ ఎవరు? పుట – 126). కొన్ని సందర్భాల్లో సర్పంచి భార్య పద్మావతమ్మ కూడా వాళ్లతో మాట్లాడి వ్యవహారం చక్కబెడుతుంది. కనుకనే సీతమ్మను పెద్దమనుషుల మధ్యకు పిలిపించిన పద్ధతి పద్మావతమ్మకు నచ్చలేదు. పెద్ద మనుష్యుల తీర్పు న్యాయంగా లేదని వాళ్ళను ధిక్కరించి సీతమ్మ వెళ్ళిపోతే అక్కడి పెద్దలందరూ ఆమెలో తప్పునే చూశారు. కానీ పద్మావతమ్మకు "సీతమ్మ తిట్లు తిట్లులా అనిపించలేదు. కొడుకును తల్లి కాకపోతే ఎవరు కాపాడుకుంటారు. దాని తల్లి మనసు ఎంత బాధపడకపోతే అది అందరిముందు అంత తెగిస్తుంది. అది మంచి పనే చేసింది అక్కడి నుంచి వెళ్ళిపోయి" (పుట: 134) అని సీతమ్మ చర్యను మనసులో సమర్థించింది. మనసులో కూడా సీతమ్మ పట్ల సానుభూతి చూపటంలో భర్తల అధికార స్వభావంలాంటిది భార్యలది కాదని చెప్పటం – స్త్రీలను స్త్రీలే అర్థం చేసుకోగలరని చెప్పటం రెండూ ఉన్నాయి. అధికార మధాంతతో పురుషులు కోల్పోయిన మానవీయస్పర్శను స్త్రీలు సజీవంగా ఉంచుకొన్న వైనాన్ని శ్రీపతి పద్మావతి పాత్రను సూచించారు. ఈ కారణంగానే ఈ కథలో మిగిలిన అన్ని పాత్రలకన్నా పద్మావతమ్మ పాత్ర సహజంగా, సజీవంగా గొప్ప జీవ సంస్కారంతో ప్రకాశిస్తుంది.

SP Publications
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1, 2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

బెనారస్ కథల సంపుటిలో 'స్నేహితులు' అనే కథ స్త్రీలపాత్రలతో ప్రధానంగా నడిచింది. ఢిల్లీ మహానగరం రంగస్థలంగా నడచిన ఈ కథలో 'మాధవి' తన ఆకర్షణలు, ప్రేమలు, వైఫల్యాల గురించి నిర్భయంగా మాట్లాడనూ కలదు. చేసిన తప్పుల గురించి పశ్చాత్తాపం ప్రకటించగలదు, దిద్దుకొనూ కలదు. తెలుగువాడైన శివాజి అనే విద్యార్థి నాయకునితో స్నేహం చేస్తుంది. శివాజీని పెళ్ళి చేసుకోబోతున్నట్లు అందరికీ విజయగర్వంతో చెప్పుకుంటుంది. అయితే ధనవంతులైన తల్లిదండ్రులకు తనను పరిచయం చేయటానికే భయపడిన శివాజీ పట్ల ఆమెకు సందేహాలు కలిగాయి. అందుకే అవకాశవాదియైన శివాజీని వదులుకుంది. పైగా జె.ఎన్.యూలోనే పోష్టు డాక్టోరల్ పరిశోధన చేస్తున్న మధ్యతరగతి వ్యక్తి భట్టాచార్యపై ప్రేమను పెంచుకుంటుంది. నిర్భీతి, నిర్మొహమాటం, గాంధీ సిద్ధాంతం పట్ల నమ్మకం, ఆదివాసీ గ్రామప్రాంతాల పిల్లలకోసం బడిపెట్టుకొని అక్కడే గడపాలన్న ఆదర్శం – మాధవికి అతని పట్ల అభిమానాన్ని పెంచాయి. వద్దనుకున్న దాన్ని వదిలించుకొనటం, ఆశించిన దాన్ని పొందటం కోసం ప్రయత్నపరురాలు కావటం మాధవిని స్వతంత్ర్య వ్యక్తిగా నిలబెడతాయి. అయితే ఇప్పటికీ శివాజీ ఆమెవెంట పడుతూనే ఉంటాడు. గొప్ప ధనవంతుడైన శివాజీని వదలుకున్న మాధవిలో ఆస్తి, అంతస్థులపట్ల నిర్మోహాన్ని తెలియచేయటమే కాక మధ్య తరగతి భట్టాచార్యను కోరుకోవటంలో ఆమె ఆదర్శాలను, స్వతంత్ర్య వ్యక్తిత్వాన్ని తెలియచేస్తున్నది. అందువల్లనే 'భద్ర మహిళ ఆవిర్భావం మాధవి పాత్ర ద్వారా సూచితమైంది' అంటారు ప్రముఖ కథారచయిత మధురాంతకం రాజారాం 'బెనారస్ చిత్రాలు' కథాసంపుటికి తను రాసిన ముందుమాటలో.

'ఒక స్వప్నం' కథలో పద్మావతిని తిట్టేనోరు. పెళ్ళి చేసుకొని కాపురానికి వెళ్ళి నిండా నెలదినాలు కాకుండానే మొగుణ్ణి వదలిరావటానికి ఆమె తిట్టేనోరే కారణమయింది. ఆ ఊరికి కొత్తగా వచ్చిన బ్యాంకు ఉద్యోగి ఆమె ఇంటి ప్రక్క ఇంట్లో అద్దెకు దిగుతాడు. ఆమె ఇతరులను తిట్టే తిట్లను వింటూ కాలం గడుపుతుంటాడు. ఆ ఊర్లో లెక్కల మాస్టరు సింహాచలం నాయరు హోటల్లో టీ తాగుతూ పద్మావతిని గూర్చి "దీనికి కూడా ఒక కర్ణుడు పుడతాడు. అప్పుడు గానీ దీని నోరు మూతపడదు (బెనారస్ చిత్రాలు, పుట: 167) అన్నాడట. ఆ విషయం తెలిసిన భాస్కరం "రమేష్ పండాలు, లెక్కల మాస్టారు సింహాచలాలు ఉన్న ఊళ్లో పద్మావతి గయ్యాళి కాకుండా ఎలా ఉండగలదు" (పుట : 167 – 168) అని శ్రీపతి వ్రాసిన వాక్యం స్త్రీల స్థితిగతుల పట్ల నిజాయితీగా, స్వతంత్రంగా గతానుగతిక విధానానికి భిన్నంగా ప్రతిస్పందించే తత్వాన్ని సూచిస్తుంది.

మొత్తం మీద శ్రీపతి స్త్రీపాత్ర చిత్రణలో మాతృత్వ శోభకూ, వ్యక్తి ప్రకాశానికి ప్రాధాన్యత ఇచ్చారు. కానీ అన్నపూర్ణతో పోలిక చెప్పి స్త్రీలను దేవీరూపాలుగా సంభావించటమూ కనిపిస్తుంది. స్త్రీలను అవమానపరచే మాట దేన్నైనా త్రిప్పికొట్టడం ఆయన రచనా దృక్పథంలో ప్రధానాంశం.

"సరిహద్దులు" కథలో కులాంతర వివాహం చేసుకొన్న మనుమడు మూర్తికి బుద్ధి చెప్పటానికి వచ్చిన సూరన్న తాత తన పెద్దమ్మ కొడుకు గురించి చెబుతూ "మందెట్టేసింది ఓ లంజ" (మంచు పల్లకి మరి తొమ్మిది, పుట : 63) అంటాడు. ఆ మాట మనుమడిని వివాహం చేసుకొన్న "కారుణ్య అమృత హృదయంలో విషశరం గుచ్చుకున్నట్లయింది (పుట : 63) మూర్తి తాత లంజ అన్న స్త్రీ గురించి "ఆమె ఎంతగొప్పదో? ఆమె ఎంతటి కళాహృదయో? ఎంతటి రూపవతో? ఆమె సాన్నిధ్యంలో ఏ ఆకర్షణ బంధించిందో? ఏ గానం విన్నాడో? ఏ తేజస్సును చూశాడో? (పు: 64) అని ఆలోచించినట్లు చెప్పటం ద్వారా యువతరం స్త్రీపట్ల అలవరచుకొనవలసిన

నైతిక మానవీయ దృక్పథాన్ని శ్రీపతి స్ఫురింపచేశాడు. తనను ప్రేమించిన తల్లి, కూతుళ్ల స్థానం కారుణ్యాకిస్తాడు. అంతేకాకుండా అక్కడ గుడిలో ఉన్న దేవీ అమ్మను గుడిబైట కారుణ్యలోనూ చూస్తాడు సూరన్న తాత.

ఈ విధంగా శ్రీపతి కథల్లో స్త్రీపాత్రలు ఎంతో చైతన్యంలో మానసిక ఆరోగ్యంతో ఎంతో సజీవంగా చిత్రించబడి ఒక సామాజిక ప్రయోజనాన్ని సాధించేవిగా ఉంటాయి.

**ఆధార గ్రంథాలు :**

1. బెనారస్ చిత్రాలు (కథల సంపుటి) : శ్రీపతి
2. మంచుపల్లకి మరి తొమ్మిది (కథల సంపుటి) : శ్రీపతి
3. సత్యజిత్ రాయ్ ఎవరు (కథల సంపుటి) : శ్రీపతి
4. ఎల్లోరాలో వాళ్లు ముగ్గురు (కథల సంపుటి) : శ్రీపతి
5. తెలుగుసాహిత్యంలో దేశభక్తి : తూమాటి సంజీవరావు.

❖❖❖

# రాయలసీమ కథారచయిత్రులు - ఒక పరిశీలన

**డాక్టర్ దండెబోయిన పార్వతీదేవి, ఉపన్యాసకురాలు, కె.వి.ఆర్ ప్రభుత్వ మహిళా కళాశాల,కర్నూలు.**

ఏ తపస్వి జీవించెనోఈ మనోజ్ఞ
సీమ, పూజ్యమౌ రాయలసీమలోన
నాటి ఋషివాటికల శోభనందపఅచు
ప్రకృతి మాధుర్య మొలుకు మా పల్లెలిచట

"కలగీతంబులు బల్కు పక్షులిచటన్ కంఠస్వరంబెత్తి" – అంటారు ప్రముఖ రాయలసీమ కవి బెళ్ళూరి శ్రీనివాసమూర్తి.

అలాంటి రాయలసీమకు నాటి పూర్వ వైభవం నేడు నిజానికి సన్నగిల్లింది. ఆర్థికంగా, సాంఘికంగా, చారిత్రకంగా వెనుకబడి వుందన్నది మేథావుల ఆలోచన. ఆవేదన. అయితే రచనారంగంలో మాత్రం వెనుకబడిలేదు. రాయలసీమ ప్రజల ఆలోచనలు, అభిభాషణలు; సాంస్కృతీ వైభవాలు ఎప్పటికి పై చేయిగానే వుంటాయి. ఇక్కడ మేథావులున్నారు. గొప్ప నాయకత్వ లక్షణాల గడ్డ యిది. దాదాపు 15 మంది ముఖ్యమంత్రులను దేశానికి అందించిన చారిత్రక ఘనత మన రాయలసీమ నేలకుంది. అయితే కాదగినంత అభివృద్ధికి మనం నోచుకోలేదన్నది ఆలోచించదగ్గ విషయం. రాయలసీమ ప్రస్తుత అస్తిత్వము అనుకున్నంత గొప్పగా లేదన్నది కళ్ళముందున్న సత్యమని రాచపాళెం చంద్రశేఖరరెడ్డిలాంటి సాహితీవేత్తల మాట కూడా. 'రాయలసీమ రచయిత్రుల కథలు' – అనే గ్రంథానికి వారు వ్రాసిన ముందుమాటలో ఈ విషయాన్ని ఉటంకించారు.

సాహిత్యపరంగా వస్తే రాయలసీమ అస్తిత్వాన్ని చాటుతూ విద్వాన్ విశ్వం, పుట్టపర్తి నారాయణాచార్యులు మొదలుకొని నేటి యువతరందాకా తమ రచనల్లో స్పష్టంగా చెబుతూ వస్తున్నారు. రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ మొదలు జానుమద్ది హనుమచ్ఛాస్త్రి వంటి ప్రముఖులు తమ రచనల్లో వ్యక్తపరుస్తూనే వచ్చారు. వివిధ సాహితీ ప్రక్రియల్లో రాయలసీమ ప్రాంత ప్రజల స్థితిగతులు, మనోభావాలు, సంస్కృతీ సంస్కారాలు, సంఘటనలు; వాటి స్థాయి, బతుకు పోరాటాలు అనేక మంది కవులు వర్ణిస్తూ వచ్చారు. అందులో రాయలసీమ రచయిత్రులు కూడా ఉండటం గమనార్హం.

రాయలసీమ పరిధిగా వచ్చిన "రాయలసీమ రచయిత్రుల కథలు" – అనే రచన డా. హరికిషన్‌గారి సంపాదకత్వంలో 2020 మార్చిన వెలువడింది. ఇవేగాక సీమకథలు, సీమకవిత, కర్నూలు కథ, కడప కథ, చిత్తూరు కథ, అనంత కథ, కర్నూలు కవిత వంటి సంకలనాలు అనేకం వచ్చాయి. కర్నూలు అహోబలరావు, అవ్వాది నారాయణ, అప్పిరెడ్డి హరనాథరెడ్డి, తవ్వా వెంకటయ్య, పొదిలి నాగరాజు, కిన్నెర శ్రీదేవి వంటి విమర్శకులు, పరిశోధకులు రాయలసీమ సాహిత్య చరిత్రను వివేచిస్తూ వున్నవారు.

ఈ నేపథ్యంలో కర్నూలు జిల్లాలోనూ మిగిలిన మూడు జిల్లాల్లోనూ ఉన్న రచయిత్రులు, వారి కథలు, తద్వారా ప్రతిబింబించిన రాయలసీమ ముఖచిత్రాన్ని కొంతమేర పరిచయం చేయటం ఈ పత్ర పరమావధిగా ఎంచుకున్నాను.

"రాయలసీమ రచయిత్రుల కథలు" అనే హరికిషన్‌గారి రచనలో దాదాపు 46 మంది రచయిత్రులు,

SP Publications
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1,
2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

వారి కథలు చూస్తాం. అయా రచయిత్రులు సమాజాన్ని ఎలా చదివారు, జనజీవనంలోని అనేక సందర్భాలను మనం ఎలా అవగాహన చేసుకోవాలి, ఎలా మన ఆలోచనలకు కొత్త చూపునిచ్చారన్నది కథలో చూద్దాం.

"చీకట్లో చిరుదీపాలు" మొదలు "అత్తగారిదేదో తెలుసుకుంటిరా"..... అనే 46 కథలలో కొన్నింటినినేను చదివాను. రాయలసీమలోని స్త్రీ పురుష సంబంధాలను అవిష్కరించిన కథలు, వర్తమాన విద్యావ్యవస్థ; పాతతరాన్ని కాదని తమ ఆలోచనలకు చేతనను అద్దిన నవతరం ఆశయాలను గూర్చి వ్రాసిన కథలు, సామాజిక వ్యవస్థల స్వరూప స్వభావాన్ని చిత్రించే కథలు – కష్ట జీవుల పక్షం వహించిన తీరని దు:ఖం కథలాంటివి రాయలసీమ రచయిత్రులు వ్రాసారు. వీటిలో సీమ రచయిత్రుల దృష్టికోణం; విస్తృతమైన వారి ఆలోచనా ధోరణి – చైతన్యం అభివ్యక్తమౌతాయి.

'చీకట్లో చిరుదీపాలు' అనే కథను కీ.శే. కానాల నాగలక్ష్మమ్మగారు చిత్తూరు జిల్లా రచయిత్రి వ్రాశారు. ఈ కథలో దిక్కూ మొక్కులేని మగతోడు లేని ఒక లీల; తనను ప్రేమించి విడిచి వెళ్ళి అభాసుపాలై ఒంటరిగా నిలబడ్డ సీతను మళ్ళీ చేరదీసిన గోపాలం; రాజకీయ నాయకుల కుటుంబంలో పుట్టి ఆదర్శవంతుడుగా నిలిచిన ఒక రాంబాబు; ఛాదస్తాలను పోద్రోచి పెళ్ళి అనేది జీవితంలో ఒక భాగం, అంతే తప్ప జీవితం కాదు, నాకు నేను స్వతంత్రంగా బ్రతకగలనన్న ఒక జయ – వీరందరూ రామనాథం అనే ఒక పాతతరం పెద్దమనిషికి కనిపించిన చిరుదీపాలు – చైతన్యం కొరవడ్డ, తప్పును దిద్దలేని పాతతరం అసహాయతను తాము చక్కదిద్దుతూ ఆశ్చర్యంగా పురోగమిస్తున్న ఈ తరం కావాలన్నది నాగలక్ష్మమ్మగారి ఆశయం ఆలోచన మన ముందు నవ్య పతాకాన్ని ఆవిష్కరించింది. మన పాతబడ్డ సంస్కృతి, విద్యా విధానాలను గురించి ఆలోచింపజేస్తుంది రచయిత్రి.

రేవణూరు శమంత వ్రాసిన మరో కథ – 'మా బావ'. చనువుగా వున్న బావమరదళ్ళు ఎలా అపార్థాలకు లోనవుతారు. అక్క తన కుటుంబాన్ని నాశనం చేసుకున్న తీరును వివరించిన కథ. కర్నూలుకు చెందిన మరో సుప్రసిద్ధ రచయిత్రి చక్కిలం విజయలక్ష్మిగారు వ్రాసిన మరో కథ – నీ గుండె కార్చిన కన్నీళ్ళు. ఇది మానవ సంబంధాలను అభివర్ణించిన కథ. రాయలసీమలో వున్న కుటుంబాలు అందులో భార్యాభర్తల అన్యోన్యతను అనుభూతం చేసిన కథ ఇది. – ఒంటరిదైన పక్షి విలవిలలాడటాన్ని విసుక్కున్న వసుంధరమ్మ తన భర్త పోయాక దాని బాధను అర్థం చేసుకోవటం కథాంశం. సహచరుడైన భర్త/భార్య పోతే ఆ వెలితి పూడ్చలేనిదన్న వేదనను పక్షిని ధ్వనిగా చేసుకొని కథను నడిపారు రచయిత్రి. "ఎక్కడికి వెళ్ళవెలసిన వాళ్ళు అక్కడికే వెళ్ళాలి. ఎక్కడ వుండవలసిన వాళ్ళు అక్కడే వుండాలి" అన్నమాట రాయలసీమ మనస్తత్వానికి నిలువెత్తు దర్పణం.

సున్నితంగా ఆలోచించటమే కాదు రాయలసీమలోని కొన్ని కుటుంబాలు ఇంకా ఎలా భయంకరమైన ఛాదస్తాలలో కూరుకుపోయాయన్నది 'ది మెర్సీ కిల్లింగ్' అనే కథలో చూస్తాం. ఈ కథను కీ.శే. తెనాలి సుశీలాదేవి వ్రాశారు. చిత్తూరు జిల్లా గోరంట్లపల్లి గ్రామానికి చెందిన ఈ రచయిత్రి ఇరుకైన మన చూపుకు విస్తృతిని పెంచే ప్రయత్నం చేశారీ కథ ద్వారా. నిప్పుల్ని కడిగే ఆచారాల పేరిట పిన్న వయసులోనే బిడ్డకు పెళ్ళి చేసి నిప్పుల్లోకి తోచే చాలా మంది కుటుంబ పెద్దల దురాచారానికి పరాకాష్ట ఈ "ది మెర్సీ కిల్లింగ్" కథ. అతి పిన్న వయసులోనే వితంతువుగా తిరిగి వచ్చిన కూతురు మంగళ. దురహంకారంతో తన భోగం తనదనుకునే తండ్రి, ఎదురుచెప్పలేని తల్లి, తప్పుడు ఆచారాలు, వాటికి బలై మనసులోని ఉద్రేకాలను అణిచి పెట్టుకోలేని కూతురు ప్రక్కదారులు పట్టడం, బిడ్డకు వాతలు పెట్టడం, గుండు గీయిస్తే సరిపోతుందన్న నిర్ణయానికి

వచ్చిన తండ్రి దౌష్ట్యం, ఈ బ్రతుకుకన్న మంగళ చావడమే మేలని తలంచిన కన్నతల్లి. వెరసి విషమిచ్చి కన్నబిడ్డ ప్రాణాలు తీసిన ఓ తల్లి దుర్భరస్థితి ఈ కథలో రచయిత్రి చెబుతారు. కొన్ని వర్గాల్లో ఈనాటికి మారని చూపును, మారవలసిన తీరును స్పష్టంగా చూపెట్టారు. సంప్రదాయాల పేరిట భవిష్యత్తు గొంతుకోస్తూ బ్రతికి ఉండగానే సమాధి చేస్తున్న అమానవీయ జీవితాచారాలను ఈ కథలో రచయిత్రి బట్టబయలు చేశారు.

మరో అద్భుతమైన కథ; అతి దీనమైన మన వలస బ్రతుకుల్ని చిత్రించిన కథ "తారాబాయి – తాజ్‌మహల్". దీన్ని కడప ప్రాంతానికి చెందిన శశికళ అనే రచయిత్రి వ్రాశారు.

కన్న బిడ్డలు కూటికి లేక వలసలు పోతే, వాళ్ళను కన్నవాళ్ళకు తిండిలేక, బట్టలేక, ఎండకు ఎండి, వానకు నాని, గాజుకళ్ళలాంటి కళ్ళలో ప్రాణాలు పెట్టుకొని ఎదురుచూస్తూ అటు బిడ్డలు వస్తారా! ఇటు చావే తన్నుకు వస్తుందో! తెలియక బ్రతికే అభాగ్యురాలి కథ తారాబాయి – తాజ్‌మహల్. అది నల్లమాడ తాండ. కదిరికి దగ్గర. అక్కడ ఒక తాండాలో బ్రతికే ముసలి ఆవిడే తారాబాయి. ఎవరో దారిని వెళ్ళేవారు దయతలిచి పెడితే గుక్కెడు బువ్వ, లేదా గంజి తాగి ప్రాణాలు నిలుపుకోవలసిందే తప్ప మరో దిక్కులేనిది తారాబాయి. అయితే ప్రాణాలు పోయినా తన కాళ్ళ కడియాలు మాత్రం అమ్మనంటుంది. తను పోయాక ఆ కడియాల సొమ్ముతో తన భర్త సోమ్లానాయక్‌కు సమాధి కట్టాలన్నదే ఆమె కోర్కె. అలాగే జరుగుతుంది.

కరువు కోరల్లో ఆమె సమాధి అవుతుంది. ఆమె సమాధి ప్రక్కన సోమ్లానాయక్ సమాధి ఉంటుంది. మిలమిల మెరిసే ఆ సమాధి తాజ్‌మహల్‌ను మించింది సుమా! అని రచయిత్రి ముక్తాయింపు నివ్వటం 'శభాష్' అనిపిస్తుంది. రాయలసీమ బ్రతుకుల్లో విషాదంతో పాటు, విషాదాన్ని మించిన విలువైన అనుబంధాలు ప్రేమలు మనసును పట్టి కుదుపుతాయి. అయితే ఇలాంటి వలస బ్రతుకులకు సమాధానం చెప్పవలసిన సమాజ బాధ్యతను రచయిత్రి నొక్కి చెప్పారు.

'మచ్చ' అనేది మరో రాజకీయ నేపథ్యపు కథ. ఇందులో కొమ్మద్ది అరుణా రమణిగారు కడపజిల్లా వాసి గాడిపట్ట శుభ్రం చేసే పిల్ల జీతగాడుగా తయారైన ఒక పేదవాని ముద్దుబిడ్డని కథని చాలా చక్కగా మనముందుంచారు. నాటకాల పిచ్చివల్ల వాడికి రెండో కృష్ణుని వేషంవల్ల రెండో కృష్ణుడుగా పిలువబడేవాడు గురయ్య కొడుకు లచ్చుమయ్య. వీడికి ఓటు వేసే అవకాశం వచ్చింది. నచ్చిన గుర్తుకు వేయాలన్నది వీడి బలమైన కోరిక. వాడి ఒక్కడి ఓటు గెలుపును నిర్ణయిస్తుందన్నారు. ఎవరెన్ని చెప్పినా తను పెళ్ళాడబోయే పిల్ల చెప్పిన వాళ్ళకే వేయాలన్నది లచ్చుమయ్య తాపత్రయం. కానీ అవకాశమియ్యని రాజకీయ దురహంకారం. బాంబులు పేల్చింది. రక్తపు మడుగులో లచ్చుమయ్య!.... రెండో కృష్ణుడా! తేలలేదన్న పిల్లజీతగాడు కాళ్ళు తెగి పడ్డాడు. కొసమెరుపేమిటంటే ఆస్పత్రిలో చేరిన వాడికి చిత్రంగా కనిపించింది చేతికున్న మచ్చ. కాళ్ళు తెగినా సరే చేతికిమాత్రం ఓటు వేసినట్లు మచ్చ పడింది. దొంగ ఓటు పడింది. ఇదీ రాయలసీమ ఎలచ్చన్ల మహిమ అంటూ రచయిత్రి ఎలక్షన్ల తీరును దుయ్యబట్టారు.

"ఈ మద్దెన ఎలచ్చన్లంటే అది ఎమ్మెల్యేదిగానీ, ఎం.పీది గానీ, పంచాయితీదిగాని ఓట్లడిగేదే లేదూ..... ఎయ్యనిచ్చేది లేదు. ఎవునికి బలముంటే వానికే ఓట్లు. బలం లేనోనికి ఏజంటు కూడా వుండడు. బలమున్నోడే అన్నీ గుద్దుకోవడం, పెట్టెను బద్దరంగా ప్యాటకు పంపడం" అని ఇది ఎలచ్చన్ల పండగ అనడం చూస్తాం. ఈ కథలో లచ్చుమయ్య చేతి మీద మచ్చకోసం ఆత్ర పడ్డాడు. ప్రజాస్వామ్యాన్ని ఎలా దిగజార్చారో చెబుతూ ఓటే మట్టిగొట్టుకుపోయిన మచ్చగా, ప్రజాస్వామ్యానికి చిచ్చుగా మారిందన్న రచయిత్రి మాటలు ఆలోచనార్హములు.

'ఒక పక్షి కథ' – పి. వరలక్ష్మిగారిది కడప. ఒక బలమైన పక్షి. పీకలదాకా మెక్కటం, ఆకలి లేకున్నా

తినడం, అందరినీ బెదిరించే అరుపులు అరవడం, చచ్చినవాటిని కాదు చావుకు ఎదురుచూస్తున్న వాటినే పీక్కు తినడం, గుంపుకు నాయకత్వం వహించడం – ఎవరినీ ముందుకు రానివ్వకుండా జాగ్రత్త పడటం, బలవంతుడిదే రాజ్యమని వ్యవహరించటం, అన్నింటిమీద పెత్తనం చేసినా సింహంలాంటి వాటిని కొట్టాలన్న కోర్కె. ఎండ, వాన, గాలీ, ఉరుములు లెక్క చేయక ఎత్తులో విహరించే ఓ పక్షిని చూపిస్తుంది. దాని విహారానికి అడ్డులేదు. కానీ హఠాత్తుగా భయంకరమైన వర్షం. ప్రకృతి భీభత్సంలో చిక్కుకుంటుంది. పిడుగుపడి – ఎక్కడైతే వేల జంతువుల ఎముకలు పోగయివున్నాయో అక్కడే కాలిబడిపోతుంది.

"ఎట్లా బతికాడు! ఎటువంటి వాడికి ఇటువంటి చావా!" అని పక్షిరాజుకు సానుభూతి చెప్పాయి నేస్తాలు. "అట్లా బతికాడు కాబట్టే ఇట్లా చచ్చాడు" గుసగుసలాడాయి పిట్టలు. కొన్ని చిన్నగా తలాడించాయి. కొన్ని విననట్టే వుండిపోయాయి. సామ్యవాద భావజాలంలోకి నడిపించిన రచయిత్రి సామాజిక ప్రయోజనాభిలాష ధ్వని పూర్వకంగా ఉంది.

అలాగే కర్నూలు వాసి డా. చంద్రమౌళిని గారి 'తీరని దు:ఖం' కథ . ఇంకా రాజ్యంలో ముప్పూటలా బువ్వలేని బాలలున్నారన్న కఠోర సత్యాన్ని వెల్లడి చేసింది.

తన ఇంట్లో చిన్నాన్న మరణానికి తాను క్రుంగిపోతుంది. ఈ సందట్లో అశోక్ అనే విద్యార్థి, ఆమె ఎప్పుడు అన్నం తిని ఆ బాక్స్ మిగిలింది తనకిస్తుందా అని ఎదురుచూసే ఒక పేద కుర్రోడు అశోక్. తను అన్నం తినలేదని వాడికి బాధ కాదు. తింటేనే వాడికి బాధ. ఎందుకంటే తనకు మిగలదని. ఈ విషయం రచయిత్రిని మరింత కలతలోకి నెట్టేస్తుంది. నీళ్ళులేక బోరు పంపులతో పొలాలకు నీళ్ళుకట్టి, కరెంట్ షాక్‌తో మరణించిన బాబాయి వైనం బతుకు పోరాటమైతే – ఎప్పుడు ఎవరు పెడితే నాలుగు ముద్దలు తిని పొట్ట నింపుకుందామా! అన్న అశోక్‌ది మెతుకు పోరాటం – అనటం మనకు కంట తడి పెట్టిస్తుంది.

ఇలాంటి అనేక కథలు మన రాయలసీమ కథా రచయిత్రుల కలం నుండి వచ్చాయి. ఇంకా పదునైన కథలు రావలసి ఉంది. సామాజిక, ఆర్థిక, ప్రజాస్వామిక చైతన్యాన్ని నింపే కథనాలతో వచ్చే మంచి కథలకోసం ఎదురు చూద్దాం.

❖❖❖

SP Publications
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1,
2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

# కేంద్ర సాహితీ పీఠాన్ని అలంకరించిన తెలుగు సాహితీ సుమాలు

**దాక్టర్ పి.జయచంద్రుడు, తెలుగు అధ్యాపకులు, ఎస్.వి.సి.ఆర్.ప్రభుత్వ డిగ్రీకళాశాల, పలమనేరు.**

భారతదేశం బ్రిటిష్ పాలనా కాలంలో స్వేచ్ఛావాయువులను కోల్పోయి బానిసదేశంగా పరిణమించింది. ప్రపంచంలో ఎవరు పాలకులుకారు. ఎవరు పీడితులు కారు. కాలప్రభావంతో మార్పు సహజం. అజ్ఞానం విజ్ఞానంగా పరిణమింపజేస్తుంది కాలం. అలాంటి పరిణామాలనే ప్రపంచంలో ప్రతిదేశం చవిచూచి ఉంటాయి. అలాంటి దేశాలలో భారతదేశం ఒక్కటి. గొప్ప నాగరికత, సంస్కృతి ఉన్న భారతదేశం అనాదిగా స్వేచ్ఛా స్వాతంత్ర్యాలతో ఆనందదాయకమైన సామాజిక జీవనంతో అలరారుతూ వచ్చింది. మానవునిలో పుట్టిన స్వార్థపరమైన దుర్బుద్ధితో అమాయక ప్రజలు బానిసకు బలైపోయారు. అధికారం, మతం లాంటి పవిత్రాంశాలు స్వార్థ పరులవల్ల దుర్వినియోగం కాబడుతుంది. తద్వారా అమాయక ప్రజలు బానిసలవుతారు. కాలక్రమంలో విజ్ఞాన వికాసం వల్ల తిరుగుబాటు, విప్లవాలు చెలరేగి స్వాతంత్ర్యం సాధించడం జరుగుతుంది. అలాగే భారతదేశం కూడా దాదాపు రెండువందల సంవత్సరాలు బ్రిటిష్ పాలనలో మగ్గి చివరకు స్వాతంత్ర్యం సాధించింది. ఈ స్వాతంత్ర్య సాధనలో స్త్రీ, పురుషులందరూ భాగస్వాములే. స్వాతంత్ర్యానంతరం అలాంటి సమానత్వం వల్ల దేశం అభివృద్ధి సాధిస్తుంది. అలాగే భారతదేశం కూడా స్వాతంత్ర్యం పొంది డెబ్బై అయిదు సంవత్సరాలు పూర్తి చేసుకుంటూ అమృత భారత్‌గా ఎదుగుతున్నది. ఈ అమృత భారత్‌లో స్త్రీ, పురుషులందరూ తమతమ వంతు పాలుపంచుకున్నారు. స్త్రీలు పురుషులకు ఏమాత్రం తక్కువగాకుండా అన్ని రంగాలలో రాణిస్తూ అమృతభారత్‌లో భాగమైనారు. అమృత భారత్‌లో భాగస్వాములైన మహిళామూర్తులను అందునా కేంద్ర సాహిత్యరంగంలో ప్రత్యేక స్థానాన్ని పొందిన ఆంధ్ర సాహితీ మహిళా మూర్తుల సాహితీ సేవను స్మరించడం ఈ నా పత్రోద్దేశం.

కేంద్ర స్థాయిలో జ్ఞానపీఠ అవార్డు సాహితీరంగంలో అత్యున్నతమైన పురస్కారం. దాని తర్వాత కేంద్ర సాహితీఅకాడమీ అవార్డు సాహితీరంగంలో ఇచ్చే అత్యున్నత పురస్కారంగా చెప్పవచ్చు. జాతీయస్థాయిలో స్థానిక భాషల్లోని సాహిత్యాభివృద్ధిని ప్రోత్సహించడానికి 1954 సంవత్సరం నుండి కేంద్ర సాహితీఅకాడమీ అవార్డును ప్రదానం చేస్తున్నారు. అలాంటి కేంద్ర సాహితీఅకాడమీ అవార్డును సురవరం ప్రతాపరెడ్డి 'ఆంధ్రుల సాంఘిక చరిత్ర'కు 1955 సంవత్సరంలో మొట్టమొదటిసారిగా అందుకున్నారు. తర్వాత బులుసువెంకటేశ్వర్లు, విశ్వనాథ సత్యనారాయణ, గుర్రం జాషువా లాంటివారు ఎందరో సాహితీ మూర్తులను ఈ అవార్డు వరించింది. 1982వ సంవత్సరంలో మొట్టమొదటి సారిగా ఇల్లిందల సరస్వతీదేవి కేంద్ర సాహితీఅకాడమీ కైవసం చేసుకుని ఈ అవార్డును పొందిన తొలిమహిళగా చరిత్ర సృష్టించింది. తర్వాత 1992 సంవత్సరంలో మాలతీ చందూర్, 2005లో అబ్బూరి ఛాయాదేవి, 2013లో కాత్యాయనీ విద్మహే, 2015లో పోపూరి లలితకుమారి వంటి రచయిత్రులు కేంద్ర సాహితీఅకాడమీ అవార్డును పొందారు. వీరి సాహితీ సేవతో స్త్రీ సమాజంలో విప్లవాత్మకమైన మార్పు వచ్చిందని చెప్పవచ్చు. ఇప్పుడు కేంద్ర సాహితీ అకాడమీ అవార్డును పొందిన రచయిత్రుల గురించి తెలుసుకుందాం.

సమాజంలో సగమైన స్త్రీలు అనాదిగా అబలలుగా ముద్రవేయబడ్డారు. ఇది మాతృస్వామ్య వ్యవస్థపై పితృస్వామ్య వ్యవస్థ అణచివేతకు తార్కాణం. వేదాలు మొదలు స్త్రీలు పూజ్యనీయులని కీర్తింపబడుతూ సామాజిక

సమానత్వంలో స్త్రీ ఎప్పుడూ అట్టడుగేనని అందరికి తెలిసిన పచ్చినిజం. అనాదిగా స్త్రీ ఆకాశంలో సూదూరాన ఉన్న తారలా మిణుకుమిణుకుమంటూ తన అస్థిత్వాన్ని మాత్రం చాటుతూనే ఉందని చెప్పవచ్చు. ఆధునిక యుగంలో శాస్త్రసాంకేతిక రంగాలు అభివృద్ధి చెందిన తర్వాత పురాషాధారిత జీవితం నుండి స్వశక్తితో ఎదిగిన తర్వాత మహిళ అన్ని రంగాల్లో ముందడుగు వేస్తున్నదని చెప్పవచ్చు. అలాంటి ముందడుగు మహిళా సమాజాన్ని చైతన్యం చేస్తున్నది. పురుషులకు ఏమాత్రం తీసిపోమని పురుషులతో సమానంగా పోటిపడుతున్నది స్త్రీ జాతి. నేడు స్త్రీ మీద, స్త్రీ జాతి మీద జరుగుతున్న దౌర్జన్యాలను స్త్రీ వాదం ప్రశ్నిస్తున్నది. స్త్రీ స్వేచ్ఛకోసం, స్త్రీ సాధికారత కోసం స్త్రీవాదం, స్త్రీవాద రచయితలు, రచయిత్రులు తమ రచనలద్వారా కృషి చేస్తున్నారు. ఆ మార్గంలో స్త్రీ జాతిని ప్రోత్సహించడానికి ఇలాంటి అవార్డులు, పురస్కారాలు దోహదపడుతాయని చెప్పవచ్చు. 1982 సంవత్సరంలో ఇల్లిందల సరస్వతిదేవి 'స్వర్ణకమలాలు' అనే కథా సంపుటానికి కేంద్ర సాహితీ అకాడమీ అవార్డును పొందారు.

ఇల్లిందల సరస్వతీదేవి కోస్తాలో జన్మించి తెలంగాణలో మెట్టింది. ఈమె భర్త ఇల్లిందల సీతారాములు. ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసరు. తెలంగాణా జీవన విధానాన్ని అవగాహన చేసుకుని వారి జీవన విధానాన్ని చక్కగా ఆవిష్కరించింది. భర్త సహకారంతో స్వయం కృషితో ఇంగ్లీషు, హిందీ భాషలు నేర్చుకుని జర్నలిజంలో డిప్లమో పొందారు. ఈమె 250 కథలను, 5 నవలలను, 5 వ్యాస సంపుటాలను, జీవిత చరిత్రలను రచించారు. బాల సాహితీకారిణిగా నాటికలు, రేడియో నాటికలు రచించారు. కృష్ణాపత్రికలో 'ఇయంగేహే లక్ష్మీ', ఆంధ్రపత్రికలో 'వనితాలోకం' అనే శీర్షికన ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. వివిధ భాషల్లో నుంచి ఎన్నో పుస్తకాలను అనువదించారు. ఎన్నో కథా సంకలనాలను వెలువరించారు. కథల్లో మానవ సంబంధాలు, జీవన విలువలు చక్కగా చిత్రింపబడ్డాయి. 'స్వర్ణకమలాలు' రచన రాష్ట్ర సాహితీఅకాడమీ అవార్డును కూడా పొందింది. ఈ 'స్వర్ణకమలాలు' వంద కథల సంపుటి. 'కొండ మల్లెలు', చీకటిలో చెదరని మనిషి', 'ఎదిగిన కొడుకు', దగాపడ్డ డాక్టరమ్మ' స్వర్ణకమలాలు మొదలైన వంద కథల సంపుటి 'స్వర్ణకమలాలు' కథా సంపుటి. 1982 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ ఉత్తమ గ్రంథంగా స్వర్ణ కమలాలు గ్రంథాన్ని ప్రకటించింది. ఈ స్వర్ణ కమలాలులోని కథలు వర్గ భేదాల్ని కళ్ళకు కట్టినట్టు చిత్రించాయి. వరకట్నం మూలంగా అవివాహితులుగా ఉండిపోతున్న స్త్రీల దయనీయ జీవితాలను చూపించారు సరస్వతీదేవిగారు. ఈ కథల్లో ఇల్లిందల సరస్వతీదేవి స్త్రీల విద్యావంతులు, ఉద్యోగినులు కావాలని ఆకాంక్షించారు. అప్పుడే అనేక స్త్రీ సమస్యలకు పరిష్కార మార్గం ఏర్పడుతుందని ఆశించారు. ఈ కథల్లో ప్రతిచోట చైతన్యవంతమైన పాత్రలు మనకు కనిపిస్తాయి.

ఇల్లిందల సరస్వతీదేవి సాహిత్య సేవే కాకుండా తమవంతు సామాజిక సేవను కూడా అందించారు. 1934లో యల్లాప్రగడ సీతాకుమారితో కలసి హైదరాబాద్‌లో ఆంధ్ర యువతి మండలి స్థాపించి కార్యదర్శిగా, ఉపాధ్యక్షురాలిగా బాధ్యతలు నెరవేర్చారు. నేరస్తుల్లో పరివర్తన తీసుకు వచ్చేందుకు మూడేళ్ళపాటు జైలు విజిటర్‌గా పనిచేసారు.

మాలతీ చందూర్ కేంద్ర సాహితీ అకాడమీ అవార్డు పొందిన రెండవ తెలుగు రచయిత్రి. ఈమె 'హృదయనేత్రి' నవలకు గాను ఈ అవార్డును పొందింది. మాలతీ చందూర్ ప్రముఖ రచయిత్రి, కాలమిస్టు. ఈమె ఏలూరులో పుట్టి మద్రాసులో స్థిరపడింది. ఎస్ఎస్ఎల్‌సి మాత్రం చదివి మాలతి రచనారంగంలో తిరుగులేని రచయిత్రిగా ఎదిగింది. ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో స్త్రీలకోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా ఆంగ్ల నవలలను పరిచయం చేసేది. అంతేగాకుండా విదేశాల నుండి తిరిగి వచ్చిన

SP Publications
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1,
2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

వారి అనుభవాలను పత్రికల్లో రాయించడం చేసేవారు. ఈమె ప్రచురించిన వంట పుస్తకాలు నవదంపతులకు ఎంతగానో దోహదపడేవి. 'జవాబులు' శీర్షికతో రాసిన రచనలు స్త్రీ పురుషులరువురు చదివేవారు. వాటిని ప్రత్యేకంగా బైండింగులు వేయించుకునేవారు. ఈమె పాతిక నవలలు రాయడమేకాకుండా మూడు వందలకు పైగా రచనలను ఆంగ్లంలోకి అనువదించారు. నవలా రచయిత్రిగా, కాలమిస్ట్‌గా అనేక పురస్కారాలను అందుకున్నారు. 70వ దశకంలో కేంద్ర సెన్సారు బోర్డు సభ్యురాలిగా పనిచేశారు. తమిళభాషను నేర్చుకుని తమిళరచనలను కూడా తెలుగులోకి అనువదించారు.

మాలతీ నవలల్లో రేణుకాదేవి ఆత్మకథ, కాంచనమృగం, బతుకు నేర్పిన జాణ, జయలక్ష్మి, కృష్ణవేణి, శతాబ్ది సూరీడు, హృదయనేత్రి ప్రధానమైన నవలలు. వీరి నవలల్లో స్త్రీల సమస్యలే కాకుండా మధ్యతరగతి జీవితాలు కానవస్తాయి. శతాబ్దిసూరీడు నాలుగు తరాల్లో స్త్రీ జీవన విధానాల్లో వచ్చిన మార్పును చిత్రించింది. అబలగా ఉన్న స్త్రీ స్వశక్తితో సబలగా ఎదిగిందని, నేడు స్త్రీలు స్వేచ్ఛా జీవితాలను అనుభవిస్తున్నారని తెలియజేసే నవల. జీవితాంతం ఎంతో సాహితీ సేవ చేసిన మాలతి తన మరణాంతరం తన శరీరాన్ని మెడికల్ కాలేజీకి ఇచ్చి సామాజిక సేవ చేసింది.

మాలతీ చందూర్ తర్వాత 2005 సంవత్సరంలో అబ్బూరి ఛాయాదేవి 'తనమార్గం' కథానికలకు కేంద్ర సాహితీ అకాడమీ అవార్డును పొందారు. ఈమె ప్రముఖ స్త్రీవాద రచయిత్రి మరియు కథా రచయిత్రి. ఈమె రాజమహేంద్రవరంలో జన్మించారు. ఈమె భర్త అబ్బూరి వరదరాజేశ్వరరావు కూడా రచయితే. ఈమె నిజాం కళాశాలలో ఎం.ఎ.చదివేరోజుల్లో రచనలు ప్రారంభించింది. ఆమె తొలికథ 'అనుభూతి' కాలేజ్ మేగజైన్‌లో ప్రచురితమైంది. ఈమె కథల మధ్య తరగతి కుటుంబాలలోని స్త్రీలు ఎదుర్కొనే సమస్యలను చక్కగా ఆవిష్కరించాయి. పురుషాధిక్యతను లోబడిన స్త్రీల గురించి ఈమె కథలు రాసారు. వీరి కథల్లో బోన్‌సాయ్ బ్రతుకు, ప్రయాణం, సుఖాంతం, ఆఖరికి ఐదు నక్షత్రాలు, ఉడ్‌రోజ్ కథలు ప్రధానమైనవి. ఆడపిల్లల పెంపకంలోను, మగపిల్లల పెంపకంలోను వివక్షత చూపిస్తూ ఆడవాళ్ళ బతుకుల్ని బోన్సాయ్ చెట్టులా ఎదగనివ్వడం లేదని చెప్పే కథలు 'బోన్సాయ్ బతుకు' కథలు. 2000 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 10వ తరగతి పాఠ్యపుస్తకంలో చేర్చింది. 'సుఖాంతం' అనే కథ నేషనల్ బుక్‌ట్రస్ట్ వారి 'కథా భారతి' అనే సంకలనంలో 1932లో ప్రచురింపబడింది. ఛాయాదేవి వృత్తిరీత్యా న్యూఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో డిప్యూటీ లైబ్రేరియన్‌గా స్వచ్ఛంద పదవీ విరమణ పొందారు.

అబ్బూరి ఛాయాదేవి తర్వాత 2013వ సంవత్సరంలో కాత్యాయని విద్మహే 'సాహిత్యాకాశంలో సగం' అనే రచనకు కేంద్ర సాహితీఅకాడమీ అవార్డు పొందారు. ఈమె కాకతీయ విశ్వవిద్యాలయంలో ప్రొఫసర్‌గా పనిచేసారు. ఈమె ప్రసిద్ధ అభ్యుదయ రచయిత్రి. గొప్ప విమర్శనా రచయిత్రి. తండ్రి కాకతీయ విశ్వవిద్యాలయంలో ఆచార్యులు. తండ్రిలాగా తాను కూడా తెలుగు సాహిత్యాభివృద్ధి చేయాలన్న దృక్పథం కలిగిన సాహితాభిమాని. కాకతీయ విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పొంది అక్కడే ఆచార్యులుగా పనిచేశారు. పన్నెండు సంవత్సరాల వయస్సు నుండి సాహిత్యంపై అభిమానాన్ని పెంచుకున్న విద్మహే సమాజంలోని ప్రతి సమస్యను తన సాహిత్యంలో ఆవిష్కరించారు. సామాజికి సమస్యలతో పాటు స్త్రీవాద సమస్యలను తన రచనలో ఎక్కువ ప్రాధాన్యమిచ్చారు. అభ్యుదయ రచయిత్రికంటే గొప్ప స్త్రీవాద రచయితగా రాణించారు. తాను రాసిన 'సాహిత్యాకాశంలో సగం స్త్రీ' అని రచనకు విద్మహేకు కేంద్ర సాహితీ అకాడమీ అవార్డు లభించింది. ఈ గ్రంథాన్ని బండారు అచ్చమాంబ, వట్టికొండ విశాలాక్షి మరియు రంగవల్లి అనే తొలితరం స్త్రీవాద రచయిత్రులకు అంకితమిచ్చారు. 1982

నుండి మహిళా జన జీవన దృక్పథంతో సాహిత్య, విమర్శనా వ్యాసాలు రాసారు.

కేంద్ర సాహితీఅకాడమీ అవార్డు పొందిన ఐదవ తెలుగు సాహితీ మహిళా మూర్తి ఓల్గా. ఈమె అసలు పేరు పోపూరిలలిత కుమారి. స్త్రీవాద సాహిత్యానికి మూలవిరాట్‌గా ఓల్గాను పేర్కొనవచ్చు. రాజకీయ, సాహిత్యరంగపు చర్చల్లో స్త్రీవాద దృక్పథాన్ని ప్రవేశపెట్టిన రచయిత్రి. ఈమె కథలు, నవలలు, కవితలు రచించారు. వీరి రచనలపై చలం, కొడవటిగంటి కుటుంబరావు రచనల ప్రభావం మెండుగా ఉంటుంది. పత్రికలలో, సాహిత్యంలో, అనువాదాల్లో మహిళా హక్కులపై వివాదస్పద చర్చలు గావించారు. చలనచిత్ర రంగంలో మూడు చిత్రాలు నిర్మించి పురస్కారాలు పొందారు. ఈమె రచించిన 'స్వేచ్ఛ' నవల అనేక భారతీయ భాషల్లోకి అనువదింపబడింది. 1991 నుండి 1997 వరకు అస్మిత రిసోర్స్ సెంట్ ఫర్ విమెన్‌కు అధ్యక్షురాలిగా పనిచేశారు. ప్రస్తుత అస్మితలో జనరల్ సెక్రటరీగా పనిచేస్తున్నారు. ఈమె రచించిన పన్నెండు రచనలను అమెరికన్ లైబ్రరీ ఆఫ్ కాంగ్రెస్ వారు తమ సంగ్రహంలో చేర్చారు.

ఓల్గా రచించిన 'విముక్త' కథలకు 2015 సంవత్సరంలో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది. స్త్రీ సాధికారత సమకూర్చే పద్ధతిలో ఈ కథలను రాయడం జరిగింది. ఈ కథలను స్త్రీ స్వేచ్ఛకు అన్వేషణ, స్త్రీ సమస్యల నుండి విముక్తి ప్రతిపాదిస్తూ ఓల్గాగారు రచించారు. రచనలు సమాజంలోని ఆకృత్యాలను ఆపుతాయని భావిస్తారు. మనుషుల్లో సాహిత్యం మార్పు తీసుకొస్తుందని ఆశిస్తారు. స్త్రీవాదమే స్త్రీల సమస్యలను సాహిత్య రచనల్లో ఆవిష్కరిస్తాయని పేర్కొన్నారు. పితృస్వామ్య వ్యవస్థ నుండి స్త్రీలు చాలా కాలంగా కష్టాలకు, హింసలకు గురౌతున్నారని ఓల్గా రచనలు పేర్కొంటాయి. తొలి స్త్రీవాద కవితా సంకలనం ఓల్గా ఆధ్వర్యంలోనే వెలుగులోకి వచ్చింది.

ఇలా స్త్రీలకోసం, స్త్రీ సమస్యల పరిష్కారం కోసం రచయిత్రులు ఆధునిక యుగం నుండి రచనలు గావిస్తున్నారు. స్త్రీ స్వేచ్ఛను అణగదొక్కిన పురుషాధిక్యాన్ని అధికమించి ఉద్యమించిన కవిత్వం స్త్రీవాద కవిత్వం. వీరి పోరాటం పురుషభావజాలంపైనే గానీ పురుషుల మీద కాదని వీరి రచనలు సమాజానికి సందేశమిస్తున్నాయి. సమాజంలో మేము సైతమంటూ సమాజంలో మేము సగమంటూ సగర్వంగా సాహితీ వినీలాకాశంలో తారల్లా వెలుగొందుతున్నారు.

**పరిశీలనా గ్రంథాలు :**

1. తెలుగు సాహిత్య చరిత్ర – శాస్త్రి. ద్వా.నా
2. తెలుగు సాహిత్య సమీక్ష – నాగయ్య. జి
3. తెలుగు సాహిత్య చరిత్ర – సిమ్మన్న వెలమల
4. వీకీపీడియా................ తెలుగు భాషాంతరీకరణ

❖❖❖

SP Publications
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1,
2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

# ఆచార్య సమతా బి. దేశమానె స్వీయచరిత్ర "మాతంగి దివిటి – స్త్రీ సాధికారత"

**డాక్టర్ జి. శైలమ్మ, అసిస్టెంట్ ప్రొఫెసర్, డిపార్ట్మెంట్ ఆఫ్ పబ్లికేషన్స్, ద్రావిడ విశ్వవిద్యాలయం,కుప్పం.**

తెలుగు సాహిత్యంలో వెలువడిన అనేక ప్రక్రియల్లో ఆత్మకథ ఒకటి. ఆత్మకథలు వాస్తవికాంశాలను క్రోఢీకరించి, అనుభవాలను జ్ఞాపకాల గూళ్లు నుండి సేకరించి ఒకచోట చేర్చే ప్రక్రియకు పునాదులు వేసిన కవులు అనేకమంది వున్నారు. స్వీయచరిత్ర ప్రక్రియ ఆంగ్ల సాహిత్య ప్రభావంతో వచ్చింది. ఆత్మకథను రాయడమంటే కత్తిమీద సాములాంటిదే, స్వీయచరిత్రలో కల్పనకన్నా యథార్థమే నిభిడీకృథమై వుంటుంది. Truth is Strenger than fiction మానవుడు నిత్యజీవితంలో బ్రతకడం కోసం ఎన్నో రకాలుగా వేషభాషలు మారుతుంటాయి. ఒక వ్యక్తి జీవితానుభవాలు తరువాత తరానికి అందించడానికి జీవిత చరిత్రలు ఎంతో స్ఫూర్తినివ్వగలవు.

ఆత్మకథలు సాహిత్యం, రాజకీయ, సాంఘిక, ఆధ్యాత్మికపరమైనవిగా గద్య రూపంలో వచ్చాయి. జీవిత చరిత్రల్లో వ్యక్తుల జీవన గమనం, ఎదురైన సవాళ్లు, అనుభూతులకు ప్రాధాన్యం వుంటుంది. తెలుగులో కందుకూరి వీరేశలింగంపంతులు, చిలకమర్తి లక్ష్మీనరసింహం, శ్రీపాద సుబ్రమణ్య శాస్త్రి, శ్రీశ్రీ మొదలైన వారు స్వీయచరిత్రలు రాసుకొన్నారు. ఈ కోవకు చెందినదే ఆచార్య సమతా బి. దేశమానె స్వీయచరిత్ర. ఇది కన్నడలో వెలువడింది.

తెలుగు సాహిత్యంలోకి అనువాదం ద్వారా అనేక గ్రంథాలు వచ్చాయి. 'మాతంగి దివిటి' కన్నడ నుండి తెలుగుసేత ఆచార్య కొలకలూరి ఆశాజ్యోతిగారు తీసుకొచ్చారు.

**నామసార్థక్యం:** దురదృష్టమో, అదృష్టమోకాని సామాజికంగా వెనుకబడిన మాలమాదిగ కులాలలో ఇంటికొక బిడ్డను మాతంగిగా చేసి ఊరంతటికి ఉమ్మడి వ్యభిచారిని చేసే సంప్రదాయం వుంది. ఇది ఎప్పుడు వెలుగుతూనే వుంటుంది. ఈ వెలుగులో స్త్రీలు ఆర్థికంగా, సాంఘీకంగా కృంగిపోతున్నారు. తరాల నుండి వస్తున్న సంప్రదాయానికి స్వస్తి చెప్పి 'మాతంగి దివిటి' జ్ఞానానికి ప్రతీకగా నిలిపిన ఆదర్శ కుటుంబం సమతా బి. దేశమానెగారిది. చదువుకొని మంచి ఉద్యోగంలో స్థిరపడి తమజాతిలో నలిగిపోతున్న స్త్రీలకు, పిల్లలకు వెలుగుని విద్యావంతులను చేయ నడుంబిగించారు.

స్వాతంత్ర్యం వచ్చి ఇప్పటికి 75 ఏళ్లు అయింది. మన దేశంలో స్త్రీలు విద్యాపరంగా ముందున్నారా, వారు నిరంతరం ఎదుర్కొనే సామాజిక సమస్యలు, వాటి నెదుర్కొనే విధానం, ప్రగతిపథంలో వున్న మహిళలు స్ఫూర్తి ప్రధాతలు. పితృస్వామిక భావజాలం నిండుకున్న ప్రతిచోట మహిళది ద్వితీయ స్థానమే. తన ఉనికి కోసం, తన పిల్లల ఎదుగుదల కోసం చేసే పనులు కొందరికి ఏవగింపుగాను మరికొందరికి ఆనందంగాను వుండవచ్చు. 75 ఏళ్లు స్వాతంత్ర్యం ఫలాలను పొందాం. గాంధీ మహాత్ములుగారన్నట్టు స్త్రీ అర్ధరాత్రి ఒంటరిగా మనగలిగిన నాడే దేశానికి స్వాతంత్ర్యం లభించినట్టని తెలియజేశారు. కష్టాలకోర్చి, సంప్రదాయాలను పక్కన పెట్టి దేశాన్ని ముందుకు నడిపించిన వారిలో మహిళల స్థానం చెప్పుకోదగిందేనని చెప్పవచ్చు.

కర్ణాటక రాష్ట్రంలో వెనుకబడిన కులాలలోని స్త్రీలను మాతంగిగా చేసి ఆనందించే సంప్రదాయం వుంది. మాతంగి దివిటిని జ్ఞాన జ్యోతిగా మార్చి కుటుంబంలో వున్న తొమ్మిదిమంది సంతానాన్ని పెద్ద చదువులు

చదివించిన రత్నమ్మ, బాబురావుల కుటుంబ జీవన విధానానికి సాక్ష్యం వీరి కుమార్తె సమతా బి. దేశమానె రాసిన ఆత్మకథ నిదర్శనం.

దేశాన్ని బానిస సంకెళ్ల నుండి విడిపించాలనుకొనే గొప్ప దేశభక్తి కలిగిన బాబురావు చెప్పులుకుట్టే కుటుంబంలో జన్మించారు. చర్చిల్‌గేట్‌లో భారతీయులను బంధించి వందేమాతరం అని, గాంధీకి జై అని నినాదాలు చేస్తే వారిని బ్రిటీషువారు రహస్యంగా హింసించేవారు. వారిని బంధవిముక్తులను చేయాలని చర్చిల్‌గేట్ జైలును ఐదువందలకుపైగా భారతీయులను వెంట తీసుకొని వారికి బంధ విముక్తులను చేశారు. ఈ క్రమంలో బ్రిటీషువారు చేసిన దాడిలో గోడలకు వున్న ఇనుప తీగలు చుట్టుకొని, (పుట:12) గుచ్చుకొని అనేకమంది గాయాలపాలయ్యారు. ఇదే క్రమంలో ఒక కన్ను పోగొట్టుకున్నారు బాబురావు. ఈయన దేశభక్తికిమెచ్చి 'దేశమాన్య' అనే బిరుదును పొందారు. బొంబాయి నుండి ఈ వార్త కల్బుర్గికి చేరడానికి ఎంతో సమయం పట్టలేదు. బాబురావు దేశం గురించే ఆలోచించే దేశభక్తుడు.

రత్నమ్మ, బాబురావు దంపతులకు సమత నాలుగో సంతానంగా జన్మించారు. సమాజంలో అందరు సమానంగా వుండాలని సమతావాదంను మదిలో వుంచుకొని తల్లిదండ్రులు ఈ పేరు పెట్టడం విశేషం.

సమతదేశమానె అన్న హాస్టల్‌లో చదివేటప్పుడు రొట్టెలు ఎక్కువ పెట్టించుకొని హాస్టల్ గోడవతల విసిరేసి వార్డెన్‌కి తెలియకుండా వాటిని ఇంటికి చేర్చిన అన్న శ్రమ సమతా దేశమానె జీవితంలో మరచిపోని సంగతి.

"ఇంటిలో అన్నం అందరికీ సరిపోయేది కాదు. అన్న హాస్టల్లో భోంచేసి ఇరవై, ఇరవై ఐదు చపాతీలను షర్టులో దాచి రూముకొచ్చి పేపర్లో చుట్టి మిద్దెపై నుండి జోరుగా విసిరేవాడు. అది నేరుగా హాస్టల వెనుక ఉన్న కుప్పతొట్టిలో పడేది లేదా రోడ్డు మీద పడేది" పుట:64. ఆ రొట్టెలు ఇంటికి తీసుకెళితే వాటిని తిని కొద్దిరోజులు జీవించారు. చదువు మాత్రం ఎక్కడ ఆగలేదు. ఎనిమిది మంది తోబుట్టువులు చదువుని వెన్నంటి వున్నారు.

కొంతమంది దయతలచి ఇంట్లో వున్న అన్నం రొట్టెలు తల్లి రత్నమ్మకు దానం చేసేవారు వాటిని తినేవారు.

"ఎందుకే రత్నా! ఇన్ని రోజులుగా రాలేదు? వంట్లో బావుందా? పిల్లలు బాగున్నారా? అని పలకరించి ఇక్కడే ఉండు అంటూ లోపలికి వెళ్లి వేడి వేడి నాలుగు రొట్టెలు ఉల్లిపాయకూర, శెనక్కాయల పొడి వేసి తెచ్చి ఒడిలో వేసేవారు. మరొక ఇంట్లో నిన్ననో, మొన్ననో మిగిలిన కూర ఇచ్చేవారు. అది తింటుంటే గబ్బు వాసన వచ్చేది. నురుగు నురుగుగా ఉన్న పప్పుచారును ఎత్తి పడేద్దామన్నంత కోపం వచ్చేది. ఐనా ఎంత కోపమొచ్చినా మనస్సుమాట లెక్క చెయ్యకుండా ఎటువంటి వ్యతిరేకత లేనట్టుగా తినేవాళ్ళం" పుట:73. సరిపడినంత అన్నం, తినాలనుకున్న అన్నం వారికి లభించలేదు.

**బ్రతకడం కోసం చేసిన చిన్న చిన్న పనులు:**

శనక్కాయలు వలవడానికి వెళితే ఇరవై ఐదు పైసలు భోజనం లభిస్తుంది. అందుకోసం కూలీలతో కలసి సమతాదేశమానె వెళ్లేవారు.

"శరణమ్మ గౌడ ఉండేవారు. వాళ్ళ పొలంలో పండిన వేరుశనగ పంట లారీల్లో వాళ్ళ బంగళాకు వచ్చేది. వాటిని వలిచి గింజలు తీయడానికి గాజీపురం నుండి మనుషులను పిలిచేవారు. ఒక సేరు గింజలు వలిస్తే వాళ్ళు చారణా (ఇరవై ఐదు పైసలు) ఇచ్చేవాళ్లు, ముప్పై నలభై మంది కూలీలతోపాటు మేము కూడా గింజలు

వలవడానికి వెళ్ళేవాళ్ళం. నేను అందరికంటే గబగబా వలిచేదాన్ని ఎందుకంటే అక్కడే భోజనం పెట్టేవారు" పుట:57 ఇలా పని వుండే చోట పని చేయడానికి ఇష్టపడేది. తినడానికి శనక్కాయ పప్పులు దొరకడంతో రోజు శనక్కాయలు వలవడానికి వెళ్లేవారు.

ఇదే సమయంలో అంటరానితనమన్న అసమానతను చవిచూడటం జరిగింది. నీళ్లు తాగడానికి చేతుల్లోపోసేవారు.

"మేము దాహమై నీరు అడిగితే ఇతర పనులకు ఉపయోగించడానికి ఇనుప బారెల్లో ఉన్న నీటిని ఎర్రటి ప్లాస్టిక్ చెంబుతో మా నోటికి చేతులు పట్టండి అని చెబుతూ ఎత్తి పోసేవాళ్ళు. మేము పక్కకు రాగానే బూడిదతో ఆ చెంబును కడిగి వాళ్ళు కాళ్ళూ, చేతులు కడుక్కుని అంటు నుండి విముక్తులయ్యే వాళ్ళు" పుట:58. ఎందుకు ముట్టనీలేదో అర్థంకాని ఆ పసి వయసులో మరింత దగ్గరగా వెళ్ళాలని వారి చేతిని ముట్టాలని అనిపించేదని సమతాదేశమానె వాపోయారు.

Life and time are world's best teachers. Life teaches us to make good use of times and Time teaches us the value of life - APJ Abdul Kalam. జీవితం సమయం విలువైనవి. ఇవి నిరంతరం మనకు ఏదో ఒక విషయాన్ని బోధిస్తాయి.

సమతాదేశమానె దొరికిన ప్రతి అవకాశాన్ని వినియోగించుకొని తిండి, డబ్బులు సంపాదించుకునే వారు. ఈ రచన చదువుతుంటే చాల హృదయ విధారకమైనవి కనిపిస్తున్నాయి.

కల్లు తాగే తాతకు కల్లంగడికెళ్లి కల్లు తెచ్చిచ్చిన వారికి అరణా ఇస్తానని చెప్పడంతో ఆ తాత మనవళ్లుతో కలసి కల్లంగడికి వెళుతుంది. కల్లు బాటిల్స్ తీసుకొని డబ్బులిచ్చే వాడు కాదు. సమతా దేశమానె కష్టపడి కల్లు తెచ్చినప్పటికి తాత ఎంతో కొంత ఇచ్చేవాడు. ఒక్కోసారి అసలు ఇచ్చేవాడు కాదు.

"ఒక్కొక్కరికి చారణా..... చారణా.... అంతేకాదు మీకు బక్షీస్ ఇనాము ఇస్తాను అని చెప్పి పంపేవాడు. ఐతే ఆ తరువాత మమ్మల్ని పిలిచేవాడు కాదు. ఆ కల్లు తాగాక అది మరచిపోయేవాడు" పుట:61. దేశమానె జీవితంలో ఒక్కో అనుభవం నేర్పుతున్న పాఠాన్ని మదిలో దాచుకుంది.

పుస్తకాలు కొనడానికి డబ్బులు కావాలి. మరో తరగతికి వెళ్లాలంటే పుస్తకాలు చదివేసినవి కొనాలి. అందుకోసం 'కట్టెల అడితి' (కట్టెలమ్మే దుకాణం) కట్టెలు కొన్నవారు తమ కట్టెలను కూలీల చేత మోయించుకొనేవారు. సమతా దేశమానె కట్టెలు మోయడానికి వెళ్లింది. తలనొప్పి, మెడ తిప్పడానికి నొప్పి, చేతుల మీద మోసి చేతులు బొబ్బలు ఇలా అనేక బాధలు అనుభవించి కట్టెలు మోసి, అణాలు సంపాదించి ఆ డబ్బుతో పాత పుస్తకాలు కొని చదువు కొనసాగించేది.

"మండే ఎండలో రెండు చేతులూ చాచితే వాళ్ళు కట్టెలు పెట్టేవారు. అవి కదలకుండా, పడిపోకుండా జాగ్రత్తగా తీసుకెళ్ళే దాన్ని ఇలా కట్టెల అడితికి, ఇంటికీ తిరిగే దాన్ని కట్టెలన్నీ ఇంటి ముంగిట్లో వేసి డబ్బులు కోసం చేతులు చాచినప్పుడు చూసుకుంటే గుండె దడదడ కొట్టుకునేది. కళ్ళ నుండి నీరు చెంపల మీదుగా ధారాపాతంగా కారుతుండేది" పు:63. కట్టెలు మోసే పనైనా, కూరగాయలమ్మే పనైనా సిగ్గుపడకుండా చేసేది. కుటుంబానికి చేదోడు వాదోడుగా సమత దేశమానె నడుచుకున్నారు.

వేపగింజలు సేకరించి సబ్బుల ఫ్యాక్టరీలో ఇచ్చేవారు. వేపపళ్లను బయటవేస్తే వాటిని సమతా దేశమానె

తినేవారు. ఆకలి రుచెరగదన్నట్టు వేపపండు చేదు కూడా తియ్యగానే స్వీకరించడం గమనించాల్సిన విషయం.

అంతేకాదు దసరా సెలవులకు అందరు పిల్లలు ఆనందంగా ఆటలు ఆడుకుంటుంటే సమతా దేశమానె చెల్లి జాగృతి కలసి పండ్లును పల్లెల్లో అమ్మి డబ్బు తల్లికిచ్చేవారు. "అక్టోబరు నెలలో బడికి సెలవులు ప్రకటించాక పిల్లలందరూ సెలవులకు బంధువుల ఇళ్ళకు వెళ్లి ఆటపాటలతో గడిపేవారు. ఐతే నేను, జాగృతి మామిడిపళ్ళు సీతాఫలాలను అత్తర్ కాంపౌండ్, పాకీవాడ, జగతి, గాజీపురం ప్రాంతాలలో అమ్మి వచ్చిన డబ్బును అమ్మకు తెచ్చి ఇచ్చేవాళ్ళం" అమ్మ ఆ డబ్బు దాచి పండుగకు బట్టలు కొనేది" పుట:82. ఇలా ప్రతి పని చేస్తూ, చదువుకొంటూ ముందుకడుగేయడం అలవాటు చేసుకుంది.

పత్రికలకు తమవాడలో జరిగే విషయాలు, భూకంపం జరిగినప్పుడు ప్రాణాలు కోల్పోయిన సంగతులు, కథలుగా పత్రికలకు రాసేవారు. అవి ప్రచురించడం ద్వారా వచ్చే సొమ్ముతో చదువుకొనేవారు. "ఎంత కష్టమైన పనైనా, తినడానికి అన్నం లేకపోయినా ఐదు పది రూపాయల కోసం రోజంతా పత్రికా కార్యాలయంలో పని చేసేదాన్ని. సవాళ్ళు బతుకును ఆసక్తిదాయకంగా చేస్తాయి" పుట:91. సమతా స్వయం ఉపాధికోసం ప్రయత్నం చేస్తూ చదువుకొనసాగించేవారు. లాటరీ టికెట్ అమ్మి డబ్బు సంపాదించే పనిని రూపొందించుకొనుట. ఐదు పైసలకు ఐదు చీటీలు. చీటిని చించితే లోపల ఏ వస్తువు బొమ్మ వుంటే ఆ వస్తువునిచ్చే వారు. అలా లాటరీ టికెట్‌లు అమ్ముతూ వచ్చిన డబ్బుని తల్లికప్పగించేవారు. పుట:93.

ఒకరోజు కాలేజీ ఫీజు కట్టాల్సి వచ్చింది. తల్లి సమకూర్చలేకపోయింది. బట్టల దుకాణంలో రోజంతా పని చేసి వచ్చిన పది రూపాయలను కాలేజీలో ఫీజు కట్టింది.

**దేశమానె అక్క విజయలక్ష్మి:** ఈవిడ డాక్టరుగా చదువుతున్న తరుణంలో డబ్బు అవసరమైతే తల్లి తాళిబొట్టు అమ్మి వచ్చిన 1000 రూపాయలు చదువుకోసం వెచ్చించారు. అయితే విజయలక్ష్మిగారు తల్లి తాళిబొట్టు తీసివ్వడం తల్లిలోని త్యాగబుద్ధికి గుర్తుగా విజయలక్ష్మి జీవితాంతం అవివాహితగా వుండి క్యాన్సరు వైద్యురాలుగా ఉద్యోగం పొందారు. రిటైరు అయినా కూడా కర్ణాటక క్యాన్సర్ సొసైటి అధ్యక్షురాలిగా పని చేస్తూ వున్నారు.

మాదిగలు కుటుంబంలో ముందు పుట్టిన ఆడపిల్లను దేవదాసిగా చేసే ఆచారం వుంది. ఈ ఆచారానికి బలి చేయకుండా తండ్రి బాబురావు పిల్లలందరిని చదివిస్తారు. విజయలక్ష్మి పెద్దకూతురు డాక్టరుగా పని చేయడం విశేషం.

విజయలక్ష్మి కష్టాలను సహించి క్యాన్సర్ రోగులకు వైద్యం చేయడానికి తనకు వచ్చే నెల జీతం రోగులకు స్వస్థత కలిగే వరకు దగ్గరుండి చూసుకుంటున్నారు.

**దేశమానె తల్లి "రత్నమ్మ" :** దేశమానె తల్లి భర్త అడుగు జాడల్లో నడుస్తూ తన పిల్లలను సంప్రదాయాల పేరుతో జీవితాలను బలి చేయకుండా చదివించి ఒక స్థాయికి చేర్చింది.

తన కుమార్తె డాక్టరు అయితే మంచిదని ఎలా వుండాలో తన బిడ్డకు చెప్పిన మంచి మాటలు.

"బిడ్డా జగత్తులో చెడ్డ జనం ఎక్కువ ఉన్నారు. వళ్ళంతా కళ్ళుండాలి. జాగ్రత్తగా చదువుకోవాలి. ఇంటి గురించి ఎంత మాత్రం ఆలోచించకు. నువ్వు బాగ చదివి పెద్ద డాక్టరైతే అంతా సర్దుకుంటుంది" పుట:44.

రత్నమ్మ తన పిల్లలను చదివిస్తుందని ఇరుగుపొరుగు జనం సూటిపోటి మాటలతో నిరంతరం గొడవపడే

వారు. రత్నమ్మ మాత్రం మౌనంగా ముందుకెళ్లేవారు.

**మాతంగి దివిటి సాంప్రదాయం:**

సంవత్సరానికి రెండుసార్లు దసరా, హెూళి పున్నమి పండుగ సందర్భాలలో మాతంగి దివిటిని మాతంగులే వెలిగించి ఆకులతో శరీరాన్ని దుస్తులుగా కప్పుకుంటారు. వేప, జిల్లేడు ఆకులను స్త్రీ శరీరాకృతికి తగినట్టుగా అల్లి దేవదాసి స్త్రీ లేదా మొక్కు ఉన్న స్త్రీలు దాన్ని బట్టల్లాగ వళ్ళంతా చుట్టుకుంటారు. నెత్తిన దేవత నెత్తుకొని నడుస్తుంటే వెనక కోళ్లు, గొర్రెలు, మేకలు తీసుకొని వారి వెంటవెళతారు. దండోరాతో వచ్చిన స్త్రీలు వారి పాదాలకు మొక్కుతారు. మాతంగి స్త్రీలు దివిటీని ఎంతో భక్తిగా భావించి పట్టుకుంటారు.

మాతంగి పిల్లలకు జాంబవంతుని మనుమరాళ్ళకు మాత్రమే ఈ జాంబ దేశంలో వుండే అవకాశముందని నమ్మడం వల్ల తమకు పుట్టిన మొదటి ఆడపిల్లను మాతంగిని చేయాలని ఆచారాన్ని కొనసాగించేవారు. పుట:44

'మాతంగి దివిటీ'ని వెలిగించి ఆ వెలుగులో తమ కుటుంబాన్ని తీర్చిదిద్దుకున్న ఉన్నత కుటుంబం అభ్యుదయ భావాలకు నిలువెత్తు సాక్ష్యం మాతంగి దివిటీ. ఇందులో మాతంగులు లేరు. మాతంగులుగా మారి జీవితాన్ని కోల్పోయిన అనేకమందికి వెలుగును పంచుతూ సేవ చేస్తున్నారు. తల్లి చనిపోయిన తరువాత మాతంగి దివిటీని భక్తి భావంతో రత్నమ్మ పిల్లలందరు వెలిగిస్తారు.

**తలపెట్టిన మంచి పనులు:**

సమతా దేశమానె బడిని నిర్మించి మహిళలకు పాఠాలు చెప్పేవారు. తల్లి బళ్లో బోర్డు కట్టించి నీళ్లు తాగడానికి గ్లాసులు బిందెలు ఏర్పాటు చేశారు.

"ఇళ్లల్లో ఉన్న పేద స్త్రీలకు అదే బడిలో వారి ఆసక్తికి తగినట్టుగా శిక్షణ ఇవ్వడం కూడా ప్రారంభమైంది" పుట:89.

బడిని ఏర్పాటు చేస్తే అందరు చదువుకోగలుగుతారు. ఉద్యోగాలు వస్తాయి. ఊరు అభివృద్ధి చెందుతుందని భావించారు.

సమతా సోదరి జాగృతి 'నెరెహురె' మహిళా విదోద్దేశ "సహకార సంఘం" పేరుతో రూపొందించిన సంస్థకు తక్కువ రోజుల్లోనే గుర్తింపు లభించింది. మహిళలకు విద్యా, ఉపాధి, మంచి విషయాలను తెలియజేసేవారు.

"ఆరు వందల మంది దేవదాసీలను గుర్తించి వాళ్లకు సంక్షేమశాఖ నుండి ఫించను లభించేలా చేశాం" పుట:90. తమ జాతి పునరుద్ధరణ కోసం కుటుంబంలోనందరు ముందుకు పయనిస్తున్నారు.

మాతంగులుగా వుండాల్సిన కుటుంబంలో 'దివిటి' వెలుగుని జ్ఞాన జ్యోతిగా మార్చిన సమతా బి. దేశమానె కుటుంబం తోబుట్టువులు ఆదర్శప్రాయులు.

పేదరికం వీరి చదువుకి ఆటంకం కాలేదు. ఆచారం వీరి మీద పెత్తనం చేయలేదు. స్వాతంత్ర్య భారతదేశంలో మహిళలు కష్టాలను ఎదుర్కొంటున్నారు. కొందరు జయిస్తున్నారు. కొందరు అజ్ఞానపు ఊబిలో కూరుకుపోతున్నారు.

**కుటుంబ సభ్యులు:**

1. డా. విజయలక్ష్మి బి. దేశమానె, MBBS., MS (Mch) FAIS
2. అజేయ ఘోష్ బి. దేశమానె, M.A., LLB.
3. రాధ ఎ. దేశమానె, M.A., B.Ed., M.Phil.
4. శ్రీమతి యుగాంత్రి బి. దేశమానె శ్రీ అంబారావ్ బెళకోట
5. డా. సమతా దేశమానె, M.A., M.A., Ph.D., KAS
6. డా. చాంద్ రాం బి. గ్రోవర్, సీనియర్ సైంటిస్ట్, M.Sc., B.Ed., Ph.D.
7. డా. జాగృతి బి. దేశమానె, M.A., M.Phil., Ph.D.
8. డా. జగ్జీవన్ రాం కానపూర, M.Sc., Ph.D.
9. డా. నాగరత్న బి. దేశమానె, MSW, B.Ed., M.Phil., Ph.D.
10. డా. బి. ఇందుమతి దేశమానె శ్రీ నీలకంఠి హలసంగి, B.E., M.E., Ph.D.
11. డా. జయశ్రీ బి. దేశమానె ఆనందనాయుడు, M.A., Ph.D., KAS

❖❖❖

SP Publications
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1,
2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

# దళిత కథల్లో స్త్రీల హక్కుల సాధన

**కేశనపల్లి సోమరాజు, తెలుగు ఉపన్యాసకులు**

భారతదేశం గర్వించదగిన అంశాలు ఎన్ని ఉన్నాయో తలదించుకోవల్సిన అంశాలు కూడా ఉన్నాయి. అటువంటి వాటిలో ఒకటి దళిత సమస్య. దళితులు కూడా మనుషులేనని మనుధర్మాన్ని వ్యతిరేకించే ప్రయత్నాలు ప్రాచీన కాలం నుండి జరిగాయి. కొంతమంది సంఘసంస్కర్తలు, కవులు, హేతువాదులు తమ రచనల ద్వారాను, ఆచరణలోను అంటరానితనాన్ని, కులదురహంకారాన్ని నిరసించి చైతన్యం కల్గించారు. వీరి కృషి కారణంగా దళితుల జీవితం కొంత మెరుగుపడింది. కానీ ఆశించిన స్థాయిలో మార్పు / ఫలితం రాలేదు.

వలసపాలనలోను, స్వాతంత్ర్యానంతరం దళితుల రక్షణకోసం, అభివృద్ధికోసం అనేక అద్భుతమైన చట్టాలు, రాజ్యాంగ అవకాశాలు కల్పించారు. అయితే ఈ అవకాశాలను అమలుపరిచే పాలకులు, అధికారులు, వ్యక్తులు, వ్యవస్థలు కులానికి అతీతంగా లేరు. చివరకు న్యాయవ్యవస్థలోని మనుషులు కూడా కులానికి అతీతంగా లేరు. దాంతో చట్టాల స్ఫూర్తి నీరుగారిపోతుంది. దీంతో దళితుల జీవితాలలో మార్పు రాకపోవడమేగాక సమాజంలోని ప్రజలకు సమానత్వం (లోపించి) కొరవడింది. ఈ అసమానత్వం కారణంగా దళితుల్లో కొంతమంది యువకులు విద్యాజ్ఞానాన్ని సంపాదించి ఆ చైతన్యంతో తమ పునాదులు తెలుసుకొంటున్నారు. రచనల ద్వారా వివరిస్తూ విస్తృతంగా చైతన్యపరుస్తూ వస్తున్నారు. ఈ చైతన్యం వలన పట్టణాల్లో కొంత మార్పును తీసుకువచ్చింది. కానీ గ్రామాలలో నేటికి రావలస్సిన మార్పు రావడం లేదు. ముఖ్యంగా దళిత స్త్రీలకు సంబంధించినంత వరకు వారు ఈనాటికీ అన్నివిధాలుగా అణచబడుతూనే ఉన్నారు. పెత్తందారీ దోపిడీకి, ఆత్మగౌరవానికి, అణచివేతకు దారుణంగా గురవుతున్నారు. దళిత స్త్రీలు ఎన్ని రకాలుగా తమ హక్కులను కోల్పోయి సామాజిక పీడనకు గురవుతున్నారో, ఆధునికోత్తర సమాజంలోను, రాజకీయాలలో వచ్చిన మార్పుల కారణంగా వారిలో వాటిని సాధించే రాతిలో ఎలా తిరగబడుతున్నారో ప్రతిబింబించేవే ఈ దళిత స్త్రీల హక్కుల కథలు, నేను తీసుకున్న పదిహేడు కథల నుండి ఆరు రకాల హక్కులను సాధించడానికి ప్రయత్నించారని తెలుస్తుంది. అంటరానితనం ప్రధాన సమస్యయితే –

– ఉద్యోగావకాశాల్లో హక్కుల సాధన

– నీటి సమస్యల్లో భాగంగా సామాజిక/ సాంఘిక సమానత్వ సాధన

– నైతిక హక్కు

– పీడనాన్ని నిరోధించే హక్కు

– స్వేచ్ఛ / స్వాతంత్ర్యపు హక్కు

– సామాజిక న్యాయపు హక్కు

ఈ ఆరు రకాల హక్కుల సాధన ఈ కథానికల్లో కన్పిస్తుంది.

**కథల వర్గీకరణ :**

అంటరానితనం ప్రధాన సమస్యగా ఉద్యోగవకాశాల్లో హక్కుల సాధన కథలు – బండి నారాయణస్వామి రాసిన – హెచ్. సరస్వతి, ప్రశాంతం.

నీటి సమస్యలో భాగంగా సాంఘిక సమానత్వపు హక్కులను కోరుకునేవి ఇనాక్‌గారి – ఊరబావి, శాంతనారాయణ – జీవనాడులు, పాణి – కొత్తదారి, వి.ప్రతిమ – నీళ్ళు.

నైతిక హక్కును తెలిపేవి. పులికంటి కృష్ణారెడ్డి – సబ్బు, పి.రామకృష్ణారెడ్డి – కగ్రోడు సచ్చిపోయినాడు.

అగ్రవర్ణాల పీడనను నిరోధించే హక్కు – ఎం.కె. దేవకి గారి – ఆకలి, కండకావరం, కేతు విశ్వనాథరెడ్డి – చీకటినాడి వెలుగునెత్తురు.

స్వేచ్ఛా స్వాతంత్ర్యపు హక్కుకు సంబంధించినవి తుమ్మల రామకృష్ణ – ఊరి మద్దిస్తం, వి.ప్రతిమ – అడవిలో మొక్క

ప్రేమ, పెళ్ళి, మోసం సమస్యల్లో భాగంగా సామాజిక, ఆర్థిక న్యాయహక్కులు – వి.ఆర్.రాసానిగారి – రెక్కలగుర్రం, కేతువిశ్వనాథ రెడ్డి – అంతరం, సొదుం జయరాం – కళంకం, నిర్మలారాణి – మలుపు.

అగ్రవర్ణాలు నడిపే ప్రైవేటు విద్యా సంస్థల్లో దళితులకు జరిగే అన్యాయాన్ని స్పష్టం చేస్తుంది స్వామి గారి హెచ్.సరస్వతి కథ.

అన్ని విద్యార్హతలున్న దళిత స్త్రీ సరస్వతిని ప్రభుత్వ గ్రాంట్ ఇన్–ఎయిడ్ కారణంగా తప్పనిసరిగా ఉద్యోగంలో చేర్చుకోవలసి వస్తుంది. ఉద్యోగంలో చేరిన ఆమెకు ప్రమోషన్ రాకుండా ఎన్నో విధాలుగా అడ్డుకుంటారు.ఆమె అస్పృశ్యతను పిల్లలకు చెప్పి అనవసర అపోహలను కల్గిస్తారు. ఎన్ని అవాంతరాలను కల్గించినా ధైర్యంగా ఎలా ఎదుర్కొనిందో తనకు రావాల్సిన ప్రమోషన్‌ను ఎలా సాధించిందో వివరించే కథ. మొత్తంగా దళితుల చదువులు, ఉద్యోగాలు లభించి ఆర్థికంగా నిలదొక్కుకున్నా, సాంఘీకంగా, సాంస్కృతికంగా అవమానకర స్థితిలోనే ఉన్నారని చాటి చెప్పే కథ.

స్వామిగారే రాసిన మరొక కథ ప్రశాంతం. ఇది ఒక దళిత మహిళా ఉద్యోగి ఎదుర్కొనే సమస్యలకు ప్రతిబింబం. దళిత వర్గానికి చెందిన దుర్గమ్మ అంగన్‌వాడి సెంటర్లో ఆయాగా చేరుతుంది. కురవ కులానికి చెందిన క్రిష్ణప్ప రభస చేసి మాదిగలు వండితే తామెట్లా తినాలని, వండిన వంటను దిబ్బలో కుమ్మరిస్తాడు. గ్రామ పెద్ద తీర్పును దుర్గమ్మ అంగీకరించక ఈ ఆయమ్మ ఉద్యోగాన్ని నీవుగాని, మీ జేజి నాయన గాని ఇప్పించలేదు. నా ఉద్యోగం తీసేయమనడానికినువ్వువరని నిలదీస్తుంది. భర్త మధ్యలో కల్పించుకొని దుర్గమ్మకు తిట్లను,చెంపదెబ్బలకు గురిచేసినా లెక్కచెయ్యక తన ఉద్యోగాన్ని తాను నిలుపుకొంటుంది. అగ్రవర్ణాల చేత తక్కువగా చూడబడుతున్న బి.సి.లు మరోవైపు దళితులను హీనంగా చూస్తున్న సత్యం ఈ కథలో స్పష్టమవుతుంది. మార్పును కోరుకునే దళజత స్త్రీ ఇటు ఇంట్లోను, అటు ఇతర వర్ణాల మగవాళ్ళ చేత తిట్లకు, చెంపదెబ్బలకు గురవ్వడం మనకు కన్పించే మరో కోణం. ఈ విషయాన్ని దళిత స్త్రీవాద రచయిత చల్లపల్లి స్వరూపరాణిగారు 'కవిత్వాంశం'లో

ఏనాడు నా జీవితం

నాదిగా ఉండినది…?

ఇంట్లో మగవాడి కోసం

ఒక చెంపను దెబ్బ కొట్టగా

వీధిలోని కులహంకారం

మరో చెంపను ఛెళ్ళుమనిపించిందని"[1] చెప్పడం వాస్తవిక సత్యం.

నీటి సమస్యలో భాగంగా తీసుకున్న కథానికల్లో ఒకటి కొలకలూరి ఇనాక్‌గారి ఊరబావి. ఊరందరికీ చెందిన నీళ్ళబావిలో దళితులకు నీళ్ళు చేరుకునే హక్కు లేకుండా చేసిన అగ్రవర్ణాల మీద చిదంబరం భార్య తిరుగుబాటు చేస్తుంది. పశు కళేబరాన్ని బావిలో పడేసి తన నిరసనను తెలుపుతుంది. మనుషులందరికీ ప్రాణాధారమైన నీటి మీద కూడా అగ్రవర్ణాల ఆధిపత్యాన్ని దళిత మహిళ ఎదిరించింది. ఈ కథలో మరొక అంశం తమకు రావలస్సిన, దక్కవల్సిన అవకాశాలు, హక్కులు, సదుపాయాలు తిరగబడి పోరాటం ద్వారానే సాధించుకోవాలనే విషయాన్ని స్పష్టం చేస్తుంది.

ఆధునిక సమాజంలో వస్తున్న మార్పులవల్లగాని, ఉద్యమాలవల్ల, రాజకీయ అవసరాలకోసం గాని దళతుల అభివృద్ధి కోసం ప్రభుత్వాలు కొన్ని సంక్షేమ పథకాలను చేపడుతుంది. ప్రభుత్వం కల్పించిన సౌకర్యాల కారణంగాను, రిజర్వేషన్ల వలన విద్యనార్జించిన దళితుల్లో కొంత చైతన్యం కలిగింది. వీరి చైతన్యం కారణంగా ఆంధ్రదేశంలోని గ్రామీణ వ్యవస్థలో తిష్టవేసిన భూస్వాముల లేదా అగ్రవర్ణం వారి  ఆగడాలను, అధికార జులుంను ఎదిరించినపుడు జరిగే సంఘర్షణకు నిలువటద్దం శాంతి నారాయణగారి 'జీవనాడి' కథ. మెరవణిగా వస్తున్న దళితులను ఊర్లోకి రానివ్వకుండా దొడ్డిదారికి మళ్ళించడం కారణంగాను, బావిలోని నీళ్లను తీసుకెళ్ళడానికి నిరాకరించడం వలన దళిత స్త్రీలు, యువకులు తిరుగుబాటును ప్రదర్శిస్తారు. మరొక విషయం ప్రబుత్వాలు దళితులకోసం అమలు జరిపిన సంక్షేమ పథకాలను సైతం అగ్రవర్ధాల వారు దక్కనీయడం లేదని తెలుస్తుంది.

సమస్యల సాధనకు అభ్యర్థనలు, విజ్ఞప్తులుగాక తిరుగుబాటే పరిష్కార మార్గమని సూచించే కథ. ఎవరికి ఏమేమి హక్కులు, అవకాశాలు కావాలో, వారందరూ ఏకమై తిరుగుబాటు ద్వారానే సమస్యను తీర్చుకొని మీమీ హక్కులను సాధించుకోండని చెప్పే మరొక కథ పాణి గారి 'కొత్తదారి'.

దళిత సర్పంచ్ మల్లిక తన వాడకు నీళ్ళను రప్పించడంలో తాను పడిన అవమానలకు సాధక బాధలకు దర్పణమే ప్రతిమగారి 'నీళ్లు' కథ.

దళిత యువతుల మీద అగ్రవర్ణ యువకులు చూపించే బూటకపు ప్రేమకు, కల్లిబొల్లి మాటలకు లొంగి జీవితాలను బలిచేసుకోవద్దని, తమ బుద్ధికి, ఆలోచనకు పదునుపెట్టి వాస్తవికతతో స్వేచ్ఛగా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలేగాని గుడ్డిగా అగ్రవర్ణం వారిని నమ్మి తమ నైతికతను కోల్పోవద్దని తెలియజేసేదే పులికంటి కృష్ణారెడ్డి గారి 'సబ్బు' కథ. ఇందులో దళిత యువతి వరాలును పెద్దిరెడ్డి కొడుకు రమణ పెళ్ళి చేసుకంటానని పులుకగా "వారం రోజుల నుండి నాకు గాని, మావాడ యువకులకుగాని సబ్బు ఇవ్వలేదు. అయినా ఒక్కనాడైనా ఇదో యిందమ్మీ సబ్బు! ఆ నురగతోనే ఎందకట్లా సతమతమైపోతావ్? అవి మనసారా ఒక మాట అనలేకపోయారు. ఈ మాత్రం గుండెలేని మనిషి పెండ్లి చేసుకుంటాడా బాబూ పెండ్లి" అంటూ

అసలు మీ మనసుల్లో మురికి తరతరాలుగా పేరుకుపోయింది. ఆ మురికిని కడగాలంటంతే ఈ సబ్బులు పనికిరావు. మనసుల్ని కడిగే సబ్బులు తయారుకావాల.దీనికింకా చాలా సమయం పడుతుందని పలికి తన అభిప్రాయాన్ని కుండబద్దలు కొట్టి తన నైతికతను చాటుకొంది వరాలు.

పి.రామకృష్ణారెడ్డిగారి 'కర్రోడు సచ్చిపోయినాడు' కథలో 'బోడి' తనను కొట్టడానికి చెయ్యెత్తిన నాయుడమ్మను చూపుతోనే నిలిపేసింది. ఆ నిశితమైన చూపు వెనుక బోడి వ్యథార్థగాథ ఉందనేది స్పష్టం. ఆ చూపు నాయుడమ్మ అనైతికతను ప్రశ్నించేదిగా నిలదీస్తున్నట్లుగా ఉందని తెలుసుకోవచ్చు.

పీడడను నిరోధించే కథల్లో భాగంగా ఎం.కె.దేవకి గారి 'కండకావరం' ఒకటి. ఇందులో కుల, ధనబలంతో కండ్లు కావరమెక్కి, కనిపించిన ఆడదాన్నెల్లా లొంగదీసుకునే కామారెడ్డిని కాలే కొరివికట్టెతో కస్తూరి ఎలా దెబ్బ కొట్టిందో ఆడవాళ్ళవైపు కన్నెత్తి చూడకుండా కామారెడ్డి పీడనను వదిలించింది.

కేతు విశ్వనాథరెడ్డి గారి 'చీకటినాడి వెలుగు నెత్తురు' లో సుబ్బులు రెడ్డి దోపిడీని అందరి ముందు బయటపెట్టి శ్రమకు తగిన కూలీని నిర్ణయించేటట్లు చేస్తుంది.

దేవకిగారి 'ఆకలి'లో తన సంసారాన్ని గుల్ల చేస్తున్న తాగుబోతు భర్త పీడనను ఎలా వదిలించుకుందో వివరిస్తుంది.

ఇలా కస్తూరి, సుబ్బులు, నీలమ్మ వంటి స్త్రీ పాత్రల ద్వారా ఎటువంటి పీడననైనా ధైర్యం, తెగింపు ఉండాలేగానీ తిరుగుబాటు ద్వారా తమకు రావల్సిన హక్కులను సాధించుకోవచ్చని తెలియజేస్తున్నాడు.

తుమ్మల రామకృష్ణగారి 'ఊరిమద్దిస్తం'లో తాగుబోతు భర్త బాధ్యతారాహితాన్ని పంచాయితీ పెద్దల ముందు బహిరంగపరచి తాను స్వేచ్ఛగా జీవించాలని కోరుకుంటున్నానని తెగేసి చెప్పి తన హక్కును తాను సాధించింది నాగమ్మ.

ప్రతిమగారి 'అడవిలో మొక్క'లో జ్యోతి అనే బాలిక తరాల నుండి సాగుతున్న చాకిరీ బతుక్కు అడ్డుకట్ట వేస్తుంది. తాను చదువుకొని ఈ అన్యాయానికి తాను వెళ్ళక, తన చెల్లెల్ని వెళ్ళనీక స్వేచ్ఛగా తన ఇష్టానుసారం జీవించడానికి పూనుకొందని తెలుపుతుంది.

అగ్రవర్ణ యువకులు ప్రేమ పేరుతో దళిత యువతుల్ని ఎలా వంచిస్తున్నారో వివరించేవే ప్రేమ పెళ్ళి కథలు. కేతు విశ్వనాథరెడ్డి గారి 'అంతరం'లో అగ్రవర్ణ యువకుని మోసానికి బలైపోయిన దళిత స్త్రీని గురించి తెలుసుకొని తాను ఆ ఊబిలో పడకుండా చైతన్యమైన పాత్ర అంతర. తన ప్రియుడితో "ప్రేమ అనేది ఇచ్చి పుచ్చుకునేది. దానికి అంటరానితనం అడ్డుకారాదనే సామాజిక న్యాయాన్ని కోరుతుంది". ఆ యువకుడితో పెళ్ళిని తెగతెంపులు చేసుకొంటుంది.

సొదుం జయరాంగారి 'కళంకం' కథలో అగ్రకుల యువకుల వంచనకు గురైన ఒక దళిత యువతి కథ. తనాలాంటి వారి జీవితం పతనమైపోకుండా ఉండాలంటే సమాజంలోని పెద్దలు కులమనే సంకుచిత మనస్తత్వాన్ని వీడి ప్రతి ఒక్కరి అభ్యుదయం కోరుకునే స్థితి ఏర్పడినప్పుడే తమకు న్యాయం జరుగుతుందని వివరించే కథ. రాసానిగారి 'రెక్కల గుర్రం'లో అగ్రకులానికి చెందిన సుందరం చేతిలో నీలమ్మ మోసపోతే, తనను మోసం చేసి గర్భవతిని చేసిన అగ్రకుల యువకుడిపై తిరుగుబాటు చేసి, తన వంచనకు పరిహారాన్ని

సాధించిన కథ నిర్మలారాణి గారి 'మలుపు' పుట్టిన బిడ్డకు ఆస్తిలో వాటను, పెంపకం బాధ్యతను సైతం పూర్తిగా తండ్రికే అప్పగించి తాను స్వేచ్ఛను, న్యాయాన్ని పొందుతుంది. సమానత్వాన్ని, వివాహ స్వేచ్ఛను,ఆర్థిక సమానత్వాన్ని సాధించాలని చాటిచెప్పే కథ 'మలుపు'.

ఈ ఆధునికోత్తర కాలంలో ప్రేమ వివాహాలు జరిగి కొంత మేర సాంఘిక సమానత్వం కన్పిస్తుంది. కానీ పూర్తి స్థాయిలో సాంఘిక సమానత్వం జరగడం లేదు. కారణం ఈ ప్రేమ వివాహాల లక్ష్యం కుల నిర్మూలన కాకపోవడమే. ఆర్థికంగాను, రాజకీయంగాను మెరుగ్గా ఉన్న దళితులను పెళ్ళి చేసుకోవడానికి ముందుకొస్తున్నారు. దీనికి తోడు ప్రభుత్వం సైతం కొంత చేయూతను, సదుపాయాలను కల్పిస్తే మరింత సాంఘిక సమానత్వం చేకూరడానికి అవకాశం ఉంది.

**ముగింపు :**

సమాజంలో ఉండే ప్రజలందరూ సుఖంగా జీవించాలంటే ముందుగా మన వ్యవస్థలో ఉన్న సాంఘిక, ఆర్థిక, రాజకీయ అసమానతలు రూపుమాపాలి. ఇవి రూపుమాపాలి, అంటే కఠినమైన చట్టాలు అమలుజరపాలి. చట్టాలు సైతం నీరుగారే స్థితి ఉంది కనుక మానవుని ఆలోచనా విధానంలో మార్పు రావాలి. సాటి మనిషిని మనిషిగా చూసే దృక్పథం అలవడాలి. ప్రతి ఒక్కరి హక్కులను, అవకాశాలను గౌరవించేస్థితి రావాలి. అప్పుడే ఈ సమాజం నాగరిక సమాజం అన్పించుకొంటుంది. సమానత్వం లేకుండా మిగిలినవి ఎన్ని ఉన్నా అది అనాగరిక సమాజమే అన్పించుకుంటుంది. కనుక ప్రతి ఒక్కరు నాగరరికులుగా జీవించడానికి ప్రయత్నించవల్సిందిగా కోరుకుంటున్నాను.

**ఆధార గ్రంథాలు:**

1. కొలకలూరి ఇనాక్ గారి కథలు.

2. బండినారాయణస్వామి గారి కథలు.

3. పులికంటి కృష్ణారెడ్డి గారి కథలు.

4. కేతు విశ్వనాథరెడ్డి కథలు.

❖❖❖

SP Publications
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1,
2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

# "భిన్న రంగాలలో మహిళలు"

**షేక్ షానాజ్ బేగం, తెలుగు అధ్యాపకురాలు, టి.ఆర్.ఆర్.ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కందుకూరు, SPSRనెల్లూరు జిల్లా.**

పితా రక్షంతి కౌమారే భర్తా రక్షంతి యౌవనే
పుత్రస్తు వార్ధక్యే వర్తే, నస్త్రీ స్వాతంత్ర్య మర్హతి
'అస్వతంత్రా ధర్మేస్త్రీ'

అన్న నుడులు భారతీయులకు చిరపరిచితం. దీనికి కారణం అనాదిగా కుమార్తెగా, భార్యగా, తల్లిగా పురుషునిపై ఆధారపడి వారి ఆజ్ఞానువర్తిగా చరించటమే. స్మృతుల్లో, శాస్త్రాల్లో వారికి నిర్ణయించబడిన పరిధి యిదే. వ్యక్తిగతంగా స్త్రీకి సంఘంలో, రాజకీయాల్లో మధ్యయుగం దాకా స్థానం లేదనే చెప్పవచ్చు. ఆర్థిక స్వాతంత్ర్యం అంతంత పాటిదే. ఇది స్త్రీ సామాన్యపరిస్థితి. కాని యే కాలంలోనూ కొంతమంది స్త్రీలు అన్ని రంగాలలోను, వేదాంత, మత, సాహిత్య, కళ, సాంఘిక, రాజకీయరంగాల్లో యీ పరిధులని ఛేదించుకుని ముందంజవేశారు. వీరిని యే శాస్త్రాలు, చట్టాలు ఆపలేకపోయాయి.

వేదాలని స్త్రీ దరిచేరరాదన్నారు. కాని వేదాల్లో కొన్ని ఋక్కులనే రచించిన స్త్రీలువున్నారు, లోపాముద్ర, యమి, ఆపాత, ఘోష మొదలైనవారు. వీరు ఋషులతో సమానంగా 'ఋషిక' లనబడేవారు. బ్రహ్మావాదినులుగా చలామణి అయినారు. మైత్రేయి, గార్గి, వాచక్నవి ఈ కోవకు చెందినవారు. గార్గి యాజ్ఞవల్క్యుడితో జనకుని నిండు సభలో బ్రహ్మవిద్యలో లోతుగా చర్చించి తనకంటూ ఒక స్థానం కల్పించుకుంది.

రామాయణ, భారతకాలంలో స్త్రీలు బ్రహ్మవిద్యేగాక అస్త్రవిద్యలో ఆరితేరారు. రామాయణ కాలంలో స్త్రీలు యుద్ధవిద్య నిపుణులైనారు. కైకేయి ఒక ఉదాహరణ. ద్వాపరయుగంలో సత్యభామా, ప్రమీలా మొదలైనవారు. భారతంలో ద్రౌపది ప్రశ్నల కెవరూ జవాబుచెప్పలేకపోయారు. మహాభాష్యంలో పతంజలి 'శాక్తకి' అని శూలపాణులైన స్త్రీలను పేర్కొన్నారు. చంద్రగుప్త మౌర్యుని కాలంలో రాజుకు అంగరక్షకులుగా ఆయుధపాణులైన స్త్రీలు పహారా కాసేవారని మెగస్తనీస్ చెప్పివున్నాడు. కౌటిల్యుడు సేవల గురించి చెప్తూ స్త్రీ విలుకత్తెలు గూడా ఉన్నారని చెప్పాడు. రాజుకు అంగరక్షకులుగా స్త్రీలుండటం విజయనగర రాజుల కాలం వరకూ ఆచారంగా ఉన్నది.

జగద్గురు శంకరాచార్యుల వారితో చర్చలకు దిగిన మండనమిశ్రుడు ఓడిపోగా ఆయన భార్య ఉభయ భారతీదేవి ఆచార్యులనే ఓడించిందంటారు. ఆ భారతి పేరునే ప్రతి శంకరస్వాములు చివరన పెట్టుకుంటారు అని నానుడి. ఆంధ్రప్రదేశంలోని ప్రతి రాజవంశ చరిత్రలోనూ రాణివాసపు స్త్రీలైతేనేమి, సామాన్య స్త్రీలైతేనేమి పేరెన్నదగ్గవారు యెంతమందో వున్నారు. అలాంటి వారిలో చాంద్‌బీబి, రజియా సుల్తానా, నూర్జహాన్, ఝాన్సీ లక్ష్మీబాయి, రుద్రమదేవి మొదలైన మహిళామణులెందరో తమ శక్తిసామర్థ్యాలతో తమ ప్రతిభను చాటుకున్నారు.

తరాలు మారి, యుగాలు మారి ఆధునిక యుగ ప్రారంభం వరకు స్త్రీలు అనేక సమస్యలను ఎదుర్కొన్నారు. అవి ముఖ్యంగా బాల్య వివాహాలు, నిరక్షరాస్యతా, దేవదాసీ వ్యవస్థ, సతీసహగమనం, కన్యాశుల్కం, జండర్ వివక్ష, కులనిర్మాణం, మూఢనమ్మకాలు వంటివి. 16వ శతాబ్దంలో భక్తి ఉద్యమ ప్రభావం వల్ల వైదిక కర్మకాండలను బ్రాహ్మణుల అగ్రకులాల ఆధిపత్యాన్ని సవాలు చేసింది. త్యాగరాజు, శ్యామశాస్త్రి వంటివారు సంగీతాన్ని ప్రజారంజకం చేసి కొత్త అర్థాలను ఇస్తే తాళ్ళపాక తిమ్మక్క, ముద్దుపళని, తరిగొండ వెంగమాంబ మొ॥ వారు

భక్తి ఉద్యమంలోనూ, రచనా వ్యాసాంగంలోనూ పురుషులతో సమాన స్థాయిలో నిలబడి సాధారణ ప్రతిఘటనతో తమ ప్రత్యేక స్వరాలను వినిపించారు.

బ్రిటీష్ వారి రాకతో భారతీయుల ఆలోచనా ధృక్పథంలో ఎన్నో మార్పులు వచ్చాయి. సమాజంలో పాతుకుపోయిన మూఢాచారాలను దూరం చేయడానికి సంస్కర్తలు ముందుకొచ్చారు. స్త్రీలు తమ దుస్థితికి కారణం విద్య లేకపోవడం గ్రహించారు. ఆంగ్లేయులు క్రైస్తవ మతవ్యాప్తి కోసం ఏర్పాటు చేసిన మిషనరీలలోనికి, శూద్రులుగా, అంటరానివారిగా, లింగవివక్షతకు గురి అవుతున్న స్త్రీలు, వితంతువులు ఆశ్రయించారు. అలా మిషనరీలను ఆశ్రయించిన వారిలో ప్రధమస్థానం స్త్రీలదే. లండన్ మిషనరీ సొసైటీ విశాఖపట్నంలో ఒక బాలికా పాఠశాలను 1822 కడపలో, గుంటూరులో బాలికల పాఠశాలలనే కాకుండా అనేక ఆరోగ్య కేంద్రాలను, కళాశాల లను స్థాపించినారు.

ఆంధ్రదేశంలో సంస్కర్తగా పేరు తెచ్చుకున్న వీరేశలింగం జీవిత చరిత్రలో స్త్రీల తిరుగుబాట్లు చేసిన సంఘటనలు చాలా కనిపిస్తాయి. కందుకూరి వీరేశలింగం స్త్రీ విద్య, వితంతు పునర్వివాహాల కోసం కృషి చేస్తున్న సమయంలో చాలామంది స్త్రీలు వితంతు వివాహాలు చేసుకోవడానికి వేల మైళ్ళ నుండి ముందుకొచ్చారు. కందుకూరి ఆనాటి మేధావులైన రచయితలు తమతమ రచనల ద్వారా స్త్రీల జీవితాలలో వెలుగులు తేవాలని ప్రయత్నించారు కందుకూరి వీరేశలింగం పంతులు, రఘుపతి వెంకటరత్నం నాయుడు, బ్రహ్మసమాజ స్థాపన వల్ల సమాజంలో మార్పును తీసుకురావాలనే ఉద్దేశ్యంతో స్త్రీవిద్యకు నడుంకట్టారు. సంస్కర్తల రచనల ప్రభావం వల్ల కొంతమంది స్త్రీల ఆలోచనా దృక్పధంలో మార్పులు వచ్చి, స్త్రీలు చదువుకుంటూ అన్ని రంగాలలో రాణిస్తూ హక్కులను పొందటం కోసం పోరాటాలు చేసి, హక్కులను సాధించుకోవడంతో పాటు భిన్న రంగాలలో అద్వితీయమైన ప్రతిభ చూపిస్తూ ఆకాశంలో సగభాగమైన స్త్రీలు అన్ని రంగాలలో కూడా పురుషులతో సమానమే అని నిరూపించుకున్నారు. ఎన్నో కష్టనష్టాల కోర్చి సమాజాన్ని ఎదిరించి మెప్పించి దేశానికి, రాష్ట్రానికి పేరు తెచ్చిన మహిళామణులను పరిచయం చేయడమే ఈ వ్యాస ముఖ్య ఉద్దేశ్యం.

**సావిత్రి బాయ్ పూలే :**

సావిత్రికి చిన్నవయసులోనే జ్యోతిబా పూలేతో వివాహం జరిగింది. సంస్కరణ భావాలు కలిగిన జ్యోతిబా పూలే సమాజాన్ని ఉద్ధరించాలని, స్త్రీలను విద్యావంతులుగా చేయాలని భావించి తన భార్యనే ముందుగా చదివించి, ఒక పాఠశాలను స్థాపించి, ఆమెను ఉపాధ్యాయిని చేశారు. మహిళలను పశువులకంటే దారుణంగా చూసే రోజుల్లో భర్త స్థాపించిన బాలికా పాఠశాలకు వెళ్ళేటప్పుడు, వచ్చేటప్పుడు ఆమెచీర మీద ప్రతిరోజు పేడతో, మట్టితో కొట్టేవారు. అయినా ఆమె వెనుకంజ వేయక చీర మార్చుకొని వెళ్ళి పాఠాలు చెప్పారు. వితంతువులకు గుండు చేయించే అనాచారం ఆరోజుల్లో ఉంది. అందుకే ఆమె క్షురకులను ప్రేరేపించి, చైతన్యాన్ని కలిగించి, గుండు గీయకుండా నిరాకరించే విధంగా చేశారు. వితంతువులకు పునర్వివాహాలు జరిపించారు. మహారాష్ట్రలో ప్లేగు వ్యాధి ప్రబలి భర్త మరణించినా వారు ప్రారంభించిన సంస్కరణలను ఈమె మానలేదు. మరలా ప్లేగు వ్యాధి ప్రబలినపుడు అవిశ్రాంతంగా సేవచేసి, ప్లేగు మహమ్మారికి బలైన మహిళా సామాజిక వేత్త, సామాజిక ఉద్యమ కారిణి సావిత్రి బాయ్ పూలే. 2014లో ఆమె గౌరవార్ధం పూణే విశ్వవిద్యాలయానికి ఆమె పేరు పెట్టారు.

**కందుకూరి రాజ్యలక్ష్మి :**

ఆంధ్రరాష్ట్రంలో సంఘసంస్కరణకు నడుం కట్టిన స్త్రీలలో కందుకూరి రాజ్యలక్ష్మి ప్రధములు. స్త్రీవిద్య

అనే మాట విడ్డూరంగా భావించే రోజుల్లోనే మేనమామ ప్రోత్సాహతో బడికి వెళ్ళి చదువుకున్నారు. 8వ యేట వీరేశలింగంతో వివాహం జరిగింది. ఈమె చిన్నప్పటి నుండి ధైర్యవంతురాలు. దానితోపాటు భర్త సహకారం ఉండటం వలన స్త్రీలకు విద్య నేర్పేవారు. వితంతువులను ఆదరించి వివాహాలు చేయించడమే కాకుండా స్త్రీలకోసం ప్రార్ధనా సమాజాన్ని స్థాపించారు. పూర్వం ఉన్న దురాచారాలను రూపుమాపటానికి ఉద్యమాలు చేసి వాటిని రూపుమాపడానికి చేసే ప్రయత్నాలలో వచ్చే సమస్యలను త్రిప్పికొట్టి తొలి వితంతు వివాహాన్ని జరిపించిన ఘనత రాజ్యలక్ష్మి గారికే దక్కుతుంది.

**సరోజిని నాయుడు :**

సరోజిని తల్లిదండ్రులు బెంగాలీ వారైనా హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. ఆమె లండన్ కింగ్స్, కేంబ్రిడ్జ్ కళాశాలలో చదువుకున్నారు. సరోజిని మధుర కవితలు రాయడం వల్ల నైటింగేల్ ఆఫ్ ఇండియా అనే పేరును సంపాదించుకున్నారు. గోవిందరాజులు నాయుడుతో కులాంతర వివాహం చేసుకొని, జాతీయోద్యమంలో పాల్గొని 'స్వరాజ్య' నినాదంతో భారతదేశమంతటా పర్యటించి 1925 సం॥ కాన్పూరులో జరిగిన కాంగ్రెస్ మహాసభలకు అధ్యక్షత వహించారు. 1937లో ఎన్నికలలో పాల్గొని ప్రచారం చేశారు. మంచి వక్త. తన ఉపన్యాసాలతో ప్రజలను జాగృతం చేశారు. ఉప్పుసత్యాగ్రహంలో గాంధీజీతో పాటు దండి వెళ్ళి అక్కడ అరెస్టయ్యారు. 1942లో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమంలో అరెస్టయ్యారు. దేశం స్వాతంత్రం తర్వాత సంయుక్త రాష్ట్రాల గవర్నర్‌గా పనిచేశారు.

**భండారు అచ్చమాంబ :**

తెలుగులో తొలి కథ స్త్రీల చరిత్ర రాసిన ఘనత భండారు అచ్చమాంబ గారు. కొమర్రాజు లక్ష్మణరావుకు సోదరియైన అచ్చమాంబగారు తన స్వయంకృషితో సంస్కృత శాస్త్రాదులతో పాటు హిందీ, మరాఠీ భాషలపై పట్టు సాధించారు. స్త్రీలు విద్య నేర్చుకోవాలని స్త్రీవిద్య, ధనత్రయోదశి వంటి కథలతోపాటు అనేక రచనలు చేయడమే కాకుండా ఆంధ్రదేశమంతటా పర్యటించి ఉపన్యాసాలిచ్చారు. 1902లో బృందావన స్త్రీల సమాజాన్ని స్థాపించడమే కాకుండా ఆంధ్రదేశంలో మహిళా ఉద్యమానికి కృషి చేసిన మొదటివ్యక్తి భండారు అచ్చమాంబ. అబలా సచ్చరితా రత్నమాల పేరుతో ఆమె రాసిన పుస్తకంలో, అనేక చారిత్రక దశలలో ప్రసిద్ధికెక్కిన స్త్రీల జీవిత విశేషాలను ప్రచురించారు. హిందూ సుందరి అనే పత్రికలో వ్యాసాలు అనేకం రాశారు.

**దేశబాంధవి దువ్వూరి సుబ్బమ్మ :**

పదేళ్ళకే వైధవ్యాన్ని పొంది బ్రాహ్మణ కుటుంబంలో పుట్టిన దువ్వూరి సుబ్బమ్మ అందరిలా దయనీయమైన జీవితాన్ని జీవించక స్వాతంత్రోద్యమంలో 1921లో జరిగిన కాకినాడ రాజకీయ సభలకు హాజరై సంపూర్ణ స్వరాజ్యం కోసం పిలుపునిస్తూ ప్రసంగించారు. సహాయ నిరాకరణ ఉద్యమంలో పాల్గొని, అందరిని ప్రేరేపితులను చేసిన దువ్వూరి సుబ్బమ్మను బ్రిటీష్ వారు జైలులో నిర్బంధించారు. జైలు నుండి వచ్చాక ఖాదీ ఉద్యమంలో భాగంగా ఊరూరా తిరిగి ఖద్దరు వస్త్రాలు అమ్మారు. రాజమండ్రిలో జాతీయ కళాశాలను స్థాపించారు. వీరి సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం దేశబాంధవి బిరుదునిచ్చి సత్కరించింది.

**దుర్గాబాయి దేశ్‌ముఖ్ :**

భారత స్వాతంత్ర్య సమరయోధురాలు, సంఘ సంస్కర్త, రచయిత్రి, న్యాయవాది, సామాజిక కార్యకర్త, చెన్నై, హైదరాబాద్‌లలో ఉన్న ఆంధ్ర మహిళా సభలను స్థాపించారు. ఈమె భారతదేశం యొక్క ప్రణాళికా సంఘ సభ్యురాలు. ఈమెను భారతదేశంలో సామాజిక సర్వీస్ మదర్‌గా పిలిచేవారు. తన కాలంలో స్వాతంత్ర్యంలో

SP Publications
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1,
2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

పాల్గొన్న మహిళామణుల పేర్లన్నీ ఈమె రాసిన స్వాతంత్ర్య సమరంలో మహిళలు అనే గ్రంథంలో మనం చూడవచ్చు.

**ఉన్నవ లక్ష్మీబాయమ్మ :**

ఉన్నవ లక్ష్మీబాయమ్మ ఉన్నవ లక్ష్మీనారాయణ గారి భార్య. భర్త సహకారంతో జాతీయోద్యమంలో పాల్గొని దేశం కోసం, స్త్రీల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహిళ. బాలికల కోసం గుంటూరులో శారదా నికేతన్ ను స్థాపించి, ఎందరో స్త్రీలకు విద్యాదానం చేశారు. పల్నాడులో జరిగిన పుల్లరి సత్యాగ్రహంలో జరిగిన సహాయ నిరాకరణ ఉద్యమంలో ఉన్నవ లక్ష్మీబాయమ్మ నాయకత్వంలో గుంటూరు ప్రజలు తీవ్ర నిరసనను ప్రకటించారు.

**సుగ్రా హుమాయున్ మీర్జా :**

ముస్లిం స్త్రీవిద్య కోసం సాంస్కృతికాభివృద్ధి కోసం జీవితాన్ని అంకితం చేసిన ఈమె మంచి కవి, రచయిత్రి. 12 ఏండ్ల వయస్సులో జాతీయ భావాలవైపు ఆకర్షితులై ఆటంకాలను అధిగమించి స్త్రీల హక్కుల కోసం పోరాడి తాయబా బేగం ప్రారంభించిన అంజుమన్-ఎ-ఖవాతీన్ కార్యదర్శిగా పనిచేశారు. అఖిల భారత ముస్లిం మహిళా సంఘం స్థాపించి ఎందరో ఉపన్యాసకులను పిలిపించి సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా ఉపన్యాసాలను ఏర్పాటు చేసింది. ఇలాంటి సంస్థలను మద్రాసు, ఢిల్లీ, ఔరంగాబాదులలో ప్రారంభించారు. రెండు పాఠశాలలను స్థాపించి సేవ చేశారు.

**కనపర్తి వరలక్షమ్మ :**

వివాహం అయ్యేనాటికి 5వ తరగతి వరకు చదువుకున్న భర్త ప్రోత్సాహంతో పుస్తకాలు చదివి సంస్కరణ భావాలను అలవరచుకొని గృహలక్ష్మి అనే పత్రికను స్థాపించడమే కాకుండా శారద లేఖలు అనే శీర్షికతో స్త్రీలకు వ్యతిరేకంగా ఉన్న దురాచారాల వల్ల కలిగే అనర్థాలను పురుషాధిక్య సమాజంలో పురుషునికి కనువిప్పు కలిగేలా రచనలు చేశారు. రచనలు చేయడమే కాకుండా, విదేశీ వస్తు బహిష్కరణ, రాట్నం వడకడం మొ॥ విషయాలను పత్రికలలో ప్రచురించారు. వాటిని చదివిన ఎందరో స్త్రీలు జాతీయోద్యమంలో చేరారు. స్త్రీ హితైషిణి మండలిని స్థాపించారు. ఆంధ్ర సచిత్ర వార పత్రికలో మాచెట్టు నీడ ముచ్చట్లు అనే శీర్షికను నిర్వహించిన మొదటి కాలమిస్ట్, జర్నలిస్ట్ వరలక్ష్మమ్మ గారు.

**రంగనాయకమ్మ :**

చిన్నప్పటి నుండి డాక్టర్ కావాలనుకున్న రంగనాయకమ్మ అనేక కష్టాల నెదుర్కొని, డాక్టరై స్త్రీల సమస్యలకు స్పందించి, స్త్రీల రక్షణ కోసం రక్షణ మందిరాన్ని ఏర్పాటు చేసి వితంతువులకు, అనాథలకు తానే తల్లి అయి వివాహాలు జరిపించడమే కాకుండా వారి ఆలనాపాలనా కూడ చూసేవారు. జాతీయోద్యమంలో గాంధీ గారి సిద్ధాంతాలను అనుసరించి తన వృత్తిని నిర్వహిస్తూనే ఆమె వైద్యం, స్త్రీ సేవ చేస్తూనే కన్నుమూశారు.

**చిట్యాల ఐలమ్మ :**

తన భూమి సాగు చేసుకోవడం కోసం చేసిన పోరాటమే తెలంగాణా రైతాంగ పోరాట ప్రారంభమని చెప్పాలి. ఐలమ్మ భూమి కోసం భూస్వాములను పలుమార్లు ఎదిరించింది. ఈ భూమి తనదేనని వేరేవాళ్ళు దానిలో పంటవేసుకోవడానికి హక్కు లేదని పోరాటం చేసింది. ఈమె నాయకత్వంలో స్త్రీలు అంతులేని ప్రవాహంలా వచ్చి చేరారు. రోకళ్ళు, కారంపొడి, రాళ్ళు ఆయుధాలు చేసుకొని పోలీసుల మీద తిరగబడ్డారు.

**ఆచంట రుక్మిణి :**

దేశాభిమానంతో జాతీయోద్యమంలో పనిచేయడమే కాకుండా రాజకీయాలంటే ఆసక్తి ఉన్న రుక్మిణి 1911లో భారతీయ మహిళా మండలి తరపున స్వదేశీ ఉద్యమాన్ని ప్రారంభించి, దానికి ఊతంగా నిలబడ్డారు. 1926లో జరిగిన ఇంటర్నేషనల్ సర్ఫేజ్ అలయన్స్ కాంగ్రెస్ 10వ సభకు భారతదేశ ప్రతినిధిగా వెళ్ళారు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని ఒక సంవత్సరం జైలు శిక్షను అనుభవించింది. భారతీయ మహిళా ఉద్యమంలో మార్గరేట్ కజిన్స్, ముత్తులక్ష్మి రెడ్డిలతో సన్నిహితంగా మెలిగేది. అఖిల భారత మహిళా కాన్ఫరెన్స్‌కు మొదటి కార్యదర్శిగా రుక్మిణి పనిచేశారు. 1946లో టంగుటూరి ప్రకాశం పంతులు గారి మంత్రి వర్గంలో ఆరోగ్య శాఖలో పనిచేశారు.

**కొండపల్లి కోటమ్మ :**

చిన్నతనంలోనే జాతీయోద్యమం వైపు ఆకర్షితురాలైన కొండపల్లి కోటమ్మ ఆంధ్రరాష్ట్ర పర్యటన సందర్భంగా పామర్రు గ్రామానికి వచ్చిన గాంధీజీ తన ఒంటిమీద ఉన్న నగలు తీసి ఇవ్వడంతో కమ్యూనిష్టు ఉద్యమంలో భాగస్వామ్యమయ్యే వరకు పోరాటాన్ని సాగించిన మహిళ కొండపల్లి కోటేశ్వరమ్మ. ఖద్దరు ప్రచారం, విదేశీవస్తు బహిష్కరణ, కల్లు మానమనే ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

**మోటూరి ఉదయం :**

చిన్నతనం నుండి ధైర్యసాహసాలు కలిగిన కమ్యూనిష్టు పార్టీలో తెలంగాణా రైతాంగ పోరాటంలో పనిచేశారు. ఆంధ్రమహిళా సంఘానికి జాయింట్ డైరెక్టరుగా పనిచేశారు. గ్రామీణ ప్రాంతాలలో స్త్రీలను చైతన్యపరచే కార్యక్రమాలను చేసేది. గ్రామీణ స్త్రీలకు చదువు నేర్పడం, పాటలు పాడి మంచి పోషకాహారం తినాలని చెప్పడం, గ్రామీణ స్త్రీలకు మీటింగులు పెట్టడం, ఆటలు ఆడటం, ఇలా గ్రామీణ జీవితాల్లో పెను మార్పులు తీసుకువచ్చిన మహిళ.

**కె. అమరేశ్వరి :**

ఆంధ్రప్రదేశ్‌లో మొదటి మహిళా న్యాయమూర్తి అమరేశ్వరి, తండ్రికిష్టం లేకున్నా చిన్నాన్న సహకారంతో లా చదివి మద్రాసు హైకోర్టులో ప్రాక్టీసు చేసి గుంటూరు వచ్చారు. ఆడవాళ్ళు న్యాయవాద వృత్తిలో రాణించడం కష్టంగా ఉన్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్ బార్ అసోసియేషన్‌కు ఉపాధ్యక్షురాలిగా ఎన్నికై 1974లో ప్రభుత్వ న్యాయవాదిగా నియమించబడి ఆ తర్వాత మూడేండ్లకు జడ్జి అయ్యారు.

**సురభి కమలాబాయి :**

సురభి నాటక సమాజంలో జన్మించిన కమలాబాయి చిన్నప్పుడు బాలనటుల వేషాలు వేసేది. సినిమాలు కొత్తగా వచ్చి మధ్యమధ్యన ఆగిపోయేవి. అప్పడే కమలాబాయి ఆ విరామంలో నాట్యం చేస్తూ ఉండేది. తర్వాత సినీ రంగంలో కథానాయికగా రావడం జరిగింది.

**పద్మజా నాయుడు :**

సరోజిని నాయుడు కుమార్తె అయిన పద్మజా జాతీయోద్యమంలో గాంధీ బోధనలకు ప్రభావితురాలై భారత జాతీయ కాంగ్రెస్ హైదరాబాద్ శాఖ స్థాపించిన వారిలో పద్మజ ఒకరు. 1941లో నిజాం రాజును ధిక్కరించి జాతీయ పతాకాన్ని ఎగురవేసి, అరస్టయ్యారు. 1942లో ప్లేగు నివారణ సహాయ సంఘాన్ని స్థాపించారు. 1947లో రజాకార్లు దాడిచేసి అనేకమంది స్త్రీలపై అత్యాచారాలు చేశారు ఈ సంఘటనను పత్రికలో చదివిన గాంధీగారు ఒక రిపోర్టు రాసి పంపమని పద్మజను కోరితే ఆమె ధైర్యంగా వాస్తవాలను సేకరించి రాసి పంపారు.

**దామెర్ల సత్యవాణి :**

ప్రసిద్ధ చిత్రకారులు దామెర్ల రామారావు గారి సతీమణి. చిన్నప్పటి నుండి బుద్ధుని విగ్రహాలు గీసేవారు సత్యవాణి. విరివిగా బొమ్మలు వేసేవారు. కాశీనాధుని నాగేశ్వరరావు గారి ఆంధ్రపత్రికలో వచ్చే కథలకు బొమ్మలు వేసేవారు. అలా బొమ్మలు వేస్తున్నప్పుడు పాఠశాల అధికారిణిగా వచ్చిన మిసెస్ బ్లేక్ సత్యవాణి చేత డిప్లమా చేయించి స్కూలు టీచరు ఉద్యోగం ఇప్పించారు.

**స్నేహలతా భోపాల్ :**

ప్రతిభావంతులైన మహిళలు ఏరంగంలోనైనా రాణించగలరనే నమ్మకంతో పాడి పరిశ్రమను ఎంచుకొని నిర్వహణా నైపుణ్యానికి ఉదాహరణ. దక్షిణాసియాలో పశువుల పెంపకం చేపట్టిన మొదటి మహిళ.

**సాంస్కృతిక రంగంలో మహిళలు :**

హైదరాబాద్‌లో జీనత్ సాజితా, జిలానిబాను, దక్కని, ఉర్దూ ప్రచారం చేయడం కోసం కృషిచేశారు. ఆచంట శారదాదేవి, ఇల్లిందల సరస్వతీదేవి, మాలతీ చందూర్, వాసిరెడ్డి సీతాదేవి, లత, శ్రీదేవి, రంగనాయకమ్మ, ద్వివేదుల విశాలాక్షి, కోడూరి కౌసల్యాదేవి, యద్దనపూడి సులోచనారాణి, పి. రాజ్యలక్ష్మి, డి. కామేశ్వరి, బీనాదేవి మొ॥ రచయిత్రులు తమ రచనల ద్వారా గళం విప్పారు.

1980 దశకం తెలుగు సాహిత్యంలో స్త్రీల శతాబ్దంగా నిర్ణయించడమైనది. కవిత్వంలోనూ అణచివేతలను పలు కోణాలను కవితా వస్తువులుగా స్వీకరించారు. లైంగికత్వం, పునరుత్పత్తి, మాతృత్వం వంటి విషయాలను సాహిత్యంలోనికి తీసుకువచ్చి. నీలిమేఘాలు అనే కవితా సంకలనాన్ని సాహితీ లోకానికి పరిచయం చేశారు. ఓల్గా కథలు, స్వేచ్ఛా నవల, స్త్రీల శరీర రాజకీయాలను, కుటుంబ అణచివేతలను ప్రతిబింబించాయి. జయప్రభ, కొండేపూడి నిర్మల, పాటిబండ్ల రజని, సి. సుజాత, మృణాళిని, గీత, కుప్పిలి పద్మ, జానకీబాల వంటి స్త్రీవాద రచయిత్రులు స్త్రీవాదాన్ని స్థిరపరిచారు. కాత్యాయిని విద్మహే స్త్రీవాద విమర్శలో కృషి చేస్తున్నారు.

**నాటక రంగంలో స్త్రీలు :**

పూర్వం నాటకాలలో పురుషపాత్రలను స్త్రీలు ధరించేవారు. కాని బళ్ళారి రాఘవ తెచ్చిన నాటక సంఘ సంస్కరణల్లో వచ్చిన భాగంగా స్త్రీల పాత్రలను స్త్రీలే ధరించాలనే నియమం పెట్టడం వలన రంగస్థల నటులుగా ఉన్న పావలా శ్యామల, సావిత్రి, కన్నాంబ, భానుమతి మొదలైనవారు నాటకాలు వేయడంతో పాటు సినిమా రంగంలో కూడా ప్రవేశించి అనేకమంది స్త్రీలకు మార్గదర్శకులయ్యారు.

**నేపథ్యగానం :**

ఈ రంగంలో రావు బాలసరస్వతి, సుశీల, జానకి, జిక్కి, జమునారాణి, భానుమతి మొదలైన వారు వేల సంఖ్యలో పాటలు పాడారు. భానుమతి, సావిత్రి, విజయనిర్మల మొదలైన వారు దర్శకులుగా కూడా రాణించారు, మేకప్ రంగంలోనికి శోభలతా వచ్చారు.

**క్రీడారంగం :**

ఈ రంగంలో కరణం మల్లేశ్వరి, పి.టి.ఉష, కోనేరు హంపి, మేరీకోమ్, మిథాలీరాజ్, సానియామీర్జా, సైనా నెహ్వాగ్, పి.వి. సింధు మొదలైనవారు రాణిస్తున్నారు.

**ముగింపు :**

సాగరమంత చరిత్ర గలిగిన స్త్రీలు ఎంతటి అణచివేతకు గురైనా, ఎన్ని కష్టాలు ఎదురైనా, ఆటంకాలను అధిగమించి అన్ని రంగాల్లో పురుషునితో పాటు సమానంగా ప్రవేశించింది. స్వేచ్ఛా, స్వాతంత్రాలను ఇస్తే

మహిళ సాధించలేనిది ఏదీ లేదని నిరూపించుకొన్న మహిళలు రాష్ట్రపతులుగా, ప్రధానమంత్రులుగా, సైనికులుగా ఒలింపిక్స్‌లో క్రీడాకారులుగా, మిస్ ఇండియాలుగా, మిస్ యూనివర్స్‌లుగా, విమానాలు, రైళ్ళు, బస్సులు, ఆటోల డ్రైవర్లుగా, అంతరిక్షంలో వ్యోమగాములుగా వెళ్ళి తమ సత్తాను చాటుకుంది. పూర్వం కంటే పరిస్థితి ఇప్పుడు బాగున్నప్పటికినీ, ఇంకా కొన్ని చోట్ల స్త్రీలపైన వివక్ష కొనసాగుతూనే ఉంది. స్త్రీలను తక్కువగా చూడటం కూడా సమాజంలో ఉంది. సమాజంలో స్త్రీలపై దౌర్జన్యాలు, అత్యాచారాలు, అవమానాలు జరుగుతూనే ఉన్నాయి. వీటిని కూడా పూర్తిగా రూపుమాపిన రోజున మహిళా శక్తికి తిరుగులేదు అని బలంగా మనం చెప్పుకోవచ్చు. ఏది ఏమైనా నెల్లూరులో సారా ఉద్యమాన్ని నడిపి, మద్యపానాన్ని నిషేధింపజేసిన రోశమ్మ, మానవ కంప్యూటర్‌గా పేరుగాంచినా శకుంతలా దేవి, ఒలంపిక్స్‌లో మొదటి మహిళా కిరణం కరణం మల్లేశ్వరి, మొదటి మహిళా గాయకురాలు రాజ్‌కుమారి దూబే, మహిళా వైద్యురాలు ఆనందీ గోపాల్ జోషి, మొదటి నోబెల్ అవార్డు పొందిన మదర్ థెరిస్సా లాంటి మహిళలను ఆదర్శంగా తీసుకొని ఇంకా ముందుకు వెళ్ళినపుడు స్త్రీశక్తి సంపూర్ణమైనట్లే. ఇలా స్త్రీలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు.

**ఆధార గ్రంథాలు :**

1. మహిళా మాణిక్యాలు – గబ్బిట దుర్గాప్రసాద్
2. మహిళా వరణం – ఓల్గా వసంత కన్నాభిరామన్
3. స్వాతంత్ర్య సమరంలో ఆంధ్రమహిళలు – డా॥ దుర్గాబాయి దేశ్‌ముఖ్
4. అంతర్జాలం

❖❖❖

SP Publications
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1,
2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

# కార్మిక వర్గ స్త్రీల సమస్యలు – పోరాట చిత్రణ ‘ఒంటరిగా లేం మనం’

**గుత్తికొండ చంద్రకళ,** అసిస్టెంట్ ప్రొఫెసర్ (తెలుగు), కాకతీయ ప్రభుత్వ కళాశాల, హనుమకొండ, తెలంగాణ.

ఆర్థికాభివృద్ధికి వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో మహిళల భాగస్వామ్యం, వారి శ్రమ ఎంతో కీలకమైనది. వ్యవసాయంలో నాట్లు, కలుపు,కోత వంటి పనులలో , తేయాకు, కాఫీ, రబ్బరు, జీడి మామిడి వంటి తోటలలోను, వ్యవసాయ అనుబంధ పరిశ్రమలైన నూలు, జనపనార, నూనె మొదలైన మిల్లులలోను కుటీర పరిశ్రమలలోఎంతో మంది స్త్రీలు కూలీలుగా పనిచేస్తున్నారు. అలాగే పారిశ్రామిక రంగంలో గనులు, రసాయనాలు, విద్యుత్తు, సిమెంటు, బీడీ, సిగరెట్టు, బిస్కెట్లు, చక్కెర వంటి ఆహార పదార్థాల తయారీ పరిశ్రమలలో పురుషులతో పాటు స్త్రీలు కూడా కార్మికులుగా పనిచేస్తున్నారు.

వ్యవసాయ రంగంలో నెలకొన్న భూస్వామ్య పెత్తనం దోపిడీ, పీడన, అణిచివేత కు వ్యతిరేకంగా “దున్నేవాడికి భూమి” అనే నినాదం ఎంతో ప్రభావితం చేసింది. పారిశ్రామిక రంగంలో “ప్రపంచ కార్మికులారా ఏకంకండి పోరాడితే పోయేది లేదు బానిస సంకెళ్లు తప్ప” అనే నినాదం అంతే ప్రభావితం చేసింది. కార్మిక వర్గంలోని దోపిడీ, పీడన, అణచివేత లకు వ్యతిరేకంగా కార్మికులు సాగించిన ఉద్యమాలలో మహిళల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమైనది. హక్కుల సాధనలోనూ, కనీస అవసరాలైన నివాసం కోసం,నీటి కోసం, విద్య, వైద్యం కోసం, సారా అమ్మకం వంటి వాటికి వ్యతిరేకంగా మహిళలు చేసిన ప్రత్యక్ష పోరాటాలు ఎన్నో ఉన్నాయి.

తెలుగు సాహిత్యంలో సంఘసంస్కరణోద్యమ కాలం నుండి స్త్రీల సమస్యలు ముఖ్యంగా – బాల్య వివాహం, వితంతు పునర్వివాహం,సతీసహగమనం, బాలిక విద్య, వేశ్య వ్యవస్థ, కన్యాశుల్కం వంటి సమస్యలు కథా వస్తువులయ్యాయి. ఆ తర్వాత కాలంలోనూ స్త్రీల జీవితాలను ప్రభావితం చేస్తున్న అనేక అంశాలు కథలుగా వెలువడ్డాయి. అయితే కార్మిక వర్గ స్త్రీల జీవితాలను చిత్రించిన కథలు మాత్రం తక్కువగానే వచ్చాయి. 70వ దశకం ప్రారంభం నుంచి కార్మికుల జీవితాలను వారి అనుభవాలను కథలుగా రాయటం ప్రారంభమైనది. 1978లో అల్లం రాజయ్య రాసిన ‘రాజీ’ కథ సింగరేణి బొగ్గు గనుల ప్రాంతంలో కార్మికుల చైతన్యాన్ని చిత్రించింది. అప్పటినుండి కథారచయిలు బొగ్గు గనిలో, బీడీ పరిశ్రమ లో, జూట్ మిల్లులో, రైల్వే మరియు ఇనుప కర్మాగారంతోపాటు అసంఘటిత రంగంలో పనిచేస్తున్న అనేకమంది కార్మికుల జీవితాన్ని తమ కథలలో చిత్రించారు. అయితే వేలాదిమంది సిమెంటు, చెరుకు, పొగాకు, పత్తి మిల్లులు తదితర కార్మికుల జీవితాలలోను, ప్రభుత్వ రంగ కార్మికుల జీవితాలలో వచ్చిన, వస్తున్న మార్పుల గురించిన కథలు మాత్రం చాలా తక్కువగా వెలువడ్డాయి. ఇక మహిళా కార్మికుల జీవితాలపై మరీ తక్కువ వెలువడ్డాయి. అందులో బి.అనూరాధ రాసిన ‘ఒంటరిగా లేం మనం’ కథ ఎన్నదగినది. ఈకథలో మూడు నెలల పాటు వీరోచితంగా రాజీలేని పోరాటం చేసిన అరిస్టోలాబ్స్ కార్మిక స్త్రీల జీవితాలను కళ్ళకు కట్టినట్లు చూపించారు. ఈ కథ ఆధారంగా చేసుకుని కార్మిక వర్గ స్త్రీల సమస్యల్ని, పోరాటాలని వివరించడం ఈ వ్యాసం ఉద్దేశ్యం.

**కథా విశ్లేషణ:**

‘ఒంటరిగా లేం మనం’ కథలో దాదాపుగా 400 మంది మహిళా కార్మికులు మందుల తయారీ కంపెనీలో పనిచేస్తుంటారు. వీరిలో ఎక్కువమంది నిరక్షరాస్యులు. ఆర్థిక అవసరాలు, పేదరికం, అనారోగ్యం, కుటుంబంలోని పురుషుల తాగుబోతుతనం, బాధ్యతారాహిత్యం వంటి ఎన్నో సమస్యలతో కొట్టుమిట్టాడుతూ,

తమ సంపాదన కుటుంబానికి ప్రధాన ఆదాయ వనరు కనుక తప్పనిసరైన పరిస్థితులలో జీతం కోసం ఎంత కష్టమైనా భరిస్తూ ఉద్యోగం వదులుకోలేని పరిస్థితిలో ఉంటే, మరోవైపున తాము పనిచేస్తున్న కంపెనీ యాజమాన్యం శ్రమ దోపిడీ చేస్తూ, అధిక లాభాలు ఆర్జిస్తూ, కార్మికుల కనీస సౌకర్యాలను కూడా పట్టించుకోదు. క్రింది స్థాయి ఉద్యోగులైన పర్సనల్ ఆఫీసర్, సేఫ్టీ ఆఫీసర్ వంటి వారు మహిళాకార్మికులపై లైంగిక వేధింపులకు పాల్పడుతుంటారు. ఇటువంటి పరిస్థితిలో వీరంతా ఏకమై తమకు జరుగుతున్న అన్యాయాలను ఎదిరించడానికి యూనియన్ స్థాపించుకోవడం దాని ద్వారా మూడు నెలల పాటు పోరాటం చేసి హక్కులను సాధించుకోవడం ఈ కథలో ప్రధానాంశము. ఈ కథ కేవలం మందుల కంపెనీ లో పనిచేసే కార్మిక స్త్రీల పరిస్థితులనే కాక మొత్తంగా పరిశ్రమలలో, కర్మాగారాలలో కార్మికులుగా పనిచేస్తున్న స్త్రీల పరిస్థితులకు అద్దం పడుతుంది.

**కార్మిక స్త్రీల కుటుంబ పరిస్థితి:**

సీత, లక్ష్మి, వసంత, కమల, జ్యోతి, యాదమ్మ, సుజాత ప్రధాన పాత్రలు. వారి కుటుంబ నేపథ్యం పరిశీలిస్తే, సీత ఉదయమే నాలుగు గంటలకు లేచి రాత్రి భర్త తాగి వచ్చి కొట్టిన దెబ్బలకి శరీరం సహకరించకపోయినా, పక్కింట్లో పాప స్కూల్ ఫీజు కోసం అప్పుగా తెచ్చిన పది రూపాయలు, నిండుకున్న తిండిగింజలు గుర్తుకు వచ్చి గబగబా పనిలోకి దిగింది. అప్పటికే నీళ్ల కోసం బోరింగ్ దగ్గర చాలామంది జమయ్యారు. తప్పనిసరైన పరిస్థితుల్లో పిల్లల్ని అంత పొద్దున లేపి నీళ్లకు పంపి పని మొదలు పెట్టింది.

లక్ష్మి రాత్రంతా జ్వరంతో బాధపడుతున్న చెల్లెలికి సేవ చేస్తూ అలసటతో అప్పుడే కాస్త నిద్రలోకి జారుకున్నది. అంతలోనే 'జరంత ఆలస్యమైతే ఆ కంపెనీవోడు పని బందు పెడతడు వచ్చే పైసలల్లో మళ్లీ గిన్ని కోతలు పోతే ఈళ్ళకి తిండి పెట్టేది ఎట్లా' అని గొణుగుతూ తల్లి లేపగానే, తల్లిని నానా రకాలుగా హింసించి కుటుంబ భారమంతా తనమీద వదిలి వెళ్లిపోయిన తండ్రిని, తనకంటే చిన్నవాళ్ల చదువును,ఆ రోగిష్టి తల్లి బాధ్యతను అన్ని తలచుకొని, కుటుంబ భారం తన మీదే ఉన్నదని నిట్టూర్చింది. జ్వరం వచ్చినా మందుల కంపెనీలో పని చేస్తూ ఒక్క జ్వరము మాత్ర కూడా ఇంటికి తెచ్చుకోలేని పరిస్థితికి, పైగా ఆ పర్సనల్ మేనేజరు చూసే చూపులు గుర్తుకొచ్చి కంపరం కలిగించాయి. తల్లి పిలుపుతో ఉలిక్కిపడి ఆలోచనలు కట్టిపెట్టి గబగబా పనులు చేయటం మొదలుపెట్టింది.

వసంత చంటి పిల్లాడు గుక్క పట్టి ఏడుస్తున్నా, వాడు పాడు చేసిన మురికి బట్టలు ఉతుకుతూ అత్త పిలుస్తున్నా, వస్తున్నా అంటూ సమాధానం ఇచ్చింది. అత్త కోపంగా నీకు, నీ పిల్లలకు సేవ చేయడమే నా పనా? నీవు దర్జాగా కంపెనీ పనికి పోతావు అంటూ అజమాయిషి చేస్తుంది. వసంత ఇటు ఇంటి చాకిరి,అటు కంపెనీ లో పనితో నీరసించి పోయింది, అయినా పిల్లల్ని తను లేనప్పుడు చూసుకుంటున్నానన్న వంకతో బండెడు పని తన మీద వేస్తున్న అత్తగారిని ఏమీ అనలేని అసహాయ స్థితిలో తన మీద తనకే జాలి వేసింది.

కమల పేదరికంతో చిరిగిపోయిన ఉన్న మూడు చీరలనే ఇటు,అటు తిప్పి ఏం చేయాలా అని తన అసహాయతను చూసి తానే కోపగించుకుంది. కష్టాలు మరిచిపోవడానికి తాగుతున్నాను అనే బాధ్యత లేని తాగుబోతు తండ్రి వల్ల ఎంత చదువుకోవాలనుకున్నా పదవ తరగతితో చదువు ఆపి కంపెనీలో ఉద్యోగానికి కుదిరింది. అప్పటికే కమలతల్లి 'ఆలస్యం అయితే బస్సు ఎల్లిపోతది, జల్ది గానీయ్' అన్నది. కమల ఎప్పుడో నా బతికే వెళ్లిపోతది అని నిట్టూర్చింది.

సీత, వసంత బస్ స్టాప్ చేరుకునే వరకే కంపెనీ బస్సు వెళ్ళిపోతున్నది. అప్పటికే లక్ష్మి అతి కష్టం మీద

SP Publications
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1,
2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

అందుకొని తొంగి చూస్తూ త్వరగా రండి అని పిలుస్తుంది. కానీ సత్తువ, ఓపిక లేని వసంత, సీత పరుగెత్త లేకపోయారు. బస్ వెళ్లిపోయింది తర్వాత సిటీ బస్సు కోసం ఎదురు చూసి రాగానే ఎలాగోలా కంపెనీకి చేరుకున్నారు.

**పనిచేసే చోట పరిస్థితులు:**

**పనిచేసిన రోజులను తక్కువగా లెక్కించటం:**

ప్రతిరోజు పర్సనల్ మేనేజర్ ఎవరెవరు పనిలోకి వచ్చారో హాజరు వేసుకుంటాడు. ఆ హాజరు తనకు నచ్చినన్ని రోజులు వేసుకోవడం ఒక రివాజు.జ్యోతి ఆ కాగితం ముక్క మీద మనం చేసిన రోజులన్నీ రాస్తాడా మల్ల దాన్ని చూస్తాడా అనగానే, లక్ష్మి 'ఆడి మొఖం ఆడికి మన మీద ఉన్న కోపాన్ని బట్టి నెలకు ఎన్ని రోజులు బందు పెట్టాల్నో నిర్ణయించుకుంటాడు, నేను పోయిన నెల 29 రోజులు పని చేసిన వాడు 25 రోజులకే లెక్క చెప్పిండు. ఏం చేయగలిగిన? మనం మానేసేది రెండు రోజులైతే వాడు ఓ రెండు రోజులు బంద్ పెడతాడు.'అని సమాధానం ఇచ్చింది.ఇలా ఆలస్యంగా వచ్చిన వాళ్ళని ఎండలో నిలబెట్టి మాటలతో హింసించడం, వాడికి నచ్చిన విధంగా పనిచేయమని ఆర్డర్ వేయటం, చేసిన పనికి న్యాయంగా లెక్క వేయక వాడికి నచ్చిన రోజులు లెక్కపెట్టటం అలవాటుగా మారింది. పైగా ఏ సెక్షన్ లో పనిచేయాలో వాడి నిర్ణయమే కనుక ఆలస్యంగా వచ్చిన వారికి ఓ గంట ఎక్కువ పని చేయమనటం, కష్టంగా ఉండే లిక్విడ్ సెక్షన్ లోకి పంపడం వాడికొక ఆనందం.

**రక్షణ చర్యలు లేని పరిస్థితి :**

అసలే నీరసంగా ఉన్న సీత లిక్విడ్ సెక్షన్ లో పని చేస్తూ బరువుగా ఉన్న రెండు బకెట్లని ఒకేసారి మోయడం కష్టంగా ఉండడంతో సహాయంగా మరో ఆమె రాగానే ఒకే పనికి ఇద్దరికి జీతం ఇవ్వాలా అంటూ సూపర్వైజర్ కేకలేశాడు. ఆ తర్వాత ఇంజక్షన్ బాటిల్స్ శుభ్రం చేయడానికి తీసుకుంటుండగా పట్టు తప్పి కింద పడి పగిలి చేతికి గాయమైంది. అందరూ పరుగు పరుగున వచ్చారు. వెంటనే ఫస్ట్ ఎయిడ్ బాక్స్ లో నుండి అయోడిన్ లో ముంచిన దూదిని గాయం మీద పెట్టి అయోడిన్ పోయగానే బిగ్గరగా అరచింది సీత. చేయి చూస్తే యాసిడ్ పోస్తే కాలినట్టుగా కాలిపోయింది దాంతో అందరికీ అర్థమైంది ఏమిటంటే అయోడియన్ సీసాలో ఆసిడ్ కలిపారని.ఇది చూసిన లక్ష్మి తన చెల్లెలికి జ్వరం తగ్గడానికి మందులు అడుగుదామనుకున్నది గుర్తుకు వచ్చి బిగ్గరగా ఏడ్చింది. ఇదంతా గమనించిన సూపర్వైజర్ వర్కర్స్ తన మీదికి వస్తారన్న భయంతో శాంతిభద్రతలు కాపాడటానికి సెక్యూరిటీ ఆఫీసర్ని పంపించాడు. వాడు బీహార్ నుండి వచ్చినవాడు,లాఠీ ఝుళిపిస్తూ సీతకి ఒక వార్నింగ్ ఇచ్చి పగిలిన సీసాల ఖరీదు నీ జీతంలో కట్ చేస్తున్నాను అని చెప్పాడు. మరి తన చేయి కాలినందుకు నష్టపరిహారం ఎవరిస్తారు అనుకొని విరక్తిగా నవ్వుకొంది సీత.

**కనీస సౌకర్యాలు లేకపోవడం:**

భోజనం చేయడానికి అరగంట సమయం మాత్రమే ఆకాస్త సమయంలోనే స్త్రీలు కాల కృత్యాలు ముగించుకోవాలి. పది మూత్ర శాలలు ఉన్నా కేవలం ఒక్కదానికి మాత్రమే ఉపయోగకరంగా ఉంచడము, పనిచేస్తున్న సమయంలో మూత్రానికి వెళ్లవలసి వస్తే సూపర్వైజర్ అక్కడే తిరుగుతూ ,రెండు నిమిషాలలో బాత్రూంలో నుండి బయటకు రాకుంటే తలుపు మీద బాదుతూ 'ఇంక బయటికి రా' అని అరవటం, ఇక నెలసరి సమయంలో మరింతగా ఇబ్బంది పడటం, ఆ కంపుకొట్టే బాత్రూంలలో పని ఎగ్గొట్టేందుకు కూర్చున్నారని

సూపర్వైజర్ తోపాటు మిగిలిన మగ ఉద్యోగులు చూసే చూపులు వారి చేతలు కార్మిక స్త్రీలను ఎంతో సిగ్గుతో ముడుచుకుపోయేలా చేస్తుంది. నీళ్ళు తాగితే మూత్ర విసర్జనకు వెళ్ళాల్సి వస్తుందని భయంతో దాహం వేసినా చాలా తక్కువ నీళ్ళు తాగుతూ వ్యాధులు బారిన పడతారు.

**భద్రత లేని పని , లైంగిక వేధింపులు:**

సాయంత్రం మీటింగ్లో మీ సమస్యలు ఏమైనా ఉంటే పెద్ద బాస్ కు చెప్పండి అని సేఫ్టీ ఆఫీసర్ అందరిని అడిగాడు. ఆ సమయంలో తాము ఎదుర్కొంటున్న అన్ని సమస్యలు ఏకరువు పెట్టాలని అందరి మనసులోనూ అనిపించింది. కానీ ఎవరూ సాహసం చేయలేకపోయారు. యాదమ్మ ఒక్కతే తమకు సమయానికి జీతం ఇవ్వాలని, ఓటి చేసినప్పుడు అదనపు రేటు కట్టించాలని చాలా వినయంగా వేడుకున్నది. ఇక సుజాత ఆరోజు తనకు ఎదురైన సంఘటన గుర్తుచేసుకొని బాస్ తో ఇక్కడ సూపర్వైజర్లు స్త్రీల పైన జూలుం చేస్తున్నారు, అసభ్యంగా మాట్లాడుతూ సతాయించుతున్నారు. మీకు గీయన్ని తెలవాలి అని బిగ్గరగా చెప్పింది. అది విని పెద్ద బాస్ పర్సనల్ వైపు చూశాడు. మరుసటి రోజు సుజాత ఉద్యోగం పోయింది. కమల ఓ రోజు మంచి చీర కట్టుకున్నదని వెకిలిగా మాట్లాడుతూ పర్సనల్ ఆఫీసర్ అసభ్యంగా మాట్లాడాడు. వెంటనే కమల ఎం.డి దగ్గరికి వెళ్లి చెప్పింది. మనసుటి రోజు కమల ఉద్యోగము ఊడిపోయింది. మరొక రోజు రసాయనాలు కలుపుతుండగా గ్యాస్ లీకై క్షణక్షణానికి ఎక్కువైంది. కానీ సూపర్వైజర్ వారిని అజమాయిషి చేస్తూ తనకు తెలియకుండా ఎవరు కనీసం టాయిలెట్ కి కూడా వెళ్ళకూడదు అని తలుపు బయట బోల్టు పెట్టి వెళ్ళాడు. బయటికి వెళ్లే దారి లేక గ్యాస్ లీకేజీ ఎక్కువ అవ్వడంతో ప్రాణాపాయ స్థితిలోకి వెళ్లారు. అదే సమయంలో పక్క సెక్షన్ లో పనిచేస్తున్న యువకుడు గమనించి గ్లాస్ తలుపు పగలగొట్టి అందరి ప్రాణాలు కాపాడాడు. తర్వాత వచ్చిన సూపర్వైజర్ లోపల బీభత్స్యాన్ని చూసి కంగారుపడి పర్సనల్ ఆఫీసర్ కి చెప్పి తీసుకువచ్చాడు. వారందరినీ కాపాడిన నర్సింహులుతో నీకు ఆడవాళ్లు పనిచేసే చోట ఏం పని అంటూ రేపటినుండి నీవు రానక్కర్లేదు. అద్దం పగలగొట్టిన పైసలు క్రింద నీ జీతం సరిపోతుంది అని చెప్పాడు.

ఇలా ఎవరు మాట్లాడితే వాళ్ళ ఉద్యోగాలను తీసివేయటం, ఎదురు తిరిగితే దాడి చేయటం, లైంగిక వేధింపులకు గురి చేయటం, ఇదంతా పరిపాటిగా మారింది. మూడు నెలల గర్భవతిగా ఉన్న వసంత ఘాటైన మందుల వాసనకు స్పృహ తప్పి పడిపోయింది. అప్పటికే సూపర్వైజర్ ఎవరిని ఆమె వద్దకు రానివ్వలేదు. సెక్యూరిటీ గార్డును కాపలా పెట్టి అంబులెన్స్ కి ఫోన్ చేశాడు. కానీ ఆమెకు అబార్షన్ అయిపోయింది.

ఈ పరిస్థితులన్నీ కలిసి మహిళా కార్మికులందరిలో తమ కోసం తామే ఏదో ఒకటి చేయాలని, ఎదురు తిరిగి ప్రశ్నించాలనే కసిని పెంచాయి.ఈ అణిచివేత, దోపిడీ, వేధింపులు తాళలేక యూనియన్ ఏర్పాటు చేసుకోవాలి అని, సంఘటితమై పోరాటం చేయాలనే ఆలోచన, తోటి సంఘాలను చూసి ప్రేరణ కలిగింది. సహకారం కూడా లభించింది.

**సమస్యల సాధనకై యూనియన్ ఏర్పాటు – పోరాటం:**

'మందుల కంపెనీ కార్మికుల సంఘం' ఏర్పాటు చేసుకుని ఐ. ఎన్. టి. యు. సి కి అనుబంధంగా పనిచేస్తుందని దానికి లక్ష్మి లీడర్ గా ఉంటుందని నిర్ణయించుకొని, యూనియన్ రిజిస్టర్ చేయించుకొని, నాయకురాలిగా ఈ విషయం బాస్ కి లక్ష్మీ వెళ్లి తెలియజేయగా మీ సంఘం గుర్తించడం లేదు మీరు ఏం చేసినా చర్య తీసుకుంటాం అని సీరియస్ గా చెప్పాడు. కానీ మందుల కంపెనీ కార్మికులు ఐక్యంగా ఉన్నారు,

చేసేదేమీ లేక మీటింగ్ జరుపుకునే పర్మిషన్ ఇచ్చాడు.

దాంతో కంపెనీ చరిత్రలో మొదటిసారిగా ఎర్రజెండా ఎగురవేసి ఆనందంగా యూనియన్ వర్ధిల్లాలి అంటూ అందరూ చేయి చేయి కలిపి ఒక భద్రత, భరోసా కలిగినట్టుగా సంతోషంగా ఉన్నారు. కానీ మరుసటి రోజు యాజమాన్యం కంపెనీ మూసివేసి లాకౌట్ ప్రకటించింది. దాన్ని వ్యతిరేకిస్తూ కార్మికులందరూ ఊరేగింపు చేశారు. కానీ వారి పైన కంపెనీ గుండాల దాడి జరిగింది. ఊరేగింపు రాస్తారోకోగా మారడంతో పోలీసులు వచ్చారు. లక్ష్మిని అరెస్టు చేశారు. ఈ విధంగా భౌతిక దాడులను, అరెస్టులను ఎదుర్కొంటూ మహిళా కార్మికులంతా లక్ష్మీ ఆధ్వర్యంలో,మరో కార్మిక సంఘం అధ్యక్షుడు ఈశ్వర్ గౌడ్ సలహాలతో పోరాటం మొదలుపెట్టారు. కానీ పోలీసులు యాజమాన్యం వైపే ఉండి అర్ధరాత్రి శాంతియుతంగా ధర్నా చేస్తున్న మహిళా కార్మికుల పైన భౌతికంగా దాడి చేసి బీభత్సం చేశారు. కార్మికులంతా పోలీస్ స్టేషన్ ముందు ధర్నా చేశారు. ఇదంతా పత్రికలలో పెద్ద ఎత్తున రావడంతో పోలీసులపై విమర్శలు చెలరేగాయి. అప్పటికే మూడు నెలలుగా ధర్నాలు చేస్తూ అరెస్టు అవుతూ ఉండడంతో ప్రతి ఇంట్లో స్త్రీలు భర్త, అత్త చేతుల్లో దెబ్బలు తినడం, ఇల్లు కదలకూడదని నిర్బంధాలకు గురి కావటం, ఉద్యోగాలని మానేయమనడం ఎక్కువైంది . ఇక యూనియన్ లీడర్ తమ వైపే ఉన్నట్టు నటించి తమ పోరాటం నీరు కార్చే స్థితిని, యూనియన్ లీడర్ల అసలు రంగు ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఈలోగా బిస్కెట్ల కంపెనీ కార్మికులు కూడా 'బిస్కెట్ల కంపెనీ కార్మికుల సంఘం వర్ధిల్లాలి' అంటూ ఇదేవిధంగా ఊరేగింపుతో ఎదురుకాగా,ఆ పోరాటం చూసి ఒకరికొకరు చేతులు బిగించి తమ ఐక్యతే అనుకున్నది సాధించడానికి మూలం అని అటువైపుగా అడుగులు వేశారు.

**ముగింపు** :

స్త్రీలు కుటుంబంలో ఎంతో పని చేస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందటానికి తోడ్పాటు అందిస్తూ ఒత్తిడికి లోనవుతుంటారు.వారు కేవలం 'ఆడవాళ్ళు' అన్న వివక్ష వల్ల వారి శ్రమకు విలువ లేకుండా పోయింది.ఇంటి చాకిరి, వంట పని విలువ లేని పనిగా చూడబడుతుంది. ఆడపిల్లకు చదువు ఎందుకులే అని వారిని కనీసం పదవ తరగతి వరకు కూడా బడికి పంపించ లేని నిర్లక్ష్యం, సామాజిక కట్టుబాట్లు, కట్న కానుకల దురాచారాలు, శారీరకంగా ఎదగకుండానే చిన్నతనంలోనే పెళ్లి చేయడం, పిల్లల్ని కనడం,గర్భస్రావం ,రక్తహీనత, పౌష్టికాహార లోపం వంటి వాటి వల్ల అనారోగ్యంతో బలహీనులవడం సాధారణమైన అంశాలుగా కనిపిస్తాయి. అంతేగాక వాళ్లు సంపాదించిన డబ్బులన్ని మగవారి ఇష్టానుసారమే ఖర్చు చేయడం, తమకంటూ ఏమి ఆలోచించుకోకపోవడం, కుటుంబ పెద్ద మద్యానికి బానిస అయినప్పుడు వారి బాధ్యతలన్నీ మీదవేసుకొని నిర్వర్తించడం ఈ కార్మిక వర్గ స్త్రీలకు నిత్య కృత్యమే.

మరోవైపు కార్మికుల సంక్షేమం కోసం ముఖ్యంగా మహిళా కార్మికుల సంక్షేమం కోసం వారు పని చేసే చోట వారికి కల్పించాల్సిన కనీస సదుపాయాలకు సంబంధించి అనేక రకమైన సూచనలు, ఏర్పాట్లు వివిధ కార్మిక సంక్షేమ చట్టాలలో నిర్దిష్టంగా పేర్కొనబడినప్పటికీ, ఆచరణలో మాత్రం వాటిని అమలు చేయడంలో పూర్తి నిర్లక్ష్యం చేయడం వల్ల మహిళా కార్మికులు వారి దైనందిన ఉద్యోగ నిర్వహణలో వారు ఎదుర్కొనే సమస్యలు ఏమాత్రం పరిష్కారం కాకపోగా మరిన్ని ఇబ్బందికరమైన అనుభవాలు ఎదుర్కోవడం జరుగుతుంది. కార్మికుల సంక్షేమం కోసం ఎన్నో చట్టాలను పెన్షన్ స్కీమ్, భవిష్యనిధి,జీవిత భద్రత, ప్రమాద పరిహారం, పనిచేసే చోట కనీస సౌకర్యాలు, స్త్రీలకోసం ప్రసూతి సెలవు వంటివన్నీ సాధించుకున్నప్పటికీ వాటిని అమలు

చేయించుకోవడానికి స్త్రీలు సంఘటితమై పోరాటం చేయాల్సిన పరిస్థితులు ప్రస్తుతం నెలకొని ఉన్నాయి. సమస్యలను ఎదుర్కొనే అనుభవంలో నుండి తమ హక్కుల సాధన కోసం మహిళల్లో కలిగిన చైతన్యాన్ని, పోరాటం చేయాల్సిన అవసరాన్ని మహిళలు గుర్తించిన తీరును ఈ కథ ద్వారా వివరించడం జరిగింది. కార్మిక వర్గ స్త్రీల జీవితాలను ప్రతిబింబించే ఈ కథ ఎన్నో ప్రశ్నలను, ఆలోచనలు రేకెత్తించే కథ.

**ఆధార గ్రంథాలు:**

1. మహిళా మార్గం కథలు ఒంటరిగా లేవు మనం మహిళా మార్గం ప్రచురణలు
2. తెలుగు వెలుగు పత్రిక మే 2015
3. కార్మిక సమస్యలు తెలుగు అకాడమీ
4. శ్రామిక అర్థశాస్త్రం తెలుగు అకాడమీ
5. భారత కార్మిక ఉద్యమ చరిత్ర సుకుమాల్ సేన్

❖❖❖

SP Publications
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1,
2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

# తెలంగాణ రచయిత్రుల కథలు, స్త్రీ సమస్యల చిత్రీకరణ

**డాక్టర్ బి. భవాని,** అసిస్టెంట్ ప్రొఫెసర్,తెలుగు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల,కూకట్‌పల్లి, మేడ్చల్-మల్కాజ్‌గిరి,తెలంగాణ

**ఉపోద్ఘాతము :**

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, మదనపల్లి, అన్నమయ్య జిల్లా, తెలుగు శాఖ ఆధ్వర్యంలో జూన్ 23 & 24, 2023వ తేదీలలో నిర్వహించబడుతున్న జాతీయ సదస్సుకు సమర్పిస్తున్న పత్ర సమర్పణ. వ్యాసం పేరు "తెలంగాణ రచయిత్రుల కథలు – స్త్రీ సమస్యల చిత్రీకరణ"

**నిర్వచనము :**

సాహిత్యంలో ఎక్కువ జనాదరణ పొందిన ప్రక్రియ కథ. అది ఏ రూపంలో రచింపబడినా పాఠకులలో ఒక ఆలోచన రేకెత్తించేదై ఉండాలి అన్నిట్టుగా సాగిన శతాధిక కథల సమాహారమే "తెలంగాణ రచయిత్రుల కథలు". తెలంగాణ ప్రాంత స్త్రీల సమస్యలను వారి దృష్టికోణం నుండి ఆవిష్కరింపచేసిన
పుస్తకం ఇది. నిర్వాహకుల మాటల్లో చెప్పాలంటే 'స్త్రీల సాహిత్యం, సామాజిక వ్యక్తిత్వం, కార్యాచరణ ఇప్పుడు అనివార్యంగా గుర్తింపునూ, గౌరవాన్ని పొందుతున్నది. దాదాపు స్త్రీల జీవితాల చుట్టూ నడచిన భిన్నమైన అంశాలతో నడిచిన కథలే మనకు ఇందురి దర్శనమిస్తాయి... ".... కథ అంటే వర్తమాన సంఘటన భూత కాలపు అనుభవాలను నిదరువేసుకొని వర్తమానకాలపు సమస్యను విశ్లేషించి భవిష్యత్తువైపు దృష్టిని సారించేదే కథ ........." అలాంటి కథా వస్తువు మనతో నిలిచేటట్లుగా చేసిన కథలు ఇందులో ఉన్నాయి. తెలంగాణ స్త్రీల జీవితాల కథలను నా పరిధికి లోబడి కొన్నింటిని పరిశీలనకు స్వీకరించాను.

**విషయ వివరణ :**

తెలంగాణ ప్రాంతం నిజాం నిరంకుశ పాలన వలన, రజాకార్ల ఆగడాల వలన, దొరల దౌర్జన్యకాండల వలన, పటేల్ పట్వారీ వ్యవస్థ వలన, వెట్టిచాకిరీ బానిసత్వం వలన, జోగినీలాంటి దురాచారాల వలన అభివృద్ధికి నోచుకోలేకపోయింది. తరువాత కొన్ని దశాబ్దాల పోరాట ఫలితంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడింది. ఈ క్రమంలో తెలంగాణ సాహిత్యం తన అస్తిత్వాన్ని నిలుపుకోవాలసిన అదిసరం ఏర్పడింది. ఈ కారణంగా తెలంగాణ రచయిత్రుల కథలు' ఆవిష్కృతమయ్యింది. ఇందులో తెలంగాణ ప్రాంత ఇతివృత్తంతో కూడిన సంఘటనల సంఘర్షణను రచయిత్రులు చిత్రీకరించారు.

తెలంగాణ అస్తిత్వవాత చైతన్యస్ఫూర్తితో తమ జీవితంలో, ప్రాంతంలో జరిగిన పరిణామాలను, పోరాడు అనివార్య పరిస్థితులను విశ్లేషించారు. సమాజంలోను, కుటుంబంలోను జరుగుతున్న అణచివేతను, దోపిడీని ప్రశ్నించారు. "ఈ రోజున సమాజాన్ని అర్థం చేసుకుంటూ, విశ్లేషించుకుంటూ అంచెలంచెలుగా మహిళలు ఎదుగుతున్నారు. ఆ చైతన్యం జీవితాల్లోనూ, రచనల్లోనూ ప్రతిఫలించాలి.. అనే స్ఫూర్తితో సాగిన కథలు ఇందులో ఉన్నాయి.

తరతరాలుగా గృహహింసకు, శ్రమ దోపిడీకి గరవుతునే ఉస్తారు. కుటుంబంతో భర్త దురలవాట్లకు స్త్రీలు బలవుతున్నారు. ఈ విషయాన్ని రచయిత్రి ముదిగంటి 'దోపిడి' అనే కథలో చూపించారు.

మమత, మంచితనం, మానవత్వం నిండిన స్త్రీమూర్తులు సమాజంలో ఎందరో ఉన్నారు. ఓంటరి ఆడవారు సమాజంలో బ్రతకడం కష్టం. వారి జీవితం ఒక సమస్యల వలయంగా మారుతుంది. అలాంటి వారు అనుభవించే కష్టాలను, వారికి అండగా నిలిచే వారిని రచయిత్రి శారద అశోకవర్ధన్ తెల్లగులాబి అనే కథలో ఆవిష్కరించారు.

మన వ్యక్తిత్వంలో, ఆలోచనలో మార్పు రానంతవరకు ఎన్ని చట్టాలు వచ్చినా ప్రయోజనం లేదని నిరూపించిన కథ 'గృహహింస చట్టం' రాజీవ. గృహహింసను అనుభవిస్తున్న స్త్రీలు ఎంతో మంది పడుతున్న అవస్థలు మనకు ఇందులో కనిపిస్తాయి. "పరిపూర్ణ వ్యక్తిత్వం, ఆత్మవిశ్వాసం, తలవంచని మనోధైర్యం ఎదిరించి నిలబడగలిగినప్పుడే చట్టాలు అనేవి స్త్రీలకు ఉపయోగపడతాయనే రచయిత్రి మాటలు పాఠకులను ఆలోచింపచేస్తాయి.

భూస్వాముల దౌర్జన్యాలను ఎదిరిస్తేనే బతకగలమని గుర్తించారు తెలంగాణ ప్రాంత ప్రజలు. పోరాడడం ఎదిరించడం తప్ప మరో మార్గం లేదని, ఎదిరించడం మొదలైందని రచయిత్రి వై. వసంత 'ఆవేదిరా?' అనే కథలో సూచిస్తారు. 'వొంగిన చెట్లన్నీ మెల్లమెల్లగా తలెత్తుతున్నాయ్. మళ్ళీ బతుకు పోరాటం చెయ్యనీకి నాతో కూడి' అని ప్రతీకగా మార్పు కోసం పోరాటం మొదలైందని రచయిత్రి సూచిస్తారు.

స్త్రీలు తమ జీవితంలో జరిగే అణచివేతలను అన్యాయాన్ని ధైర్యంగాణ ఆత్మబలంతో ఎదుర్కొని ముందుకు సాగాలని, వారిలోని మార్పు నలుగురికి మంచిదై ఉండాలని 'ఆత్మబలం' అనే కథ ద్వారా రచయిత్రి శైలజ స్త్రీలను జాగృతం చేసే ప్రయత్నం చేసారు.

తెలంగాణ ప్రాంతంలో జరిగిన రజాకార్ల దమనకాండను పోరాటాన్ని, తిరుగుబాటును ఒక జీవితకాలపు జ్ఞాపకాలను "బర్రెంక చెట్టు– ఓయాది" అనే కథలో రచయిత్రి సరోజన బండ ప్రతిఫలింపచేసారు.

మనిషిని మనిషిగా నిలబెట్టేది ప్రేమలూ, అనుబంధాలు మాత్రమే అనే విషయాన్ని 'బొంద జాడనైతి' అనే కథలో రచయిత్రి మిడ్కో స్పష్టం చేసారు.

తమ జీవితంలో ఎదుర్కోంటున్న సమస్యలకు, పోరాటం అనివార్య పరిస్థితులకు, సంఘర్షణకు తార్కాణంగా నిలచిన కథ. ' ఎలుగుబంటి'. రచయిత్రి భండారు విజయ.

**ముగింపు :**

తెలంగాణ ప్రాంతంలోని స్త్రీ సమస్యలను, పోరాటాన్ని వారి ఆశయాలను, ఆకాంక్షలను రచయిత్రులు తమ కథలలో చూపించే ప్రయత్నం చేసారు. వారు తిమదైన యాసతో, భాషతో, వస్తువుతో రాసిన కథలు మనకు ఇందులో దర్శనమిస్తాయి. విభిన్నమైన కథాంశాలతో, స్త్రీల సమస్యల చిత్రీకరణతో రచయిత్రులు స్పష్టమైన దృక్పథాన్ని తెలియచేసారు. బానిసలుగా దారిద్ర్యంలో మగ్గుతున్న స్త్రీలు తమ బ్రతుకులో ఆచరణ రూపమైన సంఘటిత అభివృద్ధిని సాధించుకోవడానికి సంఘటిత శక్తిగా మారవలసిన అవసరాన్ని ఈ కథలు

గుర్తు చేస్తాయి. విభిన్నత, క్లుప్తత, సంగ్రహతా లక్షణాలతో, కథకు వస్తువే ప్రధానంగా సాగిన ఈ కథలు తెలంగాణ రచయత్రుల మనోభావాలకు అద్దంపడతాయి.

**ఉపయుక్త గ్రంథ సూచి:**

1. నాల్గవ ప్రపంచ తెలుగు మహాసభలు – ప్రత్యేవ సంచిక “తెలుగుకథ–జీవ వైవిధ్యం” డా॥ బి. త్రివేణి, సంచాలకులు; ప్రచురణల విభాగం, పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, హైద్రాబాద్, ముద్రణ : ప్రగతి ఆఫ్‌సెట్ ప్రైవేట్ లిమిటెడ్, హైద్రాబాద్ – 2012 పేజి నెం. 504.

2. తెలంగాణ రచయిత్రుల కథలు, పర్యవేక్షరుణ; ముదిగంటి సుజాతారెడ్డి, సంపాదకత్వం, అలిశెట్టి రజిత, నవచేతన పబ్లిషింగ్ హౌస్ 2017 పేజి నెం. xi.

3. అదే. పేజి నెం. 128

❖❖❖

SP Publications
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1, 2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

# శతక సాహిత్యంలో దార్ల సుందరీమణి

**యన్. విద్యాసాగర్, అనంతపురం.**

**పరిచయం :**

ఈమె గొప్ప వేదాంతి, తనయను భవమున బాగుగా గుర్తైన పరమ్మాతత్వమును సహజ సుందరముగా సరళ గంభీరముగా చాలా మనోహరముగా 'భావలింగాత్మకంగ' రచించి తెలుగులోనే తొలిశతక కవయిత్రిగ కీర్తి ప్రతిష్టలు గైకొనిన మహాకవయిత్రి మన దార్ల సుందరీమణి. ఈమె వేమన వలె ఆటవెలది యను ఉపజాతిని తీసుకొని ఈ భావలింగ శతకం రాసెను. ఇందులో అనేకానేక వేదాంత, నీతి, పరమార్థిక నాటి సమాజ స్థితిగతులను మన కండ్లకు కట్టినట్లుగా 'ఆబాల గోపాలముకి' అర్థమయ్యే విధంగా సరళ పదాలతో రచించినది. వేమన చెప్పినట్లుగా 'తళుకు బెలుకు రాళ్ళు తట్టడేల నిక్కమైన నీలం ఒక్కటి చాలు' అన్నట్లుగా ఆంధ్ర సాహిత్యములో ఎన్ని శతకములు వచ్చిన భావలింగ శతకం యొక్క ప్రత్యేకతనే వేరు అని అంగీకరించక తప్పదు.

ఈమె ప్రతి పద్యములోను తనకు గల్గిన పరమాత్మతత్వము, వేదాంత పరిజ్ఞానము దానికి తగ్గ కవిత్వ శిల్ప పాండిత్యంతో రచించిన ఈ భావలింగ శతకం వేనోళ్ళ పొగడబడినదని చెప్పవచ్చును.

మనిషి జ్ఞానానికి భూమిక భావం. ఆ భావానికి వేదిక మనస్సు. ఈ రెండు ఆ మూర్తభావాలుగా ఉన్నా కూడా మనోభావాలను ప్రతిఫలింపచేసే మాటలే రకరకాల మూర్తిమత్వం గల మానవ జీవితాలను నడిపిస్తాయి. మనిషి అంతర్ముఖుడై తనలోని అరిషడ్వర్గాలతో ఆవరించియున్న ఆ జ్ఞానపు పొరలను చేదించగల్గినపుడే భావలింగాన్ని దర్శించగలడనీ అప్పుడే మోక్షజ్ఞానాన్ని పొందగలడనీ ఈ శతకం తెలియపరుస్తుంది. ఇక్కడ లింగమంటే శివతత్త్వంతో పాటు మానసిక జ్ఞానానికి చిరునామాగా భావించాలి అంటూ...

"గంజి వంశజుండు ఘనుడు శ్రీరాములు
తండ్రి, నాగమాంబ తల్లియయ్యె
గుదురుగొంటి జెర్ల గుడిపాడునందేను
పాపభయ విధంగ భావలింగ"

ఈ పద్యం ద్వారా తన పుట్టిన ఊరు తల్లిదండ్రుల పేర్లును వెల్లడించుకున్నది.

"నూట యిరువది యొకటి ఆటవెలందుల
నాట లాడు కొంటి ననుభవముగ
సూటి జూచి నట్టి సుందరమ్మను నేను
పాప భయ విభంగ భావలింగ"

అంటూ తాను రాసిన 121 పద్యాలు తాను ఎంచుకున్న ఆటవెలది చందములో తాను సూటిగా చూసిన అంశములనే రాసితినని చెప్పుకుంది.

"పదియేడ నూర్లపైన యేబది యైదు
శాలివాహన శకము జరుగుచున్న

విజయ వత్సరమ్ము నిజచైత్ర పౌర్ణమి
పాప భయ విభంగ భావలింగ"

అంటూ తను పుట్టిన సంవత్సరం (1755) శక సంవత్సరం నెలతో సహా చెప్పి రాబోయె రోజులలో పరిశోధక విద్యార్థులకు ఇబ్బందిలేకుండ చెప్పింది అని చెప్పవచ్చును.

ఈమే ఈ శతకంలో వేమన వలె వ్యర్థ పదాలు లేకుండ సకల జనులకు అర్థమయ్యే విధంగా సామాన్య పదాలతో మహార్థాన్ని ఇచ్చేటట్లు పద్యాలను రాసి ప్రశంసలు పొందింది. తన అనుభవముతో సూటిగా జూచినట్టి విషయాలను ఇంపుగా నూట ఇరువది ఒకటి ఆటవెలదులలో చెబితే మోక్షం కలుగుట సత్యమనే నమ్మకంతో శతకం రాసినట్లు మనకు అగుపిస్తున్నది.

మంచి మాటలెలా ఉంటాయో, తప్పుడు మాటలెలా ఉంటాయో విశ్లేషణకు పెట్టింది. తెలివి, మాట జీవిని సాధకులు, అసాధకులుగా చేస్తాయనీ, మంచిని వీడిన మనిషి దేనినీ సాధించలేడని ఆమె భావనకు తగ్గట్టుగా మాట తత్త్వాన్ని చెప్పింది. "జలంబు పొలములోని మన్నుతో కలిసి గింజగా మారి గంజి అయిన బువ్వ వలన నరులు జీవించారని" మనిషి పుట్టుకను ప్రకృతి బద్ధమైన శాస్త్రీయతతో చెబుతుంది.

భూమి మీద ఉద్భవించి ప్రపంచాన్ని చూసి చూసి చనిపోతున్నారు గానీ తన చూపుకు జగానికి మధ్యయున్న 'సందు' అదే 'లంకె'గా లింగతత్త్వాన్ని తెలుసుకోలేక పోతున్నారని భావించింది. మనుషులను మట్టి బొమ్మగా మలచిమాటలు నేర్పిన శివుడ్ని గురించి మహిమలు చూపుతామన్న తాపసుల అజ్ఞానానికి విచారించింది. చెట్లు నీళ్ళకై చెఱువు దగ్గరకు తమ వేళ్ళను సాచినపుడు ఆ చెఱువులు తాము గొప్ప అని విర్రవీగ లేదని ప్రకృతి గత జ్ఞానాన్ని గ్రహించమని చెప్పింది. పరస్పర సహకారం ఉండాలేగాని ఆటంకం ఉండకూడదనే భావనను తెలియజేసింది.

సామాజిక జీవితంలో మానవ సంబంధాలను నిలిపేది మాట. అందుకే ఈ శతకంలో

"మాట నిల్పువాడు కోటియేడ్లుండును
మాట నిల్పదేని మరణ మొందు
మాట నిల్పుపదవి మఱి నేర్పరెందుకీ
పాపభయ విభంగ భావలింగ" అని అంటుంది ఈమె.

మాట నిల్పుకోలేని మనిషి అప్పుడే చచ్చిన వాడితో సమానం అంటే మనిషి వ్యక్తపరిచే మాటనే అతని శాశ్వత కీర్తికి మూలం. సమాజంలో మాటలతోనే మతాలు (నమ్మకాలు) పుడుతున్నాయి. అన్ని మతాలు మాటల మీదనే ఆధారపడ్డాయని చెప్పవచ్చు. ఎందుకంటే అన్ని మతాలలోను మత ప్రవచనాలు చెబుతున్నారు. ఇంకా అనేకానేక కార్యక్రమాలకు కూడా ఈ మాటనే కేంద్ర బిందువు.

"నోటి మాట నాది నొసటి మాటగు నీది
నొసలు పలుకు చుండ నోరుపలుకు
దీని దెలిసి నడువ దీఱుఁబునర్జన్మ
పాపభయ విభంగ భావలింగ"

నోటితో మాటాడి నొసటితో వెక్కిరించినట్లుగా ఆ మాట నొసటిలోని హావభావాలను ప్రకటించేదైతే పునర్జన్మ ఉంటుంది అని చెప్పి. మాటలో నిజాయితీ ఉంటే మోక్షజ్ఞానం కలుగుతుందంటుంది. ఈ విధంగా

మాట అన్నది నోటి నుండి వచ్చిన ఆ మాటకు మనమే బాధ్యులమి అన్యులుగారు.

"వుండు గల్గు కోతి పురుగు పాఱిన చేను
బురద జిక్కు పద్ద క... విధాన
మాట నెంచు నట్టి మనుజుడు దక్కడు
పాప భయ విభంగ భావలింగ"

అంటూ తన మాటనే నెగ్గాలి అనే పటుట్దల ఉన్న నరుడెన్నటికి జీవించ జాలదన్నది.

ప్రాణిహింస తగదంటుంది క్రింది పద్యంలో

"కటిక వానికైన గాల్ మ్రొక్క వచ్చును
సోమయాజి ముఖము చూడరాదు
పాఱుడైన వాడు పశువులఁ జంపునా
పాపభయ విభంగ భావలింగ"

ప్రాణిహింసతో కూడిన యజ్ఞయాగాలను పరమేశ్వరా ప్రీతిప్రదములని బిరుదు తగ్గిలించుటకీ మహా సిద్ధరాలికి మనసొప్పలేదు. అందుకే ఈ పద్యంలో తనకు ఉన్న పశుప్రీతిని ఎంతో తేలికపదాలతో ఈ పశు హింసపట్ల నిరసనను తెలియపరచింది. అంతేగాక కులము గొప్పదా గుణము గొప్పదా?

"గొప్పకులము గాదు, గొప్పధనముగాదు
గొప్ప విద్యగాదు, కోటిమేల?
మాట నిల్పెనేని మాదిగైనను గొప్ప
పాపభయ విభంగ భావలింగ"

ఏది గొప్పది కులం కాదు ధనము కాదు ఇచ్చిన మాట నిల్పితే అదియే గొప్పది అని ఈమె ఘంటా పదంగా చెప్పింది.

"మ్రొక్కి మ్రొక్కి, నొసట మోరుండగట్టెను
దిక్కులేక పోయె దేవుడెవడొ
మ్రొక్కి నొసటిలోన మురిసితి నినుజూచి
పాపభయ విభంగ భావలింగ"

ఎంతగానో కుదురు వడిన చిక్కని జ్ఞాన సంపత్తి గలవారు తప్ప యింట సూటిగా తమ అనుభవమును వ్యక్తిపరచుట అన్నది సాధ్యము కాదు.

"మఱచినట్టి సొమ్ము గురునిచీ దొరికెను
ఎఱకమైన సొమ్ము మఱువబడియె
మాటలె? చాలు! మనకిద్దఱుకు నింక
పాపభయ విభంగ భావలింగ"

"ఏభయంబును లేక యే చింతయును లేక
విమలనగుచు నెల్ల విడచియుంటి
నిదియె కాదె నిన్ను నెఱిగినందుకు సాక్షి

SP Publications
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1,
2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

పాప భయ విభంగ భావలింగ"

అంటూ ఈమె పరమేశ్వరా సాక్షాత్కారము కాని భగవందను భవమును గానిపొందిన వారెంత నిర్భయమైన నిర్మలమైన నిశ్చింతతో కూడిన ప్రవర్తనతో నుందురో ఆ విషయమును నిజమగు భాగవదను భవజ్ఞానము కలుగుట సూటిగా చెప్పదగినది ఆ చెప్పిన తీరునందలి, నిర్భయత్వం నిర్మలత్వం కూడ కవిత్వ శిల్పవిజ్ఞాన శేముషికల వారికే వశంవద మారుననుట కూడ తేట తెల్లమే.

"కన్ను నిల్పువాడు ఘన యోగి వర్యుండు
మనసు నిల్పువాడు మహిని శివుడు
మాట నిల్పువాడు మఱి యెవ్వడౌ నకో
పాపభయ విభంగ భావలింగ"

మనసున్న్బు చూడ మఱుగేమియును లేదు కళ్ళతో చూసిన దేనినైనా చెడుగు మాట చచెప్పుడు మూయలేరుని కాని మనస్సును మాత్రం నిల్పి చూడ దాపకరికం ఏమి లేని సత్యం గోచరిస్తుందని చెప్పింది. ఈ శతకంలో మాటకున్న విలువను తేటతెలుగులో ఆటవెలదులలో అలవోకగా చెప్పింది మాటను మనస్సును ప్రక్షాళన చేసే శతకమిది అని చెప్పవచ్చు.

"భావమెట్టులుందె బలుకట్టిదై యుండ
పలుకు లెట్టివైన బనులు నట్లు
పనులనను సరించి ఫలము చేకూరు
పాపభయ విభంగ భావలింగ"

ఈ పద్యం చూసిన భగవద్గీతలోని ఈ శ్లోకం గుర్తు రాక మానదు. "కర్మణ్యే వాధి కారస్తే మాఫలేషు కదాచన మా కర్మ ఫల హేతుర్భూః మాతే సంగోస్త్వ కర్మణిః"

నీకు కర్మ చేయడానికి మాత్రమే అధికారమున్నది. కర్మ ఫలం మీద కాదు. అట్లని కర్మ చేయుట మానరాదు. నీవు చేయు కర్మలను బట్టి ఫలితము దక్కును అనుభవించగా ఈ పద్యంలో చక్కగా వివరించింది.

మనసా, వాచా, కర్మణా, జరిగే భావ సంస్కారంతో మనిషి తన మాటల చేత పనుల చేతనే జీవితాన్ని ధన్యం చేసుకోగల్గుతాడు. కాబట్టి చేతలకు మాటలకు తత్త్విక భూమిక భావమని స్పష్టం చేసింది ఈమె. ఈ విధంగా ఈమెకున్న వేదాంతిక జ్ఞానం చేత నాటి సమాజ స్థితిగతులను అనేక సంఘటనలను స్వయంగా పరిశీలించినదై మన ఆంధ్రదేశమున తొలి శతక కవయిత్రిగా గుర్తింపు పొందింది.

**ముగింపు :**

ఈ విధంగా ఆంధ్ర శతక కవయిత్రులలో ప్రథమ మహిళగ తనకున్న వేదాంత పరిజ్ఞానము చేతను, తెలుగు సాహిత్యములో పరమాద్భుతమైనట్టి ఈ భావలింగ శతకము రచించి దార్ల సుందరీమణి కీర్తిప్రతిష్టలు ఆచంద్ర తారార్థకము నిలిచి ఉంటాయని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ఎందుకంటే ఈమె రచనకు తీసుకున్న చందస్సు కూడ అందరికి సుపరిచితమైన ఆటవెలది. అదేవిధంగా వ్యర్థపదాలు లేకుండ సరళ పదాలతో అందరి మన్ననలు పొందే విధంగా ఈమె ఈ శతకం రచించి ఆంధ్రావళికి అందించింది. ఈ శతకం చదువుట ఒక అదృష్టం అని చెప్పవచ్చు.

❖❖❖

SP Publications
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1,
2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

# తెలుగు సాహిత్య ప్రకియలలో మహిళల చిత్రీకరణ, పాత్ర

**ఎన్. శ్రీదేవి, తెలుగు అధ్యాపకురాలు, ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల, మదనపల్లి, అన్నమయ్య జిల్లా**

ప్రాచీన కాలము నుండి ఈనాటి వరకు ఎన్నో సాహిత్య ప్రక్రియలు తెలుగు సాహిత్యములోకి వచ్చి చేరాయి. ప్రాచీనకాల ప్రక్రియలైన పురాణము, ఇతిహాసము, ప్రబంధము శతకం లాంటి ప్రక్రియలలో ఇష్టదేవతా స్వరూపముగా, ధీరవనితగా, అభిసారికలాగా, శృంగార రసానికి ప్రతీకగా చిత్రీకరించారు. స్వేచ్ఛ లేని వస్తువుగా బాల్యంలో తండ్రిచాటు బిడ్డగా, యౌవనంలో భర్తచాటు పతివ్రతగా, వృద్ధాప్యములో బిడ్డలచాటు తల్లిగా ఉన్నట్లు ఆధారాలు చూపించారు.

"ఆజాద్‌కి అమృత మహోత్సవ్" వేళలో భారతదేశమంతా సంబరాలు జరుపుకుంటున్న సమయంలో భారతమాతను దాస్య శృంఖాలాల నుండి, బ్రిటీష్ వారి కఠోర కబంధ హస్తాల నుండి రక్షించుకొన్నట్లుగానే ఆధునిక కవితా భారతిని స్వేచ్ఛగా విహరింపజేయుటకు పాశ్చాత్య కవితా పరిచయంతో, స్వాతంత్ర్యోద్యమ కాంక్షతో, సాంస్కృతికోద్యమ ప్రభావముతో వివిధ ప్రక్రియలలో తీర్చిదిద్దిరి.

మహిళను అబల కాదు సబల అని నిరూపించుటకు ఆకాశములో సగము నేను అనునది నిజము చేయుటకు నవ్య కవిత్వము కంకణము కట్టుకున్నది.

**వివిధ ప్రక్రియలు:**

**ఖండకావ్యము:** ఖండ కావ్యమనగా చిన్నకథ. పరిమిత పాత్రలు, తక్కువ సంఖ్యలో లేదా ఒక పద్యము ఉన్న రచన. తెలుగులో ఖండకావ్య ప్రక్రియను ప్రవేశపెట్టిన ఘనత గురజాడకు దక్కుతుంది. ఆయన పూర్ణమ్మ కథను ఖండకావ్య ప్రక్రియలోనే వ్రాశారు. పూర్ణమ్మ కథలో పూర్ణమ్మ పాత్రను ముగ్ధగా త్యాగశీలిగా పరిచయం చేశారు.

కన్నుల కాంతులు కలువల చేరెను

మేలిమి జేరెను మేనిపసల్

హంసల జేరెను నడకల బెడుగులు

దుర్గను జేరెను పూర్ణమ్మ ఇది ఆనాటి సామాజిక స్థితికి కొంత మార్పే.

ఆ తర్వాత ఈ ప్రక్రియను పరిపుష్టము చేసిన వారిలో రాయప్రోలు, గుఱ్ఱంజాషువా, విశ్వనాథ, నాయని సుబ్బారావులు ఉన్నారు. వారందరు స్త్రీని స్నేహభావము చూడవచ్చునని సమాజ దృష్టికోణమును మార్చిరి.

**ముత్యాలసరం:** ముత్యాలసరం అంటే ముత్యాలదండ. గురజాడ మాత్రాఛందస్సును ప్రవేశపెట్టి కన్యక, పూర్ణమ్మ, దేశభక్తి ఖండికలను కలిపి "నీలగిరి పాటలు" అను పేరుతో వ్రాసెను. వీరిననుసరించి కృష్ణశాస్త్రి, బసవరాజు, శ్రీశ్రీ మున్నగువారు ఎన్నో రచనలు చేశారు.

కన్యకలో గురజాడ "కాసు వీసం కలిగి ఉంటే చాలుననుకోని

వీర్య మెరుగక, విద్య నేర్చక,

బుద్ధి మాలినచో

కలుగవా ఇక్కట్లు" అని సమాజాన్ని ధైర్యంగా ఎదిరించమని ప్రశ్నించే తత్త్వమును ప్రవేశపెట్టాడు.

**గేయకవిత్వం:** ఈ ప్రక్రియకు కూడ ఆధ్యులు గురజాడగారే. ఈయన వ్రాసిన ముత్యాల సరాలు గేయ ప్రక్రియకు నాంది. శ్రీశ్రీ, విద్వాన్‌విశ్వం, విశ్వనాథ, నాగభైరవ కోటేశ్వరరావు గారు మున్నగువారు వారి రచనలలో స్త్రీని స్వేచ్ఛగా విహరింపజేశారు.

జలజలా పొంగింది – బిలబిలా నడచింది

పరికిణీ తొక్కాడు పదియేళ్ల కన్నెలా

చిన్ని గంతులు వేయు తెల్లనా బెయ్యలా

పసిపాప సెలవి వారిన బోసి నవ్వులా

**వచన కవిత్వం:** "ఫ్రీవర్స్" అనే ఆంగ్ల పదానికి తెలుగులో వచన గేయం. వచన పద్యం, ముక్తచ్ఛందం, స్వచ్ఛంద కవిత్వం, అనిబద్ధ కవిత్వం, స్వేచ్ఛాగీతం అని అర్థం. వచన కవిత్వ ఉద్యమ నాయకుడు కుందుర్తి ఆంజనేయులు. శ్రీశ్రీ, పఠాభి, పాలగుమ్మి పద్మరాజులు, తిలక్, సంపత్ మున్నగువారు వారి రచనలలో స్త్రీ ఉదాత్తను, సమాజానికి చేస్తున్న సేవను తెలియజేశారు. సంప్రదాయాలపై తిరుగుబాటు స్త్రీ తనను తాను రక్షించుకోవాలని కోరుతూ

సంప్రదాయ భీరువు కీ అస్వతంత్ర "వితంతువు"కే వసంతం లేదు

సాహసి కాని వాడు జీవన సమరానికి స్వర్గానికి పనికిరాడు

హిమసుందర శృంగమైన ఎవరెస్టుని ఒక టెన్సింగే ఎక్కగలడు

అని వితంతు వివాహాలను ప్రోత్సహించాడు. ధైర్యంగా ఉండాలని భీరువు ఏమి సాధించలేదని చెప్పారు కుందుర్తి. స్త్రీ సంప్రదాయము నుండి మూఢాచారముల నుండి విముక్తురాలై విద్యా హేతువుతో తనను తాను రక్షించుకోవాలని చెప్పారు.

**గజల్:** గజల్ అంటే స్థూలంగా ప్రియురాలితో సల్లాపం అని అర్థం. ఉర్దూ భాషలో గజల్ ఒక కమనీయ కవితా లహరి. సరసభావన, చమత్కార ఖేలన, ఇంపూ, కుదింపు. ఇందులో ఒకే విషయాన్ని చెప్పాలని నియమం లేదు. భావం ఏ పాదానికే పాదంలోనే అంతం కావచ్చు. తొలుత దాశరథి గాలిబ్ గజల్లను తెలుగులోకి అనువదించారు. నారాయణరెడ్డిగారు, గజల్ శ్రీనివాస్‌గారు గజల్లను గానమాధుర్యంలో మరింత వ్యాప్తి కలిగించారు. ఇందులో కూడ స్త్రీ స్వేచ్ఛను కోరుకున్నారు. నవభాష్పధారలో నీవ్వుకాగలవు, ముళ్ళ తీగలలోన పువ్వు కాగలవు. యత్నించి చూడమని అంటాను నేను. రాళ్ళరాసులలోన రవ్వ కాగలవు. ప్రయత్నిస్తే ఏదైనా చేయగలం.

**హైకూ:** మూడు పంక్తులతో 17 మాత్రలతో కూడి ఉంటుంది. ఒక్క క్షణకాలంలోనే ఎటువంటి ఆలోచన లేకుండా మెరుపు మెరిసిన రీతిగా కవి రచిస్తాడు. "నీటిలో రాయి విసరినప్పుడు ఒకదానిపై మరొకటి వృత్తాలు వ్యాపించినట్లు, ఒక్కొక్క హైకూ పాఠకునిలో వివిధ ఆలోచనా తరంగాలను సృష్టిస్తుంది" అని ఇస్మాయిల్

వివరించాడు. హైకూని మినీ కవితా కనిపిస్తున్నాయన్నారు. మొట్టమొదటి కవితా సంపుటిని పెన్నా శివరామకృష్ణ 1991లో ప్రచురించారు.

"పగిలిన గాజు పెంకులు

చిమ్మిన నెత్తుటి మరకలు

విచ్చుకున్న విశృంఖలత్వం"

స్త్రీ బానిస బ్రతుకుకు, పురుష అహంకారినికి ప్రతీకగా చెప్పబడింది.

నేలంతా తారకలు

వదిలిన ఉమెన్స్ కాలేజ్

చెక్కిలిపై పదారాడుతున్న నెమలిక

ఉత్సాహం, ఉల్లాసం, ఆనందమును తెలపటానికి చెప్పినది.

**పాట:** ఆధునిక కవిత్వంలో పాటకు ఒక విశిష్ట స్థానం ఉంది. ఆధునిక యుగంలో పాట సరదాకి కాదు. ఉబుసుపోక లేదు. ఒక చారిత్రక బాధ్యతని, సామాజిక బాధ్యతని నెత్తి మీద వేసుకొన్నది. ఒక బలమైన చైతన్యశక్తి. ఒక ఉద్యమరూపం. లయ, శ్రావ్యత, కంఠస్థం అయ్యే గుణం. తన్మయత్వం చెందుట వంటి లక్షణాలతోపాటు బహుముఖంగా విస్తరిస్తుంది. మహిళలు మహారాణులు అంటూ స్త్రీ శక్తిని తెలియజేసే భావజాలముతో అనేక పాటలొచ్చాయి.

వచన కవిత్వములో భాగముగా స్త్రీవాద కవిత్వము, కవిత్వ ప్రక్రియగా కాకుండా ఒక ఉద్యమంగా ప్రపంచంలోకి వచ్చింది. సామాజిక, ఆర్థిక, రాజకీయ హక్కుల పోరాటంగా ప్రారంభమై క్రమక్రమంగా వృద్ధి చెంది ఈనాడు పురుషాధిక్య సమాజం ఎలా అవమాస్తుంది, ఎలా అణచివేస్తుందో తెలపటానికి స్త్రీవాద కవిత బాగా ఉపయోగపడింది. కుటుంబ వ్యవస్థలో కన్పించని అణచివేత, దౌర్జన్యం, స్త్రీ అస్తిత్వాన్ని నిలుపుకోవటానికి పడే తపన, ప్రపంచీకరణ భాగమైన అందాలపోటీలు వాటి వలన యువత ఎదుర్కొంటున్న సమస్యలను పూర్తిగా తెలియజేస్తున్నవి.

**ముగింపు:** ఈ విధము వివిధ ప్రక్రియలలో తెలుగు సాహిత్యము స్త్రీని ఎలా తనకు తాను తెలుసుకోవటానికి, సామాజికముగా, ఆర్థికముగా, రాజకీయముగా తన వ్యక్తిత్వాన్ని నిలుపుకొంటూ ఆకాశంలో సగం కాదు ఆకాశమంతా నేనేనంటూ అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నా, కొన్ని చోట్ల అపసృతులు దొర్లుతూనే ఉన్నాయి. అవరోధాలను తొలగించుకుంటూ మునుముందుకు నడవాలని కోరిక.

**ఆధారగ్రంథం:**

ద్వా.నా. శాస్త్రి గారి తెలుగు సాహిత్య చరిత్ర.

❖❖❖

SP Publications
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1,
2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

# స్వయంసిద్ధ నవల – స్త్రీ పాత్రలు
## (కోడూరి కౌసల్యదేవి నవల)

**రాచపూడి జయసుశీల,** తెలుగు అధ్యాపకులు, కె.వి.ఆర్. ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయంప్రతిపత్తి), కర్నూలు

నారీలోకం ఎప్పుడూ మరొకరి మీద ఆధారపడటం మంచిది కాదు. ఆమెకున్న నిజశక్తి, ధైర్యసాహసాలు, ప్రతిభలను ఆమె గుర్తించగలగాలి. తనకు తానే ఎదగటానికి సిద్ధం కావాలి. అందుకోసం ఏ ఒక్కరు గాని వ్యవస్థ గాని అడ్డుకున్నా, అనుకూలంగా స్పందించకపోయినా లక్ష్య పెట్టకూడదు. తన స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు హరించబడే తరుణంలో ప్రశ్నించగలగాలి. సౌమ్యంగానే సాధించగలగాలి. సంపాదించుకున్న హక్కులను నిలుపుకోగలగాలి. ఆ దిశలో ఆలోచనాత్మకంగా మహిళ చైతన్యవంతురాలు కావాలని స్వయంసిద్ధగా నిలవాలని సందేశాన్ని అందించే నవల స్వయంసిద్ధ నవల.

ఇది రచయిత్రి కోడూరి కౌసల్యాదేవి గారి కలం నుండి వెలువడింది. చక్కటి ఇతివృత్తంతో కూడిన నవల స్వయంసిద్ధ. స్త్రీ లోకాన్ని జాగృతం చేస్తున్న ఇతివృత్తం ఇందులో పొందికగా కూర్చబడింది. స్వయంసిద్ధ సార్థక నామమై ఒప్పింది.

**ఇతివృత్తం**

స్వయంసిద్ధ నవలలో ప్రధానపాత్రలు నీరజ, శ్రీనివాస్‌లు. కథలో నాయికా, నాయకుల వంటివారు. నీరజ అభ్యుదయభావాలు అందిపుచ్చుకున్న యువతి. ఈమె అభిప్రాయాలను పూర్తిగా వ్యతిరేకించే మూర్ఖుడు రామానందం ఈమె తండ్రి. యూనివర్సిటీ ప్రొఫెసరుగా పనిచేస్తున్న ఈయన ఏ మాత్రం విశాలభావాలు లేనివాడు. స్వేచ్ఛవలన స్త్రీ చెడిపోతుందనే అహంకారి. పెత్తనమంతా మగవాడిదే ఉండాలనే నిరంకుశుడు. ఈతని చెల్లెలు శ్యామల. సౌమ్యురాలైన శ్యామల భర్తను పోగొట్టుకుని అన్న ఇంట్లో చేరుతుంది. ఆమె తల్లిలేని నీరజను పెంచుతూ అన్నకు ఆసరాగా ఉంటుంది.

రామానందం బిడ్డకు చదువు మాన్పించి పెళ్ళి చేయాలనుకుంటాడు. అందుకు అంగీకరించదు నీరజ. ఈలోగా తానే శకుంతల అనే యువతిని పెళ్ళి చేసుకొని ఇంటికి పిలుచుకొని వస్తాడు. శ్యామలను, నీరజను చులకన చేస్తాడు. ఈలోగా శ్యామల కూతురు సరోజ భర్త చనిపోవటంతో ఢిల్లీ నుండి మేనమామ రామానందం ఇంటికే వస్తుంది. ఈ తల్లీ కూతుళ్ళు ఇద్దరు శకుంతల ముందు అవమానపడలేక తిరిగి ఢిల్లీకి వెళ్ళిపోతారు. నీరజ కూడా తండ్రిని వ్యతిరేకించి ఢిల్లీకి వెళ్ళిపోవాలని ప్రయత్నిస్తుంది. అలా వెళ్ళడానికి ఆమెకు శ్రీనివాస్ అనే యువకుడు సహకరిస్తాడు. శ్రీనివాస్ చదువుకున్నవాడు. సంస్కారవంతుడు. తండ్రి ద్వారా అతడు ముందే నీరజకు పరిచయమై ఉంటాడు. శ్రీనివాస్, నీరజలు పరస్పరం ఇష్టపడతారు. కాని శ్రీనివాస్ వివాహితుడని భ్రమించి నీరజ అతనికి దూరంగా ఉండటానికి ప్రయత్నిస్తుంది.

మేనత్త శ్యామలతోనూ, వదిన సరోజతోనూ కలిసి నీరజ సిమ్లా వెళుతుంది. సిమ్లాలో కమల అనే ఆవిడతో కలుస్తారు. కమల, శ్యామలకు చిన్ననాటి స్నేహితురాలు. శ్రీనివాస్‌కు తల్లి. తమకు ఆశ్రయమిచ్చిన కమల ఉత్తమురాలని, ఉన్నతాశయాలు కలదని చైతన్యవంతురాలని గ్రహిస్తుంది నీరజ. సంస్కారవంతురాలైన

SP Publications
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1,
2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

ఆమె కుమారుడే శ్రీనివాస్ అని తెలుసుకొని వివాహం చేసుకోవడానికి ముందుకు వస్తుంది. మేనత్త శ్యామల, వదిన సరోజ ఇందుకు సహకరిస్తారు.

రామానందం శకుంతల చేతిలో వంచించబడి తిరిగి శ్యామల దగ్గరికి వస్తాడు. పశ్చాత్తాపంతో క్షమాపణ కోరతాడు. నీరజ శ్రీనివాస్‌ల ఆదర్శ వివాహంతో అందరూ ఒకచోట చేరతారు. నీరజ తన తల్లిపేర సుభద్రా శరణాలయం స్థాపించి అభాగ్యులైన మహిళలకు సేవ చేయాలని అత్త కమల, మేనత్త శ్యామల, సరోజ, శ్రీనివాస్‌ల సాయం కోరుతుంది. అందరూ అంగీకరిస్తారు. అలా నీరజ తన లక్ష్యాన్ని సాధించుకుంటుంది.

ఆడవాళ్ళు ఎవరినో నిందిస్తూ తమకు తాము దుర్భరతను కొనితెచ్చుకోవటం సరైనది కాదు. తమ సుఖ సంతోషాలను తామే నిర్మించుకోగల నేర్పు, సత్తా వారికి ఉన్నాయి. అవి గుర్తెరిగి నిలుపుకోగలగటం స్త్రీల కర్తవ్యం. ఇందుకోసం స్త్రీలకు ఇంటాబయటా సహకారం అవసరమైయున్నదన్న సందేశాన్ని రచయిత్రి పాఠకులకందిస్తున్నారు.

స్త్రీ పురుషుల పరస్పర అవగాహన అనేది విలువలతో కూడిన కుటుంబవ్యవస్థకు, తద్వారా జాతి పురోభివృద్ధికి కారణం కాగలదు. కనుక జనాభాలో సగమైన స్త్రీపట్ల మానవీయ దృక్కోణంతో ప్రతి ఒక్కరు ఆలోచించాలన్నది రచయిత్రి అభిప్రాయం.

స్త్రీలు అభివృద్ధి చెందాలి. వారు తమ స్వయంశక్తిని గుర్తించి బలోపేతులు కావాలి. గౌరవాన్ని పొందాలన్న రచయిత్రి అభ్యుదయ కాంక్ష స్వయంసిద్ధ నవలగా రూపొందిందని భావించవలసి ఉంది. ఆమె సున్నితమైన భావజాల ధోరణి, ఆలోచనాత్మకమైన తార్కికత ఈ నవలలో అద్భుతంగా రూపుకట్టాయనడం వాస్తవం.

**స్వయంసిద్ధ నవల – స్త్రీ పాత్రలు**

**నీరజ :**

స్వయంసిద్ధ నవలలో ప్రధానంగా స్త్రీల సమానత్వం కోసం కాంక్ష చేసే పాత్ర నీరజ. రామానందం అనే ప్రొఫెసర్ కూతురు. ధనిక కుటుంబానికి చెందిన యువతి. స్వతహాగా అభిమానవతి. ధైర్యస్థురాలు. పురుషాధిక్య ప్రపంచంలో స్త్రీ అభ్యున్నతిని సాధించుకోవాలని ఆశించే వ్యక్తి. గుణవంతురాలు. అభాగ్యులైన మహిళలకు ఆదరవు చూపాలన్న ఆదర్శం ఈమెలో అడుగుడుగునా కనిపిస్తుంది.

తండ్రి రామానందానికి తనపట్ల గల అపనమ్మకం, తన చదువు పట్ల గల చులకన భావం నీరజ మనస్సును గాయపరుస్తుంది. తన తల్లి కూడా తండ్రి నిరంకుశత్వానికే ప్రాణాలు తీసుకుందని భావిస్తుంది. తండ్రిని ఏవగించుకొంటుంది. తన మేనత్త శ్యామల కూడా తండ్రి అదుపాజ్ఞలలోనే అభిమానాన్ని చంపుకొని జీవించటం చూచి చలించిపోతుంది. చదువుకునే రోజుల్లోనే స్త్రీ పట్లగల సమాజ వివక్షతను చూచి అర్థంకాక విలవిలలాడిపోతుంది. మేనత్తతో ఇలా అంటుంది. “మా డాడీలాగే నువ్వూ ఈ ఇంట్లో ఆయనతో సమానంగా పుట్టావు, పెరిగావు. మరి నీకీ యిల్లు పరాయిదేమిటి ? నువ్వెందుకు ఇక్కడ చులకన కావాలి ? – (పుట. 41) అని పెళ్ళి కాగానే స్త్రీకి పుట్టినయిల్లు ఎందుకు పరాయిదవుతోందో అర్థంకాక అడుగుతుంది. రచయిత్రి సమాజానికి ఈ ప్రశ్న వేస్తోందా అన్నట్లుగా మనకిక్కడ తోస్తోంది. ఆలోచించమని ప్రబోధిస్తుంది.

స్త్రీ పరాధీనతకు, ఆమెకు ఎదురౌతున్న అనేక అనర్థాలకు మన వ్యవస్థయే కారణం అన్న మేనత్త

శ్యామల వాదనను నీరజ అంగీకరించదు. "తల్లీ కూతుళ్ళు, కోడళ్ళు వీళ్ళంతా కూడా ఎవరికి వారే తాము బాగుంటే చాలనుకోవటం, వీలైతే అభాగ్యుల సంపదను కూడా కాజేయాలనుకోవటం... అంతేకాని ఆడదాని విషయంలో సహృదయతతో ఆలోచించకపోవటం అక్కడ అక్కడవుంది చీడపురుగు" – (పుట. 42) అని వ్యవస్థను తప్పుబట్టటం మాని వ్యక్తులు ముఖ్యంగా మహిళలు వాళ్ళ మనస్తత్వాలు మారాలని నీరజ అభిప్రాయపడుతుంది. చురుకైనవాడు, తెలివైనవాడు అయిన శ్రీనివాస్ తాను పరస్పరం ఇష్టపడినా అతడు వివాహితుడని నీరజ మనస్సు మార్చుకుంటుంది. అతనికి దూరంగా ఉండటానికి ప్రయత్నిస్తుంది. ఆమె సంస్కారము, ఉన్నత ప్రవర్తన అందులో వ్యక్తమవుతాయి. స్త్రీల అభ్యున్నతి, వాళ్ళకోసం చేయబడ్డ చట్టాలు నిష్ప్రయోజనమేనని స్త్రీ తనకు తాను అభివృద్ధిని సిద్ధింపజేసుకోవాలని నీరజ అభిప్రాయపడుతుంది. "స్త్రీ పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంది. ఇందుకు కారణం కేవలం ఆమెలోని అణకువ, అతి సున్నితమూ, మెత్తదనమూ" – (పుట. 156) అని చెబుతూ మహిళ మనోస్థైర్యంతో, ఆత్మవిశ్వాసంతో పోరాడయినా తన హక్కులు సాధించుకోవాలని సూచిస్తుంది. మొత్తంగా స్త్రీ మానసిక ధోరణిలో మార్పును కోరుకుంటుంది.

తండ్రిని ఎదిరించి స్వయంగా బ్రతికే ప్రయత్నం చేయటం, సమాజంలోని అభాగ్యులైన స్త్రీలను చూచి చలించిపోవటం, తానేదైనా తల్లిపేర మహిళా సమాజానికి సేవ చేయాలని పూనుకోవటం నీరజ ఆదర్శభావాలు ఆచరణ దిశలో పెట్టే స్థిరసంకల్పమును ఋజువు చేస్తాయి.

ఉత్తమురాలైన కమల ఆదర్శాలకు శిరస్సువంచటం, సంస్కారవంతుడు శ్రీనివాస్‌ను వివాహమాడటం, స్వయంసిద్ధయై ఎందరో మహిళలకు దారి, తెన్నూ తానే అయి నడిపించపూనుకోవటం నీరజ ఉన్నత ఆశయాలకు, ఉత్తమ సంస్కారానికి నిదర్శనంగా నిలుస్తుంది. ఆధునిక యువతిగా, ఆదర్శవంతురాలైన యువతిగా నీరజ పాత్రను కోడూరి కౌసల్యాదేవి ఆలోచనాత్మకంగా మలచిన తీరు చక్కగా ఉంది. మనోధైర్యం నిర్దిష్టపు ఆలోచనలు, నిలకడ, నిజాయితీ, విలువలను కూర్చి మానవీయ సూత్రాల మీద మలచబడ్డ నీరజ పాత్ర ఎందరికో ఆదర్శంగా నిలుస్తుంది.

**శ్యామల :**

రామానందం చెల్లెలు శ్యామల. నీరజకు మేనత్త. పెద్దగా చదువుకున్నది కాకపోయినా వివేకవంతురాలు. పాతతరానికి చెందినదే అయిన ఆధునిక భావజాలం బాగా మనసునిండా నింపుకొన్న మౌనమూర్తి. శాంతి, సహనము, సంస్కారాలకు ఆమె పెట్టింది పేరు.

భర్తను కోల్పోయి పుట్టిల్లు చేరిన శ్యామల అన్న రామానందం చేతిలో అణిగిమణిగి ఉండేది. ఆస్తినంతా అన్న చేతిలో పెట్టినా అన్న అదుపాజ్ఞల్లోనే అభిమానాన్ని చంపుకొని బ్రతికేది. రామానందం నిరంకుశత్వాన్ని, మూర్ఖత్వాన్ని భరిస్తూ ఆ ఇంట ఉండవలసిన కారణం తన మేనకోడలు నీరజ సంరక్షణ, ఆ విధంగా తల్లిలేని లోటు తాను తీర్చింది. స్త్రీలకు చదువు అవసరత బాగా ఎరిగినది. కుటుంబము, వ్యక్తి, సమాజము, వ్యవస్థ ఎలా ఉండాలో, ఉండకూడదో బాగా ఎరిగినదే. అయినా ఈమె ఎవరినీ ఎదిరించలేని ఒక అసహాయస్థితిలోకి నెట్టివేయబడ్డ సగటు మహిళగానే మనకు దర్శనమిస్తుంది. స్త్రీకి వ్యక్తిత్వం ఉండకూడదని శాసించే అన్న రామానందం దగ్గర వ్యక్తిత్వాన్ని చంపుకొనే బ్రతుకు నెట్టుకు వచ్చిన నిర్భాగ్యురాలు శ్యామల.

శ్యామల స్వభావరీత్యా మృదు హృదయురాలు. సమాజాన్ని బాగా చదివినట్టు ఆమె అనుభవాలను బట్టి

అవగతమవుతుంది. అత్తింట్లో కోడలు స్థానాన్ని గురించి చెబుతూ శ్యామల భారత వివాహస్వరూపాన్ని, ఈ వ్యవస్థలోని దుర్మార్గాన్ని పరోక్షంగా ఎత్తి చూపుతుంది. ఆడవారు అత్తింటిలో “హద్దులు దాటితే మాత్రం అందులో ఏదీ తనదికాదు. ఆఖరున కడుపున పుట్టిన పిల్లలు కూడా తనవారు కాదు. భర్త వంశీకులే...” – (పుట. 70) నేను సంఘ స్వరూపాన్ని బాగా ఆకళింపు చేసుకున్న దానను – (పుట. 70) అని నీరజకు చెప్పటంలో శ్యామల ఎంతగా ఈ చిక్కుల్లో ఆవేదనపడిందో అర్థమవుతుంది.

ఆడపిల్ల “వీలైనంతవరకు శాంతముగానే పోవాల కానీ పిరికితనంతోనూ, పిచ్చికోపంతోనూ నీ స్థానాన్ని వదులుకొని నడివీధిలో నిలబడకూడదు” – (పుట. 75) అని నీరజతో చెప్పిన ఈమె మాటలు సంస్కారపూరితమైనవి. ఆలోచనాత్మకమైనవి. ఆడపిల్ల హక్కుల పేరుతో అర్థంలేని వాదనలకు దిగి తన బాధ్యతను విస్మరించకూడదనీ, విజ్ఞతతో వ్యవహరించాలన్న ప్రబోధం ఈ మాటల్లో ఉంది. అనాలోచితంగా రోడ్డున పడి బ్రతుకును బుగ్గిపాలు చేసుకోవద్దన్న హితవు గమనించదగ్గది.

తన కుమార్తె సరోజకు భర్త చనిపోయినప్పుడు ఆమెకు అండగా నిలవడంలోనూ, అన్న రామానందం అతని రెండవ భార్య శకుంతల చూపే నిర్లక్ష్య ధోరణిని సహించలేక ఇల్లు విడిచి స్వతంత్ర్యంగా జీవించాలని ఢిల్లీకి వెళ్ళిపోవటంలోనూ శ్యామల మనోధైర్యం, తెగింపు, ఆత్మవిశ్వాసం, హుందాతనం వ్యక్తమవుతాయి.

నీరజను కన్నబిడ్డలా కాపాడటమేకాక సమాజంలో ఎలా బ్రతకాలో కూడా తెలియజెప్తుంది. స్త్రీ లోకాన్ని అసహ్యించుకుంటున్న నీరజను వారిస్తుంది. స్త్రీ పురుషులిద్దరిలోనూ మంచివారూ ఉంటారు. చెడునడత కలవారు ఉంటారు. “ఎవరో కరుకుగా ఉన్నారంటూ నీకు తెలియకనే నీవూ కాఠిన్యతను సంతరించుకుంటున్నావు. స్త్రీకి కోమల స్వభావం శోభనిస్తుంది నీరూ...” – (పుట. 136) అంటూ స్త్రీకి సున్నితమైన స్వభావం మంచిదని ఎరుకపరుస్తుంది. ఇది ఆమె కోమల స్వభావానికి అద్దం పడుతుంది.

సిమ్లాలో తన చిన్ననాటి స్నేహితురాలు కమల ఆదరణవల్ల శ్యామల జీవితంలో ఊరట లభిస్తుంది. తన కూతురు సరోజ, తన మేనకోడలు నీరజల జీవితాలు స్థిరపడటంకోసం ఎదురుచూస్తుంది. శ్రీనివాస్ ఉత్తముడని ఎరిగి నీరజతో వివాహం జరిపిస్తుంది. క్షమించమని వచ్చిన రామానందాన్ని చేరదీస్తుంది. స్త్రీ జనోద్ధరణకు జీవితాన్ని అంకితం చేయాలని నిశ్చయించుకుంటుంది.

శ్యామల ఉత్తమురాలు. ఉదాత్త గుణం కలది. ఉన్నతాశయాల సంపన్న, సహనసౌశీల్యాల సమకలయిక శ్యామల. ఎందరో తల్లులకు ఆదర్శమయినది. హుందాతనంతో బ్రతుకును సాగించిన శ్యామల పాత్ర కుటుంబాల్లోని కీలకపాత్ర వహించే ఒక సహనమూర్తి పాత్రను గుర్తుకు తెస్తుంది. అలా ఉండాలని మన హృదయం కోరుకునేలా చేస్తుంది. అంతటి చక్కని పాత్రగా స్వయంసిద్ధ నవలలో శ్యామలపాత్రను మలచిన రచయిత్రి కోడూరి కౌసల్యాదేవి ప్రశంసాపాత్రురాలు.

**కమల :**

కమల శ్రీనివాస్ తల్లి. పాతతరానికి చెందినదే అయిన ఆదర్శభావాలు గల అతివ. చదివింది స్కూల్ చదువులే అయిన సున్నితంగానే స్త్రీ తనను తాను ఎలా మలుచుకొని బ్రతుకును దిద్దుకోవాలో తెలిసిన వివేకవంతురాలు. సంఘసేవలో ముఖ్యంగా మహిళలపట్ల ఆదరణ, అవసరమైన సాయం అందించటంలో శక్తిమేర ప్రయత్నించిన సహృదయురాలు. మెండైన ఆత్మవిశ్వాసం గల మేటి మహిళ.

పరువు, ప్రతిష్ట, నీతి నియమాల పేరుతో సంఘంలో నెలకొన్న అనాచారాలను ఖండించాల్సిందే. వాటికి తలొగ్గి బ్రతుకును బుగ్గిపాలు చేసుకోవటం ఏ మాత్రం సరియైనది కాదని తెలిసిన స్థిరచిత్తురాలు కమల. అవసరమైతే స్త్రీ తన జీవిత నిర్మాణం కోసం సమాజంలోని అభివృద్ధి నిరోధకత మీద ధిక్కారమైనా చేయక తప్పదని అందుకు తగిన ఆత్మస్థైర్యాన్ని స్త్రీమూర్తులందరూ కూడగట్టుకోవాలని సూచించే ఈమె ఆధునిక చైతన్యభావాలు గల అసలైన నాయకురాలుగా మనకు కనిపిస్తుంది.

భర్త పోయిన దుఃఖంలో వున్న సరోజను కమల ధైర్యాన్నిచ్చి ప్రోత్సహిస్తుంది. "భర్త పోయినంత మాత్రాన ఎవ్వరికీ బానిసగానూ, భయపడుతూనూ బ్రతకనవసరం లేదు. మనం తలవంచిననాడే నియమాలూ, సంఘమూ అన్నీ కలసి మనలను భయపెడతాయి. నీ లెక్క ఏమిటని ధీమాగా నిలబడు. ఏదీ నీ దరిదాపులకు కూడా చేరదు. ఇది నా స్వానుభవం..." – (పుట.173) అని నిబ్బరాన్ని ఇస్తుంది. ఆమెలోని సబలత్వమూ, ఆత్మవిశ్వాసము, దేనినైనా ఎదిరించగల ధీమా ఈ మాటలద్వారా వెల్లడవుతాయి. స్త్రీ వీటిని అలవరుచుకోవాలని సందేశాన్ని ఇస్తాయి.

చిన్నతనంలోనే భర్తను పోగొట్టుకొని అత్తగారి ఇంటి దుర్మార్గాలకు తాళలేక అయినవాళ్ళు ఆదరించని స్థితిలో తన జీవితాన్ని తానే క్రొత్తగా నిర్మించుకొన్న మేటి మహిళగా కమల కష్టాలను తట్టుకొని నిలబడింది. పుట్టింటివారు, అత్తింటివారు తనకు అంత్యక్రియలు జరిపినా పట్టించుకొనక తన అన్న స్నేహితుడిని మహమ్మదీయుడిని వివాహమాడి బ్రతుకును పండించుకొంది. తన సుఖ సంతోషాలను తానే నిర్మించుకున్నది. వేసిన అడుగులు జారిపోకుండా ఠీవిగా నిలదొక్కుకొని ఆదర్శవంతంగా బ్రతకటంలో ఆమె గొప్పతనాన్ని విజ్ఞతను గమనించవలసి వుంది. తన కుమారుడైన శ్రీనివాస్‌ను అదే పంథాలో అభ్యుదయ భావజాలంతో అసమానతలు ఎరుగని ఆదర్శవంతుడుగా తీర్చిదిద్దింది.

స్త్రీ పురుషుల పరస్పర సహకారం, అవగాహన జీవితానికి మధురత్వాన్ని చేకూర్చగలదని చక్కగా వివరించిన కమల వినయం, వివేకం ప్రశంసాపాత్రములు. "సౌకుమార్యం, సరళత్వం మనకు వరాలైతే, దారుఢ్యం, పౌరుషం మగవారికి వరాలు. ఆ యిద్దరూ ఒకటైతే పూర్ణత్వం. అతడికి సేవాలాలనలను అందించి అతడి రక్షణను పొందుతుంది స్త్రీ. ఇదే సహజీవన ధర్మం" – (పుట.22) పురుషాధికారం, స్త్రీ బానిసత్వం ఈ రెండూ చెడపురుగుల్లా సహజీవన ధర్మాన్ని నాశనం చేయగలవని నీరజను హెచ్చరించిన కమల సంపూర్ణ మహిళగా మనకళ్ళముందు నిలుస్తుంది.

నీరజను కోడలిగా అంగీకరించటంలోనూ, ఎందరో అభాగ్యులైన స్త్రీలను చేరదీసి వారికి ఉపాధి ఏర్పరచటంలోనూ, అందుకోసం భర్తా, కుమారుల సాయాన్ని పొందటంలోనూ కమల ప్రదర్శించిన చొరవ, తెలివితేటలు, సమర్థత చక్కనివని తెలుస్తోంది.

స్త్రీ జనోద్ధరణకు ఇతోధికంగా నడుంకట్టిన సాధారణ మహిళగా సమయోచితజ్ఞురాలిగా, నలుగురికీ దారి చూపగల ధైర్యస్థురాలుగా, మీదు మిక్కిలి సంస్కరణశీలిగా ప్రగతిమార్గంలో సమాజానికి ఏ మాత్రం వెరవని ధీరురాలిగా కమల పాత్రను రచయిత్రి చక్కటి కోణంలో మలిచారు.

స్త్రీ తనను తాను సంస్కరించుకొనే దిశలో ఎదగాలనీ, అందుకు పురుషుని సహకారం అవసరమనీ నొక్కి చెప్పిన రచయిత్రి సందేశానికి ప్రతిగా నిలిచిన పాత్రగా కమల ప్రగతికారక మహిళగా నిచిపోయింది.

**సరోజ :**

శ్యామల కూతురు సరోజ రామానందానికి మేనకోడలు. నీరజతో పాటు పెరిగినది. చాలా తెలివైనది, చురుకైనది. సంప్రదాయానికి గౌరవాన్ని ఇచ్చేది. అదే సమయంలో అర్థంలేని ఆచరణలను, సిద్ధాంతాలను, ఛాదస్తాలుగా కొట్టిపారవేయగల్గింది. సమయోచితంగా ఆలోచించి నిర్ణయాలు తీసుకోగల దిట్ట. సభ్యసమాజం తనను వెక్కిరించాలని చూచినపుడు సరియైన నిర్ణయాలతో సమాధానమిచ్చిన సంస్కారవంతురాలుగా సరోజ కనిపిస్తుంది.

భర్త మరణం ఆమెలో చాలా మార్పులు తెస్తుంది. సంప్రదాయాల పేరున కొనసాగుతున్న కర్మకాండను పురుషులే చేయాలని ఏముంది. తానూ చేయగలననే నిర్ణయం తీసుకోవటం ఆమె మనోస్థైర్యాన్ని, ఛాందసాలపై తిరుగుబాటు ధోరణిని వ్యక్తం చేస్తుంది. "ఆడది కర్మకాండలకు అనర్హురాలనే శాసనాన్ని ఉల్లంఘించబోతున్నాను రేపు. ఆఖరు క్షణం వరకు ఆయనకు సేవచేసిన ఈ చేతులు... ఆయనకు కర్మలు చేయగలవని, చేయవలసినవనీ నిరూపించుతాను" – (పుట.86) అంటుంది. స్త్రీని నామమాత్రురాలుగా చూస్తున్న వివాహవ్యవస్థ, కుటుంబ వ్యవస్థను తప్పుపడుతుంది. "ఒంటరి ఆడది కూడా సగర్వంగా, సజావుగా బ్రతకగలదని నిరూపించి వివాహ వ్యవస్థనూ కుటుంబ వ్యవస్థనూ వెక్కిరించిన ఈ చరిత్రను శాశ్వతం చేస్తాను" – (పుట.86) అని ఆచరించి చూపింది.

మేనమామ రామానందం నిరంకుశత్వాన్ని భరించలేక ఒంటరిగా బ్రతకాలనే తల్లిని కూడా వెంటబెట్టుకొని ఢిల్లీకి బయలు దేరుతుంది. ఒంటరి స్త్రీ బతకలేదనుకునే అజ్ఞానానికి, స్త్రీ అధైర్యానికి తెరదించుతుంది. "ఒక్కతెనూ ఎలా ఉంటానంటావా ? నాన్సెన్స్. ఇటువంటి ప్రశ్నలు వేయడానికి ఆడవాళ్ళు సిగ్గుపడాలి. అటువంటి భయాలతో నా గౌరవాన్ని కించపరచుకునే అవివేకిని కాను" – (పుట.96) అంటూ స్నేహితురాలతో పలికిన సరోజ దృఢచిత్తం – సాహసపూరితమైన వ్యక్తిత్వం ప్రతి మహిళకు చక్కని ఆలోచనలను రేకెత్తించగలవు. ఉత్తేజాన్ని ఇవ్వగలవు. తనను విమర్శించిన శకుంతలతో సరోజ అన్న మాటలు ఆమె ఉన్నత సంస్కారానికి అద్దం పడతాయి. స్త్రీ లోకానికి స్ఫూర్తిమంతంగా నిలుస్తాయి. "తనను నరికే గొడ్డలిని చూచి చెట్టు మనవాడే మనను నరుకుతున్నాడని ఏడుస్తుందట. సరిగ్గా మన ఆడవాళ్ళ పరిస్థితి అలాగే వుంది. అంతకంటె ప్రగతిని సాధించగలిగితే సాధించు. మనసును విశాలం చేసుకో. మా మామ బ్రతుకును వీలైతే బాగుచేయి. అటువంటి ప్రయత్నంలో నీకు నా సాయం కూడా ఉండగలదు" – (పుట.98) తమ హక్కులను సాధించటంలోనూ తప్పుడు అభిప్రాయాలను ఖండించటంలోనూ, పరస్పరం అభిప్రాయాలను గ్రహించడంలోనూ అర్థవంతమైన, సున్నితమైన ఆలోచనా విధానం అవసరమన్నది సరోజ వ్యక్తిత్వం ద్వారా గమనించాల్సి ఉంది.

కుమారుడిని పెంచటం తన బాధ్యతగా భావించటం, సమాజానికి ఏదైనా చేయాలని ఆలోచించటం, గొప్పవారిని స్ఫూర్తిగా తీసుకోవటం సరోజ చక్కటి వ్యక్తిత్వాన్ని ఆవిష్కరిస్తాయి. "రాగద్వేషాలకు అతీతులై దేశసేవకు, మానవసేవకు జీవితాన్నంకితం చేసిన మహనీయులను తలచుకుంటే మనకు ఇవన్నీ చాలా అల్పంగా కనిపిస్తాయి – (పుట.151) అల్పమైన విషయాలకు జీవితంలో చోటు నివ్వకూడదన్న విశాల భావాలతో సరోజ సాగితోంది.

తన భర్త తరపువారు తనను ఆదరించకపోయినా స్వశక్తిని నమ్ముకొంటుంది సరోజ. సమాజానికి మహిళకు ఏం చేయాలి? ఏమి చేస్తే బాగుపడుతుంది అనే ఆలోచనలతో తలమునకలైంది నీరజ. ఆచరణలో స్త్రీ ఎలా బ్రతకాలి. ఎంత నిబ్బరాన్ని వహించాలో నేర్పింది సరోజ. ఇది ఆమె హృదయ పరిపక్వత చాటుతుంది.

మాటల్లో అర్థవంతంగా, మనసు పరిణతంగా బ్రతుకుల్లో దృఢమైన సంకల్పంతో, తన హక్కుల రక్షణలో తిరుగుబాటు ధోరణితో అగుపించే సరోజ ఈ నవలలో చక్కటి సందేశాలను అందించే పాత్రగా కనబడుతోంది. నవలలో ప్రధానపాత్ర కాకపోయినా ఆమె తీసుకున్న నిర్ణయాలు, గడిపిన జీవితం ఎందరో స్త్రీలకు ఆశావహ సంకేతాలను అందించగల్గింది.

**శకుంతల**

శకుంతల రామానందం రెండవభార్య. డబ్బుమీది ఆశతో వయస్సులో పెద్దవాడైన రామానందాన్ని పెళ్ళాడింది. తన తమ్ముడికి రామానందం కూతురితో పెళ్ళి జరిపించాలని చూస్తుంది. భర్త కుటుంబంలో అందరిని ఏహ్యాభావంతో చూడటం, చులకనగా చూచి అగౌరవపరచటం అలా కుటుంబం విచ్ఛిన్నానికి దారి తీయించింది.

స్త్రీలలో ఉండవలసిన సంస్కారం, సహనం, గుణశీలాలు లోపించిన దురాశాపరురాలుగా, డబ్బుకోసం భర్త మీద హత్యాయత్నానికి సిద్ధపడ్డ క్రూరస్వభావురాలుగా శకుంతల కనిపిస్తుంది. స్త్రీ లోకం గర్హించదగ్గ పాత్రగా శకుంతల పాత్రను మలిచారు రచయిత్రి. మహిళ మాన్యనీయగా ఉన్నప్పుడే కుటుంబము వర్ధిల్లగలదని, స్వార్థపరులవల్ల, ధనాశగల స్త్రీలవల్ల మొత్తం భగ్నం కాగలదని ఈ పాత్ర ద్వారా చెప్పదలిచారు.

**రచయిత్రి సందేశం**

మహిళకు గౌరవం, సమాజంలో చక్కటి స్థానం ఒకరిస్తే వచ్చేది కాదు. ఇవ్వాల్సిన అవసరం లేదు. దాన్ని స్థాపించుకోగలిగిన, నిలుపుకోగలిగిన సత్తా, సామర్థ్యం, ఆమెకున్నాయని తొలుత మహిళ గుర్తించాలి. అందుకోసం తీగకు పందిరిగా భర్త యొక్క, సమాజం యొక్క సహకారాన్ని సాధించుకోవాలి. అర్థంలేని రాద్ధాంతాలకు పోయి సమాజ సౌభాగ్యాన్ని భగ్నం చేసే విచ్ఛిన్నకరపు ఆలోచనలు, విప్లవ పంథాలతో సాధించగలిగినదేమీ లేదని రచయిత్రి ఉద్దేశ్యం. సౌమ్యంగానే, సామరస్యంగానే అవగాహనాపూరిత మనస్సులతోనే స్త్రీ పురుషులు సమాజాభివృద్ధిలో కలిసి సాగాలని రచయిత్రి కోడూరు కౌసల్యాదేవి స్వయంసిద్ధ నవల ద్వారా తన అభిప్రాయాలను ఆవిష్కరించారు.

❖❖❖

SP Publications
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1,
2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

# భారత స్వాతంత్ర్యోద్యమంలో మహిళల పాత్ర

**డాక్టర్ ఎల్.కస్తూరి, తెలుగు అధ్యాపకులు, శ్రీపద్మావతి మహిళా డిగ్రీ కళాశాల, తిరుపతి**

1880 సం॥లో భారతదేశంలో జాతీయోద్యమాలు ముమ్మరంగా జరుగుతున్న కాలం. స్త్రీ పురుషులనే తేడా లేకుండా సాంఘీక సంస్కరణోద్యమాల్లో పాల్గొనేవారు. బెంగాల్, మహారాష్ట్ర వంటి ప్రాంతాల్లో మహిళల ఆత్మకథలు రాయడం జరిగింది. ఆనాటి సమాజంలో స్త్రీలకున్న కట్టుబాట్లను అధిగమించి పురుషాధిక్యంలో కూడుకున్న సాంఘిక సంస్కరణోద్యమాల్లో స్త్రీలు పాల్గొన్నారు. ఇది ఆనాటి సమాజంలో స్త్రీలలో వచ్చిన గొప్ప మార్పుగా భావించవచ్చు.

1920 సం॥ లో మహాత్మాగాంధీ సారథ్యం వహిస్తున్న స్వాతంత్ర్య పోరాటంలో స్త్రీలను అధిక సంఖ్యలో చేర్చుకున్నారు. ఇంట, బయటా మహిళల హోదా గురించి గాంధీజీ తన భావజాలాన్ని చాటుకున్నారు. బాల్య వివాహాలు, వితంతు పునర్వివాహాలు వంటి సమస్యలపై గాంధీజీ, ప్రాంతీయ సంస్కర్తలు తమ దృష్టిని సారించారు. 19వ శతాబ్దం చివరి భాగంలో విద్యా సంస్కరణలు, సామాజిక మార్పుల వల్ల కొత్త పాఠకులు, రచయితలు తయారయ్యారు. వార్తాపత్రికల ద్వారా చదువుకున్న స్త్రీలు విద్య రాజకీయాల పట్ల అవగాహన పెరిగి చైతన్యవంతులయ్యారు. దేశమంతటా మహిళా సంఘాలు ఆవిర్భవించాయి. 1908లో బెంగాల్‌కు చెందిన విద్యావేత్త, కథా రచయిత రొకేయ సుఖావత్ హుస్సేన్ 'సుల్తాన కల' రచించారు. ఈ రచన ద్వారా మహిళలు స్వయంపాలన వ్యవస్థ గురించి తెలుసుకున్నారు. దీంతో బెంగాల్‌లో మరెన్నో మహిళా విప్లవ బృందాలు ఉద్భవించాయి.

1910లో "భారత స్త్రీ మహామండల్" ను రవీంద్రనాథ్ ఠాగూర్ మేనకోడలు సరళాదేవి చౌద్రాణి స్థాపించారు. హిందూత్వ పునరుద్దరణను రాజకీయ నిరసనను కలగలుపుకుని అష్టమి పండుగకు వీరాష్టమి అనే పేరు పెట్టి చరిత్రలో వీరులకు నివాళి అర్పించారు.

భారత జాతీయ కాంగ్రెస్ రాజకీయ కార్యకలాపాలన్నింటికి బొంబాయి కేంద్రంగా మారింది. స్వదేశీ ఉద్యమం నడిపేందుకు మహిళలకు వారి కుటుంబాల నుంచే మద్దతు లభించేది. విదేశీ వస్త్రాల బహిష్కరణ, మద్యం దుకాణాలపై దాడులు జరిగేవి. "భారతమాత" ఇతివృత్తంగా బెంగాల్‌లో ఒక వ్యవస్థ ప్రారంభమైంది. 1882లో బంకించంద్ర చటోపాధ్యాయ మాతృభూమి కోసం ప్రాణాలర్పించిన భారతీయ విప్లవకారుల జీవితాలను వర్ణిస్తూ 'ఆనంద్‌మఠ్' పుస్తకం రాశారు. ఇందులో ఆయన రాసిన 'వందేమాతర గీతం' ప్రజాదరణ పొందింది. కాలక్రమంగా వలసవాద వ్యవస్థను వ్యతిరేకించేవారికి జాతీయగీతంగా మారింది.

భారత స్వాతంత్ర్య సంగ్రామంలో స్త్రీలు తమవంతు పాత్రను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, గృహిణిగా బాధ్యతలను నిర్వహించారు. స్వాతంత్ర్యం కోసం జీవితాంతం కృషి చేసి ఆస్తులనే కాక ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహిళలు ఎందరో ఉన్నారు. వారిలో సరోజినీ నాయుడు, మాగంటి అన్నపూర్ణదేవి, దువ్వూరి సుబ్బమ్మ, అనీబిసెంట్ మొదలైనవారిని గురించి చెప్పడం ఈ పత్రముఖ్య ఉద్దేశం.

**సరోజినీ నాయుడు**

తూర్పు బెంగాల్ కులీన బ్రహ్మణ వంశానికి చెందిన అఘోరనాథ్ చటోపాధ్యాయ, వసుంధరాదేవికి, సరోజినీ నాయుడు 1873 ఫిబ్రవరి 13వ తేదిన జన్మించారు.

1905 సం॥లో జాతీయోద్యమంలో పాల్గొన్నారు. సరోజినీదేవి స్వరాజ్య నినాదంతో భారతదేశమంతటా పర్యటించి ప్రజల్ని ప్రభావితుల్ని చేశారు. 1925 సం॥లో కాన్పూరులో జరిగిన కాంగ్రెస్ మహాసభకు అధ్యక్షులయ్యారు. కాంగ్రెస్ మహాసభకు ఒక మహిళ సారధ్యం వహించడం భారతదేశంలో మొదటిసారి ఉప్పుసత్యాగ్రహ సమయంలో గాంధీజీతోపాటు దండికి బయలుదేరిన వీరవనిత సరోజినీదేవి. గాంధీజీ, నెహ్రూ అరెస్టుల తర్వాత సరోజినీదేవి నాయకత్వంలో ఉప్పు కొఠారుల మీదకు వెళ్ళిన సత్యాగ్రహల బృందాన్ని ఆపేందుకు పోలీసులు ప్రయత్నం చేసి చివరకు సరోజినీదేవిని అరెస్టు చేశారు. అనారోగ్యంతో ఉన్నప్పటికీ లెక్కచెయ్యకుండా క్విట్ఇండియా ఉద్యమంలో పాల్గొని అరెస్టు అయ్యారు. స్వాతంత్ర్యం వచ్చాక సంయుక్త రాష్ట్రాల గవర్నర్ అయ్యారు. అగ్రశేణి నాయకురాలిగా కాంగ్రెస్ పార్టీలో అంతర్గత సంక్షోభ సమయాలో ఆమె కీలకపాత్ర వహించారు. 'నైటింగేల్ ఆఫ్ ఇండియా' పేరుగాంచారు.

**మాగంటి అన్నపూర్ణదేవి** మాగంటి అన్నపూర్ణదేవి 1900 సం॥లో పశ్చిమ గోదావరి జిల్లాలోని ఏలూరులో జన్మించారు. తల్లి కలగార పిచ్చమ్మ, తండ్రి కలగార రామస్వామి, స్వాతంత్ర్య సమరయోధులైన తల్లిదండ్రులు ఆర్థిక స్థోమత లేకపోయినా ఒక్కగానొక్క కూతురిపై చదువులకోసం కలకత్తా పంపించారు. ఆర్థర్ ఆమెకు విద్యాబుద్ధులు నేర్పించారు. 1923లో అన్నపూర్ణదేవి భర్త మాగంటి బాపినీడు అమెరికా నుంచి స్వదేశానికి తిరిగి వచ్చారు. విదేశీ వస్త్రాలు వదిలి ఖాదీ కట్టారు. ఖాదీ ఉద్యమంలో విదేశీ వస్త్ర, వస్తు బహిష్కరణలో పాల్గొన్నారు. ఐదుసార్లు జైలుకు వెళ్ళివచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో ఖాదీ కట్టిన మొదటి మహిళేకాదు, ఒంటిమీద నగలన్నింటినీ గాంధీగారికి సమర్పించిన మొదటి మహిళ కూడా శ్రీమతి మాగంటి అన్నపూర్ణదేవి కావడం విశేషం. చివరకు నిద్రాహారాలు మాని ఉద్యమంలో పాల్గొంటున్న అన్నపూర్ణదేవి ఆరోగ్యం క్షీణించి 1927లో పరమవదించారు. గాంధీగారు తన సొంత కుమార్తె చనిపోయిందని బాధపడ్డారు.

**దువ్వూరి సుబ్బమ్మ**

దువ్వూరి సుబ్బమ్మ 1880 ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ద్రాక్షారామంలో జన్మించారు. భారతీయ మహిళలలో ఉద్యమశిక్షణ పొందిన వారిలో దువ్వూరి సుబ్బమ్మ కీలకపాత్ర పోషించారు. 1922 జరిగిన ఉద్యమానికి నాయకత్వం వహించి బ్రిటీషువారిని గడగడలాడించింది. బ్రిటీషువారు దువ్వూరి సుబ్బమ్మను అరెస్టు చేసి రాజమండ్రి జైలులో ఒక సంవత్సరం పాటు జైలు శిక్ష విధించారు. విడుదలయ్యాక ఉప్పుసత్యాగ్రహంలో చురుకుగా పాల్గొన్నారు. నెల్లూరులో ఆరు నెలలు జైలు శిక్ష అనుభవించారు. విడుదలయ్యాక క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు. అఖిలభారత కాంగ్రెస్ కమిటీ సభ్యురాలిగా 16 సంవత్సరాలు నిర్విరామంగా బాధ్యతలు నిర్వర్తించిన ధీరురాలు సుబ్బమ్మగారు 1923లో కాకినాడలో జరిగిన కాంగ్రెస్ సభలో దువ్వూరి సుబ్బమ్మను "దేశబాంధవి" బిరుదుతో సత్కరించారు. 1964లో పరమపదించారు. ఆంధ్రరాష్ట్రం నుంచి స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని మార్గదర్శిగా పనిచేసిన మహిళామణుల్లో దువ్వూరి సుబ్బమ్మ అగ్రగణ్యులు.

**అనీబిసెంట్**

ఆమె అసలు పేరు అనీ ఉడ్స్ 1847లో లండన్‌లోని ఐరిష్ కుటుంబంలో జన్మించారు. దివ్యజ్ఞాన ఉద్యమంపై ఆసక్తితో భారతదేశానికి రావడం జరిగింది. భారత్ స్వతంత్రదేశంగా మారితే ఇక్కడి జ్ఞాన సంపద యావత్ ప్రపంచానికి మార్గదర్శనం చేస్తుందనే నమ్మకంతో 1913లో భారత రాజకీయాల్లో పాల్గొన్నారు. 1916లో బాలగంగాధర తిలక్‌తో కలిసి హోమ్‌రూల్ ఉద్యమాన్ని నడిపారు.

1917లో భారత జాతీయ కాంగ్రెస్ తొలి మహిళా అధ్యక్షులు అయ్యారు. గాంధీజీ సహాయ నిరాకరణోద్యమం చట్టధిక్కారాన్ని ప్రోత్సహిస్తుందని భావించి, వ్యతిరేకించి కాంగ్రెస్‌కు దూరమయ్యారు. చివరకు భారత స్వాతంత్ర్య ఆవశ్యకతపై దేశవిదేశాల్లో పర్యటించి ప్రసంగాలు చేసి భారతీయులకు అనుకూలంగా మద్దతివ్వడానికి పూనుకున్నారు.

ఈ విధంగా ఎందరో మహిళలు తమ సర్వస్వాన్ని కోల్పోయి స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారు. ప్రాణత్యాగాలు చేశారు. బలవంతులైన శత్రువుల్ని తమ శక్తియుక్తులతో మట్టికరిపించారు. బ్రిటీష్‌వారి బానిస సంకెళ్లను తెంచి భరతమాత దాస్య శృంఖలాల నుంచి విముక్తి గావించడం కోసం భారతీయులు ఎందరో కృషి చేశారు. మనదేశ స్వాతంత్ర పోరాటంలో భారత రాజ్యాంగ రూపకల్పనలో పురుషులతో బాటు స్త్రీలు కూడా తమ అద్భుతమైన సాహసాలను ప్రదర్శించి భరతమాత శిగలో మణి కిరీటాలుగా వెలుగొందారనడం అతిశయోక్తికాదు.

**ఆధారగ్రంథాలు**

1. డా॥దుర్గాబాయ్ దేశముఖ్, అచ్యుతుని గిరిజ–స్వాతంత్ర్య సమరంలో ఆంధ్రమహిళలు–ఆంధ్రరాష్ట్ర పరావస్తు ప్రదర్శనశాలల శాఖ, హైదరాబాదు–1987.
2. డా॥ కనకదుర్గ జంధ్యాల–స్వతంత్ర నుండి స్వాతంత్ర్యానికి–జంకదు ప్రచురణలు, గుంటూరు–2021
3. శ్రీమతి లక్ష్మీకాంతమ్మ, ఊటుకూరు, ఆంధ్రకవయిత్రులు–బాపట్ల, గుంటూరు జిల్లా–1980.

❖❖❖

SP Publications
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1,
2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

# గ్రామీణ మహిళలు – అభివృద్ధి విజయాలు

**కె. సుబ్బరాయుడు, గణిత శాస్త్ర అధ్యాపకులు, ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల, మదనపల్లి**

"75 సంవత్సరాల స్వాతంత్ర్య భారతంలో మహిళల అభివృద్ధి మరియు సవాళ్లు" అను జాతీయ సదస్సులో భాగముగా నేను "గ్రామీణ మహిళ – అభివృద్ధి" అను అంశమును తీసుకొన్నాను. ఒకప్పుడు గాంధీ మహాత్ముడు నిజమైన స్వాతంత్ర్యము, స్వేచ్ఛ లభించింది అంటే పల్లెల్లో అభివృద్ధి కనిపించాలని, మనది వ్యవసాయ దేశము కనుక గ్రామాలకు, ఉపాధి అవకాశాలు కల్పించి రామరాజ్యంగా మార్చాలన్నారు.

భారతదేశం స్వాతంత్ర్యము తర్వాత 75 సంవత్సరాల ప్రగతి శీలతను "ఆజాద్‌కా అమృత మహోత్సవ్"తో జరుపుకుంటుంది. మహిళలకు సాధికారత కలిగిన మహిళలుగా తీర్చిదిద్దుటకు పూనుకొన్నది. మొత్తం శ్రామికశక్తి దాదాపు 54.6 శాతం మంది వ్యవసాయ మరియు అనుబంధ రంగ కార్యకలపాలలో నిమగ్నమై ఉండగా అందులో మహిళలు 40 శాతము వ్యవసాయ కార్యక్రమములోనే ఉన్నారు.

భారతదేశంలో సామాజిక ఆర్థిక మరియు ఆరోగ్య భద్రత గ్రామీణ మహిళకు కల్పించుటకు, మహిళల సమగ్ర అభివృద్ధికి జీవనోపాధి అవకాశాలను సృష్టించడం కోసరము ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టినది.

**పథకాలు:**

1. ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమము (PMEGP)
2. జాతీయ జీవనోపాధి మిషన్.
3. దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ గ్రామీణ కౌశల్య యోజన
4. ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన
5. బేటి బచావో బేటి పడావో
6. మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకము

ఈ కార్యక్రమాలను నిర్వహించుటలో భాగముగా 174 శిబిరాలను దేశవ్యాప్తంగా నిర్వహించారు. డి.డి.యు జి.కె.వై పథకం క్రింద దేశవ్యాప్తంగా 4281 మంది మహిళలను సమీకరించారు. ఈ పథకం కింద శిక్షణ పొందే వారిలో ఎక్కువమంది మహిళలే ఉన్నారు. అసిస్టెంట్ డ్యూటి థెరపిస్టు, స్వయం ఉపాధితో కూడిన టైలరింగ్, సింపుల్ టైలరింగ్ తదితర కోర్సులు 15 నుండి 35 ఏళ్ళ వయస్సున్న గ్రామీణ పేద మహిళలకు 45 వయస్సు వరకు పొడిగించారు.

మహిళా ప్రయోజనాలే లక్ష్యంగా గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థలు దేశవ్యాప్తంగా ప్రారంభించారు. అగరుబత్తీల తయారి, సాఫ్ట్‌టామ్ తయారి, అమ్మకం, ఊరగాయలు, మసాలపొడి తయారి, బ్యూటిపార్లర్ నిర్వహణ లాంటి వాటిలో శిక్షణనిస్తున్నారు. ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకొని 18.7 లక్షల మహిళలు జీవితంలో స్థిరపడ్డారు.

"నమే భారత్ కీ నారీ" అన్న స్ఫూర్తితో ఔత్సాహిక, క్రియాశీల మహిళలకు వందనాలు తెలుపుతూ దీన్

దయాళ్ అంత్యోదయ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం లక్ష రూపాయలు ఆర్జించే గ్రామీణ స్వయం సహాయకగ్రూపులు మహిళలు లైంగిక సమన్యాయ కేంద్రాలను, తమ తమ విజయ గాథలను వివరించేందుకు కేంద్రాలను స్వయంగా ఏర్పాటు చేసుకున్నారు. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి ఎంపికైన అవార్డు విజేతలకు న్యూఢిల్లీ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఇచ్చారు.

పౌష్టికాహార లోపం, రక్తహీనత, మహిళలల్లో శిశు జననాల రేటు తగ్గుదల తదితర అంశాలపై గ్రామీణ ప్రాంత మహిళలకు అవగాహన, చైతన్యం కల్పించేందుకు దేశవ్యాప్తంగా వందకుపైగా ర్యాలీలు నిర్వహించారు. వివిధ గ్రామాలను కలుపుతూ సాగిన ఈ ర్యాలీల్లో సందేశాలు, సమాచారంతో కూడిన ప్లకార్డులు చేతబూని మహిళంతా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ర్యాలీలకు తోడుగా మొక్కలు నాటడంపై క్షేత్రస్థాయి ప్రచార కార్యక్రమాలను, వ్యవసాయ, పౌష్టికాహార తోటల కార్యక్రమాలను నిర్వహించారు. దీనదయాళ్, అంత్యోదయ, జాతీయ గ్రామీణ జీవనోపాధి కార్యక్రమాల కింద జిల్లా, గ్రామ పంచాయితీ స్థాయిల్లో పెద్ద ఎత్తున కార్యక్రమాలు జరిగాయి.

మహిళల ఉన్నతిలో భాగముగా దీనదయాళ్ అంత్యోదయ యోజన – జాతీయగ్రామీణ జీవనోపాధి పథకం, కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్యశాఖ ఆధ్వర్యంలో 34 రాష్ట్రాలకు చెందిన 3 వేల మంది సహాయక బృందాల సభ్యులు జెండర్ సంవాద్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లోని 5.5 కోట్ల కుటుంబాలకు కోవిపే వైరస్ మహమ్మారి వ్యాప్తిపై అవగాహన కల్పించటంలో దేశవ్యాప్తంగా స్వయం సహాయక బృందాలు మహిళలు ప్రముఖ పాత్ర వహించారు.

ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ పథకం క్రింద ప్రయోజనం పొందిన 75 మంది చొప్పున మహిళ లబ్ధిదారులు చేత ప్రతిరాష్ట్రంలో కేంద్రపాలిత ప్రాంతంలో గృహ ప్రవేశాలు నిర్వహించారు. మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద జీవనోపాధి అవకాశాలు పొంది తద్వారా విజయాలు సాధించిన 75 మంది చొప్పున మహిళలకు సత్కార కార్యక్రమం నిర్వహించారు.

నవ్యభారత మహిళలకు పరిశుభ్రమైన పరిసరాలను కల్పించుటకు కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ నిర్విరామంగా పని చేస్తూ (హిందీ) పరిశుద్ధమైన పరిసరాల మధ్య జీవించే స్వేచ్ఛా, పేరిట పారిశుద్ధ్యం కోసం అనేక ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టినది. ఈ సందర్భముగా మరుగుదొడ్లు నిర్మించుకునేందుకు 750 మహిళాలబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించారు.

సామాజిక సమ్మిళిత కార్యక్రమాలు, సమాజ అభివృద్ధి, లైంగిక సంబంధ అంశాలపై పని చేసే స్వయం సహాయక గ్రూపుల మహిళలు తమ అనుభవాలను పంచుకోవటానికి వీలుగా వివిధ రాష్ట్రాల స్థాయిలో వెబినార్ సదస్సులు నిర్వహించారు.

ఈ విధముగా మహిళలు అభివృద్ధి చెందుటకు కేంద్ర ప్రభుత్వమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కూడా వై.ఎస్.ఆర్. పెళ్లికానుక పథకం, వై.ఎస్.ఆర్. అమ్మఒడి పథకము, ఆరోగ్యశ్రీ పథకం, ఏ.పి. కెరీర్ పోర్టల్ పేదలందరికి ఇల్లు పథకం, క్రీడా ప్రోత్సాహకం, నవోదయ, ఏ.పి. జగనన్న వై.యస్.ఆర్ బడుగు వికాస పథకం, నేతన్న నేస్తం పథకం, వై.యస్.ఆర్. నవశకం మున్నగు వాటిని ప్రవేశపెట్టి మహిళలను ప్రోత్సహిస్తుంది.

ముగింపు: ఈ విధంగా గ్రామీణ మహిళలు పరిశుభ్రమైన అలవాట్లు, ఆరోగ్యం మరియు పోషణ, అందరికి

విద్య, పర్యావరణ పరిరక్షణ, పర్యావరణ కాలుష్యము తగ్గించుట, సురక్షితమైన నీరు, ఇంటింటికి విద్యుత్ సదుపాయం, అంగన్‌వాడీలు, ఆసుపత్రులు, గ్రామసభ, మహిళసభ, బాలలసభా ఏర్పాటు మున్నగునవి ప్రభుత్వాలు ఏర్పాటు చేస్తున్నవి. చాలామంది మహిళలు ఉపయోగించుకుంటున్నారు. మహిళాశక్తి మరింతగా ఎదిగి ఇంతింతై వటుడింతై అనట్లుగా ఎదిగి భారత్‌మాతకి జై అనునట్లుగా ఎదిగి విజయపథంలో నడుస్తారని విజయలక్ష్మిని వరిస్తారని కోరుకుంటున్నాను.

**ఆధారగ్రంథం:** యోజన మాసపత్రిక.

❖❖❖

SP Publications
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1,
2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

# తెలుగు సాహిత్యంలో దళిత స్త్రీల రచన

**డాక్టర్ కె.విజయలక్ష్మి, తెలుగు అధ్యాపకురాలు, ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల, కడప**

ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో భారతదేశం ఒకటి. భారత సమాజంలో ఎంత సువిశాలమైన పట్టణీకరణ జరిగినా పలు దేశాల సంస్కృతులు వచ్చి ఆహార్యంలో, విహారంలో చోటు చేసుకున్నా మనిషి మనస్సు కులం పరిధిలోనే కుంచించుకుపోతుంది. చాతుర్వర్ణ వ్యవస్థలో చోటులేనివారు, సాంఘికంగా వెలివేయబడిన పీడిత జాతి వారు దళితులు. వీరు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అణచబడిన నిమ్నజాతిగా వ్యవహరించబడ్డారు.

ప్రాచీన సాహిత్యం నుండి ఆధునిక సాహిత్యం వరకు తెలుగు సాహిత్యంలో ఎన్నో ప్రక్రియలు ఉన్నాయి. ఎందరో కవులు, రచయితలు, రచయిత్రులు వచ్చారు. కాని అణగారిన వర్గాల నుండి వచ్చిన వారు తక్కువని చెప్పవచ్చు. చారిత్రాత్మకంగా చూస్తే శివకవులు, భక్తి కవులు మరియు వేమన పద్యాలు దళిత కవిత్వానికి పునాది వేశాయి. ప్రాచీన తెలుగు సాహిత్యంలో వేదాలు, పురాణాలలో కొంతమంది దళిత స్త్రీల చిత్రీకరణ కనిపిస్తుంది. శబరి, తాటకి, దాసిలు, వేశ్యలు, మాతంగ కన్యలు మొదలగువారు. దళిత కవిత్వంలోని దళిత స్త్రీ ఎన్నో రకాల అగచాట్లు పడిన దళితస్త్రీగా చూడవచ్చు. దళిత సాహిత్యంలో దళిత స్త్రీకి ఇచ్చిన గుర్తింపు తక్కువే అయినా స్త్రీవాద సాహిత్యం, దళితవాద సాహిత్యం దళిత స్త్రీవాదానికి కావాల్సిన నేపథ్యాన్ని ఏర్పరచాయి. దళిత కవులు కులవ్యవస్థకు సంబంధించిన అన్ని కోణాలపై రచనలు చేస్తుంటే, దళిత స్త్రీ రాయడం ప్రారంభించినపుడే దళిత కవిత్వానికి సంపూర్ణత చేకూర్చబడింది.

ఉన్నత, మధ్య, నగరస్త్రీ, స్వీయానుభవాలతో ప్రారంభమైంది స్త్రీవాద కవిత్వం. అయితే సమాజంలో అందరు స్త్రీల సమస్యలు ఒకే రకంగా వుండవు. అగ్రవర్ణ స్త్రీలు కేవలం పితృసామ్య పీడనలోనే మగ్గిపోతుంటే, దళితస్త్రీలు కుల, మత, లింగ వివక్షలన్నింటికి గురవుతున్నారు. స్త్రీలు వివిధ రంగాలలో అనుభవిస్తున్న శారీరక, మానసిక హింసలు మరియు దౌర్జన్యాల గురించి వ్రాశారు మరియు ఖండించారు. దళితస్త్రీల గురించి అగ్రవర్ణ కవయిత్రులు చాలా తక్కువగా రాశారు. 'నీలి మేఘాలు' సంకలనంలో వరలక్ష్మి గారు, ఓల్గాగారు వ్రాసిన రెండు కవితలు మాత్రమే వున్నాయి.

1920 కి ముందు దళిత స్త్రీలకు చదువు తక్కువనే చెప్పాలి. దళిత స్త్రీలు వలసపాలనా కాలంలో క్రైస్తవ మతంలో చేరి విద్య నేర్చుకున్నారు. విద్యలోకి ప్రవేశించిన దళితస్త్రీలు ఒక చేత్తో విద్య నేర్చుకుని, ఇంకోచేత్తో విద్యనందించారు. దళిత స్త్రీవాదులు లింగ, కులం, ఇతర సమస్యలను కవిత్వం, చిన్న కథలు, వ్యాసాల ద్వారా సమాజానికి తెలియజేశారు. ఈ స్త్రీలు ఉద్యమకారులుగాను, కార్యకర్తలుగాను, రచయితలుగాను, ఉపన్యాసకులుగాను పనిచేశారు. సంఘాలను కూడా ఏర్పాటు చేశారు. అలాంటివారిలో మొదటివారు గుల్బానమ్మ, జ్ఞాన రత్నమ్మలు. ఆ తర్వాతి వారు తాడినాగమ్మ, జాల గంగమ్మ గార్లు.

ఆధునిక యుగంలో, ప్రాచీన సంప్రదాయంలో పద్యాలు రాసిన మహిళా కవయిత్రి 'కొలకలూరి స్వరూపారాణి'. ఆధునిక తెలుగు ప్రక్రియల్లో 'హైకూలు' అనే ప్రక్రియను తెలుగు సాహిత్యానికి మొదటిసారిగా పరిచయం చేసిన తొలి స్త్రీవాద రచయిత్రి స్వరూపారాణి గారు. దళితుడు లేదా అగ్రవర్ణ స్త్రీలు వ్రాసే దళిత స్త్రీ కవిత్వం కన్నా దళిత స్త్రీలు వారి అనుభవాల ఆధారంగా వ్రాసే దళిత స్త్రీ కవిత్వం చాలా శక్తివంతమైంది.

సమాజంలో ఎక్కువ ప్రభావం చూపుతుంది. 'గుండెడప్పు', 'పదునెక్కినపాట', 'మేమే', 'నల్లపొద్దు' వంటి కవితా సంకలనాల్లో దళిత స్త్రీల కవిత్వం కనిపిస్తుంది.

చల్లపల్లి స్వరూపారాణి, పుట్ల హేమలత, జూపాక సుభద్ర, గోగుశ్యామల, వినోదిని మొదలగువారు దళిత స్త్రీల సమస్యలను తమదైన దృష్టికోణం నుండి ఆవిష్కరించారు. వీరి కవిత్వంలో స్పష్టతతో పాటు ఆగ్రహం, ఆవేశం, ధిక్కారం, నిరసన మార్పును కోరే తపన వ్యక్తమవుతుంది.

దళిత స్త్రీవాదానికి అచ్చమైన కవితారూపమని, తొలి దళిత స్త్రీవాద కవిత్వంగా అభివర్ణించబడిన 'చల్లపల్లి స్వరూపారాణి' గారి 'మంకెనపువ్వు' అనే కవితలో–

"ఇంట్లో పురుషాహంకారం
ఒక చెంప చెళ్ళుమనిపిస్తే
వీధిలో కులాధిపత్యం
రెండో చెంప పగలగొడ్తుంది"–అంటూ తన ఆవేదనను వ్యక్తం చేశారు.

చిన్ననాటి సంఘటనలను దృష్టిలో పెటుకొని పెద్దయ్యాక గేయాలు రాశారు 'థెరెసా దేవదానం' గారు. ప్రధానంగా కులవివక్ష, అంటరానితనం, మాల, మాదిగల వేదన, జనాభా మొదలగునవి శాస్త్రీయ విశ్లేషణతో ఎదుటివారిని సూటిగా ప్రశ్నిస్తున్నట్లుగా గేయాలురాశారు. 'అంటరానితనము నిర్మూలన' అనే గేయంలో

"కుష్టువ్యాధి కన్న అంటుజాడ్యము మిన్న
అదివీడుకున్న ప్రగతే సున్న
ఆది ఆంధ్రులన్నారు ఆనాడు
హరిజనులన్నారు ఈనాడు.
--- --- --- ---
పేరుకే అంటురా పనికేమో బంటురా
బంటు చేతిలోన అంటే లేదురా
--- --- ---
ఆది యాంధ్రులంచు నిను పిలిచిరిగా
ఆంధ్రులకు మూలమే నీ వంశమేగా
మంచిని పెంచుచు మమతను పంచును
మహీతలముకే మకుటమై నిలిచెను" అంటూ
అంటరానితనమును కుష్టు వ్యాధితో పోల్చారు.

దళిత పేద స్త్రీల సమస్యలను, వారిపై జరిగే అత్యాచారాలను నిరసిస్తూ, సమస్యలనే దృక్పథంలోనే రచనలు చేసే 'శరత్ జ్యోత్స్నారాణి' గారి 'గుండెఘోష' అనే కవితలో–

"సమతకోసం సమసమాజంలో
అడుగువేశాం! మేం!
ముందడుగు వేశాం!
కాలం ఒడిలో కులాల ఊబిలో
కూరుకుపోయిన కూలిజనం

--- --- --- ---

అగ్రవర్ణాల అహంకారం

మాపై స్వారీ చేసినా

ఇన్నేళ్ళ చరిత్రలో

--- --- ---

ఆకలిని ఆవేశాన్ని అణచుకుని

అలమటించిన మేం!

పూరిగుడిసెల్లోనే

పునర్జన్మనెత్తాం!–అంటూ వారి దళిత జనోద్ధరణ స్ఫూర్తి కనిపిస్తుంది.

వెనుకబడిన తెలంగాణ ప్రాంతపు మాదిగ కులం నుండి సెక్రేటేరియట్‌లో ప్రవేశించిన మొదటి దళితస్త్రీ “జూపాక సుభద్ర” గారని చెప్పవచ్చు. సమాజంలో, సంఘంలో, ఉద్యోగంలో తాను ఎదుర్కొన్న అనుభవాలను దళిత స్త్రీ గా రచనలు చేశారు. ‘లేకి–లందా’ అనే పాటలో దళిత స్త్రీ శ్రమను తెలంగాణా యాసలో వివరిస్తూ–

“ఏగిపొద్దున లేసి దొరయింటికి యెట్టికిబోయి

అద్దమోలె ఆకిలూడ్సి ఎకురాల అలుకుజల్లి

గొడ్డు గోద తాగనీకి గొలాలన్ని నింపాలె

ఎడ్లు కొట్టాలల్ల బండెడు పెండ దియ్యాలె

రొచ్చేత్తి పొయ్యాలె సెత్తెత్తి పొయ్యాలె

సెత్తంతా మోసి మోసి నెత్తంతా కాయగాసె

బైటి సాకిరెంత జేసినా ఓ మల్లక్క

యింట్ల పనికి అంటనియ్యరే

పాసి కూడె దక్కిన కూలీ

యీ ఎట్టి బతుక్కెన్నడంతమో”–అని వారి బాధను వారి మాటల్లోనే వినిపించారు.

నేటి తెలుగు సాహిత్యంలో తొలిసారి తెలంగాణ భాషలో రచనలు చేసిన మొదటితరం దళిత రచయిత్రి ‘జాజుల గౌరి’ గారు. కారంచేడు, చుండూరు, ఆత్మగౌరవ ఉద్యమాల నేపథ్యంలో కుల వివక్ష అనే అంశాలపై దళిత జీవిత నేపథ్యంలో రచనలు చేస్తూ ‘ఉతికి ఆరేస్తా’ అనే కవితలో–

“సమాజపు ఛీత్కారానికి

దగాకోరుల దర్పానికి

మగ అహంకారానికి

బలైపోయిన దళితురాలిని

ప్రపంచానికి లోకువైన ఏకాకిని

ఎన్నెన్ని అగచాట్లు ఎదురైనా

ఎంతెంత అనమానం జేసినా

తలొంచక తిరుగుబాటు ప్రకటిస్తున్నాను” –అంటూ కుటుంబంలోని కుళ్ళును కడిగి సమాజంలోని దురహంకారాన్ని ఇక ఉతికి ఆరేస్తానన్నారు.

భరతమాత బిడ్డలైనటువంటి దళితుల్లోనే ఐక్యత కొరవడడం వల్ల ఎన్ని అనర్థాలు జరుగుతాయో ఎంతవరకు నష్టం జరుగుతుందనే విషయాన్ని చెబుతూ కలిసి మెలసి వుంటే రాజ్యాన్ని చేతబట్టి చరిత్రనే మార్చవచ్చు అని 'చంద్రశ్రీ' గారు దళితుల ఐక్యత కోసం 'దళిత సమైక్యతా గీతం' లో–

"మాలముండ కొడుకుల్లార భూములు మీకేలంటూ
గోపన్న వలసలో పరశురాముల చంపినారు
మాదిగ ముండల్లారా.......మీ........కెందుకింత అందమని
మద్దికేర మార్తమ్మ మాన ప్రాణం తీసినారు
ఈ పాలించేటోళ్ళు మన ఇద్దర్ని చంపుతుండ్రు
తక్షణం.......ఆత్మ రక్షణ పోరు జెయ్యరో–"అంటూ ఆలపించారు.

ఆనాడు ఇండ్లలో పని మనషుల మీద జరిగే హింస, వరకట్నపు హత్యలను, మైనర్ బాలికలపై లైంగిక అత్యాచారాలను నిరసిస్తూ ఆందోళనలు చేయడంలో నాయకత్వం వహించిన వారు 'గోగుశ్యామల' గారు. 2001లో వర్ణవివక్షకు వ్యతిరేకంగా నిర్వహించబడిన మూడవ ప్రపంచ సదస్సులో 'అన్వేషి' తరపున భారత దళిత స్త్రీల ప్రతినిధిగా పాల్గొన్నారు. దర్బన్ వెళుతున్న దళితురాలిగా 'వరదగూడును' అనే కవితలో–

"ఈ దేశపు బాధితురాలిని
తిరుగుబాటు దారిని కూడా నేనే
చల్లని కాంతి ఊట సెలిమిని నేనే
నిరంతరం మండే కంచు కాగడాను కూడా నేనే
కులపీడనని మసిచేసే ఆగ్రహం నాది
రెక్కలిరుసుకొని జాతీయాదాయాన్ని పెంచాను" అంటూ దళిత స్త్రీ ఆకలి పోరాటాన్ని వ్యక్తం చేశారు.

దళిత క్రిస్టియన్ స్త్రీ అస్తిత్వాన్ని తెలుగు సాహిత్యంలో స్థిరపరచి మంచి పేరు తెచ్చుకున్న కవిత, ఇంగ్లీషులోకి అనువదించబడిన కవితను వ్రాసిన 'డా.యం.వినోదిని' గా 'ఒంటి నిట్టాడి' కవితలో –

"ఈ కులం వో పెద్ద లూసీఫరై
అతడి స్పర్శలో తప్పిపోయిన నన్ను
వో కిరస్తానీ గొర్రెపిల్లని చేసి
వూరి చివర వదిలి వెళ్లిపోయింది"–అంటూ వివరించారు.

దళిత శరీరంపై జరిగే దాడి ఒక్కటే అత్యాచారం కాదు, కులాన్ని బట్టి శీలాన్ని అంచనా వేయడం కూడా అత్యాచారమే అని మొదటితరం రచయిత్రుల్లో ఒకరు "జల్లి ఇందిర" గారు వివరించారు.

సహజ కళలు మరువరానివి, మరిచిపోలేనివి, వీటిని ప్రోత్సహించి, నేర్చుకోవడానికి నేటి స్త్రీ జనం తక్కువ స్థాయిలో వున్నప్పటికీ వారు ముందుకు రావాలి. స్త్రీలు విద్యావంతులు కావడం వలన ధైర్యంగా సమాజంలో బ్రతుక గలుగుతారు. తనను తాను సంరక్షించుకోవడమే కాకుండా తమ వారిని తీర్చి దిద్దగలుగుతుంది. అప్పుడే జీవితానికి పరిపూర్ణత చేకూరుతుందని 'జెల్దిసీతమ్మ' గారు స్త్రీలు–కళలు' అనే వ్యాసంలో–

"స్త్రీ జనంలో వున్నది
అపారమైన నవత
ఆచరించి విద్యాది కళలను
ఆచరణలో పెట్టిననాడే
అవి వికసించి -విశ్వమంతా వ్యాపించి
దక్కుతుంది వనితలకు
చరితలో చెరిగిపోని ఘనత"-అంటూ వివిధ రంగాల్లో దళిత స్త్రీలు ముందంజలో వుంటే భారతచరిత్రలో ఆదర్శమూర్తులుగా నిలుస్తారన్నారు.

దళితస్త్రీలలో వచ్చిన ఆత్మవిశ్వాసం మధ్య తరగతి స్త్రీల విషయంలో కంటే ముందుకు నడిచింది అనడంలో ఆశ్చర్యం లేదు. ధనం, ఆధికారం, కులం, విద్య కలిసినపుడు ఉద్యమాల ద్వారా వాటిని ఎదిరించే చైతన్యం కలుగుతుంది. దళిత సంక్షేమ అవగాహనతో, కుల నిర్మూలన దృక్పథంతో నాటి ఆది ఆంధ్ర ఉద్యమకాలం నుండి నేటి ఆత్మ గౌరవ పోరాటాల కాలం వరకు దళిత స్త్రీలు రచనలు చేస్తున్నారు. అన్ని పోరాటాలకంటే స్త్రీ వ్యక్తిత్వం కోసం చేసిన పోరాటం గొప్పది. 'అంబేద్కర్' చెప్పినట్టు 'బోధించు, సమీకరించు, పోరాడు'-అంటూ స్త్రీలు ముందుకు నడువగలినపుడు తప్పకుండా సమాజంలో మార్పు జరుగుతుంది.

**ఆధార గ్రంథాలు**

1. నల్లపొద్దు-దళిత స్త్రీల సాహిత్యం-గోగు శ్యామల
2. పితృస్వామ్య వ్యవస్థలో స్త్రీ-కత్తి పద్మారావు

**వ్యాసాలు**

1. సాహిత్యంలో దళిత స్త్రీలు-ఆరికొండ ప్రతాప్ కుమార్.
2. తెలుగులో దళిత స్త్రీల రచన-చల్లపల్లి స్వరూపరాణి-అక్టోబర్, 19,2013.

❖❖❖

SP Publications
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1,
2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

# ఆదివాసి మహిళలు-అభివృద్ధి, సవాళ్ళు

డాక్టర్ ఎం. మాధవి, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ తెలుగు, జె.వి.ఆర్. ప్రభుత్వ కళాశాల, సత్తుపల్లి

ఆదివాసిలు ఆ పేరు చెప్పగానే పట్టణ ప్రాంత, గ్రామీణ ప్రాంత ప్రజలందరూ వారి పైన అజ్ఞానులు, ఆదిమ మానవులు, అనాగరికలు అనే భావన మొదలవుతాయి. మన ఆధ్యాత్మిక లౌకిక జ్ఞాన గ్రంథ రాజ్యాల్నీ వారిని వనవాసీలుగా అడవి మనుషులుగా గిరిజనులుగా కొండ జనంగా చిత్రించాయి. ప్రతి సంస్కృతికి లేదా ప్రతి నాగరీకతకు ఆయా నిర్దిష్ట సందర్భాల్లో తొలి అడుగులు ఎదుగుదలలో ఉంటాయి. ఆదివాసి సంస్కృతిని జాగ్రత్తగా గమనిస్తే మానవ సృజనాత్మక తాలూకు తొలినాళ్ళ చిహ్నాలను జాడలను అది ఇప్పటికి తనలో పదిలపరుచుకొని ఉన్నట్లు స్పష్టం అవుతుంది. ఆదివాసీల జ్ఞాన వ్యవస్థ రూపు దిద్దుకునేందుకు అనేక వందల సంవత్సరాలు పట్టింది. అదేమీ నిర్మాణాత్మక పద్ధతిలో జరగలేదు. తమ జ్ఞానాన్ని అమ్మకం సరుకుగా మార్చలేదు. వారికి ఆ జ్ఞానం సామాజిక పరస్పర సంబందాల ద్వారా సమకూరింది. పరస్పర చర్యలు ఎంత అరుదుగా చోటుచేసుకున్నాయనే దానితో ఇక్కడ నిమిత్తం లేదు. అందువల్ల ఆదివాసిలే మన తొలి ఉపాధ్యాయులు జీతభత్యం లేని గురువుగా భావించవచ్చు.

**సామాజిక అభివృద్ధి :**

భారతీయ గిరిజిన మహిళలు పురుషులతో సమానంగా ఆహారాన్ని సేకరిస్తారు. విత్తనాలు నాటడం, పంటలు కోయటం, నూర్చటం వంటి వ్యవసాయ కార్యకలాపాలలో పాల్గొంటారు బట్టలు నేస్తారు. కుండలు తయారు చేస్తారు, బుట్టలు అల్లుతారు, కొన్ని ప్రాంతాలలో పురుషులతో పాటు సమానంగా పెద్ద పెద్ద జంతువుల వేటలలో పాల్గొంటారు. చెట్టు నరకడం, వడ్రంగి పనులు చేయరు. పర్వత ప్రాంతాలలో నివసించే గిరిజన మహిళలు బహుకష్ట జీవులు.

బృంద నృత్యాలు చేస్తారు. లంబాడీ స్త్రీలు తల నుండి పాదాల వరకు కొమ్ములతో చేసిన ఆభరణాలను ధరిస్తారు. సహజ సౌందర్యం వీరి సొత్తు. నాట్యం చేయడంలోను, శ్రమ శక్తిలోను వీరు మగవారికి ఏ మాత్రం తీసిపోరు. పచ్చబొట్లు పొడవడంలో నిపుణులు. రీరమంతా పచ్చపొడిపించుకుంటారు. వివాహ విధానంలో మగవాడి మెడలో స్త్రీ ముందుగా ఒక కంఠిక వేట దానికి ఏడు ముడులు వేస్తుంది. ఆ తర్వాత ఆడమనిషికి మగవాడు మూడుముళ్ళు కడతాడు. అన్ని రంగాల్లోనూ లంబాడీ స్త్రీ అద్వితీయ పాత్ర పోషిస్తుంది. గిరిజన స్త్రీ చరిత్ర గతి నుండి అన్ని కాలాల్లోను విలక్షణమైన పాత్ర పోషించింది. వివిధ పోరాటాల్లో పాల్గొన్నది. అయితే నేటి సామాజిక స్థితిగతులలో గిరిజన మహిళలు వివిధ సమస్యలతో సతమతమవుతూ, అందులోని సవాళ్ళను ఎదుర్కొంటూ అభివృద్ధి పథంలో నడుస్తూ ఉన్నారు.

**సవాళ్ళు :**

రామప్ప, లక్నవరం, పాకల చెరువుల కింద పంటలు పండే ప్రాంతంలోని ఆదివాసీలకు చెందిన భూములను కాకతీయులు ఆక్రమించుకున్నారు. కాకతీయులు దురాక్రమనను ఎదుర్కొనేందుకు సమ్మక్క

నాయక్త్వంలో ఆదివాసీల తిరుగుబాటు జరిగింది. ఆ విధంగా సమ్మక్క ఆదివాసీల ఆత్మగౌరవానికి స్వయంపాలనకు ప్రేకంగా మారింది. క్రమంగా ఆమెను ఆదివాసీలు దేవతగా పూజించడం మొదలు పెట్టారు. ఆధునిక వాదులు బ్రిటీష్ పరిపాలకుల కుల విస్తరణను ఏవిధంగా చూస్తారో సమ్మక్క సారక్కలు కూడా కాకతీయుల విస్తరణను అదే రీతిలో చూసారు. సామ్రాజ్యవాద రాజులపై రాణులపై వాళ్ళు చేసిన యుద్ధం కూడా ఆధునిక జాతీయ వాదులు చేసిన జాతియోద్యమం వంటిది. కోయ ప్రజల చైతన్యం మ్మక్క చుట్టూ పెరవేసుకుంది. ఆమె చేసిన పోరాటల మీద అనేక గాధలు పాటలు ప్రచారంలో ఉన్నాయి. సమ్మక్కని పండగల సమయంలో దేవతలా పూజిస్తారు. ఆమె పట్ల ఉన్న అభిమానం ఎంత ఘాడమైనది అంటే సమ్మక్క ఎవరికి వ్యటరేకంగా పోరాడిందో ఆ కాకతీయ రాణి రుద్రమదేవిని ఎవరు కనీసం గుర్తు చేసుకోరు. రెండేళ్ళకు ఒకసారి సమ్మక్క సారక్క పేరుట ములుగు జిల్లా మేడారంలో పెద్ద జాతర జరుగుతుంది. ఆమె ఆధ్యాత్మిక పరిధి మైదాన ప్రాంతాల్లోని దళిత బహుజనులను కూడా తనలో చేర్చుకుంది. ఆధ్యాత్మిక సమానత్వాన్ని పాటించే ఆదివాసి మతం అదో కుటుంబంలో నుంచి ఒక పూజారిని కూడా తయారు చేసుకోగలుగుతుంది. గిరిజనేతరులు పూజారి వృత్తిని కూడా వీరు నుండి లాక్కోవడానికి ప్రయత్నించడంతో దానిని ఒక సవాలుగా భావించి మేడారం వంటి గిరిజన దేవతల ఆలయంలో స్త్రీలు కూడా పూజారులుగా వ్యవహరిస్తారు.

**గిరిజనేతరుల మోసం :**

గిరిజన ప్రాంతాలు పేదరికంలో మగ్గడం, లోటు ఆర్థిక వ్యవస్థను కలిగి ఉండటం రుణభారం పెరగటానికి ప్రధాన కారణాలు దళారీలు, కాంట్రాక్టర్లు, అటవీశాఖ అధికారులు ప్రవేశించటమే గిరిజనులు తమ పరిసరాలలో ఉన్న వనరులతో ఆనందంగానే జీవనోపాధిని సంపాదించే వారని వర్గీకరణ శాస్త్రజ్ఞులు స్పష్టం చేస్తున్నారు. వీరు స్వయం సమృద్ధి ఆర్థిక వ్యవస్థలో జీవించేవారు. అటవీ సంపద ఆదారంగా వారి జీవితాలు ఆనందంగా గడిచిపోయాయి. అయితే పరిసర ప్రాంతాలలోనే ఆర్థిక అభివృద్ధి వల్ల గిరిజన ప్రాంతాలకు బయట ప్రజలతో ప్రపంచంతో సంబంధాలు ఏర్పడ్డాయి. గిరిజనేతరులు గిరిజన స్త్రీలను వివాహం చేసుకుని ఆమెకు సంబంధించిన ఆస్తిని, భూమిని, ఫల సాయాన్ని అనుభవిస్తున్నారు. అటవీ శాఖ అధికారులు ఉద్యోగాల పేరుతో అడవిలో ప్రవేశించి గిరిజన స్త్రీలను బదిలీల పేరుతో, మరొక కారణంతోను పత్తా లేకుండా పోతున్నారు. వారి ద్వారా కలిగిన పిల్లల భాద్యత గిరిజన స్త్రీ నెత్తిపైన పడుతుంది. అదే విధంగా వడ్డీ వ్యాపారుడు గిరిజనుల పరిసరాల్లోనే నివసిస్తూ వారి అవసరాలను కనిపెట్టి ఎటువంటి షరతులు, తనఖాలు, హామీలు, గ్యారంటీలు లేకుండా వడ్డీ వ్యాపారీ అప్పు ఇస్తాడు. అప్పు కోసం తెల్ల కాగితం పైన చదువులేని గిరిజనులు వేలిముద్రలు వేస్తే చాలు. ఈ వడ్డీ రుణ భారాన్ని తీర్చలేని గిరిజనుల నుండి వడ్డీ వ్యాపారి భూమిని ఆక్రమించుకోవడంతో పాటు బాలికలను కూడా విక్రయించేవారు. ఇంకా గిరిజనుల భార్యలను, చెల్లెల్లను, కూతుళ్ళను, వేశ్యలుగా సమీప పట్టణాల్లోనూ, దూర పట్టణాల్లోను వీరిని పలుమార్లు అమ్మివేసి రుణవంతుల నుంచి విముక్తి కావడానికి ప్రయత్నిస్తున్నారు. వారి జీవితం దుర్భరం కావటమే కాకుండా సుఖ వ్యాధులు విపరీతంగా వ్యాపించడ్ జరుగుతుంది. రుణ భారంలో బాగా ఇరుక్కుపోయిన కుటుంబాలు వడ్డీ వ్యాపారి లేదా భూస్వామి దగ్గర బాలికలను వెట్టి చాకిరీ చేయడానికి నియమించేవారు.

గిరిజన స్త్రీలు కొండ సరుకులతో అధికారుల వద్దకు వెళితే కొలతల్లోను ధనంలోను మోసపోతున్నారు. ఫారెస్ట్ లంచగొండితనం వేధింపుల వల్ల ఐదు వేళ్ళు నోట్లోకి వెళ్ళని పరిస్థితికి దారి తీస్తున్నాయి. ప్రభుత్వం ఐ.టి.డి.ఎ. పధకం ద్వారా గిరిజనులకు ఆర్థిక సహకారం అందిస్తోంది.

1959లో ఆంధ్ర ప్రదేశ్ షెడ్యూల్డ్ ప్రాంవల భూమి బదలాయింపు చట్టాన్ని ప్రవేశపెట్టింది, దీని ప్రకారంగా ఆయా చట్టాలు ఏర్పడ్డాయి. గిరిజన సంక్షేమ కార్యక్రమాలు నిజాంకాలంలోనే ప్రారంభమయ్యాయి. ఈ ప్రాంతాలలో గిరిజన సంక్షేమ పథకాలు రూపొందించి అమలు చేసినట్లు చెప్పుకోవాల్సి ఉంటుంది. పాలకులు గిరిజన సమస్యలను స్పష్టంగా గుర్తించి వాటిని పరిష్కరించడానికి ఖచ్చితమైన ప్రయత్నాలు చేస్తారు. 1946వ సంవ్సరములో అప్పటి నిజాం ప్రభుత్వం తెలంగాణా ప్రాంతంలో నివసించే గిరిజనులు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఒక సంక్షేమ శాఖను ఏర్పాటు చేసింది. గిరిజన వ్యవహారాలపై విధాన నిర్ణయాలు తీసుకోవడానికి ముఖ్యమంత్రి అధ్యక్షుడిగా మంత్ర వర్గ ఉపసంఘం అత్యున్నత స్థాయిలో ఉంది. గిరిజన సంక్షేమ శాఖకు ప్రత్యేకంగా మంత్రిని నియమించారు. సీనియర్ ఐ.ఎ.ఎస్. అధికారి గిరిజన సంక్షేమ శాఖ కమీషనర్గా పనిచేస్తూ రాష్ట్రంలో గిరిజన సంక్షేమ పథకాలు సజావుగా నడుస్తున్నాయా లేదా పర్యవేక్షిస్తారు. 1984 సంవత్సరము నుంచి ఇంజనీరు పదవిని ప్రత్యేకంగా విద్యా సంస్థల నిర్మాణాన్ని పర్యవేక్షించేందుకు ఏర్పాట్లు జరిగాయి. 1956వ సంవత్సరంలో ఆదిలాబాద్ జిల్లాలో ఉట్నూరులో బహుళార్ధ సాధక గిరిజన అభివృద్ధి పథకాన్ని ప్రారంభించారు. వరంగల్ జిల్లాలో నర్సంపేట, విశాఖపట్నం జిల్లాలోని అరకు, పాడేరులో కూడా బహుళార్ధ సాధక గిరిజన అభివృద్ధి ప్రాజెక్టులను ఏర్పాటు చేయడం జరిగింది.

**సాహిత్య అభివృద్ధి :**

బ్రిటీష్ వారి రాకతో తెలుగులో పత్రికల ముద్రణకు కృషి జరిగింది. బ్రిటీష్ పరిపాలనలో స్వాతంత్ర్యాన్ని కోల్పోయిన గిరిజనులు సాగించిన పోరాటాలు పత్రికలలో ప్రధాన శీర్షికలు అయినాయి. 19వ శతాబ్దంలో విస్తృతంగా జరిగిన గిరిజన సమస్యలపై వార్తలు సంపాదకీయాలు వెలువడుతున్నాయి. వనవాసి మాసపత్రిక ప్రత్యేకంగా గిరిజన సంస్కృతిని చిత్రిస్తోంది. నగారా వార పత్రిక ఖమ్మం నుండి వెలువడుతుంది. ఆకాశవాణి ప్రసారాల్లో గిరిజనుల పాటలు కథలు సమస్యలు చోటుచేసుకుంటున్నాయి. నేడు వివిధ రకాలైన చానల్స్ రావడంతో మారుమూల అడవుల్లో నివసిస్తున్న గిరిజన సమస్యలను ప్రేక్షకులకు అందిస్తున్నారు. నాటికలు ప్రసారం అవుతున్నాయి, ఇంటర్నెట్ అత్యధికమైన ప్రసార సాధనం. దీని ద్వారా అనేక రకాలైనటువంటి గిరిజనుల యొక్క సమస్యలను ఇంటర్నెట్లో పొందుపరుస్తున్నారు. దీనికోసం ప్రత్యేక వెబ్సైట్ ఉంది. ఇందులో గిరిజనులకు విద్యా, వైద్య సౌకర్యాలకు జరుగుతున్న కృషి, అభివృద్ధి సంస్థలు ప్రవేశ పెడుతున్న పథకాలు ఎప్పటికప్పుడు ప్రజలకు అందిస్తోంది. అందరికి అందుబాటులో ఉంటూ సమాజాన్ని బ్రతికించే చలనచిత్రాలు ఒసేయ్ రాములమ్మ, మౌనపోరాటం ఇంకా ప్రస్తుతం వచ్చినటువంటి ఆర్ ఆర్ ఆర్ వంటి చిత్రల ద్వారా గిరిజనుల స్థానం ఆస్కార్ అవార్డు పొందేవరకు వెళ్ళింది.

**విద్యాభివృద్ధి :**

గిరిజనుల్లో విద్యాశాం చాలా తక్కువగా వుంది. ఒక వేళ వాళ్ళు కనుక విద్యావంతులైతే వారి యొక్క హక్కులను అవకాశాలను అందుపుచ్చుకునేవారు. ఇప్పటికీ చదువుకుంటే మ పిల్లలు ఎదురు తిరుగుతారని, ఆడపిల్లలు ఆధునికంగా తయారై చెడిపోతారనే అభిప్రాయం గిరిజనుల్లో ఉంది. కొందరు యువకులు ఉద్యోగాలు రాగానే తమ తెగ వారిని వదిలి వెళ్ళిపోవడం తల్లి తండ్రులకు దూరం కావడం గిరిజనులకు నచ్చడం లేదు. అందువల్ల కొన్ని గిరిజన ఓగలు తమ పిల్లలను విద్యా వంతులుగా చేయడానికి ఇష్టపడటం లేదు. ఆచారాలు కూడా విద్యా వ్యాప్తికి ఆటంకంగ ఉన్నాయి. బయటవారు నడిపించే పాఠశాలలకు తమ

SP Publications
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1,
2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)
పిల్లలను పంపిస్తే తమ దేవతలకు ఆగ్రహం వస్తుందని గిరిజనుల విశ్వాసం.

గిరిజనులు విద్య పట్ల ఆసకి& ప్రదర్శించకపోవడానికి ఆర్థిక కారణాలు కూడా ఉన్నాయి. దీన్ని అధిగమించడానికి గాను ప్రభుత్వం అనేక రకాలైన పథకాలు ఏర్పాటు చేసింది.

గోండు, కోయ, కులామి, ఆదివాసి, ఒరియా బంజారా సవర వంటి మొత్తం 8 గిరిజన భాషల్లో ప్రాథమిక స్థాయి విద్యా బోధనలు చేపట్టడం జరిగింది. ఈ భాషలోలని పదకోశాలను తయారు చేసారు. కేవలం గిరిజన మాతృ భాష పదాలను మాత్రమే కాకుండా గిరిజన సామెతలు, పొడుపు కథలు కొంత వరకు సంస్కృతి ఆచార వ్యవహారాలను అందులో పొందుపరిచారు. బంజారా తెలుగు, ఇంగ్లీష్ నిఘంటువు నిర్మాణానికి ఆచార్య మూల విజయలక్ష్మి ఆధ్వర్యంలో రత్న కృషి చేస్తున్నారు.

ఆరోగ్యం వైద్య సేవలు :

గిరిజనులలో పరిసరాలు శుభ్రంగా ఉండటం మరియు పౌష్టికాహారం లోపం వంటి ప్రత్యేక సమస్యల పరిష్కారానికి నిర్దిష్టమైన ప్రయత్నాలు ప్రాంభమయ్యాయి. ఆరు సంవత్సరముల పిల్లలు, గర్భవతులైన స్త్రీస్త్ర, పిల్లలకు పాలు ఇచ్చే తల్లులకు పౌష్టిక ఆహారం లోపం ఏర్పడకుండా ప్రత్యేక పౌష్టికాహార పథకాలను ఏర్పాటు చేసారు.

స్థానిక అవసరాలను తీర్చేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను, మందుల షాపులను ఏర్పాటు చేసారు.

పరిశోధన శిక్షణ :

గిరిజన స్త్రీల సమస్యలను సానుభూతితో అవగాహన చేసుకునేందుకు గిరిజన అభివృద్ధి పథకాలలో పనిచేసే సిబ్బందికి అవసరమైన శిక్షణ ఇచ్చేందుకు 1963 లో హైదరాబాద్‌లో గిరిజన సాంస్కృతిక పరిశోధన శిక్షణ సంస్థను ఏర్పాటు చేసారు.

పశుసంవర్ధకం, చేపల వేట :

గిరిజన ప్రాంతాలలో ఇండ్లలో ఉండే స్త్రీల కోసం పాడి ఆవులు, కోళ్ళు, పందుల పెంపకాన్ని ప్రోత్సహించారు. జల వనరుల సమీపంలో నివసిస్తున్న గిరిజన స్త్రీలు నాటు పడవలు నడుపుతూ చేపలు పడుతూ జీవనోపాదికి పాటుపడుతూ ఉంటారు. వీరి కోసమని పడవలు, వలలు అందజేస్తున్నారు. అంతేకాకుండా వీటికి అనుబందంగా ఉన్న కుటీర పరిశ్రమలు కూడా ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది.

పరపతి మార్కెటింగ్ సౌకర్యం :

కాంట్రాక్టర్లు, వడ్డీ వ్యాపారులు, అడవి అధికారులు దోపిడి నుండి గిరిజన స్త్రీలను రక్షించుకోవడం కోసం గిరిజన సహకార సంస్థను ప్రభ్వుత్వం ఏర్పాటుచేసింది. ఈ సంస్థ గిరిజనులకు పరపతి కల్పించడమే కాకుండా మార్కెటింగ్ సౌకర్యాలను కల్పిస్తుంది. దీనికి సంబందించిన అనేక సహకార సంఘాలు దీని ఆధీనంలో పనిచేస్తున్నాయి. అటవీ గుట్ట ఉత్పత్తులను ఈ కార్పొరేషన్ మార్కెటింగ్ చేస్తుంది. గిరిజనులకు నిత్యావసర వస్తువులను సరఫరా చేసి వారి అవసరాలను తీరుస్తుంది. అదే విధంగా గిరిజనులకు ఇచ్చే రుణాలను పెంచారు. రుణాల వసూళ్ళపై రెండు సంవత్సరముల మారిటోరియం, రుణమాఫి యువజన మహిళల సంస్థ వంటి గిరిజన సంస్థలను గిరిజన ప్రాంతాతలలో ప్రవేశ పెట్టడం వలన మహిళలను ఆకర్షించాయి. వీటి వలన ఉపాధి అవకాశాలను పొందుతున్నారు.

**అభివృద్ధి కార్యక్రమం** :

1. పాఠశాలలో గిరిజన కార్యకలాపాలైన వ్యవసాయం, నృత్యం, వేట, గిరిజన క్రీడుల, బాణాలు వేయడం వంటి కార్యకలాపాలకు పూర్తి ప్రోత్సాహం కల్పించాలి.
2. గిరిజన తెగలనుంచి వచ్చిన వారిని అధ్యాపకులుగా నియమించడం.
3. గురుకుల పాఠసాలలో భోజనం, యూనిఫామ్ సదుపాయాలు.
4. హాస్టల్ వసతి మెట్రిక్ నందు ఉపకార వేతనాలు.
5. ప్రమాణాలు పెరుగుదల.
6. మాతృభాషలో విద్యా భోదన.
7. పాఠ్య ప్రణాళికేతర కార్యక్రమాలు, క్రీడలు ఉన్న మాధ్యమిక పాఠశాల భవన నిర్మాణం.
8. పౌర విద్య.
9. వెనుకబడిన ప్రాంతాలలో పనిచేసే ఉపాధ్యాయులకు ప్రత్యేక వేతనంతో పాటు నివాసం.
10. పును:శ్చరణ తరగతులలో ప్రత్యేక శ్రద్ధ గిరిజన సంస్థలను సాంస్కృతిక కేంద్రాలుగా అభివృద్ధి చేయడం.
11. నూతన ప్రజారోగ్య కేంద్రాలు ఉచితంగా మందుల సరఫరా ప్రత్యేక ఆసుపత్రులు వైద్య శాలలు.
12. మంచినీటి వసతి.
13. గిరిజన గృహ నిర్మాణం.
14. రైతులపై పరిశోధన.
15. గిరిజన ప్రాంతాలలో చిన్న చిన్న నమూనా పట్టణాలను అభివృద్ధి చేయడం.
16. పాలన వ్యవస్థను పటిష్టం చేయడం, ఇవి అన్ని ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు.
17. ఐ.టి.డి.ఎ. సంస్థ వారు చదువుకున్న గిరిజన యువతకు, నిరుద్యోగ యువతకు భోజనం, వసతి సౌకర్య, ఉపకార వేతనం అందిస్తూ మెకానిజం, టైలరింగ్, బ్యుటీషియన్, కంప్యూటర్, జ్యూట్ బాగ్స్ తయారి, పేపర్ప్లేట్ తయారి వంటి వాటి మీద శిక్షణ తరగతులను ఇప్పించి ఉద్యోగావకాశాలను కల్పిస్తున్నాయి.

**ఆధార గ్రంధాలు :**

1. రాష్ట్రంలో గిరిజనులు – సమస్యలు – డా॥ వి.యన్.వి.కె. శాస్త్రి
2. భారతీయ గిరిజనులు – నదీం హస్నైన్
3. ఉచిత ఉపాధ్యాయులు – ఆదివాసీలు – ప్రొ॥ కంచె ఐలయ్య షెఫర్డ్
4. తెలుగు కథా సాహిత్యం – గిరిజన జీవితం – డా॥ జి. శైలమ్మ.

❖❖❖

# జైమిని భారతంలో చిత్రించిన స్త్రీ స్వేచ్ఛ

**గజ్జెల ప్రమీల, తెలుగు అధ్యాపకురాలు & తెలుగు శాఖాధిపతి, కె.వి.ఆర్. ప్రభుత్వ మహిళా కళాశాల, కర్నూలు.**

జైమిని భారతంలోని స్త్రీల పరాక్రమ శక్తియుక్తులు, వారి స్వతంత్ర నిర్ణయాలు, తెగింపు, సాహసం, పట్టుదల, జీవించే హక్కును కలిగుండాలనుకోవటం, లైంగికహక్కును వినియోగించుకోవాలను కోవటం సహగమన సంస్కృతిని నిరసిస్తూ దాన్ని అధిగమించాలనుకోవటం వంటి విలక్షణ చైతన్యం సాహిత్యంలో నూతన కాంతిని ప్రసరింపజేసింది. రాణిరుద్రమదేవి పరాక్రమం చారిత్రక భౌతిక వాస్తవికతయైతే సాహిత్యంలో ప్రమీల పరాక్రమం భావ చైతన్యపు దీపిక. రుద్రమదేవి ప్రభావం ఆనాటి సమాజంలోని మహిళలపై తప్పనిసరిగా ఉంటుంది. ఆప్రభావమే 'జైమిని భారతంలోని' స్త్రీల ఆలోచనలలో ప్రతిఫలించింది. రాజుల భార్యలుగానో, రాకుమార్తెలుగానో, రాణిగానో, భటుని తల్లిగా, మునిభార్యగా, మంత్రి కుమార్తెగా వారి వారి పరిధిలో ఒక ప్రత్యేక చైతన్యాన్ని ప్రస్ఫుటింపజేసి భావితరాల మహిళా వికాసానికి బాటలు వేయటం జరిగింది. అలాంటివి జైమిని భారతంలో ఎలా చిత్రించారో పరిశీలిద్దాం.

పిల్లలమర్రి పిన వీరభద్రుడు సరస్వతీ కటాక్షాన్ని పొందిన మహాకవి. "వాణి నారాణి' అని సాధికారికంగా చెప్పినవాడు. జైమిని భారతం పిల్లలమర్రి పినవీరభద్రుని ద్వితీయ కావ్యం. ఇది 8 ఆశ్వాసాల ప్రబంధం. దీనిని సాళువ నరసింహరాయలకు అంకితం ఇచ్చాడు. జైమినీ భారత రచనా నైపుణ్యాని నరసింహరాయలు మెచ్చుకొన్నట్లు జైమిని భారత పీఠికలో కవి చెప్పుకొన్నాడు. భారతంలోని అశ్వమేధ పర్వకథే జైమిని భారతంలోని ఇతివృత్తం. కురుక్షేత్ర యుద్ధం తరువాత ధర్మరాజు చేసిన అశ్వమేధ యాగాన్ని గురించి జైమిని అనే మహర్షి జనమేజయునికి చెప్పిన విషయం ఇందులో ముఖ్యమైంది. మహాభారతంలోలేని ఉపాఖ్యానాలు – కుశలవోపాఖ్యానం, చంద్రహాసచరిత్ర, ప్రమీలార్జునీయం, ఉద్దాలకునిచరిత్ర వంటివి జైమిని భారతంలో ఉన్నాయి. ఈ కావ్యంలో ప్రారంభంలో శైలి ప్రౌఢమైంది కాగా, తర్వాత కవి రమ్యశైలిని పాటించాడు. తెలుగు పలుకుబడులను ఈ కవి చక్కగా ప్రయోగించాడు. తరువాతి ప్రబంధ రీతికి శ్రీనాథుని వలెనే పిల్లలమర్రి పినవీరభద్రుడు కూడా మార్గదర్శకుడే.

స్వదేశీ భాషలలోనే కాక విదేశీ భాషల్లోకూడ అనువదింపబడిన 'జైమిని భారతమ'నే కావ్యానికి ఒక నూతనత్వం, విలక్షణత్వముంది. ఇది వ్యాసభారతం లోని అశ్వమేధ పర్వమందలి కథలకంటే భిన్నమైన నూతన కథలతో వ్రాయబడటమే దాని విలక్షణతను తెలియజేస్తుంది. కావ్యరచనాకాలంనాటి రాజకీయ, సామాజిక సంస్కృతీ సత్యాల నడుమ ప్రతిఫలించిన ఆ విలక్షణతయే కావ్యాన్ని అనేక భాషల సాహిత్య చరిత్రలో చోటు చేసుకునేటట్టుచేసింది. ఆయా విషయాలను చెబుతూ జైమిని భారతాన్ని పిల్లలమర్రి పినవీర భద్రన ఏవిధంగా తెలుగుసేత చేసాడు, అందులో (జైమిని భారతంలో)ని స్త్రీల పరాక్రమ శక్తియుక్తులు, వారి స్వతంత్ర నిర్ణయాలు, తెగింపు, సాహసం, పట్టుదల, జీవించే హక్కును కలిగిఉండాలను కోవటం, లైంగికహక్కును వినియోగించుకోవాలనుకోవటం సహగమన సంస్కృతిని నిరసిస్తూ దాన్ని అధిగమించాలనుకోవటం వంటి స్త్రీ స్వేచ్ఛ సాహిత్యంలో నూతన కాంతిని ప్రసరింపజేశాయి. ఈ స్త్రీ స్వేచ్ఛ, విలక్షణతలు ఏమిటన్న అంశాలను ఈ వ్యాసంలో చర్చించే ప్రయత్నం చేయడం జరిగింది.

ఉత్తర భారతదేశంలో ఢిల్లీ సుల్తాన్ కూతురైన రజియాసుల్తానా సింహాసనాన్ని అధిరోహిస్తే కాస్త

అటూయిటూగా దక్షిణ భారతదేశంలో రుద్రమదేవి కాకతీయసామ్రాజ్ఞిగా పరాక్రమశక్తితో విజృంభించిన రోజులవి. మహిళాపరాక్రమ శక్తియుక్తులకు ప్రతిగా పితృస్వామ్యసంస్కృతి మరింత పటిష్ఠమయింది. అటువంటి రోజుల్లోనే స్త్రీలు తమశక్తి యుక్తులను పదునుపెట్టుకుంటూ ఆలోచనలను పెంచుకుంటూ స్వతంత్ర నిర్ణయాలు చేసుకునే స్థితిలో మహిళల సంస్కృతి వికసించటమనే ఒక విలక్షణతకు 'జైమిని భారతం' అద్దం పడుతుంది.

సాహిత్యంలో నూతన భావాలను అంగీకరించటానికి వీలుగా జైమినికవి కావ్యానికి ఇతిహాస, పురాణ గౌరవం కలిగే విధంగా వ్యాసభారతంలోని అశ్వమేధపర్వమందలి ప్రధాన కథా ప్రారంభాన్ని ఆలంబనగా చేసుకున్నాడు. క్రమంగా నూతన కథాంశాలను విస్తరింపజేసుకుంటూ, నూతనపాత్రల సృష్టిచేయటం జైమిని భారతంలో వైలక్షణ్యంగా కనబడుతుంది. ముఖ్యంగా నూతనమైన ప్రమీల పాత్రను సృష్టించటానికిగల చారిత్రక సత్యంగా నాటి కాకతీయ రాణి రుద్రమదేవి కన్పడుతుంది. ఓరుగల్లు మీద దండయాత్ర చేసిన రాష్ట్ర కూటులను రుద్రమదేవి మహారాష్ట్ర వరకు తరిమికొట్టటం చారిత్రకాంశం. 13 వ శతాబ్దపు తదనంతర శీఘ్రకాలానికి చెందిన తెలుగు కవులు ఎర్రన, పోతన, నాచన సోమన వంటివారు కూడా రుద్రమదేవి పరాక్రమశక్తిని తమ కావ్యాలలోని సత్యభామ పాత్రకాపాదించి తెలుగు సాహిత్యంలో ఆమెచేత యుద్ధం చేయించారు. అంతకుమునుపు ఏ పురాణాలలోగానీ సంస్కృత తెలుగు కావ్యాలలోగానీ సత్యభామ యుద్ధంచేసినట్లు వర్ణించక పోవటమే దీనికి ఋజువుగా భావించవచ్చు. అలాగే రుద్రమదేవి సమకాలికుడుగా జైమిని కవి కూడ వ్యాసభారతంలోలేని ప్రమీల పాత్రను సృష్టించాడని ప్రమీలచేత యుద్ధం చేయించాడని భావించవచ్చు.

జైమిని భారతంలోని స్త్రీపాత్రలు వీరరస చైతన్య స్ఫూర్తులు. ఉత్సాహమనే హృదయస్థిత భావాన్ని చైతన్య పరచగలిగిన స్త్రీ పాత్రలవి. వారి బౌద్ధిక స్వాతంత్రం, భౌతిక కలసి వెరసి అసమనైతిక సంస్కృతిని అధిగమించాలనుకున్న మహిళల భావచైతన్య స్వభావులుగా వీరరస ప్రేరకంగా ఉన్నాయి. కావ్యంలో రాజులు చంపటమో చావటమో వంటి అమానుషత్వాన్ని ప్రదర్శిస్తే స్త్రీలు సమాజంలో స్త్రీ- పురుష సంబంధాలలోని అసమసంస్కృతిని ఎదుర్కొనే చైతన్యంతోఉంటారు. స్వతంత్ర జీవితం కావాలనుకునే వ్యక్తిగత చైతన్యంగల స్త్రీ పాత్రలు తరతరాల మహిళావికాసానికి నాందీపలుకుతూ నాటి భామినులు సాధించిన వీర విజయాలుగా జైమినీ భారతం ప్రతిఫలిస్తుంది. ఈ కావ్యంలో స్త్రీ పాత్రల విలక్షణత ప్రారంభం కథలోనే కన్పడుతుంది. సభలో స్త్రీలు ముందుకు వచ్చి మాట్లాడటం ఇష్టపడని ఆరోజుల్లో యౌవనాశ్వుని భార్య ప్రభావతి రాజసభకువచ్చి తన భర్తను చంపకుండా, తన మంగళసూత్రాన్ని కాపాడినందుకుగాను వృషకేతునికి నమస్కార రూపంలో కృతజ్ఞతలు తెలుపుతుంది.

యాగాశ్వాన్ని బంధించిన నీలధ్వజుడనే రాజుని గురించిన ఉపాఖ్యానంలో నీలధ్వజుని భార్యయైన 'జ్వాల' అను ఆమె స్వాభిమాని, రాజనీతిజ్ఞురాలు. అర్జునుని చేతిలో ఓడిపోయి తిరిగివచ్చిన భర్తను యుద్ధంలో వెన్నుచూపి రావటం రాజనీతి లక్షణమా అని ప్రశ్నించి,

"పట్టినకార్యమీశ్వరుఁడు పట్టిపెనంగునఁ జేరనీక చే
పట్టుట రాజధర్మమని పల్కెడు నీతిఁ దొఱంగి కీర్తికిం
బట్టగు సాహసంబు నిజబాహుబలంబును వీటిఁ బుచ్చియా
పట్టిన వాహమున్ దిరుగఁ బంపిన నవ్వరె తోడి భూపతుల్"

(జైమిని భారతం – అశ్వమేధపర్వం – చతుర్థాశ్వాసం – 50వ పద్యం)

అని అంటుంది.

వీరుడికి విజయమో వీరమరణమో ఉండాలని చెప్పిన 'ధీర', భర్త వీరుడు కాక పొతే నల్గురిలో నవ్వుబాటు అని అంటుంది. భర్త యుద్ధంలో చనిపోతే తనకు సహగమనం అనివార్యం అని తెలిసినా వీరత్వానికే ప్రాధాన్యత నిస్తుంది. తన భర్తను ఓడించిన అర్జునునిపై పగ తీర్చుకోవాలని భావించి తన సోదరుడైన కాశీరాజు దగ్గరకు వెళ్ళి అర్జునుని చంపమని అడుగగా, ఆతడు తన రాజ్యానికి అర్జునుడు వచ్చినప్పుడు చంపుతానంటాడు. సోదరుడు కాలయాపన చేస్తున్నాడని ప్రశ్నించేసరికి అతడు జ్వాలను 'మెట్టినింటి వారిని పుట్టింటి వారిని కష్ట పెడుతున్నావని' నిందిస్తాడు. దానికి కోపమెచ్చి వెనుతిరిగి వస్తూ ఆమె పడవలో గంగా తీరందాటేటప్పుడు గంగనీళ్ళు కాళ్ళకు తగులుతాయి. గంగతో "నీ కొడుకైన భీష్మని చంపిన అర్జునుని చంపకుండా వదిలి పెట్టిన నీవు పాపాత్మురాలివని నీ నీళ్ళుతగలటంతో ఆ పాపం నాకు అంటుతుందని" అంటూ గంగను నిందిస్తుంది. అందరూ గంగను పాపకలుషహారిణిగా స్తుతిస్తే, ఈమె గంగను పాపాత్మురాలివని నిందించటం భిన్నత్వపు విలక్షణం. అప్పుడు గంగ ఆరునెలలలో అర్జునుని శిరస్సు తెగిపడ్తుందని శపించే స్థాయికి జ్వాల వీరత్వపు ప్రేరణ స్పష్టమవుతుంది. స్త్రీలకు యుద్ధవిద్యలు నేర్పించినట్లయితే స్వయంగా ఈమె అర్జునుని చంపి ఉండేదని అనిపించక మానదు. యుద్ధం చేయలేకపోయినా జ్వాల తనని తాను ఆత్మాహుతి చేసుకొని యుద్ధపరికరమైన 'బాణం'గా తయారయిందంటే పితృస్వామ్య సంస్కృతిపై ఎక్కు పెట్టేందుకే ఆమె ఆగ్నేయాస్త్రంగా మారిందని అనిపిస్తుంది.

స్వాహాదేవి సాధారణ కన్యలాగా ఐశ్వర్యవంతున్ని, రూపసినీ, యవ్వనుడ్నీ చేసుకోవాలనుకోలేదు. అందరూ కాలుస్తాడని భయపడే అగ్నినే తన జీవితంలోకి ఆహ్వానించాలను కోవటం తన పెళ్ళి విషయంలో ప్రలోభాలకు లొంగక స్వతంత్ర నిర్ణయిం చేసుకోవటంలో విలక్షణత కన్పిస్తుంది. అయితే ఆమె మాటల్లోని 'సహగమనాన్ని' ఆలోచిస్తే రాజులెలాగు యుద్ధాలలో మరణిస్తారని, ఆ తర్వాత రాణులు సహగమనానికి బలై అగ్నిలో పడటమే కాబట్టి సూటిగా అగ్నినే భర్తగా పొందితే ఆ గొడవుండదనే భావం కూడా ఆమె మాటలలో స్పురించక మానదు. ఈమె పురాణాలలోని దక్షుని కూతురైన స్వాహాదేవి కాదు. ఈమె అగ్నిదేవుడ్ని కోరుకొన్న జైమినికవి సృష్టించిన మరో 'స్వాహాదేవి'. ఇక్కడ స్వాహాదేవి 'సహగమనమనే' పితృస్వామ్య సంస్కృతిని అధిగమించే విలక్షణ చైతన్యం గల స్త్రీగా భావింపబడుతుంది.

విప్రవర్మ అనేరాజు కూతురు 'సుమాలినీ' అనే ఆమెకూడా రాజకుమారులను వద్దని యముడ్ని పెళ్ళిచేసుకుంటానంటూ, "అందర్నీ అంతం చేసేవాడు. కాబట్టి అతడ్నే చేసుకుంటానంటూ" ఒక విలక్షణతను చూపిస్తుంది. అందరూ యముడంటే భయపడతారు. ఈమె భయపడకపోవటమే విలక్షణత. సతీ సహగమనమనే పితృస్వామ్యాన్ని నిరసించే విలక్షణ చైతన్యం ఈమెది. అందుకే

"జనులకునెల్లఁ జావు సహజంబునరున్ వరియించి వానితో
ననుగమనం బొనర్చి తుదినంతకుచేఁ బడి పుణ్యపాపసం
జనిత ఫలంబులంది బహుజన్మములంబడుకంటె కాలునిం
బెనిమిటిఁగా వరింతునది మిక్కిలి ధర్మమునాకు నావుదున్"

(జైమిని భారతం – అశ్వమేథపర్వం – అష్టమాశ్వాసం – 11వ పద్యం)

అంటూ యముడ్నే పెళ్ళి చేసుకుంటే ఆ అవసరం ఉండదని భావిస్తుంది. ఇక్కడకూడా ఆమె మాటలోకూడా సహగమనాన్ని గురించిన ఆలోచనయే. యముడ్ని పెళ్ళి చేసుకుంటే ఆ అవసరం ఉండదని భావించింది. యముడి కంటే భయంకరమైనది సహగమన సంస్కృతిఅని భావించటమంటే ఈమెది కూడా సహగమన

సంస్కృతిని అధిగమించే విలక్షణ చైతన్యమని అర్థం. అవుతుంది. ఈమె కూడా పురాణాలలో చెప్పబడిన యముని భార్యలలో ఒకామె కాదు. ఈ సుమాలిని అనే ఆమె జైమిని చేత సృష్టింప బడిన పాత్ర. రాజ్య సంస్కృతిలో భాగమై నిరంతర యుద్ధాలతోపాటు రాజ్యంలో ఉన్న సతీసహగమన సంస్కృతి రాజకుమార్తెల దృష్టిలో పెళ్ళిపీటలు అంటే వధ్యశిలగా భావించేటట్టు చేసి చావుకి పరమపదమైన అగ్నిని, యముడ్ని ముందుగానే వారు ఆహ్వానించేటట్లు చేసిందని అర్థం అవుతుంది.

యాగాశ్వాన్ని బంధించిన మరొకరాజు హంసధ్వజుడు. అతడు అర్జునునితో యుద్ధానికి సిద్ధమవుతూ యుద్ధం చేయటానికి వెంటనే అందరినీ రమ్మనమని చెబుతాడు. అలా అత్యవసర పరిస్థితిలో యుద్ధానికి రాని వారిని కాగేనూనెలో వేసే శిక్ష అమలులో ఉండేది. ఆ వేళ రాజకుమారుడైన సుధన్వుడు యుద్ధానికి బయలు దేరుతూ చెప్పటానికి భార్యయైన ప్రభావతి దగ్గరకు వస్తాడు. ప్రభావతికి అప్పటికి సంతానం లేదేమో గానీ భర్త యుద్ధానికి వెడితే తిరిగి బ్రతికివస్తాడో రాడోనని భావించిన ఆమె తన భర్తతో సంగమ కోర్కెను తెలియజేస్తుంది. అతడది సమయం కాదంటే,

"అనవుడు నేఁటితోఁడ వదియాఋదినంబులు నిండె ముందటన్
దినములు లేవు పైతృకతిథిన్ ఋతుదానము సేయఁ జెల్లు యా
మిని కడజామున విను సమీకము చేసెదనంచునిట్లు పో
వనుటుచితంబౌనె నీవెఱుఁగవా నిగమార్థ రహస్యధర్మముల్"

(జైమిని భారతం – అశ్వమేథపర్వం – చతుర్థాశ్వాసం – 118వ పద్యం)

ఆమె తనకు ఋతుకాలమనీ, ఋతుకాలధర్మము ప్రకారం సంసారం చెయ్యాలని ధర్మశాస్త్రాలు చెప్పిన విషయాన్ని గుర్తుచేస్తూ ప్రశ్నిస్తుంది. అతడు యుద్ధానికి వెళ్ళకపోతే కాగేనూనెలో పడేస్తారనీ, ఒకవేళ వెడితే ఆమె అండం పిండంగా మారే అవకాశం ఇవ్వనందుకు భ్రూణహత్యగా యముడు భావించే అవకాశం ఉందని మధన పడుతూ మదనవేదనతో ఉన్న భర్తను ఆమె లైంగిక చేష్టలతో ప్రేరేపించేసరికి రాజసుతుడు ఆమెను ఋతుకాలంలో సంగమించటం జరిగింది. ఇక్కడ ప్రభావతి యొక్క స్త్రీ పరమైన 'లైంగికత'లో భాగంగా ఆమె సంగమకోరిక పితృస్వామ్య లైంగిక సంస్కృతికి భిన్నంగా కన్పిస్తుంది. అసభ్యత అని భావించకూడదు. ఆమె తన లైంగికహక్కును వినియోగించుకోవాలని అనుకోవటంలోని అంతరార్థం గ్రహిస్తే ఆమె తన జీవించేహక్కును కొనసాగించుకునే ప్రయత్నంగా అర్థం అవుతుంది. భర్త యుద్ధంలో మరణిస్తే సహగమనం తప్పదు, అదే భార్య గర్భవతి అయితే ఆ సహగమనం నుండి మినహాయింపు ఉంటుంది. అందుకని తాను ఋతుకాలంలో భర్తను కలిసి గర్భవతి కావాలనుకుంటుంది. ఆమె తన లైంగిక హక్కును వినియోగించుకోవాలనుకునే చైతన్యమే కావ్యానికొక విలక్షణతను కలిగించింది. స్త్రీ స్వేచ్ఛను ప్రజ్వలించేలా చేసింది.

యాగాశ్వాన్ని బంధించిన ప్రమీల, భామినీ పరాక్రమశక్తికి ప్రతీక. పురుషులను మించిన పరాక్రమంకల వీరనాయికా లక్షణం ఈమెలో నిండుగా ఉంది. వ్యాస, నన్నయ భారతాలలో ప్రమీల పాత్రలేదు. జైమిని కవి తన అశ్వమేధ పర్వమనే భారతంలో ఈ పాత్రను సృష్టించటానికి సమకాలీన రాణియైన రుద్రమదేవి పరాక్రమ శక్తిని స్ఫూర్తిగా తీసుకొని ఉండవచ్చు. భారతదేశచరిత్రలో రుద్రమదేవిని రాజులు జయించలేక వెన్నుపోటుతో ఆమెను అక్రమంగా చంపుతారు. సాహిత్యంలో మాత్రం పితృస్వామ్య సంస్కృతిని అడ్డం పెట్టుకొని అర్జునుడు ఆమె 'లైంగికతను' గెలిచినట్లుగా అర్థం అవుతుంది. మహిళా శక్తియుక్తులను సహించలేని పితృస్వామ్య సంస్కృతి వారి శీలవిషయంలో అపప్రథను పుట్టించటం నేటికీ జరుగుతున్న చరిత్ర. మరి ఆనాడే యుద్ధవిద్యలో ఆరితేరిన

స్త్రీని పితృస్వామ్యం సహించదు. ఆమెను రాణిగా అంగీకరించదు. అందుకని జైమిని కవి ప్రమీలను స్త్రీమండలానికి నాయిక అనీ, ఆమె దగ్గర ఉన్న సైన్యమంతా స్త్రీలేనని వర్ణిస్తాడు. రాజపురుషులెవ్వరూ ఆమెను యుద్ధంలో ఓడించలేకపోతారు. అందుకనే ఆమెమీద ఆమె సైన్యం మీద అపప్రథను ప్రజలు ప్రచారం చేయటం జరిగింది. స్త్రీమండలంలో స్త్రీలందరూ కామపిశాచినులుగా పురుషులను లైంగికంగా లొంగదీసుకుంటారనీ, వారితో గడిపిన పురుషులు నెలరోజుల్లో ధాతుక్షయంతో మరణిస్తారనీ ప్రచారంచేయటం జరిగినది. అయితే స్త్రీలు కూడా వారితోపాటు మరణిస్తారనీ, ఒకవేళ ఏ స్త్రీ ఐనా గర్భవతి అయితే సహగమనం చేయరనీ, అయితే వారికి ఆడపిల్లలే పుడతారనీ, మగపిల్లలు పుట్టరనీ చెప్తారు. ఆ అపప్రథకు వెరచి పురుషులెవరూ వెళ్ళరని భావిస్తారు. ఆరకంగా ఆమెతో పురుషపుంగవులు యుద్ధం చేసి ఓడిపోకుండా తప్పించు కోవటానికి పుట్టించిన పుక్కిటి పురాణం అని కథాంతం తెలియజేస్తుంది.

అర్జునుడు ప్రమీలతో హెూరా హెూరిగా యుద్ధం చేసినా ఆమెను గెలవలేక పోతాడు. ఆ సందర్భంలో ప్రతాపంతో ఉన్న ప్రమీల అర్జునునితో యాగాశ్వాన్ని తీసుకువెళ్ళాలంటే

"కనుఁగొని నన్ను నాహవముఖంబున మార్కొని నిల్వనీక కా
దనిమిష సిద్ధ సాధ్యులకునైన నసాధ్యము కార్యకాంక్షనె
మ్మనమునఁ గల్గెనేని దురభిమానము మాని ప్రియంబెలర్పన
న్నెనసిన వేడ్కతోడ వరియింపుహయంబుఁ బరిత్యజించెదన్"

(జైమిని భారతం – అశ్వమేధపర్వం – పంచమాశ్వాసం – 116వ పద్యం)

అని మరియు "సోమపానంబు నీయగ్రజుండొనర్చి యిష్టఫల భోగముల బొందనిమ్ము నీవు నిట మదీయాధరామృతం బెలమిగ్రోలి యువతి మండలమున కెల్ల నొడయుఉడగుము" అని అనగా అర్జునుడు "వనితా! నినున్వరియించిన నవశ్యము జచ్చునరుండు చచ్చియమ్మనుజుడథో గతిన్ యువతి మండలి మే గతి నేలు" అని అంటాడు. దానికి ప్రమీల

"రణమున నాదు భీకర శరంబులనైన లసత్కటక్షవీ
క్షణములనైన నిన్నిపుడ చంపుట తప్పదు రిత్తచావఁగా
రణమదియేలనన్ను రతిరాజసుఖంబులఁ దేల్చి తీఱినన్
గణనకు నెక్కఁబావకముఖంబున నీబడి నేగుదెంచెదన్"

(జైమిని భారతం – అశ్వమేధపర్వం – పంచమాశ్వాసం – 120వ పద్యం)

అని భీకరశరాలతో నైనా, కటాక్ష వీక్షణాలతో నైనా నిన్ను చంపక తప్పదని చెప్పి వ్యర్థంగా చావటం ఎందుకనీ, బావకముఖంబున నీబడి నేగు 'దెంచెదన్' అని పితృస్వామ్యానికి యిష్టమైన సహగమన సంస్కృతిని తాయిలంగా చెపుతుంది. అర్జునుడప్పుడు ఆమెను వరించి తన హయాన్ని తీసుకొని వెడతాడు. అంటే ఆమెకోరిక తీర్చాడు. మరి కోరిక తీర్చిన తరువాత అర్జునుడు చచ్చి పోలేదంటేనే స్త్రీ మండల విషయంలోని ప్రచారం ఒక అపప్రథ అని అర్థం అవుతుంది. కోరికతోయిష్టపడటమే పెళ్ళి కింద భావించటం, దానితో సహగమన సమ్మతిని జతచేయటం కూడా విలక్షణమే. అంటే పెళ్ళి చేసుకోక పోయినా ఆ స్త్రీలను పొందిన పురుషులు ధాతుక్షయంతో నెలరోజుల లోపల చచ్చిపోతే ఆస్త్రీలందరూ సహగమనంచేస్తారని చెప్పటం హాస్యాస్పదం. ఆ అపప్రథ ప్రచారసమయంలోనూ కవి సహగమనాన్ని మరచిపోక పోవటం మహిళల దురదృష్టం. అది ఎంతటి పరాక్రమవంతులైన స్త్రీలైనా భార్యలు కాకపోయినా సహగమనం చెయ్యాలనే పితృస్వామ్యపు భావజాలం అసహ్యాన్ని

కలిగించక మానదు. గర్భవతులైతే అందరూ ఆడపిల్లలే పుడతారనటం అశాస్త్రీయత, లేదా ఆ పురుషుల్లోని 'వై' క్రోమోజోం బలహీనమైనదా అనే సందేహానికి ఆస్కారమవుతుంది. కేవలం రుద్రమదేవి కాలంలో స్త్రీల పరాక్రమ శక్తులు విజృంభిస్తాయనే భయంతో వారిని అణచి వేయటానికి పితృస్వామ్యం పన్నిన పన్నాగంగా భావించాల్సి ఉంటుంది.

ఇలాంటి చాలా అంశాలు ఈ కావ్యంలో మనకు కనిపిస్తాయి. తద్వారా స్త్రీల పరాక్రమం, వారి శక్తియుక్తులు, వారు కోరుకున్న స్త్రీ స్వేచ్ఛ మనకు అవగతమవుతాయి.

**ఆధార గ్రంథాలు**

1. జైమిని భారతం – పిల్లలమర్రి పినవీరభద్రుడు, (పబ్లిషర్స్ కొండపల్లి వీరయ్య అండ్ సన్స్, శ్రీసత్యనారాయణ బుక్‌డిపో, రాజమండ్రి, 1940)

2. సాహిత్యం – సత్య దర్శిని – డా॥ జంధ్యాల కనకదుర్గ, జంకదు ప్రచురణలు, గుంటూరు, 2021

3. https://archive.org/details/in.ernet.dli.2015.390140/page/2/mode/1up

❖❖❖

SP Publications
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1,
2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

# జీవరాగం – మానవ సంబంధాలు

**డాక్టర్ ఎం. సమత, సహ ఆచార్యులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, వర్ధన్నపేట**
**డాక్టర్ ఎం. టి.జ్యోత్స్న,ఉపన్యాసకురాలు, ప్రభుత్వ కళాశాల (ఎ)అనంతపురం**

భారతదేశమంటే కుటుంబ సంబంధ బాంధవ్యాలు, ఉమ్మడి కుటుంబం సంస్కృతి సాంప్రదాయాలు అని మన దేశం గురించి గొప్పగా చెప్పుకుంటుంటాము. కాని ప్రస్తుత పరిస్థితులు తిలక్ అన్నట్లు నా దేశాన్ని గూర్చి పాడలేను. నీ ఆదేశాన్ని మన్నించలేను, గత చారిత్రక యశ:కలాపం వివరింపకు అన్నట్లుంది. మానవ సంబంధాన్నీ ఆర్థిక సంబంధాలే అని మార్క్స్ అన్నట్లు రోజు రోజుకు మానవుల మధ్య సంబంధాలు, ఇచ్చి పుచ్చుకోవడం లాంటివి కరవవుతున్నాయి. ఒకప్పుడు ఊరంతా ఒక్కటిగా ఉండేది. వరుసలతో సంబంధాలు కలుపుకుంటూ ఎవరింట్లో ఏ అవసరమున్నా అందరూ కలసిమెలసి ఒకటేనన్నట్లు ఉండేవారు. ఒకే కుటుంబం అన్నట్లు ఉన్నంతలో సర్దుకుని బ్రతికేవారు. విలువలతో కూడిన జీవితాలు ప్లాస్టిక్ జీవితాలు అయ్యాయి. కాళోజి అన్నట్లు కాలం మారింది. అందరూ రాంగ్ సైడ్‌లో పోతుంటే సైడ్ పాటించేవాడే అపఘాతాలకు కారకుడు, తప్పుడు లెక్కలు వ్రాసే చిట్టాలో ఒప్పుపద్దులు చేర్చువాడే నేరస్తుడు అన్నట్లు నీతి నిజాయితీ పరులకు తావు లేకుండా పోతున్నది. ఒకప్పుడు వరుసలతో పిలిచినా ఆరోగ్యకర సంబంధాలుండేవి. ఈనాడు ఏ దినపత్రిక చూసినా ఏ సోషల్ మీడియాలో వార్తలు చూసిన మనకు మానవ సంబంధాలు నాశనమై, అమానవీయ సంఘటనలు కనిస్తున్నాయి. అన్నా అని పిలిచినా కనికరించని, నాన్నా అని ప్రేమగా పిలిచిన కూతురిని, అక్కా అంటూ పిలుస్తూనే కామంతో కళ్ళు మూసుకుపోయిన చూసే మనుషులు కనిపిస్తున్నారు. ఇలాంటి వారు చేసే హత్యలను చూస్తే ఫ్యాక్షనిజం కూడా నివ్వెర పోవాల్సిందే.

ప్రశాంతమైన జీవితంలోకి ప్రైవేటీకరణ పుణ్యమా అని మనుష్యుల, మనసుల మధ్య దూరాలు పెరిగాయి. తల్లిదండ్రుల మధ్య పోటీ పెరిగింది. పిల్లలు కీ ఇస్తే ఆడే మరబొమ్మల్లాగా తయారయ్యారు. పిల్లలు చిన్నతనం నుండి కుటుంబ జీవితానికి దూరమై, బంధాలు అనుబంధాలు లాంటివి మాటలు గిట్టక యంత్రాల్లాగా తయారయ్యారు.

రాజకీయ చారిత్రిక ఆర్థిక విషయాలన్నీ మానవ సంబంధాలను ప్రభావితం చేస్తున్నాయి. జీవరాగము కథా సంకలనం కె.వరలక్ష్మి గారు 1987 నుండి 1995 మధ్య వ్రాసిన కథలు భారతదేశ ఆర్థిక పరిస్థితి మెరుగుపరచడానికై ప్రైవేటీకరణ వచ్చి పది సంవత్సరాలు పైన గడిచిన కాలం. మానవ సంబంధాలు కాపాడాలనే ప్రయత్నంతో, స్త్రీల సమస్యలను తెలియజేస్తూ వారిని సాటి మనుషుల్లాగా చూడాలనే తపనతో రచించిన కథలు జీవరాగం కథలు. ఈ కథాసంకలనంలో 17 కథలు ఉన్నాయి. అందులో కొన్ని ఈ వ్యాసం లో పరిశీలనకు తీసుకున్న కథలు.

పాప – తల్లి పిల్లల మానవ సంబంధాన్ని మేల్కొల్పిన కథ

గాజు పళ్లెం కథ– చిద్రమైన కుటుంబ సంబంధ బాంధవ్యాలను తెలిపే కథ

సువాసినీ పూజలో సమాజంలోని మనుష్యుల మధ్య కొరవడిన మానత్వానికి సంబంధించిన కథ.

మల్లెపువ్వు– తల్లి పిల్లల మధ్య చెదిరిన సంబంధానికి చెందిన కథ

ఏ గూటి చిలక – ఆర్థిక సంబంధానికి చెందిన కథ

స్వస్తి– భార్య భర్తల సంబంధాన్ని తెలిపే కథ

సర్ప పరిష్వంగము:–బంగారం మీది మోహం, పేదరికం తండ్రి కొడుకుల సంబంధాన్ని విచ్ఛిన్నం చేసిన కథ

పెద్దమావమ్య– కుటుంబ సంబంధ బాంధవ్యాలను నిలబెట్టడానికి ప్రయత్నం చేసే కథ

శతాయుష్మాన్భవ– గురు శిష్యుల సంబంధాన్ని కాపాడే ప్రయత్నం

పుట్టిల్లు–తండ్రీ కూతుళ్ళ సంబంధం

జీవరాగం కథా సంకలనంలో మొదటి కథ పాప. తల్లిదండ్రులు డబ్బున్నా, లేకున్నా తమ పిల్లలను రాకుమారి, రాకుమారుల్లాగా చూసుకుంటారు. కాని కొన్ని పరిస్థితులలో చిన్న చిన్న నిర్లక్ష్యాల వల్ల అప్పుడప్పుడు పిలల్లలను దూరం చేసుకుంటుంటారు. సంపదను ప్రదర్శించడానికి చిన్న పాప వంటిపై నగలను వేశారు. తమ ఖరీదైన సామాన్ల లాగే పాప కూడా ఒకటి. కాని ట్రైన్‌లో సామాన్లు ఎక్కించే హడావిడిలో పాపను స్టేషన్లోనే మరచిపోయారు. పాప ఏడుస్తూ ఒక అనాథ బిక్షగాడైన బాలిగాడి వద్ధకు వెళ్ళి నిలుచుంది. బాలి గాడిలో ఉన్న దొంగ, పాప ఒంటిమీది నగలను చూడగానే మేల్కొన్నాడు. పాప నగలు తీసుకొని పాపని అమ్మివేయాలని నిర్ణయించుకున్నాడు. అందుకే స్టేషన్ కు దూరంగా పాపను తీసుకెళ్లాడు. అమ్మడానికి ఏర్పాట్లు కూడా చేసుకున్నాడు. మరుసటి రోజు స్టేషన్లో హడావిడి కనిపిస్తున్నది. పోలీసులు అందర్నీ విచారిస్తున్నారు. తల్లిదండ్రులలో నిన్న కనపించిన అహంకారము ఈ రోజు లేదు. నిన్న దర్జాగా కనిపించిన తల్లి ఈరోజు ఏడ్చి ఏడ్చి సొమ్మసిల్లిపోయింది. ఆమెలో బాలి గాడికి అమ్మ మాత్రమే కనిపించింది. తన తల్లి కూడా ఇలాగే వదిలేసిందిమో అన్న కొత్త మానవీయ కోణం వాడిలో కనిపించింది. పాపను తల్లి దగ్గరికి చేర్చాలనుకున్నాడు. పాపకు నగలన్నీ వేసి తల్లి వెళ్లే దారిలో తోసి అక్కడ నుండి వెళ్ళిపోయాడు. అతని ఉద్దేశం పాప త ల్లిని చేరకుంటుందని కాని, తాను చేసిన పొరపాటు పాప మెడలో వేసిన నగలే పాపను మళ్లీ తల్లికి దూరం చేశాయి. బాలిగాడిలో మేల్కొన్న మానవత్వం మరొకరిలో కరువైంది. డబ్బు మాన సంబంధాలను నాశనం చేస్తుంది అనడానికి ఇది ఉదాహరణ. నగలున్న పాపలాగా కాకుండా ఒక చిన్న పాప తల్లికి దూరమై ఏడుస్తూ ఉంటే తల్లి దగ్గరకు చేర్చాలని ఆలోచనను కూడా డబ్బు తుడిచి వేస్తున్నది. ఇలాంటి సంఘటనలను మనం తరచుగా చూస్తూనే ఉంటున్నాం. అయినా తల్లిదండ్రులలో మార్పు రావడం లేదు.

గంగ పేరుకు తగినట్లుగా వయస్సుతో వచ్చిన చంచలత్వం కలిగిన అమ్మాయి. గంగ బ్రతుకంతా అంటే 16 ఏళ్ల వయసు దాకా రాళ్ళ మధ్యనే గడిచిపోయింది. తండ్రి వృత్తి రాళ్లు కొట్టడం, తన జీవితమంతా ఈ రాళ్ల మధ్యనే గడిచిపోతుందేమోనని భయపడింది. గిన్నెలకు మాట్లు వేయడానికి వచ్చిన రాజయ్య వీళ్ళ ఇంట్లో కొన్నాళ్లున్నాడు. అతడు చెప్పే రాజమండ్రి కబుర్లు మరో లోకానికి తీసుకెళ్లాయి. తండ్రి, అతడు చేసుకున్న కల్లు పార్టీలో గంగను తనకన్నా వయసులో చాలా పెద్దవాడైన, అంతకుముందే పెళ్ళయిన రాజయ్యకు ఇచ్చి పెళ్ళి చేయడానికి నిశ్చయమైంది. భర్తతో వెళ్లిన గంగకు పెనం నుండి పొయ్యిలో పడ్డట్టు అయ్యింది. అయినా పరిస్థితులను తట్టుకొని సవతితో సర్దుకుపోయింది. ఆమె పిల్లలను తన పిల్లల్లా చూసుకుంటూ కాలం

SP Publications
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1,
2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

గడిపింది. ఆమె తన పుట్టింటి నుంచి తెచ్చుకున్న ఆస్తి ఒక గాజు పళ్లెం మాత్రమే. భర్త మరణించే నాటికి గంగ ఏడు నెలల గర్భవతి. మునిసిపాలిటీ వాళ్ళు పుష్కరాల కోసం పేదలను దూరంగా తరిమేసే క్రమంలో గంగ ఒంటరిదైంది. ఆమె తన అస్తిత్వం కోసం ఏనాడు ప్రయత్నించలేదు. అందుకే మునిసిపాలిటీ వాళ్లు పేర్లు రాసుకుంటున్నప్పుడు తన సవతి, ఆమె పిల్లలు పేర్లు రాస్తున్నా, తన పేరు రాయించుకోవాలన్నా ఆలోచన కూడా లేదు. సవతితో గొడవలు వచ్చి వాళ్ళు అక్కడి నుండి వెళ్లిపోయారు. తన కడుపులోని బిడ్డను బతికించుకోవడానికి ఆకలిని తట్టుకోలేక ఎన్నాళ్ళ నుండో కాపు కాస్తున్న వ్యక్తి గర్భవతి అని సానుభూతి లేని వాడి చేతిలో గాజుపళ్లెం, జీవితం రెండు బద్దలయ్యాయి. ఈ సమాజంలో దిక్కులేని స్త్రీలను చూస్తే మగవాడిలో కోరిక మేలుకొంటున్నది కాని మానత్వం మేల్కోనడం లేదు. రోజు రోజుకి స్త్రీలపై జరిగే అఘాయిత్యాలకు అంతు లేకుండా పోయింది. స్త్రీని మగవాడు సాటి మనిషిగా గుర్తించినప్పుడు సమాజం బాగుపడుతుంది. చవకగా అంతర్జాలం ఎప్పుడైతే అందుబాటులోకి వచ్చిందో అప్పటి నుండి ఇలాంటి ఘోరాలు ఇంకా ఎక్కువ అవుతున్నాయి.

భారతదేశంలో కొన్ని నమ్మకాలు కొంతమంది స్త్రీలను చాలా బాధపెడుతుంటాయి. ఒకప్పుడు ఎక్కువ మంది పిల్లలు ఉన్న స్త్రీలకు సమాజంలో గౌరవం ఉండేది. గొడ్రాలు అంటే చిన్న చూపు. మాతృత్వంలోనే ఉంది ఆడజన్మ సార్థకం లాంటి పాటలు, మాటలు పిల్లలు లేని స్త్రీని మరింత కృంగిదీస్తున్నాయి. ప్రతి. స్త్రీ సంతానం కావాలనే కోరుకుంటుంది. కాని పిల్లల పుట్టనప్పుడు స్త్రీనే నిందిస్తారు తప్ప మగవాళ్ళను ఏమి అనటం లేదు.

ఏ గూటి చిలక కథలో పులిలా బతికిన మణిరత్నం పిల్లలు లేరనే నిరాశతో బతుకీడుస్తున్నది. చెల్లెలు గర్భవతి అని తెలియగానే తన ఇంటిలో పెట్టుకొని కాలు కిందపెట్టకుండా చాలా జాగ్రత్తగా చూసుకుంది. పిల్లలు లేరని అక్క పడుతున్న బాధను చూడలేని చెల్లెలు తనకు పుట్టిన కూతుర్ని దత్తతకిచ్చింది పాప రాకతో మళ్ళీ పాత మణిరత్నం తయారైంది. కాని మరిది బ్లాక్ మెయిల్ చేసి తాగుడుకు డబ్బులు వసూలు చేయడం మొదలుపెట్టాడు. సులభంగా డబ్బు సంపాదించే మార్గం దొరికింది. అతని ప్రవర్తనకు విసిగిపోయిన మణిరత్నం చివరకు మీ పిల్లలను తీసుకుపొమ్మని చెప్పింది. ఆమె ఉద్దేశం పాప వారి వెంట వెళ్ళదనుకున్నది. కాని పాపను ఎవరి దగ్గర ఉంటావు? అని అడగగా నాన్నతో అని చెప్పి వాళ్ళ నాన్న వెంట వెళ్ళిపోయింది. మణిరత్నం పెంచుకున్న ఆశలు ఆవిరైపోయాయి. మద్యపానం వల్ల ఎన్నో కుటుంబాలు నాశనం అవుతున్నాయి. తాగి విచక్షణ కోల్పోతున్నారు. ఈ కథలో అక్కాచెల్లెళ్ళ బంధం బలంగా ఉన్నా, మరిది వలన మణిరత్నాకి మనశ్శాంతి లేకుండా పోయింది. తన కూతురు సంతోషంగా తమ కళ్ళముందే ఉందని సంతోషించని తండ్రి కూర్చున్న కొమ్మని నరుక్కున్న వాడయ్యాడు. ఎంత అపురూపంగా పెంచుకున్నా, కన్న తల్లిదండ్రులు పైనే పిల్లలు మొగ్గు చూపుతారనేది అక్షర సత్యం. పెంచిన బంధం దాన్ని ఆపలేకపోయింది.

మగవాడి కన్నా పిల్లల పోషణ కోసం స్త్రీ ఎంతటి సాహసానికైనా స్థిరపడుతుంది. పిరికి దానిలాగా సమస్యల నుండి పారిపోదు. భర్త ఉన్నప్పుడు ఎన్నడూ బయటకి రాని స్త్రీలైనా, భర్త లేనప్పుడు పిల్లల కోసం ఎలాంటి పని చేయడానికి అయినా వెనుకాడరు. అలాంటి కథనే సువాసినీ పూజ. పుష్కరాల ఘాట్లో పూజల కోసం డబ్బులు వసూలు చేయడం మామూలే. నోరు ఉన్నోడిదే రాజ్యం. వారే ఆ పూజలను చేస్తూ ఇతరులకు అవకాశం లేకుండా చేస్తుంటారు. అలాంటి వ్యక్తి నారాయణ. అతడు చేసిన ఒకే మంచి పని రాజేశ్వరిని సువాసినీ పూజలో కూర్చోబెట్టడం. నిజానికి రాజేశ్వరి భర్త జగన్నాథం ఉన్నప్పుడు ఎప్పుడూ బయటకు రాలేదు.

కాని గోదావరిలో భర్త గల్లంతైన తర్వాత తప్పని సరి పరిస్థితులలో బయటకు వచ్చి పిల్లల పోషణ కోసం నారాయణను ప్రాధేయపడగా అతడు అనుమతించాడు. ఆ పూజ వల్ల ఆమెకు వచ్చే సంపాదన ఎక్కువ ఏమి కాదు. ఆనాటికి వారి కడుపు నింపుతుందంతే. ఒకరోజు రాజేశ్వరికి వచ్చిన జ్వరం పది రోజులు పడుకోబెట్టింది. తర్వాత పూజ కోసం వచ్చిన ఆమెకు నారాయణ కనపించలేదు. ఇన్నాళ్ళు గోతి కాడ నక్కలాగా ఎదురుచూస్తున్న జోగయ్య పూజలు చేస్తూ కనిపించాడు. నారయాణ కోసం వెతికింది అతడు చనిపోయిన సంగతి తెలిసి చాలా బాధపడింది. జోగయ్యను ప్రాధేయపడ్డా ఫలితం లేకుండా పోయింది. నిజానికి తాను ఇనాళ్ళు చేసింది సరైనది అవునో కాదు తెలియని సందిగ్ధంలో వుంది రాజేశ్వరి. జగన్నాథం నదిలో గల్లంతయ్యాడు అతడి గురించి ఆరా తీయమని ఎవరినైనా అడగాలంటే, ఒకవేళ చనిపోయాడని తెలిస్తే సువాసనీ పూజకు అర్హురాలు కాదు. పిల్లలకు ఈ మాత్రం అన్నం కూడా కరువవుతుంది అనే భయంతో మాట్లాడలేదు. భర్త వస్తాడనే ఆశతో పిల్లలను చూసుకోవాలనే తపనతో జోగయ్యను అడిగినా, పడుచు పిల్లల మోహంలో పడి మానత్వాన్ని మరచిపోయాడు. ఎవరూ చేయని సాహసం చేసినా ఆమెకు చివరకు మిగిలిందేది. సాటి మనిషి కష్టాలలో ఉంటే తమకు చేతనైనంత సహాయం, సానుభూతి చూపడం ఎవరూ లేదు. తమ స్వార్థం కోసం పక్కవాడిని పట్టించుకునే స్థితిలో కూడా ఉండటం లేదు.

తల్లి పిల్లల సంబంధాలలో పిల్లలను తల్లి ఎంతగా ప్రేమించినా కొంతమంది పిల్లల స్వార్థానికి తల్లిదండ్రులు బలవుతున్నారు. ఆధునిక తల్లి పిల్లల సంబంధాలను తెలిపే కథనే మల్లెపువ్వు. తల్లి సంపాదన ఎంత ఉన్నా తన స్థాయిని మరచి పిల్లలు బాగుండాలని కష్టపడుతుంది. తన ఆరోగ్యాన్ని కూడా లెక్క చేయదు. తీరా పిల్లలకు రెక్కలు వచ్చాక వారు ఎగిరిపోతే ఒంటరిగా రోగాలతో బాధపడే తల్లిదండ్రులను మనం చూస్తూనే ఉన్నాము. రోజు రోజుకు అనాథాశ్రమాలు, వృద్ధాశ్రమాలు పెరగడానికి కారణం తల్లి పిల్లల మధ్య మానవ సంబంధాలు తగ్గిపోవడమే. ఈ కథలో మణిరత్నం ఇద్దరి పిల్లలను పెంచి ప్రయోజకులుగా చేసింది. అమ్మాయి డాక్టర్‌ని ఇష్టపడితే కాదనకుండా తన స్థాయిని మరచి అప్పులు చేసి పెళ్లి చేయడానికి సిద్ధపడింది. కొంత డబ్బు తక్కువ అయితే కొడుకు కోసం ప్రేమగా కొన్న బుల్లెట్ బండిని అమ్మి చెల్లి పెళ్ళి చేయమని కోరింది. అది అబ్బాయికి ఇష్టం లేకపోయినా అమ్మేసి డబ్బు ఇచ్చాడు. అదే వారిద్దరి మధ్య దూరాన్ని పెంచింది. బండి అమ్మినందుకు బాధపడుతున్నాడేమో అని ఆ బాధ పోగొట్టడానికి పెళ్లి పనులు చేసుకోమని తనకు వ్యవహార దక్షత లేదని అన్నప్పుడు, కొడుకు నీకు వ్యవహార దక్షత ఎందుకు లేదు డాక్టర్ని అల్లుడు చేసుకోవటంలోనే నీ వ్యవహార దక్షత అర్థం అవుతుందని వ్యంగ్యంగా అన్నాడు. ఆ మాటలు ఆమెను చాలా బాధించాయి. కూతురు కోరిన వ్యక్తికిచ్చి పెళ్లి చేస్తూ ఆమె అత్తమామలు అడిగిన కోరికలన్నీ తీరుస్తూ, కట్న కానుకలు ఇచ్చి పెళ్లి చేసినా, అమ్మాయి వెళ్ళేటప్పుడు మంచి సూట్ కేస్ ఇవ్వలేదని కొడుకు కోసమైతే ఏమైనా చేస్తావని అల్లుడు చౌకగా దొరికితే ఇలానే ఉంటుందని దెప్పి పొడిచింది. పెళ్లయిన తర్వాత ఏనాడు తల్లిని పలకరించలేదు. కొడుకు కూడా హైదరాబాద్‌లో ఉద్యోగం చేసుకొని తన కాళ్ళ మీద తాను నిలబడగలనని నీకు నాకు సంబంధం లేదని తేల్చేశాడు. పిల్లల పెంపకంలో ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేయటం వలన జీవిత చరమాంకంలో టీబి మాత్రమే ఆమెకు తోడుగా నిలిచింది. ఈ కాలంలో ఇలాంటి పిల్లలు ఇంకా ఎక్కువయ్యారు. తమ స్వార్థం తప్ప తల్లిదండ్రులను గురించి ఆలోచించడం లేదు. చిన్న వయసులోనే నచ్చిన కుర్రాడితో వెళ్లిపోవడం, తల్లిదండ్రులకు తలవంపులు తేవడం, సాధారణమైపోయింది. తద్వారా తర్వాతి అమ్మాయిల జీవితం దుర్భరమవుతున్నది. తర్వాత చెల్లెళ్ళను, తల్లిదండ్రులు చదివించడానికి కూడా ఇష్టపడడం లేదు. అంతేకాకుండా ఇంకొక సమస్య

కూడా తల్లిదండ్రులకు ఆడ పిల్లల నుండి ఎదురవుతున్నది. తనకు పుట్టిన పిల్లలను తల్లులే చూసుకోవాలని అమ్మాయిలు కోరుకుంటున్నారు. అత్తతో సఖ్యంగా ఉంటే ఈ ఆలోచన కూడా రాదు. ఒకరోజు బస్సులో ఇద్దరు ఆడవాళ్లు మాట్లాడుకుంటున్నారు. కొడుకును ప్రభుత్వ ఉద్యోగం తెచ్చుకొమ్మని ఎంత ప్రోత్సహించిన ప్రైవేటు ఉద్యోగంలో చేరి కష్టపడుతున్నాడని, కూతురేమో ప్రభుత్వ ఉద్యోగం తెచ్చుకొని తమను కష్టపెడుతోందని, పిల్లల బాధ్యత మా నెత్తినేసిందని, చేతగాని వయసులో ఇబ్బందులు పడుతున్నామని అనవసరంగా అమ్మాయిని చదివించామని అనుకుంటున్నారు. అమ్మాయిలు తప్పనిసరిగా ఆలోచించాల్సిన విషయమిది. మీ పిల్లల బాధ్యత మీదే అని గ్రహించాలి.

సీతమ్మ గుడి అన్న పేరే కథలోని విశేషాలను తెలుపుతున్నది. అమ్మ వార్ల గుళ్లు తప్ప దాదాపుగా గుళ్ళన్నీ అయ్యవారి పేరు మీదే ఉంటాయి. కాని ఈ సీతమ్మ గుడి గుళ్ళో సీతమ్మకు, పూజారి భార్య సీతమ్మకు ఇద్దరికి ప్రతీక. దేవాలయాలు ప్రభావాన్ని కోల్పోయిన రోజులవి. గుడి పూజారి కొద్ది బియ్యంతో దేవుడికి, తన కడుపుకి పూజ అయిపోయిందనిపించేవాడు. పళ్లెంలో పడిన చిల్లర పేకాటకే సరిపోయేది. అలాంటి కృష్ణమాచారి జీవితంలోకి భార్య సీతమ్మ వచ్చింది. గుడిని శుభ్రం చేయడమే కాకుండా పూజ చేసే బాధ్యత కూడా స్వీకరించింది. పక్కింటి నాన్సారి తో పరిచయం ఒక భరోసానిచ్చింది. నాన్సారి సలహాతో పురాణ పఠనం కూడా చేసింది. హారతి పళ్లెంలో పడిన చిల్లర డబ్బులు కృష్ణమాచారి పేకాటకే సరిపోయేవి. అంతో ఇంతో తోడుగా ఉన్న నాన్సారి జీవితంలో కూడా చీకటి రోజులు మొదలయ్యాయి. కృష్ణమాచారికి వయసు పెరిగినా బుద్ధి మారలేదు. అందాన్నెలా ఉపయోగించుకోవాలో తెలియని పిచ్చి ముండవు నీవు ఊ అంటే మళ్లు మాన్యాలు రాసివ్వడానికి పెదరెడ్డి ఉన్నాడని చెప్పాను పురాణాలు పట్టుకొని బంగారు లాంటి అవకాశం, వయసు పోయింది అన్న మాటలు సీతమ్మ మీద చాలా ప్రభావాన్ని చూపాయి. ఆమెకు దేవుడి ఉనికి మీదనే అనుమానం వచ్చింది. కృష్ణమాచారి పేకాటకెళ్తాడు అన్నప్పుడే అతని వ్యక్తిత్వం అర్థమవుతుంది. ఇంత దిగుజారుడు మాటలు మాట్లాడినా సీతమ్మ పక్కింటి కెళ్ళి గంజి తీసుకురావడం చూస్తే కృష్ణమాచారి అలాంటి మాటలు మాట్లాడడం కొత్త కాదనిపిస్తుంది గుడిలో పూజారంటే ఒక గౌరవ భావం అందరికీ ఉంటుంది. ఈ మధ్య జరిగిన సంఘటన ఒక పూజారి అమ్మాయిని కిరాతకంగా చంపి మ్యాన్‌హోల్‌లో పడేయడం అందరికి తెలిసిన వార్తనే. రాను రాను భగవంతుడిపై పూజారికి గౌరవం, భక్తి ఉండటం లేదు.

పేదరికం, పిల్లాడి మీద మమకారం, బంగారం మీద ఆశ తండ్రి కొడుకుల సంబంధాల మధ్య చిచ్చు పెట్టింది. ఎప్పటినుండో దాచుకుంటున్న నాగారాన్ని కొడుకు దొంగతనం చేశాడని తండ్రి కొడుకు పై పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. భయపెట్టి నిజం చెప్పిస్తారని తన సొమ్ము తనకు దక్కుతుందని ఆశపడ్డాడు. కాని అనుకున్నది ఒక్కటి జరిగినది ఒక్కటి. పోలీసులు పిల్లాడిచేత నిజం చెప్పించుకొని, వారి స్వార్థం కోసం దొంగలా మార్చేశారు. కుటుంబానికి దూరమయ్యాడు. కొడుకు దుర్నీతిని తెలుసుకున్న తండ్రి కొడుకు పై ఆశ నగపై ఆశ చంపుకున్నాడు. పరాయి వాడి వలన తండ్రి కొడుకుల మధ్య బంధం దూరమైంది. చివరికి కన్న బిడ్డని అదే పోలీసు ఎన్‌కౌంటర్ పేరుతో కాల్చి చంపాడు. ఇంట్లో సమస్యలు ఉంటే ఇంట్లోనే పరిష్కరించుకోవాలి. కాని వేరొకరికి అవకాశం ఇవ్వటం వల్ల పేరు బంధాన్ని దూరం చేసుకోవాల్సి వచ్చింది. చిన్నతనం నుండి పిల్లలు ఎలా ప్రవర్తిస్తున్నారో తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలి. కాని రెక్కాడితే కాని డొక్కాడని జీవితలు వారివి. పిల్లల యోగక్షేమాలు పట్టించుకునే స్థితిలో ఉండరు. కాని పిల్లల భవిష్యత్తు గురించి కొద్ది సమయం

అన్న వారికి కేటాయిస్తే ఇలాంటివి జరగవు.

పెద్ద మావయ్య కథలో అన్నా చెల్లల బంధాన్ని కాపాడడానికి కోడలు కవిత ప్రయత్నం చేసింది. ఆస్తులన్నీ ఉన్నా అవి కొడుకు చేతిలోకి వెళ్ళి యోగి లాగా బతుకుతున్న పెద్ద మావయ్యకున్న బాధ్యత నెరవేర్చడానికి తమ ఆస్తిని ఇచ్చేసింది. బంధాల కంటే ఆస్తులు ఏవి ముఖ్యం కాదని చెప్పే కథ ఇలాంటి వారు అరుదుగానే ఉంటారు. బంధాల కన్నా డబ్బుకి ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చే వాళ్ళే ఎక్కువ.

సుభద్ర గురువుకు గురువు అయిన శ్యామశాస్త్రి గారికున్న చివరి కోరికను తీర్చడానికి తాను అప్పు తీసుకొని అతని కోరికను నెరవేర్చే నాటికి అతడు మరణించాడు. అయినా అతని కోరిక నెరవేరిందనే సంతోషము మిగిలింది. శ్యామశాస్త్రి కోరిక ఏమిటి అంటే పూర్వ విద్యార్థులందరూ తనకు సన్మానం చేయాలని డబ్బులు జమ చేసి బ్యాంకులో వేసి దాని మీద వచ్చే వడ్డీని మంచి మార్కులు తెచ్చుకున్న విద్యార్థికి ఇవ్వాలని కోరిక. అతని కోరికను తీర్చడానికి కొడుకులెవ్వరు ముందుకు రాలేదు. అందరూ దూరమై ఒంటరివాడయ్యాడు. సుభద్ర తన గురువుపై ఉన్న గౌరవంతో వారి గురువైన శ్యామశాస్త్రి కోరిక నెరవేర్చింది. ఈనాటి శిష్యులు గురువు కనిపిస్తే నమస్కరించడం పోయి తప్పుకు తిరిగేవాళ్ళను చూస్తూనే ఉంటాము. కొంతమంది విద్యార్థులు మాత్రమే గురువులను జీవితాంతం గుర్తుంచుకుంటారు అలాంటి వారికి ఉదాహరణ సుభద్ర.

జీవరాగం కథ తల్లి కొడుకుల సంబంధానికి చెందిన కథ. ఒంటరిగా కొడుకును కష్టపడి చదివించి గొప్పవాడిని చేస్తే ధనవంతుల అమ్మాయిని పెళ్ళి చేసుకొని తల్లిని దూరంగా ఊరిలో ఒంటరిగా వదిలేసిన మహానుభావుడు. తన కూతురు ఎవరినో ప్రేమించి పెళ్లి చేసుకోబోతుందంటే హార్ట్ఎటాక్ వచ్చినప్పుడు, స్మశాన వైరాగ్యంతో తాను తప్పు చేశానని తల్లిని ఒంటరిగా వదిలి వేసానని గుర్తు తెచ్చుకొని స్నేహితురాలికి లేఖ రాశాడు. పాపం స్నేహితురాలు ఓదార్చుదామని అతడి ఇంటికి వెళ్లేసరికి కూతురు పెళ్లి పనులలో హడావిడిగా తిరుగుతూ కనిపించాడు. తన దాక వస్తే తెలియదని తన కూతురు తనను కాదని వెళుతున్నప్పుడు పుట్టుకొచ్చిన తండ్రి ప్రేమ తల్లిపై చూపలేదు. తల్లి తన జీవితంలో విలువైన వయసును సమయాన్ని పిల్లల కోసం ఖర్చు చేస్తుంది. తీరా ఫలాలు అనుభవించే సమయానికి అనగా పిల్లలు అదీ మగ పిల్లలు సంపాదనపరులు కాగా వారికి పెళ్ళిళ్లు చేస్తే కోడళ్ళు వచ్చి తల్లికి ఏమి అందకుండా అడ్డుపడటం వలననే గొడవలు, అత్తలో తల్లిని చూసిన నాడు గొడవలకు అవకాశం ఉండదు.

ప్రేమించి పెండ్లి చేసుకొని, చేసుకున్న కూతురిపై ప్రేమను చంపుకోలక పోయిన తండ్రి తనకు పూర్వీకుల నుండి వస్తున్న ఇంటిని ఆమెకే వ్రాసి చనిపోయాడు. అన్న ఆస్తి కోసం చాలా కాలం తరువాత చెల్లెల్ని ఇంటికి ఆహ్వానించాడు. ఆ ఇంటిని తన పేరు మీద రాయమని కోరగా మిథిల నిరాకరించింది. తండ్రి జ్ఞాపకాలను పదిలంగా దాచుకుంటానని తెగేసి చెప్పింది. కె. వరలక్ష్మి గారు స్త్రీ పాత్రలకు పెట్టిన పేర్లన్నీ వాళ్ళ వ్యక్తిత్వాన్ని తెలియజేసేటట్లుగా హుందాగా ఉన్నాయి దాదాపుగా అన్ని కథలలోనూ స్త్రీ పాత్రలు విశిష్ట వ్యక్తిత్వాన్ని, మంచితనాన్ని కలిగి ఉండి ఇతరులకు సహాయం చేస్తూ ప్రత్యేకంగా ఉన్నాయి. కుటుంబ సంబంధ భాంధవ్యాలు, మానవ సంబంధాలు నిలబడాలంటే స్త్రీ, పురుషులిద్దరిదీ సమాన బాధ్యతనే. పిల్లలకు చిన్నప్పటి నుండి విలువలతో కూడిన జీవితాన్ని అందిస్తే ఆరోగ్యకమైన సమాజం తయారువుతుంది.

**ఆధార గ్రంథాలు:**

1. కె.వరలక్ష్మి, 1996, జీవరాగం కథలు, శ్రీ రవీంద్ర ప్రచురణలు, జగ్గంపేట – 533435

2. దేవరకొండ బాలగంధర తిలక్, ఆర్త గీతం, పేజీ సంఖ్య–43 అమృతం కురిసన రాత్రి, తిలక్ కవితా సంపుటి విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్.

3. కాళోజి, కాలం మారింది (1966), పేజి సంఖ్య 136, నా గొడవ, కాళోజీ కవితల సంపూర్ణ సంకలనం, కాళోజీ ఫౌండేషన్, వరంగల్లు/ హైదరాబాద్.

4. దినపత్రికలు

❖❖❖

SP Publications
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1,
2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

# పాత్రికేయ ప్రస్థానంలో మహిళలు

**డాక్టర్ టి. జాన్‌కిరణ్‌బాబు, అకడెమిక్ ఆఫీసర్, కళాశాల విద్యాశాఖ కమీషనరువారి కార్యాలయం, మంగళగిరి**

**నేపథ్యం:**

డెబ్బైయెదేళ్ళ స్వాతంత్ర్యభారతంలో మాహిళలు తక్కిన ఇతర రంగాల్లో రాణించినట్లే పత్రికారంగంలో కూడా తమ ప్రతిభాపాటవాల్ని నిరూపించుకున్నారు. కందుకూరి వీరేశలింగం, రాయసం వెంకటశివుడు, ఎస్. సీతారామయ్య వంటి సంస్కర్తల స్ఫూర్తిని అందిపుచ్చుకున్న నాటి మహిళలు కలంచేతపట్టి రచయిత్రులుగా, కవయిత్రులుగా, సంపాదకులుగా, వ్యాసకులుగా బాహుముఖీనమైన ప్రజ్ఞతో సమకాలీన స్త్రీ సమాజాన్ని చైతన్యంచేయడంలో విశేషమైన కృషిచేశారు. స్త్రీల పత్రికలను స్త్రీలే నడపాలనే స్ఫూర్తిదాయకమైన ఆలోచనతో సాహసోపేతమైన ముందడుగువేసిన హిందూసుందరి పత్రిక వ్యవస్థాపకులైన ఎస్.సీతారామయ్య గారు 1904లో మొసలికంటి రమాబాయమ్మ, వెంపటి శాంతాబాయమ్మలను ఆ పత్రికకు అధిపతురాండ్రుగా నియమించడంద్వారా పత్రికారంగాన మహిళల ప్రస్థానంలో ఒక విశిష్టమైన అధ్యాయం ప్రారంభమైంది. ఆ ఉరవడిలో 1910లో కాకినాడ నుండి పులుగుర్తి లక్ష్మీ నరసమాంబ సంపాదకత్వంలో 'సావిత్రి',1914లో వింజమూరి వెంకటరత్నమ్మ సంపాదకత్వంలో 'అనసూయ', 1919లో గాడిచర్ల రమాబాయి సంపాదకత్వంలో 'సౌందర్యవల్లి', 1921లో బరంపురం నుండి కళ్ళేపల్లి వెంకట రమణమ్మ సంపాదకత్వంలో 'ఆంధ్రలక్ష్మి', 1941 లో గుమ్మిడిదల దుర్గాబాయమ్మ (దుర్గాబాయ్ దేశ్‌ముఖ్) సంపాదకత్వంలో 'ఆంధ్రమహిళ', 1943లో రాచమళ్ళ సత్యవతీదేవి సంపాదకత్వంలో 'తెలుగుతల్లి' వంటి పత్రికలు మహిళల విద్యాభివృద్ధి, ఆరోగ్యం, సంక్షేమం, ఆర్థిక స్వాతంత్ర్యం వంటి మౌళిక విషయాలను కేంద్రబిందువుగా చేసుకుని నాటి స్రీ సమాజాన్ని చైతన్యవంతం చేసే దిశగా గుణాత్మకమైన కృషి చేశాయి. ప్రారంభదశలో స్త్రీలను, బాలికలను లక్ష్యంగా చేసుకుని గృహనిర్వహణ, ప్రకృతి శాస్త్రాలు, పురాణస్త్రీల చరిత్రలు, వివిధరంగాల్లో వన్నెకెక్కిన ప్రపంచ ప్రసిద్ధ మహిళల చరిత్రలు, బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలు, స్రీవిద్య, మహిళాసంఘాల ఆవశ్యకత వంటి అంశాల మీద స్త్రీలు రాసిన కథలు, వ్యాసాలు, ఉపన్యాసాలతో మొదలైన ఈ ప్రస్థానం క్రమేపీ ఆనాటి స్త్రీ సంస్కరణోద్యమంలో గల లోపాల్ని ఎత్తిచూపిస్తూ, మహిళల ఆర్థిక స్వాతంత్ర్యం, రాజకీయ ప్రాతినిథ్యం గురించి చర్చించడం మొదలైంది. అభ్యుదయభావాలకు బీజావాహనగా స్త్రీ విద్యావసరాలను గుర్తించి, మహిళలకు ప్రత్యేక విశ్వవిద్యాలయం ఉండాలనే ప్రతిపాదన కూడా ముందుకొచ్చింది. ఉమ్మడి మద్రాసు ప్రభుత్వంలో ప్రకాశం మంత్రివర్గం ఏర్పడినప్పుడు మహిళాభ్యుదయానికి ప్రత్యేక విధానాన్ని రూపొందించాలని నినదించారు.

**ప్రస్థానం:**

స్వాతంత్ర్యానంతరం మరింత మేథోస్ఫూర్తిని అందిపుచ్చుకున్న మహిళలు తరం వెంబడి తరం అంతర్జాతీయంగా మారుతున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంకేతిక విప్లవాలకనుగుణంగా వనితాలోకాన్ని నవీకరించుటలో వనిత, నూతన, వసుధ, లోహిత, మాతృక, ఆహ్వానం, చూపు, తర్జని, భూమిక, మహిళామార్గం, చైతన్యమానవి, నవోదయం, స్రీ స్వేచ్ఛ, మానుషి, వికాసం, సుభాషిణి, ప్రజాసాహితి, నెచ్చెలి, విహంగ వంటి పత్రికల ద్వారా యావత్ సమాజంపై అత్యంత ప్రభావవంతమైన ముద్రవేశారు. ఈ బృహత్ యజ్ఞంలో అబ్బూరి ఛాయాదేవి, మల్లాది సుబ్బమ్మ, ముప్పాళ్ళ రంగనాయకమ్మ, ఎం. రత్నమాల, కొండవీటి సత్యవతి,

జయప్రభ, కె.రమ, ఎస్.ఎస్. లక్ష్మి, కాత్యాయని, ఎ. వనజ, ఎం. విష్ణుప్రియ, పి. పవన, ఎస్. పుణ్యవతి, చుందూరి మృణాళిని, పుట్ల హేమలత, కె.గీత, మానస ఎండ్లూరి, అరసి శ్రీ వంటి మహిళా పత్రికా వ్యవస్థాపకులు, సంపాదకులు విలువైన సమాచారాన్నందిస్తూ, కుట్లు, అల్లికలు, గృహాలంకరణ, సౌందర్యపోషణ, వంటలూ వంటి మూసపోతకు భిన్నంగా మహిళల సమస్యలపై దృష్టిపెట్టి ఏటికి ఎదురీదుతూ
తెలుగు పత్రికల చరిత్రలో చెరగని స్థానం సంపాదించుకున్నారు. స్త్రీవాదోద్యమ భావజాలంగల రచయితలందరికీ ఈ పత్రికలు మంచి వేదికయ్యాయి.

అయితే వీటిలో ఎక్కువభాగం మాసపత్రికలుగా, వారపత్రికలుగా మాత్రమే మనగలిగాయి. కొత్తగా రాయడం మొదలుపెట్టిన రచయితలను ప్రోత్సహించడం, ఇష్టాగోష్టులు నిర్వహించడం, హాస్య-వ్యంగ్యరచనలకు పెద్దపీటవేయడం, సమకాలీనాంశాలపై వ్యాసాలు, సాహిత్యం, సంగీతం, నృత్యం, సైన్స్ గురించిన కాలమ్స్, ఆయారంగాలలో ప్రముఖులతో పరిచయాలు, సామాజికాంశాలమీద లోతైన విశ్లేషణలు, మహిళాచట్టాలు, వాటి అమలులో లోపాలు, వికలాంగులు, అణగారిన వర్గాలవారి హక్కులకోసం ప్రత్యేకవాణి, స్త్రీవాదదృక్పథం నుండి సాంఘిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులను విశ్లేషించడం, ఏమాత్రం గుర్తింపుకు నోచుకోని మహిళల చరిత్ర, కళలు, సాహిత్యాలను వివిధభాషలనుండి సేకరించి పాఠకులకు అందించడం, చట్టబద్ధంగా స్త్రీలకు సమక్రమించవలసిన హక్కులు, మహిళలు సంబంధించిన కేసులు, తీర్పులు, న్యాయపరమైన సలహాలు, ఉద్యోగ అవకాశాలు, పరిశ్రమల స్థాపన, వ్యాపారవేత్తలుగా ఎదగడానికి తగు సూచనలు, సలహాలు, ప్రభుత్వం మహిళలకు కల్పించే పథకాలు, రాజకీయావకాశాలను అందిపుచ్చుకోవడం వంటి వినూత్నమైన ఫీచర్లతో వైవిధ్యభరితమైన రీతుల్లో పాఠకుల హృదయాలకు ఎంతోచేరువయ్యాయి. లాభాపేక్షలేకుండా, నిస్వార్థంగా, స్వచ్ఛందంగా, స్త్రీసమాజాభివృద్ధే ధ్యేయంగా ఈ పత్రికలు పనిచేశాయనడం నిర్వివాదాంశం. లక్ష్యసాధలో అమితమైన దీక్షతో శతవిధాలా పాటుపడినప్పటికీ ఈ పత్రికల మనుగడ మాత్రం అనుకున్నంత సులువుగా సాగలేదు. విశేషమైన ప్రజాదరణ పొంది, ఉన్నతమైన ప్రమాణాలతో పాఠకుల్ని మెప్పించినప్పటికీ ఆర్థికంగా తీవ్రమైన గడ్డుపరిస్థితుల్ని ఎదుర్కొన్న పత్రికలు కొంతకాలం నడిచి ఆపై మూతపడ్డ పడ్డాయి. అన్ని ఒడుదుడుకుల్నీ ఎదుర్కొని పదికాలాలపాటూ నిలిచిన పత్రికలను వేళ్ళమీద లెక్కపెట్టవచ్చు. వాటిలో మచ్చుకు కొన్ని మహిళా పత్రికల ప్రస్థానాన్ని అవలోకిస్తే. . .

**ప్రజాసాహితి:**

ప్రముఖ మార్క్సిస్టు స్త్రీవాద రచయిత్రి ముప్పాళ్ళ రంగనాయకమ్మగారు ప్రారంభించిన పత్రిక ఇది. ప్రపంచనలుమూలలా ఆయాదేశాల్లో వస్తున్న ప్రగతిశీల, అభ్యుదయ, విప్లవ సాహిత్యాన్ని తెలుగు పాఠకులకు అందించిన పత్రికగా ప్రజాసాహితి ఖ్యాతిగడించింది. సాహిత్యప్రయోజనాన్ని అన్నికోణాల్లోనూ నెరవేర్చడానికి ప్రయత్నించిన తెలుగు పత్రికగా పాఠకుల ప్రజాదరణ పొందింది. ప్రతి మూడునెలలకొకసారి ఒక ప్రత్యేకసంచికను తీసుకురావడం ఈ పత్రిక విశిష్టత. సాధారణంగా ఉద్యమస్ఫూర్తితో కొనసాగే పత్రికలు నిరాటంకంగా రావడానికి చాలా ఇబ్బందులు ఉంటాయి. వాటినన్నింటినీ అధిగమిస్తూ 32 సంవత్సరాలుగా క్రమం తప్పకుండా ప్రతిసంచికా ఆ నెల మొదటివారంలోనే పాఠకునికి అందజేసిన ఘనత ప్రజాసాహితికి దక్కుతుంది. కథ, కవిత, వ్యాసం, సీరియల్, బాల సాహిత్యం పుస్తకసమీక్షలు, రాజకీయచర్చలు వంటి బహుముఖీనమైన సాహిత్య విశేషాలతో అత్యంత సమర్థవంతంగా నడిపి కొన్నేళ్ళ తర్వాత జనసాహితి సాహిత్య సంస్థకు అప్పగించారు.

**భూమిక:**

పందొమ్మిదివందల ఎనభయ్యో దశకంలో ఉధృతంగా సాగిన స్త్రీవాద ఉద్యమాలు, ప్రచారంలోకి వచ్చిన స్త్రీవాద ఆలోచనలు, స్త్రీల సాహిత్యంలో వచ్చిన పరిణామాలు, తీవ్రస్థాయిలో జరిగిన స్త్రీవాద సిద్ధాంత చర్చలు వాదోపవాదాలు భూమిక ఆవిర్భావానికి కారణమయ్యాయి. తెలుగునాట మాత్రమేకాక యావత్ దక్షిణభారతంలోనే వస్తున్న ఏకైక స్త్రీవాద పత్రికగా భూమిక ప్రాచుర్యం పొందింది. పితృస్వామిక విలువల మూసపద్ధతులకు ఏమాత్రం భంగంవాటిల్లకుండా, అణిచివేత మూలమైన విలువల పునాదులపై ప్రచార వ్యవవస్థలో స్త్రీల సమస్యలకు పెద్దఎత్తున ప్రాధాన్యతనిస్తూ పత్రికలలో స్త్రీల శీర్షికలు నడిపే విధానానికి భిన్నంగా స్త్రీల వాస్తవ సమస్యల చిత్రణకోసం, స్త్రీల దృష్టికోణం నుంచి స్త్రీ సమస్యను అంచనా వెయ్యడానికి ఒక సమగ్ర పత్రిక ఆవశ్యకతను గుర్తించిన కొండవీటి సత్యవతి భూమిక పత్రికకు రూపకల్పన చేశారు. స్త్రీలు సృజనాత్మకమైన తమ ప్రతిభాపాటవాలను ఇతరులతో పంచుకునే చోటు కల్పిస్తూ, అంచుకు నెట్టివేయబడిన స్త్రీల చరిత్రను, రచనలను, కళలను వివిధ భాషలనుంచి సేకరించి ప్రచురిస్తూ, స్త్రీలు,దళితులూ, మైనారిటీలకు సంబంధించి ఏ వివక్షతా ధోరణులకూ తావీయని పిల్లల సాహిత్యాన్ని అన్ని భాషలనుంచీ సేకరించి ప్రచురిస్తూ, కులం, మతం, వర్గం వంటి సరిహద్దులు లేకుండా స్త్రీలు తమ జీవితాల్లోని సంఘర్షణలనూ, అనుభవాలనూ పంచుకోవడానికి అవకాశం కల్పిస్తూ, వివిధ రంగాలలో నిపుణులైన స్త్రీ కళాకారుల జీవనపరిస్థితుల గురించి వారి మాటల్లోనే పరిచయం చేస్తూ భూమిక ముప్ఫైయేళ్ళుగా రాజీలేని దీక్షతో ముందుకు కొనసాగిపోతున్నది. వ్యవసాయ సంక్షోభం, ప్రపంచీకరణ పరిణామాలు, దళిత స్త్రీ సమస్య, చేనేత సంక్షోభం, పిల్లల ప్రత్యేకం, స్త్రీల రాజకీయభాగస్వామ్యం, తెలంగాణ, రచయిత్రులు, స్త్రీలు– మానసికారోగ్యం వంటి ఎన్నో అంశాలమీద ప్రచురితమైన ప్రతేకసంచికలు పాఠకుల మన్ననలందుకున్నాయి. స్త్రీవాద సానుకూల దృక్పథంగల సభ్యుల సమిష్టి కృషితో ప్రారంభమైన భూమిక పత్రికలో పనిచేసేవారంతా స్త్రీలేకావడం విశేషం. అంతేకాదు ఈ పనంతా స్వచ్ఛందమే. ఎలాంటి జీతభత్యాలు ఉండవు. కాలక్రమంలో సభ్యులంతా వివిధ కారణాల వల్ల వేరేపనుల్లోకి మళ్ళిపోయినప్పటికీ పత్రికను సీరియస్‌గా నడపాలన్న తపనతో పత్రికా స్థాపకులు కొండవీటి సత్యవతి తన ప్రభుత్వోద్యోగాన్ని వదులుకుని పూర్తికాలం పత్రిక పనిలో నిమగ్నమై ఉన్నారు.

**విహంగ:** వ్యక్తి స్వేచ్ఛను, అక్షరస్వేచ్ఛను గౌరవిస్తూ, విశాలభావాలపట్ల ఆదరణచూపుతూ, వైజ్ఞానిక మనోవికాసానికి స్వాగతంపలుకుతూ, కళాత్మకమైన, భావనాత్మకమైన సంవేదనల్ని, సంఘర్షణల్నీ అక్షరరూపంలో ప్రకటించే సృజనకారులను ఆహ్వానిస్తూ తొలి తెలుగు మహిళా వెబ్ పత్రికగా గుర్తింపు పొందిన పత్రిక విహంగ. పుట్ల హేమలత వ్యవస్థాపనలో కాత్యాయని విద్మహే, కుప్పిలి పద్మ, మెర్సీ మార్గరెట్, చల్లపల్లి స్వరూపరాణి, జాజుల గౌరిల సంపాదకత్వంలో తొలి అంతర్జాల పత్రికగా వెలువడిన విహంగ ప్రస్తుతం మానస ఎండ్లూరి, అరసిశ్రీ నేతృత్వంలో వైజ్ఞానిక సాంకేతికపథాన దూసుకుపోతున్నది. మహిళలకోసం అంతర్జాలంలో ఒక్క పత్రికకూడా అందుబాటులోలేని కొరతను తీర్చే ఉద్దేశ్యంతో మహిళా పాత్రికేయలోకం ఈ పత్రిక ద్వారా అంతర్జాలంలోకి అడుగుపెట్టింది. కొత్తదనంతో, విశాలభావాలతో, మహిళల మానసిక వికాసానికి దోహదపడుతూ, మహిళల సమస్యలపై గొంతెత్తే కథ, కవిత, గేయం, వ్యాసం, పాట, సమీక్ష, కార్టూన్, జోక్, వింతలు–విశేషాలు, పజిల్స్, జనరల్ నాలెడ్జ్ వంటి విస్తృతాంశాలకు విహంగ వేదికైంది. విహంగలో రాయడానికి ఉత్సాహపడే పురుషులకోసం ప్రత్యేకంగా ఒక పేజీని కేటాయించి స్త్రీల అభ్యున్నతిని , ఔన్నత్యాన్ని ఆకాంక్షించే రచనలకు అవకాశం కల్పించబడుతున్నది.

**నెచ్చెలి:**

అమెరికా సంయుక్త రాష్ట్రాలనుండి వెలువడుతున్న తొలితెలుగు అంతర్జాల వనితా మాసపత్రిక నెచ్చెలి. స్త్రీవాద కవయిత్రి డా. కె. గీత నెచ్చెలి అంతర్జాల వనితా పత్రికను ప్రారంభించారు. ఎటువంటి లాభాపేక్షలేని ఈ పత్రిక ప్రతినెలా పదవతేదీన క్రమం తప్పకుండా అంతర్జాలంలో వెలువడుతుంది. తెలుగు, ఇంగ్లీషు భాషల్లో ప్రచురింపబడే ఈ పత్రిక అంతర్జాతీయస్థాయిలో స్త్రీలకు సంబంధించిన సాహిత్యం, సంగీతం, ఇంటర్వ్యూలు, పరిశోధనలతో పాటు మరెన్నో విశేషాలను అందిస్తున్నది. స్త్రీలకు సంబంధించి స్త్రీ పురుషులు రాసిన ఏ రచనలనైనా ప్రచురించడం ఈ పత్రిక విశిష్టత. లబ్ధప్రతిష్టులతోపాటు మంచి వ్యక్తీకరణ వున్న కొత్త రచయితలను సైతం ప్రోత్సహిస్తున్నది. సాహిత్యంతోబాటు స్త్రీల ఔన్నత్యానికి సంబంధించిన ఏ అంశాన్ని గురించైనా వివరించే రచనలను నెచ్చెలి సదా ఆహ్వానిస్తుంది. ప్రపంచంలోని ఏ భాష నుంచైనా తెలుగు-ఇంగ్లీషు భాషల్లోకి అనువదించబడిన సాహిత్యాన్ని ప్రచురిస్తుంది. కథలు, కవితలు, వ్యాసాలు, పుస్తక సమీక్షలు, ఇతర ఆసక్తికరమైన రచనలతోపాటు ఆడియో-వీడియోలుగా కూడా రచనల్ని అందించడం నెచ్చెలి ప్రత్యేకత.

**నవోదయం:**

వెలుగు ప్రోగ్రామ్ క్రింద చిత్తూరుజిల్లా నుండి వెలువడుతున్న ఒక అపూర్వమైన స్త్రీల పత్రిక నవోదయం. “గ్రామీణ పేద మహిళలే రాసుకుంటున్న పత్రిక” అని కవర్ పేజీ మీద రాసి ఉండే ఈ పత్రికలో ఎడిటర్లు, రిపోర్టర్లు మహిళలే. వారివారి గామాల్లోని సమస్యల గురించి, తాము సాధించిన విజయాలగురించి, సారా సమస్యగురించి, తమ ప్రాంతాలలోని ఉద్యోగుల అవినీతి, గ్రామాల్లోని ఆరోగ్యసమస్యలకు సంబంధించిన విశేషాలు నవోదయంలో ప్రచురితమౌతాయి. గ్రామీణ స్త్రీల ఆర్ధ్వర్యంలో మహిళలకోసం మహిళలచేత నడపబడుతున్న విలక్షణ పత్రికగా నవోదయం పత్రికకు ప్రత్యేక గుర్తింపు ఉన్నది. జాతీయస్థాయిలో జరిగే మహిళా జర్నలిస్ట్ కాన్ఫరెన్సులన్నిటికీ ఈ గ్రామీణమహిళలు హాజరౌతూ తమ అనుభవాలను పంచుకోవడం ఒక విశేషం.

**మహిళా పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యలు:**

పాత్రికేయమే ఒక సవాలుకరమైన వృత్తి కాగా, అందునా కొన్ని ప్రత్యేకమైన ప్రామాణికాలతో పురుషాధిక్య సమాజంలో మహిళలు ఈ వృత్తిలోకి అడుగుపెట్టడం కత్తిమీద సాములాంటిదే. ప్రారంభదశ నుండే స్త్రీజనాభివృద్ధికోసం పత్రికలు నడిపిన మహిళల అనుభవాలు విస్మయాన్ని కలిగిస్తాయి. 1912లో మహిళల సంక్షేమంకోసం ప్రారంభించిన “ఆంధ్రలక్ష్మి” పత్రిక తొలి సంచికలో సంపాదకీయం రాస్తూ సంపాదకురాలు కళ్ళేపల్లి వెంకట రమణమ్మ “మొట్టమొదటి జనానా పత్రికయు, పిమ్మట హిందూసుందరియు, తుట్టతుదకు అనసూయయు వెలువడి దేశమునకెంతయో సేవ చేయుచుండి క్రమముగా నిలిచిపోయినవి. అట్టి లోపమును బాపుటకై స్త్రీలకుపయుక్తమగు నొక తెలుగు పత్రికను వెలువరించి శక్త్యానుసారము దేశసేవ చేయవలెనను కుతూహలము నన్ను బురికొల్పుటచే నీ పత్రికను ప్రచురింప సాహసించితిని. ఈ పత్రికకు స్త్రీలచేత చందాలు కట్టించడానికి గాను ‘శారదలేఖలు’ అనే శీర్షిక కింద ఉత్తరాలు రాయడం కనిపిస్తుంది. అలాంటి ఒక ఉత్తరం ‘మా పట్టణవాస స్త్రీలకు నాటకములయందున్న యభిలాష పత్రికలయందులేదు. పకోడీలయందున్న యభిరుచి పత్రికలయందులేదు. ఉన్నచో ఏడు దినములు చిరుతిండి కట్టిపెట్టినచో యేడాది పత్రిక చదువవచ్చునుకదా!’ అని ఒక పాఠకురాలు రాయడం నాటి పత్రికల పరిస్థితిని తెలుపుతున్నది. వందేళ్ల క్రితం నుండే తెలుగులో స్త్రీల ఆర్ధ్వర్యంలో స్త్రీలకోసం పత్రికలు రావడం ప్రారంభమైనప్పటికీ పదికాలాలపాటు నిలిచి మనుగడ

సాధించగలిగినవి పట్టుమని పదికూడా లేకపోవడం ఆశ్చర్యకరం. మొక్కవోనిదీక్షతో లక్ష్యసాధన దిశగా మొండిగా ముందుకు కొనసాగిన కొన్ని పత్రికలు సైతం ఆర్థికఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నాయి. ఏదైనా ఒక ఆశయానికి కట్టుబడి నిబద్ధతతో నడిపే పత్రికలు వ్యాపారధోరణికి వ్యతిరేకంగా ఉండడంతో తీవ్రస్థాయిలో వనరుల కొరతను ఎదుర్కొనవలసి వస్తున్నది. అసభ్యకరమైన, స్త్రీలను కించపరిచే వ్యాపార ప్రకటనలకు దూరంగా ఉండడం, ప్రభుత్వ ప్రకటనలు అందకపోవడం, లాభాపేక్ష లేకపోవడం, స్త్రీల అంశాలే కేంద్రబిందువుగా వుండడం వలన స్త్రీల పత్రికలు అస్థిత్వం కోసం పోరాడుతున్నాయి. మహిళాభ్యుదయమే ధ్యేయంగా నడిపే విశిష్టమైన పత్రికలు ప్రకటనలను తీసుకోకపోవడం, దానిని ఒక పాలసీ కింద అమలుచేయడంవల్ల ఆర్థికంగా కుంగిపోయి పత్రికలు ఆగిపోయే పరిస్థితి వచ్చింది. అభిమానవంతులైన మహిళా పాత్రికేయిలు తమ పత్రికల్ని వ్యాపారాత్మకం, లాభాత్మకం చేసుకోవడం ఇష్టంలేక మూసేసుకోవడానికైనా మొగ్గుచూపారేగానీ సమకాలీన ప్రధాన స్రవంతిలో పత్రికారంగం అనుసరిస్తున్న విధానాలకు తలొగ్గలేకపోయారు.

'ప్రపంచీకరణ విసిరిన పెనుసవాళ్ళమధ్య పెచ్చరిల్లిపోతున్న హింస, ఇంటా బయటా స్త్రీల జీవితాలను అతలాకుతలం చేస్తున్నవేళ వేనవేల పత్రికలు స్త్రీల గొంతులను వినిపించాల్సి ఉంది. దేశవ్యాప్తంగా ఎన్నో స్త్రీల పత్రికలు నడుస్తూ స్త్రీలకు అండగా ఉండాల్సిన అవసరం ఉంది. మెయిన్ స్ట్రీమ్‌కి ధీటుగా సమాంతర ప్రత్యామ్నాయ పత్రికలు నడవాలి. వీటిని నడపడం చాలా సమస్యలతో కూడుకున్నదే అయినప్పటికీ స్త్రీల పత్రికలు, సమాంతర పత్రికలు లేకపోతే అవి ఆగిపోతే పేదప్రజల, దళితుల, ఆదివాసీల, అణగారిన ప్రజల గొంతు కూడా వినబడదు. ముఖ్యంగా స్త్రీల గొంతు శాశ్వతంగా వినబడకుండా పోతుంది. ప్రధాన స్రవంతి పత్రికలకు ఈ అంశాలు 'లాభదాయకమైనవి' కావు. పేద ప్రజల, మహిళల ఆశలు, ఆకాంక్షలు, సమస్యలు మెయిన్‌స్ట్రీమ్ మీడియాకు పట్టవు. లాభాలే వారి మంత్రం. వాటి కోసం స్త్రీల శరీరాలను కూడా వాణిజ్య ప్రకటనల రూపంలో సొమ్ము చేసుకునే దిగజారుడు స్థితి కొనసాగుతున్నచోట వారు నడిపే స్త్రీ పేజీలు కూడా వ్యాపారాత్మకంగా ఉంటున్నా'యంటూ సమకాలీన పాత్రికేయప్రపంచంలో మహిళాపాత్రికేయులు ఎదురొంటున్న పెనుసవాళ్ళను వివరించారు భూమిక పత్రిక వ్యవస్థాపకులు కొండవీటి సత్యవతి.

**ఆధార గ్రంథాలు**

1. మహిళలు నడుపుతున్న పత్రికలు నాడు – నేడు– కొండవీటి సత్యవతి– భూమిక:డిసెంబరు 3, 2015
2. భూమిక గురించి – 2007 ఏప్రిల్
3. సుజనరంజని (అంతర్జాల సాహితీ సౌరభం ) 2014ఏప్రిల్
4. నెచ్చెలి అంతర్జాల వనితా మాస పత్రిక
5. విహంగ మహిళా సాహిత్య పత్రిక

❖❖❖

# ప్రాచీన చరిత్రలో స్త్రీ స్థానం

**నోసిన వెంకటేశ్వర్లు, పరిశోధక విద్యార్థి, తెలుగు మరియు ప్రాచ్యభాషా విభాగం,**
**ఆచార్యనాగార్జున విశ్వవిద్యాలయము, గుంటూరు**

ప్రాచీన కాలంలో స్త్రీ స్వేచ్ఛగా, గౌరవంగా జీవించింది. పురుషులతో ఏమాత్రం తీసిపోకుండా అన్ని విషయాలలో సమానంగా నిలిచింది. చరిత్రలో గమనిస్తే స్త్రీలు మాతృదేవతలుగా పూజించబడ్డారు. అందుకే తల్లిని దేవతలాగా చూసేవారు. 'మాతృదేవోభవ' అనే ఈ మాట ఆ విధంగానే ఏర్పడింది. అయితే మానవచరిత్ర, సంస్కృతి అభివృద్ధి చెందడము, సమాజములో మార్పు రావడము వలన క్రమేణా స్త్రీ స్థానం తగ్గిపోయింది.

ఒకానొక కాలంలో వేటాడి జీవించిన మానవుడు వ్యవసాయం చేయడం, కుటుంబాన్ని తనే చూసుకోవడం మొదలుపెట్టిన తరువాత పురుషుడు అధిక ప్రాధాన్యతను పొందడం, స్త్రీ వెనుకకు నెట్టివేయబడడం జరిగింది. తనకు ఎంత శక్తి, బలము ఉన్నా వాటిని ఉపయోగించే అవకాశాలు లేక పురుషుడి మీదనే ఆధారపడి జీవించసాగింది. భర్త, ఇల్లు, పిల్లలు ఇదే స్త్రీ తన లోకంగా జీవించసాగింది. స్త్రీలను అబలలుగా భావిస్తూ ఆమెకు భర్తే లోకం అని చెబుతూ ఆమెలోని బలాన్ని, శక్తిని నీరసించి పోయేవిధంగా నాటి సమాజం ఆమెకు నూరిపోసేది. స్త్రీకి పురుషుడు తప్ప మరొక ప్రపంచం లేకుండా చేసింది.

**" పితారక్షతి కౌమారే**
**భర్తా రక్షతి యవ్వనే**
**రక్షంతి స్థవిరే పుత్రా**
**నస్త్రీ స్వాతంత్ర్యమర్హతి "** (మనుస్మృతి: 9-3)

స్త్రీ బాల్యంలో తండ్రి ఆధీనంలో ఉండాలి. పెళ్ళి అయిన తర్వాత భర్త ఆధీనంలో ఉండాలి. భర్త చనిపోయిన తర్వాత కుమారుల ఆధీనంలో ఉండాలి తప్ప స్త్రీకి ఎప్పుడూ స్వాతంత్ర్యము ఉండకూడదు అని మనుస్మృతి చెబుతుంది.

ప్రాచీన ధర్మశాస్త్రాలన్నీ, స్త్రీలు పురుషుడి ఆనందం కోసం, సంతోషం, సంతృప్తి కోసం చేయవలసిన పనులను నిర్దేశించాయి.

**" కార్యేషుదాసీ కరణేషుమంత్రి**
**రూపేచలక్ష్మి శయనేషు రంభాల**
**భోజ్యేషుమాతా క్షమయాధరిత్రీ**
**షట్కర్మయుక్తాం కుల ధర్మపత్నీ "**

అనే ఈ శ్లోకం ద్వారా స్త్రీలు పురుషులకు సేవ చేయడం వారి ధర్మంగాను, బాధ్యతగాను చెప్పాయి. స్త్రీలు ఓర్పు గలవారని, సహనం గల వారని చెబుతూనే ఆమెను బానిసలాగా, పనిమనిషి లాగా చేశాయి ఆనాటి శాస్త్ర గ్రంథాలు.

స్త్రీ, పురుషుల వివాహ వ్యవస్థ ద్వారా వారు ఒకరికొకరు అన్ని విధాలుగా, అన్ని విషయాలలో సహాయ సహకారాలు అందించుకుంటూ కుటుంబ వ్యవస్థలో ఉన్నతంగా ఎదగాలని అందరూ ఆశిస్తారు. కానీ వివాహం ద్వారా పురుషుడికి నమ్మకంగా పనిచేసే ఒక కట్టు బానిసను సంపాదించిపెడితే స్త్రీకి భర్త పేరుతో తన స్వేచ్ఛను

భక్షించే ఒక భక్షకుడిని, ఒక దుర్మార్గమైన యజమానిని ప్రసాదించింది. పతియే మన కళ్ళముందు ఉన్న దైవం అని స్త్రీలు నమ్మే విధంగా చారిత్రక గ్రంథాలు తయారుచేయబడ్డాయి.

ప్రాచీన కాలంలో స్త్రీలు భర్త అనుమతి లేకుండా బయటికి వెళ్ళకూడదు. తొందరగా నడవకూడదు. వ్యాపారి, సన్యాసి, వృద్ధుడు, వైద్యుడితో తప్ప పరాయి పురుషులతో మాట్లాడకూడదు. పెద్దగా నవ్వకూడదు. భర్త అనుమతికి లోబడి మాత్రమే స్త్రీలు ప్రవర్తించాలి, అలా ప్రవర్తించని స్త్రీలు పతివ్రతలు కాదని ప్రాచీన చరిత్రకారులు చెప్పారు.

ఆ కాలంలో బాల్య వివాహాలు చాలా ఎక్కువగా జరుగుతూ ఉండేవి. వయసుతో సంబంధం ఉండేది కాదు. భర్త చనిపోతే నీవు కూడా భర్తతో పాటు స్వర్గానికి వెళ్ళాలంటే సతీసహగమనం చేయాలి అంటూ ఆమెను బలవంతంగా మంటల్లోకి కాళ్ళు చేతులు కట్టి విసిరివేసేవారు. ఈ భయంకరమైన దురాచారాన్ని బ్రిటిష్ ప్రభుత్వము 1829వ సంవత్సరంలో నిషేధించింది. అయితే ఇప్పటికీ మనదేశంలోని కొన్ని ప్రాంతాలలో ‘ సతి ’ సంఘటనలు జరుగుతూనే ఉండడం చాలా బాధాకరం.

ఆర్యులు భారతదేశానికి రాకముందు మొదటి భారతీయుల సంస్కృతి మాతృస్వామ్యమైనది. ఆర్యులు పితృస్వామిక సంస్కృతిని, వ్యవస్థను మన దేశానికి తీసుకొచ్చిన నాటి నుండి స్త్రీల మీద పురుషుల పెత్తనం మొదలయింది. ఆ పెత్తనం మానవతారహితంగా అన్ని రంగాలలో అన్ని దిశలుగా సాగుతుంది. జంతు ప్రపంచంలో ఎక్కడా ఇటువంటి పురుషాధిపత్యం లేదు. ఒక్క మానవ సమాజంలోనే ఈ విధంగా ఉంది. అందులో కూడా మన భారత సమాజంలో ఈ అణచివేత ఎంతో కర్కశంగా సాగింది. స్త్రీలపై కులాధిపత్య, వర్గాధిపత్య, పురుషాధిపత్య వ్యవస్థలు ఎంతో బలంగా పనిచేసి వారిని అన్నివిధాలుగా అణచివేశాయి. వేదాల ప్రకారం స్త్రీలకు వేద ధర్మాలను ఎదిరించడానికి హక్కు లేదు. స్త్రీలను చంచలమైన స్వభావం కలవారని వేదాలు చెబుతున్నాయి. కనీసం స్త్రీలు స్నేహం చేయడానికి కూడా యోగ్యులు కారని చెబుతున్నాయి. ఆధునిక కాలంలో స్త్రీ మాత్రం స్వేచ్ఛా సమానత్వాలను నిలుపుకోవడానికి, కాపాడుకోవడానికి ఎన్నో విధాలుగా ప్రయత్నాలు సాగిస్తుంది.

స్త్రీలను బలవంతముగా కాపాడడము ఎవ్వరికీ సాధ్యం కాదు. వారిని ఈ క్రింది ఉపాయాలచే కాపాడాలని మనుస్మృతి చెబుతుంది.

**“ అర్థస్య సంగ్రహేచైనాం**
**వ్యయేచైవ నియోజయేత్**
**శౌచేధర్మేన్న ఏక్తాంచ్య**
**పరిణాహ్యస్య చేక్షణే ”** (మనుస్మృతి: 9–11)

**<u>వివరణ:</u>**

స్త్రీని ధనమును కాపాడుట, వ్యయపరచుట యందు, ద్రవ్యములు శరీరమును పరిశుద్ధ పరుచుట యందు, భర్త శశ్రూష మొదలగు కార్యములందును, వంటవార్పులు యందును, గృహోపకరణముల రక్షణము నందును నియమింపవలెను.

మానవ చరిత్రకే పునాదియైన స్త్రీని అణగదొక్కే విధానానికి, అలంకారికంగా వర్ణించే పద్ధతికి, స్త్రీని భోగవస్తువుగా వర్ణించే రీతికి చరిత్రకారులు పట్టంగట్టినట్లు మనకు తెలుస్తుంది. చరిత్ర రచనకు ఆధారాలైన వేదాలు, పురాణాలు, ధర్మశాస్త్రాలు, కావ్యాలు, ప్రబంధాలు, అన్నీ భారతదేశంలో పితృస్వామిక ఆధిపత్యమైనవి

గానే ఉండి స్త్రీని అణగద్రొక్కేవిగా ఉన్నప్పుడు వాటిని ఆధారం చేసుకున్న చరిత్ర రచనలో నామమాత్రంగా చోటు చేసుకున్న స్త్రీ ఆ దృక్పథంతోనే చిత్రించబడింది.

**ముగింపు:**

మానవ సామాజికాభివృద్ధిలో ప్రాధమికమైన ప్రభావాన్ని చూపించిన స్త్రీమూర్తిని గురించి ఎందుకు నిర్లక్ష్యం చేశారో అనూహ్యంగా ఉంది. ప్రతి మగవాడి విజయం వెనుక ఒక స్త్రీ ఉంటుంది. అటువంటి స్త్రీలలో ఉన్న బానిసత్వాన్ని వదిలించి శాస్త్రీయ దృక్పథంతో స్త్రీ చైతన్యాన్ని అభివృద్ధి చేసే పద్ధతిని పటిష్టం చేస్తూ, మొత్తం మానవ జాతి చరిత్రలో స్త్రీ వ్యక్తిత్వాన్ని సరైన పద్ధతిలో నిరూపించే దృక్పథం ముందుకు రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

**ఆధార గ్రంధాలు:**

1. భారతీయ సంస్కృతిలో స్త్రీ – డా॥కత్తి పద్మారావు
2. స్త్రీవాద కవిత్వం – భాష, వస్తు, రూప నవనీత డా॥ ఎమ్.ఎమ్.వినోదిని
3. మహిళ పరిశోధన వ్యాససంపుటి – ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి ప్రచురణ
4. స్త్రీ వాద వివాదాలు – డా॥ ఎస్వీ. సత్యనారాయణ

❖❖❖

**SP Publications**
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1,
2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

# "స్త్రీవాద సాహిత్య అభివృద్ధిలో మహిళల పాత్ర – ఒక పరిశీలన"

**బానావత్ చంద్రకళ, పరిశోధక విద్యార్థిని, తెలుగుభాష & అనువాద అధ్యయనశాఖ, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం**

స్త్రీవాదం ఆధునిక తెలుగు కవిత్వానికి చెందిన సాహిత్య ఉద్యమం. ఈ ఆధునిక కవిత్వానికే నవ్యసాహిత్యం, అభినవ సాహిత్యం అని కూడా పిలుస్తారు. పింగళి లక్ష్మీకాంతం తన ఆంధ్ర సాహిత్య చరిత్రలో తెలుగు సాహిత్యాన్ని మహాకవుల పేరు మీద 10 యుగాలుగా విభజించారు. ఇందులో చివరిదై, 1875 నుండి తెలుగు సాహిత్యంలో ఆధునికయుగం ప్రారంభమైంది. భావకవిత్వంతో మొదలై అభ్యుదయ కవిత్వం, దిగంబర కవిత్వం, విప్లవ కవిత్వం తరువాత స్త్రీవాద ఉద్యమం ఊపందుకుంది. ప్రాచీన కాలం నుంచి ఒక ప్రక్క స్త్రీని 'మాతృమూర్తిగా, ఇంటికి దీపంగా, త్యాగశీలిగా భావిస్తూనే మరోప్రక్క బానిసగా, వ్యక్తిత్వం, స్వేచ్ఛలేని వ్యక్తిగా పరిగణించారు. పితృస్వామ్య వ్యవస్థలో స్త్రీకి సముచిత స్థానం, గుర్తింపు లభించలేదు.

కుటుంబ వ్యవస్థలోని పురుషస్వామ్యపు కాఠిన్యత స్త్రీవాదానికి దారితీసింది. కందుకూరి సంఘసంస్కరణోద్యమం ద్వారా మొదలైన స్త్రీ చైతన్యం తదనంతరకాలంలో నలుదిశలు విస్తరించింది. ప్రపంచ వ్యాప్తంగా చూస్తే ఫ్రెంచి విప్లవం (1789) ద్వారా స్వేచ్ఛ, సమానత్వం, సోదరత్వం అనే భావాలు వెలుగులోకి వచ్చాయి. ఈ భావాలతోనే ఆధునిక కాలంలో చలం స్త్రీకి లైంగిక స్వేచ్ఛ, వివాహం స్వాతంత్ర్యం ఉండాలని తన రచనల ద్వారా నొక్కి వక్కాణించారు. 1976–85 మధ్యకాలానికి ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ మహిళా దశాబ్దంగా ప్రకటించి తన బాధ్యతను చాటుకుంది. ఈ సమయంలో మహిళ రచయిత్రులలో చైతన్యం పెరిగింది. రంగనాయకమ్మ రచనలలో "స్త్రీ స్వేచ్ఛ"ను గురించిన ఆలోచనకు పునాది పడింది. భావ, అభ్యుదయ మరియు విప్లవ కవిత్వాలలో స్త్రీకి సముచిత స్థానం లభించిందనే చెప్పాలి. ఈ క్రమంలో రంగనాయకమ్మ తన రచనలలో స్త్రీ స్వేచ్ఛను గురించిన ఆలోచనలకు పునాది వేశారు. తెన్నేటి లత, మల్లాది సుబ్బమ్మ, వాసిరెడ్డి సీతాదేవి మరియు సత్యవతి మొదలైన రచనలు కొత్త భావాలను రేకెత్తించాయి. వీరి రచనలకు, భావాలకు వీరికి ఎదురైన పరిస్థితులే కారణమని చెప్పవచ్చు. పితృస్వామ్య వ్యవస్థలోని అనాగరిక దోరణులు, సామాజిక వివక్ష, ఆర్థిక అసమానత్వం, శారీరక హింస, లైంగిక హింస వంటి విషయాలలో జరుగుతున్న దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా వచ్చిందే స్త్రీవాదం. ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలలో అన్ని సామాజిక వర్గాలలో స్త్రీల వెనుకబాటుతనాన్ని, వివక్షతను రూపుమాపాలంటే ఒక్క రోజులోనో, ఒక్క సంవత్సరంలోనో సాధ్యం కాదని ఐక్యరాజ్యసమితి ఒక దశాబ్ద కాలాన్ని (1976–1985) మహిళా దశాబ్దంగా ప్రకటించడం గమనించవచ్చు.

ఈ సామాజిక వివక్ష, శారీరక హింస, లైంగిక హింస మరియు వెట్టిచాకిరి ఒక్క రోజులో వచ్చినవి కాదు. శతాబ్దాల కాలం నుండి ఉన్నట్లు తెలుస్తున్నది. ఒక ఫ్రెంచి విప్లవం (1789), రష్యన్ విప్లవం (1870), పారిస్ జరిగిన అంతర్జాతీయ సమావేశం (1889) మరియు అమెరికా ఫ్యాక్టరీలో సమానపనికి సమాన వేతనం డిమాండ్ (1841)లకు ప్రధాన కారణాలు స్వేచ్ఛ, సమానత్వం మరియు స్త్రీ విముక్తి అని చెప్పవచ్చు. 1966 తరువాత స్త్రీల విముక్తి బృందాలు ఏర్పడ్డాయి. ఇంటి చాకిరీకి జీతం ఉండాలని అది కూడా ఒక పనేనని తగిన గుర్తింపు ఉండాలని అమెరికాలో ఉద్యమాలు మొదలై తీవ్రరూపం దాల్చుకున్నాయి.

తెలుగులో స్త్రీవాద కవిత్వం 1980 నుండి విస్తృతంగా రావడం మొదలైంది. అయితే తొలితరం స్త్రీవాదిగా పేర్కొనబడినటువంటి రేవతీదేవి రచించిన 'శిలాలోలిత' అనే కవితా సంకలనం (1981) తొలి తెలుగు స్త్రీవాద రచనగా చెప్పబడింది. ఈమె మూగబోయిన గొంతు (కవిత), అనురాగదగ్ధ సమాధి (కవిత) మరియు పంజరాన్నీ కాను – పక్షినీకాను వంటి రచనల ద్వారా ఈ సమాజం స్త్రీని కవిగా ఎదగడానికి వీలులేకుండా చేసిందని వాపోయారు. చేకూరి రామారావు శిలాంతల్లోలిత అనే వ్యాసం రచించడంతో రేవతీదేవి ప్రఖ్యాతిగాంచారు.

"చావడానికి మా దగ్గరకు రాకండి

బ్రతకడానికి నానాచావు చస్తున్న వాళ్ళం"

అంటూ పెల్లుబికిన ఆవేశంతో పోపూరి లలితకుమారి (ఓల్గా) తన మొహిందీ స్త్రీల విజ్ఞప్తి అనే కవిత ద్వారా స్త్రీ ఆవేదనను తెలిపారు. ప్రతి స్త్రీ ఒక నిర్మల కావాలి, దాంపత్యం వంటి కవితలు, రాజకీయ కథలు మరియు విముక్త వంటి కథలు, స్వేచ్ఛ మానవి. సహజ మరియు ఆకాశంలో సగం వంటి నవలల ద్వారా పోపూరి లలితకుమారి ఓల్గాగా తెలుగు సాహిత్యంలో తన స్థానాన్ని నిలబెట్టుకున్నారు. పైటను తగలెయ్యాలి, వామనుడి మూడోపాదం, యశోదరా ఈ వగపెందుకే, ఇక్కడ కురిసిన వర్షం ఏ మేఘానిదో, చింత నెమలి మరియు ఋషులు వంటి రచనలు చేసిన జయప్రభ 'స్త్రీవాదం' అనే పదాన్ని మొదట ప్రయోగించారు.

"గృహిణి", "బందిపోట్లు" అనే కవితలలో సావిత్రి గొప్ప టెక్నిక్‌తో సూటిగా శబ్దచమత్కారంతో పురుషాధిక్యతను బలంగా వ్యంగ్యంగా నిర్మాణ శిల్పంతో వ్యతిరేకించారు.

ఇంటి నుంచి బయటకు వచ్చిన స్త్రీ ఎదుర్కొనే సమస్యలను "చూపులు" కవితలో జయప్రభ ఇలా వాపోయారు.

"రెండు కళ్ళ నుంచి చూపులు

సూదుల్లా వచ్చి మాంసపు ముద్దలపై

విచ్చలవిడిగా తిరుగుతూ ఉంటాయి"

అంటూ పురుషులు చూసే ఓరచూపులను, సౌందర్య హింస మరియు మానసిక హింసను గట్టిగా నిర్మొహమాటంగా నిరశించారు. పెళ్ళంటే పెద్ద శిక్ష అని మొగుడంటేనే స్వేచ్ఛా భక్షకుడని స్త్రీవాద కవితా వస్తువులలో ఒకటైన 'వివాహ వ్యవస్థను' సావిత్రి వ్యతిరేకించారు. వీరికి ఎదురైన అనుభవాలు, ఆలోచనలు, సంఘటనలు ద్వారా తన అస్తిత్వాన్ని చాటుకునే క్రమంలో చేసిన వీరి ప్రయత్నాన్ని నీలికవిత్వమని, వారకవిత్వమని మరియు ఒళ్ళ బలిసిన కవిత్వమని విమర్శించిన వారు లేకపోలేదు. ఏదిఏమైనా ఎద్దుపుండు బాధ కాకికి ఏమి తెలుస్తుంది. సృష్టికి మూలం స్త్రీయే అయిన స్త్రీల హక్కులు పరిరక్షణలో నిర్లక్ష్యం అడుగడుగునా కనిపిస్తుంటుంది. ఒకవైపు పురుషాధిక్యతవల్ల స్త్రీలు ప్రభావితం అవుతుంటే "మూలుగుతున్న నక్కమీద పడ్డ తాటికాయ" చందాన పితృస్వామ్య వ్యవస్థలోని స్త్రీల వల్ల కూడా తీవ్ర ఇబ్బందులకు గురైనట్లు తెలుస్తున్నది. శ్రీమతి రజియ బేగం 'అలాగే అన్నారు', 'పెద్దవ్వనీ చెప్తా' అనే రచనల ద్వారా స్త్రీల ఆవేదనను క్రింది విధంగా తెలిపారు.

"బాల్యంలో – చిన్నపిల్లవి నీకేం తెల్సు కూర్చో అన్నారు

యవ్వనంలో – ఉడుకు రక్తం మంచీచెడూ తెలీదు కూర్చో అన్నారు

SP Publications
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1,
2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

వృద్ధాప్యంలో – ముసల్దానివి ఇంకేం చేస్తావు కూర్చో అన్నారు

అవకాశం రానందుకు కోపంగాలేదు నాకు కూర్చొని కూర్చొని బద్దకం వచ్చినందుకే బాధగా వుంది" – 'అలాగే అన్నారు'.

"నేనమ్మలో ఉన్నప్పుడు, నేను కావాలని అమ్మ కోరుకుంటున్నట్లు నాన్నకు తెలియగానే ఈడ్చి చెంప పగలగొట్టిన నాన్న దెబ్బకి నేనెవరో నాకు తెలిసింది.

నేనొక స్త్రీని, నేనొక నిషిద్ధ జీవిని

మొన్నటి దాకా నా నవ్వు నిషిద్ధం,

నిన్ననా చదువు నిషిద్ధం

నేడు నా బ్రతుకు కూడా నిషిద్ధమే"

"చీర ఒక అంచును గుండెలపై పదిలంగా అమర్చుకున్నట్లు

అమ్మ తమ్ముణ్ణి హృదయానికి హత్తుకుంటుంది

కాళ్ళకు అడ్డుపడే అంచులా నన్ను మాటల్తో తన్నుతుంది" – పెద్దవ్వనీ చెప్తా.

"మెహందీ స్త్రీల విజ్ఞప్తి" కవితలో ఓల్గా – 'ఒక యువకుడి మరణం వల్ల మెహందీ స్త్రీలపై జరిగిన పోలీసుల దాడికి స్పందిస్తూ'

"ఓ మగ మద మృగాల్లారా

మీరు మీ ఇళ్ళలో చావండి

మీ భార్యల ఒళ్ళో చావండి

మా ఇళ్ళలలో చావకండి

మాకు మిమ్మల్ని సుఖపెట్టడమే తెలుసు

చావడానికి మా దగ్గరకు రాకండి

బతకడానికి నానా చావు చస్తున్న వాళ్ళం"

అని ఒక విప్లవాత్మక పద్ధతిలో తన భావాలను తెలిపారు. స్త్రీవాదానికి బలం చేకూర్చిన మరో అంశం దళిత మైనారిటీ స్త్రీల స్వరాలు కలవడం. చల్లపల్లి స్వరూపారాణి, మద్దూరి విజయశ్రీ, షాజహానా మరియు శ్రీమతి రజియా బేగం వంటి కవయిత్రులు జండర్ వివక్షతోపాటు కుల, మత వివక్షతను కూడా ఎదుర్కొనే స్త్రీల జీవితాలలోని విషాదాన్ని కళ్ళ ఎదుట సాక్షాత్కారింప చేస్తున్నారు. ముస్లింమతంలో వున్న స్త్రీల అణచివేతను షాజహానా అనేక కవితల్లో రూపుకట్టించారు.

"మూడు మార్లు 'తలాక్' అంటే ముక్కలయ్యే ఓటి కాపురానిక్కూడా మళ్ళీ మళ్ళీ ముస్తాబయి దుల్హన్‌లమై తేలిపోతున్న వాళ్ళం".

"రసాన్నంతా జుర్రుకుని బ్రతుకుల్ని డొల్ల చేసి

పరదాల పిరిమిడ్‌లలో ప్రాణంలేని మమ్మీలుగా చేసి

మమ్మల్ని మౌన మాంసాలుగా

ఉత్పత్తి యంత్రాలుగా బతకమన్న మీ సంప్రదాయానికో సలాం" అని నిలదీసి ఈ పరదా పంజరాన్నిప్పుడు నిలువునా చీలుస్తున్న నన్ను కాఫిర్‌వన్నా – బాధలేదు.

(ఖబడ్దార్ కవిత – జల్‌జలా – పుట. 72)

అని తన మతంలోని స్త్రీ సౌందర్య హింసను, శారీరక హింసను ప్రశ్నించి సవాలు చేసింది.

స్త్రీవాదాన్ని స్త్రీలతోపాటూ శ్రీశ్రీ తన 'కదలిరండి నవభారత నారీమణులారా', శిఖామణి తన 'పూల బజారు', అరణ్యకృష్ణ తన 'వేట' మరియు మహబూబ్‌కి మెహందీ మొదలు కేతువిశ్వనాథరెడ్డి తన 'రెక్కలు' త్రిపురనేని శ్రీనివాస్ తన 'గురి చూసి పాడే పాట' వరకు పురుషులు కూడా స్త్రీల పట్ల తమ ఉదారతను ప్రదర్శిస్తూ రచనలు చేసారు. స్వేచ్ఛ, సమానత్వమే స్త్రీలకు ప్రధాన గౌరవం, యత్రానర్యస్తు పూజ్యంతే రమంతే తత్రదేదతా: అనే పెద్దల అభిప్రాయాలను ఏకీభవిస్తూ జైహింద్.

**ఆధారగ్రంథాలు:**

1. వెంకటేశ్వర్లు బూదాటి., 2014, తెలుగు సాహిత్య ప్రక్రియలు – ధోరణులు, హిమకర్ పబ్లికేషన్, హైదరాబాదు.

2. నాగయ్య, జి., 2002, తెలుగు సాహిత్య సమీక్ష (రెండవ సంపుటం), నవ్య పరిశోధనా ప్రచురణ, హైదరాబాదు.

3. లక్ష్మీకాన్తమ్మ ఊటుకూరి, ఆంధ్ర కవయిత్రులు, విశాలాంధ్ర పబ్లికేషింగ్, ఏలూరురోడ్, విజయవాడ.

❖❖❖

**SP Publications**
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1,
2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

# "తెలుగు సాహిత్య అభివృద్ధి - స్త్రీల పాత్ర"

**డాక్టర్ బి. శ్రీనివాసులు నాయక్, తెలుగు ఉపాధ్యాయులు, కుప్పం**

తెలుగు సాహిత్యంలో కవయిత్రీ, పరిశోధకురాలు ఊటుకూరు లక్ష్మీకాంతమ్మ (1917–1996) తన 'ఆంధ్ర కవయిత్రులు' అన్న రచన ద్వారా 13వ శతాబ్దానికి చెందిన చానమ్మ, ప్రోలమ్మలు తొలి తెలుగు కవయిత్రులుగా అభిప్రాయపడ్డారు. 14వ శతాబ్దకాలంలో మొదటి బుక్కరాయల కొడుకైన కుమార కంపరాయల భార్య కాకతీయుల ఆడపడుచు అయిన గంగాదేవి 'మధురావిజయం' అనే 8 సర్గల మహాకావ్యాన్ని రచించారు. ఈ రచనకే 'వీరకంపరాలయల చరిత్ర' అని పేరు కలదు. మధురావిజయం అనేది ఒక సంస్కృత రచన. వీరి తర్వాత "కవితా ప్రావీణ్య ఫణీశ" అని నంది తిమ్మనచేత పేర్కొనబడ్డ విజయనగర సామ్రాజ్య పరిపాలకుడు (1504–1530) ఆంధ్రభోజుడు, సాహితీ సమరాంగణ సార్వభౌముడయిన శ్రీకృష్ణదేవరాయల కుమార్తె అయిన మోహనాంగి 16వ శతాబ్దం ఉత్తరార్థంలో 'మారీచీ పరిణయము' రచించారు. నాచీ విజయము అనే సంస్కృత నాటకాన్ని 'నాచి' రచించారు. వీరి తర్వాత సుప్రసిద్ధ గణిత శాస్త్రాచార్యుడైన భాస్కరాచార్యుని కుమార్తె "లీలావతి గణితం" అనే ఒక గొప్ప సంస్కృతశాస్త్ర గ్రంథాన్ని రచించారు. ఈ గ్రంథం ఆంగ్ల భాషలోకి అనువదించబడింది. 16వ శతాబ్దానికి చెందిన ఆత్కూరి మొల్ల 'తేనె సోక నోరు తీయనగు రీతి'గా తొలి తెలుగు సంగ్రహ రామాయణమైన 'మొల్ల రామాయణం'ను 871 గద్య పద్యాలతో రచించి శ్రీరామచంద్రునికి అంకితమిచ్చారు.

ఈ క్రమంలోనే తెలుగు రచయిత్రులు తమ కవితా వ్యాసాంగాలతో స్త్రీకి సముచిత స్థానం కల్పించడం కోసం ప్రయత్నించారు. బాల్యవివాహాలు, నిరక్షరాస్యత, వరకట్నం, అవిద్య, అసాంఘీకత, కులం, మతం, జాతి వంటి వైషమ్యాల బారిన పడిన స్త్రీ జీవితాలలో నూతన మార్పు వీరి రచనల వల్లే సాధ్యపడింది. దక్షిణాంధ్రయుగం రఘునాథ నాయకుని ఆస్థానంలో ఉన్న రామభద్రాంబ రఘనాథ నాయకాభ్యుదయం రచించారు. వీరు ఆశుకవితాధార కలిగిన కవయత్రిగా ప్రసిద్ధులు. విదుషీమణి, ప్రౌఢ కవయిత్రిగా పేరు పొందిన రఘునాథ నాయకుని మరొక ఆస్థాన కవయిత్రి 'మధురవాణి', 'రామాయణసారకావ్య తిలకము' (సంస్కృతం), 'కుమార సంభవం' (సంస్కృత చంపూకావ్యం) మరియు 'నైషధం' (సంస్కృత చంపూకావ్యంను రచించి ఆ రోజుల్లోనే కనకాభిషేకం పొంది తెలుగు సాహిత్యంలో స్త్రీల ప్రాముఖ్యతను చాటిచెప్పారు. రఘునాథ నాయకుని కుమారుడైన విజయరాఘవ నాయకుని ఆస్థానంలో పసుపులేటి రంగాజమ్మ ఉండేవారు. వీరు మన్నారుదాస విలాసం (ప్రబంధం), మాన్నారుదాస విలాసం (యక్షగాన నాటకం) మరియు ఉషా పరిణయం (ప్రబంధం)ను రచించి విజయరాఘవ నాయకుడి చేత కనకాభిషేకం చేయించుకున్నారు.

తెలుగు సాహిత్యంలో స్త్రీలు ఒకవైపు వ్యక్తి స్తుతి రచనలు చేస్తూనే ఆధ్యాత్మిక శృంగార రచనలు చేయడం జరిగింది. ఇలాదేవీయం అనే నామాంతరం కలిగిన 'రాధికా సాంత్వనము' అనే ఒక మోహన శృంగార ప్రబంధాన్ని ముద్దుపళని రచించించారు. వీరు కూడా రెండవ ప్రతాప సింహునిచే కనకాభిషేకం పొందారు. వీరి తర్వాత 1840 కాలంలో బాల వితంతువైన తరిగొండ వేంకమాంబ వెంకటాచల మహాత్మ్యము అనే పద్యకావ్యాన్ని, వాసిష్ఠ రామాయణం ద్విపద కావ్యాన్ని, రాజయోగసారం అనే ద్విపద కావ్యాన్ని, కృష్ణమంజరి, ద్విపదలో భాగవత ద్వాదశ స్కంధాలను, విష్ణుపారిజాతం మరియు ముక్తికాంతా విలాసమనే యక్షగానాన్ని రచించి తెలుగు సాహిత్యంలో చెరగని ముద్రవేశారు.

SP Publications
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1,
2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

స్త్రీల వెనుకబాటుతనానికి ప్రధాన కారణం 'అవిద్య' అని గుర్తించిన సుప్రసిద్ధ పరిశోధకుడు 'కొమర్రాజు లక్ష్మణరావు' సోదరి 'బండారు అచ్చమాంబ' స్త్రీ విద్య, అబలసచ్చరిత్ర రత్నమాల వంటి రచనలు చేశారు. అనేక వ్యాసాలు కూడా రాసి స్త్రీవిద్యను ప్రోత్సహించాలని అప్పుడే వారి జీవన విధానంలో సమూల విలార్పులు సాధ్యపడుతాయని అభిప్రాయపడ్డారు. ఈ విధంగా వారి రచనలకు అనేక సాహిత్య ప్రక్రియను వేదికగా చేసుకొని భారతి, గృహలక్ష్మీ, అనసూయ, వినోదవాణి మరియు ఆనందవాణి వంటి పత్రికల ద్వారా రచనలు చేసి సాహిత్య పాఠకులకు దగ్గరయ్యారు. వివిధ సామాజిక అంశాలను, అసమానతలను మరియు స్త్రీల సమస్యలను వివరిస్తూ కల్పలత అనే ఆమెకు శారద రాసిన లేఖల ద్వారా ఉత్తమ రచయిత్రిగా పేరుపొందిన కనుపర్తి వరలక్ష్మమ్మ 1928–34 ప్రాంతంలో "శారద లేఖలు" పేరిట సంచలనం సృష్టించారు. లేఖా సాహిత్యానికి ప్రాచుర్యం కల్గించిన కవితా ప్రవీణ కనుపర్తి వరలక్ష్మమ్మ. భర్త కనుపర్తి హనుమంతరావు ప్రోత్సాహంతో 50 కథలు, రెండు నవలలు రచించి 1934లో 'గృహలక్ష్మి సువర్ణకంకణం' 1967లో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ఉత్తమ రచయిత్రి పురస్కారం పొందారు. వీరి తర్వాత వరుసగా గృహలక్ష్మి స్వర్ణకంకణం పొందిన వరుసలో కాంచనపల్లి కనకమ్మ మొదటి వారు. వీరు "చదివిన చదవకయున్నన్ ముదితలు విద్వాంసురాంధ్రు పుట్టువు చేతన్" అంటూ స్త్రీలను సమర్థించారు. కాశీయాత్ర చరిత్ర, రంగశతకం, పద్యముక్తావళి, రామాయణ కథా సంగ్రహం మరియు గౌతమబుద్ధ చరిత్ర మొదలగు రచనలు చేసి తెలుగు సాహిత్యంలో వీరికంటూ ప్రత్యేకస్థానాన్ని సంపాదించుకున్నారు. రెండు చేతులు కలిస్తేనే చప్పట్లు అన్న చందాన తెలుగు సాహిత్య అభివృద్ధిలో పురుషులతోపాటు స్త్రీల కృషి పాత్ర కూడా గుర్తించదగ్గది. మూడవ 'గృహలక్ష్మి స్వర్ణ కంకణం' పొంది, ఆధునికకాలంలో కనకాభిషేకం పొందిన కవయిత్రి మరియు ఆధునిక యుగపు తొలితరం పరిశోధకులలో ఒకరు ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ. వీరికి కవయిత్రీ తిలక, ఆంధ్ర సరస్వతి మరియు సాహితీ రుద్రమ వంటి బిరుదులు కలవు. వీరు కావ్యాలు, పరిశోధన గ్రంథాలు మరియు 'సాహితీ రుద్రమ' అనే స్వీయచరిత్రను రచించారు. వీరి అభిప్రాయం ప్రకారం చానమ్మ ప్రోలమ్మలే తెలుగు సాహిత్యంలో తొలి కవయిత్రులు. వీరు రాసిన 'తెలుగు కవయిత్రులు' అనే పరిశోధన గ్రంథంలో ప్రాచీనకాలం నాటి నుండి మన తెలుగు కవయిత్రుల సాహిత్య కృషిని వారి ప్రతిభా విశేషాలను వివరించారు.

సుప్రసిద్ధ భావకవి కుమార్తె ఆచార్య నాయని కృష్ణకుమారి భాషా సాహిత్యం, జానపద సాహిత్యంలో కృషి చేశారు. వీరు రచించిన 'తెలుగు జానపదగేయ కథలు', కాశ్మీర దీపకళిక అనే యాత్రా రచన మరియు అగ్నిపుత్రి, ఏం చెప్పను నేస్తం వంటి రచనలు చేసి తన స్థానాన్ని పదిలపర్చుకున్నారు. ఒకవైపు రచనలు చేస్తూనే సాహిత్య అభివృద్ధి బాధ్యతను తీసుకున్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో తెలుగు అధ్యాపకరాలుగా
ప ని చే స్తూ నే
పి. యశోదరెడ్డి ఎన్నో కథలు రాశారు. వీరు రచించిన 'మావూరి ముచ్చట్లు' అనే కథా సంపుటి ప్రసిద్ధి చెందినది. వీరి తర్వాత బోన్సాయి బ్రతుకులు, మూడుమూళ్ళ ముచ్చట మరియు సుఖాంతం వంటి కథలు రాసి 'అబ్బూరి చాయాదేవి' తనవంతు సాహిత్య కృషి చేశారు.

తెలుగు సాహిత్యంలో 1980 నుండి ప్రారంభమైన స్త్రీవాద సాహిత్యం అంతకు ముందు వచ్చిన రచయిత్రుల సాహిత్యానికి పూర్తి భిన్నమైనది. స్త్రీ స్వేచ్ఛను, వెట్టి చాకిరీ నుండి విముక్తిని అకాంక్షిస్తూ ముప్పాళ్ళ రంగనాయకమ్మ రాసిన 'జానకి విముక్తి' బలిపీఠం మరియు పేకమేడలు వంటి నవలలు, స్త్రీ స్వేచ్ఛ అనే వ్యాస సంకలనం మొదటగా వెలువడ్డాయి. ఒకవైపు 'ప్రతి స్త్రీ ఒక నిర్మల కావాలి', మొహందీ స్త్రీల విజ్ఞప్తి వంటి కవితల ద్వారా

ఓల్గా స్త్రీల సమస్యలపై పోరాడుతూనే 'ఆకాశంలో సగం' అనే నవల ద్వారా హరిజన సమస్యలను చిత్రిస్తూ వారిలో చైతన్యం నింపే ప్రయత్నం చేశారు. దీనికి కారణం సమస్యలను కూకటి వ్రేళ్ళతో పెకలించడమే అయి ఉండవచ్చుని నా అభిప్రాయం. నీలిమేఘాలు అనే స్త్రీవాద కవితా సంకలనం వెలువడటంలో 'ఓల్గా' కృషి చెప్పుకోదగ్గది. స్త్రీవాద కవిత్వానికి మేనిఫెస్టోగా చెప్పుకోదగ్గది 1984 ఆంధ్రజ్యోతి వారపత్రికలో వెలువడ్డ 'బందిపోట్లు' కవిత ద్వారా సావిత్రి తన ప్రగతిశీల దృక్పథం, రాజీలేని పోరాట మనస్తత్వం మరియు పదునైన భావావేశాన్ని ప్రదర్శించారు.

"పాఠం ఒప్పచెప్పకపోతే పెళ్ళి చేస్తానని పంతులు గారన్నప్పుడే భయమేసింది

ఆఫీసులో నా మొగుడున్నాడు

అవసరమొచ్చిన సెలవివ్వడ"ని

అన్నయ్య అన్నప్పుడే అనుమానమేసింది...."

అని సాగే ఈ కవిత లోకంలో సర్వసాధారణంగా ప్రయోగించబడుతున్న అభివ్యక్తుల్ని స్త్రీవాద సిద్ధాంత జ్ఞానం ఇచ్చిన కొత్త చూపుతో 'పెళ్ళి'కి, 'మొగుడి'కి ఉన్న అసలు అర్థాన్ని గమనించే తెలివిని ఈ కవిత కలిగించింది. ఘంటసాల నిర్మల 'నిర్వచనం', జయప్రభ 'వామనుడి మూడోపాదం', 'పైటను తగలెయ్యాలి', విమల 'వంటిల్లు' అనిశెట్టి రజిత 'జన్మగండం' ప్రసిద్ధి చెందిన కవితా ఖండికలు. ముస్లీంలలో ఉన్న స్త్రీల అణచివేతను షాజహానా 'ఖబడ్దార్' అనే కవితలోనొక్కి ఒక్కాణించారు. వీరందరికీ నా పాదాభివందనాలు.

**ఆధారగ్రంథాలు:**

1. వెంకటేశ్వర్లు బూదాటి., 2014, తెలుగు సాహిత్య ప్రక్రియలు – ధోరణులు, హిమకర్ పబ్లికేషన్, హైదరాబాదు.

2. నాగయ్య, జి., 2002, తెలుగు సాహిత్య సమీక్ష (రెండవ సంపుటం), నవ్య పరిశోధనా ప్రచురణ, హైదరాబాదు.

3. లక్ష్మీకాన్తమ్మ ఊటుకూరి, ఆంధ్ర కవయిత్రులు, విశాలాంధ్ర పబ్లికేషింగ్, ఏలూరురోడ్, విజయవాడ.'

❖❖❖

SP Publications
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1,
2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

# తొలితరం 'రాయలసీమ కథానికలు – స్త్రీ' (1926 నుండి 1930 వరకు)

**వేలూరు భారతి, పరిశోధక విద్యార్థిని, యోగి వేమన విశ్వవిద్యాలయం, కడప.**

అనాది కాలం నుండి పీడనకూ, అణచివేతకు, వివక్షకు, దోపిడీకి గురవుతున్నది స్త్రీ సమాజం. ఈ అణచివేత, వివక్ష ఏ ఒక్క వర్గానికో, వర్ణానికో, ప్రాంతానికో, మతానికో పరిమితమైందికాదు. ఇది సమస్త ప్రపంచపు స్త్రీ జాతికి చెందినది. ముఖ్యంగా "పితృస్వామ్య వ్యవస్థ" భావజాలం బలంగా వేళ్లూనుకున్న మన లాంటి దేశాలలోని స్త్రీల పరిస్థితి దయనీయంగానే ఉంది. కుటుంబ వ్యవస్థ స్త్రీని కట్టుబానిసగా మార్చేసి, స్త్రీని పురుషుడి ఆస్తిగా భావించేలా చేసింది.

75 సంవత్సరాల స్వతంత్ర భారతంలో నేటికీ స్త్రీలు అస్వతంత్రులై, పరాధీనలై భారంగా బ్రతుకెళ్లదీస్తున్న స్థితిని మనం చూస్తూనే ఉన్నాం. సమాజంలో సగభాగమైన స్త్రీలు అవిద్య, అజ్ఞానం, మూఢాచారాలు, అంధ విశ్వాసాలనే ఇనుప సంకెళ్లలో నుండి బయట పడలేకపోతున్నారు. ఇప్పటికీ స్త్రీలు తమ అస్తిత్వం కోసం పోరాడుతూనే ఉన్నారు అంటే సమానత్వం కోసం పరితపిస్తున్నారంటే నాటి ఆదిమానవ దశకి, నేటి ఆధునిక మానవ దశకి పెద్దగా తేడా లేదనిపిస్తుంది.

ఇటువంటి స్థితిలో స్త్రీ స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం అనేకులు అనేక విధాలుగా పోరాటం చేశారు, చేస్తున్నారు. తెలుగు సాహిత్యంలో కూడా స్త్రీ సమాజ బానిస విముక్తికై కలంపట్టి ఉద్యమించిన 'చలం' గారి లాంటి రచయితలు కొందరున్నారు. అలాగే స్త్రీలపై జరుగుతున్న దాడులను, దౌర్జన్యాన్ని, హింసను తీవ్ర స్థాయిలో నిరసించింది స్త్రీవాద సాహిత్యం.

**రాయలసీమ ప్రాంతం – కథా ఆవిర్భావం**

తెలుగులో అనేక సాహిత్య ప్రక్రియలు ఉన్నప్పటికీ కథానిక ప్రక్రియ వీటన్నింటిలోకెల్లా విశిష్టమైనదిగా చెప్పవచ్చు. కథానికా ప్రక్రియలో రచయిత తను చెప్పదలచుకున్న విషయాన్ని సూటిగా, స్పష్టంగా పాఠకుల హృదయానికి హత్తుకునేలా చెప్పగలడు. "విశ్వశ్రేయః కావ్యమ్" అన్నారు పెద్దలు. మంచి రచన ఎల్లప్పుడూ సమాజ శ్రేయస్సునే కోరుతుంది.

తెలుగునాట 1910లోనే తొలికథగా "దిద్దుబాటు" కథా ఆవిర్భావం జరిగినా రాయలసీమ ప్రాంతంలో 1926 వరకు కథా రచన జరగలేదని దొరికిన ఆధారాలు తేటతెల్లం చేస్తున్నాయి. నిజానికి రాయలసీమ ప్రాంతంలో 1918లో రాయబడిన "కడపటి పైసా" తొలి రాయలసీమ కథగా డా॥ తవ్వా వెంకటయ్యగారు తన సిద్ధాంత గ్రంథం 'రాయలసీమ కథానిక – తొలిదశ : ఒక అధ్యయనం' (ప్రారంభం నుండి 1980 వరకు) అనే గ్రంథంలో తెలియజేశారు. కానీ ఈ కథా రచయిత పేరు కానీ, వివరాలు కానీ లభించలేదు. అందువల్ల 1926లో 'అయ్యగారి నరసింహమూర్తి' గారు రచించిన 'మతభేదము'ను రాయలసీమ ప్రాంతపు తొలికథగా భావించవలసిన ఉంటుంది. ఒకప్పటి రాయలు ఏలిన రతనాల సీమ సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక వికాస కేంద్రంగా విరాజిల్లినది. కానీ నేడు నిత్యం కరువు కాటకాలతో, ప్రకృతి వైపరీత్యాలతో, ముఠా కక్షలతో పాటు

పాలకుల నిర్లక్ష్యం కారణంగా రాయలసీమ ప్రాంతం తన పూర్వవైభవాన్ని కోల్పోయింది. మూడు పూటలా తినడానికి తిండి కోసమే నానా యాతన పడుతుంటే సాంస్కృతిక వికాసం పట్ల ఎవరికి మాత్రం ఆసక్తి ఉ ంటుంది?

ఏది ఏమైనప్పటికి రాయలసీమ ప్రాంతంలో 1926లో "అయ్యగారి నరసింహ మూర్తి" గారు రచించిన "మతభేదము" కథతో తొలి కథ పురుడు పోసుకున్నదని పరిశోధకులు తేల్చారు. 1926 నుండి 1930 వరకు మనకు దొరికిన కథలన్నీ గ్రాంథిక భాషలోనే రాయబడ్డాయి. వీటిలో పాత్రోచిత భాష మనకు కనబడదు. కారణం రాయలసీమ కథ అప్పటికి అంకుర దశలోనే ఉన్న విషయాన్ని మనం మరిచిపోరాదు.

**తొలితరం రాయలసీమ కథలలో స్త్రీ**

తొలితరం రాయలసీమ కథలన్నీ దాదాపుగా స్త్రీల సమస్యలే ప్రధాన ఇతివృత్తంగా మలచబడినవిగా చెప్పవచ్చు. ఆనాటి ఈ కథా రచయితలలో అధిక భాగం సంఘసంస్కరణాభిలాషులై ఉన్నట్లుగా ఈ కథలను చదివినప్పుడు మనకు అర్థమవుతుంది. సమాజంలో స్త్రీలు పడే కష్టాలను, శారీరక, మానసిక హింసను తమదైన రీతిలో ఈ రచయితలు వివరించారు. ముఖ్యంగా బాల్య వివాహాలు, వరకట్న సమస్య, వితంతువుల సమస్య, గృహ హింస, లైంగిక దాడులు మొదలైన విషయాల గురించి ఈ సమస్యల సుడిగుండంలో చిక్కుకున్న స్త్రీల వేదనాభరిత జీవితాల గురించి ఈ కథా రచయితలు అద్భుతంగా రచించారని చెప్పవచ్చు.

**బాల్య వివాహాలు**

తెలిసీ తెలియని వయసులోనే ఆడపిల్లలకు వివాహం చేసి అత్తవారింటికి పంపడంతో బాధ్యత తీరిపోయిందని భావించే తల్లిదండ్రులు, వారి మూర్ఖత్వం కారణంగా పసి వయసులోనే భర్తను పోగొట్టుకుని బాలవితంతువులుగా మారి దుర్భర జీవితాన్ని అనుభవించే స్త్రీల వ్యథార్థ జీవితాలను తెలిపే కథలు 'పంకజాక్షి', 'సత్యమాంబ', 'శారద', 'ముసలమ్మ విలాపం'. ఈ కథలన్నింటిలోను బాల్యవివాహ వ్యవస్థ స్త్రీల జీవితాలలో నింపిన పెను విషాదం అడుగడుగునా కనిపిస్తుంది.

**వరకట్న సమస్యలు**

ఆడపిల్లకు పెళ్లి చేయాలంటే మగపెళ్లి వారి గొంతెమ్మ కోర్కెలను తీర్చాల్సిందేనని, అడిగినంత కట్నం ఇవ్వక పోతే పెళ్లైన నాటి నుండీ అత్తింటి వారి వేధింపులు, సాధింపులూ భరిస్తూ నిత్యనరకాన్ని అనుభవించాల్సి వస్తుందన్న నిజాన్ని తెలిపే కథ రుక్మిణి. తన పెళ్లి కోసం తల్లిదండ్రులు అయినకాడికి అప్పులు చేసి వరకట్నంగా ఇచ్చినా చాలదంటూ, కట్నం బాకీ తీర్చాలని వేధిస్తుంటే నిలువ నీడకూడా లేని తల్లిదండ్రులకు ఇంకా భారంగా మారలేక ఆత్మహత్య చేసుకున్న రుక్మిణి కన్నీటి కథ అందరి హృదయాలను కలచి వేస్తుంది. ఇలాగే వరకట్న సమస్య ప్రధాన ఇతివృత్తంగా రాయబడిన కథలలో "హైమావతి", "వివాహము" కూడా గొప్ప కథలుగా చెప్పవచ్చు.

"వివాహము" కథలో వధువు తండ్రి వరుడి అత్యాశకు తలవంచుకుండా అతడితో వివాహాన్ని రద్దు చేసి అదే ముహూర్తానికి తన మేనల్లుడితో కూతురి వివాహం జరిపించడం గొప్ప మలుపు. ఇలాంటి మార్పు ఆడపిల్లల తల్లిదండ్రులలో రావాలన్నది ఈ కథా రచయిత ఆశయంగా కనబడుతుంది ఈ కథలో.

**బాల వితంతువుల సమస్య**

బాల్య వివాహాల కారణంగా పసి వయసులోనే భర్తను పోగొట్టుకుని ఏ సుఖానికి, సంతోషానికి నోచుకోక ఎండినమోడులా బ్రతుకీడిస్తూ పునర్వివాహానికి పూర్వాచారపరాయణుడైన తల్లిదండ్రులు అంగీకరించరని తెలిసి తీవ్రంగా కలత చెంది జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్న స్త్రీ కథ “పంకజాక్షి”. ఈ కథలో బాలవితంతువుల దయనీయ జీవితం పాఠకుల చేత కంటతడి పెట్టిస్తుంది.

అయితే ఎచ్. మహబూబ్ మియ్యా సాహెబ్ రాసిన ‘సత్యమాంబ’ వెల్లాల మైసూరయ్య రాసిన ‘శారద’ కథల్లో వితంతు పునర్వివాహాన్ని వితంతువులైన స్త్రీలే వ్యతిరేకించడం చిత్రంగా కనిపిస్తుంది.

**గృహ హింస**

అత్తా ఒకప్పటి కోడలేనన్న విషయాన్ని మరచి కోడలిపట్ల కర్కశంగా ప్రవర్తించి, కోడలిని రాచిరంపాన పెడుతూ నిత్యం వేధింపులకు, సాధింపులకూ గురిచేస్తూ చివరకు ఆమెకు ఆత్మహత్యే శరణ్యమనుకునేలా చేసిన గయ్యాళి అత్త కథ “అత్తపోరు”. ఇందులో భార్యను ఆదరంగా చూడాల్సిన భర్త కూడా ఆమెను అనాదరించడం విషాదం. అయితే కోడలు పోయిందన్న విచారం ఏ మాత్రం లేకుండా కుమారుడికి మళ్లీ పెళ్లి చేసిన అత్త తన ప్రవర్తనను ఏ మాత్రం మార్చుకోక రెండవ కోడలిని కూడా హింసించి ఆమె కూడా ఆత్మహత్య చేసుకునేలా చేస్తుంది. ఈ కథలోని ఇద్దరు కోడళ్లు అత్త, భర్తల రాక్షసత్వానికి బలైపోయిన అభాగినులు.

అలాగే ‘ధర్మపత్ని’, ‘భోగం మేళములు’, ‘చంద్రశేఖరుడు’ కథల్లో భర్త వ్యసనపరుడై, జూదరియె, వేశ్యాలోలుడై ఇల్లుగుల్ల చేస్తూ తమను శారీరకంగా, మానసికంగా ఎంతగా హింసిస్తున్నా నోరు మెదపకుండా “పతియే ప్రత్యక్ష దైవమని” భావించి, వారిని ఆదరించిన సాధ్వీమణులైన స్త్రీలను మనమీ కథల్లో చూడవచ్చు.

అయితే వీటికి భిన్నంగా చెడు సావాసాలతో, వ్యసనాలతో ఇంటిని, తనను నిర్లక్ష్యం చేసిన భర్తకు తన తెలివితేటలతో “ముల్లును ముల్లుతోనే తీయాలన్నట్లుగా” అతని మార్గంలోనే వెళ్లి బుద్ధి చెప్పిన ధీరమహిళ కథ “ధీర మానస”, “మత భేదము” కథ కూడా ఇలాంటిదే. అత్తగారి ఆరళ్లను మౌనంగా భరించినా తన భర్త ప్రాణాలను నిలబెట్టుకోవడం కోసం అదే అత్తగారిని ఎదిరించి గెలిచిన కోడలి కథ ఇది. అలాగే అనుమానపు భర్తను వదిలి వెళ్లిపోయి స్వశక్తితో ఎదిగిన మహిళ కథ “అత్తగారూరేదియో తెలుసుకుంటిరా”.

**లైంగిక హింస**

ఆడవారి అమాయకత్వాన్ని, అసహాయతను అలుసుగా తీసుకుని వారిని చెప్పుడు మాటలతో శారీరకంగా లొంగదీసుకుని మోజు తీరగానే మొహం చాటేసే మృగాల చేతిలో మోసపోయి చేజేతులా సంసారాలను, జీవితాలను ఛిన్నాభిన్నం చేసుకునే అభాగినుల జీవితాలకు దర్పణం లాంటివి “శాంత”, “గాయకురాలు” కథలు. ఈ కథలలో బంగారం లాంటి బ్రతుకును పరపురుషుల మోజులోపడి చేజేతులా నాశనం చేసుకుని ఇటు పుట్టింటికి, అటు మెట్టినింటికి దూరమై దుర్భర జీవితాలను గడిపిన స్త్రీల వేదనను చూడవచ్చు.

అలాగే “నా చిట్టితల్లి”, “గాయకురాలు”, “పొరబాటు” కథలలో కూడా ఒంటరి స్త్రీలను సమాజం ఎంత చులకనగా చూస్తుందో, మగపురుగులు వాళ్లను ఎలాగైనా లొంగతీసుకోవడానికి ఎంతటి నైచ్యానికి దిగజారుతారోనన్న విషయాలతో పాటు సమాజంలో నానాటికీ దిగజారిపోతున్న మానవీయ విలువలను కూడా గమనించవచ్చు.

SP Publications
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1,
2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

**ప్రేమ వివాహాలు**

స్త్రీ తనకు నచ్చిన వ్యక్తిని వివాహం చేసుకొనే స్వేచ్ఛను సమాజం ఇప్పటికీ కల్పించడం లేదు. ఇక ఆనాటి సమాజానికి ప్రేమ వివాహాలు ఒక విడ్డూరమే అనడంలో సందేహం లేదు. కానీ ఇటువంటి పరిస్థితులలో కూడా తమకు ఇష్టంలేని బలవంతపు పెళ్లి చేయాలనుకున్న పెద్దల నిర్ణయాన్ని కాదని తమదైన రీతిలో నిరసించి వాదనతోనో, బెదిరింపుతోనో, తెలివితేటలతోనో తమకు నచ్చిన వారితోనే తమ పెళ్లి జరిగేలా పంతం నెగ్గించుకున్న యువతుల తెగువను తెలిపేవి 'సుందరి', 'బాలామణి', 'సుశీల', ప్రేమ మహాత్మ్యము కథలు.

**ముగింపు**

ఈ కథలన్నిటినీ పరిశీలిస్తే 1926 ప్రాంతంలో రాయలసీమ స్త్రీల సాంఘిక, ఆర్థిక, రాజకీయ స్థితిగతులు ఏవిధంగా ఉన్నాయన్న విషయం అవగతమవుతుంది. తీవ్ర అణచివేతకు, వివక్షకు గురైన స్త్రీలు ఆచారాలు, కట్టుబాట్లు ముసుగులో స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు దూరంగా ఉన్నారన్న సంగతి ఈ కథలలో ప్రస్ఫుటమవుతుంది.

అయితే ఇంతటి అణచివేతకు గురౌతున్నప్పటికీ ఆ కాలం నుండీ కూడా స్త్రీలు తమ అస్తిత్వాన్ని కాపాడుకునేందుకు సమాజంతో తీవ్రంగా ఘర్షణ పడి ప్రతిఘటించిన వారున్నారన్న సంగతి మనం మరచిపోరాదు.

**ఆధార గ్రంథాలు**

1. రాయలసీమ తొలితరం కథలు : సేకరణ: డా॥ తవ్వా వెంకటయ్య
2. సీమకథా శిలాజాలు : ప్రచురణ: డా॥ తప్పెట రామప్రసాద రెడ్డి
3. మారుతున్న సమాజం మహిళలు : మల్లాది సుబ్బమ్మ

❖❖❖

SP Publications
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1,
2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

# క్రీడారంగంలో మహిళల పాత్ర

**టి. సందీప్ కుమార్, పరిశోధక విద్యార్థి, తెలుగు శాఖ, యోగి వేమన విశ్వవిద్యాలయం, కడప.**

సాధారణంగా క్రీడలను శారీరక ఆరోగ్యానికి, మానసిక ఉల్లాసానికి ఆడటం సాంప్రదాయం. ప్రాచీన కాలం నుండి మానవులు ఆటలు ఆడుతున్నారు. అప్పటి ముఖ్య ఉద్దేశ్యాలు ఆనందాన్ని పొందడం మరియు కాలక్షేపం. ఆధునిక కాలంలో క్రీడలు ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. ఆధునికులు క్రీడలను వృత్తిగా మార్చుకొని సమాజంలో గుర్తింపు పొందుతున్నారు. జానపదులు స్త్రీ, పురుషులకు వేరు వేరు ఆటలను ఏర్పరచుకున్నారు. స్త్రీలకు అన్ని క్రీడలు ఆడడానికి అనుమతి ఉండేది కాదు. ప్రపంచంలోని అన్ని మతాలు, సాంప్రదాయాలు స్త్రీలను అన్ని విధాలుగా నిర్లక్ష్యం చేశాయి. వారికంటూ కొంత స్వేచ్ఛ, కొన్ని హక్కులు ఉంటాయన్న విషయాన్ని విస్మరించాయి. పురుష ఆధిపత్యాన్ని పెంచి పోషించాయి. 18,19 శతాబ్ధాలతో ఈ పరిస్థితులను మార్చడం కోసం, స్త్రీలను జాగృతి చేయడం కోసం కొంత మంది ప్రముఖులు కృషి చేశారు. అలా భారతదేశంలో రాజారామమోహన్ రాయ్, జ్యోతిరావు పూలే, సావిత్ర బాయి పూలే వంటి వ్యక్తులు మహిళలపై జరిగే అన్యాయాలపై, అమానుషాలపై సామాజిక ఉద్యమాలు చేశారు. అప్పటి బ్రిటీష్ ప్రభుత్వం ద్వారా స్త్రీల వివాహ వయసు చట్టం, స్త్రీల పునర్వివాహ చట్టం వంటి స్త్రీల అభ్యున్నతి కోరే చట్టాలు తీసుకొనిరావడంలో కీలకలంగా వ్యవహరించారు.

20వ శతాబ్దంలో మహిళా సాధికారత అనే బహుళ ప్రచారం పొందింది. సాధికారత అనేది వ్యక్తుల మరియు వర్గాల ఆధ్యాత్మిక, రాజకీయ, సామాజిక, విద్య, లింగ, ఆర్థిక బలాలలో ప్రగతిని సూచిస్తుంది. అలాగే మహిళల సాధికారతలో భాగంగా క్రీడలు వనరులను కలిగి ఉండడానికి, వ్యూహాత్మక జీవితాన్ని ఎన్నుకోడానికి మహిళల సామర్థ్యాన్ని విస్తరించుకోదానికి ఉపయోగపడుతున్నాయి. ఇది సమాజంలో మహిళల ఆర్థిక, సామాజిక, రాజకీయ స్థాయిలను పెంపొందింప చేస్తుంది. నేడు మహిళా సాధికారత కోసం క్రీడలు మరియు శారీరక శ్రమలు దోహదపడేవిగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాయి.. మహిళలకు వివిధ రంగాలతో పాటు క్రీడలలోనూ సమాన అవకాశాలు కల్పించడం ద్వారానే మహిళా సాధికారత సాధ్యమవుతుంది.

దేశంలో స్త్రీ, పురుషుల మధ్య ఇంత వ్యత్యానం ఎందుకు ఉందో అర్థం చేసుకోవడం చాలా కష్టం. వేదాంతం అన్ని జీవులలో ఒకే స్పృహ ఉందని ప్రకటించిదని స్వామి వివేకానంద అభిప్రాయపడ్డారు.

ఆరోగ్యాన్ని, శ్రేయస్సును పెంపొందించడం, ఆత్మగౌరవాన్ని, సాధికారతను అందించడం, సామాజిక చేరిక మరియు ఏకీకరణను సులభతరం చేయడం, లింగ వివక్షను సవాలు చేయడం, నాయకత్వ సాధనకు అవకాశాలు అందించడం ద్వారా క్రీడలు బాలికలకు, మహిళలకు ప్రయోజనం చేకూరుస్తాయని క్రీడా పరిశోధన అభివృద్ధి సంస్థ తెలిపింది.

క్రీడలు దాదాపు ప్రతిదేశం యొక్క సంస్కృతిలో అంతర్భాగం. లింగ సమానత్వాన్ని కల్పించడానికి, మహిళా సాధికారతను సాధించడానికి క్రీడలు ఉపయోగపడతాయన్న విషయాన్ని విస్మరించబడింది. ఎందుకంటే క్రీడలు స్త్రీలు మరియు బాలికలకు తగిన లేదా కావాల్సిన సాధనంగా విశ్వవ్యాప్తంగా గుర్తించబడలేదు. ఇది చింతించదగ్గ విషయం.

**స్వతంత్ర భారతదేశ క్రీడారంగంలో మహిళలు:**

భారత దేశం గొప్ప చరిత్ర మరియు వారసత్వ సంపదలను కలిగి ఉంది. దీనిలో మహిళల భాగస్వామ్యం ఎంతో విలువైనది. మహిళలు విద్యావేత్తలుగా, రాజకీయ నాయకులుగా, కార్యకర్తలుగా, స్వాతంత్ర్య సమరయోధులుగా తమను తాము మలచుకున్నారు. ఈ క్రమంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నారు. పితృస్వామ్య వ్యవస్థ వారి పేర్లను అణచివేసే ప్రయత్నం చేసింది. స్వాతంత్ర్య అనంతరం మహిళా క్రీడామణులు వీటన్నింటిని దాటుకొని భారతదేశంలో క్రీడారంగ అభివృద్ధికి నడుంకట్టారు. ఈ ప్రయత్నం సాధారణ మగ దిగ్గజ క్రీడాకారులతో పోటికి సమానంగా నిలవగలిగింది.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తొలి నాళ్లలో కొంత మంది మహిళా క్రీడాకారులు క్రీడారంగంలో చేసిన కృషి అసామాన్యమైనది. సమాజంలోని ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొని అనేక మంది ఔత్సాహిక మహిళలకు ఆదర్శంగా నిలవగలిగారు. కాల క్రమంలో మహిళా క్రీడాకారిణులు సాధించిన విజయాలు మరింత మంది భారతీయ పేదకుటుంబాలలోని మహిళలకు, బాలికలకు స్ఫూర్తిని కలిగించాయి. ప్రస్తుతం భారతీయ మహిళలు దేశంలోని అన్ని రంగాలలో ప్రభావవంతమైన పాత్ర పోషిస్తున్నారు. అలాగే క్రీడారంగంలో కూడా విశేష ప్రతిభా పాటవాలను ప్రదర్శిస్తున్నారు. నేడు మహిళా సాధికారతకు క్రీడారంగం ఒక ముఖ్యమైన ఉదాహరణ. అందుకే ఆధునిక స్వాతంత్ర్య భారత దేశంలో క్రీడలు గొప్ప ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. అన్ని రంగాలలో వారిని ప్రోత్సహించే క్రమంలోనే క్రీడలలో కూడా ప్రోత్సహించడం జరిగింది. జరుగుతోంది. ఇందుకోసం ప్రభుత్వాలు, క్రీడా సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు తమతమ పాత్రను సమర్థవంతంగా పోషించగలుగుతున్నాయి. తత్ఫలితంగా క్రీడలలో మహిళల పాత్ర, భాగస్వామ్యం 1947 నుండి క్రమంగా వృద్ధి చెందింది. ప్రారంభంలో కొన్ని క్రీడలలోనే పాల్గొంటూ వచ్చిన మహిళలు ప్రస్తుతం దాదాపు పురుషులు ఆడే అన్ని క్రీడలు ఆడుతున్నారు.

ఇప్పుడు భారతీయ క్రీడారంగం మహిళల విజయానికి, ప్రగతికి గొప్ప మార్గం ఏర్పరచించింది. ప్రో స్పోర్ట్స్ డెవలప్మెంట్ వ్యవస్థాపకుడు సునిల్ గారు క్రీడలు సాధికారత యొక్క అత్యంత ప్రభావవంతమైన ఆయుధం అన్నాడు. క్రీడారంగంలో మహిళల ప్రాతినిధ్యం అనేది పూర్వపరాలను ఛేదించింది. మహిళలు తమ వాణిని వినిపించడానికి మార్గం సుగమం అయ్యింది. ఇలా భారతీయ క్రీడామణులు విజయాలను అధిరోహించి భారతదేశానికి ప్రపంచ పటంలో గొప్ప స్థానాన్ని ఏర్పరుస్తున్నారు. ఈ పరిణామాలు భారతీయ క్రీడారంగాన్ని, అందులోను మహిళల స్థానాన్ని మరింత ముందుకు తీసుకెళ్ళనున్నాయి.

**ముఖ్య క్రీడా కార్యక్రమాలలో మహిళల భాగస్వామ్యం:**

**ఒలంపిక్ క్రీడలు:**

ఒలంపిక్ క్రీడలలో భారతదేశం తన మొదటి పతకాన్ని 1900వ సంవత్సరంలో అందుకుంది. అయితే మహిళల భాగస్వామ్యాన్ని పరిశీలిస్తే స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1952 లో జరిగిన ఒలంపిక్ క్రీడలలో తొలిసారిగా నలుగురు మహిళా క్రీడాకారిణులు భారతదేశం తరపున పాల్గొన్నారు. ఆ సంఖ్య తర్వాత కాలంలో క్రమంగా పెరుగుతూ 2020 టోక్యో ఒలంపిక్ నాటికి 54 మంది స్త్రీలు వివిధ విభాగాలలో పోటిపడడం ఆనందించదగిన విషయం. ఒలంపిక్ పతాకం సాధించిన మొదటి భారతీయ క్రీడాకారిణి కరణం మల్లీశ్వరి. ఈమె 2000 సంవత్సరం వెయిట్ లిఫ్టింగ్‌లో కాంస్య పతకాన్ని సాధించింది. దీని తర్వాత 2012 లండన్ ఒలంపిక్ క్రీడలలో సైనా నెహ్వాల్ కాంస్య పతకాన్ని నెగ్గింది. అదే సంవత్సరంలో మేరీకోమ్ బాక్సింగ్‌లో కంచు పతకాన్ని పొందింది. 2016 రియో ఒలంపిక్ బ్యాడ్మింటన్ ఆటలో పి.వి. సింధూ వెండి పతకాన్ని సాధించి

చరిత్ర సృష్టించింది. ఆ ఒలంపిక్స్ లోనే సాక్షి మాలిక్ రెజ్లింగ్ లో కంచు పతకాన్ని గెలుచుకుంది. 2020 టోక్యో ఒలంపిక్స్‌లో సాయిఖోమ్ మీరాబాయి చాను వెయిట్ లిఫ్టింగ్‌లో వెండి పతకాన్ని గెలవగా, పి.వి. సింధూ బ్యాడ్మింటన్‌లో కంచు పతకాన్ని, లోవ్లినా బాక్సింగ్‌లో కంచు పతకాలను గెలుచుకున్నారు.

**పారా ఒలంపిక్స్:**

పారా ఒలంపిక్ వికలాంగుల కోసం నిర్వహించే ప్రపంచ స్థాయి క్రీడా కార్యక్రమం. ఇందులో 1968 నుండి భారతీయ క్రీడాకారులు పాల్గొంటున్నారు. 2016లో జరిగిన పోటీలలో దీపామాలిక్ షాట్‌పుట్ ఆటలో రజత పతకం సాధించి, పారా ఒలంపిక్ పతాకాన్ని గెలుచుకున్న మొదటి భారతీయ మహిళా క్రీడాకారిణిగా అవతరించింది. ఈమె తర్వాత 2020లో జరిగిన పారా ఒలంపిక్స్ రైఫిల్ షూటింగ్‌లో అవని లేఖా అనే క్రీడాకారిణి పది మీటర్ల ఎయిర్ రైఫిల్ స్టాండింగ్ లో బంగారు పతకాన్ని అలాగే 50 మీటర్ల షూటింగ్ కాంస్య పతకాన్ని సాధించింది. ఈ క్రీడలలో వ్యక్తిగత విభాగంలో బహుళ పతకాలు సాధించిన మొదటి మహిళగా గుర్తింపు పొందింది. ఇలా వీరు తమలో ఉండే లోపాన్ని బలంగా మార్చుకొని క్రీడారంగంలో రాణిస్తూ దేశ ప్రతిష్టను దశదిశల వ్యాపింప చేస్తున్నారు.

**కామన్వెల్త్ క్రీడలు:**

ఈ క్రీడల ప్రారంభంలో పురుషులు ఆధిపత్యం చెలాయించగా ప్రస్తుతం గత కొన్ని సంవత్సరాలుగా భారతీయ మహిళా క్రీడాకారిణులు తాము ప్రదర్శనలు మెరుగుపరచుకున్నారు. 1953లో జరిగిన క్రీడలు మహిళలు భాగస్వామ్యానికి ఒక మైలు రాయి. ఈ సంవత్సరంలోనే భారతదేశం తరపున మహిళల ప్రాతినిధ్యం ప్రారంభమైంది. 1978లో భారత బాడ్మింటన్ క్రీడాకారిణులు అమిఘీయా మరియు కన్యాల్ థాకర్ సింగ్ కామన్వెల్త్ పతకాన్ని గెలుచుకున్న మొదటి భారతీయ మహిళలు. ఈ సం॥లోనే ఎడ్మంటన్ మహిళల డబుల్స్‌లో కాంస్య పతకాన్ని గెలుచుకుంది. 2018 ఆస్ట్రేలియాలో జరిగిన కామన్వెల్త్ టేబుల్ టెన్నిస్‌లో ఎస్. మనికా బాత్రా నాలుగు పతకాలను సాధించింది. ఈ అంశాలు కామన్వెల్త్ క్రీడలలో భారతీయ మహిళల కృషిని తెలుపుతున్నాయి.

**కొన్ని ముఖ్య క్రీడలు – మహిళలు:**

**క్రికెట్:**

భారత దేశంలో అత్యంత ప్రేక్షకాదరణ ఉన్న ఆటలలో క్రికెట్ మొదటి ఆట. 1973లో ఉమెన్స్ క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఏర్పడింది. ఈ ఆటలో మహిళల జట్టును 1976 లో ఏర్పాటు చేశారు. ఇలా ఏర్పడిన భారత మహిళల జాతీయ క్రికెట్ జట్టు అదే సంవత్సరం వెస్ట్ ఇండీస్ తో మొదటి టెస్ట్ మ్యాచ్ ఆడింది. ఆ తర్వాత వడ్డే, టి-20 పార్మెట్లలో మహిళలు తమ సత్తా చాటారు. ప్రస్తుతం మహిళా క్రికెట్ జట్టు దేశంలో గొప్ప గుర్తింపును కలిగి వుంది. మొదటి టెస్ట్ మ్యాచ్ ను భారత మహిళల జట్టు కెప్టన్‌గా శాంతారంగ స్వామి వ్యవహరించింది. 2005 నుండి 2021 వరకు వివిధ ఫార్మెట్ల్‌తో కెప్టెన్ గా వ్యవహరించిన మిథాలీ రాజ్ విశేష సేవలను అందించింది. ప్రస్తుతం జట్టుకు హర్మన్ ప్రీత్ కార్ నాయకురాలుగా ఉంది. రిచా ఘోష్, షఫాలీ వర్మ, స్మృతి మందన వంటి ప్రతిభ కలిగిన మహిళా క్రీడామణులు జట్టులో ఉన్నారు. మహిళల (ప్రీమియర్ లీగ్ (wPL) ను దేశంలో BCCI – 2023లో ప్రారంభించడం మహిళల క్రికెట్‌లో గొప్ప పరిణామం. దీని ద్వారా మరింత మంది మహిళా ఆటగత్తెలకు మరిన్ని అవకాశాలు, గౌరవం లభించనున్నాయి.

SP Publications
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1,
2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

**కబడ్డీ:**

కబడ్డీ ఆట దేశీ ఆటల్లో ప్రధానమైన క్రీడా, భారత మహిళల జాతీయ కబడ్డీ జట్టు అంతర్జాతీయ కబడ్డీ క్రీడలో దేశం తరపున మహిళల ప్రాతినిధ్యాన్ని అందిస్తోంది. 1950లో ఆల్ ఇండియా కబడ్డి ఫెడరేషన్ ఏర్పడింది. మహిళల కబడ్డీ జట్టు 2000 సంవత్సరం నుండి విశేషంగా రాణిస్తోంది. 2005లో ఆసియా కబడ్డీ చాంపియన్ షిప్ ను కైవసం చేసుకుంది. 2012లో తొలి ప్రపంచ కప్‌ను పై గెలుచుకుంది. ఆసియా క్రీడలు, దక్షిణాసియా క్రీడలు వంటి క్రీడల పోటీలలో ఎన్నో విజయాలు సాధించారు. సాక్షి పుణియా, రందీంస్ కౌర్, కవితా ఠాకూర్, శైలజా జైన్ వంటి క్రీడాకారులు ప్రస్తుతం జట్టులో ఉన్నారు.

**బ్యాట్మింటన్ :**

భారతదేశంలో బ్యాడ్మింటన్ ఒక ప్రసిద్ధ క్రీడ. దేశంలో ఈ ఆట బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియాచే నిర్వహించబడుతోంది. దేశంలో ఈ క్రీడ ప్రజాదరణ పొందడంలోనూ, ప్రపంచ వ్యాప్తంగా మంచి విజయాలు సాధించడంలోనూ మహిళా బ్యాడ్మింటన్ క్రీడాకారిణుల కృషి విశేషమైనది. సైనా నెహ్వాల్ 2015లో భారత దేశం నుండి ప్రపంచ అత్యుత్తమ బ్యాడ్మింటన్ క్రీడాకారులలో మొదటి స్థానంను పొందింది. అలాగే ఒలంపిక్ క్రీడలో బ్యాడ్మింటన్ పతకం సాధించన మొదటి మహిళగా కూడా నిలిచింది. జ్వాలా సత్తా, అశ్విని పొన్నప్ప మాచికండ వీరు ఇరువురు డబుల్స్ లో విజయవంతమైన భాగస్వామ్యంగా పేరుపొందారు. ఈ ఆటలో అపర్ణపొపట్, యన్. సిక్కిరెడ్డి, పి.వి.సింధూ వంటి ప్రముఖ క్రీడాకారిణులు క్రీడారంగానికి తమ సేవలను అందిస్తున్నారు.

**క్రీడాకారిణులు – సవాళ్లు :**

మహిళలు క్రీడా ప్రాంగాణంలోనికి అడుగు పెట్టడానికి ముందు అనేక సవాళ్లను అధిగమించాలి. వాటిలో మొదటిది కుటుంబ సభ్యులను ఒప్పించి వారి అనుమతి తీసుకోవడం. కుటుంబం యొక్క సంస్కృతి, ఆర్థిక, సామాజిక పరిస్థితులను అధిగమించాలి. అలాగే సమాజం నుంచి ఎదురైయ్యే విమర్శలకు తట్టుకొని క్రీడారంగంలోకి ప్రవేశించిన మహిళలు ఆ రంగంలో మరిన్ని సవాళ్లు ఎదుర్కొవల్సి ఉంటుంది. మహిళలు క్రీడారంగంలో పురుష అధికారులు మరియు శిక్షణ ఇచ్చే మగ వారిలో కలసి పని చేయాల్సి ఉంటుంది. అలాంటి సందర్భాలలో కొంతమంది పురుషులు క్రీడాకారిణులను లైంగిక వేధింపులకు గురిచేస్తున్నారు.

ప్రస్తుతం దేశంలో ఇలాంటి సంఘటనే జరిగింది. భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్ భూషన్ శరణ్ సింగ్ మహిళా మల్లయోధులపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడనే ఆరోపణలపై ప్రముఖ భారతీయ రెజ్లర్లు 2023 జనవరి 18వ తేది నుండి నిరసనలు కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం ఈ సంఘటనపై విచారణ జరుగుతూ ఉంది. వీటితో పాటు క్రీడల నిర్వహణలో వనరుల కొరత, సౌకర్యాల లేమి, లంచగొండితనం, రాజకీయ జోక్యం వంటి అనేక సమస్యలను మహిళా క్రీడాకారిణులు ఎదుర్కొంటున్నారు. వీటన్నింటిని అధిగమించి ప్రపంచ దేశాలతో క్రీడారంగంలో పోటీ పడి పతకాలను సాధించి దేశ ప్రతిష్టను కాపాడుతున్నారు. అంతేకాక దేశంలో క్రీడారంగ అభివృద్ధికి తమ వంత పాత్ర పోషిస్తున్న మహిళా క్రీడామణులను గౌరవించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వారికి మన జోహార్లు.

**References:**

1. Games and sports: A Gateway of womend`s Empowerment In India
-Dr. Krishnedu pradhan

2. wikipedia

❖❖❖

SP Publications
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1,
2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

# ఓల్గా కథల్లో స్త్రీ పాత్రలు

**డా॥వి. కృష్ణవేణి, తెలుగు విభాగాధిపతి, శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ మరియు పి.జి. కళాశాల, తిరుపతి.**

'ఆధునిక కథా సాహిత్యంలో మహిళ' అనే అంశంలో రచయిత్రులుగా స్త్రీలకు సముచిత స్థానం లభించలేదని పేర్కొనవచ్చు. సనాతన సంప్రదాయాల ముసుగులో స్త్రీలను హైందవ ధర్మాలకు పరిమితం చేసింది సమాజం. విద్యావంతులైన స్త్రీలను వేళ్ళ మీద లెక్కపెట్టవచ్చు. ముందుకాలంలో మైత్రేయి, గార్గి, మొల్ల వంటి వారు బహుస్వల్పం.

తెలుగు సాహత్యం విషయానికి వస్తే తొలితెలుగు కవియిత్రి తాళ్ళపాక తిమ్మక్క. వీరు రచించిన 'సుబద్రా కళ్యాణం' స్త్రీ మనసుకు అద్దం పడుతుంది. కానీ ఈమె కంటే ముందు రచయిత్రులు లేకపోవటం శోచనీయం. రాజస్థానంలో కవయిత్రులకు ప్రాధాన్యత చాలా తక్కువ రంగాజమ్మ, ముద్దుపళనిలను తంజావూరు ప్రభువులు ఆదరించినా, వారికి వేశ్యలనే ముద్ర వుంది.

వీరేశలింగం, చిలకమర్తి మొదలగు సంఘ సంస్కర్తలు స్త్రీ విద్యను ప్రోత్సహించాలన్న సంకల్పంతో బాలికలకు ప్రత్యేక పాఠశాలలు ఏర్పరచడం శుభపరిణామం. క్రమంగా స్త్రీలు విద్య నార్జించినా సాహిత్య రంగంలో ప్రవేశించినవారు స్వల్పం. కొద్దిమంది ప్రయత్నించినా ప్రోత్సాహం కొరవడింది. అందుకు కారణం వీరి సాహిత్యంలో పసవుండదనే ప్రచారం.

పురుషాధిక్య సమాజం స్త్రీల సాహిత్యాన్ని చిన్న చూపు చూసింది. కానీ ఎనభయ్యవ దశకంలో ఈ స్థితి మెరుగుపడింది. వాసిరెడ్డి, మాదిరెడ్డి, యుద్దనపూడి, ఆరికెపూడి కౌసల్యాదేవి, శ్రీదేవి...వంటి రచయిత్రులు నవలా సాహిత్యంలో అగ్రస్థానానికి దుసుకువెళ్ళారు. పురుషులు సైతం స్త్రీల పేర్లతో రచనలు చేసేవారంటే ...రచయిత్రుల ప్రతిభా పాటవాలు ఏ స్థాయిలో వుండేవో అర్థం చేసుకోవచ్చు.

1975వ సం॥ను రచయిత్రుల మార్గానికి గొప్పమలుపుగా పేర్కొనవచ్చు. ఐక్యరాజ్యసమితి ఈ సం॥ను 'అంతర్జాతీయ మహిళా సంవత్సరం' అని ప్రకటించింది. స్త్రీల జీవితాలలోని లోటును పూరించడానికి ఒక్క సంవత్సర కాలం సరిపోదని తలచి తిరిగి 1976–1985 వరకూ అంటే పది సంవత్సరాల కాలాన్ని మహిళా దశాబ్దంగా ప్రకటించారు.

ప్రపంచ వ్యాప్తంగా స్త్రీలోకానికి వచ్చిన చైతన్యం తెలుగు సాహిత్యానికి ప్రాకింది. విద్యావంతులయిన స్త్రీలు 'స్త్రీవాదం' సాహిత్యానికి పునాదులు వేసి ఉత్సాహంతో ముందుకు నడిపించారు. కవయిత్రులు, రచయిత్రులు వివిధ సాహిత్య ప్రక్రియల ద్వారా స్త్రీల సమస్యలను ధైర్యంగా సమాజం ముందుకు నడిపించారు. కవయిత్రులు, రచయిత్రులు వివిధ సాహిత్య ప్రక్రియల ద్వారా స్త్రీల సమస్యలను ధైర్యంగా సమాజం ముందుంచారు. "ఆకాంలో సగం" అంటూ పితృస్వామ్య సమాజంలోని అణచివేత ధోరణులను బట్టబయలు చేసారు.

రంగనాయకమ్మ, మల్లాది సుబ్బమ్మ, కె. రామలక్ష్మి, అబ్బూరి ఛాయాదేవి... మొదలయిన రచయిత్రులు ఈ ధోరణులను కొనసాగించారు. ఆధునిక కాలం రచయిత్రులు ఓల్గా, జయప్రభ, పాడిబండ్ల రజని, కొండేపూడి నిర్మల, పి. సత్యవతి, కుప్పిలి పద్మ, ప్రతిమ ... వంటి రచయిత్రుల కృషి అమోఘం.

వీరిలో రచయిత్రి ఓల్గా స్త్రీవాద సాహిత్యం విభిన్నమైనది. కవిత్వం, కథ, నవల, వ్యాసం, విమర్శ, అనువాదం మొదలయిన వివిధ సాహిత్య ప్రక్రియల ద్వారా స్త్రీల సమస్యలను తనదైన శైలిలో అందించారు.

ఓల్గా కథా సంకలనం 'విముక్త' భిన్నమైనది. రామాయణంలో పురుషుల దౌష్ట్యానికి బలైన అహల్య, శూర్పణఖ, రేణుకా దేవి, ఊర్మిలలు…సీతతో జరిపే సంభాషణలు కథాంశం.

ఇందులో ఐదు కథలున్నాయి.

1. సమాగమం
2. మృణ్మయ నాదం
3. సైకత కుంభం
4. విముక్త
5. బంధితుడు

**సమాగమం:** ఈ కథలో శ్రీరాముని వలచి రామలక్ష్మణుల చేత ముక్కు, చెవులు పోగొట్టుకున్న శూర్పణఖ వేదన కథావస్తువు.

వాల్మీకి సంరక్షణలో పెరుగుతున్న లవకుశులు అరణ్యంలో సుందరమైన తోటను గుర్తిస్తారు. యజమానికి ముక్కు, చెవులు లేవని ఎవరో కత్తరించినట్లున్నాయని సీతతో అంటారు.

శూర్పణఖను రాముడు అవమానిస్తే, రావణుడు సీతనపహరించి, రాముని మీద ప్రతీకారం తీర్చుకోవాలనుకున్నాడు. పురుషుల పగలూ, ప్రతీకారాలూ తీర్చుకోవటానికేనా స్త్రీలున్నది? – అని రచయిత్రి ప్రశ్న.

రావణుడి చెల్లెలని తెలియకపోతే రామలక్ష్మణులు శూర్పణఖనట్లా చేసేవారు కాదు. రావణుని రెచ్చగొట్టాలనే రాముడి అభిమతం. అతనితో కయ్యానికి కారణం వెతుకుతున్న రాముడి అన్వేషణ శూర్పణఖ వల్ల నెరవేరింది.

అదంతా రాజకీయం అంటూ రామరావణులు యుద్ధానికి సీత, శూర్పణఖలను పావులుగా వాడుకున్న విధానాన్ని వివరించారు రచయిత్రి.

కుమారులు ద్వారా శూర్పణఖ ఉద్యానవనానికి చెరుకుంటుంది సీత. ఆమెను చూసిన శూర్పణఖ ….

"సీతా….అంటే శ్రీరామచంద్రుని……"

శూర్పణఖ మాటలను మధ్యలనే ఆపేసిన సీత

"నేను సీతను! జనకుని కుమార్తెను! జానకిని! భూపుత్రికను" అంది అభిమానంతో.

ఈ సంభాషణల వల్ల తన వ్యక్తిత్వ గుర్తింపు మాత్రమే కొరకునే సీత మానసిక ఉన్నతిని తెలిపారు రచయిత్రి.

కురూపి ఆకారాన్ని భరించడానికి పడిన వేదనను శూర్పణఖ వివరిస్తూ… "… జీవితాన్ని ఎదుర్కోవటంలోనే రాటు దేలాను. అందానికి అర్థం తెలుసుకోవటంలోనే ఆనందాన్ని పొందగలిగాను… విరూపమైన తొలిరోజులలో బతుకు దుర్భరంగానే ఉండేది… నేనొక నడిచే అగ్ని పర్వతాన్నయ్యాను….

ముక్కు ఎలా వుండాలని ఆ ఈశ్వరుడు సృష్టి ప్రారంభంలో తలచాడో అటువంటి ముక్కు నాదని నాకెంతో గర్వం… ఆ ముక్కును కోల్పోవటమంటే ఏమిటో నాకు తప్ప మరెవరికీ అర్థం కాదు…' అని ఆమె పడే వేదన చదువరుల గుండెను ద్రవింపచేస్తుంది.

"సాఫల్యానికి అర్థం పురుషుని సాహచర్యంలో లేదని గ్రహించాను" అంటూ శూర్పణఖ పలికిన వివేక, గాంభీర్యమాటలు ఆలోచింపజేస్తాయి.

సీత, శూర్పణఖల సమాగమం ద్వారా ఓల్గా వివరించిన అంశం... త్రేతాయుగ కాలం నుండి స్త్రీమనసుకు పురుషులు ప్రాధాన్యం ఇవ్వకపోవటం, రాజకీయ చదరంగంలో వారిని పావులుగా వాడుకున్న వైనం.

**మృణ్మయ నాదం:**

ఈ కథలో అహల్య తన ఆవేదనను వివరిస్తుంది. భూపుత్రిక సీతకు, 'నాగలి దున్నని భూమి' అనే అర్థం వచ్చే అహల్యకు, సీతకు పోలికను చూపారు రచయిత్రి.

సీత అహల్య గురించి రాముడి ద్వారా వింటుంది. సౌశీల్యం లేని మనిషిగా రాముడు చెబుతాడు. తరువాత కౌసల్య నడిగి తెలుసుకుంటుంది సీత. కౌసల్య ఆమె గురించి చెబుతూ.

"... మహర్షి ఆమెను పరిత్యజించాడు. అహల్య జరిగింది తెలుసుకొని స్థాణవే అయింది. చలనం లేని శిలే అయింది. మన లోకంలోనే లేకుండా, ఇల్లూ వాకిలీ లేకుండా, ఏండా! వాన, చలి తేడా తెలియకుండా ఆ అడవిలో ఉంటోంది. ఎవరికీ కనపడదు." అంటూ స్త్రీ వేదనను స్త్రీలు అర్థం చేసుకోగలరని వివరించారు రచయిత్రి.

రాముడితో కలిసి అరణ్యవాసంలో వున్నపుడు అహల్య తారాసపడుతుంది సీతకు! ఇంద్రుడు మహర్షి రూపంలో వచ్చినపుడు, అతను తన భర్త కాదన్న విషయం 'తెలుసా! తెలియదా!' అనే అంశాన్ని కనుక్కోవాలనుకుంటుంది సీత. సత్యమేమిటో చెప్పమంటుంది.

అందుకు అహల్య...

"ఎవరి సత్యం వారిది. సత్యాసత్యాలు నిర్ణయించగల శక్తి ఈ ప్రపంచంలో ఎవరికైనా వుందా?" అంటూ వేదన పడుతుంది.

రావణుని సంహరించిన రాముడు సీతను శీల పరీక్షను కోరిన సమయంలో సీతకు అహల్య మాటలు గుర్తుకువస్తాయి.

"విచారణ జరపడమంటే... అపనమ్మకమే కదా... అంతకంటే ఏదో ఒక నమ్మకమే నయంకదా!" అంటూ నమ్మకం, అపనమ్మకంల మధ్య జరిగే సంఘర్షణల కోసం స్త్రీల శీలంపై జరిపే విచారణను సునిశిత వ్యాఖ్యలతో వివరించారు. రచయిత్రి.

శ్రీరాముడు నెలలు నిండిన సీతను అరణ్యాలపాలు చేసినపుడు, అహల్యను చూడాలనుందని వాల్మీకిని సీత కోరుతుంది. ఆమెను పిలిపిస్తాడు.

అహల్య, సీతల మధ్య జరిగే సంభాషణలు తాత్త్విక ప్రాధాన్యత కలవి.

అహల్య సీతతో...

"...నువ్వంటే నువ్వే... శ్రీరాముని భార్యవు మాత్రమే కాదు. అంతకు మించినది. అసలైనది నీలో వుంది. అదేమిటో తెలుసుకోవాలని స్త్రీల కెవరూ చెప్పరు. పురుషులు అహం ఆస్తులలో, ప్రతాపాలలో, విద్యలో, కులగోత్రాలలో వుంటే ఉంటుంది. ఆ అహంకారాన్ని దాటాలని స్త్రీల కెవ్వరూ చెప్పరు. విశాల ప్రపంచంలో తాము భాగమని గుర్తించరు. ఒక వ్యక్తికి, ఒక ఇంటికి, ఒక వంశ గౌరవానికి పరిమితమవుతారు..." అంటూ పలికిన మాటలు స్త్రీలకు మార్గదర్శకాలు.

లవకుశులను తన పుత్రులుగా రాముడు అంగీకరించి, సీతను రాజ్యానికి రమ్మన్నపుడు, సీత తిరస్కరించి తల్లిని చేరడాన్ని రచయిత్రి సమర్థించారు.

"సీత సహాయం లేని రాముడు జీవితంలో మొదటిసారి ఓటమిని రుచి చూశాడు. బయటి నుంచి వచ్చే

ఆధారానికి లొంగని సీత, తన లోపల తన మీద తనకున్న అదికారపు శక్తిని మొదటిసారి సంపూర్ణంగా అనుభవించింది” అంటూ సీత అత్మస్థైర్యాన్ని వివరించారు.

**సైకత కుంభం:**

మరో విభిన్నమైన కథాంశం 'సైకతకుంభం', ఇందులో పరశురాముని తల్లి రేణుకాదేవి ముఖ్యపాత్ర. ఈమె అడవిలో అందమైన కుండలు చేస్తూ జీవనం సాగిస్తూ ఉంటుంది.

అరణ్యవాసంలో జలపాతం వద్ద రేణుకాదేవితో సీతకు పరిచయం అవుతుంది. ఆమె తన కుటీరానికి పిలుస్తుంది. రాముని అనుమతితో వస్తానంటుంది సీత. రాముడు అనుమతించడని, పురుషుల స్వభావం తనకు తెలుసునని చెబూతూ…

“భర్తల గురించి కుమారుల గురించీ నాకు తెలిసినట్లు మరెవరికీ తెలియదు”. అంటూ దగాపడ్డ హృదయంతో పలుకుతుంది రేణుకాదేవి.

కుండలు తెచ్చుకుంటాని రామునితో చెప్పి రేణుకాదేవి కుటీరానికి సీత వెళుతుంది. అక్కడవున్న శిల్పాలలో ఒంపుసొంపుల సౌందర్యం కంటే హుందాతనం, బలం, నిగ్రహాన్ని కలిగి వుండటం సీతను ఆశ్చర్యపరుస్తుంది. ప్రత్యేకమైన 'సైకత కుంభం' ను సీతకు బహూకరిస్తుంది రేణుకాదేవి. అది ఇసుకతో చేసినది. దాని ప్రత్యేకతను వివరిస్తూ…

“ఈ కుండ చేయటానికి ఎంతో ఏకాగ్రత కావాలి. నా ఏకాగ్రత గురించి తెలియని వాళ్ళంతా నా పాతివ్రత్యంతో యిసుక కుండలను తయారు చేస్తున్నాననుకుంటారు. నా పాతివ్రత్యానికేమి లోపం లేదు కనుక అనుకోనిమ్మని నేను ఊరుకుంటాను.” అంటుంది.

“ఆ చావు బతుకుల పోరాటంలో ఎన్నో ప్రశ్నలు! భర్త, కుమారులు అనే బంధాలు స్త్రీలకు అవసరమా? అని– అవసరం లేదనుకుని నేను వారందరి నుంచే దూరంగా వచ్చేశాను. నా విద్యతో బతుకుతున్నాను…” అంటూ తన వేదనను సీతకు వివరిస్తుంది రేణుకాదేవి.

తన భర్త జమదగ్ని గురించి తెలుపుతూ… “ఎంత జ్ఞానం సంపాదించినా భార్య పాతివ్రత్యంపై పట్టువదలని ముక్షువులు…” అంటూ పురుషుల స్వభావాన్ని వ్యంగ్యంగా రేణుకాదేవి పాత్రద్వారా వివరించారు ఓల్గా.

కానీ మన భారతీయ సంస్కృతిని చాటే పటిష్టమైన కుటుంబ వ్యవస్థ, వివాహ సంప్రదాయాన్ని రచయిత్రి విమర్శించడం ఎన్నదగిన అంశం కాదు.

శ్రీరాముని ఆహ్వానాన్ని వివరిస్తూ వాల్మీకి … “అమ్మా రాముడు నిన్ను సభకు వచ్చి సభకులందరి ముందూ, సత్యం పలకమన్నాడు. ఆపే నీవిక పట్ట మహిషివి, తర్వాత వీరమాతవు, రాజమాతవు” అంటాడు.

“నాకంత అవసరమా?” అంటూ సీత పలికే మాటల ద్వారా 'ఈ అణచివేత నింక సహించనూ' అనేది సీత నిర్ణయమని తెలియజేసారు రచయిత్రి.

**విముక్త:**

ఈ కథలో ఊర్మిళ మానసిక పరివర్తనను తెలుపుతుంది.

తనతో ఒక్క మాటయినా చెప్పకుండా తన అనుమతి లేకుండా, లక్ష్మణుడు తనను వదిలి వెళ్ళడం ఊర్మిళను విస్మయానికి గురిచేస్తుంది. పద్నాలుగు సంవత్సరాలు గదిలోనే బందీ అయి ఉండిపోతుంది.

అరణ్యవాసం పూర్తిచేసుకొని తనను కలవడానికి వచ్చిన సీతతో ఊర్మిళ…

“…సర్వ దుఃఖాలకూ మూలం అధికారమేనక్కా… నేను ఎవరి అధికారానికీ లొంగను నా అధికారంతో ఎవరినీ బంధించను! అప్పుడే నన్ను నేను విముక్తం చేసుకున్న భావన! నాలో ఇక ఒకే ఆనందం! గొప్పశాంతి! ఏంతో ప్రేమ! ఎంతో ప్రేమ! అందరి మీదా జాలి… పద్నాలుగేళ్ళ సత్యశోధనలో నే చేసిన గొప్ప తపస్సును

నిద్ర అనుకున్న వాళ్ళకు నా మాటలు అర్థం అవుతాయా?" అంటూ ఊర్మిళ పలికిన తాత్త్విక భావాల ద్వారా రమణ మహర్షి బోధనలు గుర్తుకు తెచ్చేలా చేశారు రచయిత్రి.

సీత శ్రీరాముని పిలుపును తిరిస్కరించి తల్లిని చేరిన విధానాన్ని తెలుపుతూ...

'శాంతస్మిత వందనంతో పిల్లల నుంచి కూడా విముక్తరాలై తానెక్కడ నుంచి వచ్చిందో అక్కడికి ప్రయాణమైంది', అంటూ వివరించారు.

**బంధితుడు:**

ఈ కథ శ్రీరాముని వ్యథను తెలియజేస్తుంది. ఆర్య ధర్మాలను పాటించే క్రమంలో సీతను దూరం చేసుకున్న వైనం గురించి రాముడు పడే మనోవేధన ఇందులో కథాంశం.

అరణ్యవాసంలో కూడా రాముడికి ఆదేశాలు వచ్చేవి. వాటి గురించి శ్రీరాముడు ఆలోచిస్తూ.

'అప్పుడప్పుడూ అయోధ్య నుంచి ఆదేశాలు! ఆర్య సామ్రాజ్య విస్తరణ గురించి, సుగ్రీవునితో స్నేహం, రావణునితో వైరం తప్పనిసరి అనే ఆదేశాలు. సందర్భం కుదరాలిగదా అనుకునే వాడు తాను! శూర్పణఖ వచ్చిన రోజు సందర్భం వచ్చింది. ఆ రోజు తను రాజధర్మం నిర్వర్తించాడు..' అంటూ శూర్పణఖను అవమానించడం యుద్ధం కొరకు మాత్రమేనంటాడు రాముడు.

పుత్రులను స్వీకరించిన తర్వాత సీత రాజ్యానికి వస్తుందో రాదోనని ఆలోచిస్తూ... '...తను కూడా ఎప్పటిలాగే సీతకు మరింత దుఃఖాన్ని మిగిల్చాడు... సీతరాదు! ఈ ప్లిలలను తనకప్పగించి తను విముక్త రాలవుతుంది. నేను రఘువంశ వారసులను తయారు చేసిన తర్వాత గాని విముక్తుడు కాలేదు' అంటూ సీత గురించి దుఃఖిస్తాడు.

రామాయణంలోని స్త్రీలు విముక్తులు కావడానికి కారణమయిన వేదనలనే ఇతివృత్తంతో కల్పిత కథాంశంగా 'మిముక్త' కథల సంపుటిని అందించారు ఓల్గా. ఇతిహాసమయిన రామాయణ కథ ఔనత్యానికి భంగం కలుగకుండా పాత్రలను మలచిన తీరు ప్రశంసనీయం. పురుషాధిక్యత, పితృస్వామ్య సమాజ తీరుతెన్నులు, అణచివేత వంటి అంశాలను సున్నితంగా అందించారు. స్త్రీలకు అవసరమయిన మానసిక పరిపక్వత, తనకు తానుగా గుర్తింపు అనే అంశాల ప్రాధాన్యతను విశధీకరించారు.

2015లో వ్రాసిన ఈ విముక్త కథల సంపుటికి ఓల్గా గారు కేంద్ర సాహిత్య అకాడమి అవార్డును అందుకున్నారు.

ప్రాధన్యంలేని పాత్రలుగా రామాయణంలో వున్న స్త్రీ పాత్రలకు అధిక ప్రాముఖ్యత కల్పించారు సీత 'విముక్తి' కి వారే కారణాలంటూ కథలను మలచారు. ఓల్గా స్త్రీ వాద రచయిత్రిగా తమస్థానానికి ఈ కథాసంపుటి ద్వారా చెరగని ముద్రవేశారు.

**ఆధార గ్రంథాలు:**

1. నీలిమేఘాలు – కవితాసంకలనం – అస్మిత ప్రచురణలు
2. విముక్త – కథల సంపుటి – ఓల్గా – స్వేచ్ఛా ప్రచురణలు
3. నూరేళ్ళ తెలుగు కథ – విశాలాంధ్ర ప్రచురణలు
4. తెలుగు కథకులు కథనరీతులు – సింగమనేని నారాయణ – విశాలాంధ్ర ప్రచురణలు

❖❖❖

SP Publications
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1,
2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

# స్త్రీవాద భావనలు – కొత్త ఆలోచనలు – సాహిత్యం

**కె.ఎస్. అన్నపూర్ణాదేవి, తెలుగు అధ్యాపకురాలు, శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మీ మహిళా కళాశాల, రాజమహేంద్రవరం.**

స్వేచ్ఛా సమానత్వాలకోసం భారతీయప్రజ సాగించిన ఉద్యమం ఒక ఫలరూపాన్ని తీసుకొన్న సంవత్సరం 1947. వారి వారి ప్రత్యేక ప్రయోజనాలను, ఆంక్షలను వర్తమాన వాస్తవంగా చేసుకోవాలని స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న అనేక ప్రజాసమూహాలు, స్వతంత్ర భారత రాజ్యాంగ వ్యవస్థ తమ అభివృద్ధికి, అభ్యుదయానికి ఇస్తున్న హామీని గురించి పునర్విచారణకు పూనుకొంటున్న సందర్భం అది. పీడిత ప్రజా సమూహాలలో ఒక భాగమైన స్త్రీల ఆకాంక్షలు ఎలా పరిణమిస్తూ అభివ్యక్తమవుతున్నాయో తెలుసుకోవలసిన అవసరం ఉంది.

స్త్రీల అభివృద్ధిని, అభ్యుదయాన్ని ఆకాంక్షిస్తూ నిర్మించబడిన సంస్కరణోద్యమం, భారత స్వాతంత్ర్యోద్యమం ఒక నిర్దిష్ట రూపాన్ని తీసుకొనేనాటికే ఉంది. అది స్వాతంత్ర్యోద్యమంలోకి అధిక సంఖ్యలో స్త్రీలను సమీకరించటానికి తోడ్పడింది. ఈ పరిస్థితి దేశ స్వాతంత్ర్య సమస్యను ప్రధానమైనదిగా ముందుకు తెచ్చి, స్త్రీల సమస్యను అప్రధానం చేసింది. స్వతంత్ర రాజ్య వ్యవస్థలో తమ అభివృద్ధికి సంబంధించిన ఆలోచనలు, ఆచరణలు మరింత ప్రాధాన్యతను, ప్రత్యేకతను సంతరించుకొంటాయని స్త్రీలు ఆశపడ్డారు. నిరీక్షణలో మిగిలింది నిరాశ, అసంతృప్తి. ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వ వ్యవస్థలన్నింటిలోను స్త్రీలు ఈ నిరాశనే చవిచూశారు. అసంతృప్తినే అనుభవించారు.

స్త్రీ, పురుష సమానతను అన్ని ప్రభుత్వాలు వాగ్దానం చేసాయేగానీ, ఆచరణ వాస్తవం చెయ్యలేదన్న చైతన్యం నుంచి స్త్రీలు తమ గురించి, తమ చుట్టూ ఉన్న సమాజం గురించి కొత్త భావనలు చెయ్యడం మొదలుపెట్టారు. ఈ భావనల సమాహార సారాంశరూపమే స్త్రీవాదంగా అభివృద్ధి చెందింది.

లైంగిక అసమానతకు వ్యతిరేకత స్త్రీవాద ప్రధానాంశం. దీనికి మూలకారణం పితృస్వామ్యాన్ని గుర్తించటం కొనసాగింపు. పితృస్వామ్య నిర్మాణరూపాలైన కుటుంబం, మతం తదితర వ్యవస్థల స్వభావాల్ని గుర్తించి బయటపెట్టి తలపడటం దాని అంతిమ ఫలితం. స్త్రీలు మనుషులుగా కాక లైంగిక వస్తువులుగా చూడబడుతున్నారని గుర్తించి, తల్లులుగానో, భార్యలుగానో కాక జనంలో జనంగా కనబడాలని, నిలబడాలని ఆశించడం స్త్రీవాద సిద్ధాంతంలో భాగం. స్త్రీలు అవసరాలకు, అవకాశాలకు ఆకాంక్షలకు కూడా సరిపోయే విధంగా సాంఘిక నిర్మాణాలను వ్యవస్థలను కొత్తగా అంటుగట్టి అభివృద్ధి పరచటం ద్వారా స్త్రీపురుష సమానతను సాధించటం దీని లక్ష్యం.

సంవత్సరాలు గడుస్తున్నా స్త్రీ అభివృద్ధికి, అభ్యుదయానికి కావలసిన ఉద్యమాలు స్త్రీ పురుష సమానతకు అభివృద్ధి నమూనాలను అందించలేకపోతున్నాయి. ఈ స్థితిలో చదువుకున్న మధ్యతరగతి స్త్రీ జనం అస్తిత్వ అన్వేషణలో పడ్డారు. అన్వేషణకు తగిన విధంగా అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో స్త్రీవాద భావనలు వారిని ఆకర్షించాయి. కొత్త ఆలోచనలకు దారితీసాయి. తెలుగులో ప్రత్యేకించి సాహిత్యసృజన రంగాన్ని అనన్యంగా ప్రభావితం చేసాయి. ఫలితంగా స్త్రీలు తమను గురించి తాము ఆలోచించుకొనటంలో గుణాత్మకమైన పరిణామం వచ్చింది. స్త్రీల గురించి పురుషుల ఆలోచనలోనూ ఈ పరిణామ ప్రభావాలున్నాయి.

స్త్రీల గురించి స్త్రీలు, స్త్రీల గురించి పురుషులు స్త్రీవాద భావనల ప్రభావంతో చేసిన ఆలోచనలలో నాలుగు ధోరణులు కనిపిస్తాయి. మొదటిది ఉనికిని గురించిన ఆలోచనలు. తమను తాము కేంద్రంగా చేసుకొని ఆలోచించటం ప్రధానంగా కనబడుతుంది. భావపరంగా తనేమిటి? అన్న ప్రశ్నతో తనను తాను వెతుక్కొనడానికి

సంబంధించిన ఆలోచనలు, తన ఉనికికి మొదటి గుర్తు అయిన శరీరం ద్వారా తనను తాను తెలుసుకొనడానికి, పునర్నిర్వచించుకొనడానికి చేసిన ఆలోచనలు ఇందులో భాగం. కుటుంబ సంబంధాలలో తానేమిటి అన్న ప్రశ్నతో వాస్తవానుభవంమీద చేసిన ఆలోచనలు కుటుంబంలో తన స్థానాన్ని పునర్నిర్వచించుకోనటానికో, పునర్నిర్మించుకొనటానికో చేసిన ఆలోచనలు రెండవ ధోరణికి చెందినవి. కుటుంబం నుండి బయటకు వస్తే సమాజంలో తమ గురించి అనుకొనేవాటికి ఆచరించేవాటికి స్పందిస్తూ తన గురించి తాను చేసిన ఆలోచన మూడవ ధోరణికి సంబంధించినది. ఈ మూడు ఆలోచనాధోరణలులలో కూడా ప్రధానాంశం తన గురించి లేదా స్త్రీ గురించి – అది ఉనికికి సంబంధించి కావచ్చు, శరీరం గురించి కావచ్చు, కుటుంబంలో స్థానం గురించి కావచ్చు, సమాజంలో స్థానం గురించి కావచ్చు – ఇతరులు అనుకుంటున్న దానిని, ఇతరులు నిర్మించిన వ్యవస్థలను, భావజాలాన్ని విమర్శకు పెట్టడం ప్రధానాంశం. నాలుగవ ఆలోచనాధోరణి సమాజాన్ని, సామాజికాంశాలను, సామాజిక సమూహాలను తాను చూసే పద్ధతికి, ఆచరణకు సంబంధించి. ఈ నాలుగు రకాలైన ఆలోచనలను విడివిడిగానో, కలగాపులంగానో ప్రతిఫలిస్తూ వచ్చిన సాహిత్యమే స్త్రీవాద సాహిత్యం.

పిల్లలకు తల్లిగానో, భర్తకు భార్యగానో, ఒక ఇంటికి పర్యాయవాచిగానో తప్ప స్త్రీకి స్వంత ఉనికి స్వీయ స్పృహ లేకుండా పోయాయన్న ఆలోచన, ఆందోళనల నుండి వచ్చింది ఈ సాహిత్యం. దీనికి ప్రాతినిధ్యం వహించగల కథలు రెండు. ఒకటి 'ఇల్లలకగానే' పండగౌనా! – పి.సత్యవతి గారు రాసిన కథ. రెండవది 'ఆమె ఇల్లు'. ఇది కవనశర్మ రాసిన కథ. ఆలోచనలకది ప్రారంభం. ఆచరణకిది ఒక ముందడుగు. ఇంటి చాకిరిలో పడి తన పేరే తాను మరచిపోయిన ఇల్లాలిలో తన పేరేమిటో తెలుసుకోవాలన్న తపన మొదలుకావటాన్ని 'ఇల్లలకగానే' కథ చూపించింది.

ఒక ప్రత్యేకమైన పేరు, ప్రత్యేకమైన జీవితం, అభిరుచి ఉన్న మానవ వ్యక్తి అన్న చైతన్యాన్ని పొందటం వరకు సాగిన ప్రస్థానాన్ని సూక్ష్మరూపంలో ఆవిష్కరించింది. 'ఇల్లలకగానే' కథ.

తానెవరో తెలిసిన దానికి పరిణామం తన ఉనికిని నిరాకరించే శక్తులతో సంఘర్షణ. 'ఆమె ఇల్లు' కథ. తనది కాని ఇంట్లో తనదికాని జీవితాన్ని జీవించటం కంటే ఆత్మహత్యాసదృశమైన పని మరొకటి లేదని తన జీవితాన్ని తన ఇంటిని తాను నిర్మించుకొనటానికి పూనుకొంటుంది. ఈ రెండు కథలు కూడా స్త్రీల స్వీయ స్పృహను గురించిన చైతన్యాన్ని వాస్తవ జీవితానుభవాల ప్రాతిపదిక మీద అతి సహజంగా, సాధారణంగా అసాధారణరీతిలో చిత్రించాయి. ఒక కొత్త ఆలోచన వస్తువులోనే కాక కథనశిల్పంలో కూడా ఎంత మార్పును తీసుకురాగలదో తెలుసుకోడానికి ఉదాహరణగా చెప్పుకోదగిన కథలివి.

స్త్రీల ఉనికికి సంబంధించిన అన్వేషణకు, నిర్ధారణకు ప్రాతినిధ్యం వహించేవే అస్మిత లాంటి కవితలు కూడా. స్త్రీగా ఉండటమంటే యవ్వనం కాదు, పురుషుడితోటి సంబంధంలోని అనుభవమూ కాదు, తల్లి కావటమూ కాదు, ఇల్లాలు కావటమూ కాదు. ఇవన్నీ కాదని తెలుసుకున్నప్పుడే అహం గురించిన జ్ఞానం కలిగేది. ఆ జ్ఞానం వైపుగా ఆలోచనలను కదిలించటం, పదునెక్కించటం స్త్రీవాద కవిత్వం చేసిన పని.

ప్రాచీన సాహిత్యంలో స్త్రీల శరీరం అంగాంగం వర్ణితమైంది. సంయోగ వియోగ శృంగార వర్ణనలలో స్త్రీల శరీర స్పందనలు – అనుభవం కూడా ప్రబంధ వస్తువై కనబడుతుంది. అయితే ఇక్కడ వచ్చిన మార్పల్లా స్త్రీల శరీరం గురించి, అనుభవం గురించి స్త్రీలు చెప్పుకొనటం – ఆ క్రమంలో కఠోరంగాను, స్త్రీల శరీరానుభవాలు అనుభూతులు సాహిత్య వస్తువులయ్యాయి. రుతుస్రావ సందర్భం, సంభోగ సందర్భం, ప్రసవ సందర్భం – ఈ మూడు దశలలోను స్త్రీలకుండే అసౌకర్యం అభద్రత, అనుభవం, భయం, బాధ – ఇవి కవితా వస్తువులయ్యాయి. రహస్తంత్రి, నేను రుతువునైన వేళ, అనురాగ దగ్ధ సమాధి, జుగుల్ బందీ, లేబర్ రూం వంటి కవితలున్నాయి.

**SP Publications**
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1,
2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

ఉనికికి మొదటి రూపమే కాదు, జండర్ తాలూకు విశ్వరూపంలో అణచివేతకు గురవుతున్న మొదటి వస్తువూ శరీరమే కనుక శరీరానికి అనుభవం ఉన్నప్పుడు మెదడున్న మానవ జీవిగా స్త్రీకీ ఆలోచనలుంటాయి కనుక స్త్రీలు తమ శరీరానుభవాల గురించి లోలోపల మెసిలే మసలే ఆలోచనలను చర్చలోకి తెచ్చింది. 'కాదేదీ కవితకనర్హం' అని తేల్చిచెప్పింది. స్త్రీల శరీరం గురించి, శరీర ధర్మాల గురించి, అనుభవాల గురించి ఎంతో మాయను, భ్రమలను సృష్టించి తదనుగుణమైన భావజాల వ్యవస్థలో స్త్రీలను బందీలను చేసిన పితృస్వామ్య రాజకీయాల మీద దూసిన కత్తులుగా స్త్రీవాద కవితలను అంగీకరించాలన్న ఆలోచనల పరివ్యాప్తికి ఈ సందర్భం ఎంతగానో తోడ్పడింది.

స్త్రీవాద భావనలు స్త్రీల సమస్యలను గుర్తించటానికి కావలసిన ఆలోచనలు చైతన్యాలనిచ్చాయి. సమస్యల పరిష్కారానికి అనువైన కార్యాచరణ పథకాన్ని రూపొందించుకొనటం ఆ తరువాత జరగాల్సిన పని. అయితే సమస్యల పరిష్కారానికి ఒక సమిష్టి పంథా అంటూ ఉండదనేది స్త్రీవాద భావనలో ఒక ధోరణి. స్త్రీల స్వీయానుభవానికి అనితర ప్రాధాన్యాన్నిచ్చే చోట ఎవరి అనుభూతి వాళ్ళదిగానే ఉంటుంది కనుక ఏ ఒక్కరూ ఏ ఒక్క అనుభూతి మంచి–చెడ్డలను బేరీజు వేసి చెప్పే అవకాశమే ఉండదు. అందువలన స్త్రీవాద భావనలు కొన్ని సమస్యలను గుర్తించటంలో ప్రభంజనంలా కొత్త ఆలోచనలను రేకెత్తించగలిగాయే కానీ సమస్యల పరిష్కారం వరకు విస్తురించలేకపోయాయి.

స్త్రీలు స్వంత సమస్యల పరిష్కారం కోసం సంఘాలు పెట్టుకోవడం దగ్గర ప్రారంభించి శ్రామికవర్గ ప్రయోజనాల కోసం పనిచేసే సంఘాల కృషిలో భాగస్వామ్యాన్ని పొందడం వరకు స్త్రీవాద భావనను విస్తరింపచేయటం నేటి అవసరంగా నమ్ముతున్నవాళ్ళున్నారు. 'జ్యోతి' వంటి కథలు ఆ విశ్వాసానికి ప్రాతినిధ్యం వహిస్తాయి. అయితే ఆ మార్గంలో బలమైన కవిత్వంగానీ కథగానీ ఇంకా రూపం తీసుకొనలేదనే చెప్పాలి. సాధన వ్రాసిన రాగో నవల ఆ లోటును పూరించింది.

మాడియాకు తెగకు చెందిన గిరిజన యువతిగా రాగో కుటుంబం తనమీద, తన లైంగికత మీద చేస్తున్న పెత్తనాన్ని ధిక్కరించి, కుటుంబ ఆచార సంస్కృతుల మీద, అధికారం మీద కనిపించని ఒంటరి పోరాటం చేస్తూ పోతున్న క్రమంలో శ్రామికవర్గ పోరాటాన్ని ముందుకు తీసుకునిపోతున్న దళ సభ్యులతో పరిచయం పొంది, ఒంటరి సమస్యలకు పరిష్కారాలు సమష్టి ఆచరణలో ఉన్నాయని గ్రహించి, పార్టీ సభ్యత్వం తీసుకొనటం రాగో నవలలో విషయం. రాగో జీవితం, రాగో అనుభవం ఏకవ్యక్తియొక్క ఏకముఖమైన జీవితానుభవం కాక స్వేచ్ఛకోసం పరితపించే పితృస్వామిక సమాజ నిర్మిత వ్యవస్థలలో బందీలై ఉన్న అశేష స్త్రీ సమాహం యొక్క విస్తృత జీవితానుభవానికి ప్రాతినిధ్యం వహించేటంతటిది. వ్యక్తి అనుభవం సమష్టి ఆచరణను సరిచేసి బలోపేతం చేయటానికి సమష్టి ఆచరణ వ్యక్తి అనుభవాన్ని ఉన్నతీకరించటానికి, ఉదాత్తీకరించటానికి పరస్పరం తోడ్పడుతుంటాయి. ఆ రకంగా చూస్తే వ్యక్తికి, సమష్టికి, స్త్రీగా స్త్రీకి ఉండే జీవితానుభవ సంవేదనకి అశేష పీడిత ప్రజల జీవితానుభవ సంవేదనలను తొలగించే విప్లవ కార్యాచరణకి వైవిధ్యం లేదని రాగో నవల స్పష్టం చేసింది. తన బాధలనుండి విముక్తి, తన సౌఖ్యసాధన అన్న స్థాయినుండి సమస్త పీడిత వర్గాల విముక్తి, సమానత్వ సాధన వరకు మానవచైతన్యాన్ని వ్యక్తి చైతన్యాన్ని వికసింపచేయడంలో ఉంది అసలు కీలకమంతా. ఆ కీలకాంశంవైపు దృష్టి మళ్ళించటంలో రాగో నవల సఫలమైంది. ఇక ఈ బిందువుదగ్గర నుండి మొదలుపెట్టి సృజించాల్సిన స్త్రీవాద సాహిత్యం ఎంతయినా ఉంది.

వ్యక్తినుంచి సమిష్టికి, సమిష్టి నుండి వ్యక్తికి నిరంతరాయంగా ప్రవహించాల్సిన సంభాషణ గురించి ఆలోచన రేకెత్తించటం ద్వారా స్త్రీవాద భావనలు ఈనాటికొక నిర్ధిష్టతను సంతరించుకొని స్పష్టమైన కార్యాచరణను

సూచించగలిగాయని చెప్పవచ్చు.

'ప్రపంచీకరణ' అనే పంచదార కోటింగ్ మాత్రకు మార్కెట్‌శక్తులమధ్య మానవ సంబంధాలు నలుగుదుకు ఇంటా బయటా స్త్రీలు రకరకాలుగా బాధితులు అవుతున్నారనీ, ఈ మహిళా సాహిత్యం ద్వారా అర్థం అవుతున్నారు.

అమానవీయ, అప్రజాస్వామిక ధోరణులు పెరిగిపోతున్న సమయంలో స్త్రీలు తమ శక్తిసామర్థ్యాలను పెంచుకొని, ఆత్మరక్షణార్థం చేసుకుంటూ నిలబడే శక్తిని పొందాలనీ, 'మానవీయస్పర్శ, అభివృద్ధి'లో భాగం కావాలనీ, దానికి అందరూ ప్రయత్నించాలని ప్రేరణ కలుగక మానదు.

మహిళా శక్తియుక్తులను గుర్తిస్తూ మహిళాసాధికారికతతో భారతీయ సంస్కృతిని అభివృద్ధి చేసుకోగలిగితే అంతర్జాతీయ వ్యాపారాభివృద్ధి నీడ క్రింద ఉన్న అప్రజాస్వామికత, అమానవీయత అణచబడుతుంది.

అనివార్యమైన ప్రపంచీకరణ ప్రవాహంలోని సుడిగుండాలలో చిక్కుకోకుండా ఉండాలంటే మానవ స్పర్శగల 'అభివృద్ధి'కి పాటుపడి భారతదేశాన్ని ఋణవిముక్తం చేయడం అందరి ముందున్న కర్తవ్యం.

❖❖❖

SP Publications
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1,
2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

# స్త్రీ వాద కథా పరిపుష్టి 'వాడ్రేవు వీరలక్ష్మీ దేవి కథలు

**డా.యు.ఝాన్సీ, తెలుగు అధ్యాపకురాలు, రాజీవ్ గాంధీ యూనివర్శిటీ ఆఫ్ నాలెడ్జి టెక్నాలజీస్, నూజివీడు ప్రాంగణం,ఏలూరు జిల్లా.**

స్త్రీవాద కథా సాహిత్యాన్నికి పరిపుష్టిని కలిగించిన ప్రముఖ రచయిత్రి పరిపుష్టి 'వాడ్రేవు వీరలక్ష్మీ దేవి. తూర్పుగోదావరి జిల్లా, శరభవరం, వీరిది. పందొమ్మిది వందల ఎనభయిలో మొదటి కథ 'వెన్నెల ముగ్గు' రాసారు. ఆంధ్రజ్యోతి వారపత్రికలో వచ్చింది. ఎంతో హృద్యమయిన బొమ్మతో అప్పటికి అస్తిత్వవాదాలు ఇంకా మొదలవలేదు కానీ నేను అప్పటికే చలంగారిని బాగా చదివి ఉండడం వల్ల 'ఆ రకమయిన' అంటే అస్తిత్వ స్ఫురణ దిశగా ఆ కథ వచ్చింది. భార్యాభర్తల మధ్య సంబంధం ఎందుకు పాతబడిపోతుంది ? అనే అంశాల మీద ఆ కథ నడుస్తుంది.'24 కేరెట్' అనే కథ కూడా 1980లోనే రాశారు. ఆర్థిక స్వాతంత్ర్యం ఉన్నా కూడా తన సంపాదనను తనకు నచ్చిన రీతిలో ఖర్చు పెట్టుకునే స్వేచ్ఛలేని యువతి కథ. ఆ సంగతి గ్రహించిన ఆమె ఆ స్వేచ్ఛ కోసం వివాహ సంబంధం నుంచి దూరంగా వచ్చేస్తుందనే ఇతివృత్తంగా రాసిన కథ ఇది. 'నవ్య నీరాజనం' అనే ఆర్టికల్ లో ఆవిడ మాట్లాడుతూ... "క్రమంగా ఎనభయిల ఉత్తరార్థంలో వచ్చిన స్త్రీవాద వ్యాసాలూ, కథలూ న ఆలోచనలను మరింత విస్తృతమూ, స్పష్టమూ చేశాయి. ఆ తర్వాత వ్రాసిన కథల మీద ఆ వెలుగు ఉంటుంది. స్త్రీల స్వేచ్ఛ, స్త్రీ పురుషుల మధ్య ఉన్న సంబంధాలలోని సంక్లిష్టతల విషయమై శరత్, చలం వంటి రచయితలు చేసిన ఆలోచనలు నన్ను స్త్రీవాదాన్ని ఆరోగ్యవంతంగా అర్థం చేసుకునేలా చేశాయి. నా కథలలోని స్త్రీలు కోరుకునే స్వేచ్ఛ బయటి స్వేచ్ఛతోపాటు అంతరంగ స్వేచ్ఛ కూడా. లోపలి అరాటాలూ, వ్యామోహాలూ, స్వార్థాలూ మొదలయిన వాటి మీద అదుపు లేకుండా బయటి స్వేచ్ఛ మాత్రమే కోరితే దానివల్ల స్త్రీలకు మేలు జరగదని నేను గ్రహించాను. కాబట్టి 'ప్రయాణం', 'శిలాపుష్పం' లాంటి నా కథలలోని స్త్రీలు – అంటే ఆయా స్త్రీ పాత్రలు మానసికంగా కూడా బలంగా మారడానికి ప్రయత్నిస్తూ స్వేచ్ఛా పోరాటం చేస్తారు. అందువల్లనే బహుశా నేను వ్రాసిన స్త్రీవాద కథల మీద "స్త్రీవాద ఆమోదముద్ర" బలంగా పడలేదనుకుంటాను." అని అంటారు.

వీరి ప్రధాన కథా సంపుటులు 'కొండఫలం', 'కిటికీ బయట వెన్నెల' 'ఉత్సవ సౌరభం', మరి కొన్ని కథలు రాశారు. పరిశోధనా వ్యాస పరిమితుల దృష్ట్యా వీటిలో ప్రధానమైన కథలను తీసుకుని విశ్లేషించే ప్రయత్నం చేశాను.

**1.ఇలా... ఉన్నాం:**

'ఇలా... ఉన్నాం' కథ కథావార్షిక – 2003 నుంచి తీసుకోవడమైనది. రచయిత్రి వాడ్రేవు వీరలక్ష్మీదేవి. ఈ కథలో ఆధునిక కాలంలో వెలసిన కార్పొరేట్ సంస్కృతిలో స్త్రీలు తమ ఉనికి కోసం ఏవిధంగా పోరాడుతున్నారో వివరించబడింది.

ఈ కథలో రచయిత్రి నేటి సమాజంలో స్త్రీల పరిస్థితులను వివరించడానికి ప్రధానంగా నాలుగు కుటుంబాలలోని స్త్రీల జీవితాలను తీసుకున్నారు. మొదటిది లలిత, శ్రీధర్ కుటుంబం. వీరిది ఆర్థికంగా ఎలాంటి ఇబ్బందులులేని కుటుంబం. పిల్లలు, చదువు నిమిత్తం పొరుగూళ్లకు వెళ్లిపోవడం వల్ల లలితకు ఏమీ తోచక ఒక కాన్వెంట్లో టీచరుగా చేరుతుంది. ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం నాలుగుదాకా పనిచేస్తుంది. జీతం పన్నెండు వందలు. రెండవది విజయ, మోహనరావు కుటుంబం. విజయ జెడ్పీ హైస్కూల్ టీచరు. సిటీకి పొరుగునున్న పల్లెలో స్కూలు కావడం వల్ల రోజూ సిటీ బస్సులో వెళ్లి వస్తుంటుంది.

SP Publications
International Journal of English and Studies(IJOES)
An International Peer-Reviewed Journal; Volume-6, Special Issue-1,
2023 www.ijoes.in ISSN:2581-8333;ImpactFactor:6.817(SJIF)

మూడవది శారద కుటుంబం. ఆమె బి. ఎస్సీ, బి.ఇ.డి చేసి ప్రైవేట్ స్కూల్లో లెక్కల టీచరుగా పనిచేస్తుంటుంది. నెలకి మూడువేలు జీతం. భర్తది చాలా తక్కువ సంపాదన. పిల్లలు ఇంకా చదువుకుంటూ ఉండడం వల్ల, తన సంపాదన కుటుంబానికి వేణీళ్లకు చన్నీళ్లలా ఉంటాయనే ఉద్దేశంతో ఉద్యోగం చేస్తుంటుంది. నాలుగవది నూకాలమ్మ కుటుంబం. ఈమెకు ఒక కొడుకు, ఒక కూతురు. భర్త తాగుబోతు. నూకాలమ్మ నాలుగైదు ఇళ్లలో పనిచేసి కుటుంబాన్ని నడిపిస్తూ ఉంటుంది. ఈ నాలుగు కుటుంబాల్లో ఉన్న స్త్రీలంతా తమ అస్తిత్వం కోసం తాము పనిచేసే స్థలాల్లో ఏవిధంగా అస్తిత్వ పోరాటాన్ని ఎదుర్కొంటున్నారు? కార్పొరేట్ సంస్థలు వారి జీవితాన్ని ఎలా శాసిస్తున్నాయి?, అలాంటి పరిస్థితుల మధ్యలో స్త్రీలు ఏమి కోరుకుంటున్నారు... మొదలైన అంశాలను ఈ కథలో చర్చించడం జరిగింది. ఒకరోజు పక్కింటి విజయ కొడుకు, లలిత దగ్గరకు వచ్చి "ఆంటీ! అమ్మ కళ్లుతిరిగి పడిపోయింది. ఒకసారి రండి" అని అర్థిస్తాడు. వెంటనే లలిత ఒక్క పరుగున వెళ్తుంది. లలిత వెళ్లేసరికి... హాల్లో టీపాయ్ పక్కన పడిపోయి ఉంటుంది విజయ. విజయ భర్త మోహన రావు, లలిత కలిసి ఆమెను లేవదీసి సోఫాలో పడుకోబెట్టి డాక్టరుకి ఫోన్ చేస్తారు. డాక్టరు ఫస్ట్ ఎయిడ్ ఎలా చేయాలో చెప్పి, హాస్పిటల్ కు తీసుకురమ్మని చెబుతాడు. స్కూల్లో ఉండే పని ఒత్తిడి, అక్కడ సౌకర్యాల లేమి, మానసిక ప్రశాంతత లేకుండా నిత్యం ఉరుకుల పరుగుల జీవితం వల్ల విజయకు ఈ విధమైన పరిస్థితి ఏర్పడుతుంది. వీటి కంటే ముఖ్యంగా ఆ రోజు స్కూల్లో జరిగిన సంఘటన విజయను కుంగదీస్తుంది. ఎప్పటిలాగే ఆ రోజు కూడా విజయ స్కూలుకి వెళ్లేసరికి ఆ ఊరి సర్పంచ్... స్కూల్ ఇన్స్పెక్షన్ కి వస్తాడు. విజయ క్లాసురూముకి వెళ్లి టేబుల్ మీద ఉన్న కాంపోజిషన్ పుస్తకాలు చూసి, వాటి గురించి ఆరాతీసి క్లాస్ విద్యార్థుల సంఖ్య 62 అని కనుక్కుని కాంపోజిషన్ పుస్తకాలు 57 ఉండటంతో కారణం అడుగుతాడు. ఆ అయిదుగురు పిల్లలు స్కూల్ కి ఎప్పుడూరారని, స్కూలు హెడ్ మాస్టారు, తను ఆ పిల్లల తల్లిదండ్రులను కలిసి మాటాడినప్పటికీ ప్రయోజనం లేదని వివరణ ఇస్తుంది. ఆ వివరణ అతనికి నచ్చక, ' నీ మీద డి.ఇ.ఓ. కి కంపేంటు రాస్తాను. మీకు గవర్నమెంటు ఇన్నేసి వేలు జీతాలిస్తుంటే మీరు కుర్రాళ్లకు సదువులు ఇలాగేనా చెప్పేది ' అని పిల్లల ముందు అవమానకరంగా మాట్లాడతాడు. ఇదే రాద్ధంతం హెడ్ మిస్ట్రెస్ రూంలో కూడా జరుగుతుంది. నిజానికి అతను సర్పంచ్ కాదు. సర్పంచి భర్త. ఆమె ఎప్పుడు ఎక్కడికి వెళ్లదు కాని, అవసరమైన చోట సంతకాలు మాత్రం చేస్తుంది. మిగిలిన విషయాలన్నీ ఆమె భర్త చూసుకుంటాడు. అందులో భాగంగానే స్కూలుకి వచ్చి ఇంత రాద్ధంతం చేస్తాడు. ఈ సంఘటన విజయను మానసికంగా కుంగదీస్తుంది. ఆరోజు ఎలాగో స్కూలు నుంచి ఇంటికి రాగానే కళ్లుతిరిగి పడిపోతుంది. ఇదే ఆమె కళ్లుతిరిగి పడిపోవడానికి అసలైన కారణం.

ఈ సందర్భాన్ని నిశితంగా పరిశీలిస్తే అనేక విషయాలు అవగతమవుతాయి. నిజానికి జరిగిన సంఘటనలో విజయది ఎలాంటి తప్పులేదు. బడిమానేసి పొలం పనులకి వెళ్లిపోతున్న పిల్లల తల్లిదండ్రుల వద్దకు వెళ్ళి వాళ్ల గురించి మాట్లాడినప్పటికి ఏ విధమైన మార్పు ఉండదు. విజయ తాను చెయ్యగలిగిన బడికి రాకపోవడానికి విజయను నిందించడం చాలా ప్రయత్నాలన్నీ చేశాక కూడా ఆ పిల్లలు అసమంజసంగా అనిపిస్తుంది. చెయ్యని తప్పుకి ఆ సర్పంచ్ భర్త, విజయను నిందించాడు. ఈ సంఘటన ఒక్క విజయ విషయంలోనే కాక, ఆ స్కూలు హెడ్ మిస్ట్రెస్ విషయంలో కూడా జరుగుతుంది. ఈ సందర్భం ఆ ఇద్దరి స్త్రీల జీవితాల్లోనే కాక, ఎక్కడైతే స్త్రీలు పురుషాధిపత్యాన్ని భరించవలసి వస్తుందో అలాంటి చోట్ల స్త్రీలు ఇలాంటి అవమానాలనే ఎదుర్కొంటున్నారు. నేటి కాలంలో భార్యాభర్తలిద్దరు ఉద్యోగం చేస్తేతప్ప కుటుంబాన్ని పోషించలేనటువంటి పరిస్థితి. కుటుంబాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దాలనుకునే క్రమంలో స్త్రీలు ఉద్యోగాలు చెయ్యాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అలాంటి సందర్భాలలో స్త్రీలు తమ అస్తిత్వం కోసం పోరాడవలసిన పరిస్థితి ఎదురౌతోంది. విజయ విషయంలో కూడా ఇదే జరిగింది. ఆమె ఎదుర్కొన్న సంభవం ఆమెను మానసికంగా బలహీనపరుస్తుంది. తద్వారా అనారోగ్యానికి

గురౌతుంది. విజయను ఆసుపత్రిలో జాయిన్ చేసి, అన్ని పరీక్షలు చేయించే క్రమంలో లలిత కూడా అలసిపోతుంది. భర్త కూడా ఈ 'రోజుకి స్కూలు మానెయ్యి' అని చెప్తాడు. లలిత లీవ్ గురించి చెప్పడానికి స్కూల్ కి ఫోను చేస్తుంది. ఆ ప్రిన్సిపాల్ సెలవు మంజూరు చెయ్యడానికి ఇష్టపడడు అంతేకాక 'ఏదోలా వీలుచేసుకొని వచ్చెయ్యండి. మీరు ఉద్యోగం చెయ్యకపోతే మానెయ్యండి. అంతేగాని మాటిమాటికి సెలవు పెడితే ఎలా? ' అంటు ఆమెతో దురుసుగా మాట్లాడతాడు. ఇలాంటి సందర్భం ప్రతి ఉద్యోగిని ఎదుర్కొంటుంది. అధికారంలో ఉన్న ప్రతివ్యక్తి సులువుగా చెప్పేమాట 'ఉద్యోగం మానెయ్యండి' అని. స్త్రీలు ఎన్నో కష్టనష్టాలకోర్చుకొని ఉద్యోగాలు చేస్తున్నారు. ఏదో అత్యవసరమై సెలవు కావాలని అడిగితే ఇక పెద్ద రాద్ధాంతమే జరుగుతుంది. ఇలాంటి వ్యవస్థ మారాలి అని రచయిత్రి ఉద్బోధిస్తున్నారు. ఇక శారద విషయానికొస్తే... శారద పనిచేసే స్కూల్లో ఆమె ఒక్కరే లెక్కల టీచరు. అన్ని క్లాసుల వాళ్లకి ఆమే లెక్కలు చెప్పాలి. అయితే శారదకు ఇది సమస్య కాదుగాని రోజు సాయంత్రంపూట పదవ తరగతి పిల్లలకు స్పెషల్ క్లాసులు చెప్పమని ఆ స్కూలు సెక్రటరీ ఒత్తిడి తెస్తాడు. అంతేకాక 'మీకు కుదరకపోతే చెప్పండి. మరో టీచర్ ను స్పెషల్ క్లాసులకు వేసుకుంటాం. మీకు మాత్రం ఓ అయిదు వందలు తగ్గించాల్సి వస్తుంది...' అంటూ చెప్తాడు. శారద ఆర్థికపరిస్థితి అంతంత మాత్రం. అందుకే ఆమె తప్పనిసరి పరిస్థితుల్లో ఉద్యోగం చేస్తుంది. తనకు వచ్చే ఆ మూడు వేలలో అయిదు వందలు తగ్గిస్తే ఇక తన పరిస్థితి మరింత క్లిష్టంగా మారుతుంది. అందుకే తన పరిస్థితినంతా నిర్మలకి చెప్పుకోవడానికి వాళ్ల ఇంటికి వెళ్తుంది. నిర్మల టీచర్ పెద్దవారు గనుక ఆమె చేత చెప్పించాలని శారద అనుకుంటుంది. నిర్మల కూడా సహాయం చెయ్యడానికి ఇష్టపడుతుంది. ఇద్దరు కలిసి ప్రిన్సిపాల్ రూంకి వెళ్తారు. స్కూల్ సెక్రటరీకి చెప్పడానికి నిర్మల ప్రయత్నించసాగింది. అది విన్న సెక్రటరీ నిర్మలతో 'ఓ గంట ఆవిడను క్లాస్ ఖాళీ టైంలో చెప్పడానికి జీతంలో కోత లేకుండా ఒప్పందం కుదురుతుంది. ఆ విధంగా శారదకు
చెప్పమనేకదండి మేం అడుగుతున్నది' అంటారు. వారి మధ్య తర్జనబర్జన జరిగిన తరువాత మధ్యాహ్నం కొంత స్వాంతన లభిస్తుంది.

ఈ కథలో చివరి కుటుంబం నూకాలమ్మ కుటుంబం. పైన వివరించిన మూడు కుటుంబాలకు, నూకాలమ్మ కుటుంబానికి చాల తేడావుంది. పై ముగ్గురికి తమ ఉద్యోగాలు ఎప్పుడు పోతాయో అనే అభద్రతా భావంతో నిత్యం కుంగిపోతుంటారు. కాని నూకాలమ్మకు అలాంటి భయమేమి వుండదు.

ఒక విధంగా చెప్పాలంటే నూకాలమ్మకి వున్నంత స్వేచ్ఛ పై ముగ్గురికి లేదనే చెప్పాలి. నూకాలమ్మ తన కూతురైన రామలక్ష్మిని ఎంతో గారాభంగా పెంచి, తన స్తోమతకు మించిన వాడికి ఇచ్చి పెళ్లిచేస్తుంది. రామలక్ష్మి జీవితం సుఖంగా సాగిపోతుంది. ఒక సంవత్సరం పంట వెయ్యొద్దని ప్రభుత్వం ఆదేశిస్తుంది. ఇక చేసేదిలేక రామలక్ష్మి పుట్టింటికి వచ్చి, తన తల్లిలాగానే నాలుగైదు ఇళ్లలో పనిచెయ్యడానికి సిద్ధ పడుతుంది. తన భర్తకూడా వ్యవసాయ పనులకు వెళ్లడం మొదలుపెడతాడు. ఈ కథలో రచయిత నూకాలమ్మ పాత్ర ద్వారా 'వృత్తి గౌరవం' (డిగ్నిటి ఆఫ్ లేబర్ గురించి తెలియచేశారు. ఈ కథలో వివిధ ఆర్థికనేపథ్యాలు కలిగిన నాలుగు కుటుంబాల ద్వారా నేటి స్త్రీల స్థితిగతులను, వాళ్లు తమ అస్తిత్వం కోసం పడే పాట్లను రచయిత్రి చక్కగా తెలియచేశారు. డార్విన్ అన్నట్లు ప్రతి ప్రాణి కూడా తన అస్తిత్వపోరాటంలో జయించాలని ప్రయత్నిస్తుంది. ఏ మనుగడ సాగిస్తుంది. తక్కినవి జీవి అయితే అస్తిత్వపోరాటంలో నిలుస్తుందో అదే తన అంతరించిపోతాయి. ఇదే సిద్ధాంతం మానవ జీవితానికి కూడా వర్తిస్తుంది. ఈ కథలో వున్న స్త్రీల జీవితాన్ని మాటల్ని తలపింపచేస్తున్నాయి. నేటికాలంలో దాదాపు ప్రతీ స్త్రీ అస్తిత్వపోరాటాన్ని ఎదుర్కొంటుందనడం అతిశయోక్తి కాదు.

**2. ఒక రాత్రి గడవాలి:**

ఈ కథ 2003, జూన్ 15న 'వార్త' పత్రిక అనుబంధంలో ప్రచురించబడింది. రచయిత్రి వాడ్రేవు

వీరలక్ష్మీదేవి. స్త్రీ అస్తిత్వం అంటే ఏమిటి, కెరియర్ అంటే ఏమిటి, స్త్రీ స్వేచ్ఛ అంటే ఏమిటి?... మొదలైన ప్రశ్నలకు సమాధానాలు చెప్పిన కథ ఇది. ఈ కథలో వినీల అనే అమ్మాయి, 'విహాయస' అనే కలం పేరుతో రచనలు చేసిన సర్వలక్ష్మి కథలను చదివి, వాటిద్వారా చైతన్యం పొంది ఒక పైలట్ గా ఎదుగుతుంది. వినీల ఆ ఉద్యోగంలో చేరడానికి ముందు తన లక్ష్యసాధనకు బాటలు వేసిన సర్వలక్ష్మిని కలవడానికి వెళ్లడంతో కథ ప్రారంభమవుతుంది. వినీల, తన అభిమాన రచయిత్రి అయిన సర్వలక్ష్మి ఇంటికి వెళ్తుంది. వెళ్లిన దగ్గర నుండి ఆమెను గమనిస్తూ ఉంటుంది వినీల. సర్వలక్ష్మి జీవనవిధానం వినీలను ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఆ రచయిత్రి తన రచనల్లో చెప్పిన భావాలకు, అభిప్రాయాలకు భిన్నంగా ప్రవర్తిస్తున్నట్లు అనిపిస్తుంది. వినీల భావాలను గ్రహించిన సర్వలక్ష్మి ఆమె ప్రశ్నలన్నింటికీ జవాబు చెప్పడంతో కథ ముగుస్తుంది. ఇది ఈ కథలోని ప్రధాన ఇతివృత్తం.

**కథావిశ్లేషణ:**

ఈ కథలో స్త్రీ అస్తిత్వాన్ని చాలా వినూత్నమైన రీతిలో పాఠకుల కళ్ల ముందు ఆవిష్కరించారు. రచయిత్రి. స్త్రీ తనకు కావల్సినది పొందడం కోసం సమాజంతో పోరాడడంతో పాటు, ఆ పోరాటంలో తన వ్యక్తిగత కుటుంబ జీవితాన్ని కూడా సమన్వయం చేసుకుని ఒక ఉన్నత పంథాలో పయనించడమే అసలైన అస్తిత్వం అని రచయిత్రి చిత్రించారు. సర్వలక్ష్మి తన భర్త అయిన శంకరం గారికి అన్ని విధాలుగా సేవ చేస్తుంది. భర్త లేచేసరికి అతనికి కాఫీ అందించడం, దినపత్రిక అందివ్వడం చేస్తుంటుంది. అవసరం అనుకున్నప్పుడు భర్తకు వంటపని అప్పగిస్తుంది. ఇలా వారిరువురు సాగిస్తున్న జీవనవిధానం వినీలకు అంతుపట్టదు. సర్వలక్ష్మి ఆమెకు అర్థమయ్యి అర్థమవ్వనట్టు అనిపిస్తుంది. వినీల ఇక ఉండబట్టలేక తన మనసులో ఉన్న సందేహాలన్నీ నివృత్తి చేసుకుంటుంది. మొదటిగా వినీల సర్వలక్ష్మిని ఇలా అడుగుతుంది. 'గత పదేళ్లుగా మీరు ఏమీ రాయలేదు. ఎక్కడా ఏ సభలోనూ కనిపించడంలేదు. ఇలా వంటింటికి, ఇంటికి, ఇంటి వెనుక పూల మొక్కలకి తెలివి జ్ఞానాన్ని అప్పగించి ఉండిపోతారనుకోలేదు. మీరు ఇంతకాలం చెప్పిందేమిటి? మీరు ఇక్కడ.... ఇలా... ఉంటారని ఊహించలేదు. ఆడవాళ్లు వంటిళ్లు వదిలి బయటకి రాకపోతే జీవితం లేదన్న మీరే ఇలా ఇంటికి బందీ అయిపోయారంటే నాకు దిగులుగా ఉంది. మీ రచనలు చదివి నేను ఇలా బయట ప్రపంచాన్ని గెలిచాను. తీరా ఇక్కడికి వచ్చి చూస్తే మీరూ మా అమ్మమ్మలాగా వడియాలు పెడ్తూ, పెసరట్లు వేస్తూ, ఇల్లు సర్దుతూ, సాధారణ గృహిణి అయిపోయారు. అందుకే అర్థం కావట్లేదు' అని అంటుంది. దానికి సమాధానంగా సర్వలక్ష్మి 'నేను చాలా చిన్నప్పుడే వంటిళ్ల ట్రెజ్జరీని, ఇళ్ల పెత్తనాన్ని గ్రహించాను. అందుకే ఎదిరిస్తూ బయటికొచ్చాను. బయటి ప్రపంచాన్ని నువు చెప్పినట్లు అర్థంచేసుకోవడమూ, గెలవడమూ చేసాను. ఆ తర్వాతనే ఇంటిని కూడా గెలవొచ్చని తెలిసింది. 'మరి అదే నీ కంప్లయింట్! నా ఫోటో నీకు పేపర్లో సభలూ సమావేశాలు ఎందుకు మానేశారు కనిపించడంలేదని. అది నీ ఫ్యాన్సీ ఆలోచనకదూ!నాకు అర్థమయిదేమిటంటే బయటికి వచ్చేకొద్దీ మనకివచ్చే పాపులారిటీ, పేరు మనల్ని 'క్యాప్చర్' చేస్తాయి. మనం ఎందుకొచ్చామో మర్చిపోతాం. ఒక మిగలడం కోసం నా స్వేచ్ఛని ఉపయోగించుకున్నానని నన్ను ఇలాంటి జీవన విధానంలోకి తెచ్చిందని చెప్తే నీకు సులువుగా ఒక కెరీరిస్టుగా కాకుండా మానవిగా ఉండడం కోసం, అంటూ తన ప్రశ్నలన్నింటికి సమాధానం చెప్తుంది. వినీల తన ప్రశ్నలకు సమాధానాలు ఆమె మాట్లాడిన మాటల్లో వెతుక్కుని తృప్తి పడుతుంది. అంతే కాక పెళ్లి కాకుండా కలసి జీవించే జీవన విధానాన్ని (శ్రీఅజహ్ శీస్త్రవ్ష్త్రవతీ) గురించి సర్వలక్ష్మి వివరిస్తూ "ఆడవాళ్లు ఎందుకు మోసపోతారో చెప్పనా? 'ఆడవాళ్లు, అన్నింటికి మగవాళ్ల మీద ఆధారపడిపోతారు. అన్నింటికీ అంటే డబ్బు సరే, సాంఘిక భద్రత నుంచి, ఉద్వేగాల ఉపశమనందాకా! ఒక మనిషి మీద ఆధారపడకుండా సంఘ నిర్మాణం నడవదు. నిజమే. నువ్వు అతని మీద ఎంతగా ఆధారపడుతున్నావో, అదే స్థాయిలో అతను కూడా నీ

మీద ఆధారపడేలా నువ్వు తయారు కాగలవా? దాన్ని అతను కూడా గ్రహించుకునే లాగ చెయ్యవలవా ?" అంటూ వినీలాను ఆలోచింప చేసింది.

ఈ విధంగా సాగిన వారిరువురి సంభాషణ వినీలాకు సంతృప్తిని కలిగిస్తుంది. ఆమె ప్రశ్నలన్నిటికీ సమాధానం దొరికినందుకు సంతోషిస్తుంది. ఈ కథలో సర్వలక్ష్మి తమ అస్తిత్వాన్ని కాపాడుకుని, ఒక మానవిగా జీవించడం గమనించదగ్గ విషయం.

### 3. పునరుత్థానం కథ – ఇతివృత్తం

కథలో ఇద్దరు స్నేహితులు సెలవుల్లో తమ సొంత ఊరికి వస్తారు. వారి చిన్ననాటి జ్ఞాపకాల్లో భాగమైన ఆదిలక్ష్మిని పలకరించడానికి వెళ్తారు. ఆమెను కలిసి, ఆమెతో మాట్లాడిన తర్వాత, వారు జీవితంలో ఎదుర్కొంటున్నటువంటి సమస్యలన్నిటికీ పరిష్కారం దొరికినట్లుగా భావించి, నూతనోత్సాహంతో తిరిగి ఇంటికి బయలుదేరుతారు. ఇది ఈ కథలోని ప్రధాన ఇతివృత్తం. ఈ కథ ఉత్తమ పురుషలో మొదలవుతుంది. రాజు, అతని స్నేహితుడు. వారు మంచి స్నేహితులే కాదు బంధువులు కూడా. రాజు అతనికి మేనత్త కొడుకు. అతని కంటే 10 ఏళ్లు చిన్నవాడు. వారి ఊరిలో ఒక ఆమె ఉండేది.ఆమె పేరు ఆదిలక్ష్మి. తాటాకుల వేసిన మట్టి ఇల్లు. మరి భర్త చిన్నపాటి కామందు. పేకాటలో చాలా భూమి పోగొట్టుకున్న వారికి ముగ్గురు పిల్లలు. చాలా కష్ట పరిస్థితుల్లో కూడా ఆమె జీవితం పట్ల ఎంతో ఆశతో, ఆశే కాకుండా అనుభవించాలని తపనతో ఉండేది. ఆ ఇంటికి ఎప్పుడు ఎవరు వెళ్ళినా చాలా ఆహ్లాదకరమైన వాతావరణం కనిపించేది. ఇంటి చుట్టు పూల మొక్కలు. అన్ని కాలాల్లోనూ విరగబూసి ఉండేవి. ఎత్తయిన మట్టి అరుగులు నున్నని గచ్చులా ఉండేవి. వాటి నిండా తెల్లటి ముగ్గులు ఎప్పుడు వాళ్ల ఇంట్లో సంక్రాంతి పండుగ నెలకొని ఉన్నట్లు అనిపించేది. ఆ అరుగుల మీద కూర్చుంటే కట్టెల పొయ్యి మీద మరుగుతున్నవాసన, గుమగుమలాడేమే కాక, అక్కడున్న కొద్దిసేపు ఆమె మమ్మల్ని ఎంతో ఉత్సాహపరిచే ఉల్లాసంగా కూడా ఉండేది. మా ఊళ్లో మాలాంటి యువకుల అందరికీ ఆమె ఒక ఆరాధ్య అని చెప్పుకోవచ్చు. మిగతా ఆడవాళ్ళ తో కలిసి ఆమె వెళ్తుంటే, లాగి విడిచిన బాణంలా నడుస్తూ అందరిలోనూ కొట్టొచ్చినట్టు ఉండేది. చాటుగా అందరం ఆమెను చూసేవాళ్ళం. అందరూ ఆమె గురించి గుసగుసగా చెప్పుకునే వాళ్ళు. కానీ ఆమె ఆ మాటల్ని లక్ష పెట్టేది కాదు, వ్యతిరేకించేది కాదు. అందరూ అంచెలంచెలుగా ఎదుగుతూ వచ్చారు. ఆమె పరిస్థితి రోజురోజుకు దిగజారిపోతూ వచ్చింది. ఉన్న కాస్త భూమి కూడా పోయి, రోగిష్టి భర్తను కోల్పోయి, బ్రతుకు తెరువు కోసం విశాఖపట్నం చేరింది. మేము ఎప్పుడు ఊరు వెళ్లినా ఆమె ఇంటికి వెళ్లి ఆమెను పలకరించకుండా వచ్చే వాళ్ళమే కాదు. గత సంవత్సరం సెలవులకు వెళ్ళినప్పుడు ఆ ఇంటి రూపురేఖలను మారిపోయి సాయి శిథిలాలు తప్ప అక్కడ ఏమీ లేదు ఆమె గురించి అడిగితే ఆమె పొట్ట చేత పట్టుకొని పట్టణానికి వెళ్లిందని తెలిసింది. రెండవ సంవత్సరం ఏదో ఒక ఆశ తో ఆమె ఇంటి వైపు వెళితే అక్కడ మా కళ్ళకు అద్భుతమే కనిపించిందని చెప్పాలి. లోపలకి వెళ్లి చూస్తే అక్కడ ఆదిలక్ష్మి ఉంది మమ్మల్ని ఎంతో ఆప్యాయంగా పలకరించింది. చాలా విషయాలు మాట్లాడి వచ్చేస్తుంటే మా మీద ఉన్న ప్రేమ కొద్దీ ఆ చెట్టును ఉన్న రెండు పువ్వులు కోసి మా ఇద్దరికీ ఇచ్చింది. పూలు తెంపొద్దు అని అన్నా వినలేదు. రాకరాక వచ్చారు. ఇవి తప్ప మా దగ్గర ఏమీ లేవు ఇవ్వటానికి అని అంటూ మమ్మల్ని సాగనంపింది. నేను ఎట్లా చార్జింగ్ అవుతున్నా తెలియట్లేదు. హై వోల్టేజ్ లో ఉన్నాను. రాజు మాటమాటికీ నా చెయ్యి నొక్కుతున్నాడు. మేము వచ్చేస్తుంటే సంతోషంగా చెప్పింది. 'మా చిన్న అమ్మాయిని పెంచుకోవడానికి ఇచ్చేసాను కదా దానికి బాసర ఇంజనీరింగ్ కాలేజీలో సీటు వచ్చిందట' ఎక్కడ ఆదిలక్ష్మి? బాసర లో ఇంజనీరింగ్ కాలేజ్ పెట్టారని కూడా మాకు తెలియదు. ఎక్కడ ఇంజనీరింగ్ సీటు? ఎలా కలిశాయి విడిపోయిన కుటుంబపు శకలాలు?! ఏ ఆశ వల్ల అతుక్కుంటాయి? బతుకు బరువైనప్పుడల్లా ఎవరో ఒక ఆదిలక్ష్మి శిథిలాల నుంచి

కొత్త జీవితాన్ని నిర్మించుకుంటూ దారి చూపుతూనే ఉంటుందేమో! మనం ఈ జనారణ్యాల్లోంచి వెతుక్కో గలిగితే చాలు.

ఈ కథలోని వస్తువు చాలా వైవిధ్యభరితమైనది. రచయిత్రి కథకు పెట్టిన పేరులోనే కథా వస్తువుని సూచనప్రాయంగా తెలియజేశారు. పునరుత్థానం అంటే నూతన జీవము, నూతన ఉత్తేజం, నూతన జీవితం, ఇలా అనేక అర్థాలున్నాయి. ఇది ప్రధానంగా క్రైస్తవ లోకంలో వాడే పదం. ఏసుప్రభు సిలువలో మరణించి, మూడవరోజు మరణాన్ని గెలిచి, తిరిగి బ్రతకడాన్ని పునరుద్ధానం అంటారు.

ఆ విషయాన్ని ఈ కథలో రచయిత్రి చాలా చక్కగా, సందర్భోచితంగా వాడారు. నేటి యాంత్రిక జీవనంలో ఉరుకులు, పరుగులు, కష్టాలు, కడగండ్లు సర్వసాధారణం. మన గోడు చెప్పుకోవడానికి ఆత్మీయులు లేకపోవటం మరొక దురదృష్టకరమైన విషయం. ప్రతి మనిషి ఎదుర్కొంటున్నట్లు... అంటే ఇలాంటి సంక్లిష్టమైన పరిస్థితుల్లో మన చుట్టూ ఎవరో ఒకరు మనల్ని ఉత్తేజపరచడానికి, మనలో నూతన ఉత్సాహాన్ని కలిగించడానికి ఎవరో ఒకరు ఉంటారని, వారెవరో మనమే వెతికి పట్టుకోవాలని రచయిత్రి వివరించారు. ప్రతి వ్యక్తి తనకున్న కష్టాలను, సమస్యలను చూసి కృంగిపోకుండా తనకంటే క్లిష్టపరిస్థితుల్లో ఉన్న వారిని చూసి, తన్ను తాను ధైర్య పరుచుకోవాలి అని రచయిత్రి పరోక్షంగా వివరించారు.

**4. ఈ విషానికి ఈ తేనె చాలు:**

ఈ కథలో హెడ్ మిస్ట్రెస్ చా పనిచేసిన వింధ్య అనే మహిళ ఏ విధంగా ఇతరులకు ఆదర్శవంతమయ్యిందో వివరిస్తూ ఆమె ఎదుర్కొన్న సనాతన సంప్రదాయ పద్దతులు ఆమెను ఏవిధంగా మానసికంగా బలహీన పరిచాయో తెలియచేసే కథ ఇది.

**ఇతివృత్తం:**

వింధ్య హెడ్ మిస్ట్రెస్. వేరే స్కూల్‌కి బదిలీ అవుతారు. ఈ బదిలీకి నెలరోజులు ముందే ఒక యాక్సిడెంట్‌లో తన భర్తను కోల్పోతారు. ఎన్ని విధాలుగా ప్రయత్నించినా ఆమె ఆ బాధనుండి తేరుకోలేకపోతుంది. ఆ సమయంలో ఆ ప్రాంతంలో ఏర్పాటు చేయబడిన ప్రవచనాలు ఆమెకు నూతన ఉత్తేజాన్ని కలిగిస్తాయి. ఆమె పనిచేసే స్కూల్లో సైన్స్ టీచర్‌గా పనిచేస్తున అనురాధ ఈమెకు మంచి స్నేహితురాలవుతుంది. వింధ్య జీవితం అనురాధను ఎంతగానో ప్రభావితం చేస్తుంది. అనురాధకు పెళ్లయిన నెలకే ఆ పెళ్లి విఫలమవుతుంది. ఆడుతూపాడుతూ చదివి, సరదాగా సంపాదించుకున్న ఉద్యోగం అప్పుడు ఆమెకు ఆధారం అవుతుంది. సమాజం నుంచి తనను తాను రక్షించుకోవడానికి మార్గాలు వెతకడం ప్రారంభిస్తుంది. మెడలు వంచి మంగళసూత్రం తీయకుండా వుంచుకోవడంలో ఆమెకు భద్రత కనిపిస్తుంది. తన భర్త గల్ఫ్ దేశంలో వున్నాడని చెప్పుకుంటూ ఒక అబద్ధపు జీవితంలో బ్రతుకుతూ వుంటుంది. నిజాయితీగా జీవించడం ఎలా అని తనలో తాను చాలాసార్లు మదనపడుతుంది. వింధ్య మేడం జీవితవిధానం తనకు అర్థం అవడం మొదలవగానే తన మనసులోని చిక్కులు వాటంతట అవే విడిపోసాగాయి. బలవంతపు గృహిణి వేషాన్ని ఒక్కొక్కటిగా విప్పడం మొదలుపెడుతుంది. తన వివాహజీవితం విచ్ఛిన్నం కావడానికి కారణం తను కాకపోయినప్పటికీ ఒక ఆత్మన్యూనతా భావం పట్టుకొని పీడిస్తూవుండేది. ఎవరైనా ఏమైనా అనుకుంటారేమో అని సంకోచిస్తూ మానేసుకున్న సరదాలెన్నో ఒక్కటొక్కటిగా రెక్కలు విప్పుకుంటూ తనలో నుండి బయటకు రాసాగాయి. వాటిలో ఒకటి పంజాబీ డ్రస్సు వేసుకోవడం, తనను తాను ప్రేమించుకోవడం. ఈ క్రమంలో వింధ్యను ఆరాధించడం మొదలుపెడుతుంది. ఒకసారి వింధ్య ఎవ్వరికీ చెప్పకుండా ఒక రెండు వారాలపాటు సెలవుపెడుతుంది. ఏం జరిగిందో అనురాధకు అర్థంకాక, చాలా బాధపడుతుంది. సెలవులు ముగించుకొని వింధ్య వచ్చాక, అనురాధ చాలా ఆప్యాయంగానూ బాధగాను చెప్పకుండా ఎక్కడికి వెళ్లిపోయారని అణకువతో కూడిన ప్రశ్నను సంధిస్తుంది. దానికి వింధ్య సమాధానంగా

'ప్రవచనాల్లో భాగంగా ఆచార్యులు ఏదో పూజా కార్యక్రమం ప్రారంభించారు. భర్తలేని వారందరూ లేచి వెనక్కి వెళ్లమని చెప్పారు. సువాసినీ పూజట. చాలమంది ఆడవాళ్లు మౌనంగా లేచి, ఏదో తప్పు చేసిన వాళ్లలాగా వెనక్కివెళ్లిపోతున్నారు. నేనూ లేచాను బాధగానూ, అవమానంగానూ. అప్పుడు ఆచార్యుల వారు కొన్నిమాటలు పలికారు. గతజన్మలలో చేసిన అపరాధాల కారణంగా స్త్రీలు ఈ జన్మలో విధవలవుతారని అది వారి దురదృష్టమని, వాళ్లకి శుభసమయాల్లోకి రావడానికి అర్హత లేదని చెప్పారు.

ఆ మాటలు నన్ను వెంటాడాయి. ఇదంతా నిజమేనేమో అనే భావం నన్ను నమిలేసింది. భారతీయ స్త్రీ ఈ వైధవ్య ముద్ర మోసి తీరాలేమో! 'ఇలా బయటకు వచ్చి ఆత్మగౌరవాలు కాపాడుకోగలగటానికి మేమెంత కష్టపడ్డాం? మాకోసం ఎందరెందరో పడిన కష్టం ఎంత విలువైనది? ఇలా నలుగురిలో ధైర్యంగా, గౌరవంగా బతికే మమ్మల్ని ఈ పీఠాధిపతులు మళ్లీ ఇలా గోతుల్లోకి తోసి పారేస్తారా? అని ఎంతో భయమేసింది. మరొక సందర్భంలో వినోద అనే ఆమె ఈ విధంగా చెబుతుంది. "ఈ ఆడవాళ్లు మళ్లీ వెనక్కి వెళ్లిపోతున్నారు. హిందూమతోద్ధారకులు, పీఠాధిపతులు వీధికొకరు తయారయ్యారు. వాళ్లే వీళ్లని ఇలా పాడుచేస్తున్నారు. శాస్త్రంలో ఏముందో వీళ్లకీ తెలియదు, వాళ్లకీ తెలియదు. ఎంతకష్టపడి బయటకొచ్చాం మనం? మళ్లీ మనల్ని ఎక్కడికి తీసుకుపోతారో అంటుంది". ఈ మాటలు వింధ్యలో చాలా ధైర్యాన్ని, నూతన ఆలోచనను రేకెత్తించాయి. ఈ కథ స్త్రీలలో వున్న బలహీనతలను, సమాజంలో జరుగుతున్న అంధవిశ్వాసాలను ప్రశ్నించే రీతిగా చేసింది. ఒక్కమాటలో చెప్పాలంటే స్త్రీల సమస్యలను కొత్త దృక్కోణంతో చూసేటట్లు చేసింది. స్త్రీ వాదానికి ఇదొక మలుపుగాను, మైలురాయిగా చెప్పవచ్చు. తీసుకున్న వస్తువుని రూపాన్ని చక్కగా సమన్వయం చేస్తూ రచయిత్రి చక్కగా వివరించారు.

**ఆధార గ్రంథాలు:**

1. వీరలక్ష్మీదేవి, వాడ్రేవు. 2009. 'కొండఫలం, మరికొన్ని కథలు.' హైద్రాబాద్: శ్రీ ప్రచురణలు.
2. వీరలక్ష్మీదేవి, వాడ్రేవు. 2014. 'కిటికీ బయట వెన్నెల, మరికొన్ని కథలు.' హైద్రాబాద్: విజయశ్రీ ప్రచురణలు.
3. వెంకటసుబ్బయ్య, వల్లంపాటి. 1995. 'కథాశిల్పం.' హైద్రాబాద్: విశాలాంధ్ర ప్రచురణలు.
4. సుదర్శనం.ఆర్.ఎస్. 1989. 'సాహిత్య నేపథ్యం.' నవోదయ పబ్లిషర్స్. హైద్రాబాద్.

❖❖❖